# కాశ్యపసంహిత

## (వృద్ధ జీవకీయం తంత్రం)

(మహర్షి మారీచ కశ్యపునిచే ఉపదేశించబడి, అతడి శిష్యుడు వృద్ధ జీవకాచార్యునిచే సంక్షిప్త విరచితమై, తద్వంశస్థుడైన వాత్స్యునిచే ప్రతి సంస్కరించబడినది)

తెలుగు అనువాదం


డా॥ నామని కృష్ణయ్య, M.D. (కౌమార్యభృత్యం) (GAU)
ప్రొఫెసర్ మరియు విభాగాధ్యక్షులు
కౌమారభృత్య విభాగం
శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి


శ్రీ


సిద్ధార్థ పబ్లికేషన్స్, తిరుపతి


**KASHYAPA SAMHITA**

*Translated by*
***Dr. N. Krishnaiah***

Copies : 1000

First Edition : 2000 A.D.

Copy Rights Reserved ©



This book is published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme "AID TO PUBLISH RELIGIOUS BOOKS"

Price : Rs. 300/-
(Including two Parts)

*Copies available at*
**SRI SIDDHARTHA PUBLICATIONS**
28-A, Ram Nagar Quarters
Tirupati - 517 507 ✆ : 32045

*Laser typeset at*
**ANNAPURNA GRAPHICS**
Tirupati - 517 507

*Printed at :*
**SAI SREENIVASA PRINTERS**
Khairatabad, Hyderabad - 4
Phone : 3392566.

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
Acc. No. 43352
Date............
TIRUPATI

# ప్రస్తావన

సామాన్యులకు ఆయుర్వేదము అష్టాంగయుక్తమైన వాస్తవము అంతగా ప్రాచుర్యం లేని విషయం. చరక సుశృత సంహితలు బహు భాషలలోకి అనువదించబడి ఎక్కువగా ప్రచురణలు జరిగి బహుళ ప్రచారమునకు నోచుకున్నవి. చరకము కాయచికిత్సకు, సుశృతము శల్యశాలాక్యలకు ప్రతీకలు కాగా మిగతా పంచాంగములు అసంపూర్ణ లభ్యకారణమున ప్రచార పరిచయములకు దూరమైనవి.

అష్టాంగాయుర్వేదములో అగ్రగణ్యమైనది మహత్త్వమైన కౌమార భృత్యము పైన పేర్కొన్న బాలారిష్టముల వలననే ఆయుర్వేద విద్యాపరంగాను, జన బాహుళ్యములో గుర్తింపుకు వెనుకంజలో నున్నది. కాని దిన దిన ప్రవర్ధమానమవుతున్న మానవ వికాసములో సహజ ప్రాధాన్యమైన కౌమారభృత్య అధ్యయనము పరిశోధన అనివార్యమైనవి.

బీజము నందు వృక్ష పూర్ణాకృతి సంక్షిప్తమైనట్లు కౌమారభృత్య వయో పరిమితిలోనే మనిషి భవిష్య స్వాస్థ్య జీవన శైలాదులు నిర్దేశింపబడుతాయి.

కౌమారభృత్యమును ప్రధాన ఇతివృత్తంగా చేసికొని రచించిన గ్రంథం కాశ్యపసంహిత. కావుననే ప్రతి అంశము బాలుడు, ధాత్రికి సంబంధించినదై ఉంటుంది.

ఈ సంహితలో లేహనవిధి, రేవతీగ్రహము, ధూపనకల్పము, మాతంగ విద్య మొదలగునవి ప్రత్యేకముగా విపులీకరించబడినవి.

ఇటీవలి కాలంలోనే ఈ గ్రంథమును ప్రొఫెసర్ కు॥ ప్రేమావతి తివారిగారు అంగ్లానువాదం చేశారు. ఈ 21 వ శతాబ్దంలో కాశ్యప సంహిత మరింత వెలుగులోనికొచ్చి ఆసక్తికర విషయములెన్నో కౌమార భృత్య అభివృద్ధికి ప్రపంచవ్యాప్తంగా బాల వికాస పరిరక్షణకు తోడ్పడ నున్నది.

ఈ గ్రంథము కౌమారభృత్య విషయమునకు స్నాతక మరియు స్నాతకోత్తర విద్యార్థులకు మూలగ్రంథముగా పాఠ్య ప్రణాళికలో సూచించబడినది. ఆయుర్వేదము స్నాతక స్థాయిలో ప్రాంతీయ భాషనే బోధనా మాధ్యమముగా ఉన్నది. శాస్త్రమును దోష రహితముగా గ్రహించుటకు ఇది అభిలషణీయము ఉత్తమము.

అందుకే ఈ మహానుభావుల అభిప్రాయము సందర్భోచితంగా ఇక్కడ ఉదహరించబడినది.

''పరభాష ద్వారా నేర్చే విద్య సోపానాలు లేనటువంటి సౌధం లాంటిది''

- రవీంద్రనాథ్ ఠాగూర్

''వైజ్ఞానిక ప్రపంచంలో ఎదురయ్యే సమస్యల్ని పిల్లలు జయప్రదంగా ఎదుర్కోవాలంటే వాళ్లకు ముందు మాతృ భాషలో ఆలోచించటం నేర్పాలి''.

- సుఖోమ్లిన్‌స్కీ

నేటి వరకు కాశ్యపసంహిత తెలుగు అనువాదము గావించ బడలేదు. కావున తెలుగు ఆయుర్వేద విద్యార్థులు హింది అనువాద గ్రంథములను చదువుటలో ఇబ్బందులను దృష్టిలో నుంచుకొని, ఉద్యోగ బాధ్యతలకు పోగా మిగిలిన విరామ సమయమును మేము ఈ సత్కార్యమునకు వినియోగించితిమి. సహోద్యోగిని ఈ అనువాదమును గ్రంథస్థం చేయడంలో సమిష్టి సహకారము నందించినారు.

ఈ గ్రంథ ప్రచురణ పొందుటకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణా కటాక్షములవలన, తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారి ఆర్థిక సహాయము లభించినది. అందుకు సదా కృతజ్ఞుడను. తమ వంతు సహాయ సహకారములందించిన మిత్రులు శ్రీ జి. అశోక్‌కుమార్, శ్రీ వి. మురళీధరశర్మ, అన్నపూర్ణ గ్రాఫిక్స్ యాజమాన్యం, సాయి శ్రీనివాస ప్రింటర్స్‌వారికి మరియు మత్పత్ని కె. పి. చంద్రికకు కృతజ్ఞతా భినందనలు.

తేది. 8-3-2000　　　　　　సం॥

తిరుపతి　　　　　　నా॥ కృష్ణయ్య

## లేహాధ్యాయః


| | |
|---|---|
| లేహనవిషయే జీవకస్య ప్రశ్నాః | 1 |
| కశ్యపస్యోత్తరమ్ | 2 |
| గర్భిణ్యా రసధాతో స్త్రిధా విభాగః | 2 |
| దేహానాం ప్రకృత్యభినిర్వృత్తౌ హేతుః | 2 |
| దేహప్రకృతేర్భేదాః | 2 |
| దేహప్రకృత్యాశ్రితా భేషజకల్పనా | 3 |
| వయోభేదేన బాలేషు భేషజమాత్రానిర్దేశః | 3 |
| లేహనయోగ్యా బాలాః | 4 |
| లేహనాయోగ్యా బాలాః | 4 |
| బాలానాం సాత్మ్యాన్యేవాన్నపానాన్యుప- యోజ్యాని లేహనవిధిః | 5 |
| బాలానాం సువర్ణప్రాశనగుణాః | 5 |
| బాలానాం మేధాజననా లేహాః | 6 |
| బాలానాం లేహనార్థమ్ అభయం ఘృతమ్ | 6 |
| బాలానాం లేహనార్థమ్ సంవర్ధనం ఘృతమ్ | 7 |
| బాలానాం బ్రాహ్మ్యాద్యం ఘృతమ్ | 7 |


## క్షీరోత్పత్త్యధ్యాయః


| | |
|---|---|
| స్కన్దాదిగ్రహదూషితధాత్రీదుగ్ధలక్షణమ్ | 8 |
| రసవర్ణాభ్యాం ధాత్ర్యాః క్షీరపరీక్షా | 9 |
| దుష్టక్షీరస్య సంశోధనమ్ | 9 |
| క్షీరవర్ధనమ్ | 10 |
| క్షీరవిశోధనో గణః | 10 |
| క్షీరశోధనకాలిక ఆహారః | 11 |
| క్షీరసంశోధనకాలే వర్జనీయాని | 11 |
| క్షీర- ప్రజనన- వివర్ధనాని | 11 |
| శుద్ధక్షీరస్య లక్షణమ్ | 12 |
| అశుద్ధక్షీరసేవనదోషాస్తేషాం శాన్తిశ్చ | 13 |
| వజ్రస్య (స్తనకీలకస్య) సంజ్ఞాహేతుసంప్రాప్తిలక్షణాని | 13 |

వజ్రస్య చికిత్సా 14
నార్యాః స్తనోపరి దుష్టదృష్టిపాతస్తచ్చికిత్సా చ 15

## దన్తజన్మికాధ్యాయః

దన్తజన్మవిషయే జీవకస్య ప్రశ్నాః 16
కశ్యపస్యోత్తరమ్ 17
దన్తానాం భేదాః, సంజ్ఞాః, ఉత్పత్తికాలశ్చ 17
కుమారీణాం కుమారాణాం చ దన్తజన్మని విశేషః 18
దన్తానాం నిషేకోద్భేదాదౌ హేతుః 18
దన్తానాం నిషేకకాలః 18
అప్రశస్తం దన్తజన్మ, తచ్ఛాన్తిశ్చ 18
చతుర్విధం దన్తజన్మ 18
సాముద్గసంవృతవివృతానాం దోషాః 18
మాసవిశేషేణ దన్తనిషేకస్య దోషాగుణాశ్చ 19
దన్తసంపతత్ 19
అప్రశస్తా దన్తాః 19

## చూడాకరణీయాధ్యాయః

కర్ణపాలీవర్ధనోపాయాః 20
అభిషజః కర్ణవేధననిషేధః 21

## స్నేహాధ్యాయః

స్నేహస్య యోనిర్వికల్పాశ్చ 22
స్థావరస్నేహాః 22
ఔద్భిదాః స్నేహాః 22
ఘృతతైలవసామజ్జ్ఞాం పూర్వపూర్వస్య శ్రేష్ఠత్వమ్ 23
ఘృతగుణాః 23
తైలగుణాం 23
మజ్జావసయోర్గుణాః 23
తిలతైలఘృతప్రయోగప్రశంసా 23
ఋతువిశేషేణ స్నేహవిశేషోపయోగః 23

| | |
|---|---|
| స్నేహవిశేషేణానుపానవిశేషః | 24 |
| ఉష్ణోదకానుపానగుణాః | 24 |
| ఉష్ణోదకానుపానం యేషాం నిషిద్ధమ్ | 24 |
| ఓదనాదిభిః స్నేహప్రయోగవిధానమ్ | 24 |
| ప్రకృతివిశేషేణ స్నేహప్రయోగకాలః, తతో౽న్యథా ప్రయోగే దోషశ్చ | 25 |
| స్నేహాచ్ఛపానే త్రివిధా మాత్రా, తద్యోగ్యా నరాశ్చ | 25 |
| త్రివిధస్నేహమాత్రాణాం గుణాః | 26 |
| ఘృతపానయోగ్యా నరాః | 27 |
| తైలపానయోగ్యాః నరాః | 27 |
| వసాపానయోగ్యాః నరాః | 27 |
| మజ్జాపానయోగ్యాః నరాః | 27 |
| స్నేహ్యాః నరాః | 27 |
| అస్నేహ్యాః నరాః | 28 |
| అస్నిగ్ధస్య లక్షణమ్ | 28 |
| స్నిగ్ధస్య లక్షణమ్ | 28 |
| అతిస్నిగ్ధస్య లక్షణమ్ | 28 |
| స్నేహపానాత్ పూర్వదినే కర్తవ్యమ్ | 29 |
| స్నేహపీతస్య విహారః | 29 |
| కోష్ఠభేదేన స్నేహనకాలః | 29 |
| మృదుకోష్ఠస్య లక్షణమ్ | 29 |
| అజీర్ణస్నేహలక్షణమ్ | 29 |
| స్నేహజీర్ణాజీర్ణవిశఙ్కాయాం చికిత్సా | 30 |
| తైలాదీనామజీర్ణే విశేషలక్షణాని | 30 |
| స్నేహాజీర్ణే చికిత్సా | 30 |
| జీర్ణస్నేహలక్షణమ్ | 30 |
| స్నేహావపీడగుణాః | 31 |
| స్నేహోపచారజా రోగాః, తచ్చికిత్సా చ | 31 |
| స్నేహవ్యాపద్ధేతుస్తచ్చికిత్సా చ | 31 |
| స్నేహవిచారణాయోగ్యా నరాః | 31 |

మేహాదిషు స్నేహనే విశేషవిధిః 32

స్నేహనస్వేదనవిశోధనక్రమః 32


## స్వేదాధ్యాయః


స్వేదవిషయే జీవకస్య ప్రశ్నాః 33

కశ్యపస్యోత్తరమ్ 33

స్వేద్యా నరాః 34

దోషవిశేషేణ స్వేదవిశేషః 34

శరీరావయవవిశేషే స్వేదవిశేషః 34

స్వేదనసమయే నేత్రాదిసంరక్షణవిధిః 35

స్వేదనివర్తనకాలః 35

అతిస్విన్నస్య లక్షణం చికిత్సా చ 35

మృదుస్విన్నస్య లక్షణం చికిత్సా చ 36

సమ్యక్స్విన్నస్య లక్షణమ్ 36

అస్వేద్యా నరాః 36

స్వేద్యా నరాః 37

స్వేదస్యాష్టౌ భేదాః 37

హస్తస్వేదవిధిః 37

అవహితేన బాలేషు స్వేదో యోజ్యః 37

ప్రదేహస్వేదవిధిః 38

నాడీస్వేదవిధిః 39

ప్రస్తరస్వేదవిధిః 39

సఙ్కరస్వేదవిధిః 40

ఉపనాహస్వేదవిధిః 40


## ఉపకల్పనీయాధ్యాయః


సమ్యక్శుద్ధస్యాన్నసంసర్జనక్రమః 41

అన్నసంసర్జనక్రమవ్యభిచారజా రోగాః 43

శుద్ధస్య శీతపానాన్నాదిసేవనజా రోగాః 43

సమ్యగ్గ్లీనలక్షణమ్ 44

అజీర్ణాన్నలక్షణమ్ 44
అజీర్ణస్య చత్వారో భేదాః 44
ఆమవిదగ్ధవిష్టబ్ధరసశేషాజీర్ణానాం లక్షణాని 44
అజీర్ణానాం సామాన్యలక్షణమ్ 45
అజీర్ణానాం సాధ్యాసాధ్యవిచారః 45
అజీర్ణానాం చికిత్సా 45
సమ్యక్కృతసంశోధనగుణాః 45

## వేదనాధ్యాయః

అవచసాం బాలానాం వేదనాజ్ఞానవిషయే జీవకస్య ప్రశ్నః 46
కశ్యపస్యోత్తరమ్ 46
శిరోరుజాయా లక్షణమ్ 47
కర్ణవేదనాయాః లక్షణమ్ 47
ముఖామయస్య లక్షణమ్ 47
కణ్ఠవేదనాయాః లక్షణమ్ 47
అధిజిహ్వికాయాః లక్షణమ్ 47
గలగ్రహస్య లక్షణమ్ 48
కణ్ఠశ్వయథోః లక్షణమ్ 48
జ్వరపూర్వరూపాణి 48
అతిసారస్య పూర్వరూపాణి 48
శూలినో బాలస్య లక్షణాని 48
ఛర్దేః పూర్వరూపాణి 49
శ్వాసస్య పూర్వరూపాణి 49
హిక్కాయాః పూర్వరూపాణి 49
తృష్ణాయాః పూర్వరూపాణి 49
ఆనాహస్య పూర్వరూపాణి 49
అపస్మారస్య పూర్వరూపాణి 49
ఉన్మాదస్య రూపాణి 49
మూత్రకృచ్ఛ్రస్య రూపాణి 49
ప్రమేహస్య రూపాణి 50

| | |
|---|---|
| అర్శసాం రూపాణి | 50 |
| అశ్మర్యాః రూపాణి | 50 |
| విసర్పస్య పూర్వరూపాణి | 50 |
| విసూచికాయా లక్షణాని | 50 |
| అలసకస్య లక్షణాని | 51 |
| నేత్రామయానాం లక్షణాని | 51 |
| కణ్డ్వాః లక్షణాని | 51 |
| ఆమస్య పూర్వరూపాణి | 52 |
| పాణ్డురోగస్య లక్షణాని | 52 |
| కామలాయాః లక్షణాని | 52 |
| మదాత్యయస్య లక్షణాని | 52 |
| ఉరోఘాతస్య లక్షణాని | 53 |
| జన్తుకార్దితస్య లక్షణాని | 53 |
| గ్రహబాధాయాః పూర్వరూపాణి | 54 |
| బాలరోగాణాం సామాన్యాసాధ్యత్వలక్షణాని | 55 |
| బాలరోగాణాముపక్రమాః | 55 |


## చికిత్సాసంపదీయాధ్యాయః


| | |
|---|---|
| చికిత్సాయాశ్చత్వారః పాదాః | 56 |
| భిషజో గుణాః | 57 |
| భేషజసంపత్ | 57 |
| ఆతురసంపత్ | 57 |
| పరిచారకసంపత్ | 58 |
| చతుఃషు పాదేషు భిషజః శ్రేష్ఠత్వమ్ | 58 |


## రోగాధ్యాయః


| | |
|---|---|
| రోగాణాం ప్రభేదవిషయే మహర్షీణాం మతాని | 60 |
| రోగాణాం అసంఖ్యేయత్వే హేతుః | 61 |
| రోగాణాం అధిష్ఠానద్వయమ్ | 61 |
| వ్యాధేః ప్రకృతేశ్చ లక్షణమ్ | 61 |
| రోగాణాం ద్వివిధా ప్రకృతిః | 61 |

| | |
|---|---|
| వాతాదిదోషాణాం శరీరే విశిష్టస్థానాని | 62 |
| నిజగన్తురోగయోర్విశేషః | 62 |
| ఓజసః స్వరూపమ్ 63 | |
| ఓజసో వర్ధనాని | 63 |
| వాతాదిసామ్యవైషమ్యయోః ఫలమ్ | 63 |
| అవష్కృతతమానాం వ్యాధీనాం స్థూలతః కథనమ్ | 64 |
| అశీతివాతివికారాణాం నామతో నిర్దేశః | 64 |
| వాయోః స్వరూప, కర్మ, ఉపక్రమాశ్చ | 65, 66 |
| చత్వారింశత్పిత్తవికారాణాం నామతో నిర్దేశః | 67 |
| పిత్తస్య స్వరూపం, కర్మం, ఉపక్రమాశ్చ | 68 |
| కఫజవింశతివికారాణాం నామతో నిర్దేశః | 68 |
| శ్లేష్మణః స్వరూపం, కర్మాణి, ఉపక్రమాశ్చ | 69 |
| వాతిపిత్తశ్లేష్మణాం విష్టోపక్రమాః | 69 |
| ఏకవిధా వ్యాధయః | 70 |
| ద్వివిధాః | 70 |
| త్రివిధాః | 70 |
| చతుర్విధాః వ్యాధయః | 70 |
| పంచవిధాః వ్యాధయః | 70 |
| షడ్విధాః వ్యాధయః | 70 |
| సప్తవిధాః వ్యాధయః | 70 |
| అష్టవిధాః వ్యాధయః | 70 |
| దశవిధాః వ్యాధయః | 71 |
| వింశతివిధాః వ్యాధయః | 71 |
| ఉపద్రవలక్షణమ్ | 71 |
| ఉపద్రవచికిత్సావిచారః | 71 |
| రక్తజవికారాణాం హేతుః | 71 |
| రక్తజా రోగాః | 72 |
| రక్తజానాం రోగాణాం చికిత్సా | 72 |
| బాలోపక్రమే విశేషః | 72 |

## లక్షణాధ్యాయః


బాలానాం శుభాశుభదేహలక్షణవిషయే జీవకస్య ప్రశ్నః 73
కశ్యపస్యోత్తరమ్ 74
శుభాశుభాని నఖలక్షణాని 76
శుభాశుభాని పాదలక్షణాని 77
శుభాశుభాని అఙ్గులీలక్షణాని 77
శుభాశుభాని పార్ష్ణిలక్షణాని 77
శుభాశుభాని ఉత్తరపాదలక్షణాని 77
శుభాశుభాని గుల్ఫలక్షణాని 77
శుభాశుభాని జఙ్ఘాలక్షణాని 78
శుభాశుభాని జానులక్షణాని 78
శుభాశుభాని ఊరులక్షణాని 78
శుభాశుభాని స్ఫిగ్లక్షణాని 78
శుభాశుభాని కుకున్దరలక్షణాని 78
శుభాశుభాని జఘనలక్షణాని 78
శుభాశుభాని వృషణలక్షణాని 78
శుభాశుభాని ప్రజననలక్షణాని 78
శుభాశుభాని మూత్రలక్షణాని 79
శుభాశుభాని యోనిలక్షణాని 79
శుభాశుభాని రోమరాజిలక్షణాని 79
శుభాశుభాని కుక్షిలక్షణాని 79
శుభాశుభాని ఉదరలక్షణాని 79
శుభాశుభాని నాభిలక్షణాని 80
శుభాశుభాని పాయులక్షణాని 80
శుభాశుభాని పార్శ్వలక్షణాని 80
శుభాశుభాని పృష్ఠలక్షణాని 80
శుభాశుభాని అంసలక్షణాని 80
శుభాశుభాని కక్షాలక్షణాని 80
శుభాశుభాని బాహులక్షణాని 8

| | |
|---|---|
| శుభాశుభాని మణిబన్ధలక్షణాని | 81 |
| శుభాశుభాని యవపంక్తిలక్షణాని | 81 |
| శుభాశుభాని కేశభూమిలక్షణాని | 81 |
| శుభాశుభాని గతిలక్షణాని | 81 |
| అప్రశస్తాని శరీరాణి | 81 |
| బాలానా ప్రశస్తాని రుషితాదిని | 81 |
| వక్త్రచక్షుః స్వరరూపైప్రవృత్తమనః సారగుణానాం పరీక్షా | 82 |
| సత్త్వానాం భేదాః | 82 |
| బ్రాహ్మసత్త్వస్య లక్షణమ్ | 82 |
| ప్రాజాపత్యసత్త్వస్య లక్షణమ్ | 82 |
| ఆర్షసత్త్వస్య లక్షణమ్ | 82 |
| ఐన్ద్రసత్త్వస్య లక్షణమ్ | 83 |
| యామ్యసత్త్వస్య లక్షణమ్ | 83 |
| వారుణసత్త్వస్య లక్షణమ్ | 83 |
| కౌబేరసత్త్వస్య లక్షణమ్ | 83 |
| గాన్ధర్వసత్త్వస్య లక్షణమ్ | 83 |
| శుద్ధసత్త్వస్య సామాన్యలక్షణమ్ | 84 |
| అసురసత్త్వస్య లక్షణమ్ | 84 |
| రాక్షససత్త్వస్య లక్షణమ్ | 84 |
| పైశాచసత్త్వస్య లక్షణమ్ | 84 |
| సార్పసత్త్వస్య లక్షణమ్ | 84 |
| యాక్షసత్త్వస్య లక్షణమ్ | 85 |
| భూతసత్త్వస్య లక్షణమ్ | 85 |
| శాకునసత్త్వస్య లక్షణమ్ | 85 |
| రాజససత్త్వస్య సామాన్యలక్షణమ్ | 85 |
| పాశవసత్త్వస్య లక్షణమ్ | 85 |
| మాత్స్య సత్త్వస్య లక్షణమ్ | 86 |
| వానస్పత్యసత్త్వస్య లక్షణమ్ | 86 |
| తామససత్త్వస్య సామాన్యలక్షణమ్ | 86 |

సత్త్వరజస్తమసాం లక్షణాని 86
సత్త్వానురూపం దేహినామాచరణం తత్ఫలం చ 86
సమానసత్త్వయా ధాత్ర్యాః ప్రశస్తత్వమ్ 86
నవవిధసారాణాం నామతో నిర్దేశః 87
త్వక్సారబాలస్య లక్షణమ్ 87
రక్తసారబాలస్య లక్షణమ్ 87


## విమానస్థానమ్ 3 ।


కర్ణాయజయావష్ఠీనం (?) విమానమ్ ?। 88
అవేక్షితగదానా చికిత్సా


## శిష్యోపక్రమణీయం విమానమ్ ?।


శిష్యోపనయనవిధిః 89
గురోర్గుణాః 90
శిష్యానుశాసనమ్ 90
అధ్యయనవిధిః 91
అనధ్యయనకాలాః 91
అధీతాయుర్వేదస్య కర్తవ్యాని 92
తద్విద్యసంభాషావిధిః 93
ఆయుర్వేదవిషయె పఞ్చదశ ప్రశ్నాః 94, 95, 96
ఆయుషో లక్షణమ్ 96
ఆయుర్వేదశబ్దస్య నిరుక్తిః 96
ఆయుర్వేదస్యాష్టాఙ్గాని 96
ఆయుర్వేదస్యోత్పత్తిః 97
బ్రాహ్మణక్షత్రియవైశ్యైః 97
కిమర్థమాయుర్వేదోఽధ్యేయః 97
కౌమారభృత్యతన్త్రస్యాష్టస్వఙ్గేష్వాద్యత్వమ్ 97
ఆయుర్వేదస్య పఞ్చమవేదత్వప్రతిపాదనమ్ 98
ఆయుర్వేదస్య నిత్యత్వప్రతిపాదనమ్ 98
ఆయుర్వేదస్య వాతపిత్త కఫాశయత్వ ప్రతిపాదనమ్ 98
వాతిపిత్తశ్లేష్మప్రకృతీనాం లక్షణాని 98

## శారీరస్థానమ్ 4


| | |
|---|---|
| ఋతువిభాగః | 99 |
| యుగవిభాగేన కాలవిభాగః | 100 |
| సృష్ట్యుత్పత్తిక్రమః | 103 |
| అష్టౌ ప్రకృతయః | 103 |
| పఞ్చ బుద్ధీన్ద్రియాణి | 103 |
| పఞ్చ కర్మేన్ద్రియాణి | 103 |
| పఞ్చ ఇన్ద్రియార్థాః | 103 |
| మనసోఽతీన్ద్రియత్వమ్ | 103 |
| క్షేత్రక్షేత్రజ్ఞనిరూపణమ్ | 103 |
| ఆత్మనో లిఙ్గాని | 103 |
| మనసో లక్షణమ్ | 104 |
| పఞ్చమహాభూతాని | 104 |
| మహాభూతానాం గుణాః | 104 |
| నవ ద్రవ్యాణి | 104 |
| గుణానాం ద్రవ్యాశితత్వమ్ | 104 |
| ధాజినాం విశిష్టా గుణాః | 104 |
| ఇన్ద్రియాణాం విప్రకృష్టసన్నికృష్ట వృత్తిత్వమ్ | 104 |
| సర్వేన్ద్రియాణాం స్పర్శనలక్షణత్వమ్ | 104 |


### అసమానగోత్రీయశారీరాధ్యాయః ?


| | |
|---|---|
| గర్భాభివృద్ధిక్రమః, చతుర్థాదిమాసేషు గర్భిణ్యా లిఙ్గాని చ | 106 |


### గర్భావక్రాన్తిశారీరాధ్యాయః ?।


| | |
|---|---|
| జీవస్య గర్భేఽవక్రమణమ్ | 108 |
| గర్భస్య శరీరావయవాభినిర్వృత్తివిషయే జీవకస్య ప్రశ్నాః | 109 |
| కశ్యపస్యోత్తరమ్ | 110 |
| గర్భస్యాకాశాదిమహాభూతజాః | 110 |
| శరీరావయవాః | 110 |
| గర్భస్య మాతృజాః | 110 |

గర్భస్య పితృజాః 110
గర్భస్య ఆత్మజాః శారీరభావాః 110
గర్భస్య సాత్మ్యజాః శారీరభావాః 110
గర్భస్య రసజాః శారీరభావాః 110
సత్త్వస్యౌపపాదుకత్వకథనమ్ 110
హృదయయకృత్ప్లీహఫుప్ఫుసనిరూపణమ్ 111
గర్భాశయ-గుద-వస్తీనాం నిరూపణమ్ 111
అష్టావాశయాః 111
గర్భస్య మాతృజాః పితృజాశ్చ ధాతవః 111
దేహస్య షట్కోశత్త్వమ్ 111

## శరీరవిచయశారీరాధ్యాయః ?।

అవయవవిభాగేనాస్థ్నాం గణనా 113
దశ ప్రాణాయతనాని 113
త్రీణి మహామర్మాణి 114
కోష్ఠాఙ్గాని 114
ప్రత్యఙ్గాని 114
ద్వివిధాని స్రోతాంసి 115
దశ మాతృసిరాః 115
దేహస్వరూపమ్ 115
ధమన్యః 116
రోమకూపాని 116
రోమకూపేభ్యః స్వేదప్రవృత్తిః 116
శుక్రప్రవృత్తికాలః 118
మహాభూతానామన్యోఽన్యాశయత్వమ్ 118
దేహావయవసౌక్ష్మ్యస్య సుదుర్వచత్వమ్ 118

## జాతిసూత్రీయశారీరాధ్యాయః ?।

స్వభావస్య మనుష్యాద్యాకృతిభేద నిర్వర్తకత్వమ్ 119
శరిరాభినిర్వృత్తౌ వాయుపరమాణూనాం కార్యమ్ 120

స్వభావతః ప్రజానిర్వృత్తౌ 120
స్త్రీపుంసయోరుపచార 120
శుక్రశోణితయోరభివ్యక్తేః కాలవేశిత్వమ్ 120
కదా శుక్రశోణితే పూర్ణే భవతః 120
ఋతుకాలః 121
పుత్రకామః కన్యార్థీ చ కదా స్త్రియ ముపేయాత్ 121
గర్భాధానవిధిః 121
పుత్రీయా ఇష్టిః 122
ఆహారస్య ధాతుపోషకత్వమ్ 124
ధాతూనాం ధాతుపోషకత్వమ్ 124
ధాతూనాం తత్సమగుణైస్తత్పోషణమ్ 124
గర్భిణ్యై హితాని 125
గర్భిణ్యా హితం వేశ్మ 125
గర్భిణ్యా హితా చర్యా 126
ఆసన్నప్రసవాయా లక్షణాని 127
తత్ర కర్తవ్యాని 127-128
శీఘ్రప్రసవకరా యోగాః 128
ప్రసవసమయే కర్తవ్యమ్ 129-131

## ఇన్ద్రియస్థానమ్ 5 ।

## ఓషధభేషజేన్ద్రియాధ్యాయః 12

ఔషధభేషజయోర్విశేషః 132
ఔషధభేషజయోర్గుణాలాభేఽచికిత్స్యత్వం 133
మాసాన్తికం రిష్టమ్ 133
మాసార్ధికం 133
స్కన్దాదిగ్రహబాధసూచకాని స్వప్నాని 134
అఫలాః స్వప్నాః 136
ఫలవన్తః 136
దుఃస్వప్నఫలమ్ 137

శుభం స్వప్నదర్శనమ్ 138

దుఃస్వప్నశాన్తిః 138

## చికిత్సాస్థానమ్

## జ్వరచికిత్సాధ్యాయః

జ్వరనిదానచికిత్సావిషయే జీవకస్య ప్రశ్నాః 139

## గర్భిణీచికిత్సితాధ్యాయః ?।

పరికర్తికాహరా యోగాః 141

ప్రవాహికాహరా యోగాః 141

కామలాహరా యోగాః 142

హృచ్ఛూలహరా యోగాః 142

తృష్ణావాతహరో యోగః 142

ఊర్ధ్వానిలహరో యోగః 143

హిక్కాశ్వాసహరో లేహః 143

దీపనీయో యోగః 143

గర్భిణ్యాః పథ్యాపథ్యమ్ 143

## దుష్ప్రజాతాచికిత్సితాధ్యాయః ?।

దుష్ప్రజాతాయాః సామాన్యచికిత్సా 144

దుష్ప్రజాతావ్యాధీనాం నిదానమ్ 145

దుష్ప్రజాతావ్యాధీనాం నామతో నిర్దేశః 145

దుష్ప్రజాతారోగేషు త్రైవృతస్నేహః 147

## బాలగ్రహచికిత్సితాధ్యాయః ?।

రేవత్యా వరప్రాప్తిః 148

రేవత్యా వింశతినామాని 149

రేవతీపూజనఫలమ్ 149

రేవతీరోషజనితా రోగాః 151

రేవత్యాశ్చికిత్సా 151

పూతనాగ్రహోత్పత్తిః 153

| | |
|---|---|
| పూతనాయా నామాని | 153 |
| పూతనాయా చికిత్సా | 154 |
| ముఖమణ్డికాయాశ్చికిత్సా | 154 |
| శీతపూతనార్దితే బాలే చికిత్సా | 159 |
| సర్వగ్రహాణాం సామాన్య చికిత్సా | 160 |

## ప్లీహహలీమకచికిత్సితాధ్యాయః ?।

| | |
|---|---|
| హలీమకలక్షణాని | 161 |
| హలీమక సామాన్యచికిత్సా | 161 |
| ప్లీహవృద్ధౌ ఆమలకీఘృతమ్ | 162 |
| వాతోత్తరే ప్లీహరోగే కతిపయయోగాః | 162 |

## ఉదావర్తచికిత్సితాధ్యాయః ?।

| | |
|---|---|
| ఆనాహోదావర్తయోర్నిదానపూర్వికా సంప్రాప్తిః | 163-164 |
| ఉదావర్తభేదాః | 164 |
| ఉదావర్తస్య సామాన్యలక్షణాని | 164 |
| ఉదావర్తస్య పూర్వరూపాణి | 164 |
| ఉదావర్తచికిత్సా | 165 |

## రాజయక్ష్మచికిత్సితాధ్యాయః ?।

| | |
|---|---|
| రాజయక్ష్మణి పిప్పలీక్షీరమ్ | 167 |
| రాజయక్ష్మణి పిప్పలీవర్ధమానకమ్ | 168 |
| రాజయక్ష్మణి నాగబలాప్రయోగః | 168 |
| రాజయక్ష్మణి మణ్డూకపర్ణీశుణ్ఠీబ్రాహ్మీమధుకానాం ప్రయోగాః | 169 |
| రాజయక్ష్మణి ఆజం రసాయనమ్ | 169 |
| రాజయక్ష్మణి మహాభయారిష్టః | 170 |
| రాజయక్ష్మణి ఇన్ద్రాణీఘృతమ్ | 171 |
| రాజయక్ష్మణి లశునప్రయోగః | 171 |
| రాజయక్ష్మణి ద్రాక్షాసర్పిః, పీలుఘృతం చ | 171 |
| రాజయక్ష్మణి దైవవ్యపాశ్రయచికిత్సా | 172 |

## గుల్మచికిత్సాధ్యాయః ?।


| | |
|---|---|
| గుల్మస్య భేదాః | 173 |
| గుల్మస్య సామాన్య సంప్రాప్తిః | 174 |
| వాతగుల్మస్య నిదానపూర్వికా సంప్రాప్తిః | 174 |
| గుల్మానాం పూర్వరూపమ్ | 174 |
| వాతగుల్మస్య లక్షణమ్ | 174 |
| పిత్తగుల్మస్య లక్షణమ్ | 174 |
| కఫగుల్మస్య లక్షణమ్ | 175 |
| సాన్నిపాతికగుల్మస్య లక్షణమ్ | 175 |
| రక్తగుల్మస్య నిదానసంప్రాప్తిలక్షణాని | 175 |
| గుల్మస్య సాధ్యాసాధ్యవిచారః | 175 |
| గుల్మస్య చికిత్సాసూత్రమ్ | 176 |
| వాతగుల్మే దశాఙ్గం ఘృతమ్ | 176 |
| వాతగుల్మే షట్పలం ఘృతమ్ | 177 |
| వాతగుల్మే శైశుకం ఘృతమ్ | 177 |
| గుల్మే సంశోధనం | 177 |
| గుల్మే భోజనమ్ | 178 |
| గుల్మే పిప్పల్యాదివటకాః | 178 |
| వాతగుల్మే హితమన్నపానమ్ | 178 |
| వాతగుల్మే వస్తిః | 178 |
| వాతగుల్మే హరీతకీప్రయోగః | 178 |


## కుష్ఠచికిత్సాధ్యాయః ?।


| | |
|---|---|
| కుష్ఠపూర్వరూపాణి | 179 |
| వాతపిత్తకఫసన్నిపాతోత్తరాణాం కుష్ఠానాం లిఙ్గాని | 180 |
| దోషవిశేషైః కుష్ఠవిశేషోత్పత్తిః | 181 |
| కుష్ఠేషు సాధ్యాసాధ్యవిభాగః | 181 |
| కుష్ఠానామాశయభూతా ధాతవః | 181 |
| సిధ్మస్య లక్షణమ్ | 181 |
| విచర్చికాయాః లక్షణమ్ | 181 |

| | |
|---|---|
| పామాయాః లక్షణమ్ | 181 |
| దద్రోః లక్షణమ్ | 181 |
| కిటిభస్య లక్షణమ్ | 182 |
| కపాలస్య లక్షణమ్ | 182 |
| మహారుష్కస్య లక్షణమ్ | 182 |
| మణ్డలస్య లక్షణమ్ | 182 |
| విషజస్య లక్షణమ్ | 182 |
| పౌణ్డరీకస్య లక్షణమ్ | 182 |
| శ్విత్రస్య లక్షణమ్ | 182 |
| ఋష్యజిహ్వస్య లక్షణమ్ | 182 |
| శతారుష్కస్య లక్షణమ్ | 182 |
| ఔదుమ్బరస్య లక్షణమ్ | 182 |
| కాకణస్య లక్షణమ్ | 182 |
| చర్మదలస్య లక్షణమ్ | 182 |
| ఏకకుష్ఠస్య లక్షణమ్ | 182 |
| విపాదికాయాః లక్షణమ్ | 182 |
| కుష్ఠేషు దోషవిశేషేణ చికిత్సా | 183 |

## మూత్రకృచ్ఛ్రచికిత్సితాధ్యాయః ?।

| | |
|---|---|
| మూత్రకృచ్ఛ్రస్య సంప్రాప్తిః | 184 |
| దోషభేదేన మూత్రకృచ్ఛ్రస్య లక్షణ | 184 |
| మూత్రకృచ్ఛ్రప్రమేహయోర్విశేషః | 185 |
| మూత్రకృచ్ఛ్రే కితపయయోగః | 186 |
| మూత్రకృచ్ఛ్రప్రమేహయోశ్చికిత్సాయాం విశేషః | 186 |
| సరక్తే మూత్రకృచ్ఛ్రేఽన్యే కతిపయయో | 187 |
| శర్కరాశ్మర్యోర్లక్షణం చికిత్సా చ | 188 |

## ద్విప్రణీయచికిత్సితాధ్యాయః ? ।

| | |
|---|---|
| వ్రణవిషయే జీవకస్య ప్రశ్నాః | 190 |
| కశ్యపస్యోత్తరమ్ | 191 |
| నిజాగన్తుభేదేన వ్రణస్య ద్వైవిధ్యమ్ | 191 |

దోషభేదేన వ్రణానాం లిఙ్గాని 191
వ్రణానాం నవవిధ ఉపక్రమః 192
దోషభేదేన వ్రణోపక్రమాః 192
వ్రణబన్ధనవిధిః 193
వ్రణే కల్కాదానమ్ 193
పచ్యమానవ్రణలక్షణమ్ 194
పక్వవ్రణలక్షణమ్ 194
తత్రచికిత్సా 194
వ్రణే సవర్ణకరణో యోగః 195
వ్రణే రోమసంజననో 195
బాలానామష్టౌ పిడకాః 196
తాసాం నామాని 196
శరావికా-కచ్ఛపికా-జాలినీ-సర్షపికాః 196
అలజీ-వినతానాం లక్షణాని 196
విద్రధ్యాః లక్షణాని 196
అరుంషికాయాః లక్షణాని 196
పిడకానాం చికిత్సాసూత్రమ్ 197
అరుంషికాణాం చికిత్సా 197
అరకీలికాయా లక్షణం చికిత్సా చ 198
బాలానామాగన్తువ్రణచికిత్సా 199
బాలానాం దద్రోర్నిదానం చికిత్సా చ 200
బాలానాం రాత్రౌ స్నేహమర్దనోపదేశః 200
బాలానాం దుస్సహగ్రహజనితవ్రణచికిత్సా 201
ద్వివ్రణీయచికిత్సితోపసంహారః 202

## ప్రతిశ్యాయచికిత్సితాధ్యాయః ?।

ప్రతిశ్యాయస్య నిదానపూర్వికా సంప్రాప్తిః 203
ప్రతిశ్యాయస్య సామాన్యలక్షణమ్ 204
ప్రతిశ్యాయస్య భేదాః 205
ప్రతిశ్యాయస్య వాతికాదిభేదేన లక్షణాని 205
ప్రతిశ్యాయస్య చికిత్సా 206

## ఉరోఘాతచికిత్సితాధ్యాయః ?।


| | |
|---|---|
| ఉరోఘాతస్య నిదానమ్ | 208 |
| ఉరోఘాతస్య చికిత్సా | 208 |


## శోథచికిత్సితాధ్యాయః ?।


| | |
|---|---|
| శోథస్య నిదానపూర్వికా సంప్రాప్తిః | 210 |
| శోథస్య వాతికాదిభేదేన లక్షణాని | 210 |


## కృమిచికిత్సితాధ్యాయః ?।


| | |
|---|---|
| బాలానాం కృమిరోగే విడఙ్గఘృతమ్ | 211 |
| బాలానాం కృమిరోగే పథ్యమ్ | 212 |
| బాలానాం కృమిరోగే ధాత్ర్యా ఔషధాదిసేవనం కర్తవ్యం | 212 |
| బాలానాం కృమిరోగే గుదే కటుతైల ప్రయోగః | 212 |


## మదాత్యయచికిత్సాధ్యాయః ? ।


| | |
|---|---|
| మద్యోత్థరోగభేదాః | 213 |
| పానాత్యయస్య లక్షణమ్ | 213 |
| పానవిభ్రమస్య హేతువులు | 213 |
| పానాపక్రమస్య హేతువులు | 214 |
| మద్యగుణాః | 214 |
| అతిసేవితమద్యదోషాః | 215 |
| మదాత్యయస్య సామాన్యలక్షణమ్ | 215 |
| మదాత్యయస్య వాతాజాదిభేదేన లక్షణాని | 216 |
| మదాత్యయే లఙ్ఘనమ్ | 217 |
| మదాత్యయే తర్పణమ్ | 217 |
| మదాత్యయే మద్యప్రయోగః | 217 |
| మదాత్యయే ఆహారవిధిః | 218 |
| మదాత్యయే విహారః | 218 |
| మదాత్యయే వర్జ్యాని | 220 |
| మదాత్యయే కతిపయయోగాః | 220 |

## ఫక్క చికిత్సాధ్యాయః


| | |
|---|---|
| ఫక్క లక్షణమ్ | 222 |
| ఫక్క నిదానమ్ | 222 |
| ఫక్క భేదాః, తేషాం లక్షణాని చ | 224 |
| ఫక్క చికిత్సా | 225 |


## ధాత్రీచికిత్సితాధ్యాయః ?।


| | |
|---|---|
| ధాత్రీచికిత్సావిషయే జీవకస్య ప్రశ్నాః | 229 |
| కశ్యపస్యోత్తరమ్ | 229 |
| అగ్నిభేదేన ధాత్ర్యాశ్చికిత్సా | 230 |
| మేదస్విన్యాః ధాత్రీశ్చికిత్సా | 231 |
| ధాత్రీరోగే బలాతైలమ్ | 232 |
| బలాతైలాతిదేశేనాన్యేషాం తైలానాం విధానమ్ | 233 |
| షష్ఠీగ్రహస్య నిదానం చికిత్సా చ | 236 |
| ధాత్రీణామజీర్ణచికిత్సా | 237 |
| కౌమారభృత్యస్య భిషజః ప్రశంసా | 238 |
| మాతుః ప్రశంసా | 238-239 |


## సిద్ధిస్థానమ్ 7 ।

## రాజపుత్రీయ సిద్ధిః


| | |
|---|---|
| వస్తికర్మవిషయే జీవకస్య ప్రశ్నాః | 240 |
| కశ్యపస్యోత్తరమ్ | 241 |
| బాలస్య కదా బస్తికర్మ కార్యమిత్యత్ర | 242 |
| నానామునీనాం మతాని | 242 |
| వస్తిదానవిధిః | 243 |
| ఏకాన్తర వస్తివిధానమ్ | 244 |
| నిరూహవస్తిగుణాః | 245 |
| నిరూహయోగ్యా నరాః | 245-246 |
| వస్తికర్మప్రశంసా | 247 |

## త్రిలక్షణా సిద్ధిః 2 ।


| | |
|---|---|
| పఞ్చకర్మసు త్రివిధయోగలక్షణాన్యవేక్షేత | 248 |
| విశోధనం కదా దేయమ్ | 248 |
| విరేచనగుణాః | 249 |
| దుర్వాన్తలక్షణమ్ | 249 |
| అతివాన్తలక్షణమ్ | 249 |
| సమ్యగ్విరిక్తలక్షణమ్ | 250 |
| దుర్విరిక్తస్య లక్షణమ్ | 250 |
| నస్యభేదాః | 250 |
| నస్యస్య సమహీనాతియోగలక్షణాని | 251 |
| స్వనువాసితలక్షణమ్ | 251 |
| దురనువాసితలక్షణమ్ | 251 |
| సమ్యఙ్నిరూహలిఙ్గాని | 251 |
| దుర్నిరూహలక్షణమ్ | 251 |
| అతినిరూఢలక్షణమ్ | 251 |
| కర్మవస్తిలక్షణమ్ | 251 |


## వమనవిరేచనీయా సిద్ధిః 3 ।


| | |
|---|---|
| వమనౌషధపానవిధిః | 253 |
| వమనస్య వేగసంఖ్యయా హీనమధ్యోత్తమ విభాగః | 254 |
| వమనానన్తరం కర్తవ్య ఉపచారః | 255 |
| బాలరోగే శిశుమాత్రోరుభయోరపి సంశోధనోపదేశః | 256 |
| విరేచనౌషధదానవిధిః | 258 |
| ఉత్తమవమనవిరేచయోర్లక్షణమ్ | 258 |
| వమనవిరేచనయోర్వ్యాపదస్తచ్చికిత్సా చ | 261-264 |


## నస్తఃకర్మీయా సిద్ధిః 4 ।


| | |
|---|---|
| నస్యభేదాః | 265 |
| నస్యదానవిధిః | 266 |

ప్రధమనావపీడనయోర్విధిః 266
నస్యదానే పరిహార్యాణి 267
పరిహార్యాణ్యపరిహరతో వ్యాపదస్తాసాం చికిత్సా చ 268
దత్తనస్యస్య హిత ఆహారో విహారశ్చ 270


## క్రియాసిద్ధిః


పఞ్చకర్మణి అజీర్ణమైథునయానోచ్చైర్భాష్య దివాస్వాపాతిచఙ్క్రమణస్థానాసాత్మ్యదివర్జనోపదేశః 271
అజీర్ణాదిసేవనజా వ్యాపదస్తాసాం చికిత్సా చ 272
వర్జితా బస్తయః 273
వస్తిప్రణేతృదోషజా వ్యాపదస్తాసాం చికిత్సా చ 273


## వస్తికర్మీయా సిద్ధిః 6 ।


వస్తికర్మణో ఽయోగాతియోగలక్షణం తచ్చికిత్సా చ 275
భృశముత్పీడితవస్తేర్వ్యాపదస్తచ్చికిత్సా చ 276


## పఞ్చకర్మీయా సిద్ధిః 7 ।


పఞ్చకర్మవిషయే జీవకస్య ప్రశ్నాః 279
వమనానర్హా రోగాః 280
వమనార్హా రోగా రోగిణశ్చ 280
విరేచనార్హా రోగాః 281
అవిరేచ్యాః 282
శిరోవిరేచనార్హా రోగాః 282
స్నేహనస్యయోగ్యాః 282
అనువాసనార్హాః 282
అనువాసనాయోగ్యాః 283
నిరూహణార్హాః 283
అనిరూహ్యాః 283
నిరూహానువాసనయోః ప్రమాణమ్ 284
లఙ్ఘనీయా రోగాః 284
బృంహణీయా రోగాః 284

## మఙ్గలసిద్ధిః 8 ।


| | |
|---|---|
| గృహస్థార్మఙ్గలాన్యేవ | 285 |
| అనువాసననిరూహయోర్లక్షణమ్ | 286 |
| అనువాసనార్థై శైశుకః స్నేహః | 286 |
| కతిపయనిరూహయోగాః | 287 |


## కల్పస్థానమ్ 7 ।

## ధూపకల్పాధ్యాయః 4 ।


| | |
|---|---|
| కతిపయధూపయోగాః | 289 |
| కౌమారో ధూపః | 289 |
| అపస్మారగ్రహోపహో ధూపః | 290 |
| మాహేశ్వరః ధూపః | 290 |
| ఆగ్నేయః ధూపః | 290 |
| భద్రఙ్కరః ధూపః | 290 |
| రక్షోఘ్నః ధూపః | 290 |
| ప్రేతనివారణః ధూపః | 291 |
| దశాఙ్గః ధూపః | 291 |
| మోహః ధూపః | 291 |
| వారుణః ధూపః | 291 |
| చతురఙ్గికః ధూపః | 292 |
| నన్దకః ధూపః | 292 |
| కర్ణధూపః | 292 |
| శ్రీధూపః | 292 |
| గ్రహఘ్నధూపః | 292 |
| పుణ్యో ధూపః | 292 |
| శిశుకః ధూపః | 293 |
| బ్రాహ్మధూపః | 293 |
| ప్రతిధూపాః | 293 |
| అరిష్టో ధూపః | 294 |

| | |
|---|---|
| అపస్మారనాశనో ధూపః | 294 |
| సర్వరోగహరః ధూపః | 294 |
| గణధూపః | 294 |
| స్వస్తికో ధూపః | 294 |
| గ్రహనాశనాః పఞ్చ ధూపాః | 295 |
| గృహధూపః | 295 |
| ధూపానాముపయోగః | 295 |
| ధూపనిర్మాణవిధిః | 296 |
| ధూపభేదా | 296 |
| ధూపానా ప్రాగుత్పత్తిః | 297 |
| ధూపాభిమన్త్రణమ్ | 298 |

## లశునకల్పాధ్యాయః 5 ।

| | |
|---|---|
| లశునవిషయే జీవకస్య ప్రశ్నాః | 300 |
| కశ్యపస్యోత్తరమ్ | 301 |
| లశునస్య ప్రాగుత్పత్తిః | 301 |
| లశునస్య రసవిపాకగుణాః | 302 |
| లశునప్రయోగానర్హాః | 305 |
| లశునప్రయోగార్హః కాలః | 305 |
| లశునప్రయోగవిధిః | 306 |
| లశునప్రయోగే వర్జ్యాని | 308 |
| లశునోపద్రవప్రతీకారః | 309 |
| కతిపయలశునకల్పాః | 310 |
| గన్ధమహన్నామ లశునకల్పః | 310-318 |

## కటుతైలకల్పాధ్యాయః 6 ।

| | |
|---|---|
| ప్లీహరోగే కటుతైలకల్పః | 319 |
| ప్లీహరోగే హితో విహారః | 320 |
| ప్లీహోదరహరాః కతిపయయోగాః | 321-323 |

## షట్కల్పాధ్యాయః 7 ।


| | |
|---|---|
| బాలానామక్షిరోగోపశమనవిషయే జీవకస్య ప్రశ్నః | 324 |
| కశ్యపస్యోత్తరమ్ | 325 |
| అక్షిరోగే చక్షుష్యాకల్పః | 326 |
| పుష్పక-రోచనా-రసాఞ్జన-కతకఫలానాం కల్పాః | 326 |
| చక్షుష్యా-రోచనా-పుష్పక-రసాఞ్జన-కతక ఫలానాం గుణాః | 327 |
| పఞ్చేన్ద్రియవివర్ధనం పాఞ్చభౌతికం తైలం | 329 |


## శతపుష్పాశతావరికల్పాధ్యాయః 8 ।


| | |
|---|---|
| శతపుష్పాశతావరీకల్పవిషయే జీవకస్య ప్రశ్నః | 331 |
| కశ్యపస్యోత్తరమ్ | 331 |
| శతపుష్పాగుణాః | 331 |
| శతావరీగుణాః | 332 |
| శతపుష్పాశతావరీకల్పార్హాః | 333 |
| శతపుష్పాకల్పాః | 333 |
| శతావరీకల్పాః | 335 |


## రేవతీకల్పాధ్యాయః 9 ।


| | |
|---|---|
| రేవత్యాః ప్రాగుత్పత్తిః | 336 |
| కథంభూతాం స్త్రియం జాతహారిణీ సజ్జతే | 339 |
| కథంభూతాన్మనుష్యాఞ్జాతహారిణ్యావిశతి | 339 |
| జాతహారిణ్యావిష్టాయాః స్త్రియా లక్షణాని | 341 |
| జాతహారిణ్యా భేదాస్తేషాం లక్షణాని చ | 342 |
| కస్యామవస్థాయాం జాతహారిణ్యావిశతి | 352 |
| యాః స్త్రియ ఆవిశ్య జాతహారిణ్యన్యాం స్త్రియం ప్రవిశతి తాసాం వర్ణనమ్ | |
| తిరశ్చ్యా జాతహారిణ్యా వర్ణనమ్ | 352 |
| జాతహారిణీగ్రస్తస్య శిశో రూపాణి | 362 |
| ప్రజావరణబన్ధవిధిః | 365 |

## భోజనకల్పాధ్యాయః 10 ।


| | |
|---|---|
| భోజనవిషయే జీవకస్య ప్రశ్నః | 370 |
| బుభుక్షితపిపాసితయోర్లక్షణాని | 372 |
| తత్రోపచారః | 373 |
| తృష్ణాయా నిదానమ్ | 373 |
| అపతర్పితస్య లిఙ్గాని | 373 |
| మన్దాశితస్య లిఙ్గాని | 374 |
| అత్యశితమన్దాశితయోశ్చికిత్సా | 374 |
| సమ్యగ్భుక్తవతో లక్షణాని | 374 |
| భోజనపానకాలౌ | 375 |
| భోజ్యానుపూర్వీవర్ణనమ్ | 375 |
| యేషాం శీతం జలం పథ్యమ్ | 377 |
| యేషు దేశేషు యద్యత్ సాత్మ్యం | 379 |
| తద్దేశవాసినస్తైరేవ భోజ్యైరుపక్రమ్యాః | 380 |
| పేయా గుణాః | 382 |
| ఆమాశయవర్ణనమ్ | 383 |
| యేషాం మాంసరసో హితః, యేషాం చాహితః | 384 |
| తక్రగుణాః | 385 |
| మణ్డయూషయోర్గుణాః | 385 |
| యవాగూగుణాః | 388 |
| క్షీరగుణాః | 390 |
| ఇక్షురసగుణాః | 395 |


## విశేషకల్పాధ్యాయః 11 ।


| | |
|---|---|
| సన్నిపాతజ్వరవిషయే జీవస్య ప్రశ్నః | 399 |
| కశ్యపస్యోత్తరమ్ | 399 |
| సన్నిపాతజ్వరహేతవః | 401 |
| సన్నిపాతజ్వరస్య దుశ్చికిత్స్యత్వమ్ | 402 |
| సన్నిపాతజ్వరస్య పూర్వరూపాణి | 403 |
| సన్నిపాతజ్వరస్య భేదాస్తేషాం లక్షణాని చ | 403 |

| | |
|---|---|
| సన్నిపాతజ్వరే శీతజలఘృతయోర్నిషేధః | 409 |
| సన్నిపాతజ్వరే కో దోష ఆదావుపక్రమ్య ఇత్యత్ర విచారః | 410 |
| సన్నిపాతజ్వరే క్షౌద్రనిషేధః | 411 |
| సన్నిపాతజ్వరే ప్రారమ్భోపక్రమాః | 411 |
| సన్నిపాతజ్వరే లఙ్ఘనమ్ | 411 |
| సన్నిపాతజ్వరే స్వేదనమ్ | 412 |
| సన్నిపాతజ్వరే తృష్ణాప్రశమనాయ పానీయమ్ | 414 |
| సన్నిపాతజ్వరే పేయాయూషరసాది విధానమ్ | 415 |
| సన్నిపాతజ్వరే విరేచనమ్ | 417 |
| సన్నిపాతజ్వరే కషాయయోగాః | 418 |
| సన్నిపాతజ్వరే ఉరఃక్షతోపద్రవలక్షణమ్ | |
| సన్నిపాతజ్వరే పిత్తప్రకోపచికిత్సా | 420 |
| సన్నిపాతజ్వరే కటుకం సర్పిః | 421 |
| నివృత్తసన్నిపాతో యథా రక్ష్యః | |
| సన్నిపాతస్యాసాధ్యలక్షణమ్ | 422 |
| నివృత్తసన్నిపాతస్య హిత ఆహారో విహారశ్చ | 424 |
| సన్నిపాతజ్వరే వర్జనీయాని | 424 |
| సన్నిపాతజ్వరే పథ్యాన్యన్నపానాని | 425 |


## సంహితాకల్పాధ్యాయః 12 ।


| | |
|---|---|
| కాశ్యపసంహితాయాః స్థానాధ్యాయ నిరూపణమ్ | 426 |
| ఏతత్తన్త్రాధ్యయనఫలమ్ | 427 |
| రోగాణాం ప్రాగుత్పత్తిః | 428 |
| అస్య తన్త్రస్య ప్రతిసంస్కారేతిహాసః | 429 |

## ఖిలస్థానమ్ 9 ।

### విషమజ్వరనిర్దేశీయాధ్యాయః 1 ।

| | |
|---|---|
| విషమజ్వరవిషయే జీవకస్య ప్రశ్నాః | 431 |
| కశ్యపస్యోత్తరమ్ | 432 |
| సమవిషమజ్వరయోర్లక్షణమ్ | 432 |
| విషమజ్వరస్య నిదానపూర్వికా సంప్రాప్తిః | 433 |
| విషమజ్వర లక్షణమ్ | 434 |
| విషమజ్వరస్య పునః పునరభ్యాగమనే హేతుః | 435 |
| సతతకాన్యేద్యుష్క-తృతీయకచతుర్థకానాం లక్షణాని | 436 |
| చతుర్థకజ్వరే దైవవ్యపాశ్రయచికిత్సా | 437 |
| పఞ్చమాదిదినే విషమజ్వరానభ్యాగమనే హేతుః | 438 |
| మోక్షకాలే జ్వరాభివర్ధనే హేతుః | 438 |
| జ్వరవిస్పృష్టౌ హేతుః | |
| శీతపూర్వదాహపూర్వజ్వరయోర్హేతుః | 440 |
| జ్వరే శిరోభితాపే పాదశైత్యే చ హేతుః | 441 |
| జ్వరే ఉష్ణోపక్రమే హేతుః | |
| జీర్ణవిషమజ్వరచికిత్సా | 445 |
| విషమజ్వరే దోషాధిక్యేన చికిత్సావిశేషః | 446 |
| విషమజ్వరే సామాన్యచికిత్సా | 447 |

### విశేషనిర్దేశీయాధ్యాయః 2 ।

| | |
|---|---|
| సర్వజ్వరచికిత్సావిషయే జీవకస్య ప్రశ్నాః | 448 |
| కశ్యపస్యోత్తరమ్ | 449 |
| అవస్థాయాం ప్రయుక్తభేషజస్య | 449 |
| గుణకారిత్వమ్ | 450 |
| కస్మిఞ్జ్వరే వమనం న దేయమ్ | 450 |
| జ్వరే శిరోవిరేచనమ్ | 450 |
| జ్వరే దోషబలాబలభేదేన చికిత్సాభేదః | 450 |
| ఆమజ్వరస్య లిఙ్గాని | 451 |

| | |
|---|---|
| నిరామజ్వరస్య లిఙ్గాని | 451 |
| బహిర్మార్గగతజ్వరలక్షణం తత్ర చికిత్సా చ | 451 |
| దోషదుర్బలౌపధదుర్బలక్షణాని చికిత్సా చ | 452 |
| జ్వరాపహో లంఘనాదిక్రమః | 453 |
| జ్వరే కషాయః కదా దేయః | 454 |
| జ్వరే సంశమనమ్ | 454 |
| జ్వరే సర్పిః | 454 |
| జ్వరే విరేచనమ్ | 455 |
| జ్వరే నిరూహానువాసనౌ | 455 |
| జ్వరే విపరీతప్రకృతౌ సతి సుఖసాధ్యత్వమ్ | 455 |
| కేషాం శమనం కేషాం చ శోధనం హితమ్ | 456 |
| శమనశోధనయోర్లక్షణమ్ | 457 |
| శమనీయాని ద్రవ్యాణి | 457 |
| శోధనాని | 457 |
| శమనశోధనాని | 457 |
| దోషోపశమలక్షణమ్ | 458 |
| సంక్షేపతశ్చికిత్సోపదేశః | 459 |
| చికిత్సా కథం విధేయా | 459 |
| ఆర్షప్రయోగాస్తథైవ ప్రయోక్తవ్యాః, తత్రావిజ్ఞాయ ప్రక్షేపాపచయౌ న విధేయౌ | 460 |
| వయఃశరీరాద్యవేక్ష్య మాత్రా విధేయా | 460 |

## భైషజ్యోపక్రమణీయాధ్యాయః 3 ।

| | |
|---|---|
| భైషజ్యోపక్రమాదివిషయే జీవకస్య ప్రశ్నాః | 461 |
| కశ్యపస్యోత్తరమ్ | 463 |
| రోగభేదాః | 464 |
| శారీరవ్యాధిహేతవః | 464 |
| మానసవ్యాధిహేతవః | 464 |
| శారీరమానసరోగయోః ప్రతీకారః | 464 |
| నిజాగన్తుభేదేన రోగద్వైవిధ్యమ్ | 464 |
| ఔషధభేదాః, తల్లక్షణం చ | 465 |

| | |
|---|---|
| కషాయశబ్దనిరుక్తిః | 465 |
| కీదృశం భేషజం రాజార్హే భవతి | 466 |
| సప్తవిధకషాయభేదాస్తేషాం లక్షణాని చ | 466 |
| దశౌషధకాలాః | 468 |
| కస్యామవస్థాయాం కేషు చ భేషజం న ప్రయోజ్యమ్ | 470 |
| ఊనద్వాదశవర్షాణామేకాన్తేన | 471 |
| భేషజదాననిషేధః | 471 |
| కీదృశం భేషజం న యోజ్యమ్ | 471 |
| కీదృశం భేషజమవచార్యమ్ | 471 |
| ఔషధదానవిధిః | 472 |
| పీతౌషధేన వర్జ్యాని | 472 |
| జీర్యమాణభేషజలిఙ్గాని | 472 |
| అన్నకాలస్య లక్షణమ్ | 473 |
| త్రివిధవయోభేదాః | 473 |
| వయోభేదేన భేషజమాత్రాభేదః | 474 |
| భేషజమాత్రానిర్ణయేఽగ్న్యృతుసాత్మ్యాదీన్యపేక్షేత | 478 |
| యోగస్య భిషజః ప్రశంసా | 478 |
| తీక్ష్ణమృదుమధ్యౌషధయోగ్యా నరాః | 480 |

## యూషనిర్దేశీయాధ్యాయః 4 ।

| | |
|---|---|
| ఆహారప్రశంసా | 482 |
| ఆహారభేదాః | 483 |
| ఆహారగుణః | 484 |
| యూషగుణాః | 484 |
| యూషనిరుక్తిః | 484 |
| యూషయవాగ్వోర్లక్షణమ్ | 485 |
| యూషభేదాః | 485 |
| యూషరాగషాడవపానకానాం లక్షణమ్ | 486 |
| వాతరోగే హితా యూషాః | 487 |
| క్వాథకల్కయోః పర్యాయాః | 487 |

| | |
|---|---|
| ముద్గయూషః | 487 |
| విరసికాయూషః | 488 |
| రోచనయూషః | 489 |
| దాడిమయూషః | 489 |
| ధాత్రీయూషః | 490 |
| చిత్రకయూషః | 490 |
| మూలకయూషః | 490 |
| పఞ్చకోలయూషః | 490 |
| ధాన్యయూషః | 490 |
| కులత్థయూషః | 490 |
| ఫలయూషః | 490 |
| పుష్పయూషః | 490 |
| పత్రయూషః | 490 |
| వల్కలయూషః | 490 |
| పల్లవయూషః | 490 |
| కామ్బలికయూషః | 490 |
| మహాయూషః | 491 |
| మూలకయూషః | |
| ఓదనగుణాః | 493 |
| ఓదనదోషాః | 493 |
| యవాగూసాధనపరిభాషా | 494 |
| యవాగూదోషాః | 495 |
| వివిధరోగేషు యవాగూవిధానమ్ | 496 |

## భోజ్యోపక్రమణీయాధ్యాయః 5 ।

| | |
|---|---|
| ఆహారగుణాః | 498 |
| భోజనవిధిః | |
| ఆరోగ్యలిఙ్గాని | 499 |
| అన్నకాలాః | 500 |
| భోజనవిధినోపభుఞ్జతో గుణాః | |

మధురాదిరససాత్మ్యతాయా గుణా దోషాశ్చ 506
ఘృతక్షీరతైలమాంససాత్మ్యతాయా గుణాః 507
భోజనోపకల్పనా 508
అసమ్యక్పరిపాకహేతవః 508
సమశనస్య లక్షణమ్ 509
అధ్యశనస్య లక్షణమ్ 509
ప్రమృతాశనస్య లక్షణమ్ 509
విషమాశనస్య లక్షణమ్ 509
విరుద్ధాశనస్య లక్షణమ్ 509
అజీర్ణాశనస్య లక్షణమ్ 509
అత్యశనస్య లక్షణమ్ 509
చతుర్వింశతిభోజనోపకల్పనాః కేషు యోజ్యాః 509

## రసదోషవిభాగీయాధ్యాయః 6 ।

రసదోషవిభాగజ్ఞస్య భిషజః ప్రశంసా 510
దోషభేదతో వ్యాధీనాం ద్విషష్టిధా కల్పనా 510
రసానాం త్రిషష్టిధా కల్పనా 513
దోషభేదానవేక్ష్య రసా యోజ్యాః 514
కఫజే వ్యాధౌ కటుతిక్తకషాయాః క్రమశో యోజ్యాః 515
పిత్తజే వ్యాధే తిక్తస్వాదుకషాయాః క్రమశో యోజ్యాః 515
వాతజే వ్యాధౌ లవణామ్లకషాయాః క్రమశో యోజ్యాః 516
పూర్వోక్తరసప్రవి నారణాయా జ్వరే ఉదాహరణరూపేణ ప్రయోగదర్శనమ్ 517
దోషవికల్పానవేక్ష్య రసానాం ప్రక్షేపావకర్షౌ విధేయౌ 517
పూర్వోక్తద్విషష్టిదోషభేదానాం విస్తరతో వర్ణనమ్ 518
పూర్వోక్తద్విషష్టిరసభేదానాం విస్తరతో వర్ణనమ్ 523

## సంశుద్ధివిశేషణీయాధ్యాయః 7 ।

సంశోధనమధికృత్య షట్సు ఋతుషు దోషాణాం సంచయప్రకోపోపశమవర్ణనమ్ 527
హేత్వీరితదోషస్య శీఘ్రోపక్రమోపదేశః 528
బహుదోషస్య లక్షణమ్ 529

| | |
|---|---|
| బహుమధ్యాల్పబలేషు దోషేషు చికిత్సా విశేషః | 530 |
| స్నేహనగుణాః | 530 |
| స్వేదనగుణాః | 530 |
| శోధనగుణాః | 531 |
| శోధనవిధిః | 531 |
| శుద్ధస్యాన్నసంసర్జనక్రమః | 532 |
| వమనవిధిః | 534 |
| విరేచనవిధిః | 537 |
| ప్రధానమధ్యమావరశుద్ధిలక్షణమ్ | 538 |
| వమనవిరేచనయోర్వ్యాపదస్తాసాం చికిత్సా చ | 539 |
| కథంభూతం భేషజం సమ్యక్ శుద్ధిమావహతి | 541 |

## వస్తివిశేషణీయాధ్యాయః 8 ।

| | |
|---|---|
| వస్తికర్మణః ప్రశంసా | 543 |
| వస్తికర్మణస్త్రయో భేదాస్తేషాం లక్షణాని చ | 544 |
| చతుర్భద్రాఖ్యశ్చతుర్థో వస్తికల్పః | 547 |
| అయుగ్మవస్తిదానోపదేశః | 547 |
| వస్తికర్మసాధ్యా రోగాః | |
| నిరూహప్రణిధానవిధిః | 553 |
| నిరూహబస్తిప్రమాణోత్కర్షాపకర్షవిధిః | 554 |
| కథంభూతం నిరూహముపకల్పయేత్ | 555 |
| అతోఽన్యథాప్రయోగే వ్యాపదః | 555 |
| కథంభూతో బస్తిః ప్రశస్యతే | 555 |
| నిరూహగుణాః | 556 |
| సమ్యఙ్నిరూఢలిఙ్గాని | 556 |
| నిరూహాయోగాతియోగలిఙ్గాని | 557 |
| నిరూఢస్యానువాసనప్రయోగః | 557 |
| అనువాసనగుణాః | 558 |
| అనువాసనార్థ ఫలతైలమ్ | 559 |

| | |
|---|---|
| అనువాసనార్థ ఏరణ్డబస్తిః | 560 |
| అనువాసనమాత్రా | 561 |
| నిరూహమాత్రా | 561 |
| ప్రధానమధ్యావరా మాత్రా కేషు యోజ్యాః | 562 |


## రక్తగుల్మవినిశ్చయాధ్యాయః 9 ।


| | |
|---|---|
| రక్తగుల్మవిషయే జీవకస్య ప్రశ్నాః | 563 |
| కశ్యపస్యోత్తరమ్ | 565 |
| గర్భాశయస్య రజస ఉత్పత్తేశ్చ వర్ణనమ్ | 565 |
| రక్తగుల్మస్య సంప్రాప్తిః | 565 |
| రక్తగుల్మస్య లక్షణాని | 567 |
| రక్తగుల్మస్య నిరుక్తిః | 569 |
| రక్తగుల్మే గర్భసమానలక్షణోత్పత్తౌ హేతుః | 569 |
| రక్తగుల్మే కాలప్రకర్షే హేతుః | 571 |
| రక్తగుల్మస్య దశమమాసాత్పరముప క్రమ్యత్వే హేతుః | 571 |
| రక్తగుల్మగర్భయోర్విశిష్టలక్షణాని | 572 |
| రక్తగుల్మగర్భయోర్నిశ్చయం విధాయైవ చికిత్సా విధేయా | 573 |
| పూర్ణే ప్రసబకాలే ప్రవర్తమానరక్త నివారణ నిషేధః | 573 |
| రక్తగుల్మే చికిత్సాసూత్రమ్ | 573 |
| రక్తగుల్మే వర్జ్యాని | 574 |
| రక్తగుల్మోపద్రవాః | 574 |
| రక్తగుల్మస్య శైథిల్యకరణ-భేదనార్థే చికిత్సా | 575 |


## అన్తర్వత్నీచికిత్సితాధ్యాయః 10 ।


| | |
|---|---|
| అన్తర్వత్నీచికిత్సితోపక్రమః | 577 |
| గర్భిణ్యా జ్వరస్య విశేషతః కష్టకారకత్వమ్ | 577 |
| గర్భిణ్యా జ్వరస్య నిదానమ్ | 578 |
| గర్భిణీజ్వరస్య చికిత్సాసూత్రమ్ | 578 |
| తరుణే గర్భే అభ్యఙ్గ - శిరోవిరేక- | 580 |
| ధూమపాన-స్వేద-వమన- స్రంసనాస్థాప నాను వాసననిషేధః | 581 |
| గర్భిణ్యాః వాతజ్వరే హితా యోగాః | 581 |

| | |
|---|---|
| గర్భిణ్యాః పిత్తజ్వరే హితా యోగాః | 584 |
| గర్భిణ్యాః శ్లేష్మజ్వరే హితా యోగాః | 585 |
| గర్భిణ్యాః సంసృష్టజ్వరే హితా యోగాః | 586 |
| మద్యపాయా గర్భిణ్యాశ్చికిత్సా | 586 |
| గర్భిణ్యా అతిసారే చికిత్సా | 587 |
| గర్భిణ్యా పరికర్తికాయాం చికిత్సా | 593 |
| గర్భిణ్యాః ముఖపాకే చికిత్సా | 593 |
| గర్భిణ్యాః ఆక్షేపకాపతానకయోశ్చికిత్సా | 594 |
| గర్భిణ్యాః ఛర్ద్యా చికిత్సా | 595 |
| గర్భిణ్యాః కామలాయాం చికిత్సా | 596 |
| గర్భిణ్యాః హృద్రోగే చికిత్సా | 596 |
| గర్భిణ్యాః కాసే చికిత్సా | 597 |
| గర్భిణ్యాః దోషభేదేన జాయమానేషు కాసేషు చికిత్సా | 598 |
| గర్భిణ్యాః శ్వాసరోగే చికిత్సా | 598 |
| గర్భిణ్యాః ఊర్ధ్వవాతే చికిత్సా | 598 |
| గర్భిణ్యాః హిక్కాయాం చికిత్సా | 598 |
| గర్భిణ్యాః మూత్రగ్రహేషు చికిత్సా | 599 |
| గర్భిణ్యాః చతుర్థాదిమాసేషు జాయమాన రోగచికిత్సా | 599 |
| గర్భిణ్యాః విషబాధాచికిత్సా | 600 |
| గర్భిణ్య ఆరిష్టాలిఙ్గాని | 601 |
| గర్భిణ్యా హితో విహారః | 604 |


## సూతికోపక్రమణీయాధ్యాయః 11


| | |
|---|---|
| చతుఃషష్టిర్దుష్ప్రజాతామయాః | 607 |
| సూతికోపక్రమేఽప్రమత్తేన భవితవ్యమ్ | 608 |
| సూతికాయా ఉదరే పీడనపూర్వకం పట్టవేష్టనమ్ | 609 |
| సూతికాయాః స్వేదనమ్ | 609 |
| సూతికాయా ధూపనమ్ | 609 |
| సూతికాయాః అన్నపానవిధిః | 609 |
| వివిధదేశభేదేన సూతికోపక్రమే విశేషః | 611 |

సూతికాజ్వరస్య నిదానమ్ 612
సూతికాజ్వరస్య దురుపక్రమత్వే హేతుః 613
వాతజాదిభేదేన సూతికాజ్వరస్య లక్షణాని 615
స్తన్యాగమోత్థజ్వరస్య లక్షణమ్ 616
సూతికాయా ఆగన్తుజ్వరలిఙ్గాని
సూతికాజ్వరే అవస్థాభేదేనోపక్రమః 619
వాతజే సూతికాజ్వరే చికిత్సా 621
పిత్తజే సూతికాజ్వరే చికిత్సా 624
కఫజే సూతికాజ్వరే చికిత్సా 627
సన్నిపాతజే సూతికాజ్వరే చికిత్సా 629

## జాతకర్మోత్తరాధ్యాయః 12 ।

ప్రథమే మాసి శిశోః సూర్యోదయస్య దర్శనోపస్థాపనం ప్రదోషే చన్ద్రమసశ్చ 634
చతుర్థే మాసి శిశోః అన్తర్గృహాన్నిష్క్రమణవిధిః 635
షష్ఠే మాసి భూమావభ్యాసార్థ సకృదుపవేశనవిధిః 636
శిశోశ్చిరోపవేశననిషేధః 637
షష్ఠే మాసి శిశోః ఫలప్రాశనమ్ 638
అతదన్తస్య దశమే మాసి అన్నప్రాశనవిధిః 639
బాలానామన్నదానవిధిః 640

## కుక్కూణకచికిత్సాధ్యాయః 13 ।

కుక్కూణకస్య నిదానమ్ 641
కుక్కూణకస్య లిఙ్గాని 642
కుక్కూణకస్య చికిత్సా 643

## విసర్పచికిత్సితాధ్యాయః 14

విసర్పవిషయే వృద్ధజీవకస్య ప్రశ్నః 655
కశ్యపస్యోత్తరం 656
విసర్పస్య ప్రాగుత్పత్తిః 657
విసర్పస్య నిరుక్తిః 657
విసర్పస్య నిదానమ్ 657

విసర్పస్య భేదాః 657
విసర్పే రక్తావసేచకస్య పరమౌషధత్వమ్ 658
విసర్పస్య వాతజాదిభేదేన లక్షణాని 659
విసర్పస్య సామాన్యచికిత్సా 659
వాతవిసర్పస్య చికిత్సా 659
పైత్తికవిసర్పస్య చికిత్సా 660
శ్లైష్మికవిసర్పస్య చికిత్సా 665
సంసర్గజవిసర్పస్య చికిత్సా 668

## చర్మదలచికిత్సితాధ్యాయః 15 ।

చర్మదలవిషయే వృద్ధజీవకస్య ప్రశ్నాః 670
కశ్యపస్యోత్తరమ్ 671
చర్మదలస్య నిదానమ్ 671
మహతాం చర్మదలాసంభవే హేతుః 671
చర్మదలభేదాః 671
వాతికచర్మదలస్య నిదానసంప్రాప్తిపూర్వకం లక్షణమ్ 672
పైత్తికచర్మదలస్య నిదానసంప్రాప్తిపూర్వకం లక్షణమ్ 673
శ్లైష్మికచర్మదలస్య నిదానసంప్రాప్తిపూర్వకం లక్షణమ్ 673
సన్నిపాతికచర్మలస్య నిదానసంప్రాప్తి పూర్వకం లక్షణమ్ 674
చర్మదలస్య సాధ్యాసాధ్యత్వవిచారః 674
వాతికచర్మదలస్య చికిత్సా 675
పైత్తికచర్మదలస్య చికిత్సా 677
శ్లైష్మికచర్మదలస్య చికిత్సా 678

## అమ్లపిత్తచికిత్సితాధ్యాయః 16 ।

అమ్లపిత్తస్య నిదానపూర్వికా సంప్రాప్తిః 681
అమ్లపిత్తస్య లక్షణమ్ 682
అమ్లపిత్తస్య చికిత్సా 683
అమ్లపిత్తస్య ఉపద్రవాః 687

## శోథచికిత్సితాధ్యాయః 17 ।


| | |
|---|---|
| శోథస్య నిదానమ్ | 688 |
| శోథస్య భేదాః | 689 |
| శోథానాం వాతజాదిభేదేన లిఙ్గాని | 690 |
| శోథానాం అసాధ్యలిఙ్గాని | 691 |
| శోథానాం సామాన్యచికిత్సా | 692 |
| వాతకశోథస్య చికిత్సా | 695 |
| పైత్తికశోథస్య చికిత్సా | 697 |
| కఫజశోథస్య చికిత్సా | 699 |
| ఆగన్తుకశోథస్య చికిత్సా | 703 |
| శోథఉద్రవాః చికిత్సా | 703 |


## శూలచికిత్సితాధ్యాయః 18 ।


| | |
|---|---|
| శూలస్య నిదానపూర్వికా సంప్రాప్తిః | 704 |
| శూలస్య వాతజాదిభేదేన లిఙ్గాని | 705 |
| వాతికశూలస్య చికిత్సా | 706 |
| పైత్తికశూలస్య చికిత్సా | 707 |
| శ్లైష్మికశూలస్య చికిత్సా | 708 |
| శూలై ఘృతతైలయోః | 712 |
| శూలైవస్తియోగాః | 713 |


## అష్టజ్వరచికిత్సితోత్తరాధ్యాయః 19 ।


| | |
|---|---|
| వాతజ్వరహరాః యోగాః | 716 |
| వాతశ్లేష్మజ్వరహరా యోగాః | 719 |
| జ్వరే దోషవిశేషేణ చికిత్సావిశేషః | 721 |
| సన్నిపాతజ్వరచికిత్సా | 722 |
| మధున ఉష్ణయోగనిషేధః | 726 |


## క్షీరగుణవిశేషీయాధ్యాయః 20 ।


| | |
|---|---|
| క్షీరభేదాః | 727 |
| క్షీరసామాన్యగుణాః | 728 |

గోక్షీరగుణాః 729
మహిషీక్షీరగుణాః 730
అజాక్షీరగుణాః 730
ఉష్ట్రీక్షీరగుణాః 730

## పానీయగుణవిశేషీయాధ్యాయః 21 ।

హంసోదకగుణాః 732
ఋతుభేదేనోదకగుణాః 732
అప్రశస్తం జలం 733
ఆన్తరిక్షజలగుణాః 733
దేశభేదేన నదీగుణాః 733
ఔద్భిష్షదిజలగుణాః 734
పానర్హం జలం 734
పానాయోగ్యం జలం 734
భక్తాదిమధ్యాన్తపీతజలగుణాః 735
శృతశీతజలగుణాః 736
ఋతుభేదే పేయం జలం 736

## మాంసగుణవిశేషీయాధ్యాయః 22 ।

మాంససామాన్యగుణాః 737
మాంసరసగుణాః 737
సంస్కారవిశేషేణ మాంసగుణాః 738
నానావిధపశుపక్షిణాం 740
నానావిధజలచరమాంసగుణాః 745
మాంసవర్గేషుశ్రేష్ఠాః ప్రాణినః 746
శరీరావయవేషు గురులఘుత్వమ్ 746
అవస్థావిశేషేణ గురులఘుత్వమ్ 747
శరీర-భోజన-దేశాదివిశేషేణ 748

## దేశసాత్మ్యాధ్యాయః 23 ।

మధ్యదేశః తజ్జానాం సాత్మ్యం చ 749
పూర్వదేశాః తజ్జానాం సాత్మ్యం చ 750
దక్షిణదేశాః, తజ్జానాం సాత్మ్యం చ 751

# శ్రీ కాశ్యప సంహిత

(వృద్ధజీవకీయం తంత్రం)

**ప్రథమభాగం**

## సూత్రస్థానం

### లేహాధ్యాయః

కిం వా లేహయితవ్యం చ కిం వా లేహితలక్షణమ్ ।
అతి లేహిత దోషాః కే కే చ దోషా అలేహితే ॥

మన్దలీఢస్య కిం రూపం గుణ దోషాశ్చ తత్ర కే ।
కే లేహనోద్భవా రోగాః కశ్చ తేషాముపక్రమః ॥

ఏతన్మే భగవన్ సర్వం వక్తుమర్హసి తత్త్వతః ।
సుఖదుఃఖం హి బాలానాం దృశ్యతే లేహనాశ్రయమ్ ॥

భగవన్! బాలురకు దేనిని లేహనము చేయించవలెను ? సమ్యక్ లేహితము యొక్క లక్షణము లేమి ? అతి లేహిత, అలేహిత దోషములేమి ? మందలీఢ స్వరూపవేమి మరియు దాని గుణ దోషము లేమి ? లేహనవము వలన ఉత్పన్నమగు రోగము లేమి వాటి చికిత్స ఏమిటి ? మొదలగు విషయములు మీరు నాకు యథార్థ ఉపదేశము నివ్వండి. ఎందుకనగా బాలుర సుఖదుఃఖములు లేహనముపైననే ఆధారపడి ఉన్నవి.

**ఇతి పృష్టో మహాభాగః కశ్యపో లోకపూజితః ।**
**ప్రశ్నం ప్రోవాచ నిఖిలం ప్రజానాం హితకామ్యయా ॥**

ఈ ప్రశ్నించబడిన లోకపూజితుడు ఐశ్వర్యశాలి అయిన భగవాన్ కశ్యపుడు లోకోపకారమను కోరికతో పై ప్రశ్నలకు సంపూర్ణముగా ఉత్తరమిచ్చెను.

**యదన్నపానం ప్రాయేణ గర్భిణీస్త్రీ నిషేవతే ।**
**రసో నిర్వర్తతే తాదృక్ త్రిధా చాస్యాః ప్రవర్తతే ॥**

**మాతృ పుష్ట్యర్థమేకాంశో ద్వితీయో గర్భపుష్టయే ।**
**తృతీయః స్తనపుష్ట్యర్థం, నార్యా గర్భస్తు పుష్యతి**

**తాదృక్ప్రకృతయస్తస్మాద్గర్భాత్ ప్రభృతి దేహినః ।**
**వాత పిత్త కఫ స్థానాస్త్రిస్రః ప్రకృతయశ్చ తాః ॥**

గర్భిణీస్త్రీ చాలావరకు ఏ ప్రకారమైన అన్నపానములను సేవిస్తుందో వాటితో అదే విధమైన రసోత్పత్తి జరుగుతుంది. ఈ రసము 3 విధములుగా విభాజ్యమై ఒక భాగము గర్భిణీస్త్రీ శరీరపోషణార్థము, ఒక భాగము గర్భపోషణార్థము ఒకభాగము స్తనపోషణార్థము ఉపయోగపడుతుంది. గర్భము ఏవిధంగానైతే తద్రసము ద్వారా పోషణ జరుగుతుందో అదే విధమైన ప్రకృతి గర్భమునకు ఏర్పడుతుంది. ఈ ప్రకృతి ముఖ్యముగా 3 విధములు 1. వాతస్థాణ 2. పిత్తస్థాణ 3. కఫ స్థాణ అని.

**వాతికాః పైత్తికాః కేచిత్ కఫినశ్చైవ దేహినః ।**
**ద్వంద్వ ప్రకృత యశ్చాన్యే సమస్థానాస్త థాఽపరే ॥**

**అరోగాస్తు సమస్థానా వాతికాద్యాః సదాఽఽతురాః ।**

కొందరు వాత ప్రకృతి, కొందరు పిత్తప్రకృతి, కొందరు శ్లేష్మ ప్రకృతి మరియు ద్వంద్వ ప్రకృతులవారు సమప్రకృతుల వారుందురు. ఇందులో సమప్రకృతి గలవారు అరోగులగుదురు, వాతాది ప్రకృతులు కలవారు ఎల్లప్పుడు రోగగ్రస్తులై ఉందురు.

ఏతాః ప్రకృతయః ప్రోక్తా దేహినాం వృద్ధ జీవక ।
ఏతా ఆశ్రిత్య తత్త్వజ్ఞో భేషజాన్యుపకల్పయేత్ ॥
య ఏతా వేద తత్త్వేన న స ముహ్యతి భేషజే ।

హే వృద్ధజీవక! మనుష్యుల ప్రకృతులు చెప్పబడినవి. తత్త్వజ్ఞ చికిత్సకుడు ఈ ప్రకృత్యనుసారమే ఔషధకల్పన చేయవలెను. ఏ వైద్యుడైతే ఈ ప్రకృతులను చక్కగా తెలుసుకొని ధ్యానము నందుంచుకొనునో అతడు చికిత్స యందు ఎప్పుడూ వ్యామూఢుడు కాడు.

విల(డ)ఙ్గఫలమాత్రం తు జాతమాత్రస్య దేహినః ।
భేషజం మధుసర్పిభ్యాం మతిమానుపకల్పయేత్ ॥

వర్ధమానస్య తు శిశోర్మాసే మాసే వివర్ధయేత్ ।
అథామలకమాత్రం తు పరం విద్వాన్న వర్ధయేత్ ॥

వివేకవంతుడైన వైద్యుడు అప్పుడే జన్మించిన బాలునకు విడంగ ఫలమాత్రసమానం ఔషధము మధు మరియు ఘృతముతో ఇవ్వవలెను. క్రమంగా ప్రతిమాసం ఔషధ మాత్ర పెంచుతూ చివరకు ఆమలక ఫలమున కంటె అధికముగా ఇవ్వరాదు.

అక్షీరా జననీ యేషామల్పక్షీరాఽపి వా భవేత్ ।
దుష్టక్షీరా ప్రసూతా యా ధాత్రీ వా యస్య తాదృశీ ॥

దుష్ప్రజాతా భృశ వ్యాధి పీడితాయాశ్చ యే సుతాః ।
వాతికాః పైత్తికా యే చ యేచస్యుః కఫవర్జితాః ॥

స్తన్యేన యే న తృప్యన్తి పీత్వా పీత్వా రుదంతి చ ।
అనిద్రానిశి యే చ స్యుర్యే చ బాలా మహాశనాః ॥

అల్ప మూత్ర పురీషాశ్చ బాలా దీప్తాగ్నయశ్చ యే ।
నిరామయాశ్చ తనవో మృదంగా యే చ కర్శితాః ॥

వర్చః కర్మ వ కుర్వన్తి బాలా యే చ త్ర్యహాత్ పరం ।
ఏవం విధాశ్చైశూనాహ లేహయేదితి కశ్యపః ॥

**లేహనార్హులు :** స్తన్యము లేని తల్లి లేదా ధాత్రి యొక్క బాలునకు, లేక అల్పస్తన్యము గల లేదా దూషిత స్తన్యముగల ప్రసూత దుష్ప్రజాత, దీర్ఘరోగ స్త్రీ వాతపిత్త దోష యుక్తమై కఫదోష రహితమై, స్తన్యము సేవించినను అతృప్తియై యుండి బాలుడు ఏడ్చుచుండిన, బాలునికి రాత్రి నిద్రరాని, అధికముగా భుజించు అల్ప మల మూత్రములు విసర్జించు బాలునికి అగ్నిదీప్తి కల్గి రోగరహితుడై యుండి కూడ అల్ప శరీరము కలవానికి కృశునికి, మూడు రోజులవరకు మలత్యాగము చేయని వానికి లేహనము చేయించవలెనని కశ్యపుడు ఉపదేశించెను.

. . . . . . . చ మందాగ్నిజఠరో జనః ।
నిద్రాలుర్బహువిణ్మూత్రః స్వల్పో యో దృఢగాత్రకః ॥
కల్యాణ మాతృకోఽజీర్ణీ గురు స్తన్యోప సేవితా (తః) ।
సుతః సర్వరసాశిన్యా ఊర్ధ్వ జత్రు రుజాన్వితః ॥
ఆమే జ్వరేఽతి సారే చ కామలాశోఽథ పాణ్డుషు ।
హృద్రోగ శ్వాస కాసేషు గుదబస్త్యుదరామయే ॥
ఆనాహే గణ్డ వైసర్పే ఛర్ద్యరోచకయో (ర్బలే) ।
. . . . . . . . . హే సర్వ గ్రహేషు చ ॥
న లేహయేదలసకే నాహన్యహని నాశితమ్ ।
న దుర్దిన పురోవాతే నాసాత్మ్యం నాతి మాత్రయా ।

మంద జఠరాగ్ని గలవానికి, అధికముగా నిద్రించువాడికి, మలమూత్ర అధిక త్యాగము, స్వల్ప మరియు కఠిన శరీరమువానికి, అజీర్ణరోగి, గురుస్తన్యము సేవించువాడు, సర్వరస ఆహారము సేవించు స్త్రీ పుత్రునికి, ఊర్ధ్వ జత్రుగత రోగికి ఆమరోగము, జ్వర, ఆమాతిసారము, జ్వరాతిసారములో కామల శోథ, పాండు రోగము హృద్రోగ, శ్వాస, కాస, గుద, బస్తి రోగ, ఉదర రోగ, ఆనాహ, గండవిసర్ప, ఛర్ది, అరుచి, గ్రహ రోగము, అలసకములలో లేహనము చేయించరాదు. భోజనానంతరము దుర్దినపురోవాతమునందు లేహనము చేయరాదు. అసాత్మ్య లేహనము, అధిక మాత్ర లేహనము కూడ చేయరాదు.

సేవితాన్యన్నపానాని గర్భిణ్యా యాన్యథ . . . . ।
తాని సాత్మ్యాని బాలస్య తస్మాత్తాన్యుపచారయేత్ ॥
దేశ కాలాగ్ని మాత్రాణాం న చ కుర్యాద్వ్యతిక్రమమ్ ।

గర్భ సమయములో గర్భిణి ఏదైతే ఆహారము సేవిస్తుందో అదే ఆహారము బాలునికి సాత్మ్యము గాన అదే సేవించవలెను. ఈ సాత్మ్యాహారము దేశ కాల అగ్ని మాత్రననుసరించి తీసుకోవలెను.

ద్రవ్యాణాం లేహనీయానాం విధిశ్చా వోపదేక్ష్యతే ॥
విఘృష్య ధౌతే దృషది ప్రాఙ్ముఖీ లఘు నాఽమ్బునా ।
ఆమథ్య మధుసర్పిభ్యాం లేహయేత్ కనకం శిశుమ్ ॥
సువర్ణ ప్రాశనం హ్యేతన్మేధాగ్ని బలవర్ధనమ్ ।
ఆయుష్యం మంగళం పుణ్యం వృష్యం వర్ణ్యం గ్రహాపహమ్ ॥
మాసాత్ పరమ మేధావీ వ్యాధిభిర్న చ ధృష్యతే ।
షడ్భిర్మాసైః శృతధరః సువర్ణ ప్రాశనాద్భవేత్ ॥

ఇప్పుడు లేహనీయ ద్రవ్యముల విధి చెప్పబడుచున్నది. తూర్పుదిశకు ముఖము చేసి శుభ్రము చేయ బడిన రాతి పలకపైన కొంచెము నీళ్ళు వేసి స్వర్ణమును రాచి అందులో మధు మరియు ఘృతము కలిపి బాలుడికి నాకించవలెను. ఇది స్వర్ణ ప్రాశనమునబడును ఇది మేధా అగ్ని బలమును పెంచును. ఇది ఆయుష్కరము, కళ్యాణ కారకము, పుణ్యాకారకము, వృష్యము, వర్ణ్యము మరియు గ్రహబాధలను తొలగించును. స్వర్ణ ప్రాశనము వలన ఒక మాసము లోపల బాలుడు మేధా సంపన్నుడగును. వ్యాధులచే నిరాక్రాంతుడగును. 6నెలలలో శృతధరుడగును.

బ్రాహ్మీ మణ్డూక పర్ణీ చ త్రిఫలా చిత్రకో వచా ।
శతపుష్పా శతావర్యా దన్తీ నాగబలా త్రివృత్ ॥
ఏకైకం మధు సర్పిభ్యాం మేధాజననమభ్యసేత్ ।
కళ్యాణకం పఞ్చగవ్యం మేధ్యం బ్రాహ్మీఘృతం తథా ॥

బ్రాహ్మీ మండూకపర్ణి త్రిఫలా, చిత్రక, వచ, శతపుష్ప, శతావరి, దంతీ,

నాగబలా మరియు నిశోధ వేరువేరుగా మధు మరియు ఘృతములతో లేహనము చేయించిన మేధావర్ధకము అగును. మేధావర్ధక కళ్యాణఘృతము, పంచగవ్య ఘృతము, బ్రాహ్మీఘృతము కూడ లేహనము చేయించవలెను.

సమఙ్గా త్రిఫలా బ్రాహ్మీ ద్వే బలే చిత్రకస్తథా ।
మధు సర్పిరితి ప్రాశ్యం మేధాయుర్బలవృద్ధయే ॥

మంజిష్ఠా, త్రిఫలా బ్రాహ్మీ, బల, అతిబల, చిత్రక సమభాగ చూర్ణములను మధు ఘృతములతో ప్రాశనము చేయించిన మేధ ఆయువు బలవృద్ధి కల్గును.

కుష్ఠం వటాఙ్కురా గౌరీ పిప్పల్యస్త్రిఫలా వచా ।
ససైంధవై ర్ఘృతం పక్వం మేధాజనన ముత్తమమ్ ॥

కుష్ఠ, వటాంకుర, గౌరి (పీత సర్షప పిప్పలి వచ) త్రిఫలా సైంధవలవణం కలిపి ఘృతపాక విధిన పక్వం చేయవలెను ఇది ఉత్తమ మేధాజనక ఘృతము.

బ్రాహ్మీ సిద్ధార్థకాః కుష్ఠం సైన్ధవం సారివా వచా ।
పిప్పల్యశ్చేతి తైః సిద్ధం ఘృతం నామ్నాఽభయం స్మృతమ్ ॥
న పిశాచా న రక్షాంసి న యక్షా న చ మాతరః ।
ప్రబాధంతే కుమారం తం యః ప్రాశ్నీయాదిదం ఘృతమ్ ॥

బ్రాహ్మీ, సర్షప, కుష్ఠ, సైంధవ లవణం, సారిబ, వచ, పిప్పలి వీటిని ఘృతపాక విధిన పాకం చేయవలెను. ఇది అభయ ఘృతం. దీని సేవన వలన బాలునికి పిశాచ, రాక్షస, యక్షమరియు మాతృకల వంటి బాధలు తొలుగును. ఇది అష్టాంగ హృదయం నందు కూడా చెప్పబడింది.

ఖదిరః పృశ్నిపర్ణీ చ స్యత్ప(ందనః) సైన్ధవం బలే ।
కేవుకేతి కషాయః స్యాత్ పాద శిష్టో జలాఢకే ॥
అర్ధప్రస్థం పచే దత్ర తుల్యక్షీరం ఘృతస్య తు ।
ఘృతం సంవర్ధనం నామ లేహ్యం మధుయుతం సదా ॥
నిర్వ్యాధిః వర్ధతే శీఘ్రం సంసర్పత్యాశు గచ్ఛతి ।
పంగు మూకాశ్రుతిజడా యుజ్యంతే చాశు కర్మభిః ॥

ఖదిర, పృశ్నిపర్ణి, సైంధవలవణం, స్యందన (తిందుక లేక అర్జున) బలాద్వయం, కేవుక (కంద శాఖ విశేషం) వీటిని అన్నిటిని ఒక ఆఢక జలములో చతుర్థాంశం కషాయం చేయవలెను. దీనికి సమానముగా పాలు మరియు అర్ధప్రస్థం ఘృతం కలిపి ఘృత పాకవిధిన పక్వం చేయవలెను. ఇది సంవర్ధన ఘృతం. దీనిని ఎల్లపుడు తేనెతో సేవించవలెను. దీని సేవన వలన బాలుడు వ్యాధి రహితమై బుద్ధి పెరుగును. త్వరగా గతిమంతుడగును. పంగు, మూక, జడత్వం, తొలుగును.

స్వరసస్యాఢకే బ్రాహ్మ్యా ఘృతప్రస్థం విపాచయేత్ ।
స(వత్సా)ఉ-జా గోపయసామాఢకాఢకమావపేత్ ॥
త్రిఫలాంశుమతీ ద్రాక్షా వచా కుష్ఠం హరేణవః ।
పిప్పలీ పిప్పలీ మూలచవ్యచిత్రకనాగరమ్ ॥
త్వక్ పత్ర బాలకోశీర చందనోత్పల పద్మకమ్ ।
శతావరీ నాగబలా దంతీ పాఠా ప్రియఙ్గుకా ॥
దేవదారు హరిద్రే ద్వే జీవనీయశ్చ యో గణః ।
విడంగో గుగ్గులుర్జాతిః . . . . . . . . . . . . ॥
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥

బ్రాహ్మీ స్వరసం ఒక ఆఢకం, గోఘృతం, ఒక ప్రస్థం, గోదుగ్దము అజా దుగ్ధం ఒక్కొక్క ఆఢకం ఇందులో త్రిఫలా, అంశుమతి, (శాలపర్ణీ) ద్రాక్ష, వచ, కుష్ఠ, హరేణు, పిప్పలీ, పిప్పలీమూల, చవ్య, చిత్రక, నాగరం (శొంఠి), త్వక్, పత్రి, నేత్రబాల, ఉశీర, శ్వేతచందన, ఉత్పల, పద్మక, శతావరి, నాగబల, దంతీ, పాఠ, ప్రియంగు, దేవదారు, హరిద్ర, దారు హరిద్ర, జీవనీయగణ ఓషధులు, వాయు విడంగ, గుగ్గులు ఈ ద్రవ్యములతో పరిభాషానుసారము కల్కం చేసి, వేసి ఘృత పాకం చేయవలెను. దీని వలన పైచెప్పిన గుణములు కలుగును.

లేహాధ్యాయః సమాప్తః

# 19
# ఏకోనవింశోఽధ్యాయః
# క్షీరోత్పత్త్యధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥
. . . . . . . . . శకునీ కటు తిక్తకే ।
స్కన్ద షష్ఠీ గ్రహా జ్ఞేయా వ్యాపన్నే సాన్నిపాతికే ।
పూతనా స్వాదు కటుకే శేషాః సంసృష్ట దోషజాః ॥

ఈ అధ్యాయంలో ధాత్రీ దుగ్ధం గురించి విశేషముగా చర్చించబడినది. ఇందులో ధాత్రీ దుగ్ధం మరియు వాటి శోధనం విస్తారంగా చెప్పబడినది. గ్రహదోషముల వలన కూడా క్షీరం దూషింపబడును. ఈ అధ్యాయంలో మొదట వివిధ గ్రహ దూషిత దుగ్ధ లక్షణములు చెప్పబడినవి. క్షీరరసం కటు తిక్తమై ఉన్నచో శకుని గ్రహదూషితం సాన్నిపాతికదూషిత లక్షణములున్నచో అవి స్కంధ, షష్ఠీ గ్రహ ప్రభావము. మధుర, కటు అయినచో పూతన గ్రహ దోషం. మిగిలిన అన్ని దూషిత దుగ్ధములు మిశ్రమ దోషములు కలిగి ఉండును.

బహువిణ్మూత్రతా స్వాదో కషాయే మూత్ర విడ్గ్రహః ।
తైలవర్ణే బలీ తుల్యా ఘృతవర్ణే మహోధనః ॥
యశస్వీ ధూమ వర్ణే తు శుద్ధే స్వర్ణ గుణోదితః ।

వేరువేరు దూషిత దుగ్ధముల యొక్క ప్రభావము : మధురమైనచో మల మూత్ర వృద్ధి కషాయ రసమైనచో మూత్ర, మలగ్రహము.

తైల వర్ణం అయినచో - బాలుడు బలవంతుడగును.

ఘృత వర్ణం అయినచో బాలుడు - స్వర్ణం మొదలగు మహా ఐశ్వర్య యుక్తుడగును.

ధూమ్ర వర్ణం అయినచో - యశో వంతుడగును.

శుద్ధ దుగ్ధం అయినచో - సర్వగుణ సంపన్నుడగును.

**తస్మాత్ సంశోధన పరా నిత్యం ధాత్రీ ప్రశస్యతే ॥**

కావున నిత్య సంశోధనం చేయు ధాత్రి ప్రశస్తమైనది.

**కషాయ పానైర్వమనై ర్విరేకైః పథ్యభోజనైః ।**
**వాజీకరణసిద్ధైశ్చ స్నేహైః క్షీరం విశుద్ధ్యతి ॥**

కషాయపానం, వమనం, విరేచనం, పథ్య భోజనం, వాజీకరణ సిద్ధ స్నేహముల సేవనవలన ధాత్రీ దుగ్ధం శుద్ధమగును.

**త్రిఫలా సత్రికటుకా పాఠా మధురసా వచా ।**
**కోల చూర్ణం త్వచో జంబ్వా దేవదారు చ పేషితమ్ ॥**

**సర్షపప్రసృతోన్మిశ్రం పాతవ్యం క్షౌద్ర సంయుతమ్ ।**
**ఏతత్ స్తన్యస్య దుష్టస్య శ్రేష్ఠం శోధనముచ్యతే ॥**

త్రిఫల, త్రికటు, పాఠ, మధురసా ( యష్టమధు లేక ద్రాక్ష) వచ, కోల చూర్ణం, నేరేడు త్వక్, దేవదారు, సర్షప అన్నీ కలిపి ఒక ప్రస్పత చూర్ణం మధుతో సేవించవలెను. ఇది దూషిత దుగ్ధమునకు శ్రేష్ఠ శోధనం.

**శృఙ్గవేర పటోలాభ్యాం పిప్పలీ చూర్ణ చూర్ణితమ్ ।**
**యూష పథ్యం విదధ్యాచ్చహ్యాన్నపానం చ యల్లఘు ॥**

ఆర్ద్రక+ పటోల పత్ర స్వరసముతో పిప్పలి చూర్ణమును సేవించవలెను. యూషము లఘు అన్నపానములు పథ్యకరములుగా వాడవలెను.

**ధాతకీ పుష్ప మేలాచ సమఙ్గా మరిచాని చ ।**
**జమ్బ్వాత్వచం సమధుకం క్షీరశోధనముత్తమమ్ ॥**

ధాతకి పుష్పము, ఏల, మంజిష్ట, మరిచ, నేరేడు త్వక్, యష్టిమధు వీటి చూర్ణం ఉత్తమ క్షీరశోధకము.

**నాడికా సగుడా సిద్ధా హింగు జాతి సుసంస్కృతా ।**
**క్షీరం మాంసరసో మద్యం క్షీర వర్ధనముత్తమమ్ ॥**

**వాజీకరణ సిద్ధం వా క్షీరం క్షీరవివర్ధనమ్ ।**
**ఘృత తైలోపసేవా చ బస్తయశ్చ పయస్కరాః ॥**

నాడిక (కాలశాకము) గుడపాకము చేసి, హింగు, జాయఫలముతో సంస్కరించవలెను. దీనిని పాలు, మాంసరసం, మద్యం, లేక వాజీకరణ ఔషధములతో తయారు చేయబడిన పాలు, ఘృత సేవనం, తైల సేవనం. వస్తి. చేసినచో క్షీరవర్ధకము అగును.

**పాఠా మహౌషధం దారు మూర్వాముస్తక వత్సకాః ।**
**సారివారిష్ట కటుకాః కైరాతం త్రిఫలా వచా ॥**
**గుడూచీ మధుకం ద్రాక్షా దశమూలం సదీపనమ్ ।**
**రక్షోఘ్నశ్చ పటోలశ్చ గణాః క్షీరవిశోధనః ॥**
**లాభతః కథితస్తేషాం కషాయః స తు సేవితః ।**
**క్షీరం శోధయతి క్షిప్రం చిరవ్యాపన్నమప్యుత ॥**

పాఠ, శుంఠి, దారుహరిద్ర, దేవదారు, మూర్వ, ముస్త, ఇంద్రయవ, సారిబా, అరిష్ట, కటుకి, కిరాత తిక్త, త్రిఫల, వచ, గుడూచి, మధుకం, ద్రాక్ష, దశమూల, దీపనీయ ద్రవ్యం, రక్షోఘ్న ద్రవ్యములు, పటోలాది ద్రవ్యములు ఇవి అన్నియు క్షీర శోధకములు. లభ్యానుసారముగా పైద్రవ్యముల కషాయం సేవించినచో చిరకాలీన క్షీరదోషములు కూడా శీఘ్రముగా హరించును.

**సక్షౌద్రః కఫసంసృష్టే సఘృతః శేషయోర్భవేత్ ।**
**నేత్యేకే శ్లేష్మణః స్థానాత్ క్షీరం హి కఫసంభవమ్ ॥**

పై చెప్పబడిన కషాయం కఫదూషిత దుగ్ధం నందు తేనెతో మరియు వాత పిత్త దూషిత క్షీరం నందు ఘృతముతో ఇవ్వవలెను. కొందరి మతానుసారం

ఘృతముతో ఇవ్వకూడదు. ఘృతం శ్లేష్మస్థానం కావున మరియు దుగ్ధము యొక్క కఫముచే ఉత్పన్నం అగును.

**మసూరాః షష్టికా ముద్గాః కులత్థాః శాలయో ఘృతమ్ ।**
**గవ్యమాజం పయః కాలే లవణం చాప్యనౌద్భిదమ్ ॥**
**ఆహార విధిరుద్దిష్టః స్తన్యశోధన కాలికః ।**
**గుర్వన్నస్నేహమాంసాని దివాస్వప్నం చ వర్జయేత్ ॥**

దుగ్ధ శోధన కాలములో మసూర, షష్టిక, ముద్గ, కుళుత్థ, శాలిధాన్యం ఘృతం, గో, అజా దుగ్ధం, కృత్రిమ లవణం మొ॥ ఆహార సేవనం చేయవలెను. గురు అన్నము, స్నిగ్ధద్రవ్యం, మాంసం, దివాస్వప్నం వర్జించవలెను.

**శోధనాద్వా స్వభావాద్వా యస్యాః క్షీరం విశుష్యతి ।**
**తస్యాః క్షీర ప్రజననే ప్రయత్నేత విచక్షణః ॥**

పై చెప్పబడిన శోధనముల ద్వారా లేక స్వభావికముగను ఏ స్త్రీకైతే క్షీరం శుష్కించునో వారికి క్షీరజనన ప్రయత్నం చేయవలెను.

**మధురాణ్యన్నపానాని ద్రవాణి లవణాని చ ।**
**మద్యాని సీధు వర్జ్యాని శాకం సిద్ధార్థకాదృతే ॥**
**వరాహః మహిషాదూర్ధ్వం మాంసానాం చ రసో హితః ।**
**లశునానాం పలాండూనాం సేవనం శయనం సుఖమ్ ॥**
**క్రోధాధ్వ భయశోకానామాయాసానాం చ వర్జనమ్ ।**
**అ . . . . యా భవతి వత్స ఇతి క్షీరవివర్ధనమ్ ॥**

మధురాన్నపానం, ద్రవపదార్థం లవణం సీదు రహిత మద్యం, తెల్లావాలు వీటితో వేరు వేరు శాకం, పంది, గేదె తప్ప అన్య మాంసరసం, లశున, పలాండు, సుఖపూర్వక శయనం, క్రోధం, మార్గగమనం, భయశోక, పరిశ్రమ త్యాగం ఇవన్నీ క్షీర వర్ధకములు.

**వటాదీనాం చ వృక్షాణాం క్షీరకాయాశ్చ వల్కలమ్ ।**
**పాక్యః కషాయః క్వథితః క్షీరం తేన పునః శృతమ్ ॥**

పాక్యం గుడవిడోపేతం సఘృతం శాలిమాశయేత్ ।
అపి శుష్కస్తనీనాం తత్ క్షీరోపజననం పరమ్ ॥

క్షీర వృక్ష కషాయం చేసి యవక్షారం కలిపి క్షీరం కలిపి పథ్యం చేయవలెను. ఇందులో పాంశు, లేక సౌవర్చలవణం, గుడం, విడలవణం ఘృతం కలిపి శాలిధాన్యంతో సేవించిన శుష్కస్తన స్త్రీకి కూడ క్షీరం ఉత్పన్నం అగును.

శాలి షష్టిక దర్భాణాం కుశ గుంద్రేత్కటస్య చ ।
సారివావీరణేక్షూణాం మూలాని కుశ కాశయోః ॥
పేయాని పూర్వ కల్పేన శ్రేష్ఠం క్షీర వివర్ధనమ్ ।
స్వభావస్థే శుష్కే వా దుష్టే సాధ్వీక్షితే హితమ్ ॥

శాలి, షష్టిక ధాన్యాలు, దర్భ, కుశ, గుంద్ర, విత్కట, సారిబ, ఉశీర, ఇక్షు, కాశ, కుశ, వాటి మూలం ను దుగ్ధంతో సంస్కరించి పూర్వోక్తాను సారము క్వాథము చేసి సేవించిన క్షీరవృద్ధికి శ్రేష్ఠమయినది. పై చెప్పిన యోగముల వలన నష్టశుష్క లేక దృష్టిదోషము వలన దూషితమయిన దుగ్ధం తిరిగి శుద్ధముగా ప్రవృత్తమగును.

అవ్యాహత బలాంగాయురరోగో వర్ధతే సుఖమ్ ।
శిశు ధాత్ర్యోరనాపత్తిః శుద్ధ క్షీరస్య లక్షణమ్ ॥

బాలుడికి బలం అంగ, ఆయువు, నిర్బాధాకరమై రోగరహితమై సుఖపూర్వకముగా వృద్ధిని కలుగచేయు మరియు శిశువుకు ధాత్రికి ఎలాంటి నష్టము కలిగించనివి శుద్ధక్షీరము అనబడును.

సంభవంతి మహారోగా అశుద్ధ క్షీరసేవనాత్ ।
తేషామేవోపశాంతిస్తు శుద్ధ క్షీర నిషేవణాత్ ॥

అశుద్ధ క్షీర సేవన వలన మహారోగములు కలుగును. అవే రోగములు శుద్ధక్షీరము వలన శాంతించును.

తృణం కీటం తుషం శూకం మక్షికాంగమలాష్టకమ్ ।
కేశోద్గాస్థ్యధికం విద్యాత్ వజ్రమిత్యుపహారతః ॥

తృణ, కీట, తుష (పొట్టు), శూక, ఈగల యొక్క శరీరావయవములు, రాళ్ళు, వెంట్రుకలు, అస్థి వీటి ఉపచారమును వజ్రం అందురు.

సహాన్న పానేన యదా ధాత్రీ వజ్రం సమశ్నుతే ।
పచ్యమానేన పాకేన హి హ్యనన్నత్వాన్న పచ్యతే ॥
అపచ్య మానం విక్లిన్నం వాయునా సముదీరితమ్ ।
రసేన సహ సంపృక్తం యాతి స్తన్యవహాః సిరాః ॥
సర్వ స్రోతాంసి హి స్త్రీణాం వివృతాని విశేషతః ।
తత్ పయోధర మాసాద్య క్షిప్రం వికురు తే స్త్రియః ॥

అన్నపానములతో పాటు, వజ్రమును సేవించినచో ఆ వజ్రం అన్నముతో సహా పచ్యమాన, లేక పక్వావస్థలో పచింపబడదు. అపక్వ వజ్రం క్లేదయుక్తమై వాతముచే రసమును చేరి స్తన్యవహ స్రోతస్సులను చేరును. తద్వారా స్రోతావరోధం కలిగి శీఘ్రముగా స్తన్యమును చెరచును.

రూపాణి పీతవజ్రాయాః ప్రవక్ష్యామ్యత ఉత్తరమ్ ।
అజీర్ణమరతిర్గ్లానిరనిమిత్తం వ్యథాఽరుచిః ॥
పర్వభేదోఽఙ్గమర్దశ్చ శిరోరుగ్ దవథుగ్రహః ।
కఫోత్క్లేదో జ్వరః తృష్ణా విట్‌భేదో మూత్రసంగ్రహః ॥
స్తంభః స్రావశ్చ కుచయోః సిరాజాలేన సంతతః ।
శోథ శూల రుజాదాహైః స్తనః స్ప్రష్టుం న శక్యతే ॥
స్తనకీలకమిత్యాహుః భిషజస్తం విచక్షణాః ।
కీలవత్ కఠినోఽఙ్గేషు బాధమానోహి తిష్ఠతి ॥

**పీత వజ్ర లక్షణములు :-** అజీర్ణ, అరతి, గ్లాని, అకారణ పీడ, అరుచి, పర్వభేదము అంగమర్దం, శిరఃశూల, దవథు (కళ్లలో మంట లేక తుమ్ముట) అంగగ్రహము, కఫోత్క్లేశము, జ్వరము, తృష్ణా, విట్‌భేద, అతిసార, మూత్రగ్రహం, స్తనస్తంభం, స్తనస్రావము, శిరాజాలం కలుగును. శోథ, శూల, రుజ, దాహం, కారణముల వలన స్పర్శాసహిష్ణుత్వం కలుగును. ఇది స్తన కీలకము అనబడును. ఇది కీలము వలె కఠినముగా ఉండును. అంగములో బాధ కలిగించును.

ఏష పిత్తాత్మనా శీఘ్రం పాకం భేదం చ గచ్ఛతి ।
కఫాచ్చిరం క్లేశయతి వాతాదాశు నివర్తతే ॥
శాఖా శిరోభిస్తు యది విమార్గాన్న ప్రపద్యతే ।
ఆకృష్యమాణం బాలేన క్షిప్రం నిర్ద్రావతి స్తనాత్ ॥
నిర్దుహ్యా మానముత్పీడాద్వ్రజం సక్షీరశోణితమ్ ।
అథవాఽభ్యేతి సహసా ప్రత్యక్షం చోపలభ్యతే ॥

పిత్తాధికం అయినచో ఈ స్తనకీలకము శీఘ్రముగా పక్వం చెంది పగులును. కఫాధిక్యము వలన చిరకాలము బాధ కలిగించును. వాతాధిక్యము వలన శీఘ్రముగా వృద్ధి పొందును. స్తనపానము వలన శిరాశాఖల యందు విమార్గ గమనం పొందనిచో స్తనము ద్వారా శీఘ్రముగా బయలు వెడలును. లేనిచో ఉత్పీడనము చేసినచో వ్రజదుగ్ధము రక్తముతో సహా బయలు వెడలును.

ఘృతపానం ప్రథమతః శస్యతే స్తనకీలకే ।
స్రోతాంసి మార్దవం స్నేహాద్యాంతి వ్రజం చ వ్యావ్యతే ॥
నిర్దోహో మర్దనం యుక్త్యా పాయనం చ గలేన చ ।
శీతాః సేకాః ప్రలేపాశ్చ విరేకః పథ్యభోజనమ్ ॥
స్రావణం చావిదగ్ధస్య దోష దేహవ్యపేక్షయా ।
. . . స్య పాటనం కుర్యాన్మృజాం విద్రధివచ్చ తత్ ॥

ఘృతపానము చేయించి స్నేహనము చేయుట ద్వారా స్రోతస్సు మృదుత్వము చెంది వ్రజము తద్వారా బహిర్గతమగును. కావున యుక్తి పూర్వకముగా రోహనము (పాలుపితుకుట) మర్దన మరియు ఔషధపానము చేయవలెను. మరియు శీత సేకము ప్రలేప, విరేచన మరియు పథ్య భోజనము చేయవలెను. దోషము దేహము ననుసరించి అపక్వమునందు స్రావము చేయవలెను. పక్వమైన విద్రధి వలె పాటనము చేయవలెను.

పరివర్ధిత భోక్త్రీ చ పరాలాలిత తర్పణా ।
పరవేశ్మరతా ధాత్రీ ముచ్యతే స్తన కీలకాత్ ॥

ఇతరుల దగ్గర హితకర భోజనము ఆలన పాలన పోషణ తర్పణ పొందుట వారి గృహములో ఉండు ధాత్రీ స్తనకీలక రోగము నుండి ముక్తురాలగును.

దర్శనీయౌ స్తనౌ పీనౌ సుజాతౌ సంహతౌ సమౌ ।
సుకరౌ పర్యకీలౌ చ దృష్ట్వా త్వీక్షన్తి దుర్హృదః ॥
తతో రుజామవాప్నోతి కార్యం తత్రా వచారణమ్ ।
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।

స్తనములు సుందరమై ఉన్నతముగా ఉండి సునిర్మితమై రెండుస్తనములు సమాన పరిమాణముకల్గి ముందుభాగము గుండ్రముగా ఉండి యుక్త చూచకములు ఉన్న స్త్రీ స్తనములను చూచి దుష్ట జనులు ఈర్షితులగుదురు. తద్దృష్టి దోషమువలన ఆస్త్రీ రోగగ్రస్తమగును. ఇందు తాంత్రిక ప్రక్రియలద్వారా చికిత్సచేయవలెను.

పరిహృత్యామమాంసం తు నిశి నేయం చతుష్పథమ్ ॥
ఏతచ్ఛ్రుత్వా వచస్తథ్యమృషిపత్న్యః ప్రహర్షితాః ।
ప్రశశంసుర్మహాత్మానం కశ్యపం లోకపూజితమ్ ॥

దృష్టి దోషము కల్గిన స్త్రీకి అపక్వ మాంసమునిచ్చి చతుష్పథమున వేయవలెను. ఈ సత్యవచనము విని ఋషిపత్నులు సంతోషించి కశ్యపుని ప్రశంసించిరి.

క్షీరోత్పత్త్యధ్యాయము సమాప్తము.

# 20
# వింశతితమోఽధ్యాయః
# దంతజన్మికాధ్యాయః

**అథాతో దన్త జన్మికమధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము దంతజన్మికాధ్యాయము వ్యాఖ్యానించెదము అని కశ్యప భగవానుడు చెప్పెను.

**అథ ఖలు భగవన్ దేహినాం జాతానా మభివర్ధమానానాం కతిషు మాసేషు దంతా నిషిచ్యన్తే నిషిక్తాశ్చ కియతా కాలేన మూర్తీభవన్తి, మూర్తీభూతాశ్చ కదోద్భిద్యన్తే కాని చైషాం పూర్వరూపాణి, కే చోపద్రవాః, కశ్చైషాముపక్రమః కించ దంతజన్మ ప్రశస్తమప్రశస్తం చ కిం, కస్మాచ్చ స్వమఙ్గమభివర్ధమానమ్ ప్రాణసంశయాయ భవతి, కియంతశ్చ దంతాః, కతి చైషాం ద్విజాః, కియతా చ కాలేన పతంతి, పతితా వా జాయంతే, దంత సంపదసంపచ్చ కీదృశీతి ॥ 3 ॥**

భగవన్! ప్రాణులు జన్మించి వృద్ధి చెందుచున్నపుడు ఏ మాసములో దంత నిషేచనము జరుగును. నిషేచనానంతరము ఎంత కాలము తరువాత మూర్త రూపము ధరించును? మూర్త రూపానంతరము ఎపుడు బహిర్గతము అగును? దంతములు ఉద్భవించుటకు పూర్వరూపములు ఏవి? దంతోద్భవ

సమయమునందు ఎలాంటి ఉపద్రవములు కలుగును? ఈ ఉపద్రవముల చికిత్స ఏమి? ప్రశస్త, అప్రశస్త దంతోత్పత్తి ఏమి? మరియు దంతములు తమ పరిమాణం కంటె పెద్దవిగా పెరిగి ప్రాణులకు ఎందుకు భయ సంకటములు కలిగించును? దంతసంఖ్య ఏమి? ఇందులో ద్విజములు ఎన్ని? ఇవి ఎప్పుడు ఊడిపోవును? పునరుద్భవము ఎప్పుడు జరుగును? దంత సంపత్తు, అసంపత్తు లేవి?

**అథోవాచ భగవాన్ కశ్యపః – ఇహ ఖలు నృణాం ద్వాత్రింశత్ దంతాః, తత్రాష్టౌ సకృజ్జాతాః, స్వరూఢ దన్తా భవన్తి, అతః శేషాద్విజా । యావత్స్వేవ చ మాసేషు దన్తా నిషిచ్యన్తే తావత్స్వహః సూద్భిద్యన్తే ! యావత్స్వేవ చ మాసేషు జాతస్య సత ఉద్భిద్యన్తే తావత్స్వేవ చ వర్షేషు పతితాః పునరుద్భిద్యన్తే । తత్ర మధ్యే ద్వా ఉత్తరౌ రాజదంతసంజ్ఞౌ భవతః తౌ పవిత్రౌ, తస్మాత్తాభ్యాం ఖణ్డే న శ్రాద్ధం అర్హతి, అపవిత్రోహి సః । తయోరుభయతః పార్శ్వయోరపి వస్తౌ తయోరపి దంష్ట్రే శేషాః స్వరూఢా హానవ్యా ఇతి చోచ్యన్తే తథా అధస్తాత్ ॥ 4 ॥**

భగవాన్ కశ్యపుడు ఈ విధముగా సమాధానం చెప్పెను. మనుష్యుల దంత సంఖ్య 32. ఇందులో 8 సకృజ్జాతములు. అవి తమ స్వరూపములోనే వృద్ధి పొందును. మిగిలిన 24 ద్విజములు ఏమాసము నందు దంత నిషేచనము జరుగునో అన్నే దినములలో అవి బహిర్ ప్రకటితమగును. ఏమాసంలో దంతోద్భవం జరుగునో ఆ వర్షములో ఊడిపోయి పునరుద్భవం జరుగును. పై వరుసలోని మధ్య రెండు దంతములు రాజదంతములు అనబడును (Central inscisors) ఇవి పవిత్రమైనవి. కావున ఇవి ఖండితమైనచో మనిషి శ్రాద్ధ కర్మకు అనర్హుడు. వాటి ప్రక్క దంతములు వస్త (Lateral inscisors) వీటి ప్రక్కన దంష్ట్రములు (canines) మిగిలినవి స్వరూఢ హానవ్యములు (Molar, Premolar). ఇదే విధంగా కింది వరుసలో ఉండును.

**తత్ర కుమారీణాం ఆశుతరం అల్పా బాధకరం చ దంత జన్మ, సుషిరత్వాదశనానాం మృదుస్వభావాచ్చ, ప్రకృష్ట కాలం ఆబాధా బహులం తు కుమారాణామాచక్షతే ఘనత్వాద్దంశానాం శనాం స్థిర స్వభావాచ్చ । దంతానాం నిషేక మూర్తిత్వోద్భేదవృద్ధిపతనపునర్భావ నివృత్తి స్థితి, పరిక్షయ, చలన, పతన, దృఢ**

**దుర్బలతా జాతివిశేషాన్నిషేకాత్ స్వభావాత్ మాతా పిత్రోరనుకరణాత్ స్వకర్మ విశేషాచ్చేత్యాచక్షతే మహర్షయః । తథాఽన్యేఽపి శరీరవృద్ధి హ్రాస గుణదోష ప్రాదుర్భావాః ॥ 5 ॥**

బాలికల యందు దంతములు శీఘ్రముగా ఉద్భవించును, మరియు తక్కువ బాధకలిగి ఉండును. ఎందుకనగా వారి దంతములు సుషిరములై మృదువుగా ఉండును. బాలురలో దంతోత్పత్తి అలస్యముగా మరియు బాధాయుక్తమై ఉండును ఘన స్థిరములైనందున. దంత నిషేకము మూర్త రూపము ఉద్భవము, వృద్ధి, పతనము, పునరుద్భవము, స్థిరీకరణము, క్షీణము, చలనము, దృఢత, దుర్బలత ఇవి అన్ని జాతి, నిషేకము, స్వభావము, మాతా, పితృ అను కరణము మరియు స్వకర్మలపై ఆధారపడి ఉండును అని మహర్షి ప్రవచించెను

**నృణాం తు చతుర్థాదిషు మాసేషు దన్తా నిషిచ్యన్తే । తత్ర సదన్తజన్మ చ, పూర్వముత్తరదన్త జన్మచ, విరలదన్త జన్మచ, హీన దన్తతా చ, అధికదన్తతా చ కరాల దన్తతా చ, వివర్ణదన్తతా చ, స్ఫుటిత దన్తతా చ అమంగలా భవతి । తత్ర శాన్త్యర్థం మారుతీ మిష్టిం నిర్వపేత్, స్థాలీపాకమనాహితాగ్నేః ప్రాజాపత్యమిత్యేకే తథాఽన్యేష్వపి స్వాఙ్గోనాధికభావేషు, తథా తద్ఘోరం ప్రశామ్యతి ॥ 6 ॥**

పురుషులలో నాల్గవ మాసము నందు దంత నిషేకము జరుగును, సదంత జన్మం పూర్వ ఉత్తర దంత జన్మము, విరళ దంతము హీన దంతము అధిక దంతము, కరాళ దంతము, వివర్ణదంతం స్ఫుటిత దంతము అశుభములుగా చెప్పబడినవి. వీటి శాంతి కొరకు మారుతి ఇష్టి (యజ్ఞం) చేయవలెను. కొందరు అనాహితాగ్ని పురుషులకొరకు స్థాలీపాక ప్రాజాపత్య ఇష్టి చేయవలెనని చెప్పినారు. ఈ విధంగా ఆయా శాంతి చికిత్స చేయవలెను.

**చతుర్విధం తు దన్తజన్మాచక్షతే సాముద్గం, సంవృతం వివృతం దన్తసంపదితి । తత్ర సాముద్గం క్షయి, నిత్య సంపాతాత్, సంవృతమధన్యం మలిష్ఠం, వివృతం వీతమనిత్యలాలోపహతమసంఛన్న దన్తత్వాదాశుదన్త వైవర్ణ్య కర మాసన్నాబాధమితి ॥ 7 ॥**

దంతోత్పత్తి 4 విధములుగా చెప్పబడినది. సాముద్గం, సంవృతం, వివృతం, దంత సంపత్తి. సాముద్గం పిల్లలలో దంతముల యొక్క క్షయావస్థలో

జరుగును కావున ఎల్లపుడు ఊడిపోవును. సంవృతములో దంతములు మలినములై అఘన్యములై ఉండును. వివృతములో లాలా స్రావము, దంతములు పెదవులచే కప్పబడక ఉండి సదా రోగగ్రస్తమై ఉండును.

**చతుర్థే తు మాసి దన్తా నిషిక్తా దుర్బలా భవంత్యాశు క్షయిణశ్చామయ బహులాశ్చ, పఞ్చమేస్యందనాశ్చ ప్రహర్షిణశ్చామయబహులాశ్చ షష్ఠే ప్రతీపాశ్చ మలగ్రాహిణశ్చ, వివర్ణాశ్చ, ఘుణదంతాశ్చ భవన్తి, సప్తమే ద్విపుటాః స్ఫోటినశ్చ రాజిమంతశ్చ, ఖండాశ్చ, రూక్షాశ్చ, విషమాశ్చోన్నతాశ్చ భవన్తి। తథా అష్టమే మాసి సర్వ గుణ సంపన్నా భవన్తి। పూర్ణతా సమతా ఘనతా శుక్లతా స్నిగ్ధతా శ్లక్ష్ణతా నిర్మలతా, నిరామయతా, కిఞ్చిదుత్తరోన్నతతా దన్తబంధనానాం చ సమతా రక్తతా స్నిగ్ధతా బృహద్ఘన స్థిరమూలతా చేతి దన్తసమ్పదుచ్యతే। హీనోల్బణసితా సితాऽప్రవిభక్త దంత బంధనత్వమప్రశస్తమృషయో వదన్తి। తత్ స్వభావాద్దంతోదూఖలకేషు యచ్ఛోణితం గర్భే నిషిక్తం తదేవ జాతస్య సమతోऽభివర్ధమానస్య క్రమేణ . . .**

నాల్గవ మాసము నందు నిషిక్తమైన దంతములు దుర్బలము శీఘ్ర పతనములు రోగయుక్తమై ఉండును. 5 వ మాసంలో దంత చలనము, హర్షము, రోగయుక్తమై ఉండును. 6 వమాసంలో వంకరగా మలినమై వివర్ణమై క్రిమిభాధ్యమై ఉండును. 7వ మాసం నందు స్ఫుటితం రాజిమంతం విషమము, రూక్షముగా ఉండును. ముందుకు ఉండును. 8వ మాసం నందు సర్వగుణసంపన్నమై ఉండును. పూర్ణతా, సమానత్వం కఠోరము, శ్వేతము స్నిగ్ధము నిర్మలము అరోగము ఉండును. మరియు దంతవేష్టనములు సమాన దంత బంధనం కలిగి ఎర్రగా, స్నిగ్ధముగా, స్థిర మూలములు కలిగియుండును. వీటిని దంత సంపత్తు అందురు. దంత హీనము, అధికదంతము, సితా, అసిత దంతములు విచ్ఛిన్నమైన దంత వేష్టనములు అప్రశస్తములుగా చెప్పబడెను.

# 21

# ఏకవింశతితమో౽ధ్యాయః

# చూడాకరణీయాధ్యాయః

రోహిణీ స్వయఙ్గుప్తా మూలం ద్వే హరిద్రే బృహతీ ఫలరస్తైర్ఘృతార్ధవత్ పచేత్, పచ్యమానే అపామార్గం చావపేత్। సిద్ధేన కర్ణపాలీమహన్యహని మ్రక్షయే ద్విమృద్నీయాచ్చ, ఆశువర్ధతే పీనా సమా చ పాలీభవతి। మధూచ్ఛిష్ట సర్జరస యవ వత్సకైరణ్డాన్యన్తర్ధూమం దగ్ధ్వా తేన భస్మనామ్రక్షితాం కర్ణపాలీం విమృద్నీయాత్, ఆశు వర్ధతే పీనా సమా చ పాలీ భవతీతి। . . . . . . . . . . . . . . . .

రోహిణి, స్వయంగుప్త, హరిద్ర, దారు హరిద్ర, బృహతీ, స్వరసములో సగము పరిమాణము ఘృతముతో పక్వం చేయవలెను. పక్వావస్థలో అపామార్గ చూర్ణమును కలుపవలెను. ఈ ఘృతము ప్రతిదినము కర్ణపాళిపై మర్ధన చేసినచో కర్ణపాళి వృద్ధి కలుగును. ఈ ఘృతముతో స్నిగ్ధమైన కర్ణపాళిపై మధూచ్ఛిష్టం సర్జరసం యవ ఇంద్రయవ వీటిని ఏరండ పత్రములలో అంతర్ధూమ విధిన భస్మం చేసి పూయవలెను. తద్వార కర్ణపాళి శీఘ్రముగా వృద్ధి చెంది స్నిగ్ధముగా కనబడును.

తత్ర శ్లోకాః -

నాభిషగ్రాజ పుత్రాణామన్యేషాం వా మహాత్మనాం।
కర్ణాన్ విధ్యేత్ సుఖప్రేప్సురిహ లోకే పరత్ర చ॥

**ఆమచ్ఛేదేఽత్యయో హ్యత్ర కువేధాద్వోప జాయతే ।**
**అభిషక్ తత్ర మూఢాత్మా కిం కరిష్యత్యశాస్త్రవిత్ ॥**

ఇహపరలోకములలో సుఖమును కోరువారు అజ్ఞాన వైద్యుడు రాజపుత్రులకు మరియు పెద్దవారికి కర్ణవేధనము చేయకూడదు. ఆమచ్ఛేదము లేక కువేధము చేసినందున ఉపద్రవములు కలిగినచో శాస్త్రము తెలియని మందబుద్ధి అజ్ఞాని వైద్యుడు ఏమి చేయును?

**కదా వేధ్యం కథం వేధ్యం కుత్ర వేధ్యం కథం వ్యధః ।**
**హితోఽహితోఽత్యయః కశ్చ తత్రాజ్ఞః కిం ప్రవక్ష్యతే ॥**
**తస్మాత్ భిషక్ సుకుశలః కర్ణం విధ్యేద్విచక్షణః ।**
**శిశోర్ హర్ష ప్రమత్తస్య ధర్మకామార్థసిద్ధయే ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

కర్ణ వేధనము ఎపుడు ఎట్లు మరియు ఎక్కడ చేయవలెను? ఎలాంటిది హితకర్మము, అహితకర్మము? ఉపద్రవము లేమి? ఇట్లాంటివి మూర్ఖవైద్యుడికి తెలియదు కావున కుశల చికిత్సకుడు ధర్మార్థ కామములకై హర్షయుక్తమైన శిశువునకు కర్ణవేధన చేయవలెనని కాశ్యపుడు చెప్పెను.

**ఇతి చూడాకరణీయాధ్యాయ ఏకవింశతితమః ॥ 21 ॥**

# 22

# ద్వావింశతితమోऽధ్యాయః

# స్నేహాధ్యాయః

అథాతః స్నేహాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు స్నేహాధ్యాయమును వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

స్నేహో ద్వియోనిరుక్తశ్చతుర్వికల్పశ్చరాచర సముత్థః।
సర్పిర్మజ్జవసాఖ్యం ఖగమృగజలజప్రభవమాహుః ॥ 3 ॥
తైలాని చోద్భిదేభ్యస్తిలచూతసర్షపబిభీత బిల్వేభ్యః।
ఏరణ్డాతసిశిగ్రుమధూకమూలకకరఞ్జేభ్యః ॥ 4 ॥

రెండు స్నేహ యోనులు చెప్పబడినవి. చరాచర ఉత్పత్తి అనుసరించి 4 రకములు చెప్పబడినవి. ఇందులో ఘృతం, మజ్జ మరియు వస. ఇవి పక్షి, పశు మరియు జల ప్రాణుల నుండి ఉత్పన్నమగును. నాల్గవ స్నేహము తిల ఆమ్ర సర్షప విభీతకి బిల్వ ఏరండ అతసి శిగ్రు ఇప్పపూవు (మధూక) ముల్లంగి, కరంజ మొ॥ ఔద్భిదముల నుండి లభించును.

ఘృతతైలవసామజ్జాం పూర్వః పూర్వో వరోऽన్యేభ్యః।
ముఖ్యం ఘృతేషు గవ్యం సంస్కారాత్ సర్వసాత్మ్యాచ్చ ॥ 5 ॥

ఘృత తైల వస మజ్జ ఇందులో ముందుగా చెప్పబడినవి శ్రేష్ఠం. అనగా మజ్జకన్నా వస, వసకన్నా తైలము, తైలము కన్నా ఘృతం శ్రేష్ఠములని అర్థం. ఘృతంలో కూడ సంస్కార, సాత్మ్య విశేషము వలన గోఘృతము ప్రధానమైనది.

**వినిహన్తి పిత్తమనిలం పీతం సర్పిః కఫం న చ చినోతి ।**
**జనయతి బలాగ్నిమేధాః శోధయతి శుక్రం చ యోనిం చ ॥ 6 ॥**

ఘృతము పిత్త వాత శామకము కాని, కఫ సంచయము చేయదు. బలము, అగ్ని, మేధస్సు(బుద్ధి)ను వృద్ధి పొందించును. శుక్రం, యోని శోధనం కావించును.

**ఉష్ణం కఫానిలఘ్నం స్వరవర్ణకరం తనుస్థిరీకరణమ్ ।**
**భగ్నచ్యుతసంధానం ధాతువ్రణశోధనం తైలమ్ ॥ 7 ॥**

తైలము ఉష్ణము, కఫవాత హరం స్వర, వర్ణకరము, శరీరస్థిరత్వము, అస్థి భగ్న, సంధి భ్రంశములను సంధానము చేయునది. ధాతు వ్రణ శోధనం.

**మజ్జావసే విశేషాద్వాతఘ్నే వృష్యసంమతే చైవ ।**
**బలినాం తత్సాత్మ్యానాం ప్రజాబలాయుః స్థిరీకరణే ॥ 8 ॥**

మజ్జ, వసలు, విశేషించి వాతఘ్నములు, వృష్యము, బలవంతులకు సాత్మ్యలకు సంతానోత్పత్తి బలము, స్థిరాయువు కలిగించును.

**నిత్యానిత్యాత్మవిధౌ తిలతైలఘృతే బుధః ప్రయుఞ్జీత ।**
**ఏరణ్డశఙ్ఖినీభ్యాం స్రంసనమన్యద్రసాయనం నాస్తి ॥ 9 ॥**

వివేకవంతుడు ప్రతిదినము తిలతైలము ఘృతం వాడదగును. ఏరండ మరియు శ్వేతాపరాజిత తైలముచే చేయబడిన విరేచనము కన్నా మరేది రసాయనం కాదు.

**మజ్జావసే వసన్తే, ప్రావృషి తైలం, పిబేచ్ఛరది సర్పిః ।**
**సర్పిర్వా సర్వేషాం సర్వస్మిఞ్శరయతే పాతుమ్ ॥ 10 ॥**

మజ్జ, వస వసంతఋతువు నందు, తైలము ప్రావృట్ కాలము నందు, ఘృతము శరద్రుతువు నందు సేవించవలెను. ఘృతం అందరు అన్ని కాలముల యందు సేవించవచ్చును.

**అనుపానముష్ణముదకం ఘృతస్య, తైలస్య యూషమిచ్ఛన్తి ।**
**మజ్జవసయోస్తు మణ్డం, సర్వేషాం కశ్యపః పూర్వమ్ ॥ 11 ॥**

ఘృతమునకు ఉష్ణోదకము, తైలమునకు యూషము, వస, మజ్జలకు మండము అనుపానం. కశ్యపుని మతానుసారం అన్ని స్నేహములలో ఉష్ణజలము అనుపానంగా ఇవ్వవచ్చును.

**శూలకఫానిలతృష్ణాహిక్కారోచకనిబన్ధ గుల్మఘ్నమ్ ।**
**వ్రణధాతుమృదూకరణం దీపనముష్ణోదకముశన్తి ॥ 12 ॥**

ఉష్ణజలము శూల, కఫ, వాత, తృష్ణ, హిక్క, అరోచక, మలబంధ, గుల్మ నాశకము, వ్రణము, ధాతువులను మృదుత్వం కలిగించును. దీపనం.

**పాదావశేషసిద్ధం తద్దోషఘ్నైః శృతం జలం ముఖ్యమ్ ।**
**పేయం కవలగ్రాహ్యం స్నేహం హి తథా విలాయయతి ॥ 13 ॥**

ఆయా దోషహర ద్రవ్యములతో చతుర్థావశేషం అయిన జలం త్రాగవలెను. కవల ధారణయోగ్యము. వీటితో సేవించ బడిన స్నేహం విలయము చెందును.

**పయసి దధని మధుమయే తూక్తే నోష్ణోదకం భవేత్ పథ్యమ్ ।**
**పిత్తే రక్తస్రావే గర్భచ్యవనే చ గర్భదాహే చ ॥ 14 ॥**

పాలు, పెరుగు మధు యుక్త ద్రవ్యసేవనాంతరము, పిత్తప్రకోపము గర్భస్రావము, గర్భ దాహం, రక్తస్రావము నందు ఉష్ణోదకము నిషేధము.

**ఓదనవిలేపికాభ్యాం రసమాంసక్షీరదధియవాగూభిః ।**
**కామ్బలికసూపయూషైః పేయాశనభక్ష్య వికృతిభిః ॥ 15 ॥**

**స్నేహప్రయోగ ఇష్టః సోర్ద్వాధః కర్మభిః ఖలాభ్యక్తైః ।**
**చక్షుర్వదన శ్రోత్రైర్ధారణయోగశ్చ సాత్మ్యజ్ఞైః ॥ 16 ॥**

స్నేహ ప్రవిచారణలు :-

ఓదనము, విలేపి, మాంసం, క్షీరం, పెరుగు, యవాగు, కాంబలికము, సూపము, యూష, పేయము, అశన, భక్ష్య వికృతులను వమన విరేచన అభ్యంగ

నేత్ర తర్పణ గండూష శ్రోత్రముల యందు ధారణకై స్నేహ ప్రయోగము చేయవచ్చును.

**పిత్తానిలప్రకృతయః స్నేహం రాత్రౌ పిబేయురుష్ణే చ ।**
**శ్లేష్మాధికో దివోష్ణే నిర్మలసూర్యే లఘుత్వే చ ॥ 17 ॥**

**స్నేహ పానం :** పిత్త వాత ప్రకృతుల యందు వేసవి నందు స్నేహపానము అత్యవసరం అయినచో రాత్రులందు చేయవలెను. కఫాధిక్యము నందు స్నేహపానం అత్యవసరం అయినచో పగలు సూర్యుడు నిర్మలమై ఉన్నపుడు, శరీరము లఘుత్వం కలిగి ఉన్నపుడు చేయవలెను.

**తృణ్మూర్ఛోన్మాదాదీన్ పూర్వో లభతే విపర్యయేణ పిబన్ ।**
**ఆనాహారుచిపర్వణ్యుచ్ఛూలం చ సమ్ప్రృచ్ఛతే శేషః ॥ 18 ॥**

పిత్త, వాత ప్రకృతి కలవారిలో విపరీత కాలంలో అనగా అధిక ఉష్ణకాలంలో స్నేహపానం చేయుట వలన తృష్ణ, మూర్ఛ, ఉన్మాదం కలుగును. కఫ ప్రకృతి యందు అధిక శీతం నందు స్నేహపానం చేసినచో ఆనాహ, అరుచి, పర్వశూల కలుగును.

**స్నేహోచ్ఛపానే త్రివిధా తు మాత్రా**
**హ్రస్వాఽథ మధ్యా మహతీ తృతీయా ।**
**హ్రస్వా దినార్ధేన, దినేన మధ్యా,**
**జీర్యత్యహోరాత్రవశాత్ ప్రధానా ॥ 19 ॥**

అచ్ఛ స్నేహ పానమునకు హ్రస్వ, మధ్య, మహతి అని త్రివిధ మాత్రలు చెప్పబడినవి. హ్రస్వము నందు అర్ధ దినము, మధ్యము నందు దినమంతయు, మహతి మాత్ర నందు అహో రాత్రముల యందు జీర్ణమగు స్నేహము అని అర్థము.

**దీప్తాగ్నయో బలినః స్నేహనిత్యా ఉన్మాదినో ధృతివిణ్మూత్రసక్తాః ।**
**గుల్మార్దితాశ్చాహిదష్టా విరూక్షా వైసర్పిణః ప్రవరాం తే పిబేయుః ॥ 20 ॥**

అగ్ని దీప్తి కలవారికి, బలవంతునికి, ప్రతిదినం స్నేహం చేయువారికి, ఉన్మాదులకు, ధృతి హీనులకు మలమూత్రములు కఠినమైన వారికి గుల్మ విసర్ప

రూక్ష ప్రకృతి కలవారికి సర్ప దష్టులకు, విసర్పరోగికి ప్రవర మాత్రలో స్నేహమును ఇవ్వవలెను.

**ప్రమేహ కుష్ఠానిల శోణితారుచి విచర్చికా స్ఫోట విషేషు కణ్డ్వా ।**
**మృదౌ తథాఽగ్నౌ ప్రవదన్తి మధ్యాం బలే చ మధ్యా అశనే చ యే స్యుః ॥21॥**

ప్రమేహ, కుష్ఠ, వాతరక్త, అరుచి, విచర్చికా, స్ఫోట, విషవికార, కండూ, రోగులందు, మృదు జఠరాగ్ని గలవానికి మధ్యమబలునకు మధ్యమ భోజనము చేయువానికి స్నేహము మధ్యమ మాత్రలో ఇవ్వవలెను.

**బాలేషు వృద్ధేషు సుఖోచితేషు జీర్ణేఽతిసారే జ్వరకాసయోశ్చ ।**
**యేషాం హి కోష్ఠే న గుణాయ రిక్తో మన్దాగ్ని కార్శ్యే చ కనీయసీ స్యాత్ ॥22॥**

బాలుడు, వృద్ధుడు, సుఖాభ్యాసి జీర్ణాతి సార జ్వర కాసరోగములు కోష్ఠ రిక్తమైనప్పుడు బాధ కల్గువానికి, మందాగ్ని గలవానికి కృశులకు హ్రస్వమాత్రలో నివ్వవలెను.

**దోషాను కర్షిణ్యనుసారిణీ చ యత్నోపచర్యా బలవర్ధనీ చ ।**
**జ్యేష్ఠాఽథ మధ్యా న బలం నిహన్తి త్వన్యోన్యయోః(?) స్నేహయతే సుఖాచ్చ॥**
**హ్రస్వా పరీహార సుఖాఽవికారా వృష్యాఽథ బల్యాఽప్యను వర్తనీ చ ।**
**దేశం వయఃకాల బలాగ్ని సాత్మ్యన్యాలక్ష్యమాత్రాం మతిమాన్ విదధ్యాత్ ॥24॥**

ఉత్తమమాత్రస్నేహము అన్ని రోగ మార్గములలో పోయి దోషక్షీణము లేక నష్టమును కల్గజేయును. యత్నపూర్వకముగా సేవించినచో బలమును వృద్ధి పొందించును. మధ్యమ మాత్ర - దోషబలమును ఎక్కువగా తక్కువ చేయునది సుఖ స్నేహము చేయును.

హ్రస్వస్నేహము - ఇది పథ్యమునకై సుఖకరముగా ఉండును. ఉపద్రవములు కలుగచేయదు. బలమును పెంపొందించును వృష్యము. శరీరములో చిరకాలముగా ఉండును. వివేక వంతుడైన వైద్యుడు దేశ, అవస్థ, కాల, అగ్నిబలము, సాత్మ్యమును పరీక్షించి ప్రవర, మధ్యమ, హీన మాత్రను నిర్ధారించాలి.

**పిత్తాఽనిలాత్మాఽనిల పిత్తరోగీ క్షామః శిశుర్వృద్ధబలాయురక్తః(క్షీ) ।**
**మేధేంద్రియార్థీ విషశస్త్రదాహైరార్తాః పిబేయుర్ఘృతమేవకాలే ॥ 25 ॥**

పిత్త, వాత ప్రకృతులు లేక పిత్తవాత రోగులు బలము క్షీణించినవారు

శిశువులు వర్ణబల, ఆయు, మేధో వృద్ధి ఇంద్రియ శక్తి కోరువారు, విష, శస్త్రదాహ పీడితులు ఉచితకాలములో ఘృతపానము చేయవలెను.

ప్రవృద్ధ మేదఃకఫమాంసవాతా నాడీకృమివ్యాధ్యనిలార్తదేహాః ।
క్రూరానుకోష్ఠాస్తనువీర్యకామాస్తైలం పిబేయుర్న తు తీవ్రకుష్ఠే ॥ 26 ॥

మేద, మాంస, కఫ, వాత వృద్ధి కలవారు నాడీ వ్రణము, ఉదరకృమి వాతరోగ పీడితులు, క్రూరకోష్టులు, కృశత్వము, వీర్యము కోరువారు తైల పానము చేయవలెను. కాని తీవ్ర కుష్టము నందు తైలపానం చేయతగదు.

సంశుష్కమేదః కఫరక్తశుక్రా వాతాతపాధ్వశ్రమరౌక్ష్యనిత్యాః ।
భృశాగ్నయో వాతనిపీడితాఙ్గా వసాం పిబేయుర్ధృతి ధాతుకామాః ॥ 27॥

మేద, కఫ, రక్త, శుక్రములు క్షీణించిన వారు నిత్యము వాతా తప మార్గము నడుచువారు, శ్రమ, రూక్షత్వము సహించువారు, తీక్ష్ణాగ్ని కలవారు, వాతాంగ పీడితులు, ధృతి, ధాతు వృద్ధి కోరువారు వసను సేవించవలెను.

దీప్తాగ్నయో ఘస్మరాః స్నేహనిత్యాః క్లేశక్షమాః క్రూరకోష్ఠానిలార్తాః ।
మజ్జానమేతేషు భిషగ్విదధ్యాత్ స్నేహో భవేత్సాత్మ్యతో యస్య యో వా॥

అగ్ని దీప్తి కలవారు ఎక్కువగా భుజించువారు నిత్యస్నేహము సేవించువారు క్లేశమును సహించువారు క్రూర కోష్టము కలవారు వాతరోగులు మజ్జాపానం చేయవలెను. లేక ఎవరికి ఏ స్నేహము సాత్మ్యమో అది సేవించవలెను.

వ్యాయామమద్యచిన్తామైథుననిత్యాః శ్రమాధ్వకృశదేహాః ।
స్నేహ్యాస్తథావిధాః స్యుర్బలకాలవయోగ్నిసాత్మ్యజ్ఞైః ॥ 29 ॥

బల, కాల, అవస్థ జఠరాగ్ని, సాత్మ్యము తెలిసినవారు నిత్య వ్యాయామము చేయువారికి, నిత్యము మద్యము సేవించువారికి, ఎల్లపుడు చింతాగ్రస్తులైన వారికి, నిత్యమైథునము చేయువారికి, శ్రమ మార్గము నడుచువారికి, కృశ దేహము కలవారికి స్నేహనము చేయించవలెను.

న స్నేహయేద్గర్భిణీం న ప్రసూతాం న క్షీరపం నైవ దగ్ధాదివృద్ధౌ ।
న శ్లేష్మ పిత్తోపహతాస్త రాగ్నిం మూర్ఛారుచిగ్లాని భృశామత్యటేషు ॥ 30॥

**బస్తౌ న నస్తశ్చ విధిక్రియాయాం ఛర్ద్యాం జ్వరే విట్ప్రకోపే కఫే చ।**
**బృహత్త్వజాడ్యేషు గలామయేషు న స్నేహయేత్ స్నేహమదాత్యయేషు॥**
**తేషాం స్నేహోఽచ్ఛపానాన్తే (త్రే) వర్ధన్తే వ్యాధయో భృశమ్।**
**అసాధ్యతాం వా గచ్ఛన్తి స్నేహపానాభివర్ధితాః ॥ 32 ॥**

గర్భిణీ, ప్రసూత, క్షీరప, దగ్ధ, అతివృద్ధులు, శ్లేష్మ, పిత్తములచే అగ్ని క్షీణించిన వారు, మూర్ఛ, అరుచి, గ్లాని, అత్యంత ఆమదోషము, దాహము, వస్తి, నస్యకర్మలు చేయునపుడు ఛర్ది జ్వరము అతిసారము, కఫప్రకోపములో అతి జడత్వము గళరోగములందు అధిక స్నేహముచే జనించిన మదాత్యయము నందు స్నేహనము చేయకూడదు. ఒక వేళ వీరికి అచ్ఛపానం చేయించినచో ఆయావ్యాధులు వృద్ధి పొందును. స్నేహపానం వలన వృద్ధి పొందిన వ్యాధులు అసాధ్యములు అగును.

**వాయోరప్రగుణత్వం రౌక్ష్యం ఖరతాఽధృతిర్జ్వలనహానిః।**
**శుష్కగ్రథితపురీషం లక్షణమస్నిగ్ధగాత్రస్య ॥ 33 ॥**

వాయు తన గుణములను కలిగి ఉండక రూక్షత్వము ఖరత్వము, అధైర్యము, జఠరాగ్నిమాంద్యము, పురీషము శుష్కించుట ఇవి అస్నిగ్ధ వ్యక్తియొక్క లక్షణములు.

**ధృతిర్ మృదుపురీషత్వం మేధా పుష్ట్యగ్నితేజసాం వృద్ధిః।**
**కాలే శరీరవృత్తిః స్నిగ్ధస్య వదంతి లిఙ్గాని ॥ 34 ॥**

ధైర్యము, మృదు పురీషము, మేధ, పుష్టి, అగ్ని, తేజస్సు వృద్ధి పొందుట, శరీర వృత్తులన్ని సకాలంనందు జరుగుట సమ్యక్ స్నిగ్ధ లక్షణములు అనబడును.

**గౌరవజాడ్యోత్క్లేశాధ్మానాని పురీషమవిపక్వమ్।**
**అరుచిరపి పాణ్డుతంద్రే వదన్త్యతిస్నిగ్ధలిఙ్గాని ॥ 35 ॥**

శరీర గురుత్వము, జడత్వము, ఉత్క్లేశము, ఆధ్మానము, అపక్వమలం అరుచి, పాండుతా, తంద్రా, ఇవి అతి స్నిగ్ధ లక్షణములు.

**ద్రవమితలఘూష్ణమన్నం కాలే సాత్మ్యం బలాగ్నిరుగ్యుక్తమ్।**
**శ్వః స్నేహపానమిచ్ఛన్ భుఞ్జీత శయీత గుప్తశ్చ ॥ 36 ॥**

స్నేహపానం చేయు వ్యక్తి ద్రవం, లఘు, ఉష్ణ, సాత్మ్య, ఆహారము మితముగా బలాగ్నులను వృద్ధి పొందించు ఆహారమును ఉపయుక్త కాలములో మాత్రాయుక్తముగా సేవించి ఏకాంతముగా శయనించవలెను.

**ఉష్ణోదకోపచారీ జితేంద్రియః స్యాన్నివాతశయనస్థః ।**
**వ్యాయామవేగరోషత్యాగీ స్నేహోచ్చపోऽస్వప్నః ॥ 37 ॥**

స్నేహపానం నందు అనంతరం ఉష్ణ జలము సేవించవలెను. జితేంద్రియుడై ఉండవలెను. శయనాగారము నివాతమై ఉండవలెను. వ్యాయామ వేగ క్రోధ దివాస్వప్నములను త్యజించవలెను.

**సంస్నిహ్యతి మృదుకోష్ఠో నరస్త్రిరాత్రేణ, సప్తరాత్రేణ ।**
**స్నేహోచ్చపానయోగాజ్జీవక! యః క్రూరకోష్ఠస్తు ॥ 38 ॥**

ఓ జీవక! అచ్ఛ స్నేహ పానముతో మృదుకోష్టుడు మూడు దినములలో స్నిగ్ధుడగును. క్రూరకోష్టుడు ఏడు దినములలో స్నిగ్ధుడు అగును.

**ద్రాక్షాపీలుత్రిఫలాగోరసతప్తామ్బుతరుణమద్యాని ।**
**భుక్త్వాऽథ పాయసం యో మృదుకోష్ఠః స్రంస్యతే నాన్యః ॥ 39 ॥**

మృదుకోష్ఠ వ్యక్తికి ద్రాక్ష, పీలురసం, త్రిఫలా, గోమూత్రం, ఉష్ణ జలము, నవీన మద్యము క్షీర సేవనముచే విరేచనం అగును. కాని ఈ ద్రవ్యములతో క్రూరకోష్ట వ్యక్తికి విరేచనము కాదు.

**పిత్త బహులేతరాల్పా గ్రహణీ భవతి మృదుకోష్ఠినాం తస్మాత్ ।**
**సువిరేచ్యా మృదుకోష్ఠాః ప్రాయః పిత్తం హ్యధోభాగి ॥ 40 ॥**

మృదుకోష్ఠుల గ్రహణిలో పిత్తాధిక్యత ఉండును. ఇతర దోషములు అల్పమాత్రలో ఉండును. కావున విరేచనము సుఖముగా అగును. ఎందుకనగా పిత్తం వాటి యొక్క అధోభాగములో ఉండును.

**తృణ్మూర్ఛాముఖశోషైః శబ్దద్వేషాఙ్గమర్దజృమ్భాభిః ।**
**తంద్రీవాగ్దేహసాదైః స్నేహజ్ఞా(జ్ఞోऽ)జీర్యతీత్యాహ ॥ 41 ॥**

దాహము, మూర్ఛ, ముఖశోషము, శబ్దద్వేషము, అంగమర్దము, ఆవలింత, తంద్ర, వాణి, దేహ అవసాదము ఇవి స్నేహాజీర్ణములో ఉండును.

**జీర్ణాజీర్ణవిశఙ్కీ కేవలముష్ణోదకం పిబేత్ తద్ధి ।**
**ఉద్గారస్య విశుద్ధిం జనయతి భక్తాభిలాషం చ ॥ 42 ॥**

స్నేహ జీర్ణ శంక యందు కేవలం ఉష్ణోదకం సేవించవలెను. తద్వారా ఉద్గార శుద్ధి, భోజనాభిలాష కలుగును.

**తైలేఽధికో విదాహః, సర్పిషి మూర్చ్ఛా, వసాసు హృల్లాసః ।**
**మజ్జని గౌరవమేషాం దోషైరల్పా ప్రవృత్తిస్తు ॥ 43 ॥**

తైలాధిక్యముచే స్నేహాజీర్ణం అయినచో విదాహము, ఘృతాధిక్యముచే మూర్ఛ, వసాధిక్యముచే హృల్లాసము, మజ్జాధిక్యముచే శరీర గురుత్వం కలుగును. ఈ వ్యక్తులలో కార్య ప్రవృత్తి అల్పముగా ఉండును.

**స్నేహాజీర్ణే తృష్ణా శూలం పరికర్తికా చ యస్య స్యాత్ ।**
**సమతీతజరణకాలే తస్య ప్రచ్ఛర్దనం శ్రేయః ॥ 44 ॥**

స్నేహాజీర్ణం వలన దాహ, శూల, పరికర్తిక, కలుగును. వాడికి స్నేహ కాలానంతరము వమనం చేయించుట

**ఉద్గారస్య విశుద్ధిః కాంక్షా స్థిరతా లఘుత్వమవిషాదః ।**
**బల వాగింద్రియసంపజ్జీర్ణే స్నేహే బలసుఖే చ ॥ 45 ॥**

**కర్ణాక్షిప్రాణబలం స్మృతి కేశౌజసాం వృద్ధిధృతిపుష్టిః ।**
**శాంతిస్తద్వ్యాధీనాం భుక్త్వాఽనుస్నేహ పీతస్య ॥ 46 ॥**

ఉద్గార శుద్ధి, భోజనాభిలాష, స్థిరత్వం, లఘుత్వం, అవిషాదం, బలం, వాగింద్రియ సంపత్తు సుఖప్రాప్తి కలుగుట స్నేహజీర్ణ లక్షణములు. స్నేహ పానాంతరము శ్రోతము, నేత్రము, ప్రాణశక్తి బలవంతములు అగును. స్మరణ శక్తి, కేశములు, తేజోవృద్ధి, ధారణశక్తి, పుష్టి కలుగును. ఆయావ్యాధులు శాంతినొందును.

**పిత్తానిలామయఘ్నం బస్త్యూరుకటీదృఢీకరం వృష్యమ్ ।**
**ఊర్జస్కరం శ్రమఘ్నం విద్యాత్ స్నేహావపీడం తు ॥ 47 ॥**

స్నేహావ పీడనం వలన - పిత్తవాత రోగములు నశించును. వస్తి ఊరు, కటి ప్రదేశములను దృఢముగా చేయును. వృష్యము, ఊర్జస్కరం శ్రమహరం.

**వర్ణస్వరమేధౌజః శుక్రాయుర్ధృతి బలాగ్ని సంవృద్ధిః ।**
**విణ్మూత్రానిలవృత్తిః సుఖేన సంభోజనస్నేహాత్ ॥ 48 ॥**

స్నేహము సమ్యక్ ప్రకార సేవనవలన వర్ణం, స్వరం, మేధస్సు, ఓజస్సు, శుక్రము, ఆయువు, ధృతి, బలము, జఠరాగ్ని వృద్ధి జరుగును. మల, మూత్ర, వాయువులు సుఖపూర్వకముగా విసర్జింపబడును.

**జ్వరపాణ్డుకుష్ఠశోథాస్త్వణ్మూర్చ్ఛాచ్ఛర్ద్యరోచకోత్క్లేదాః ।**
**గ్రహణీంద్రియోపఘాతస్తైమిత్యానాహశూలాద్యాః ॥ 49 ॥**

స్నేహోపచారము వలన జ్వరము, పాండు, కుష్ఠ, శోథ, దాహ, మూర్ఛ, ఛర్ది, అరుచి, ఉత్క్లేద, గ్రహణీ రోగములు, ఇంద్రియోప ఘాత, స్తైమిత్యం, ఆనాహము, శూల మొదలగు రోగములు కలుగును.

**స్నేహోపచారజాస్తే రోగాః స్వేదోపపాదితా ఏషు ।**
**వమన విరేచన యోగా రూక్షాశన తక్రమూత్రాద్యాః ॥ 50 ॥**

స్నేహోపచార వ్యాధులలో స్వేదము, వమన, విరేచనములు రూక్షాన్న భోజనము, తక్ర, మూత్రముల సేవనం చేయవలెను.

**మాత్రాకాలవియుక్తః స్నేహః సాత్మ్యోపచారగుణహీనః ।**
**యుక్తో వ్యాపదమృచ్ఛతి తస్మిన్ సంశోధనం పథ్యం ॥ 51 ॥**

మాత్ర, కాల, సాత్మ్య రహిత స్నేహ స్వేదము వలన ఉపద్రవములు కలుగును. ఈ ఉపద్రవములలో సంశోధనము చేయవలెను.

**స్నేహద్వేషీ క్షామో మృదుకోష్ఠః స్నేహమద్యనిత్యశ్చ ।**
**అధ్వప్రజాగరస్త్రీశ్రాంతా నాచ్ఛం పిబేయుస్తే ॥ 52 ॥**

**తేషామన్నైర్వివిధైః స్నేహస్య విచారణా సాత్మ్యమ్ ।**
**నిర్దిష్టా మాసాద్యైః కాలాగ్నివయఃప్రకర్షాచ్చ ॥ 53 ॥**

**గురుపానభోజ్యమాంసైర్గుడదధితిలశాకదుగ్ధనిర్యూహైః ।**
**న స్నేహయేత్ ప్రమేహే న కుష్ఠకఫశోషరోగార్తాన్ ॥ 54 ॥**

స్నేహద్వేషికి, బలహీనుడు, మృదుకోష్ఠి, నిత్య స్నేహనము మద్యము

సేవించువానికి, మార్గగమనం చేయువానికి, జాగరణము స్త్రీ గమనము వలన శ్రమ చెందు వానికి అచ్చ స్నేహపానం చేయకూడదు. వారికి ఋతు, కాల, జఠరాగ్నిని అనుసరించి గురుభోజనం, మాంసము, గుడము, పెరుగు, తిల, శాక, దుగ్ధ, అన్న పానములలో ఏది సాత్మ్యమో ఆస్నేహ విచారణ చేయవలెను. కాని వీటి వలన ప్రమేహ, కుష్ఠ, కఫ శోషరోగులకు స్నేహనము చేయకూడదు.

**తద్దోషఘ్నైః ద్రవ్యైః స్నేహైః సిద్ధైర్యథాస్వమవికారైః ।**
**స్నేహ్యాస్తథావిధాః స్యుస్త్రిఫలానవ్యోష లవణాద్యైః ॥ 55 ॥**

పై చెప్పబడిన ప్రమేహాది రోగములలో తద్దోషహర త్రిఫలా, త్రికటు, లవణాది ద్రవ్యములచే సిద్ధం చేయబడిన అవికార స్నేహనము చేయవలెను.

**స్నేహితదేహస్యాదౌ స్వేదమనంతరమథ ప్రయుఞ్జీత ।**
**సమ్యక్ స్నిగ్ధస్విన్నైర్విశోధనమనంతరం కార్యమ్ ॥ 56 ॥**

స్నేహము చేయువాడికి స్వేదనం చేయించవలెను. స్నేహ, స్వేదముల తర్వాత సంశోధనం చేయవలెను.

ఇతి స్నేహాధ్యాయో ద్వావింశతితమః ॥ 22 ॥

# 23

# త్రయో వింశతితమోఽధ్యాయః

## స్వేదాధ్యాయః

అథాతః స్వేదాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

స్వేదాధ్యాయ వ్యాఖ్యానము గావించెదమని కశ్యపుడు చెప్పెను.

సమ్యక్ స్విన్నస్య భగవన్ కథం స్వేదం ప్రయోజయేత్ ।
అనత్యయఞ్ భిషగ్బాలే ద్రవ్యం స్వేదోపగం చ కిమ్ ॥ 3 ॥

మందాతిసమ్యక్ స్విన్నానాం బాలానాం లక్షణం చ కిమ్ ।
కః స్వేద్యో న చ కః స్వేద్య ఇత్యుక్తః ప్రాహ కశ్యపః ॥ 4 ॥

శ్రుణు స్వేదవిధిం కృత్స్నం వృద్ధ జీవక! తత్త్వతః ।
యథా బాలే ప్రయోక్తవ్యః ప్రయుక్తశ్చ యథా హితః ॥ 5 ॥

హే భగవన్! సమ్యక్ స్విన్న వ్యక్తికి ఏవిధముగా స్వేదనము చేయవలెను? బాలురలో ఏ స్వేదోపగ ద్రవ్యములు స్వస్థత చేకూర్చును? మందస్విన్న అస్విన్న అతిస్విన్న బాలకుల లక్షణములేమి? స్వేదన యోగ్యులు అయోగ్యులెవరు? అని వృద్ధ జీవకుడు ప్రశ్నించగా కశ్యపుడు హే వృద్ధ జీవకా! స్వేదన విధిని శ్రద్ధగా వినుము. ఏ బాలుడికి స్వేదనము చేయించవలెను. అది హితకరమైనదగును.

**స్తైమిత్యశూలకాఠిన్యవిబన్ధానాహవాగ్గ్రహైః ।**
**హృల్లాసారుచ్యలసకశీతాసహనవేపనైః ॥ 6 ॥**

**(ఇతి తాడపత్రపుస్తకే 38 తమం పత్రమ్)**

**వాతశ్లేష్మోద్భవం దృష్ట్వా పృథగ్వా స్వేద ఇష్యతే ।**
**వాతే స్నిగ్ధః కఫే రూక్షో ద్వయోః సాధారణో మతః ॥ 7 ॥**

స్తైమిత్య, శూల, కఠినతా, మలబంధ, ఆనాహ, వాక్ నిగ్రహము హృల్లాసము, అరుచి, అలసకము, శీతాసహనము కంపనము మొదలగు లక్షణములను జూచి వాతశ్లేష్మ లేక వాత, శ్లేష్మ లలో స్వేదనము చేయవలెను. వాత ప్రధానములో స్నిగ్ధము, కఫ ప్రధానములో రూక్షము వీటి సంయోగములలో స్నిగ్ధ, రూక్షములు కలిసి, సాధారణస్వేదనము చేయవలెను.

**బాలానాం కృశమధ్యానాం స్వేద ఆవస్థికో హితః ।**
**శీతవ్యాధిశరీరాణాం బాలానాం చ విశేషతః ॥ 8 ॥**

కృశులు, మధ్యబల బాలురుకు అవస్థిక స్వేదము చేయవలెను. అనగా శీత వ్యాధి శరీర బలం అనుసరించి చేయవలెను.

**వృషణౌ హృదయం చక్షుర్మృదు వా స్వేదయేన్న వా ।**
**శేఫోవంక్షణసంధీంస్తు మధ్యమం శేష మిష్టతః ॥ 9 ॥**

అండకోశము, హృదయము, నేత్రములందు స్వేదనము చేయకూడదు. ఒక వేళ చేసినచో మృదుస్వేదనం చేయవలెను. జననేంద్రియములు, వంక్షణ, మరియు మధ్యమ స్వేదనము చేయవలెను. మిగిలిన భాగములందు యథేష్టముగా చేయవలెను.

కుముదోత్పలపద్మానాం పత్రైరాచ్ఛాద్య లోచనే ।
**వాససా వాఽథ శ్లక్ష్ణేన బాలే స్వేదం ప్రయోజయేత్ ॥ 10 ॥**
**ముక్తావలీచంద్రకాన్త శీతామ్బుకరభాజనైః ।**
**స్పృశేదభీక్ష్ణం హృదయం బాలస్య స్వేదకర్మణి ॥ 11 ॥**

సర్వ శరీరం స్వేదనం చేయునపుడు నేత్ర హృదయములను రక్షించవలెను. అందుకు కుముద, ఉత్పల, కమల పత్రములు లేక మృదువైన

వస్త్రమును నేత్రములపై కప్పి స్వేదనం చేయవలెను. స్వేదనము చేయునపుడు ముత్యముల మాలను, చంద్రకాంత మణి లేక నీటితో నిండిన పత్రములను హృదయంపై నిరంతరము స్పర్శించు చుండవలెను.

**కర్పూరచూర్ణమాస్యేన ధారయేత్ స్విద్యతః సుఖమ్ ।**
**ఫలామ్లయుక్తం ఖణ్డం వా మృద్వీకాం వా సశర్కరామ్ ॥ 12 ॥**

సుఖపూర్వక స్వేదనం కొరకు ముఖం నందు కర్పూరమును ఉంచుకొనవలెను. లేక ఖండయుక్తి ఆమ్లవేతసము లేక ఆమ్లరస ఫలములు లేక మృద్వీకము శర్కరతో కలిపి ధారణము చేయవలెను.

**శీతగౌరవవిష్టమ్భశూలాదీనాం నివర్తనే ।**
**తద్విపర్యయభావే చ స్వేదం ప్రాజ్ఞో నివర్తయేత్ ॥ 13 ॥**

శీతము, గౌరవము, విష్టంభ శూలాదులు శమనము పొందినపుడు మరియు వీటికి విపరీత భావములు ఉత్పన్నము అయినపుడు బుద్ధిమంతుడు అయిన వాడు స్వేదమును నిలిపివేయవలెను.

**విషాదమూర్చా తృడ్దాహపిత్తకోపారతిభ్రమాః ।**
**స్వరాఙ్గ హానిర్వైహ్వల్యమతిస్విన్నస్య లక్షణమ్ ॥ 14 ॥**

విషాదము, మూర్ఛ, దాహము, తృష్ణ, పిత్త ప్రకోపము, అరతి, స్వరహాని, అంగదుర్బలత, వ్యాకులత ఇవి అతిస్విన్న లక్షణములు.

**తచ్చికిత్సాం ప్రయుఞ్జీత యథా వైసర్పిణాం తథా ।**
**రాగవ్రణవిసంజ్ఞాభిః కృచ్ఛ్రసాధ్యం తమాదిశేత్ ॥ 15 ॥**

అతిస్విన్నము నందు విసర్ప రోగ చికిత్స చేయవలెను. రాగవ్రణ సంజ్ఞా లక్షణములు ఉన్నచో కృచ్ఛ్ర సాధ్యముగా తెలిసికొనవలెను.

**వాతస్యాప్రగుణత్వం చ గురుత్వం స్తబ్ధగాత్రతా ।**
**మందస్విన్నే న చ గ్లానిస్తృష్ణాదీనాం చ విభ్రమః ॥ 16 ॥**
**తత్ర స్వేదం ప్రయుఞ్జీత భిషగ్భూయో విచారయన్ ।**
**బలకాలవయోదోషాన్ పథ్యచేష్టాశన స్థితీః ॥ 17 ॥**

స్వేద మాత్ర స్వల్పమయినపుడు వాయు అను లోమము చెందక శరీరము నందు గురుత్వము స్తబ్ధత గ్లాని తృష్ణ శాంతి నొందవు. ఇట్టి అవస్థలో బల కాల వయస్సు దోషానుసారముగా భోజనం పథ్య విచారణము చేసి తిరిగి స్వేదనం చేయవలెను.

**స్వేదాభివందితా సౌఖ్యం మృదుతా రోగదేహయోః ।**
**కాలే విస్సృష్టిః క్షుత్తృష్ణా సమ్యక్ స్విన్నస్య లక్షణమ్ ॥ 18 ॥**

సమ్యక్ స్విన్న లక్షణములు:- ప్రసన్నత, సుఖప్రాప్తి, రోగమృదుత్వం దేహ మృదుత్వం, మలమూత్రాది వేగములు యధా సమయమున ప్రవృత్తి నొందుట, ఆకలి, తృష్ణ కలుగుట.

**పిత్తాత్మా పిత్తరోగీ చ గర్భిణీ మధుమేహినః ।**
**క్షుత్తృష్ణాశోషరోషార్తాః కామల్యుదరివిక్షతాః ॥ 19 ॥**
**కార్శ్యమద్యవిషార్తాశ్చ భృశాగ్నితిమిరస్రుతాః ।**
**భ్రష్టభగ్నవిదగ్ధాఙ్గా న స్వేద్యాస్తే కథంచన ॥ 20 ॥**

స్వేద నిషిద్ధులు :- పిత్త ప్రకృతి, పిత్తరోగి, గర్భిణీ, మధుమేహి, క్షుత్, తృష్ణ, శోష, రోషపీడితులు, కామిల, ఉదర రోగి, క్షతగాత్రుడు, కృశ, మద్యము, విషము సేవించనవారు, తీవ్ర జఠరాగ్ని, తిమిర రోగి, అతిసార, గుద భ్రంశ, అస్థి భగ్నములు, విదగ్ధాంగము నందు స్వేదము చేయకూడదు.

స్వరభేదప్రతిశ్యాయగలగ్రహాశిరోరుజి ।
మన్యాక్షర్ణశిరశ్శూలే గౌరవే శ్వాసకాసయోః ॥ 21 ॥
కుక్షిపార్శ్వకటీపృష్ఠవిడ్గ్రహే మూత్రయుక్ష్మణే ।
శుక్రాఘాతే పక్షవధే కోష్ఠానాహవిబంధయోః ॥ 22 ॥
వినామార్దిత జృంభాను హనుమన్యాశిరోగ్రహే ।
అంగమర్దే మహత్త్వే చ వేపథౌ వాతకణ్టకే ॥ 23 ॥
శీతశోథామఖల్వీషు పాణిపాదాఙ్గమారుతే ।
ఆయామాక్షేపశూలాదౌ స్వేదః పథ్యతమో నృణామ్ ॥ 24 ॥

**స్వేద యోగ్యులు** - స్వరభేదము, ప్రతిశ్యాయ, గలగ్రహ, శిరోరోగం మన్యాశూల, కర్ణశూల, శిరశ్శూల, గౌరవం, శ్వాస, కాస, కుక్షిగ్రహ, పార్శ్వగ్రహ, కటిగ్రహ, పృష్ఠగ్రహ, విడ్గ్రహ, మూత్రరోగ, యక్ష్మ, శుక్రాఘాత, పక్షాఘాత, అనాహ, విబంధ, వినామ, అర్దిత, జృంభ, హనుగ్రహ, మన్యాగ్రహ, శిరోగ్రహ, అంగమర్ద, మహత్వ (అండవృద్ధి) వేపథు, వాతకంటక ఖల్వీ, వాత పీడిత అంగములు యందు, ఆయామము, ఆక్షేపకము, శూలలో స్వేదము అత్యంత హితకరం-

**జన్మప్రభృతి బాలానాం స్వేదమష్టవిధం భిషక్ ।**
**ప్రయుఞ్జీత యథాకాలం రోగదేహవ్యపేక్షయా ॥ 25 ॥**

జన్మించినది మొదలు బాలురలో రోగ కాల, శరీరాలను అనుసరించి 8 విధముల స్వేదనం చెప్పబడింది.

**హస్తస్వేదః ప్రదేహశ్చ నాడీప్రస్తరసంకరాః ।**
**ఉపనాహో ఽవగాహశ్చ పరిషేకస్తథాఽష్టమః ॥ 26 ॥**

అష్టవిధ స్వేదములు:- 1. హస్త స్వేదము 2. ప్రదేహము
3. నాడీ స్వేదము 4. ప్రస్తర స్వేదము 5. సంకరస్వేదము
6. ఉపనాహము 7. అవగాహము 8. పరిషేకం

**జాతస్య చతురో మాసాన్ హస్తస్వేదమ్ ప్రయోజయేత్ ।**
**అప్రమాదీ నివాతస్థో విధూమాగ్న్యూష్మణా శనైః ॥ 27 ॥**

**హస్తస్వేద విధానము** :- జన్మము మొదలుకొని నాలుగు మాసముల వరకు ప్రమాద రహితమైన నివాత స్థలములో ధూమరహిత అగ్ని యొక్క ఉష్ణము ద్వార మెల్ల మెల్లగా హస్తస్వేదము చేయవలెను.

**నివర్తమానే బాల్యస్య సౌకుమార్యే యథాక్రమమ్ ।**
**ప్రవర్తమానే కాఠిన్యే తేషాం స్వేదం ప్రవర్ధయేత్ ॥ 28 ॥**

క్రమంగా బాలునికి సుకుమారత్వం తొలగి, కాఠిన్యం వస్తూన్నపుడు స్వేదనం కూడా పెంచవలెను.

**సంతి హ్యప్యపరే బాలాః సుకుమారాః సదాసుఖాః ।**
**ఘృతక్షీరాశినః కల్యా ఈశ్వరాణాం మహాత్మనామ్ ॥ 29 ॥**

కొందరు బాలురు ఐశ్వర్యవంతులు మహాపురుషుల యొక్క సంతానం సుకుమారమై సుఖముగా ఉందురు. వాళ్ళకు తగినమాత్రలో ఘృతం, పాలు దొరుకును కావున స్వస్థులుగా ఉందురు.

**మధ్యమా మధ్యమానాం చ దరిద్రాణాం చ దుఃఖినామ్ ।**
**నిషేకదేశసాత్మ్యే చ తాన్ విద్యాత్ పణ్డితో భిషక్ ॥ 30 ॥**

రెండవ బాలుడు మధ్యముడు అనబడును. మధ్యమ శ్రేణి, దరిద్రులు మరియు దుఃఖ పీడితులు వారందు మధ్యమ బాలురు అనబడుదురు. కావున వివేకవంతుడైన వైద్యుడు బాలుని యొక్క పుట్టుక, దేశం సాత్మ్యం తెలుసుకొనవలెను.

**అవిశేషేణ బాధన్తే సర్వే సర్వాన్నరాన్ గదాః ।**
**విశేషస్తు మహాన్ దృష్టో దక్షిణాహారభేషజే ॥ 31 ॥**

అన్ని విధాలైన వ్యాధులు రోగులందరిని భేదభావం లేకుండా కష్టం కలిగించును. భేదము కేవలము ఆహార ఔషధములందు మాత్రమే ఉండును.

**దేశకాలవయోమాత్రాసర్వరుగ్గురులాఘవైః ।**
**స్వేదో ఒతిరిక్తో హీనో వా హన్యాద్బాలం యథా విషమ్ ॥ 32 ॥**

దేశ కాల అవస్థ మాత్ర సమస్త రోగముల యందు గురుత్వ, లఘుత్వ దృష్టితో అతి స్వేదము, హీనస్వేదం విషతుల్యమై మరణం కలుగ చేయును.

**తస్మాదవేక్ష్య దేశాదీన్ కాఠిన్యం సుకుమారతామ్ ।**
**శిశోః స్వేదం ప్రయుఞ్జీత యశోధన్యార్థసిద్ధయే ॥ 33 ॥**

కావున కీర్తి, ధనము కోరువారు దేశకాలావస్థలను అనుసరించి కాఠిన్యం సుకుమారం దృష్టిలో ఉంచుకొని స్వేదనం చేయవలెను.

**2.** ప్రదేహస్వేదార్హులు:-

**గలకర్ణశిరోమన్యాకర్ణాక్షిచిబుకోరసి ।**
**అభిష్యన్దాత్ సముద్భూతే ప్రదేహస్వేద ఇష్యతే ॥ 34 ॥**

గళకర్ణి, శిర, మన్య ,కర్ణ, నేత్ర, చుబుక, ఉరోగత రోగములు అభిష్యందము వలన కలుగు శోథయందు ప్రదేహస్వేదము చేయవలెను.

**ఏరణ్డవృషశిగ్రూణాం త్వక్పత్రైః కల్కసాధితైః ।**
**ససమూత్రబుక్కలవణైః ప్రదేహః స్యాత్ సుఖోష్మభిః ॥ 35 ॥**

**శీతీభూతం తు నిర్మృజ్య లేపయేదపరాపరమ్ ।**
**అనేకశస్తు విజ్ఞాయ స్విన్నం స్వేదం నివర్తయేత్ ॥ 36 ॥**

**ద్రవ్యైర్వాతకఫఘ్నైశ్చ ప్రదేహః శిగ్రువర్జితః ।**
**అన్యైరపి కరీషైశ్చ గోఖరాశ్వవిబస్తజైః ॥ 37 ॥**

విధి :- ఏరండ, వృష, శిగ్రు త్వక్ మరియు ఆకుల యొక్క కల్కంను గోమూత్రం బుక్క (హృదయ మాంసం) లేదా కిణ్వం మరియు సైంధవ లవణం కలిపి మెల్లగా వేడి చేసి ప్రదేహ (లేపనం) స్వేదము చేయవలెను. చల్లబడిన తర్వాత తిరిగి మరల వేడి లేపనం చేయవలెను. ఈ విధముగా స్విన్నుడైన తర్వాత స్వేదమును ఆపవలెను. ఇదే విధముగా మిగతా వాత, కఫ నాశక ద్రవ్యములతో మరియు ఆవు, గాడిద, గుర్రం, గొర్రె, మేకల పురీషం ద్వారా ప్రదేహం చేయవచ్చును.

**3. నాడీ స్వేద విధిః :-**

**వంశముఞ్జనలాద్యైశ్చ యథాయోగం యథాసుఖమ్ ।**
**నాడీస్వేదం ప్రయుఞ్జీత నివాతే వస్త్రసంవృతమ్ ॥ 38 ॥**

వెదురు, ముంజ నాళికల ద్వారా ఆవశ్యకతాను సారముగా వస్త్రమును కప్పి నివాతస్థానమున కూర్చోబెట్టి సుఖపూర్వకముగా నాడీస్వేదం చేయవలెను.

**4. ప్రస్తరస్వేద విధి :-**

**ఉష్ణాన్ పులాకానాస్తీర్య పాయసం కృసరాది వా ।**
**వాససాన్తరితే బాలమభ్యక్తం శాయయేత్ సుఖమ్ ॥ 39 ॥**
**పఞ్చాఙ్గులోరుబూకార్కపత్రైర్వా స్నేహితోష్ణితైః ।**
**ప్రస్తరస్వేదమిత్యాహురభిక్షుపరివర్తినః ॥ 40 ॥**

వేడిచేసిన పులాకా (క్షుద్రధాన్యము) లేక తుశ, పాయసం కృశరము పరచి వాటిపై శ్వేత, రక్త ఏరండ, అర్క పత్రములకు స్నేహం పూసి, వేడిచేసి

వాటిపై కప్పవలెను. దీనిపై స్నేహాభ్యక్తమైన బాలుని శయనింపచేసి వస్త్రముచే కప్పవలెను. ఇదే ప్రస్తరస్వేదం. ద్రవ్యములు ఎల్లపుడు మారుస్తూ ఉండవలెను.

**5. సంకర స్వేదవిధి :-**

**పాయసైః కృశరైర్మాంసైరోదనైస్త్రికరోర్కైః ।**
**ఉష్ణైః సలవణస్స్నేహైరంబరాస్తరితైః సుఖైః ॥ 41 ॥**
**కిణ్వాతసీదధిక్షీరసంయుక్తైః పిణ్డకైః కృతైః ।**
**స్థానస్వేదనమిచ్ఛంతి సఙ్కరస్వేద ఉచ్యతే ॥ 42 ॥**

లవణము స్నేహ యుక్త ఉష్ణం సుఖకరమైన పాయసం కృశరము మాంసోదనము మరియు మూడు రకముల కఠిన వస్తువులతో వస్త్రంపై పరిచి వాటిని కిణ్వము, అతసి, పెరుగు, పాలతో కలిపి పిండములు చేసి స్థానిక స్వేదనం చేయవలెను. దీనినే సంకరస్వేదము అందురు.

**6. ఉపనాహ స్వేదము:-**

**కిణ్వాతసీదధిక్షీరలవణైః సామ్లచిక్కణైః ।**
**కుష్ఠాదిభిశ్చ సస్నేహైః ఉపనాహః ప్రశస్యతే ॥ 43 ॥**

కిణ్వ, అతసి, దధి, క్షీర, సైంధవలవణం, కాంజికం మొ॥ చిక్కని పదార్థములు మరియు తైలములు నీటితో తయారు చేయబడినది ప్రశస్తమైన ఉపనాహము.

**ఖరాజావిబిడాలేనద్వీపిసింహతరక్షుజైః ।**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 44 ॥**

**(ఇతి తాడపత్రపుస్తకే 39 తమం పత్రమ్)**

గాడిద, గొర్రె, మేక, వనమార్జాలము, ఉంద్ర (పశుభేదము) చిరుతపులి సింహం, తరక్షు (ఎలుగుబంటి) వీటి యొక్క మాంసములతో సిద్ధమైన ద్రవముతో అవగాహ స్వేదము చేయవలెను.

# 24

# చతుర్వింశతితమోఽధ్యాయః

## ఉపకల్పనీయాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . ప్రోక్తం చికిత్సితమ్ ।

అతః పఞ్చజనాత్ కశ్చిత్సమ్యక్ శుద్ధం ప్రకాంక్షితమ్ ।

లఘుం విశదసర్వాంగం ప్రసన్నేంద్రియమిచ్ఛుకమ్ ॥

సుఖామ్బుసిక్తసర్వాఙ్గమనులిప్తం విభూషితమ్ ।

కృతపూజానమస్కారం మనోజ్ఞానువేశ్మగమ్ ॥

పురాణరక్తశాలీనాం మణ్డపూర్వాం సుసాధితామ్ ।

యవాగూం త్రిఃస్రుతాముష్ణాం దీపనీయోపసంస్కృతామ్ ॥

భోజయేద్వ్యక్తలవణాం రూక్షాం యుక్తాశితో భవేత్ ।

భోజనేషు సుహృద్యేషు సుధాతేష్వపరాహ్ణకే ॥

సక్రమంగా శోధనానంతరం ఎవర్కైతే రుచి కలిగి ఉండునో సంశోధనంచే శరీర లఘుత్వం కలిగి సంపూర్ణాంగములు నిర్మలమై ఇంద్రియములు ప్రసన్నములై సుఖోష్ణ జలముచే సర్వాంగ స్నానం చేయబడినవాడై చందనాది లేపములతో శరీరమును ఆభూషణం చేసి, అలంకృతుడై దేవత, బ్రాహ్మణ వృద్ధుల పూజా

నమస్కారం చేసి సుందరమైన ఆసనమున అసీనుడై ఈ విధమైన పంచజన పురుషునికి పురాణ రక్తశాలితో చేయబడిన మూడు సార్లు స్రుతం చేయబడి దీపనీయ ద్రవ్యములచే సంస్కరించి లవణయుక్తంగా రూక్ష మరియు మండప్రధాన మనసు కింపయిన యవాగును శుద్ధమైన పాత్రలో ఉంచి అపరాహ్న కాలం నందు త్రాగించవలెను.

శిరోలలాటహృద్గ్రీవావృషణే సాక్షశంఖకే ।
స్వేదశ్చేత్ పీతమణ్డస్య సమ్యక్ శుద్ధం తమాదిశేత్ ॥
ఉద్గారవాతకర్మభ్యాం విశుద్ధాభ్యాం దినే దినే ।
నిరుపద్రవపుష్టిభ్యాం సమ్యక్‌శుద్ధం వినిర్దిశేత్ ॥

**సమ్యక్ శోధిత లక్షణాలు** :- మండపానా నంతరం శిరస్సు, లలాట హృదయం, గ్రీవ, అండకోశం నేత్రములు శంఖ ప్రదేశములో స్వేదము కలిగి ప్రతిదినం ఉద్గారము మొ॥ వాతకర్మలు శుద్ధమై ఉపద్రవ రహితమై శరీరపోషణ సరిగా జరిగినచో అది సమ్యక్ శోధనం అనబడును.

సుఖోషితం జీర్ణభక్తం ద్వితీయేఽహని భోజయేత్ ।
యవాగూం తు తృతీయేఽహ్ని దద్యాదస్మై విలేపికామ్ ॥
దీపనోదక సంసిద్ధాం రూక్షాముష్ణాం ససైంధవామ్ ।
చతుర్థే ముద్గమణ్డః స్యాదోదనశ్చ సుసాధితః ॥
పురాణరక్తశాలీనాం భృష్టానాం వా కృశాత్మనః ।
నిస్తుషాణాం చ ముద్గానాం మణ్డః స్యాదుక్తవేషణః ॥
ఈషత్పులామ్లః కర్తవ్యో ముద్గమణ్డోఽహ్ని పఞ్చమే ।
ఈషత్స్నేహః కృతః షష్ఠే సప్తమే చ విధీయతే ॥
జాఙ్గలానాం రసం సిద్ధం తనుకం మాంసవర్జితమ్ ।
దినేఽష్టమేఽథ నవమీ దద్యాత్ స్నేహాల్పసంస్కృతమ్ ॥
దశమైకాదశే వాహ్ని లవణస్నేహసంస్కృతః ।
ఫలామ్లసిద్ధో యుక్తోష్ణః శస్యతే రసకాదనః ॥

**ఉష్ణోదకానుపానౌ తు స్యాతాం వాత కఫాత్మకా ।**
**తత ఉత్తరకాలం తు భోజ్యసంసర్గ ఇష్యతే ॥**
**ఏషాం మణ్డాదిసంసర్గో సర్వవ్యాధిక్రియోపగః ।**
**ఏనం వ్యభిచరన్మోహద్దారుణాల్లభతే గదాన్ ॥**

**సంసర్జన క్రమము** :- సుఖపూర్వకముగా ఎవరయితే రాత్రులందు శయనించి అంతకుముందు భుజించిన ఆహారం జీర్ణమైన వానికి రెండవ రోజు కేవలం యవాగు భోజనం చేయవలెను. మూడవ రోజు దీపనీయ ద్రవ్యములతో సిద్ధం చేయబడిన యాక్ష ఉష్ణ సైంధవ యుక్త విలేపిని ఇవ్వవలెను. 4వ రోజున కృశ శరీరం కలవానికి ముద్గ మండ మరియు ఓదనమును ఇవ్వాలి. మండము పురాణరక్తశాలి మరియు వేయించ బడిన పెసలతో చేయవలెను. 5వ దినమున ఇదే ముద్గ మండంలో కొంచెం ఫలామ్లము వేసి పుల్లగా చేసి ఇవ్వవలెను. 6,7 రోజులలో అదే ముద్గ మండంలో స్నేహం కలిపి ఇవ్వవలెను. 8 వ దినం నందు జాంగల మాంసరసం పలుచగ చేసి ఇవ్వవలెను. 9 వ రోజు కొంచెం స్నేహం కలిపి ఇవ్వవలెను. 10,11 రోజులలో లవణ, స్నేహములచే సంస్కరించి కొంచెం ఫలామ్లం కలిపి ఉష్ణ మాంసరసముతో ఓదనమును ఇవ్వాలి. వాత, కఫ రోగులందు ఉష్ణోదకము అనుపానంగా ఇవ్వవలెను. ఆ తర్వాత సామాన్య భోజనమును ఇవ్వవచ్చును. ఈ సంసర్జన క్రమము అన్ని రోగములందు పాటించాలి. ఉల్లంఘించినచో భయంకరమైన ఉపద్రవములు కలుగును.

**జ్వరామకామలాపాణ్డుకర్ణకుష్ఠగలామయాః ।**
**హిక్కాతిసారశ్వయథుకాసాద్యా వ్యభిచారజాః ॥**
**శూలాతిసరౌ శుద్ధస్య శీతపానాన్న సేవనాత్ ।**
**శోథోదరజ్వరా ఆమ్లభృశస్నేహాదివాశయాత్ ॥**

**సంసర్జనక్రమం పాటించనిచో కలుగు ఉపద్రవములు:-**

జ్వరము, ఆమదోషము, కామల, పాండు, కర్ణరోగము, కుష్ఠ, గళరోగము, హిక్క, అతిసార, శోథ, కాస, మొదలగునవి కలుగును. శోధిత వ్యక్తికి శీతల జలాన్నపానముచే శూల, అతిసారం కలుగును. ఆమ్ల అధిక స్నేహము, దివాస్వప్నం వలన శోథ ఉదర రోగము, జ్వరము కలుగును.

**సమ్యక్ జీర్ణ లక్షణములు :-**

**కాంక్షా బుభుక్షా వైశద్యం లఘుతా స్థిరతా సుఖమ్ ।**

**స్వస్థవృత్తానువృత్తిశ్చ సమ్యక్ జీర్ణాన్నలక్షణమ్ ॥**

భోజనం నందు ఇచ్ఛ, ఆకలి కలుగుట, శరీర విశదత్వము, లఘుత్వం, స్థిరత్వం కలిగి స్వస్థుడై స్వస్థమైన శరీరక్రియలు కలిగి ఉండుట.

**అజీర్ణ లక్షణములు :-**

**విషాదో గౌరవం తంద్రీ శ్లేష్మసేకారతిభ్రమాః ।**

**స్వస్థవృత్తోపరోధశ్చ తదజీర్ణస్య లక్షణమ్ ॥**

విషాదం, గురుత్వము, తంద్ర, కఫ వృద్ధి, అరతి, భ్రమ, స్వస్థ వృత్త పాలనం చేయక పోవుట.

**అజీర్ణ భేదములు :-**

**ఆమం విదగ్ధం సశ్లేష్మ రసశేషం తథైవ చ ।**

**చతుర్విధమజీర్ణం తు తస్య వక్ష్యామి లక్షణమ్ ॥**

1. ఆమాజీర్ణం 2. విదగ్ధా జీర్ణం

3. శ్లేష్మ జీర్ణం 4. రసశేషాజీర్ణం

ఇపుడు వాటి లక్షణములు చెప్పబడును.

1. ఆమాజీర్ణ లక్షణములు :- రోగికి ఇపుడే భోజనం చేసినట్లుగా అనిపించును.

**యథాభుక్తం భవేదామే, ధూమోద్గారో విదాహిని ।**

**సశ్లేష్మణి గురుత్వం తు, రసశేషే తు హృద్రవః ॥**

2. విదగ్ధా జీర్ణములో :- ముఖం నుండి ధూమం వెలువడును. త్రేన్పులు వచ్చును.

3. శ్లేష్మజీర్ణములో గురుత్వం కలుగును.

4. రసశేషాజీర్ణములో హృద్రవం కలుగును.

**అజీర్ణ సామాన్య లక్షణములు :-**

**తంద్రీశూలారతిగ్లానితృడ్విదాహారుచి భ్రమాః ।**

**అఙ్గమర్దజ్వరానాహాః సర్వేష్వప్యల్పశో గదాః ॥**

**సర్వైరసాధ్యతోత్క్రాన్తైః క్రమశో యాప్యసాధ్యతే ।**

**సాధ్యానాం సాధనం యత్తు తన్మే ప్రవదతః శృణు ॥**

**ఆమప్యోద్ధరణం పథ్యం, విదగ్ధే ప్రావృతః స్వపేత్ ।**
**సశ్లేష్మణి భవేత్ స్వేదః, పరిశోష్యే రసాధికే ॥**

తంద్ర, శూల, అరతి, గ్లాని, తృష్ణ, విదాహ, అరుచి, భ్రమ, అంగమర్ద, జ్వర, ఆనాహ, మొ॥ లక్షణములు ఉండును. ఈ లక్షణములు ప్రబలమైనపుడు అసాధ్యం అగును. అల్ప లక్షణములు ఉన్నచో రోగము క్రమముగా యాప్య లేక సాధ్యమగును. సాధ్య రోగ చికిత్స చెప్పబడును.

అమాజీర్ణములో లంఘనం ద్వార ఆమపాచనం చేయాలి. విదగ్ధాజీర్ణంలో వస్త్రం కప్పుకొని నిద్రించవలెను. శ్లేష్మాజీర్ణంలో స్వేదనం, రసశేషాజీర్ణంలో శోషణా చేయవలెను.

**యదుక్తం పథ్యమశనం తదేవైతేషు శస్యతే ।**
**దీర్ఘకాలౌషధానాం తు ముద్గమణ్డః సదాడిమః ॥**
**సస్నేహలవణవ్యోషః పేయో మాంసరసోఽపి వా ।**
**బాలమూలకయూషో వా హితః శాల్యోదనస్తథా ॥**
**చికిత్సితం పద్భుజనాన్ రాజ్ఞో రాజోపమస్య వా ।**
**ధనినాం నిర్ధనానాం వా యథార్థముపకల్పయేత్ ॥**

దీర్ఘ కాల అజీర్ణంలో ఔషధ దాడిమ సహిత, ముద్గమండం స్నేహ, లవణ యుక్త త్రికటు యుక్త మాంసరసము అపక్వ మూలకయూషము, రక్తశాలీ ఓదనము హితకరము.

ఈ విధముగా రాజులు, రాజసదృశులు, ధనికులు నిర్ధనులకు క్రమముగా సంశోధనం చేయవలెను.

**బలఘ్నం దోషశమనం బలవర్ణసుఖావహం ।**
**సమ్యక్ సంశోధనం కృత్వా దీర్ఘమాయురవాప్నుతే ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

బలమును నశింప చేయు బలవర్ణ సుఖములను వృద్ధి చేయు సంశోధనం యధావిధిగా చేసినచో దీర్ఘాయువు ప్రాప్తించును.

**ఇత్యుపకల్పనీయోఽధ్యాయశ్చతుర్వింశతితమః ॥ 24 ॥**

# 25

# పఞ్చవింశతితమోఽధ్యాయః

# వేదనాధ్యాయః

**అథాతో వేదనాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు వేదనాధ్యాయము వ్యాఖ్యానించెదనని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ఉపాస్యమానమృషిభిః కశ్యపం వృద్ధజీవకః ।**
**చోదితో దారువాహేన వేదనార్థేఽభ్యచోదయత్ ॥ 3 ॥**

**బాలకానామవచసాం వివిధా దేహ వేదనాః ।**
**ప్రాదుర్భూతాః కథం వైద్యో జానీయాల్లక్షణార్థతః ॥ 4 ॥**

ఋషుల ద్వారా ఉపాసన చేస్తూ భ్రమణం చేస్తున్న కశ్యపునకు దారువాహనుడి ద్వారా ప్రేరితం అయిన వృద్ధ జీవకుడు వేదనాసంబంధమైన ఉపదేశములకు ప్రార్థించును. భగవాన్! మాట్లాడలేని బాలురకు ఉత్పన్నం అయిన వివిధ వేదనలు వైద్యుడు లక్షణముల ద్వారా ఎలా తెలిసికొనవలెను?

**ఇతి పృష్టో మహాభాగః కశ్యపో లోకవృద్ధపః ।**
**ప్రోవాచ వేదనాస్తస్మై కారణైర్బాలదేహజాః ॥ 5 ॥**

వృద్ధ కాశ్యపుడు వేరు వేరు కారణముల వలన బాలురలో కలుగు వేదనములు ఉపదేశించెను.

**1. శిరః శూల -**

**భృశం శిరః స్పందయతి నిమీలయతి చక్షుషీ ।**
**అవకూజత్యరతిమానస్వప్నశ్చ శిరోరుజి ॥ 6 ॥**

శిరస్సును ఎక్కువగా కదిలించుట, కళ్ళుమూయుట, రాత్రులందు అరచుట, అరతి, నిద్రానాశము కలుగును.

**2. కర్ణవేదనం :-**

**కర్ణౌ స్పృశతి హస్తాభ్యాం శిరో భ్రమయతే భృశమ్ ।**
**అరత్యరోచకాస్వప్నైర్జానీయాత్ కర్ణవేదనామ్ ॥ 7 ॥**

చెవులను స్పృశించుట, శిరస్సును కదిలించుట, గ్లాని, అరుచి, నిద్రానాశము.

**3. ముఖరోగము :-**

**లాలాస్రవణమత్యర్థం స్తనద్వేషారతివ్యథాః ।**
**పీతముద్గిరతి క్షీరం నాసాశ్వాసీ ముఖామయే ॥ 8 ॥**

అధిక లాలాస్రావము, స్తనద్వేషము, గ్లాని, వ్యథ తాగిన పాలు వెళ్ళగక్కుట, ముక్కునుండి శ్వాసతీసికొనుట.

**4. కంఠవేదన :-**

**పీతముద్గిరతి స్తన్యం విష్టంభిశ్లేష్మసేవనమ్ ।**
**ఈషజ్జ్వరోఽరుచిర్ గ్లానిః కంఠవేదనయాఽర్దితే ॥ 9 ॥**

త్రాగిన పాలు వెళ్ళగక్కుట, శ్లేష్మ వర్ధక పదార్థములను సేవించుట, విష్టంభము అగుట, మందజ్వరము, అరుచి, గ్లాని కలుగును.

**5. అధి జిహ్వకా రోగము:-**

**లాలాస్రావోఽరుచిర్గ్లానిః కపోలే శ్వయథుర్వ్యథా ।**
**ముఖస్య వివృతత్వం చ జానీయాదధి జిహ్వకామ్ ॥ 10 ॥**

లాలాస్రావము, అరుచి, గ్లాని, కపోలశోథ, ముఖము తెరుచుకొని ఉండుట.

6. గళగ్రహము :-

జ్వరారుచిముఖస్రావా నిష్టనేచ్ఛ గలగ్రహే ।
కణ్డూకే శ్వయథుః కంఠే జ్వరారుచిశిరోరుజః ॥ 11 ॥

జ్వరము, అరుచి, ముఖస్రావము, ఇవి గళగ్రహ లక్షణములు.

7. కంఠశోథ - కండు, శోథ, అరుచి, జ్వరము, శిరశ్శూల.

8. జ్వరము -

ముహూర్నమయతేఽఙ్గాని జృంభతే కాసతే ముహుః ।
ధాత్రీమాలీయతేఽకస్మాత్ స్తనం నాత్యభినందతి ॥ 12 ॥
ప్రస్రావోష్ణత్వ వైవర్ణ్యే లలాటస్యాతితప్తతా ।
అరుచిః పాదయోః శైత్యం జ్వరే స్యుః పూర్వవేదనాః ॥ 13 ॥

మాటిమాటికి అంగములను స్పృశించుట, ఆవలింతలు వచ్చుట, కాస, అకస్మాత్తుగా ధాత్రిని అలింగనం చేసికొనుట, స్తనములందు ఇచ్ఛ లేకపోవుట, లాలాస్రావము, శరీర ఉష్ణత్వం, వివర్ణము, లలాటము నందు వేడిగా ఉండుట, అరుచి, పాదములు చల్లగా ఉండుట.

9. అతిసారము :-

దేహవైవర్ణ్యమరతిర్ముఖగ్లానిరనిద్రతా ।
వాతకర్మనివృత్తిశ్చేత్యతిసారాగ్రవేదనాః ॥ 14 ॥

శరీరం వివర్ణం అగుట, అరతి, ముఖగ్లాని, నిద్రానాశము, వాతకర్మలు నివృత్తి అగుట.

10. ఉదరశూల :-

స్తనం వ్యుదస్యతే రౌతి చోత్తానశ్చావభజ్యతే ।
ఉదరస్తబ్ధతా, శైత్యం ముఖస్వేదశ్చ శూలినః ॥ 15 ॥

స్తన పానం విడిచి పెట్టుట, రోదనం, వెల్లికల పరుండుట, ఉదరస్తబ్ధత, శైత్యం, ముఖ స్వేదము కలుగుట,

11. ఛర్ది :-

అనిమిత్తమభీక్ష్ణం చ యస్యోద్గారః ప్రవర్తతే ।
నిద్రాజృంభాపరీతస్య ఛర్దిస్తస్యోపజాయతే ॥ 16 ॥

అకారణముగా భయపడుట, త్రేన్పులు వచ్చుట, నిద్ర, ఆవలింతలు వచ్చుట.

12. శ్వాస:-

నిశ్వసత్యురసాఽత్యుష్ణం శ్వాసస్తస్యోపజాయతే ।
అకస్మాన్మారుతోద్గారః కృశే హిక్కా ప్రవర్తతే ॥ 17 ॥

ఉరస్సు ఉష్ణముగా ఉండుట, శ్వాస కల్గును.

13. హిక్క:- అకస్మాత్తుగా హిక్క రావటం, కృశుడుగా ఉండటం.

14. తృష్ణ :-

స్తనం పిబతి చాత్యర్థం న చ తృష్యతి రోదితి ।
శుష్కోష్ఠతాలుస్తోయేప్సుర్దుర్బలస్తృష్ణయాఽర్దితః ॥ 18 ॥

అత్యధిక స్తనపానం చేసినప్పటికి తృప్తి నొందకుండుట, ఓష్ఠములు తాలువులు శుష్కించుట, నీరు త్రాగుటకు ఇచ్ఛ ఉండుట.

15. ఆనాహము :-

విశాలస్తబ్ధనయనః పర్వభేదారతిక్లమీ ।
సంరుద్ధమూత్రానిలవిట్ శిశురానాహ వేదనీ ॥ 19 ॥

కళ్ళు విశాలముగా చేసి, స్తబ్ధుడై ఉండుట, పర్వభేదము, అరతి, క్లమ, మల, మూత్ర, వాయువులు ఆగిపోవుట.

16. అపస్మారము :-

అకస్మాదట్టహాసనమపస్మారాయ కల్పతే ।
ప్రలాపారతివైచిత్త్యైరున్మాదం చోపలక్షయేత్ ॥ 20 ॥

ఆకస్మికముగా పెద్దగా నవ్వుట, ప్రలాపము, అరతి, చిత్తభ్రమ కలుగుట.

17. మూత్రకృచ్ఛ్రము :-

రోమహర్షోఽఙ్గ హర్షశ్చ మూత్రకాలే చ వేదనా ।
మూత్రకృచ్ఛ్రే దశత్యోష్ఠౌ బస్తిం స్పృశతి పాణినా ॥ 21 ॥

రోమ హర్షము అంగహర్షము, మూత్ర త్యాగ సమయమున వేదన, ఓష్ఠ దంశము మరియు వస్తి ప్రదేశమును చేతితో తాకుట.

**18.** ప్రమేహ:-

**గౌరవం బద్ధతా జాడ్యమకస్మాన్మూత్రనిర్గమః ।**
**ప్రమేహే మక్షికాక్రాంతం మూత్రం శ్వేతం ఘనం తథా ॥ 22 ॥**

శరీర గురుత్వము, బద్ధత, జడత్వము కల్గును. అకస్మాత్తుగా మూత్రము వెడలుట మరియు మూత్రముపై ఈగలు వాలి మూత్రము ఘనము శ్వేత రంగు కల్గి ఉండును.

**19.** అర్శరోగ :-

**బద్ధపక్వపురీషత్వం సరక్తం వా కృశాత్మనః ।**
**గుదనిష్పీడనం కణ్డూం తోదం చార్శసి లక్షయేత్ ॥ 23 ॥**

పక్వ పురీషము గట్టిగా బద్ధమై రక్తముతో గూడి రావచ్చును. బాలుడు కృశుడై గుద భాగమున పీడ కండు తోద కల్గి ఉండును.

**20.** అశ్మరి :-

**స శర్కరాతి మూత్రత్వం మూత్ర కాలే చ వేదనా ।**
**ప్రతతం రోదితి క్షామస్తం బ్రూయాదశ్మరీగదమ్ ॥ 24 ॥**

మూత్రము శర్కరా యుక్తమై అధికముగా వెడలినచో మూత్రత్యాగ సమయమున వేదన కల్గియుండుట ఎక్కువగా రోదనులు దుర్బలమై యుండుట.

**21.** విసర్పరోగము :-

**రక్త మండలకోత్పత్తిస్తృష్ణా దాహో జ్వరోఽరతిః ।**
**స్వాదుశీతోపశాయిత్వం విసర్పస్యాగ్రవేదనాః ॥ 25 ॥**

శరీరముపై రక్త మండలములు ఏర్పడుట, దాహము తృష్ణ, జ్వరము అరతి, మధుర శీతల ద్రవ్యములందిచ్చు కల్గుట.

**22.** విసూచిక :-

**దహ్యన్తేఽఙ్గాని సూచ్యంతే భజ్యన్తే నిస్తనత్యతి ।**
**విసూచికాయాం బాలానాం హృది శూలం చ వర్ధతే ॥ 26 ॥**

అంగదాహము, సూదులతో పొడిచినట్లుగా ఉండుట, శ్వాస కష్టముగా తీసుకొనుట. హృత్ శూల కల్గును.

**23.** అలసక :-

**శిరో న ధారయతి యో భిద్యతే జృంభతే ముహుః ।**

**స్తనం పిబతి నాత్యర్థం గ్రథితం ఛర్దయత్యపి ॥ 27 ॥**

**విషాదాధ్మానారుచిభిర్విద్యాదలసకం శిశోః ।**

**విసూచికాలసకయోర్బుధ్ జ్ఞానే లక్షణౌషధే ॥ 28 ॥**

శిరస్సు నిలువ లేక పోవుట, శరీర భేదము, మాటి మాటికి ఆవలింతలు సరిగా స్తనపానము చేయక పోవుట, గ్రథిత వమనము చేయుట. విషాదము, ఆధ్మానము, అరుచి కల్గుట.

**24.** చక్షురోగ :-

**దృష్టి వ్యాకులతా తోదశోథశూలాశ్రురక్తతాః ।**

**సుప్తస్య చోపలిప్యన్తే చక్షుషీ చక్షురామయే ॥ 29 ॥**

దృష్టి వ్యాకులత, తోద, శోథ, శూల, అశ్రువులాధిక్యము, రక్త వర్ణమగుట, నిద్రించుటచే రెండు కను రెప్పలు అతుక్కొని పోవుట.

**25.** శుష్కకండు :-

**ఘర్షత్యఙ్గాని శయనే రోదితీచ్ఛతి మర్దనమ్ ।**

**శుష్కకండ్వాఽర్దితం విద్యాత్తతశ్చార్ద్రా ప్రవర్తతే ॥ 30 ॥**

రాత్రులందు నిద్రించునపుడు శరీర ఘర్షణము, రోదనము, మర్దనము చేయుట శుష్కకండు తర్వాత ఆర్ద్ర కండు ప్రారంభమగును.

**26.** ఆర్ద్ర కండు :-

**సుఖాయతే మృద్యమానం మృద్యమానం చ శూయతే ।**

**శూనం స్రవతి సద్యోఽథామార్ద్రాయాం శూలదాహవత్ ॥ 31 ॥**

అంగములను రాయుట వలన సుఖానుభూతి కల్గుట, తద్వారా అది ఎక్కువగును మరియు అందునుండి స్రావము బయలుదేరును. ఇందు శూల దాహము లెక్కువగా నుండును.

**27. ఆమదోషము:-**

**స్తైమిత్యమరుచిర్నిద్రా గాత్రపాణ్డు కతాఽరతి: ।**
**రమణాశనశయ్యాదీన్ ధాత్రీం చ ద్వేష్టి నిత్యశ: ॥ 32 ॥**

**అస్నాత: స్నాతరూపశ్చ స్నాతశ్చాస్నాతదర్శన: ।**
**ఆమస్యైతాని రూపాణి విద్యాద్వైద్యో భవిష్యత: ॥ 33 ॥**

స్తైమిత్యము (శరీరము బంకగా నుండుట), అరుచి, నిద్రా, శరీర పాండుత్వము, అరతి, ఆడుకొనుట నిద్రించుట, భోజనము చేయుట ధాత్రి యందు ద్వేషము, కల్గును. స్నానము చేయనిచో చేసినట్లుగాను, చేసినచో చేయనట్లుగా కనపడుట.

**28. పాండు :-**

**నాభ్యాం సమున్నత: శోథ: శ్వేతాక్షి నఖవక్రతా ।**
**పాణ్డురోగేఽగ్నిసాదశ్చ శ్వయథుశ్చాక్షికూటయో: ॥ 34 ॥**

నాభి చుట్టూ వాపు, నేత్రములు తెల్లగా నగుట, గోళ్ల వంకరగుట, అగ్నిమాంద్యము, అక్షి కూటములందు శోథకల్గును.

**29. కామల :-**

**పీతచక్షుర్నఖ ముఖ విణ్మూత్ర: కామలార్దిత: ।**
**ఉభయత్ర నిరుత్సాహో నష్టాగ్నిరుధిరస్పృహ: ॥ 35 ॥**

నేత్ర, నఖ, ముఖ, మల మూత్రములు పసుపు పచ్చగానగుట, పాండు కామలా రోగములందు నిరుత్సాహము కల్గును అగ్నిమాంద్యము, రక్తము యొక్క వర్ణము తగ్గును.

**30. మదాత్యయము :-**

**మూర్ఛాప్రజాగరచ్ఛర్దిధాత్రీద్వేషారతిభ్రమై: ।**
**విత్రాసోద్వేగతృష్ణాభిర్విద్యాద్బాలే మదాత్యయమ్ ॥ 36 ॥**

మూర్ఛ జాగరణము, వమనము, ధాత్రీ ద్వేషము, అరతి, భ్రమ, విత్రాసము, ఉద్వేగము తృష్ణ కల్గును.

**31. పీనసము:-**

ముహుర్ముఖేనోచ్ఛ్వసితి పీత్వా పీత్వా స్తనం తు యః ।
స్రవతో నాసికే చాస్య లలాటం చాభితప్యతే ॥ 37 ॥

స్రోతాంస్యభీక్ష్ణం స్పృశతి పీనసే క్షౌతి కాసతే ।
ఉరోఘాతే తథైవ స్యాన్నిష్టనత్యురసాఽధికమ్ ॥ 38 ॥

స్తనము పానము చేయునపుడు పలుసార్లు ముఖము నుండి శ్వాస తీసుకొనుట నాసిక స్రావము కల్గియుండుట, లలాటభాగము వేడిగా నుండుట స్రోతస్సులను స్పర్శించుట, తుమ్ములు దగ్గువచ్చుట.

**32. ఉరోఘాతము :-** పీనస వ్యాధి లక్షణములతో పాటు ఉరస్సు నుండి మిక్కిలి ఉష్ణ శ్వాస వెడలును.

**33. జంతుదంశము :-**

స్వస్థవృత్తపరో బాలో న శేతే తు యదా నిశి ।
రక్తబిందుచితాఙ్గశ్చ విద్యాత్తం జంతుకాదితమ్ ॥ 39 ॥

స్వస్థుడైన బాలుడు రాత్రులందు నిద్రించకపోవుట శరీరముపై రక్త వర్ణపు బిందువులుండినచో జంతుదంశముగా గుర్తించవలెను.

**34. గ్రహరోగములు :-**

యదా తు లలితా ధాత్రీ సుఖినీ సర్వభోగినీ ।
పశ్యత్యభీక్ష్ణం దుఃస్వప్నం స్వయం క్షీరం ప్రవర్తతే ॥ 40 ॥

బాలో వి(ఉప)స్మరతే చాస్యాః సహసాఽఙ్కాత్ పతత్యపి ।
అసజ్జనేన సంసర్గం యాతి సంభోజనం తథా ॥ 41 ॥

మృతాపత్యావకీర్ణీభిః పరవృద్ధ్యసహిష్ణుభిః ।
అమఙ్గలాని ఘోరాణి పశ్యత్యాచరతేఽపి చ ॥ 42 ॥

సేవతే విపరీతాని మృత్యుం చోదయతే శిశోః ।
సుప్తే శిశౌ నిలీయంతే పక్షిణో దారుణోదయాః ॥ 43 ॥

విడాలో లంఘయత్యేనం పరధూమం చ జిఘ్రతి ।
పరావతారణబలిం ప్రేక్షతే లజ్జయత్యపి ॥ 44 ॥

దుర్గంధదేహవక్త్రత్వం నాసికాగ్రే మలోద్భవః ।
అహృద్యరక్తమాల్యానాం మాతాపుత్రనిషేవణమ్ ॥ 45 ॥

భస్మాఙ్గారతుషాదీనామధిరోహణసేవనమ్ ।
రోదిత్యకస్మాత్త్రసతి ఛాయా శీల విపర్యయః ॥ 46 ॥

అల్పాశితో౽తివిణ్మూత్రస్త్వవిణ్మూత్రో విపర్యయే ।
భవిష్యతాం నిమిత్తాని గ్రహాణాం వేదనాశ్చ తాః ॥ 47 ॥

న యః శిరో ధారయతి క్షిపత్యఙ్గాని దుర్బలః ।
శ్వాసాధ్మానపరీతాభ్యాముత్తవచ్చోపలక్ష్యతే ॥ 48 ॥

(ఇతి తాడపత్రపుస్తకే 42 తమం పత్రమ్)

వినోద్యమానో బహుధా వినోదం నాభినన్దతి ।
తృట్ప్రమీలకనిద్రార్తః కూజత్యపి కపోతవత్ ॥ 49 ॥

అన్ని సుఖములను అనుభవించుచూ సుఖముగా ఉండి లాలించే ధాత్రి నిరంతరము దుస్స్వప్నములను చూచుట, స్తనముల నుండి స్వయముగా క్షీరము స్రవించుట బాలుడు జ్ఞాపకము రాకుండుట, బాలుడు ఒడిలో పడిపోవుట, దుష్ట పురుషులతో సంసర్గము, వారితో భోజనం చేయుట, బ్రహ్మచర్య వ్రతము పాటించనిది, ఇతరుల వృద్ధి సహించనిది, భయంకరమైన అమంగళములను చూచునది, ఆ విధముగా ప్రవర్తించునది అగు ధాత్రియొక్క బాలునకు మృత్యువు సంభవించును. బాలుడు నిద్రించు సమయమున భయంకరమైన పక్షులు గూడు పెట్టుట, దానిని మార్జాలము తీసికొని పోవుట, అది ఇతరులు ఇచ్చిన బల పదార్థములను తినుట, బాలుడి శరీరం నుండి, ముఖం నుండి దుర్గంధము వచ్చుట, దాని నాసికాగ్ర భాగం నుండి మలోత్పత్తి అగుట. తల్లీ బిడ్డలు ఇద్దరు అశుభం అగు రక్తవర్ణమాలలు ధరించుట, బూడిదపై కూర్చొని, ఎక్కువగా ఏడ్చుట, తన శరీరఛాయ చూస్కొని, స్వభావ పరివర్తనముచే భయపడుట, బాలుడు అల్పాశనము చేయుట, మలమూత్రము ఒకపుడు అధికముగా, ఒకపుడు

తక్కువగా వచ్చుట బాలుడు తన శిరస్సును నిలుపలేక ఉండుట, దుర్బలుడు అగుట, శ్వాస, ఆధ్మానము కలుగుట, క్రీడా వినోదములందు ఇచ్ఛ లేకపోవుట, తృష్ణ, ప్రమీలరోగము నిద్ర, పావురము తీరు కూయుట ఇవన్నియు గ్రహరోగములకు ముందు వచ్చు లక్షణములు.

**పీడ్యమానస్య రూపాణి జ్వరచ్ఛర్ద్యతిసారేషు ।**
**వైద్యో దృష్ట్వైవ జానీయాత్ కృచ్ఛ్రం సర్వం న సిద్ధ్యతి ॥ 50 ॥**

ఈ విధముగా జ్వర, ఛర్ది, అతిసారాది రోగములు కలుగుటకు ముందే పైలక్షణముల ద్వారా తెలుసుకొని చికిత్స చేయవలెను. ఎందుకనగా సంపూర్ణ లక్షణము వ్యక్తం అయిన తర్వాత చికిత్స చేయుట కష్టమగును.

**ఇత్యేతా వివిధాః ప్రోక్తా వేదనా బాలదేహజాః ।**
**ప్రాయోద్భవానాం రోగాణాం కశ్యపేన మహర్షిణా ॥ 51 ॥**

ఈ విధముగా మహర్షి కశ్యపుడు సాధారణముగా బాలురలో కలుగు రోగముల యొక్క వేదనలు, లక్షణములు ఉపదేశించెను.

**తేషాం చికిత్సితం స్వం స్వమవిరుద్ధం యథాక్రమమ్ ।**
**దృష్ట్వా చికిత్సితస్థానే దోషతశ్చాభ్యుపక్రమేత్ ॥ 52 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

ఆయా రోగముల చికిత్స పరస్పర అవిరుద్ధముగా యథాక్రమంగా చికిత్సాస్థానములో చూసి, లేదా స్వయముగా దోషానుసారము చికిత్స చేయవలెనని భగవాన్ కశ్యపుడు తెలిపెను.

**ఇతి వేదనాధ్యాయః పఞ్చవింశతితమః ॥ 25 ॥**

# 26

# షడ్వింశతితమోఽధ్యాయః

# చికిత్సా సంపదీయోఽధ్యాయః

అథాతశ్చికిత్సా సంపదీయమధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇప్పుడు చికిత్సా సంపదీయమను అధ్యాయమును వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

చికిత్సా సంపద్యథోపపద్యతే। తముపాయమనువ్యాఖ్యాస్యామః। చత్వారః ఖలు పాదాశ్చికిత్సితస్యోపపద్యన్తే । తే యదా గుణవన్త ఉపపద్యన్తే తదా సాధ్యో వ్యాధిర్నాతివర్తతే। తద్యథా- భిషక్, భేషజమ్, ఆతురః, పరిచారక ఇతి ॥ 3 ॥

చికిత్సా సంపద కారణభూతమగు ఉపాయములను వివరించెదము. చికిత్సకు నాలుగు పాదములు. చికిత్సాపాదములు సమర్థవంతముగా ఉన్నపుడు సాధ్యవ్యాధి చికిత్స నయమగును. వైద్యుడు, ఔషధము, రోగి, పరిచారకుడు ఇవి నాలుగు చికిత్సాపాదములు అనబడును.

తత్ర భిషక్ సుతీర్థో న్యాయేనార్షజ్ఞాన ప్రాప్తో విజ్ఞానవాననేకశో దృష్టకర్మా విదితసిద్ధయోగో దక్షో దక్షిణః సుచిరనుద్ధతవేషః సర్వభూతేషు బంధుభూతః సిద్ధివాన్ ధర్మార్థదర్శీ సత్యదయాదానార్జవనిరతో దేవద్విజగురుసిద్ధానాం

**పూజయితా చాభిగంతా చోత్తరోత్తరప్రతిపత్తికుశలో గురువృద్ధసేవీ న్యాయాభినివేశీ వ్యపగతభయలోభ మోహక్రోధానృతో ఒపైశున్యో ఒమద్యలౌల్యః సుముఖ-శ్చావ్యసనీ చేతి ॥ 4 ॥**

వైద్యుని గుణములు :- యోగ్య గురువు వద్ద విద్య నార్జించిన వాడు న్యాయ పూర్వకముగా ఆర్షజ్ఞానము పొందినవాడు విజ్ఞానవంతుడు, పలుమార్లు చికిత్స కర్మను చూసినవాడు సిద్ధయోగ జ్ఞానం కలవాడు, దక్షుడు, పవిత్రుడు, చతురుడు, డాంబికమైన వేషము లేనివాడు, భూతదయ, సిద్ధ హస్తుడు, ధర్మార్థము రోగులను చూచువాడు, సత్యము, దయ, దాన, సరళతాయుక్తుడు, దేవ, బ్రాహ్మణ, గురు, సిద్ధ, మహాత్ములను సేవించువాడు, ఉత్తరోత్తర రోగ నివృత్తి కుశలుడు, వృద్ధులను సేవించువాడు, న్యాయ వంతుడు, భయ, లోభ, మోహ, క్రోధములు అసత్య, విషమత లేని వాడు, మద్యము తాగనివాడు, సుముఖుడు, వ్యసనములు లేనివాడు శ్రేష్ఠమైన వైద్యుడు.

**తత్ర భేషజసంపత్ – సుభూమౌ జాతం, కాలే చోద్ధృతం, కాలే చోత్పన్నమ్, అవికారి, అగ్నితోయజంతువిణ్మూత్రజరాదిభిరనుపహతం, తత్తద్రోగయోగ్యం, క్రమేణ చ విధివదుపపాదితమితి ॥ 5 ॥**

ఔషధగుణములు :- ప్రశస్త భూమిలో ఉత్పన్నమైనది, సకాలములో సంగ్రహించబడినది, అవికారమైనది, అగ్ని జలము జంతువుల విట్మూత్రాదుల వయస్సుచే నష్టము గానిది ఆయారోగములకు యోగ్యమై విధిపూర్వకముగా ప్రయోగించబడినది ఉత్తమ ఔషధముగా పరిగణించ బడును.

**తత్రాతురసంపత్--సాధ్యరోగతా, సత్త్వబలబుద్ధిశరీరేంద్రియధృతి-తేజసాం దార్ఢ్యం, నిదానపూర్వరూపాతఙ్కోపద్రవయాత్రోపశయానుపశయానాం యథావదాఖ్యానం, ధాత్ర్యా వా శ్రద్ధధానతా, దేవద్విజగురుభిషగ్భేషజసుహృదా-మభినందనమ్, ఆస్తిక్యం, వినయప్రధానతా యథోక్త కారిత్వం వశిత్వం చేతి ॥ 6 ॥**

సాధ్య రోగము గలవాడు, సత్త్వ, బల, బుద్ధి శరీర ఇంద్రియ ధారణశక్తి మరియు తేజస్సు దృఢత్వము గలవాడు, నిదాన పూర్వ రూప, రోగ, ఉపద్రవ, శరీరయాత్రా, ఉపశయ అనుపశయములను యథాతథముగా తెలుపువాడు, ధాత్రి

పరిచారికయందు విశ్వాసము గలవాడు దేవ ద్విజ గురు వైద్య ఔషధ మత్రులను గౌరవించువాడు, ఆస్తికుడు, వినయశీలుడు అజ్ఞాపాలనము చేయువాడు, ఇంద్రియములను తన అధీన మందుంచు కొనువాడు ఉత్తమరోగి యనబడును.

**తత్ర పరిచారిక సంపత్ :- విపక్వకషాయతా, ఆరోగ్యం, శక్తిః, భర్తృభక్తిః, ఉపచారజ్ఞతా, దాక్ష్యం, శౌచమ్, ఆశుకారిత్వమ్, సర్వకర్మసు కౌశలమ్, అఘృణిత్వమ్, అక్షుద్రపుత్రత్వమ్, అద్వైవిధ్యం, దమో, జిత క్రోధాదితా, సహిష్ణుతా చేతి ॥ 7 ॥**

కషాయము చేయదగు సామర్థ్యము, ఆరోగ్యము, శక్తి, స్వామిభక్తి ఉపచారజ్ఞానము, నిపుణత, పవిత్రత, శీఘ్రముగా కార్యము చేయుట, అన్ని కార్యములందు కుశలత, ఘృణరహితము, క్షుద్ర సంతానముగా కుండుట, ద్వైవిధ్యము లేకుండుట, చాడీలు చెప్పకుండుట, క్రోధరహితము, సహనముకల్గి ఉండే పరిచారిక ఉతమము.

శ్లో॥ -

**అన్య పాదచతుష్కస్య మన్యన్తే శ్రేష్ఠమాతురమ్ ।**
**తదర్థం గుణవన్తో హి త్రయః పాదా ఇహేప్సితాః ॥ 8 ॥**

పై చెప్పబడిన నాలుగు పాదములలో రోగి శ్రేష్ఠపాదముగా చెప్పబడును. ఆపాదము కొరకే మిగిలిన మూడు పాదములు అవసరంగా ఉండును.

**నేతి ప్రజాపతిః ప్రాహ భిషఙ్మూలం చికిత్సితమ్ ।**
**భిషగ్వశే త్రివర్గో హి సిద్ధిశ్చ భిషజి స్థితా ॥ 9 ॥**

**స యునక్తి ప్రయుఙ్క్తే చ శాస్తి చ జ్ఞానచక్షుషా ।**
**తస్మాజ్జ్ఞానే సవిజ్ఞానే యుక్తః శ్రేష్ఠతమో భిషక్ ॥ 10 ॥**

**యదా చతుర్ణాం పాదానాం సంపద్భవతి జీవక ! ।**
**తదా ధర్మార్థ యశసాం వైద్యో భవతి భాజనమ్ ॥ 11 ॥**

అది సరికాదని ప్రజాపతి కశ్యపుడు చెప్పెను. వస్తుతః చికిత్సా మూలము వైద్యుడు. మిగిలిన 3 పాదములు వైద్యుని అధీనములోనే ఉండును. కార్యసాఫల్యం

కూడా వైద్యునిపై ఆధారపడి ఉండును. అదే వైద్యుడు జ్ఞాన చక్షువు ద్వారా ఔషధము మొ॥ వాటిని యోచన చేయును. దానిని ప్రయోగించును. మరియు పరిచారికకు మార్గ దర్శకముగా ఉండును. కావున జ్ఞాన విజ్ఞానములతో కూడిన వైద్యుడు శ్రేష్టుడు అనబడును. ఓ జీవకా చెప్పబడిన నాలుగు పాదములు గుణవంతం అయినపుడే వైద్యుడు ధర్మార్థ యశస్సులను భోగించును.

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

ఇతి చికిత్సాసంపదీయోఽధ్యాయః

షడ్వింశతితమః ॥ 26 ॥

# 27

# సప్తవింశతితమోఽధ్యాయః

# రోగాధ్యాయః

అథాతో రోగాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

రోగాధ్యాయము వ్యాఖ్యానించెదమని భగవాన్ కాశ్యపుడు చెప్పెను.

ఏకో రోగో రుజాకరణసామాన్యాదితి భార్గవః ప్రమతిః, ద్వౌ రోగౌ నిజశ్చాగన్తుశ్చేతి వాయోర్విదః, త్రయో రోగాః సాధ్యయాప్యాసాధ్యా ఇతి కాఙ్కాయనః, చత్వారో రోగా ఆగన్తువాతపిత్తకఫత్రిదోషజా ఇతి కృష్ణో భారద్వాజః, పఞ్చ రోగా ఆగన్తువాతపిత్తకఫత్రిదోషజా ఇతి దారువాహో రాజర్షిః, షడ్రోగాః షడ్రసత్వాదన్నపానస్యేత్యృషిషడ్భ్యః; సప్త రోగా వాతాద్యేకైక ద్విత్రిదోషజా ఇతి హిరణ్యాక్షః, అష్టౌ రోగా వాతాద్యేకైక ద్విత్రిదోషాగంతునిమిత్తా ఇతి వైదేహో నిమిః, అపరి సంఖ్యేయాః సమహీనాధికదోషభేదాదితి వృద్ధ జీవకః, ఏవమనవస్థానముపలభ్యాహ భగవాన్ కశ్యపో-ద్వావేవ ఖలు రోగౌ నిజశ్చాగన్తుశ్చ, తావనేక విస్తరావితి ॥ 3 ॥

బాధా రూపమగు సామాన్య గుణం వలన రోగములన్ని ఒకే విధములని ప్రమతి భార్గవుడు చెప్పెను.

వాయోర్విదుడు - నిజాంగతు భేదములచే రెండు
కాంకాయనుడు - సాధ్య, యాప్య, అసాధ్య చే 3 విధములు.
కృష్ణ భరద్వాజుడు - వాత, పిత్త, కఫ, ఆగంతు - 4 విధములుగా
రాజర్షి దార్వాకుడు - ఆగంతుకము, వాత, పిత్త, కఫ, త్రిదోషజము అని 5 విధములుగా చెప్పెను.
(ఋషి షడ్భ్యః ?) - ఆహారం షడ్రసయుక్తం ద్వారా 6 విధములగు వ్యాధులు కలుగును అని చెప్పెను.
హిరణ్యాక్షుడు - వాతాది దోషములచే 3, ద్విదోషములు 3, త్రిదోషములు ఒకటి 7 విధములని చెప్పెను.
వైదేహనిమి - పై ఏడు విధములు ఆగంతుజము చే కలిపి 8 అని వృద్ధజీవకుడు - దోషములు సమ, హీన, అధికము చే రోగములు అసంఖ్యేయములుగా చెప్పెను.

కశ్యపుడు- పై మత భేదములను చూసి, రోగములు నిజ, ఆగంతుకములని 2 విధములుగా చెప్పెను. ఇవే అనేక విధములుగా చెప్పబడును.

**హేతుప్రకృత్యధిష్ఠానవికల్పాయతనార్థతః ।**
**జ్ఞేయా రోగా అసంఖ్యేయాశ్చికిత్సానాం చ విస్తరాత్ ॥ 4 ॥**
**అధిష్ఠానద్వయం తేషాం శరీరం మన ఏవ చ ।**
**మానసానాం చ రోగాణాం కుర్యాచ్ఛారీరవత్ క్రియామ్ ॥ 5 ॥**

రోగముల యొక్క హేతు, ప్రకృతి అధిష్ఠాన వికల్పముల కారణముల వలన చికిత్సా విస్తారముల వలన రోగము అసంఖ్యాకములు అని చెప్పబడును. ఈ రోగములకు శరీరము, మనస్సు అధిష్ఠానములు. మానసిక రోగములకు కూడా శారీరక రోగములవలె చికిత్స చేయవలెను.

**ధాతుస్థానాత్మవైషమ్యం తద్దుఃఖం వ్యాధి సంజ్ఞకమ్ ।**
**ధాతుస్థానాత్మసామ్యం తు తత్సుఖం ప్రకృతిశ్చ సా ॥ 6 ॥**

వాత, పిత్త కఫములు అను ధాతుస్థానముల యొక్క వైషమ్యమువలన దుఃఖములు ఏర్పడును. దీనినే వ్యాధి అందురు. ఈ ధాతు రూపమగు త్రిస్థానముల యొక్క సామ్యావస్థనే సుఖము, లేక ప్రకృతి అందురు.

**అవ్యాహతశరీరాయురభివర్ధేత వా కథమ్ ।**
**ఇత్యర్థం భేషజం ప్రోక్తం వికారాణాం చ శాన్తయే ॥ 7 ॥**

చికిత్సా ప్రయత్నములు - శరీరము, ఆయువు యొక్క నిరంతర వృద్ధి మరియు వికారముల యొక్క ఉపశమనం కొరకు చికిత్స చెప్పబడినది.

**నిజాగన్తునిమిత్తా చ ద్వివిధా ప్రకృతీ రుజాం ।**
**నఖదన్తాగ్నిపానీయవధబంధాధిదేవతా: ॥ 8 ॥**

రోగములు నిజ, ఆగంతు భేదములచే రెండు విధములు. నఖ, దంత, అగ్ని, వర్ష, వధ, బందించుట, దేవత, శాప, అభిచార కర్మలచే కలుగు వ్యాధులను ఆగంతుజములు అందురు. వాతాది త్రిదోషములచే కలుగు రోగములను నిజరోగములు అందురు.

**శాపాభిచారాదాగన్తుర్నిజా వాతాదిహేతవ: ।**
**వాతపిత్తకఫానాం తు దేహే స్థానాని మే శృణు ॥ 9 ॥**

వాతపిత్త కఫముల యొక్క స్థానము మరియు ఆగంతుజ రోగముల యొక్క కారణములను నా ద్వారా తెలుసుకొనుము.

**సర్వగానామపి సతాం ప్రాయ: స్థానం చ కర్మ చ ।**
**అధోనాభ్యస్థిమజ్జానౌ వాతస్థానం ప్రచక్షతే ॥ 10 ॥**
**పిత్తస్యామాశయ: స్వేదో రక్తం సహ లసీకయా ।**
**మేద: శిర ఉరో గ్రీవా సంధిర్బాహు: కఫాశ్రయ: ॥ 11 ॥**

వాతము యొక్క ముఖ్య స్థానములు - నాభికి క్రింది భాగము అస్థి, మజ్జా
పిత్తము యొక్క స్థానములు - ఆమాశయం, స్వేదము, రక్తం, లసీక.
కఫము యొక్క స్థానము - మేదస్సు, శిరస్సు, ఉరస్సు, గ్రీవ, సంధి, బాహువుల

**హృదయం తు విశేషేణ శ్లేష్మణ: స్థానముచ్యతే ।**
**ఆమపక్వాశయౌ స్థానం విశేషాత్ పిత్తవాతయో: ॥ 12 ॥**

విశేషస్థానములు :- కఫం - హృదయము.
పిత్తం - ఆమాశయము.
వాతం - పక్వాశయము.

**ఆగంతుర్వ్యాధతే పూర్వం పశ్చాద్దోషాన్ ప్రపద్యతే।**
**నిజస్తు చీయతే పూర్వం పశ్చాద్వ్యద్ధః ప్రబాధతే ॥ 13 ॥**

ఆగంతుకముల యందు మొదలు బాధకలిగి, తర్వాత దోషములు వృద్ధిచెందును. నిజవ్యాధులలో మొదలు దోషములు వికృతినొంది తర్వాత వ్యాధి కలుగును.

**తస్మాదాగన్తురోగాణామిష్యతే నిజవత్ క్రియా।**
**నిజానాం పూర్వరూపాణి దృష్ట్వా సంశోధనం హితమ్ ॥ 14 ॥**

కావున నిజాగంతు రోగములకు సమానముగా చికిత్సచేయవలెను. నిజరోగములలో పూర్వరూపములను చూచి సంశోధనం చేయవలెను.

**హృది శ్లేష్మేనుపశ్లిష్టమాశ్యావం రక్తపీతకమ్।**
**తదోజో, వర్ధతే జన్తుస్తద్వృద్ధౌ క్షీయతే క్షయే ॥ 15 ॥**

ఓజస్సు :- హృదయావరితమైన శ్లేష్మము, కొంచెం రక్తవర్ణం, పీతవర్ణ యుక్తమై ఉండునది ఓజస్సు. దాని వృద్ధి వలన ప్రాణులు వృద్ధి చెందును. దాని క్షీణం వలన ప్రాణి క్షయం కలుగును.

**మధురస్నిగ్ధశీతాని లఘూని చ హితాని చ।**
**ఓజసో వర్ధనాన్యాహుస్తస్మాద్బాలాంస్తథాఽఽశయేత్ ॥ 16 ॥**

మధుర, స్నిగ్ధ, శీత, లఘు హితకర పదార్థ సేవన, ఓజోవృద్ధిని కలుగ చేయును. కావున ఇదే బాలుర కీయవలెను.

**వృద్ధి వర్ణ బలౌజోగ్నిమేధాయుః సుఖకారణమ్।**
**వాతాది సామ్యం, వైషమ్యం వికారాయోపకల్పతే ॥ 17 ॥**

దోషసామ్యముచే వృద్ధి, వర్ణం, బలం, ఓజస్సు, జఠరాగ్ని, మేధ, ఆయువు, సుఖము ప్రాప్తి నొందును. దోషవైషమ్యము రోగములను ఉత్పన్న చేయును.

**తేషామపరిమేయానాం వికారాణాం స్వలక్షణైః।**
**ఆవిష్కృతతమాన్ వ్యాధీన్ యథాస్థూలాన్ ప్రవక్ష్మహే ॥ 18 ॥**

ఈ అసంఖ్యేయములైన వికారములలో వాటి వాటి లక్షణములతో యుక్తముగా ముఖ్యమైన వాటిని స్పష్టమైన వాటిని వివరించెదను.

**అశీతిర్వాతికా రోగాశ్చత్వారింశత్తు పైత్తికాః।**
**వింశతిః కఫజాః ప్రోక్తా వాతరోగాన్నిబోధ మే ॥ 19 ॥**

ఇందులో వాతికములు - 80, పిత్తములు 40, కఫజములు 20 వాతరోగములు వినుము.

**పాద భ్రంశః పాదశూలం నఖభేదో విపాదికా।**
**పాదసుప్తిర్వాతఖుడో వాతగుల్ఫోఽనిలగ్రహః ॥ 20 ॥**
**గృధ్రసీపిణ్డికోద్వేష్టో జానువిశ్లేషభేదకా।**
**ఊరుస్తంభోరుసాదౌ చ పాఙ్గుల్యం వాతకణ్టకః ॥ 21 ॥**
**గుదభ్రంశో గుదార్తిశ్చ వృషణాక్షేపకస్తథా।**
**శేఫఃస్తంభ శ్రోణిభేదో వంక్షణానాహ విడ్గదా ॥ 22 ॥**
**ఉదావర్తోఽథ కుబ్జత్వం వామనత్వం త్రికగ్రహః।**
**పృష్ఠగ్రహః పార్శ్వశూలముదరావేష్ట హృద్ద్రవా ॥ 23 ॥**
**హృన్మోహో వక్షసస్తోదో వక్షోద్ధర్షోపరోధకా।**
**గ్రీవాస్తంభో బాహుశోషః కణ్ఠోద్ధ్వంసో హనుగ్రహః ॥ 24 ॥**
**దంతహాలౌష్ఠ భేదౌ చ మూకత్వం వాగ్గ్రహస్తథా।**
**కషాయాస్యాన్య శోషౌ చ ఘ్రాణనాశో రశాజ్ఞతా ॥ 25 ॥**
**బాధిర్యముచ్చైః శ్రవణం కర్ణశూలమశబ్దతా।**
**వర్త్మసంకోచవిస్తంభౌ తిమిరం శూలమక్షిషు ॥ 26 ॥**
**వ్యుదాసో భ్రువ్యుదాసశ్చ శంఖభేదః శిరోరుజా।**
**స్ఫుటనం కేశభూమేశ్చ దణ్డకాక్షేపకోఽర్దితమ్ ॥ 27 ॥**
**ఏకాఙ్గకః పక్షవధః శ్రమభ్రమవిజృమ్భికాః।**
**ప్రలాపో వేపథుర్గ్లానీ రౌక్ష్యం నిద్రాపరిక్షయః ॥ 28 ॥**
**శ్యావారుణావభాసత్వమనవస్థానమేవ చ।**
**హిక్కాశ్వాసౌ విషాదశ్చ వంధ్యాత్వం షాంఢ్యమేవ చ ॥ 29 ॥**

**వాతవ్యాధులు (80) :-**

1. పాదభ్రంశము 2. పాదశూల 3. నఖభేదము
4. విపాదిక 5. పాదసుప్తి 6. వాతఖుడ
7. వాతగుల్ప 8. అనిలగ్రహం (శరీరం అంతా పట్టినట్లుగా ఉండుట)
9. గృధ్రసీ 10. పిండికోద్వేష్ట 11. జాను విశ్లేష (జానుసంధి శిధిలం)
12. జానుభేదము 13. ఊరుస్తంభము 14. ఉరుసాదము (శిధిలత)
15. పాంగుళ్యము 16. వాతకంటకము 17. గుదభ్రంశ, 18. గుదార్తిత
19. వృషణాక్షేప 20. శేఫ స్తంభ 21. శ్రోణి భేదము
22. వంక్షణానాహము 23. విట్‌గ్రహ (మలబంధము)
24. ఉదావర్త 25. కుబ్జత. 26. వామన
27. త్రికగ్రహ, 28. పృష్టగ్రహ, 29. పార్శ్వ శూల 30. ఉదరావేష్టము = (Colic pain) 31. హృద్రవము - Palpitation 32. హృన్మోహ - heartfailure
33. వక్షతోద 34. వక్షోద్ధర్ష 35. వక్ష ఉపరోధక
36. గ్రీవాస్తంభం 37. బాహుశోష 38. కంఠోధ్వంస (స్వరభేదం)
39. హనుగ్రహం 40. దంతచాలనం 41. ఓష్ఠభేదం 42. మూకత్వ
43. వాగ్రహం 44. కషాయాస్యతా 45. ఆస్యశోష
46. ఘ్రాణనాశనం 47. రసాజ్ఞత
48. బధిరత 49. ఉచ్చైశ్రవణం 50. కర్ణశూల.
51. అశబ్దట్ 52. వర్త్మసంకోచం 53. విష్టంభము,
54. తిమిరం 55. అక్షిశూల 56. అక్షివ్యుదాస
57. భ్రవ్యుదాస 58. శంఖభేదము. 59. శిరోరుజ
60. కౌశభూమిస్ఫుటనం 61. దండకాక్షేపకం
62. అర్దిత 63. ఏకాంగక 64. పక్షవధ
65. శ్రమ 66. భ్రమ 67. విజృంభిక
68. ప్రలాప 69. వేపథు 70. గ్లాని,
71. రూక్షతా 72. నిద్రా పరిక్షయ 73. శ్యావారుణభాసత
74. అనవస్థాన 75. హిక్కా 76. శ్వాస

77. విషాదం 78. వంధ్య 79. షండత్వం
80. ప్రతిశ్యాయము.

ప్రతి శ్యాయః శరణ్యశ్చ ప్రాధాన్యేనానిలాత్మకాః।
తేష్వనుక్తేషు చాన్యేషు వాయోః స్వం రూపముచ్యతే ॥ 30 ॥
శైత్యం రౌక్ష్యం లఘుత్వం చ గతిశ్చేత్యథ కర్మ చ।
విశదారుణపారుష్యసుప్తిసంకోచవైరసమ్ ॥ 31 ॥
శూలతోదకషాయత్వశౌషిర్యఖరకంపనమ్।
సాదహర్షౌ కార్శ్యవర్తవ్యాసస్రంసనభేదనమ్ ॥ 32 ॥

పైన చెప్పబడిన 80 విధములైన వాతవ్యాధులే కాకుండా ఇపుడు చెప్పే వాతజ లక్షణాలు కలిగినవి కూడా వాత వ్యాధులుగానే పరిగణింప బడతాయి. వాతము లక్షణాలు :- శీత, రూక్ష, లఘు, గతి ( ఒక స్థానం నుండి ఇంకో స్థానంకు వెళ్ళడం)

**వాయు కర్మలు** - ఈ విధమైన లక్షణాలు కలిగిన వాతము శరీరంలో భిన్న భిన్న అవయవాలను ఆశ్రయించినపుడు ఈ క్రింది లక్షణాలు కలుగుతాయి. విశాదత, అరుణతా, పరుషతా ( కఠోరత), సుప్తి, సంకోచ విరసత ( అరుచి), శూల, తోద, కషాయతా, సుషిరత్వం, ఖరత్వం, కంపనము, సాద ( శిధిలత), హర్ష ( రోమహర్ష, దంతహర్ష, ధ్వజహర్ష మొ॥) కృశత్వం, వర్త, వ్యాస (విస్తరించుట) స్రంసన, భేదము, ఓష్టభేదనం, దంశ, భంగము - (విరుగుట), శోష మొదలగునవి.

**వాత వికార సామాన్య చికిత్స :-**

ఉద్వేష్ట దంశ భఙ్గాశ్చ శోషశ్చానిలకర్మ తత్।
మధురామ్లోష్ణలవణాస్తత్రోపక్రమ ఇష్యతే ॥

వాతవికారములను శాంతింప చేయుటకు మధుర, అమ్ల, లవణ, మరియు లవణరస యుక్త పదార్థములను ఉపయోగించాలి స్నేహ, స్వేద, ఆస్థాపన, అనువాసన, నస్య, భోజన, అభ్యంగ, ఉత్సాదన, పరిషేక, మొ॥ వాతహర ఉపక్రమములు చేయాలి. ఆస్థాపన, అనువాసన వస్తులకు వాతవికార చికిత్సలో ప్రత్యేక స్థానము కలదు.

పిత్త వికారాలు (40)

ఓషః ప్లోషో భ్రమో దాహో వమథుర్ధూమకామ్లకౌ ।
అంతర్దాహో జ్వరోఽత్యౌష్ణ్యమతిస్వేదోఽఙ్గదాహకః ॥ 34 ॥
త్వగ్దాహః శోణితక్లేదో మాంసక్లేదోఽఙ్గశీర్యణమ్ ।
మాంసపాకశ్చర్మదలో రక్తవిస్ఫోటమండలే ॥ 35 ॥
రక్తపిత్తం చ కోఠాశ్చ కక్ష్యా హారిద్రనీలకే ।
కామలా తిక్తవక్త్రత్వం రక్తగంధాస్యతా తథా ॥ 36 ॥
అతృప్తిః పూతివక్త్రత్వం జీవాదానం తమస్తృషా ।
మేఢ్రపాయుగలాక్ష్యాస్యపాకో హారిద్రమూత్రవిట్ ॥ 37 ॥

1. ఓష 2. ప్లోష 3. భ్రమ 4. దాహ,
5. వమథు, 6. ధూమకం ( శిర, గ్రీవ మొ॥ పొగలు రావడం)
7. ఆమ్లక (పుల్లని త్రేన్పులు) 8. అంతర్దాహ 9. జ్వరం,
10. అతి ఉష్ణతా, 11. అతిస్వేద, 12. అంగదాహ, 13. త్వగ్దాహం,
14. శోణితక్లేద - ( రక్తం నల్లగా, దుర్గంధయుక్తంగా, పలచగా అగుట)
15. మాంసక్లేద 16. అంగ శీర్ణ 17. మంసపాక, 18. చర్మదళ
19. రక్తవిస్ఫోట 20. రక్తమండల 21. రక్తపిత్త, 22. కోఠ
23. కక్ష
(చేతులు, పార్శ్వ, అంసములలో జనించే పీడాయుక్త నల్లని గ్రంథులు Acute lymphadenitis) 24. హారిద్ర 25. నీలికా, 26. కామలా
27. తిక్త వక్త్రత్వ 28. రక్తగంధాస్యతా 29. అతృప్తి
30. పూతీవక్త్రత ( ముఖం దుర్గంధ యుక్తం అగుట)
31. జీవాదాన ( జీవరక్తం స్రవించుట)
32. తమస్సు, 33. తృష్ణ 34. మేఢ్రపాక 35. పాయుపాక
36. గళపాక 37. అక్షిపాక 38. ఆస్యపాక 39. హారిద్ర మూత్ర
40 హరిద్రవిట్.

ఇతి ప్రధానాః పిత్తార్త్యాః, స్వం రూపం తస్య వక్ష్యతే ।
లాఘవం తైక్ష్ణ్యమౌష్ణ్యం చ వర్ణాః శుక్లారుణాదృతే ॥ 38 ॥
వైగంధ్యం కటుకామ్లత్వమీషత్స్నేహశ్చ పిత్తజాః ।
దాహోష్ణపాకప్రస్వేదకణ్డూకోథస్రవాదిభిః ॥ 39 ॥

పిత్తలక్షణాలు చెప్పబడును.

లఘుత, తీక్ష్ణత, ఉష్ణత్వం, శుక్ల, అరుణ వర్ణంవదిలి మిగతా రంగులు కలుగుట, ఆమగంద, కటు, అమ్ల, ఈషత్‌స్నేహ మొదలగునవి.

కర్మలు - పై లక్షణాలు కలిగిన పిత్తం శరీరంలోని వివిధ అంగాలలో ప్రవిష్టమైనపుడు కలిగే లక్షణాలు - దాహ, ఉష్ణత, పాక, ప్రస్వేద, కండూ, కోథ, మరియు స్రావము మొ॥ పైత్తిక వికృత కర్మలు.

విద్యాత్ పిత్తవికారార్థం కర్మైతత్, తదుపక్రమః ।
కషాయతిక్తమధురస్నేహస్రంసనశోషణాః ॥ 40 ॥

పైత్తిక వికార శాంతి కొరకు - కషాయ, తిక్త, మధుర ద్రవ్యములు మరియు విరేచన, ప్రదేహ, పరిషేక, అభ్యంగ, అవగాహన, మొ॥ నవి ప్రత్యేకముగా చెప్పబడినవి. విరేచన కర్మ పిత్తజ వికారాలలో ముఖ్యమైనది.

స్తైమిత్యం గురుతాఽఙ్గస్య నిద్రాతంద్రాతితృప్తయః ।
ముఖమాధుర్యసంస్రావకఫోద్గారబలక్షయాః ॥ 41 ॥
హృల్లాసోఽథ మలాధిక్యం ధమనీ కణ్ఠలేపకౌ ॥ 42 ॥
ఆమం చ గలగణ్డశ్చ వహ్నిసాద ఉదర్దకః ।
శ్వేతావభాసతాఽఙ్గానాం తథా మూత్రపురీషయోః ॥ 43 ॥

కఫవికారాలు 20

1. స్తిమితతా 2. గురుత్వం 3. నిద్రా 4. తంద్రా,
5. అతితృప్తి 6. ముఖమాధుర్యం 7. సంస్రావ 8. కఫోద్గార
9. బలక్షయ 10. హృల్లాస 11. మలాధిక్య 12. ధమనీ లేపక
13. కంఠలేపక 14. ఆమ 15 గలగండ 16. వహ్నిసాదము (మందాగ్ని)
17. ఉదర్దము 18. శ్వేతావభాసతా 19. శ్వేతమూత్ర 20. శ్వేత పురీష.

అసంఖ్యాకములైన కఫరోగాల్లో ప్రధానమైనవి 20 చెప్పబడినవి.

**కఫజానామసంఖ్యానాం ప్రధానాః పరికీర్తితాః ।**
**స్నేహశైత్యగురుశ్వేతమాధుర్యం కఫలక్షణమ్ ॥ 44 ॥**

**శ్లక్ష్ణతా చామయోత్పత్తౌ తస్య కర్మాణి చక్షతే ।**
**స్నేహాది చిరకారిత్వం బంధోపచయసుప్తయః ॥ 45 ॥**

**కఫ లక్షణాలు :-** స్నిగ్ధతా, శీతత్వం, గురుత్వం, శ్వేత, మధురత్వ,శ్లక్ష్ణత్వం, ఇవి కఫలక్షణాలు.

**కర్మలు :-** కఫరోగాలు శరీరంలో ఉత్పన్నమయినా స్నిగ్ధత్వం ఏర్పడుట, రోగములు చిరకాలమునకు వ్యక్తమగుట, బంధ, ఉపచయము, సుప్తి విష్టంభము మొ॥

**విష్టంభశ్చేతి, తత్ర జ్ఞః కషాయకటుతిక్తకైః ।**
**రూక్షోష్ణైశ్చాప్యుపచరేన్మాత్రాకాలౌ విచారయన్ ॥ 46 ॥**

**సామాన్య చికిత్స :-** మాత్రాకాలాదులను అనుసరించి కఫరోగ ఉపశమనార్థము కషాయ, కటు, తిక్త, రూక్ష, ఉష్ణ ద్రవ్యములు స్నేహ, స్వేదములు మొ॥ పంచకర్మలు చేయవలెను.

స్నేహస్వేదోపచారౌ చ తేషు కర్మాణి పఞ్చ చ।
**వాతఘ్నానాం తు సర్వేషామనువాసనముత్తమమ్॥ 47 ॥**

**(ఇతి తాడపత్రపుస్తకే 44 తమం పత్రమ్)**

వాతఘ్న ద్రవ్యములు మరియు క్రియలలో అనువాసనము, పిత్తఘ్న ద్రవ్య మరియు క్రియలలో విరేచనము, కఫఘ్న ద్రవ్యములు మరియు క్రియలలో వమనము శ్రేష్ఠములు.

**పిత్తఘ్నానాం విరేకశ్చ వమనం శ్లేష్మఘాతినామ్ ।**
**ఏషాం చికిత్సితస్థానమర్థే తు పరికీర్తితమ్ ॥ 48 ॥**
**తాంస్తు రోగాన్ ప్రవక్ష్యామి న హ్యత్రైతత్ సమాప్యతే ।**
**మహాగదోఽథ సంన్యాస ఊరుస్తంభస్త ఏకశః ॥ 49 ॥**
**జ్వరవ్రణామగ్రభ్రస్యః కామలా వాతశోణితమ్ ।**
**అర్శాంస్యపి తథాఽఽయామౌ ద్వివిధా వ్యాధయస్తు తే ॥ 50 ॥**

**వాతాసృక్శ్విత్రశోథాస్తు త్రివిధాః పరికీర్తితాః ।**
**గ్రహణ్యక్షివికారాశ్చ కర్ణరోగా ముఖామయాః ॥ 51 ॥**

**అపస్మారాః ప్రతిశ్యాయః శోషాణాం హేతవో మదాః ।**
**చతుర్విధాస్తే నిర్దిష్టా మూర్ఛాక్లైబ్యాని చైవ హి ॥ 52 ॥**

**తృష్ణాచ్ఛర్దిశ్వాసకాసగుల్మప్లీహారుచివ్యథాః ।**
**హిక్కోన్మాదశిరోరోగా హృద్రోగాః పాణ్డుసంజ్ఞకాః ॥ 53 ॥**

**ఏతే పఞ్చవిధాః ప్రోక్తాః, షడ్విధానపి మే శృణు ।**
**ఉదావర్తా అతీసారాః, సవైసర్పా అథామయాః ॥ 54 ॥**

**మేహినాం పిడకాః కుష్ఠం సప్తోపలక్షయేత్ ।**
**శుక్రదోషాః పయోదోషా మూత్రాఘాతోదరాణి చ ॥ 55 ॥**

**అష్టావష్టౌ వదన్త్యేతాన్ గ్రహాస్తు దశ కీర్తితాః ।**
**యోనివ్యాపత్కృమిమేహాన్ వింశతిం వింశతి విదుః ॥ 56 ॥**

ఈ రోగ ప్రకరణము ఇంతటితో సమాప్తం కాలేదు. చికిత్సా స్థానములో వర్ణించబడినది. రోగములను ఇపుడు ఉపదేశించెదను

ఏకరోగములు - మహోగదము, సంన్యాసము, ఊరుస్తంభము.

ద్వివిధ- జ్వరము, వ్రణము, ఆమదోషము, గృధ్రసీ, కామల వాతశోణితము, అర్శసు, ఆయామము.

త్రివిధ రోగ - వాతరక్తము, శ్విత్ర, శోథ

చతుర్విధ రోగ - గ్రహణి, అక్షిరోగ, కర్ణరోగ, ముఖరోగ, అపస్మార, ప్రతిశ్యాయ, శోష, మద, మూర్ఛ, క్లైబ్యం.

పంచవిధ రోగములు:- తృష్ణ, ఛర్ది, శ్వాస, కాస, గుల్మ, ప్లీహ, హృద్రోగము, పాండు, అరుచి, వ్యధా, హిక్కా, ఉన్మాదము, శిరోరోగము,

షడ్విధ రోగములు :- ఉదావర్తము, అతిసారము,

సప్త విధ రోగములు:- విసర్పము, మధుమేహపిడకా, కుష్ఠము.

అష్టవిధ రోగవములు:- శుక్రదోషవము, క్షీరదోషవములు, వమూత్రాఘాతం ఉదరరోగములు.

దశవిధ రోగములు - గ్రహరోగములు,
వింశతి విధ రోగములు - యోనిరోగములు, కృమి రోగములు ప్రమేహములు
పై వాటి గురించి చికిత్సాస్థానములో చెప్పబడినవి.

**ఏతే సమాసతః ప్రోక్తాశ్చికిత్సాస్థానహేతవః ।**
**పూర్వోద్భవనిమిత్తేన యోఽపరో జాయతే గదః ॥ 57 ॥**

**తముపద్రవమిత్యాహురతీసారో యథా జ్వరే ।**
**చికిత్సితం తథోత్పత్తిం తేషామేకే ప్రచక్షతే ॥ 58 ॥**

**ఉపద్రవాణామిత్యేకే పూర్వం నేత్యాహ కశ్యపః ।**
**ఉభయత్రైవ యద్యుక్తం పానభోజనభేషజమ్ ॥ 59 ॥**

**శాన్తయే తత్ ప్రయుఞ్జీత న వర్ధేతే తథా హ్యుభౌ ।**
**యం వా తీవ్రతరం పశ్యేత్ వ్యాధిం విద్వాన్ స్వలక్షణైః ॥ 60 ॥**

**తమేవోపక్రమేతాదౌ సిద్ధికామో భిషగ్వరః ।**

పూర్వ ఉత్పన్న వ్యాధి ద్వారా తర్వాత వచ్చు రోగము ఉపద్రవము అనబడును. కొందరు వైద్యులు ఉత్పత్తిక్రమమును అనుసరించి చికిత్స చేయవలెను. అనగా మొదట వ్యాధిని చికిత్సించి తర్వాత ఉపద్రవమును చికిత్సంచవలెను. మరికొందరు ఉపద్రవములనే మొదట చికిత్సించవలెను అందురు. కశ్యప మతానుసారం ఇది సరి అయినది కాదు. వ్యాధి ఉపద్రవము రెంటిని అన్నపానములు, ఔషధముల ద్వారా శాంతింప జేయవలెను ఈ రెంటిని వృద్ధి నొందకుండా చూడవలెను. లేక సఫల వైద్యుడు ఏది తీవ్రముగా ఉండునో దానిని మొదట చికిత్సించవలెను. తరువాత మందవేగము గల వ్యాధిని చికిత్సించవలెను.

**యో హేతుః పిత్తరోగాణాం రక్తజానాం స ఏవ తు ॥ 61 ॥**
**శోణితం కుపితం జన్తుం క్లిశ్నాతి బహుభిర్ముఖైః ॥ 62 ॥**

పిత్తజరోగ కారణములే రక్తరోగములకు కూడ కారణమగును. ప్రకోపించిన రక్తము అనేక రకములుగా బాధించును.

వైవర్ణ్యసంతాపశిరోక్షిరోగదౌర్బల్యదౌర్గంధ్యతమః ప్రవేశాః।
వైసర్పవిద్రధ్యుపజిహ్వాగుల్మరక్తప్రమేహప్రదరాతినిద్రాః ॥ 63 ॥
మందాగ్నితా స్రోతసాం పూతిభావః స్వరక్షయః స్వేదమదానిలాసృక్।
తృష్ణాఽరుచిః కుష్ఠవిచర్చికాశ్చ కణ్డ్వః సకోఠాః పిడకాః సకణ్డ్వః ॥ 64 ॥

రక్తజ రోగములు :- వివర్ణము, సంతాపము, శిరోరోగము, అక్షిరోగములు, దుర్బలత, దుర్గంధం, తమప్రవేశము, విసర్ప, విద్రధి, ఉపజిహ్వ, రక్తగుల్మ, రక్తప్రమేహ, ప్రదరం, అతినిద్ర, మందాగ్ని, స్రోతస్సులనుండి దుర్గంధం వచ్చుట, స్వరక్షయము, స్వేదము, మదము, వాతరక్తము, తృష్ణ, అరుచి, కుష్ఠ, విచర్చికా, కోఠయుక్తకండూ, కండూయుక్తపిడక.

అన్యే చ రోగా వివిధా అనుక్తాస్తేష్వాదితః స్రంసనమేవ పథ్యమ్।
వైసర్పవచ్చాత్ర వదన్తి సిద్ధం రక్తావసేకం చ విశోషణం చ ॥ 65 ॥

రక్తజదోషచికిత్స:- మొదట విరేచనం చేయించి, విసర్పం వలె చికిత్స చేయవలెను. విశేషించి రక్త మోక్షణం, శోషణం చేయించాలి.

న త్వేవ బాలస్య విశోషణం హితం నైవాతిసంశోధనరక్తమోక్షణే।
స్నిగ్ధైః సుశీతైర్మధురైరదాహిభిస్త్రోపచారోఽశనలేపసేచనైః ॥ 66 ॥
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః।

బాలురలో శోషణం రక్త మోక్షణము సంశోధనం అధికముగా చేయకూడదు. స్నిగ్ధం, శీతలం, మధురము దాహము కలిగించని అన్న పానములు, లేపములు, పరిసేచనములు ద్వారా చికిత్సించాలి అని భగవాన్ కశ్యపుడు ఉపదేశించెను.

ఇతి రోగాధ్యాయః సప్తవింశతితమః ॥ 27 ॥

# 28

# అష్టావింశతితమోఽధ్యాయః

# లక్షణాధ్యాయః

**అథాతో లక్షణాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము లక్షణాధ్యాయం వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**భగవంల్లక్షణైర్బాలా ఆయుష్మంతో భవంతి కైః ।**
**సుఖినో దుఃఖినః కైః కైర్వేద్యో విద్యాదనాయుషః ॥ 3 ॥**

**కతి సత్త్వాని మర్త్యానాం సత్త్వానాం లక్షణం చ కిమ్ ।**
**ప్రశస్తం నిందితం దేహే యద్యత్తత్తదిహోచ్యతామ్ ॥ 4 ॥**

భగవాన్! ఏ లక్షణముల ద్వారా బాలుడు దీర్ఘాయుష్యుడు అని తెలిసికోగలము? బాలుర యొక్క సుఖదుఃఖములు అనాయుష్యము యొక్క జ్ఞానమెలా కల్గుతుంది? మనుషుల సత్త్వములెన్ని? వాటి లక్షణములేమి? ఇతరములైన శరీరము యొక్క ప్రశస్త నిందిత భావములను మాకుపదేశింపుము.

**ఇహ ఖలు కుమారాణాం వృద్ధజీవక! స్నిగ్ధతనుశ్లక్ష్ణతామ్రా నఖా ఆధిపత్యాయ భవన్తి, స్థూలా ఆచార్యాణాం, రాజీమన్తశ్చ దీర్ఘాశ్చాయుష్మతాం,**

విమ్నశుక్తితుషాకృతయో దరిద్రాణాం, రూక్షా దుఃఖభాగినాం, పుష్పితా లుణ్ఠానాం, శ్వేతామణ్డలా అనాయుషాం, స్ఫుటితా అస్వతంత్రణాం, వివర్ణా వ్యసనినాం, సమున్నతా నిపీణ్డాన్తా అల్పాః సుఖభాగినాం, విపులైర్బహుభిర్మధ్యత్వమాహ, స్థూలాః శ్వేతా విషమాశ్చ ప్రవ్రాజయన్తి। పాదైః పీనైః సుప్రతిష్ఠితైరూర్ధ్వ లేఖైరాయుష్మన్తో ధనవన్తోఽధిపతయః, స్వస్తికలాఙ్గలకమల శంఖచక్రహయగజరథప్రహరణ-మఙ్గలాఙ్కితై రాజానః, తామ్రైః స్నిగ్ధైః సుభగాః ఉత్కృటకైర్మధ్యధనాయుషః, శ్వేతైరధనాః, అలేఖైః పరకర్మకరాః, బహులేఖై రోగిణః, సువృత్తశ్లక్ష్ణపార్ష్ణిభిః సర్వగుణోపపన్నా భవంతి, హీనపార్ష్ణిభిరనాయుషః ప్రజాహీనాః, చిపిటాః, పారదారికాః। అఙ్గులీనఖపాదైర్దీ ర్ఘైదీర్ఘాయుషో, హ్రస్వైర్హ్రస్వాయుషః। అఙ్గులీభిర్ఘనాభిర్భా గ్యవన్తో, గూఢపర్వాభిర్భోగినః, స్థూలపర్వాభిరాచార్యాః, లోమశాభిరధనాః। ఖరపరుషతనువిషమస్ఫుటితపులినా పార్ష్ణిరప్రశస్తా। ఉత్తరపాదమున్న తమసిరమలోమకం ప్రశస్యతే, విషమం విపరీతం చ తస్కరాణామ్। గుల్ఫౌ గూఢావల్పావలోమసిరౌ ప్రశస్యతే, ధననాశాయోల్బణౌ, విపులో పరిక్లేశాయ। ప్రజఙ్ఘా తన్వీ ప్రశస్యతే స్థూలా పతిపుత్రద్రవ్య సుఖక్షయకరీ స్త్రేనాయ చ। జంఘే చానుద్బద్ధే అసిరే అలోమికే ప్రశస్యేతే, శుష్కస్థూలసిరాలోమశే విపరీతే, వైధవ్యకర్యౌ తు నారీణామ్। జానునీ చ గూఢే ధన్యే। ఊరూ మాంసోపచితౌ గూఢసిరౌ శ్లక్ష్ణౌ ప్రశస్యేతే। స్ఫిచౌ నిర్వృత్తావలమ్బౌ।

నిర్వ్రణావలోమశావ విషమౌ ప్రశస్యేతే, శుష్కావనపత్యానాం లమ్బౌ ప్రధాన నాశాయ, మహాంతౌ పాంశ్చల్యాయ, అల్పకౌ శీలవతాం, కుకుందరౌ గంభీరావ లోమశౌ ప్రవిభక్తౌ సమౌ ప్రశస్యేతే, లోమశౌ ప్రవ్రజ్యాయై ప్రదక్షిణావర్తౌతు ధన్యౌ, విపులౌ దీర్ఘాయుషాం శ్లిష్టావనాయుషాం। జఘనమురసా తుల్యం ప్రశస్యత ఇత్యేకే। కుమారాణామురస్తు విశాల తరం, జఘనంతు కుమారీణాం, న తు మధ్యాయ కల్పతే। వృషణౌ ప్రలంబౌ బృహతౌ గౌరస్య, కృష్ణౌ కృష్ణస్య, గౌరారక్తస్య శ్యామౌ శ్యామస్య, రక్తౌలోమశౌ, మద్యౌ స్మృతౌ, పీనౌ ప్రశస్యేతే, విపరీతౌ దౌర్భాగ్య పుంస్త్వ ప్రజాహాని కరౌ, స్వల్పావనాయుషాం, దుఃఖాయ చైకే, గోఖర హయాజావికాకృతీ తు సుభగానామాయుష్మతాం చ విజ్ఞేయౌ। ప్రజననం మృదు దీర్ఘముచ్ఛ్రితం బృహత్తామ్ర విర్వృత్త మణి మహాకోశం

మహాస్రోతః ప్రశస్యతే, తను హ్రస్వం లంబి వికోశం శ్వేత శ్యావ విసృతం వామావృత్తము ప్రశస్తం । మూత్ర మనావిద్ధ మంతనుకమనల్పమృజువేగం ప్రశస్యతే, తద్విపరీతమతిగంధి సవేదనమత్యుష్ణం వివర్ణమనిమిత్తకాలమశబ్దమప్రశస్తం, కన్యకానాంచ స్ఖలిత మూత్రత్వ ముభయోర్వాఽనపత్య కరం । యోనిః శకటాకృతిరపత్యలాభాయ, పీనా సౌభాగ్యాయ, లంబాఽపత్యవధాయ మణ్డలా వ్యభిచరణాయ, ఉత్క్షిప్తా అనపత్యత్వాయ, సూచీముఖీ దౌర్భాగ్యాయ, భృషవివృత సంవృత శుష్కలంబ విషమా విలింగా క్లేశలాభాయ, మధ్య నిబిడా కన్యా ప్రజననాయ, ఉన్నతా, రమణీయా మాంసలా పుత్రజన్మనే, వ్యఞ్జనవతీ చ ధన్యా, అతిలోమశా వైధవ్య కరీ, వ్యంజన హీనా త్వయశసే, పిప్లు మద్వసావతీ వ్యభిచార ప్రవ్రజ్యాయై । తథైవ లోమరాజ్యుభయతో మధ్యమాగతా నాతిఘనా ప్రశస్యతే, వైధవ్యా యాతి స్థూలా, అతిస్థూలఘనలోమా పౌంశ్చల్యాయ, అధోజాతం దౌర్భాగ్యాయ, నాభిమతి వృత్తా మధ్యత్వాయ! కుక్షీసమున్నతౌ ప్రశస్యేతే, లోమశౌ ప్రవ్రజ్యాయై, సిరాలౌ కుభోజనాయ, నిమ్నౌ దారిద్ర్యాయ, సమౌ మధ్యత్వాయ, దక్షిణోన్నతౌ పుత్ర జన్మనే, వామోన్నతౌ విపరీతౌ ఈశదున్నతముదర మశిథిలమకఠినమవిపులం ప్రశస్యతే, దరిద్రయాయ శుష్కం, ఉన్నతం భోగాయ, విశాలవిషమ విషమ శీల భోగాయ కల్పతే, భృశ శుష్కమనపత్యం, స్త్రియాశ్చా ధస్తాదుపచితమసిరమతివిపుల మవలికమనాయుషే, మధ్యం నాభేరుపరిష్టాద-నాయుషే, ఏకవలికం ధన్యం, ద్వివలికం బుద్ధిలాభాయ, త్రివలికం సౌభాగ్యాయ, చతుర్వలికం ప్రజాయుషే, బహువలికమధన్యమనాయుషే భవత్యుదరం । నాభిః గంభీరా ప్రదక్షిణా వృత్తోత్సంగినీ, లోమసిరావర్త వర్జితా ప్రశస్యతే, గర్తాకృతి రనున్నతా సుఖదుఃఖకరీ, విషమోన్నతాఽనాయుష్యా, స్వల్పాకృతిరన పత్యా, విదేశస్థా ప్రవ్రాజయతి, బృహతీ గంభీరోన్నతాఽధిపత్యాయ। నాభ్యాపాయు-ర్వ్యాఖ్యాతః। పార్శ్వే వృత్తే మాంసలే స్నిగ్ధే అలోమ సిరే ప్రశస్యేతే, లోమసిరే ప్రవ్రాజయేతే। పృష్ఠం సముపరి విశాల మసిరమలోమకమనావర్తకం ప్రశస్యతే, మధ్యే నిమ్నమాయుష్మతాం, నిర్భుగ్నం దుఃఖ భాగినాం, సంక్షిప్త మనాయుషాం, లోమశ మమైత్రాణామల్పా పత్యానాంచ । లోమ స్కంధో వణిక్చారజీవీ, కితవో రజ్జజీవీ వా, శుష్కాంసో దరిద్రః, తావుభౌ దీర్ఘాయుషౌ కదాచిత్ ప్రవ్రజేతామపి, స్నిగ్ధాంసః

కర్షకః పీనాంస ఆఢ్యః, కఠినాంసః శూరః, శిథిలాంసోఽసక్తః, ఉన్నతాంసః పుమాన్ ప్రశస్యతే, భ్రష్టాంసా కన్యా; విపరీతే తద్గుణహానిః కక్షా వున్నతౌ పృథులౌ పీనౌ సువ్యఞ్జనౌ ప్రశస్యేతే, విపరీతావధన్యౌ, భృశలోమశౌచ నారీణామ్। తథా బాహూ అనుపూర్వ్యోపచితౌ గూఢారత్నీ దీర్ఘౌ జానుస్పృశౌ ప్రశస్యేతే, సిరాతతా-వాయుష్మతాం, పక్ష్మవంతౌ ప్రజావతాం, అసిరావప్రజానాం, తిర్యక్ సిరౌ కృచ్ఛ్ర జీవినాం, తిలవన్తౌ ప్రవ్రాజయతః, మశకలక్షణవన్తౌ కలహాయ। మణిబన్ధనే స్థూలే పుంసః ప్రశస్యేతే, తనూ స్త్రియః। ఉభయోరేవ తిస్రో యవపంక్తయోఽచ్ఛిన్నాః ప్రశస్యన్తే, ప్రథమా ధన్యా, ద్వితీయా ముఖ్యా, తృతీయా ప్రజాయుషే, సర్వాశ్చైద-విచ్ఛిన్నాః స్నిగ్ధా వ్యక్తగంభీర లిఖితా ఆధిపత్యాయ,చతస్రో రాజర్షేః, పంచ షట్ శతపుత్ర్యస్తు దేవికాయానామ్, ఏకాఽపి చేద విచ్ఛిన్నా వ్యక్తా సుఖాయోపపద్యతే।.

(ఇతి తాడపత్రపుస్తకే 46 తమం పత్రమ్)

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . స్త్రీణాం చాతిదీర్ఘాశ్చాతి హ్రస్వాశ్చ నిన్దితాః। కేశభూమిః స్నిగ్ధా లోహితా నిర్మలా నిర్వ్రణా చ ప్రశస్యతే। మత్త గజ వృషభ సింహ శార్దూల హంసగతయోఽధిపతయః, స్తిమిత గతయో ధన్యాః, చపల గతయశ్చపలసుఖదుఃఖలాభినః, తిర్యగ్గత యస్త్వధన్యాః స్ఖలనాశ్చాఙ్గ విస్ఫోటనశ్చాప్రశస్తాః। తథా అతి గౌరమతికృష్ణమతిదీర్ఘమతి హ్రస్వమతి కృశమతిస్థూలమతిలోమశ మలోమశ మతిమృద్వతికఠినం చ శరీరే ష్వప్రశస్తముచ్యతే తథా బాలానాం బుషిత రుధిత స్వప్న ప్రజాగర క్రోధ హర్ష విసర్గాదాన పంక్తి స్థైర్య గామ్భీర్యాణి యుక్తాని గుణాధికాని ప్రశస్యన్త ఇతి।

ఓ వృద్ధ జీవకా! బాలుర దీర్ఘాయు లక్షణములు ఈ క్రింది విధముగా నుండును. నఖములు స్నిగ్ధ, తను, నునుపుగా తామ్రవర్ణము కల్గిన బాలురు అధిపతి అగును. రేఖాయుక్తముగా దీర్ఘముగా యుండినచో ఆయుష్మంతుడగును. క్రిందికి వంగి యుండి శుక్తి, తుషాకృతి ఉన్నచో దరిద్రుడు రూక్షముగా నున్నచో దుఃఖితుడు, పుష్పితమైనచో బుంతవ్యక్తి శ్వేత వర్ణ మండలాకారములున్నచో

తక్కువ ఆయు గలవాడు, స్ఫుటితమైనచో పరాధీనుడు, వివర్ణమైనచో వ్యసనుడు, ఉన్నతమై అంచులు ముడుచుకొని గుండ్రముగా చిన్నగా నున్నచో సుఖవంతుడగును. విపులములు మధ్యశ్రేణి, స్థూల, శ్వేత మరియు విషమముగా నున్నచో భ్రమణ శీలుడగును. పాదములు లావుగా ప్రతిష్ఠితమై పైన రేఖయుక్తమైనచో ఆయుష్మంతుడు, ధనవంతుడు, అధిపతి అగును. స్వస్తిక, లాంగల, కమల, శంఖ, చక్ర, అశ్వ, ఏనుగు రథము మొదలగు మంగళకరమగు ప్రహరణములతో చిహ్నమైన చో రాజు అగును. తామ్ర వర్ణమును నునుపుగా ఉన్నచో ఐశ్వర్యశాలి అగును. పాదములు ముడుచుకొని యున్నచో సాధారణ ధనవంతుడు మధ్యమ ఆయువు కలవాడగును. పాదములు తెల్లగా ఉన్నచో నిర్ధనుడు, రేఖారహితమైనచో దాసత్వము చేయువాడు, అనేక రేఖలున్నచో రోగి అగును. గుండ్రని, స్నిగ్ధమైన మడిమలు ఉన్నచో సర్వగుణసంపన్నుడు, చిన్నగా ఉన్నచో తక్కువ ఆయుష్యవంతుడు, సంతానరహితుడుగను ఉండును. పాదములు చదునుగా ఉన్నచో ఇతర స్త్రీలను తీసికొని వెళ్ళువాడు, వారితో ప్రేమాధి కలాపములు చేయువాడగును. అంగుళములు, గోళ్ళు, పాదములు మొ॥ పొడవుగా ఉన్నచో దీర్ఘాయువు కలవాడు, చిన్నవిగా ఉన్నచో అల్పాయువు కలవాడగును.

**అంగుళులు :-** దృఢముగా ఉన్నచో భాగ్యవంతుడు, కణుపులు దృఢంగా ఉన్నచో భోగి, స్థూలముగా ఉన్నచో ఆచార్యుడు, అంగుళులు లోమ యుక్తమై ఉన్నచో నిర్ధనుడు అగును.

**పార్ష్ణి :-** కరము, పరుషము పలుచగా, విషమముగా పగిలి మలినముగా ఉన్నచో అప్రశస్తము. పాదము యొక్క పైభాగం ఉన్నతముగా ఉండి సిరారహితమై లోమ రహితమైనది ప్రశస్తము. ఇందుకు విపరీతముగా ఉన్నచో, విషమంగా ఉన్నచో దొంగ అగును.

**గుల్ఫములు :-** దృఢముగా, చిన్నవిగా, లోమ, శిరా రహితమైనచో ప్రశస్తము. ఇందుకు విపరీతముగా లావుగా ఉన్నచో ధననాశము, విశాలముగా ఉన్నచో దుఃఖకారణం అగును.

**ప్రజంఘ :-** ఇవి పలుచగా ఉన్నచో ప్రశస్తము. స్థూలముగా ఉన్నచో పతి, పుత్రుడు ధనము, సుఖము క్షయమగును మరియు దొంగల పాలగును.

**జంఘ :-** దృఢముగా ఉండి, సిరా లోమరహితం అయినచో ప్రశస్తం. అతి శుష్కం, అతిస్థూలము సిరాలోమ యుక్తం అప్రశస్తం. ఇవి స్త్రీలలో వైధవ్యం నొందించును.

**జాను :-** దృఢమైనచో ప్రశస్తము.

**ఊరువులు :-** మాంస యుక్తము, గంభీరము స్నిగ్ధం ప్రశస్తము.

**నితంబములు :-** పొడవుగా ఉండక, వ్రణలోమ రహితమై అవిషమముగా ఉన్నచో ప్రశస్తం. శుష్క నితంబములు సంతాన రహితమగును. పొడవుగా ఉన్నచో పెద్దరికమును నష్టం నొందించును. పెద్ద నితంబములుండినచో దుశ్చరిత్ర చిన్నవిగా ఉన్నచో శీలవంతుడగును.

**కుకుందరములు :-** గంభీరం, లోమ రహితము, విభక్తము సమాన ఆకారము కలిగినవి ప్రశస్తము. లోమయుక్తం, భ్రమణశీల స్త్రీలలో ఉండును. దక్షిణమునకు తిరిగి ఆవర్తములున్నచో ప్రశస్తము. విభక్తముగా ఉన్నచో దీర్ఘాయువు. ఒకటినొకటి కలిసి ఉన్నచో అల్పాయువు.

**జఘనం :-** కొందరి మతానుసారము ఉరః తుల్యమైనచో ప్రశస్తమని చెప్పెదరు. బాలురలో ఉరస్సు విశాలముగా, బాలికలందు జఘనం విశాలముగా ఉండును. వీరిద్దరు ఉరస్సు. జఘనము మధ్యమాకారం అయినచో అప్రశస్తం.

**వృషణములు :-** గౌరవర్ణము కల బాలునికి పొడవుగా, పెద్దవిగా, కృష్ణవర్ణంకల బాలునికి నల్లవిగా, రక్తవర్ణం కలబాలునికి గౌరవర్ణం శ్యామవర్ణం కలవానికి శ్యామముగా ఉండును. రక్తవర్ణం, లోమ యుక్తం మధ్యమశ్రేణిగా చెప్పబడును. పెద్దవిగా ఉండుట ప్రశస్తం ఇందుకు విపరీతముగా పలుచగా ఉన్నచో దుర్భాగ్యము, పుంస్త్వ సంతాన నాశకము అగును. చిన్నవిగా ఉన్నచో అల్పాయువు దుఃఖకారణం అగును. ఆవు, గాడిద, గుర్రము, మేక, గొర్రె, ఆకృతి వృషణములు కలిగినచో సౌభాగ్యశాలి, ఆయుష్మంతుడగును.

ప్రజననము ( శిశ్నము) కోమలము, దీర్ఘము, హర్షయుక్తము, తామ్రవర్ణము, గుండ్రని మణి కలిగి మహాకోశములు, మహాస్రోతస్సులు కలిగిన ప్రశస్తము

పలుచనిది అతిచిన్నది, అతిదీర్ఘం నందు కోశరహితం, తెల్లని తెలుపు నలుపు స్రావములు కలిగినది ఎడమవైపు ఆ వృత్తము కలిగినది అప్రశస్తమైనది.

**మూత్రము** :- కష్టముచే రాక, అతి పలుచగా ఉండక, తక్కువమాత్రతో ఉండక సరళముగా వెడలినచో ప్రశస్తం. తద్విపరీతముగా అత్యంత గంధం కలిగి, వేదనా యుక్తమై, అత్యంత ఉష్ణం, వివర్ణముగా ఉండి, అనిశ్చిత సమయంలో శబ్దరహితముగా వచ్చినచో అప్రశస్తము. స్ఫాలిత మూత్రము ( మూత్రము విడి విడిగా వ్యాపించుట) అనపత్య కరమగును.

**యోని** :- శకటాకారముగా ఉన్నచో సంతానోత్పత్తి, స్థూలముగా ఉన్నచో సౌభాగ్యము, పొడవుగా ఉన్నచో సంతానవధ, గుండ్రము ఉన్నచో వ్యభిచారము, ఉన్నతముగా ఉన్నచో సంతానరాహిత్యం, సూచిముఖం అయినచో దుర్భాగ్యము, అధికముగా వ్యాపించినది సంకుచితమైనది శుష్కము అయినది, పొడవుగా ఉన్నది, విషమముగా ఉన్నది లింగరహితమైన యోని క్లేశములను కలిగించును. మధ్యమ రూపం అయినచో కన్యా ఉత్పత్తికి, ఉన్నతము, రమణీయము, మాంసయుక్త యోని పుత్రోత్పత్తికి కారణం. వ్యంజన యుక్త యోని ప్రశస్తం. అత్యంత లోమ యుక్తం అయినచో వైధవ్యం కలుగును. వ్యంజనరహితం అయినది అప్రశస్తం, మాంసాంకురములు వసాయుక్తమైన యోని వ్యభిచారమును కలిగించును. రెండు వైపులా లోమ వరుసలు కలిగి మధ్యమముగా అతిఘనం కాకున్నచో ప్రశస్తము. అత్యంతస్థూలం వైధవ్యంను కలిగించును. అత్యంత స్థూల, ఘనమైన లోమములు కలిగినది కులట అగును. క్రింది వైపు వంగి ఉన్నచో దుర్భాగ్యము, నాభి పైభాగం వరకు వ్యాపించి ఉన్నచో మధ్యమ శ్రేణి అగును.

**కుక్షి** :- ఉన్నతము ప్రశస్తము, లోమయుక్తము అత్యంత భ్రమణ యుక్తము, శిరాయుక్తము, కుత్సిత భోజనం కలిగించును. లోపలికి ఉన్నచో దరిద్రము, సమాకారము కలిగినచో మధ్యమం. కుడి వైపు ఉన్నతమైనచో పుత్రజన్మము, ఎడమవైపు ఉన్నతముగా ఉన్నచో స్త్రీ సంతానం కలుగును.

**ఉదరము** :- కొంచెం ఉన్నతముగా, అశిథిలముగా, కోమలముగా, అతి పెద్దగా కానిది ప్రశస్తము, శుష్కం అయినచో దరిద్రము, పెద్దదిగా ఉన్నచో భోగి, విశాలముగా, విషమముగా ఉన్నచో విషమస్వభావం భోగి అగును. అత్యంత

శుష్కము అయినచో సంతాన రహితము. స్త్రీలలో క్రింది భాగము అధికముగా ఉపచితమై సిరా రహితము. వళిరహితం అయినది అనాయుష్కరమగును. నాభిపైభాగం అణిగి ఉన్నచో అనాయుష్కరమగును. ఉదరంపై ఒకే వళీ ఉన్నచో ప్రశస్తము. రెండు వళులున్నచో బుద్ధి, 3 ఉన్నచో సౌభాగ్యం, 4 ఉన్నచో సంతానం దీర్ఘాయువు, అధికముగా ఉన్నచో అనాయుష్కరం, అప్రశస్తము.

**నాభి :-** గంభీరము, కుడివైపు తిరిగి ఉన్నది గుండ్రంగా ఉన్నది ఉన్నతమైన అంచుకలిగి ఉన్నది లోమరహితం అయినది, ఆవర్తరహితం అయినది ప్రశస్తము. అనున్నతమైనది, గర్తాకారం కలిగినది సుఖదుఃఖములను కలిగించును. విషమముగా ఉన్నది ఉన్నతముగా ఉన్నది అనాయుష్కరం. స్వల్పాకృతి కలిగినది అనపత్య కరమగును. తన స్థానం నుండి జరిగి ఉన్న నాభి భ్రమణశీలంను కలిగించును. పెద్దది, గంభీరము ఉన్నత నాభి కలవాడు అధిపతి అగును. నాభికి చెప్పినట్లుగానే గుదమునకు కూడా అన్వయించుకోవలెను.

**పార్శ్వము :-** గుండ్రముగా, మాంసయుక్తమై, స్నిగ్ధముగా, లోమ సిరా రహితం అయినచో ప్రశస్తము. లోమ సిరాయుక్తమైన భ్రమణ శీలుడగును.

**పృష్ఠ దేశము :-** సమముగా ఉండి, పైభాగం విశాలము, సిరాలోమ ఆవర్త రహితము అయినది ప్రశస్తం. మధ్యభాగం నిమ్నంగా ఉన్నచో ఆయుష్కరం. వంగి ఉన్నచో దుఃఖకరము పృష్ఠ ప్రదేశము అతిచిన్నగా ఉన్నచో అల్పాయువు, లోమయుక్తం అయినచో మిత్ర రహితం, అల్పసంతానం కలుగును.

**స్కంధ :-** లోమ యుక్తం అయినచో భారమును మోయువాడు, జూదగాడు, విలాసవంతుడగును. శుష్కములైనచో దరిద్రుడు అగును. లోయ యుక్త శుష్కస్కంధములు కలవారు కొందరు దీర్ఘాయువులు కలవారు కూడా అగుదురు. మరియు భ్రమణశీలం కలవారగును స్నిగ్ధము, ఉన్నతమైన గుణవంతములు. కఠినముగా ఉన్నచో శూరుడు, శిథిలముగా ఉన్నచో అశక్తుడు, ఉన్నతమైనచో ప్రశస్తము. స్త్రీలలో వంగి ఉన్నచో ప్రశస్తము. ఇందుకు విపరీతం అయిన గుణహాని కలుగును.

**కక్ష :-** ఉన్నతము, విశాలము, లావుగా, స్పష్టముగా ఉన్నచో ప్రశస్తం. తద్విపరీతం అప్రశస్తం. స్త్రీలలో అతిలోమయుక్త అయిన అప్రశస్తం.

**బాహు :-** పైనుండి క్రిందికి క్రమంగా పైన లావు, క్రింద పలుచగా ఉండి దృఢముగా ఉండవలెను. దీర్ఘముగా ఉండి, జానువులు స్పృశించునవి శిరాయుక్తమైనవి ఆయుష్కరము. పక్షయుక్తమైనది సంతాన కరము. సిరారహితమైన సంతానశూన్యం. తిర్యక్ సిరలు కలిగిన కష్టజీవులు అగుదురు. తిలయుక్త బాహువులు కలిగిన భ్రమణ శీలం, మశక యుక్తం అయిన కలహము చేయువారగుదురు.

**మణి బంధం :-** పురుషునిలో లావుగా, స్త్రీలలో పలుచగా ఉండుట ప్రశస్తము. యవపంక్తులు అవిచ్ఛిన్నంగా ఉండుట ప్రశస్తం. ప్రథమపంక్తి ఐశ్వర్య యుక్తం, ద్వితీయ పంక్తి ముఖ్యము, మూడవది సంతానం, ఆయుష్కరము, మూడు పంక్తులు అవిచ్ఛిన్నమై స్నిగ్ధము స్పష్టము గంభీరముగా ఉన్నచో అధిపతి అగును. నాలుగు అవిచ్ఛిన్నంగా ఉన్నచో రాజర్షి, 5,6 అవిచ్ఛిన్నంగా ఉన్నచో శతపుత్రుడగును ఏడు అవిచ్ఛిన్నంగా దేవతలలో ఉండును. ఒక్కటైనను అవిచ్ఛిన్నంగా ఉన్నచో సుఖముగా ఉండును. స్త్రీలలో కేశములు అతి దీర్ఘముగా, అతి చిన్నవిగా ఉన్నచో నిందితములు.

**కేశభూమి :-** స్నిగ్ధము, లోహితము నిర్మలము వ్రణ రహితము ప్రశస్తం

గతి :- ఏనుగు, ఎద్దు, సింహము, చిరుతపులి, హంస వంటి గతి కలిగినవారు అధిపతి అగుదురు మందగతి ప్రశస్తము చంచల యుక్త గమనం, చంచలయుక్త సుఖం, దుఃఖము పొందును. తిర్యక గతి అప్రశస్తము స్ఖలన గతి వారు అంగములు స్ఫుటించి ఉండుట అప్రశస్తము. అత్యంత గౌరము, అతికృష్ణము, అతి దీర్ఘము, అతి హ్రస్వము, అతికృశ, అతిస్థూలము, అతి లోమశము, అలోమశము, అతి మృదు, అతికఠినం అప్రశస్తము. బాలురలో అతి రోదనం, జాగరణం. క్రోధ, హర్ష, మూత్రాది విసర్గములు, అన్నియు గ్రహించుట, పాచనము, స్థిరత, గంభీరత మొ॥ లక్షణములు యుక్తి యుక్తముగా ఉన్నచో ప్రశస్తము.

అత్ర శ్లోకాః -

> **యథా వక్త్రం తథా వృత్తం యథా చక్షుస్తథా మనః ।**
> **యథా స్వరస్తథా సారో యథా రూపం తథా గుణాః ॥**

ముఖం ఎలా ఉండునో వృత్తం ( భావము) అలా ఉండును. కళ్ళు

ఎలా ఉండునో మనస్సుదే విధంగా ఉండును. స్వరము ఏ విధంగా ఉండునో సారము అదేవిధంగా ఉండును. రూపమునకు తగినట్లుగా గుణములు ఉండును.

త్రివిధం సత్త్వముద్దిష్టం కల్యాణక్రోధమోహజమ్ ।
శ్రేష్ఠమధ్యాధమత్వం చ తేషాం ప్రోక్తం యథాక్రమమ్ ॥

సత్వం మూడు విధములుగా ఉండును. ఒకటి కళ్యాణము నందు ఉత్పన్నం అగునవి. రెండు క్రోధము నుండి ఉత్పన్నం అగునవి. మూడు మోహం నుండి ఉత్పన్నం అగునవి. ఇవే క్రమంగా శ్రేష్ఠ, మధ్యమం, అధమంగా చెప్పబడినవి.

అష్ట సప్త త్రిధా చైషాం క్రమాద్భేదః ప్రవక్ష్యతే ।
సత్త్వానాం, సత్త్వవిజ్ఞానం హితమౌషధకల్పనే ॥

ఈ సత్త్వములు క్రమముగా 8, 7, 3 భేదములుగా ఉండును. ఔషధ కల్పనలో ఈ సత్వజ్ఞానము తెలిసికొని చేయుట హితకరం.

తపః సత్య దయా శౌచ దాన శీల రతం సమమ్ ।
జ్ఞాన విజ్ఞాన సంపన్నం బ్రాహ్మం విద్యాజ్జితేంద్రియమ్ ॥

శుద్ధసత్వ భేదములు - 1. బ్రహ్మ సత్వం - తపః, సత్య, దయ, పవిత్రతా దానము, శీలవంతుడు, సమత్వదృష్టి, జ్ఞాన, విజ్ఞానం కలిగినవాడు, జితేంద్రియుడు.

ప్రజావంతం క్రియావంతం ధర్మశీలం జగత్ప్రియమ్ ।
అనీర్ష్యమశఠం ప్రాజ్ఞః ప్రాజాపత్యం వదేచ్ఛ్యుచితమ్ ॥

2. ప్రజాపత్య సత్వం :- సంతాన యుక్తం యజ్ఞాదిక్రియలు చేయువాడు ధర్మ శీలుడు - జగత్ప్రియులు, ఈర్ష్యారహితుడు, శఠతారహితుడు, పవిత్రుడు

శౌచవ్రతేజ్యాధ్యయనబ్రహ్మచర్యదయాపరమ్ ।
జితమానమదక్రోధం వక్తారం చాషమాదిశేత్ ॥

3. ఆర్ష్య సత్వం :- శౌచము, వ్రతము, యజ్ఞము, అధ్యయనం, బ్రహ్మచర్యము ఆచరించువాడు, దయావంతుడు. మాన మద క్రోధములను జయుంచిన వాడు, వక్త.

త్రివర్గనిత్యం విద్వాంసం శూరమక్లిష్టకారిణమ్ ।
ప్రాహురైంద్రం మహాభాగమధిష్ఠాతారమీశ్వరమ్ ॥

**4.** ఐంద్ర సత్వం :- త్రివర్గ ధర్మార్థకామములలో లగ్నం అయినవాడు, విద్వాంసుడు, శూరుడు, నిందిత కర్మలను చేయనివాడు మహాత్ముడు, అధిష్ఠాత, ఐశ్వర్యవంతుడు.

**త్యక్తదంభభయక్రోధం ప్రాప్తకారిణమీశ్వరమ్ ।**
**సమం మిత్రే చ శత్రౌ చ యామ్యం విద్యాత్ సునిశ్చితమ్ ॥**

**5. యామ్య సత్వం :-** అహంకారము, భయం, క్రోధము త్యజించినవాడు, యుక్తకార్యములను చేయువాడు, ఐశ్వర్యశాలి మిత్రులను - శత్రువులను సమానంగా చూచువాడు, దృఢనిశ్చయుడు.

**అశుచివిశుచిః శూరః శీఘ్రక్రోధప్రసాదవాన్ ।**
**పుణ్యశీలో మహాభాగో వారుణో వరుణప్రియః ॥**

**6. వారుణ సత్వం :-** అశుచి, విశుచి, శూరుడు, శీఘ్రముగా కోపము చెంది, శీఘ్రముగా ప్రసన్నం చెందువాడు, పుణ్యశీల, మహాత్ముడు వరుణ ప్రియుడు.

**స్థానమానపరీచారధర్మకామార్థలోభినమ్ ।**
**క్రోధప్రసాదఫలదం కౌబేరం ప్రాహురూర్జితమ్ ॥**

**7. కౌబేర సత్వం :-** స్థాన , మానం, పరిచార ధర్మార్థకామముల యొక్క లోభి క్రోధ ప్రసాదములు ఫలప్రదం అగుట కౌబేర లక్షణములు

**శ్లోకాఖ్యానేతిహాసజ్ఞం గంధమాల్యాంబరప్రియమ్ ।**
**నృత్తగీతోపహాసజ్ఞం గాంధర్వం సుభగం విదుః ॥**

**8. గాంధర్వసత్వం :-** శ్లోక, కథ, ఇతిహాసములను తెలిసినవాడు, గంధ, మాల, వస్త్రప్రియుడు, నృత్యము, గీతము, ఉపహాసములు తెలిసినవాడు, ఐశ్వర్యమంతుడు.

**యే చాన్యేఽపి శుభా భావాః శుద్ధాస్తే చాపి సాత్త్వికాః ।**
**ఏతత్ కల్యాణభూయిష్ఠం శుద్ధం సత్త్వమిహోష్టధా ॥**

పై చెప్పబడినవి కాక అన్య శుభసాత్విక భావములు కలిగిన శుద్ధుడనబడును. ఈ విధముగా కళ్యాణాంశ ప్రధానముగా కలిగిన శుద్ధ సత్వములు ఎనిమిది విధములుగా చెప్పబడినవి.

ఆరోగ్యం ప్రశమో రూపం జ్ఞానవిజ్ఞానమార్యతా।
దీర్ఘమాయుః సుఖాత్యుక్తం సామాన్యం శుద్ధలక్షణమ్ ॥

**శుద్ధసత్వ సామాన్య లక్షణములు :-** ఆరోగ్యం, శాంతి, రూపము, విజ్ఞానం, జ్ఞానం, ఆర్యత, దీర్ఘాయువు, సుఖప్రాప్తి.

ఈశ్వరో౽సూయకశ్చండ ఆత్మపూజోపధిప్రియః।
సానుక్రోషభయో రౌద్రో హన్తా శూరస్తథా౽౽సురః ॥

**రాజససత్త్వ భేదములు :-** 1. అసుర సత్వం - ఐశ్వర్యశాంతి, ఇతరుల గుణములలో దోషారోపణ చేయువాడు, తీవ్ర క్రోధము ఆత్మపూజ, రాగద్వేషములు కలవాడు, దయా, భయముక్తుడు రౌద్రుడు, హత్యచేయువాడు, శూరుడు.

క్రూరఛిద్రప్రహారీ చ రోషేర్ష్యామర్షస్తతః।
వైరమాంసాశనాయాసః కలహార్థీ చ రాక్షసః ॥

**2. రాక్షసత్వం :-** క్రూరుడు, అవకాశమును, దుర్బలత్వమును చూసి, బాధకలిగించువాడు, క్రోధము, ఈర్ష్య, అసహిష్ణుత, వైరత్వం కలిగిన వాడు, మాంసము తినువాడు, కలహప్రియుడు.

శుచిద్విడశుచిః క్రూరో౽భీరుర్భీషయితా౽౽విలః।
మద్యమాంసప్రియః శజ్కీ పైశాచో బహుభోజనః ॥

**3. పైశాచసత్వం :-** పవిత్రతను ద్వేషించువాడు, భయం లేనివాడు, అపవిత్రుడు, క్రూరుడు, ఇతరులను భయపెట్టువాడు, కలుషితుడు, మద్యమాంస ప్రియుడు. శంకాయుక్తుడు ఎక్కువగా భుజించువాడు.

తీక్ష్ణమాయాసబహులం నిద్రాలుం బహువైరిణమ్।
అకృద్ధభీరుం స్త్రైణం చ సార్పం నిత్యాష్మలేహనమ్ ॥

**4. సార్పసత్వం :-** తీక్ష్ణము, ఎక్కువగా పరిశ్రమించువాడు, ఎక్కువగా నిద్రించువాడు, ఎక్కువకాలం వైరము కలవాడు, కోపం రానంతవరకు భయపడు స్వభావం, స్త్రీ వశంలో ఉండువాడు, ఎపుడు పెదవులను నాకుచుండువాడు.

**దానశయ్యాత్యలఙ్కారపానభోజనమైథునైః ।**
**నిత్యోపేతం ప్రముదితం యాక్షం విద్యాత్ ప్రభక్షణమ్ ॥**

**5. యాక్ష సత్వం :-** నిత్యదానం, శయ్య అతి అలంకారము, అతిపానం, అతిభోజనం, అతిమైథునం చేయువాడు. ప్రసన్నుడు.

**అహంకృతా మహాహారా వైరిణో వికృతాననాః ।**
**విరూపా వికృతాత్మానో భూతసత్త్వా నిశాప్రియాః ॥**

**6. భూతసత్వం :-** అహంకారులు, ఎక్కువగా భుజించువారు, వైరులు, వికృత ముఖము కలవారు, వికృత రూపం కలవారు, వికృతాత్మ కలవారు, రాత్రులందు సంచరించువారు.

**అమృష్టకుత్సితాహారవాగ్ధ్యానం నిత్యశఙ్కితమ్ ।**
**చలం దుర్మేధసం భీరుం శాకునం విద్ధ్యనోకసమ్ ॥**

**7. శాకునసత్వం :-** అసహిష్ణుత, కుత్సిత (నిందిత) ఆహారం భుజించువాడు, నిందిత వాక్కులలో నిమగ్నం అయినవాడు, నిత్యశంక కలిగినవాడు, అస్థిర బుద్ధి, కుంఠిత బుద్ధి భయం కలిగినవాడు. నివసించు స్థానం నిశ్చితముగా లేకుండుట.

**ఇత్యేతద్రాజసం సత్త్వం సప్తధా క్రోధకారితమ్ ।**
**వ్యామిశ్రగుణదోషం చ రజ ఏవోపలక్షయేత్ ॥**

ఈ విధంగా క్రోధముతో ఉత్పన్నం అగు రాజసం ఏడు విధములు. ఇందులో గుణదోషములు కలిసి ఉండుట వలన రాజసంగానే చెప్పబడును.

**ఆహారమైథునపరం స్వప్నశీలమమేధసమ్ ।**
**అథైవం పాశవం విద్యాన్మృజాఽలఙ్కారవర్జితమ్ ॥**

**తామస సత్వ భేదములు :-** 1. పాశవసత్వం.

ఎల్లపుడు ఆహారము, మైథునము చేయువాడు. ఎక్కువగా నిద్రించువాడు. బుద్ధిహీనుడు, శుద్ధి, అలంకారములు లేనివాడు.

**భీరుమప్రజ్ఞమాద్యూనం కామక్రోధవశం గతమ్ ।**
**హింస్రమాత్మపరం విద్యాన్మాత్స్యం సుప్రజసం శఠమ్ ॥**

**2. మాత్స్య సత్వం :-** భీరువు, మూర్ఖుడు, ఎక్కువగా భుజించువాడు, అధిక కామం కలవాడు, క్రోధి, హింసాపరుడు, స్వార్థపరుడు అధిక సంతానం కలవాడు, ధూర్తుడు.

**వధబంధపరిక్లేశశీతవాతాతపక్షమమ్ ।**
**బుద్ధ్యఙ్గహీనమలసం వానస్పత్యం వదేద్రుజమ్ ॥**

**3. వానస్పత్య సత్వం :-** వధ, బంధనము, దుఃఖము, శీతవాయు ఉష్ణములను సహించువాడు, బుద్ధిహీనుడు మరియు అంగహీనుడు. ఆలసి, ఋజువ్యక్తిత్వం కలవాడు.

**ఇత్యేతత్త్రివిధం సత్త్వం తామసం మోహసంభవమ్ ।**
**యచ్చామేధ్యమకల్యాణం సర్వం తచ్చాపి తామసమ్ ॥**

ఈ విధంగా మోహముతో ఉత్పన్నం అగు మూడు విధములైన తామస సత్త్వములు చెప్పబడినవి. అపవిత్రము, అకళ్యాణ కారకములు అయిన అన్ని సత్త్వములు తామసములుగా చెప్పబడును.

**సత్త్వం ప్రకాశకం విద్ధి, రజశ్చాపి ప్రవర్తకమ్ ।**
**తమో నియామకం ప్రోక్తమన్యోన్యమిథునప్రియమ్ ॥**

సత్త్వగుణము ప్రకాశకము, రజోగుణము ప్రవర్తకము తమోగుణము నియామకం, ఈ మూడు పరస్పరము ఒక దానికొకటి ప్రియము.

**యదా యచ్చాధికం యస్య స దేహీ తేన భావితః ।**
**శుభాశుభాన్యాచరతి ఫలం భుఙ్క్తే తథావిధమ్ ॥**

ఏ వ్యక్తి ఏ సమయములో ఏ సత్త్వ ప్రధానముగా ఉండునో దాని ప్రకారమే శుభాశుభాచరణము కలుగును. అదే విధంగా ఫలమును అనుభవించును.

**సమానసత్త్వా బాలానాం తస్మాద్ధాత్రీ ప్రశస్యతే ।**
**ఉద్వేగవిత్రాసకరీ విపరీతా న శస్యతే ॥**

కావున బాలురకు సమాన సత్వమైన ధాత్రి ప్రశస్తమైనది. విపరీత సత్త్వము కలది ఉద్వేగము కష్టము కలిగించునది నిషిద్ధము.

**న జీవన్త్యథ జీవన్తి కృచ్ఛ్రా ధాత్రీ విపర్యయే ।**
**సమాన సత్త్వా బాలానాం పుష్టిరాయుర్బలం సుఖమ్ ॥**

ధాత్రి విపరీత సత్వం అయినచో బాలుడు జీవించడు. ఒక వేళ జీవించిననూ అత్యంత కష్టముగా జీవించును. సమాన సత్వధాత్రి, బాలునికి పుష్టి, ఆయువు, బలము, సుఖము పెంపొందించును.

**త్వగసృఙ్మాంసమేదోఽస్థిమజ్జశుక్రాణి ధాతవః ।**
**ఓజః సత్త్వం చ సర్వం చ తత్సారం తు నిబోధ మే ॥**

త్వచ, రక్త, మాంస, మేద, అస్థి, మజ్జ, శుక్ర, ఈ ఏడు ధాతువులు ఓజస్సు సత్వము ఈ తొమ్మిది శరీరంలో సారము అనబడును. అవి చెప్పెదను వినుము.

త్వగ్రోగరహితో భోగి ప్రసన్నవ్యఞ్జనచ్ఛవిః ।
సద్యఃక్షతప్రరోహశ్చ త్వక్సారః సుతనూరుహః ॥

**1. త్వక్సార లక్షణములు :-** త్వగ్రోగరహితము, భోగి, శరీరము నిర్మల శరీరకాంతి స్పష్టముగా కన్పించునది వ్రణము త్వరగా మానునది. వాడు త్వక్సార బాలుడనబడును.

2. రక్తసారోఽరుణాభాస . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

రక్తసార బాలుడు: - అరుణా భాసముగా ఉండును.

**సూత్రస్థానము ఇంతే ఉపలబ్ధము.**

# తృతీయం విమాన స్థానమ్

## పృథక్ పూజా హితాశనమ్

తిథినక్షత్రదేవార్చా ఘ్నంత్యవేక్షితజాన్ గదాన్ ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

వేరు వేరు దేవతల యొక్క పూజ హితాశనము మరియు తిథి నక్షత్ర దేవతల అర్చనతో దృష్టిదోషము నశించును.

(ఇతి) కల్యాయజయావష్ఠీవనం విమానమ్ ॥

## శిష్యోపక్రమణీయ విమానాధ్యాయః

అథాతః శిష్యోపక్రమణీయం విమానమధ్యాయం వ్యాఖ్యాస్యామః ।

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

ఇపుడు శిష్యోపక్రమణీయ విమానాధ్యాయం వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**అథః ఖలు గురుః శిష్యమభిగతమ్ విద్యార్థినమ్ శిష్యగుణాన్వితం విధినోపనయేత్ ఉదగయనే పుణ్యాహే నక్షత్రే అశ్వయుజి రోహిణ్యాముత్తరా స్వన్యస్మిన్ వా । పుణ్యే ప్రాగుదక్ప్రవణ దేశే గోమయేనాద్భిశ్చ గోచర్మమాత్రం స్థండిలముపలిప్య, యథోక్తం**

లక్షణోల్లేఖనాగ్ని ప్రణయన పరిసమూహన పరీక్షణ బ్రహ్మ ప్రణీతా స్తరణాజ్యోత్పవనాఘారాజ్యభాగాగ్ని హోమాన్ కృత్వా, ఫాలాశీః సమిధో ఘృతాక్తా జుహోతి- అగ్నయే స్వాహా, సోమాయ స్వాహా, ప్రజాపతయే స్వాహా, కశ్యపాయ స్వాహా, అశ్వభ్యాం స్వాహా, ఇంద్రాయ స్వాహా, ధన్వంతరయే స్వాహా, సరస్వత్యై స్వాహా, పూర్ణభాగాయ స్వాహా, అగ్నయే స్విష్టకృతే స్వాహా ఇతి హుత్వా, బ్రాహ్మణం హవిష్యోదనేన దక్షిణావతా తర్పయిత్వా దేవాంశ్చ బలిభిః, గురవే పూర్ణకుంభం దక్షిణాం దత్వా, ''దధిక్రాణ్వ'' ఇతి ప్రాఙ్ముఖో దధి ప్రాశ్య, ఉపస్పృశ్యాద్భిః, పరిక్రమ్య ప్రదక్షిణం గురోర్బాహుం సంస్పృశ్య బ్రూయాత్ అసావహమ్ పుత్ర ఇతి, పాదౌ సంస్పృశ్య బ్రూయాత్ అసావహం శిష్య ఇతి।

ప్రప్రథమంగా ఆచార్యుడు సమీపముగా వచ్చి విద్య నార్జించ వచ్చిన పూర్వోక్త గుణములు కలిగిన శిష్యుని ఉత్తరాయణ కాలములో ప్రశస్తదినము అశ్విని, రోహిణి, ఉత్తర లేక ఏ నక్షత్రంలో అయిననూ విధిపూర్వకముగా ఉపనయనం చేయవలెను. తరవాత తూర్పు లేక ఉత్తర దిశకు పుణ్య కారకమైన స్థలములో గోమయము నీళ్ళు కలిపి గోచర్మ ప్రమాణంలో ఒక చతురస్రాకారము అలికి యధోక్త లక్షణోల్లే ఖన అగ్ని ప్రణయనము, పరిసమూహనము పరీక్షణము బ్రహ్మ ప్రణీత ఆస్తరణము ఆజ్యోత్పవనము, అఘారాజ్యాహుతి, ఆజ్య భాగాహ్నతి మరియు ఇతరములు అయిన ఆహుతులు సిద్ధము చేసికొని ఘృతయుక్త ఫలాశ సమిధలలో నిమ్న దేవతలకు, ఋషులకు ఆహుతి నివ్వవలెను, శ్లోకము నందు చెప్పినట్లుగా పేరుపేరున ఆహుతి నిచ్చిన తర్వాత దక్షిణ మరియు హవిష్య ఓదనముల ద్వారా బ్రాహ్మణులను, బలిద్వారా దేవతలను తృప్తి పరిచి గురువునకు పూర్ణకుంభంతో ధనమును దక్షిణగా ఇచ్చి దధిక్రాణ్వా మొ॥ మంత్రములను చెప్పి తూర్పు ముఖము చేసి దధిని సేవించవలెను. జలమును స్పృశించి అగ్నిని దక్షిణముగా ఉంచుకొని పరిక్రమణం చేసి గురువు యొక్క హస్త స్పర్శనం చేసి, నేను నీ పుత్రుడను అని చెప్పి గురువు యొక్క పాదములను స్పృశించి నేను నీ శిష్యుడను అని చెప్పవలెను.

అథ శిష్యగుణాః - క్షాంతిర్దాక్ష్యం దాక్షిణ్యమానుకూల్యం శౌచం కులే జన్మ ధర్మ సత్యాహింసాసామకల్యాణజ్ఞానవిజ్ఞానస్థితివినివేశః పాటవం యథోక్త

కారిత్వం బ్రహ్మచర్యమనుత్సేకో లోభేర్ష్యావివర్జనమితి అథోఽన్యథా దోషైః సమర్జ్యః ॥ 4 ॥

**శిష్యుని యొక్క గుణములు**

క్షమ, నిపుణత, చతురత, అనుకూలత, పవిత్రత, ఉత్తమ కులంలో జన్మించినవాడు, ధర్మ, సత్య, అహింస, సామ, కళ్యాణ, జ్ఞానవిజ్ఞానస్థితి ప్రవేశము, పటుత్వము, యథోక్త కారిత్వం, బ్రహ్మచర్యము, గర్వ, అహంకార అభావము లోభ ఈర్ష్య త్యాగము ఈ గుణములకు విపరీతములైన వారిని త్యజించవలెను.

అథ గురుః – ధర్మ జ్ఞాన విజ్ఞానోపోహ ప్రతిపత్తికుశలో గుణసంపన్నః, సౌమ్య దర్శనః శుచిః శిష్యహిత దర్శీ, చోపదేష్టా చ భిషక శాస్త్ర వ్యాఖ్యాన కుశల స్తీర్థా గత జ్ఞానవిజ్ఞానః, కల్యోఽనన్య కర్మాఽవ్యావృత్తః, శిష్య గుణా న్వితశ్చ అతోఽన్యథా దోషైర్వర్జ్యః।

**గురువు యొక్క లక్షణములు:–**

ధర్మ, జ్ఞాన, విజ్ఞాన, ఊహా పోహ, ప్రతి పత్తులలో కుశలుడు, గుణసంపన్నుడు, సౌమ్య దర్శనం కలవాడు, పవిత్రుడు, శిష్యుల హితమును కోరువాడు, ఉపదేశకుడు, చికిత్సాశాస్త్రమును వ్యాఖ్యానించుటలో కుశలుడు. జ్ఞాన విజ్ఞానము కంఠస్థమైనవాడు, మంగళకరుడు, ఇతరకార్యములను చేయనివాడు, పూర్వోక్త శిష్య గుణములు కూడా కలిగినవాడు. తద్విపరీత దోషములతో కూడిన గురువును త్యజించవలెను.

అథ శిష్యానుశాసనం – భోః సౌమ్యేనానుకూలేన ధార్మికేన జితేంద్రియేణాహూతా ధ్యాయినా చ భవితవ్యం, సర్వనివేదినా, సమానదుఃఖేన దేశ కాలజ్ఞేన ధృతిమతా చ భవితవ్యం, లోభ క్రోధ మోహేర్ష్యా ప్రహాసవైరమద్యమాంస స్త్రీభ్యో నివర్తయితవ్యం, గురుశుశ్రూషాఽవశేషేణాధ్యేతవ్యం, న చాననుజ్ఞాతేన న చానభ్యర్చ్య గురుమసమాప్తవిద్యేన వా ప్రచరితవ్యం।

**శిష్యునికి ప్రతి ఉపదేశము :-** వత్సా! నిన్ను సౌమ్యము, అనుకూల ధార్మికత, జితేంద్రియము, అధ్యయనముల కొరకు పిలవబడినావు. సమస్తము నాకు చెప్పువాడవు. సమాన దుఃఖము కలవాడవు. దేశకాల జ్ఞానము కలవాడవు ధృతి

మంతుడవు కావలెను. లోభ, క్రోధ, మోహ, ఈర్ష్య, ప్రహాస, వైరము, మద్యము, మాంసము, స్త్రీలను దూరముగా ఉంచవలెను. గురు సేవ చేస్తూ అధ్యయనము చేయవలెను. గురువాజ్ఞ లేకుండా అభ్యర్థన లేకుండా విద్యను పూర్ణముగా అధ్యయనం చేయక చికిత్సాకార్యమునకు ఉపక్రమించకూడదు.

**అథాధ్యయన విధిః -**

**గురుః, శుచిరుద్ధతహస్తః శుచౌ దేశే తద్వచ్ఛిష్యాయావహితాయాథ శబ్దమోఙ్కారం వా పూర్వ ప్రయుజ్య మహావ్యాహృతీరనూచ్య సావిత్రీం చ త్రిరభ్యస్యాఽధీష్వ భో ఇత్యుక్తే రూపమేకం నిగదేత్, తం చానుపఠేత్, తచ్ఛిష్యో రూపహతం సంస్థాహతం చ కుర్యాత్, గ్రహణ శక్త్యపేక్షః, ఖండన సందర్శనా పూర్వ గ్రహణాని సోఢుం యథోక్త శ్రవణం తస్యాభ్యాసో ధన్యః, ధారణాధ్యాపనేనార్థ తత్వాధిగమనం తు మోక్షాయ। నానధ్యాయేష్వ ధీయీత, న గురు వ్యలీకేషు, న పర్వసు, న సంధ్యాయాం న విద్యదుల్కానభ్రవర్షాఽసూర్యదర్శనేషు, న మహోత్సవే న భుక్తవాన్, నాద్భుతదర్శనే న గోబ్రాహ్మణ గురుపరాత్మ పీడాయాం, న పక్షిణీషు, న్యాప్యస్తకాసు, నాత్యుచ్చనీ చ ప్లుతక్లీబస్వరైః, నా ముఖాద్ గురోః, నాలక్షితం న సందిగ్ధం న చ క్షుత్పిపాసావ్యాధివైమనస్యాది యుక్తోఽభ్యసేత్।**

ప్రప్రథమముగా పవిత్రుడు ఉద్ధత హస్తుడై, పవిత్ర ఆసనమునందు ఆసీనుడై శిష్యునికి ఎదురుగా అథ లేక ఓంకార శబ్దపూర్వకముగా మహా వ్యాహృతులను ( ఓం, భూః స్వాహః ఓం స్వః స్వాహ ఓం భూరుభువః స్వాహ ఇతి) ఉచ్చరించి సావిత్రీ (గాయిత్రీ) మంత్రమును 3 సార్లు అభ్యాసనము చేసి వత్సా పఠింపుము అని చెప్పి మొదట ఏదైనా విషయమును ఉపదేశించి అది ఒక వారము పునఃపఠనము చేయించవలెను. తర్వాత దానిని శిష్యుడు బాగుగా జ్ఞాపకం చేయవలెను. గ్రహణ శక్తి అనుసారము ఖండన సందర్శనా పూర్వకముగా గ్రహించినదానిని యథోక్త శ్రవణము కావించినదానిని అభ్యాసము చేయుట ప్రశస్తము. ఆ అధ్యాపనము ద్వారా విషయతత్వమును తెలుసుకొనుటచే మోక్షప్రాప్తి కలుగును. అనధ్యాయ దినములలో - గురువు రోగపీడితుడైనపుడు, పర్వదినములలో, రెండు సంధ్యాకాలములలో, పిడుగు పడినపుడు, ఉల్కాపాతము కలిగినపుడు, అనభ్రవర్షము కురిసినపుడు సూర్యదర్శనము

కానిరోజు మహోత్సవము నందు భోజనానంతరము, అద్భుత వస్తుదర్శనము తర్వాత, గో, బ్రాహ్మణ, గురు అన్య వ్యక్తులు లేక స్వయముగా వ్యాధిగ్రస్తుడైనపుడు అమావాస్య పూర్ణిమలందు అష్టమినందు అధ్యయనం చేయకూడదు. అధ్యయనం చేయునపుడు అత్యంత ఉచ్చ లేక నీచ లుప్తక్లీబ స్వరములలో ఉచ్చారణ చేయకూడదు.

గురు ముఖమున చదవనిది, అలక్షితమైనది, సందిగ్ధ స్థలమున చదవకూడదు. ఆకలి, దాహము, రోగము, ఉదాసీనతగా ఉన్నపుడు చదవకూడదు.

అధీత్యానుజ్ఞాతః, ప్రచరేచ్ఛుక్లవాసాః సంహతకేశోఽనుద్ధ్రాన్తో, యుగ మాత్రావలోకీ పూర్వాభిభాషీ సుముఖః। న చాతురకులమనాహూతః ప్రవిశేత్, ప్రవిశంశ్చ నిమిత్తాని లక్షయేత్। న చ సర్వతోఽవలోక యే దన్యత్రాతురాత్। నచాతుర కులేశు స్త్రీభిః ప్రేష్యాభిరపి సహోపహాసం గచ్ఛేత్, న చాసా మపూజాపురస్కృతం నామ గృహ్ణీయాత్, మాన్యస్థానేనైవ తు బ్రూయాత్ న చ తాభిః సంవ్యవహార మతిప్రణయం వా కుర్యాత్, న చ భర్తృరవిదితం స్త్రీభ్యః కిఞ్చిదాదద్యాత్, న చాపి దితః ప్రదిశేత్, న చ రహసి స్త్రియా సహ బ్రూయాదాసీత వా, న చైనాం వివృతాం ప్రేక్షేత, విహసేద్వా, ప్రణయన్తీం చోపేక్షేత, న చ ప్రకాశయేత్। న చాతురకుల గుహ్యం బహిః ప్రకాశయేత్, నాతురకుల దోషాన్ ప్రథయేత్। దృష్టారిష్టమపి చాతురం న తత్వం బ్రూయాత్, నిత్యమాశ్వాసయేత్। న మృత్యుపరిగత శరీర మసాధ్య రోగముపకరణం చోపగచ్ఛేత్, నౌషధమక్రమేణో- పదిశేత్, న పరాధీనం కుర్యాత్। న స్వయం కృతకమౌషధం ప్రయుఞ్జీత, శరీరౌషధ వ్యాధివయసాం చావస్థాంతరజ్ఞః స్యాత్। నిత్య సంభృత ధూపాంజనౌషధః స్యాత్। న చాన్య భిషగ్భిర్వి రోధం గచ్ఛేత్। సయుక్తశ్చ తైరౌషధం ప్రకల్పయేత్। ప్రగల్భో నిశ్శఙ్కముపస్థిత పదే విస్పష్టం విచిత్రం మృదూపనయవద్ గ్రాహకమవిరుద్ధం ధర్మ్యం సదా బ్రూయాత్। ప్రజానాం హి స్వస్తికామో భిషగిహ చాముత్ర చ నన్దత ఇతి।

శిక్షా గ్రహణానంతరం గురువు అనుమతిని తీసికొని తెల్లని వస్త్రములు ధరించి తలను దువ్వుకొని భ్రమ రహితమై యుగ మాత్ర దూరమున చూచువాడై

మొదటనే పరామర్శించువాడై, ఉత్తమముగా ఇంపుగా మాట్లాడునాడై చికిత్సాక్షేత్రములో ప్రవేశించవలెను. రోగి ఇంటి యందు పిలవకుండా ప్రవేశించకూడదు. ప్రవేశించునపుడు నిమిత్తములను గమనించవలెను. రోగిని మినహా అన్యవస్తువులను అవలోకించకూడదు. రోగి ఇంట్లో ఉన్న స్త్రీలతో పరిహాసము ఆడకూడదు. వారిచ్చిన బహుకరణములు స్వీకరించకూడదు. తగినట్లు కానే వారితో వ్యవహరించవలెను. వారితో అతి చనువు ప్రేమను చూపకూడదు. భర్తకు తెలియకుండ స్త్రీతో ఏ వస్తువును తీసికోకూడదు. ఆగమన సూచన లేకుండా రోగి ఇంట్లో ప్రవేశించకూడదు. స్త్రీలతో ఏకాంతముగ సంభాషణ, మరియు దగ్గర కూర్చోకూడదు. వారిని నగ్నముగా చూడకూడదు నవ్వకూడదు. ఒక వేళ వారు ప్రేమ చూపినచో ఉపేక్షించి తన భావమును వెలువరచకూడదు. అతుర కుటుంబ రహస్యములను బహిర్గతము చేయకూడదు. అతురకులము నందలి దోషములను పెంచకూడదు. రోగి యందు అరిష్ట లక్షణములు ప్రస్ఫుటమైనప్పటికి రోగికి వాస్తవము చెప్పకూడదు. వారికెప్పుడు అశ్వాసనము ఇవ్వవలెను. మరణాసన్నుడు అసాధ్య రోగి ఉపకరణ రహిత రోగి దగ్గరకు పోకూడదు, ఔషధక్రమంను చెప్పకూడదు. ఇతరుల అధీనములో ఉండకూడదు. స్వయముగా కృత్రిమ ఔషధమును ప్రయోగించకూడదు. శరీరము, ఔషధము, రోగము, వయస్సు, మొ॥ అవస్థల యొక్క జ్ఞానము కలిగి ఉండవలెను. ధూప, అంజన మొ॥ ఔషధములను ఎపుడూ సిద్ధముగా ఉంచుకొనవలెను. ఇతర చికిత్సకులతో విరోధించకూడదు. అవసరమైనపుడు ప్రగల్భ సందేహరహితమై అత్యంత స్పష్టము, విచిత్రము, మృదు, నీతి యుక్తమైన గ్రహించదగిన అవిద్ధమైన ధర్మ యుక్త వచనములను చెప్పవలెను, లోక కళ్యాణము కోరు వైద్యుడు ఇహపరలోకములలో సుఖము నొందును.

**అథాన్యో భిషగభిషరేత్తస్మై క్షమేత, సామ్నా చానునయేత్। పునః పునః కుత్సయన్తం తు విగృహ్యాదితో గ్రంథేనాఽపకిరేత్, న చాస్య వాక్యావకాశం దద్యాత్ బ్రువతోఽపి ప్రోక్తం చ బ్రూయాత్ నైత దేవమితి। పరిహసేత్, అపశబ్దాంశ్చాస్య విగృహ్ణీయాత్, అర్థే కృచ్ఛ్రే చైనమవతారయేత్, న చైనమపశః పరుషయేత్ స్తోత్ర గర్హ్య రేచైవం ఘర్షయేదితి।**

తర్వాత వేరే వైద్యుడు సంభాషించినచో, సహనముతో, శాంతితో చెప్పవలెను. కాని అతడు మాటి మాటికి కుత్సిత వచనములు పలికినచో విగృహ్య సంభాషణ ప్రయోగించవలెను. అనగా గ్రంథమునందలి వేరువేరు వాక్యములను చెప్పవలెను. అతను చెప్పు అవకాశము ఇవ్వకూడదు. ఒకవేళ అతడు అట్లే వాదించినచో అది సరికాదని చెప్పవలెను. పరిహసించ వలెను. అతడి తప్పులను ఎత్తి చూపవలెను. వశం తప్పి అతి కఠోరవచనములు ప్రయోగించకూడదు. స్తుతి గర్భ వాక్యముల చేతనే అతడిని జయించవలెను.

భో భిషక్! ఆయుః కిం కిమాయుర్వేదస్యాయుర్వేదత్వం కిఞ్చాయు రిత్యుచ్యతే కత్యఙ్గశ్చాయుర్వేదః, కథం చాధ్యేయః, కిమర్థం చా ధ్యేయ కిఞ్చాస్యాద్యం తన్త్రం, కశ్చైషాం ధుర్యః, కతమం చ వేదం శ్రయతి, కిం నిత్యోఽనిత్యః, కిమాశ్రయశ్చాయుర్వేదః, కాని చైషాం సులక్షణాని తత్రప్రకృతీనాం, త్రిస్త్రాణాం చవేదానామతీతవర్తమానానాగతానాం కతమాం భిషక్ చికిత్సతి, కిం చాస్యాయుర్వేద-సాధనం కిం పుణ్యోఽపుణ్యః? ఇతి పృష్టో వా ప్రతిబ్రూయాత్- భోః తత్రాయుర్జీవితమిత్యుచ్యతే। 'విద్' జ్ఞానే ధాతుః, 'విద్‌ల్ప' లాభే చ, ఆయురనేన జ్ఞానేన విద్యతే జ్ఞాయతే, విన్దతే లభ్యతే న రిష్యతీత్యాయుర్వేదః కత్యఙ్గశ్చాయుర్వేద ఇతి అష్టాఙ్గః, తస్య కౌమారభృత్యం, కాయచికిత్సా, శల్యాహర్తృకం శాలాక్యం, విషతన్త్రం భూతతన్త్రమగదతన్త్రం రసాయనతంత్రమితి। అత్రాహ అఙ్గాన్యేతాని, శరీరమస్య కతమత్, యదాశ్రయన్త్యఙ్గాని, అఙ్గాని హి శరీరాశ్రయాణి భవన్తి; అత్రాహ తస్య శరీరం ధర్మః, ధర్మాశ్రయం హ్యస్మిన్ కర్మ సిధ్యతీతి। కథం చోత్పన్న ఇతి; ఆహ, అథర్వవేదోపనిషత్సు ప్రాగుత్పన్నః; స్వయంభూర్బ్రహ్మా ప్రజాః సిసృక్షుః, ప్రజానాం పరిపాలనార్థమాయుర్వేదమేవాగ్రేఽసృజత్, సర్వంవిత్, తతో విశ్వాని భూతాని। తతస్తం పుణ్యమాయుర్వేద మనంతమాయుషో వర్ధనమాధార-మాప్యాయనమమృతమశ్విభ్యాం కః ప్రదదౌ, తావింద్రాయ, ఇంద్ర ఋషిభ్య-శ్చతుర్భ్యః కశ్యపవశిష్ఠాత్రిభృగుభ్యః; తే పుత్రేభ్యః శిష్యేభ్యశ్చ, ప్రదదుర్హితార్థం ధర్మార్థకామమోక్షశక్తిపరిపాలనార్థం చేతి, ఏవముత్పన్నః। కథం చాధ్యేయ ఇతి గురోరనువృతేనేతి। కేన చాధ్యేయ ఇతి, బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్రైరాయుర్వేదోఽధ్యేయః। తత్రార్థపరిజ్ఞానార్థం పుణ్యార్థం చాత్మనః

ప్రజానుగ్రహార్థం బ్రాహ్మణైః, ప్రజాసంరక్షణార్థం క్షత్రియైః, వృత్త్యర్థం వైశ్యైః, శుశ్రూషార్థమితరైః ధర్మార్థం చ సర్వైః। సుఖజీవితదానం హి సర్వధర్మస్యాధికం బ్రువతే; తతశ్చ పుణ్య ఏవమాయుర్వేదః। సుఖజీవితదానతుష్టాశ్చ దేహినః కృతజ్ఞాయ సంవిభజన్తి, పురఃస్తువంతి చ; తదస్య ధర్మార్థకామనిర్వర్తకం భవతీతి కిమర్థం చాధ్యేయ ఇత్యత్రోక్తమ్॥ కించాస్యాద్యం తంత్రమితి?

కౌమరభృత్యమష్టానాం తంత్రాణామాద్యముచ్యతే।
ఆయుర్వేదస్య మహతో దేవానామివ హవ్యపః॥

అనేన హి సంవర్ధితమితరే చికిత్సంతి। బాలస్య హ్యాద్యమౌషధమున్యత్, ప్రమాణావమస్య ఉపక్రమోఽన్యే చ విశేషాః॥ కం చ వేదం శ్రయతి? అథర్వవేదమిత్యాహ; తత్ర హి రక్షాబలిహోమశాంతి . . . . . . ప్రతికర్మ-విధానముద్దిష్టం విశేషేణ, తద్వదాయుర్వేదే, తస్మాదథర్వవేదం శ్రయతి! సర్వాన్ వేదానిత్యేకే, పద్యగద్యకథ్యగేయ విద్యాశ్రయాదితి, న చైతదేవమ్, అయుర్వేదమేవా-శ్రయంతే వేదాః। తద్యథా దక్షిణే పాణౌ చతసృణామఙ్గులీనామఙ్గుష్ఠ ఆధిపత్యం కురుతే, న చ నామ తాభిః సహ సమతాం గచ్ఛతి, ఏకస్మింశ్చ పాణౌ భవతి, ఏవమేవాయమృగ్వేదయజుర్వేదసామవేదాథర్వ వేదేభ్యః పఞ్చమో భవత్యాయుర్వేద ఇతి। కిం కారణం? యథా హి వేదేషు సతత బ్రహ్మజ్ఞైస్త్రివర్గసంయుక్తం పురుషనిశ్రేయసం చిన్త్యతే, ఏవమేవాస్మిన్నపి వేదే నిదానోత్పత్తిలిఙ్గారిష్టచికిత్సితైః సతతమేవ హితసుఖకరం త్రివర్గసారభూతం పురుషనిశ్రేయసం చిన్త్యతే; తద్యథా చ వివిధవిజ్ఞానజ్ఞానోపపన్నా భాష్య వచనవిదోఽష్టాఙ్గయా బుద్ధ్యోపపన్నా లంఘన ప్లవనస్థానాసనగమనాగమన సమర్థా అపి చ నామ మనుష్యా అదేశ జ్ఞానమన్తో నిత్యమేవ దేశఘ్నం దైశికమన్వయురేవమేవ ఖలు వేదనాసు శిక్షా కల్పసూత్రనిక్త వృత్తచ్ఛందో య్యజ్ఞసంస్తరజ్ఞానసముచ్చయ విశేషజ్ఞా ఆయుర్వేదమేవానుధావన్తి, తస్మాద్ బ్రూమః ఋగ్వేదయజుర్వేదసామవేదాథర్వవేదేభ్యః పంచమోఽయమాయుర్వేదః॥ యతశ్చ వ్యాధితస్యారోగ్యమరోగస్య చ శేషః క్రియా ధర్మార్థకామమోక్షేషు, నిర్వర్తన్తే। కిం నిత్యోఽనిత్య ఇతి, కుతః? ఆర్షమనుప్రామాణ్యాదవినాశత్వాత్ సాధ్యాసిద్ధదేశకాల-సామాన్యాదితి। కిమాశ్రయ ఇతి, వాతపిత్తకఫాశ్రయః॥ తే చ ద్వే ద్వే దేవతే శ్రితాః మారుతమాకాశ చ వాతః శ్రితః; అగ్నిమాదిత్యం చ పిత్తం, సోమం వరుణం చ

**కఫః, తాస్తేషాం దేవతాః । ధర్మార్థకామానిత్యేకే, సత్త్వరజస్తమాంసీత్యేకే, సాధ్యయాప్యాసాధ్యత్వమిత్యేకే ॥ కాని చైషాం స్వలక్షణాని తత్రప్రకృతీనామిత్య-త్రోచ్యతే । తత్ర శ్లేష్మా స్నిగ్ధం**

వివాదమునకు మొదలు ఎదుటి వైద్యున్ని ఈ క్రింది ప్రశ్నలు అడుగవలెను. ఓ వైద్యుడా! ఆయువు అనగా నేమి? ఆయుర్వేదము యొక్క అయుర్వేదత్వం ఏమి? దీనిని ఏ విధముగా ఎందుకొరకు అధ్యయనము చేయవలెను? ఇందులో అతి శ్రేష్ఠమైన తంత్రము ఏది? ఇంతులో అగ్రణి ఏది? ఈ ఆయుర్వేదము ఏ వేదమును ఆశ్రయించి ఉన్నది? ఇది నిత్యమా? అనిత్యమా? ఆయుర్వేదము యొక్క ఆశ్రయము ఏది? దాని ప్రకృతి దాని లక్షణములు ఏవి? భూత, వర్తమాన, భవిష్యత్ వేదనలలో వైద్యుడు దేనిని చికిత్స చేయువలెను? ఆయుర్వేద సాధనము ఏది? ఇది పుణ్య కారకమా? అపుణ్యకారకమా? మొదలగునవి ఈ ప్రశ్నలు అడిగినచో ఈ క్రింది జవాబులు చెప్పవలెను. ఓ వైద్యుడా! జీవితమును ఆయువందురు. ఆయుర్వేదము ఆయుశబ్దము తో ''విద్ జ్ఞానే' లేక విత్ృలాభేచ ధాతువు నుండు ఏర్పడినది. దీని అర్థము దేని ద్వారా నైతే ఆయువు జ్ఞానము ప్రాప్తించునో లేక ఆయువు ప్రాప్తినొందునో దాని నాశనము కాదో దానిని ఆయుర్వేదము అందురు.

**ఆయుర్వేదము యొక్క అంగములు 8**

కౌమారభృత్య, కాయచికిత్స, శల్యహరణము, శాలాక్యము, విషతంత్రము, భూతతంత్రము, అగదతంత్రము, రసాయన తంత్రము. ఇవి అంగములైన చో వీటి శరీరము ఏది? అను ప్రశ్న ఉత్పన్నం అగును ఎందుకనగా ఈ అంగములు ఏ శరీరము నాశ్రయించి ఉండునో ధర్మము దీని శరీరము ధర్మము నాశ్రయించి దీని క్రియలు సిద్ధించును. ఆయుర్వేదము ఎలా ఉత్పన్నం అయినది అను ప్రశ్నకు సమాధానముగా ఇది మొదలు అథర్వణవేదములో ఉత్పన్నం అయినది. సమస్తము తెలిసిన స్వయంభు బ్రహ్మ లోకులను సృష్టించుటకు వారి రక్షణార్థము మొదలు ఆయుర్వేదమును రచించినాడు తర్వాత సర్వ ప్రాణ కోటిని

సృష్టించెను. తర్వాత బ్రహ్మ పుణ్యకారకము, అనంతమైన ఆయువును వృద్ధి పొందించు ఆయువు యొక్క అధారమైనది తృప్తించొందించునది అమృత రూపమైన ఆయుర్వేదమును అశ్వనీ కుమారులకు ఉపదేశించెను. వారు ఇంద్రునకు ఇంద్రుడు కశ్యపవశిష్ట అత్రి । భృగుబుషులకు వారు హితము కొరకు ధర్మార్థ కామ మోక్షములు శక్తి రక్షించుటకు వారి పుత్రులకు, శిష్యులకు ఉపదేశించిరి. ఈ విధముగా ఆయుర్వేదము విస్తరించినది. దీని అధ్యయనము ఎలా చేయవలెను అను దానికి సమాధానము గురు ఆజ్ఞను పొందవలెను. ఎవరు దీనిని అధ్యయనము చేయవలెను అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులు అధ్యయనము చేయవలెను. బ్రాహ్మణుల ద్వారా దీని అధ్యయనము విషయజ్ఞానము పుణ్యము లోకకళ్యాణార్థము చేయవలెను. క్షత్రియుల ద్వారా లోకసంరక్షణార్థం చేయవలెను. వైశ్యుల ద్వారా వృత్తి కొరకు, శూద్రుల ద్వారా సేవ కొరకు అధ్యయనము చేయవలెను. సుఖము, జీవన దానము అన్ని ధర్మముల కన్న శ్రేష్ఠమైనది. కావున ఆయుర్వేదము పుణ్యము. సుఖము జీవనదానముచే సంతుష్టులైన వారు కృతజ్ఞులగుదురు మరియు స్తుతింతురు. ఈ విధముగా ధర్మార్థ కామములు నివృత్తి అగును. దీని ఆద్య తంత్రము ఏదనగా ఏ విధముగా దేవతలలో అగ్ని శ్రేష్ఠమైనట్లే ఈ అష్టాంగ ఆయుర్వేదములో కౌమారభృత్యము శ్రేష్ఠమైనది. ఈ కౌమార భృత్యము ద్వారానే వృద్ధి చెందిన అన్యులు చికిత్స చేయుదురు. సాధారణ వ్యక్తిని అపేక్షించి బాలురకు ఔషధము హృద్యముగా ఉండవలెను. ఔషధ ప్రమాణము కూడా వేరుగా ఉండును. చికిత్సకూడా వేరుగా ఉండును. మరెన్నో భేదములు ఉండును. ఆయుర్వేదము యొక్క ఆశ్రితము ఏదనగా అథర్వణ వేదము. అథర్వణవేదములో విశేషముగా రక్షిబలి, హోమ శాంతి మొ॥ వాటి ద్వారా చికిత్సా విధానము చెప్పబడినది. అదే విధముగా ఆయుర్వేదములో కూడా రక్ష, బలి హోమ, శాంతి మొ॥ చెప్పబడినవి. కావున ఆయుర్వేదము అథర్వణవేదమును ఆశ్రయించుకుని ఆయుర్వేదమునకు ఆధారముగా ఉన్నది. కొందరి ఆచార్యుల మతము ఆయుర్వేదములో పద్య, గద్య, కథ, గేయ, మొ॥ ఉండుట వలన ఆయుర్వేదమే 4 వేదములకు ఆధారమైనది అని చెప్పెదరు. కాని ఇది సరిఅయినది కాదు. వేదములు ఆయుర్వేదము యొక్క ఆశ్రితములు ఉదా:

ఏ విధముగా కుడి చేతియందు నాలుగు వేళ్ళపై బొటనవేలు అధిపతియో మరియు ఆ నాలుగు వేళ్ళకు సమానముగా ఉండదు. అనగా ఈ వేళ్ళకంటే దానికి విశేషప్రాధాన్యము ఉన్నది. ఆయుర్వేదము కూడా ఋక్, యజు, సామ, అథర్వణ వేదముల కంటే వేరయినది పంచమవేదమని చెప్పబడును. ఎందుకనగా ఏ విధముగా వేదములలో బ్రహ్మజ్ఞఋషుల ద్వారా త్రివర్గ యుక్త పురుషమోక్షము చర్చించబడినదో అదే విధముగా ఆయుర్వేదములో కూడా నిదానము, రోగోత్పత్తి, లక్షణ, అరిష్ట మరియు చికిత్సల ద్వారా హితకారి సుఖకారకమైన త్రివర్గ సారభూతమైన పురుష మోక్షము చర్చించ బడినది. ఏ విధముగా జ్ఞాన విజ్ఞాన వంతులు భాష్య వచనాది పండితులు అష్టాంగబుద్ధి కలవారు, లంఘన ప్లవన స్థాన ఆసన గమన ఆగమనాది క్రియలలో సమర్థులై ఉండి కూడా మనుష్య దోషజ్ఞానము లేక పోవుటచే అస్థలములో నివసించు మనుష్యుని దగ్గరకే బోవుదురో అదే విధముగా శిక్ష, కల్ప, సూత్ర, నిరుక్త, వృత్త, చంద, యజ్ఞ సంస్తర జ్ఞాన రాశి విశేషజ్ఞులు కూడా వేదన కలిగినపుడు ఆయుర్వేదమును ఆశ్రయింతురు. కావున ఈ 4 వేదముల కంటే వేరయినది పంచమ వేదమని చెప్పబడినది. ఎందుకనగా రోగికి స్వస్థుడని మిగిలిన క్రియలు ధర్మార్థకామ మోక్షములలో నివృత్తి అగును. అనగా రోగికి స్వస్థునికి ధర్మార్థకామ మోక్షములే అంతిమ ధ్యేయము. ఆయుర్వేదము నిత్యమా, అనిత్యమా? అనగా అర్షవచన ప్రమాణములతో అవినాశనము అగుటచే సాధ్య సిద్ధి వాది యొక్క అభిమతము యొక్క అనిత్యత్వ రూపసిద్ధి మరియు దేశకాల మర్యాదచే ఆయుర్వేదము నిత్యము. ఆయుర్వేదము యొక్క ఆశ్రయము ఏమనగా వాత, పిత్త, కఫములు. వాతపిత్తకఫములు ఇద్దరు ఇద్దరు దేవతలను ఆశ్రయించి ఉండును. వాతము - మారుతము, ఆకాశము

పిత్తము- అగ్ని - ఆధిత్య దేవత

కఫము - సోమ- వరుణ దేవత

కొందరు ఆయుర్వేదమునకు ఆధారము ధర్మము, మరియు కామము అని చెపుదురు. మరి కొందరు సత్వరజస్తమో గుణములు ఆధారమని చెప్పుదురు. మరి కొందరు సాధ్య, యాప్య, అసాధ్యములు అని చెప్పుదురు. ఈ ప్రాకృతమైన వాతపిత్తకఫ స్వలక్షణములు ఏమనగా శ్లేష్మము స్నిగ్ధము.

(విమానస్థానస్యైతావానేవ భాగ ఉపలబ్ధః)

# చతుర్థం శారీర స్థానమ్

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

.. .. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . తస్మాత్ పఞ్చైవ ఖలు ఋతవోపి, తదనుపపత్తే ర్నాస్తి షట్ త్వమితి, అత్రోచ్యతే రసార్థమేషాం షట్త్వం రసవిమానే ప్రోక్తం।

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

కావున ఋతువులు కూడా ఐదే. దాని ఉపపత్తి లేని కారణమున ఆరవ ఋతువు ఉండదు. రసప్రయోజనార్థము ఋతువులు ఆరు ఉండును. ఇది రసవిమానం నందు వర్ణించబడినది.

స కః కలాసమూహం కాలం ద్వివిధమకల్పయత్। శుభం చాశుభం చ, తౌ తుల్యప్రమాణౌ భూతవర్తమానానాగతవిభాగాత్। తత్ర శుభ ఉత్సర్పిణీ, అశుభోఽవసర్పిణీ, తే పునరుభే, త్రివిధే, యుగభేదేన ఆది యుగం దేవయుగం కృతయుగ మిత్యుత్సర్పిణీ, త్రేతా ద్వాపర కలియుగాన్య వసర్పిణీ, తయోరానన్త్యాత్ పరిమాణం నోచ్యతే। తత్రాదియుగ దేవయుగేఽచిన్త్య ప్రమాణోద్భవే కర్మ భోజన పాన గతి వీర్యాయుషి అనిర్దేశ్యే। కృతయుగే తు నారాయణం నామ దేహినాం సంహననం శరీరముత్పద్యతే, తస్మాత్తదాహుః – తస్య ఘనం నిష్కపాలం శిరః, అస్థీని చ సత్వా స్పదాన్యాకృతయో వజ్రగరీయస్యః, హృది చాస్య మహాసిరా దశైవ, త్వగస్య శిరశ్చాభేద్యమచ్ఛేద్యం, సర్వతోఽస్య శుక్రం, యోజనం చాస్యోత్సేధః, సప్తరాత్రం చాస్య గర్భవాసః, సద్యోజాతస్య చాస్య సర్వ కర్మాణి శక్యాణి భవన్తి, న

చైనం క్షుత్పిపాసా(శమగ్లానిశోక భయేర్ష్యాఽధర్మ చింతాధివ్యాధి జరా బాధన్తే, న చ స్తన్య వృత్తి ర్భవతి, ధర్మ తపోజ్ఞాన విజ్ఞాన స్థితి యుక్తిశ్చాతి భవతి । తస్య పలితోపమార్ధమాయురుత్కృష్ట మాహురితి । అథ త్రేతాయామర్ధనారాయణం నామ దేహినాం సంహననం శరీరముత్పద్యతే। తస్యైకాస్థిప్రాయం శరీరమాంకుచన ప్రసారణ వర్జ్యం, గర్భవాసోఽస్యాష్టమాసికః, స్తన్యజీవికా చ, ద్వే శిరస్కపాలే, పార్శ్వ యోరేకైకః సంధిః ఉరుచ, త్ర్యష్టి పృష్ఠం కోష్ఠస్య సిరావింశతిః, శుక్రం చ, పలితోపమ-చతుర్భాగమాయురుత్కృష్టం పూర్వాద్ధార్ధగుణావ సర్పణమితి । అథ ద్వాపరే కైశిక సంహననం శరీరముత్పద్యతే కేశమాత్రాణుసుషిరాస్థి, అతిశ్లిష్ట సంధి, మహాహస్తి బలః, సిరానువేష్టితగాత్రః. గాత్ర సంధిషు చాస్య శుక్రం, పలితోపమాష్ట భాగమా-యురుత్కృష్టం పూర్వచార్ధ గుణావసర్పణమితి। అథః కలియుగే ప్రజ్ఞప్తి పిశితం సంహననం శరీరముత్పద్యతే । తస్యషష్టిశ్చ త్రీణి చాస్థి శతాని భృషసుషిరాణి మజ్జపూర్ణాణి నలవదాసన్నవధాని చత్వారి మాంసపేశిశతాని సప్తసిరా శతాని హృదయ మూలాని, నవస్నాయు శతాని మస్తులుంగ మూలాని, ద్వేధమనీశతే, తాలుమూలే, సప్తోత్తరం మర్మశతం, త్రీణి మహామర్మాణి, దశప్రాణాయతనాని, పఞ్చ-హృదయాని, త్రీణి సంధిశతాన్యేకాశీతాని, చతుర్దశ కండరాః, కూర్చా ద్విచత్వారింశత్, షట్ త్వచః సప్త ధాతవః, స్రోతాంసి ద్వివిధాని, జాతస్య పృథగ్దన్త జన్మ, దశమాసం గర్భవాసః సంవత్సరాదూర్ధ్వం ప్రతితిష్ఠతి, వాచం చ విసృజతి, తస్య వర్షశతమాయురుత్కృష్టం, సుఖదుఃఖాది వ్యాధి జరామృత్యు పరిగతః, సర్వగాత్రః, క్షుత్పిపాసాగౌరవ శ్రమశైథిల్యచిత్తేర్ష్యారోషానృతలౌల్య పరిక్లేశ మోహవియోగ ప్రాయః, సంసార గోచరః, ఆబాధ బహుల ఇతి ద్వేద్వే యుగే సత్వరజస్తమోన్వయే విద్ధి ఇతి పురుషస్య సృష్టికారణముక్తమ్ ।

బ్రహ్మ కలల సమూహమైన కాలమును శుభము, అశుభము, అని రెండుగా విభజించినాడు. ఈ శుభాశుభకాలములు భూత, వర్తమాన, భవిష్యత్ భేదములతో సమాన పరిమాణముగా ఉండును. శుభ కాలమును ఉత్సర్పిణి అశుభకాలమును అవసర్పిణి అందురు. ఈ రెండు యుగభేదముతో తిరిగి మూడు విధములు. ఉత్సర్పిణి ఆది యుగము దేవయుగము కృతయుగము అని మూడు విధములు. అవసర్పిణి త్రేతా, ద్వాపర, కలియుగము అని మూడు విధములు.

యుగములు అనంతము కావున వీటి పరిమాణము చెప్పబడలేదు. ఆది యుగము దేవయుగముల పరిమాణము అచింత్యము కావున వీటి కర్మ భోజనము పానము, గతి, వీర్యము, ఆయువు వీటిని నిర్ణయించుట అసంభవము. కృతయుగములో మనుష్యులకు నారాయణుడు అను పేర శారీరక సంహననము కలుగును. కావున అవే లక్షణములు ఉండును. శిరస్సు ఘనముగా కపాలరహితముగా ఉండును. అస్థులు సత్వయుక్తమై ఉండును. ఆకృతి వజ్రసమానమై శ్రేష్ఠముగా ఉండును. హృదయము నందు దశమహాసిరలు ఉండును. త్వచ మరియు శిరస్సు అభేద్యమై ఉండును. సమస్త శరీరము నందు శుక్రము ఉండును. ఒక యోజన విశాలమై ఉండును. ఏడు రాత్రులు గర్భం నందు నివసింతురు. పుట్టిన వెంటనే అన్ని కర్మలు చేయుదురు. వీరిని ఆకలి, దప్పి, శ్రమ, గ్లాని, శోక, భయ, ఈర్ష్య, అధర్మ, చింత మొ॥ మానసిక, శారీరక వ్యాధులు, వృద్ధత్వం బాధించవు. వీరిలో స్తన్యవృత్తి ఉండదు. ధర్మము, తపస్సు, జ్ఞానము, విజ్ఞానము, స్థితి, యుక్తి అధికముగా ఉండును. వీరి ఉత్కృష్ట ఆయువు పలితోపమార్థము త్రేతాయుగములో మనుష్యులు అర్ధనారాయణ శారీరక సంహననము కలిగి ఉందురు. వీరి శరీరము అస్థియుక్తమై ఆకుంచన, ప్రసారణ రహితమై ఉండును. ఎనిమిది మాసములు గర్భములో ఉందురు. స్తన్యవృత్తి ఉండును వీరి శిరస్సులో 2 కపాలములు ఉండును. పార్శ్వము ఉరస్సులు ఒక్కొక్క సంధి ఉండును. పృష్ఠము నందు మూడు అస్థులు ఉండును. కోష్ఠములో 20 సిరలు ఉండును. శుక్రము కూడా ఉండును. వీరి ఉత్కృష్ట ఆయువు పలితోపములో 4వ భాగము. కృత యుగముతో పోల్చినపుడు వారిలో సగము గుణములు క్షీణించును. తర్వాత ద్వాపరములో కైశిక సంహనన శరీరము ఉత్పన్నం అగును. వీరిలో అస్థులు కేశములవలె సన్నగా సుషిరత్వం కలిగి ఉండును. సంధులు అతిశ్లిష్టమై ఉండును. ఏనుగు సమాన బలము కలిగి ఉందురు. సమస్తశరీరము సిరలతో వ్యాప్తి చెంది ఉండును. శరీర సంధులలో శుక్రము ఉండును. వీరి ఉత్కృష్టాయువు పలితోపములో 8వ భాగము.

కలియుగములో ప్రజ్ఞప్తి పిశిత సంహననము కలిగి ఉండును. వీరిలో సుషిర మజ్జయుక్తమైన నళికలవలె భంగురమై మూడువందల అరవై అస్థులు

ఉండును. 400 మాంసపేశీలు, 700 సిరలు, వాటి మూలము హృదయము. మస్తిష్క-మూలము నందు 900 స్నాయువులు తాలుమూలము నుండి 200 ధమనులు, 107 మర్మలు, 3 మహామర్మలు, 10 ప్రాణాయతనములు, 5 హృదయములు, 381 సంధులు, 14 కండరములు, 42 కూర్చలు, 16 త్వచలు, 7 ధాతువులుండును. స్రోతస్సులు 2 విధములుగా ఉండును. జన్మించిన తర్వాత దంతములు ఉత్పన్నం అగును. అవి పది నెలలువరకు గర్భములో ఉండును. ఒక సంవత్సరము తర్వాత నిలబడును. మరియు మాట్లాడును. వీరి ఉత్కృష్టాయువు వందసంవత్సరములు. సుఖదుఃఖములు శారీరక మానసిక వ్యాధులు వృద్ధావస్థమృత్యువు కలిగి ఉందురు. వీరి శరీరము సంపూర్ణముగా ఉండును. వీరిలో ఆకలి, దప్పి, గురుత్వం, శ్రమ, శిథిలత, ఈర్ష్య, రోషము, అసత్యము, లోలత్వం, దుఃఖము, మోసము, వియోగము ఉండును. వీరికి ప్రపంచంలోని అన్ని కర్మలు చేయవలిసి ఉండును. ఇవి రెండు రెండు యుగములు సత్వ, రజస్, తమోయుక్తములై ఉండును. ఇవి పురుషోత్పత్తికి కారణములుగా చెప్పబడును.

సముదయకారణం తు బ్రూమః- అవ్యక్తాన్ మహాన్, మహతోఽహఙ్కారః అహఙ్కారాత్ ఖాదీని, తా అష్టౌ భూతప్రకృతయః, చక్షుః శ్రోత్రం ఘ్రాణం రసనం స్పర్శనమితి పఞ్చేంద్రియాణి, తాన్యేవ బుద్ధీంద్రియాణి; హస్తౌ పాదౌ, జిహ్వా, గుదోపస్థ ఇతి పఞ్చ కర్మేంద్రియాణి; శబ్దస్పర్శరూపరసగంధాః పఞ్చేంద్రియార్థాః; అతీంద్రియం తు మనః, ఇత్యేతే షోడశ వికారాః మహదాది సర్వం క్షేత్రమవ్యక్తమాచక్షతే, క్షేత్రజ్ఞం తు శాశ్వత మచిన్త్యమాత్మానమ్ । అస్య లిఙ్గానిచేతనాహఙ్కార ప్రాణాపానోన్మేషనిమేషసుఖదుఃఖేచ్ఛాద్వేష, స్మృతిధృతి బుద్ధయః; తదభావే మృతాఖ్యా । శరీరేంద్రియాత్మసత్త్వసముదయం పురుష మాచక్షతే ఆత్మానమేకే। జ్ఞానస్యాభావో భావశ్చ మనసో లక్షణం; తస్యైకత్వ మణుత్వం చ ద్వౌ గుణౌ, ప్రయత్నజ్ఞానాయౌగపద్యాదేకం, పృథక్ (న)। సమనస్కమింద్రియ-మర్థగ్రహణసమర్థం భవతి । ఖం వాయుస్తేజ ఆపః పృథివీతి పఞ్చ మహాభూతాని శరీరహేతురుచ్యతే । శబ్దాదయస్తేషాం గుణాః । గుణ- వృద్ధ్యాఽవస్థితాని మహాభూతాని దిగాత్మ మనః కాలశ్చ ద్రవ్యాణి । ద్రవ్యాశ్రయా గుణాః ।

**ఖస్యాప్రతిషేధో లిఙ్గం, వాయోశ్చలనం, తేజస ఔష్ణ్యమ్, అపాం ద్రవత్వం, పృథివ్యాః స్థైర్యమ్। మనఃషష్ఠానామింద్రియాణాం త్రీణి త్రీణి విప్రకృష్టసన్నికృష్ట వృత్తీని। మనశ్చక్షుః శ్రోత్రమితి విప్రకృష్టవృత్తీని, ఘ్రాణం రసనం త్వగితి సన్నికృష్ట వృత్తీని। తత్పూర్వం స్పర్శన లక్షణమాహుః; తద్యథా-పురుషః సర్వతోగవాక్షం ప్రాసాదమధిరూఢస్తాంస్తానర్థాన్ గవాక్షైరాలోచయత్యేవమయమాత్మా శరీరస్థ ఇంద్రియైరనుపహతైర్మనః ప ం . . . . . .**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

సృష్టి ఉత్పత్తి యొక్క సముదాయి కారణములను చెప్పబడును. అవ్యక్తం నుండి మహత్తత్వం ఉత్పన్నం అగును. మహత్తత్వం నుండి అహంకారము. అహంకారం నుండి ఆకాశాది పంచసూక్ష్మభూతములు ఉత్పన్నం అగును. ఇవి 8 భూతప్రకృతులు అనబడును. చక్షుశ్రోత్ర ఘ్రాణ, రసనం, త్వచ ఈ ఐదును పంచేంద్రియములు జ్ఞానేంద్రియములు అనబడును. హస్త, పాదములు, జిహ్వా, గుద, ఉపస్థ ఇవి పంచకర్మేంద్రియములు. శబ్దస్పర్శ రూప, రసగంధములు ఏడు ఇంద్రియముల యొక్క విషయములు మరియు అతీంద్రియమను మనస్సు ఇవి 16 వికారములు. మహదాది సంపూర్ణ అవ్యక్తములను క్షేత్రము అందురు. శాశ్వతము అచింత్యమైన ఆత్మను క్షేత్రజ్ఞుడు అందురు.

**ఆత్మ లక్షణములు** :- చేతన, అహంకారం, ప్రాణ, అపాన, ఉన్మేష నిమేష, సుఖ, దుఃఖ, ఇచ్ఛ, ద్వేష, స్మృతి, ధృతి, బుద్ధి, మొ॥. వి. ఈ లక్షణముల యొక్క అభావము వలన వ్యక్తి మృత్యుడనబడును. శరీరము, ఇంద్రియములు, ఆత్మ సత్వము యొక్క సముదాయమును పురుషుడు అని చెప్పబడును. కొందరు ఆత్మనే పురుషుడందురు. జ్ఞానము యొక్క యుగపత్ భావ అభావములు మనసు యొక్క లక్షణములు. దీనికి ఏకత్వ, అణుత్వం అనునవి రెండు గుణములు. ప్రయత్నము, కార్యము రెండు ఒకేసారి కలుగకపోవుట వలన మనస్సు ఒకటి. మనసు సహాయంతోనే ఇంద్రియములు అర్థగ్రహణ సామర్థ్యము కలిగి ఉండును. అనగా మనస్సు విషయముతో కలవనిచో ఇంద్రియములు ఆవిషయమును గ్రహించలేవు. ఆకాశము, వాయు, అగ్ని, పృథ్వీ, జలము ఈ పంచ

మహాభూతములు శరీరోత్పత్తికి కారణాలు అని చెప్పబడును. శబ్దస్పర్శరూపరస గంధములు మహాభూతముల యొక్క గుణములు. శబ్దస్పర్శాది గుణములు క్రమముగా బుద్ధిద్వారా విద్యమానమైన పంచమహాభూతములు దిశలు ఆత్మ మనసు కాలము ఈ తొమ్మిది ద్రవ్యములు అనబడును. గుణము ద్రవ్యము యొక్క ఆశ్రితమై ఉండును. ఆకాశము యొక్క గుణము అప్రతిషేధము, వాయు లక్షణము గతి, అగ్నికి ఉష్ణత, జలమునకు ద్రవత్వం, పృథివికి స్థిరత్వము గుణములుగా చెప్పబడినవి. మనసుతో కూడిన ఇంద్రియములు మూడు విప్ర కృష్ట, మూడు సన్నికృష్ట కార్యములకై నియమించబడినవి. ఇందులో మనసు, చక్షు, శ్రోత్ర, విప్రకృష్టము ఘ్రాణ, రసన, త్వచ సన్నికృష్టములు, వీటి అన్నిటికి స్పర్శనము లక్షణముగా చెప్పబడినది. ఉదాహరణకు ఏవిధముగా మనిషి 4 దిక్కులు గవాక్షములు కలిగిన భవనం నందు కూర్చొని గవాక్షముల ద్వారా వేరు వేరు విషయములు గ్రహించునో అదే విధముగా శరీరం నందున్న ఆత్మ ఇంద్రియ మనసుల ద్వారా వివిధ విషయములు గ్రహించును.

# అసమానగోత్రీయశారీరాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

ప్రాణస్తు బీజధాతుం హి విభజత్యస్థిసంఖ్యయా ।
ప్రవిష్టమాత్రం బీజం హి రక్తేన పరివేష్ట్యతే ॥

శుక్రాదస్థ్యస్థితో మాంసముభాభ్యాం స్నాయవః స్మృతాః ।
సర్వేంద్రియాణి గర్భస్య సర్వాంగావయవాస్తథా ॥

ప్రాణ బీజ ధాతువు అస్థి సంస్థానంను అనుసరించి విభక్తం అగును. శరీరంలో ప్రవేశింపబడిన బీజము రక్తముచే పరివేష్టితము అగును. శుక్రంచే గర్భస్థ బాలుని యొక్క అస్థిమాంసము ఏర్పడును. అస్థిమాంసముల ద్వారా స్నాయు నిర్మాణము జరుగును. ఈ గర్భావస్థలో ప్రథమ రెండు మాసముల అంతరిక వృద్ధి వర్ణించబడినది.

తృతీయే మాసి యుగపన్నిర్వర్తంతే యథాక్రమమ్ ।
ప్రస్పందతే చేతయసి వేదనాశ్చావబుధ్యతే ॥

మూడవ మాసంలో గర్భంయొక్క అన్ని ఇంద్రియములు, అవయవములు వ్యక్తమగును. గర్భస్పందనం ప్రారంభం అగును. చేతన, వేదన, అనుభూతమగును. ఈ మాసంలో ఇంద్రియములు అత్యంత సూక్ష్మముగా ఉండును. మనసుకు సుఖదుఃఖ జ్ఞానములు కలుగుచుండును.

**సూక్ష్మప్రవ్యక్త కరుణస్తృతీయే తు మనోఽధికః ।**
**చతుర్థే స్థిరతాం యాతి గర్భః కుక్షౌ నిరామయః ॥**

నాల్గవ మాసంలో గర్భాశయంలో గర్భం స్థిరత్వం పొందును. ఉపద్రవ రహితమై ఉండును. గర్భిణీ శరీరం కూడా అధికముగా గురుత్వం పొందును.

**గురుగాత్రత్వమధికం గర్భిణ్యాస్తత్ర జాయతే ।**
**మాంసశోణిత వృద్ధిస్తు పఞ్చమే మాసి జీవక ! ॥**

ఓ జీవక ! ఐదవ మాసంలో గర్భమునకు మాంసము రక్తం అధికముగా వృద్ధి నొందును.

**గర్భిణీ పంచమే మాసి తస్మాత్ కార్శ్యేన యుజ్యతే ।**
**బలవర్ణౌజసాం వృద్ధిః షష్ఠే మాతుః శ్రమోఽధికః ॥**

కావున గర్భిణి ఈ సమయంలో అత్యంత దుర్బలంగా ఉండును. ఆరవ మాసంలో గర్భంలో బల వర్ణ ఓజస్సులు వృద్ధి నొందును. కావున తల్లికి అధిక శ్రమ కలుగును.

**సర్వ ధాత్వంగసంపూర్ణో వాతపిత్తకఫాన్వితః ।**
**సప్తమే మాసి తస్మాచ్చ నిత్యక్లాంతాఽత్ర గర్భిణీ ॥**

ఏడవ నెలలో గర్భము అన్ని ధాతువులు అంగములతో పూర్ణంగా ఉండును. వాత పిత్త కఫములగూడా ఉత్పన్నం అగును. కావున ఈ మాసంలో గర్భిణికి ఎల్లపుడు క్లాంతి కలుగును.

**అష్టమే గర్భిణీగర్భావాదదాతే పరస్పరమ్ ।**
**ఓజో రసవహైర్యుక్తైః పూర్ణత్వాచ్చలయత్యపి ॥**
**తస్మాత్ తత్ర ముహుర్గ్లానా ముహుర్ హృష్టా చ గర్భిణీ ।**
**అత్యయం చాప్నుతే తస్మాన్నమాసో గణ్యతేఽష్టమః ॥**

ఎనిమిదవ మాసంలో గర్భము పూర్ణమగుటచే గర్భిణీ మరియు గర్భము రసవహనాడుల ద్వారా ఓజస్సు పరస్పరము ఆదాన ప్రదానము జరుగును. ఓజస్సు అటు ఇటు సంచరించుట వలన గర్భమునకు అపాయము సంభవించును. ఈ

మాసములో గర్భిణీ ఒకపుడు ప్రసన్నంగాను మరొకపుడు గ్లాని కలిగి ఉండును. కావున ఈ ఎనిమిదవ మాసము ప్రసవమునకు అనుచితకాలము.

**నవమాదిషు మాసేషు జన్మ చాస్య యథాక్రమమ్ ।**
**పూర్వ దేహకృతం కర్మ గర్భావాససుఖాసుఖమ్ ॥**
**జాతః స్మరతి తావచ్చ యావన్నోపైతి జీవికామ్ ।**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

తొమ్మిదవ మాసానంతరం గర్భం జన్మించును. పూర్వ జన్మములో చేసిన కర్మ గర్భావస్థములో సుఖదుఃఖములను పొందిన వ్యక్తికి అప్పటి వరకు జ్ఞాపకం ఉండును. జన్మించిన వెంటనే పూర్వజన్మ కృతములు మరిచిపోయి కొత్త జీవనం ప్రారంభించును అని భగవాన్ కశ్యపుడు చెప్పెను. ఇది అసమాన గోత్రీయ శారీరము.

(ఇతి) శరీరే అసమానం గోత్రీయం నామ (శరీరమ్)

# గర్భావక్రాంతి శారీరాధ్యాయః

**అథాతో గర్భావక్రాంతిం శారీరం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు గర్భావక్రాంతి శారీరమును వర్ణించెదను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**జీవస్తు ఖలు భో సర్వగతత్వాదీశ్వరగుణసమన్వితః పూర్వశరీరాచ్చావ క్రామతి పరశరీరం చోపక్రామతి యుగపత్, న కదాచిదపి బీజశోణిత వాయ్వాకాశాది మనోబుద్ధిభిర్వియుక్తపూర్వః, సర్వగతత్వాచ్చ న కస్యాంచిద్యోనా నోపపద్యతే స్వకర్మ ఫలానుభవాదితి ॥ 3 ॥**

హే వత్స ! జీవుడు సర్వగతుడగుటచే ఈశ్వరగుణములు కలిగి ఒకే సమయమున పూర్వశరీరమును విడిచి పెట్టి పరశరీరంలో ప్రవేశం పొందును. బీజము శోణితము వాయు ఆకాశాది పంచమహాభూతములు, మనస్సు, బుద్ధి వీటితో ఎపుడు వియోగము చెందదు. ఈ జీవుడు సర్వగతుడగుటచే ఏదో ఒక యోనిలో ప్రవేశించక పూర్వజన్మకృత కర్మానుసారం ఆయా యోనుల్లో ప్రవేశించును.

**గర్భస్య పునర్భగవన్ ! కే శరీరావయవా ఆకాశాన్నిర్వర్తంతే, కే వాయోః కే తేజసః కే అద్భ్యః కే పృథివ్యాః కే చాస్య మాతృతః సంభవతః సంభవంతి, కేచాస్య పితృతః, కిమాత్మనః, కించసాత్మ్యతః, కిం చ రసతః, కిం చ సత్వాః, కుత్రచైతే సర్వ భావా అన్వాయత్తా భవంతి కం చార్థమవేక్షన్తే, ఇతి పృష్టో భగవాన్ కశ్యప ఉవాచ। గర్భస్య ఖలు భో శబ్దశ్చ శ్రోత్రం చ లాఘవం చ సౌక్ష్మ్యంచ వివేకశ్చ ముఖం చ**

**కంఠశ్చ కోష్ఠం చాకాశాత్మాకాని భవంతి, స్పర్శశ్చ స్పర్శనం చ రౌక్ష్యం చ ప్రేరణం చ ధాతు వ్యూహనంచ ప్రాణాశ్చాపానశ్చ శరీరచేష్టాశ్చ వాయ్వాత్మకాని భవంతి, రసశ్చ రసనం చ శైత్యం చ మార్దవం చ ద్రవశ్చ స్నేహశ్చ క్లేదశ్చ శ్లేష్మా చ మేదశ్చ రక్తం చ మాంసం చ శుక్రం చాప్యాని భవంతి, గంధశ్చ ఘ్రాణం చ గౌరవం చ స్థైర్యం చ మూర్తిశ్చ పార్థివాని భవంతి, తస్మాత్ పురుషో లోక సంమితః ప్రోచ్యతే। లోహితం చ మాంసం చ నాభిశ్చ హృదయం చ క్లోమ చ యకృచ్చ ప్లీహా చ వృక్కౌ చ బస్తిశ్చ పురీషధారణం చామాశయశ్చోత్తరగుదశ్చ క్షుద్రాంత్రం చ స్థూలాంత్రం చేతి మాతృజాని, కేశాశ్చ రోమాన్ చ స్మశ్రూణి చ నఖాశ్చ దంతాశ్చాస్థీని చ సిరాశ్చ స్నాయవశ్చ ధమన్యశ్చ శుక్రం చేతి పితృజాణి, ఆయుశ్చాత్మజ్ఞానం చ మనశ్చేంద్రియాణి చ ప్రాణాపానౌ చ ధారణం చ ప్రేరణం చ వాకృతిశ్చ స్వరవర్ణోపచయ విశేషాశ్చ సుఖ దుఃఖేచ్ఛా ద్వేషౌ చ స్మృతిశ్చాహం కారశ్చ ప్రయత్నశ్చావస్థాంతర గమనం చ సత్వం చ నానాయోనిషూపపత్తి శ్చేత్యాత్మజాని, ఆరోగ్యం చోత్థానం చ సంతోషశ్చేంద్రియ ప్రసాదశ్చ స్వరవర్ణ బీజ సంపచ్చ మేధా చ ప్రహర్ష భూయిష్ఠతా చేతి సాత్మ్య జాని, శరీరాభి నిర్వృత్తిశ్చ ప్రాణాశ్చ బంధశ్చ వృత్తిశ్చ పుష్టిశ్చోత్సాహశ్చేతి రసజాని కల్యాణ రోష మోహాత్మకం తు సత్త్వం త్రివిధముక్తమగ్రే, తత్రాప పాదికం సత్త్వం మనశ్చ లయి నిత్యం శుభాశుభ మిశ్రభావానాం స్పర్శ ఇత్యుచ్యతేస్వ తే సర్వభావాః స్వకర్మణ్యాయత్తాః కాలంచావేక్షంతే! వాయుర్హికాల సంహితః శరీరం విభజతి సందధాతి చేతి।**

భగవాన్ ! గర్భము యొక్క ఏ ఏ అవయవములు ఆకాశముతో, వాయువుతో, అగ్నితో, జలముతో, పృథ్వితో, తల్లిద్వారా, తండ్రి ద్వారా, సాత్మ్యముతో, రసముతో, సత్త్వముతో ఉత్పన్నమగును? ఇవన్ని పరస్పరము ఎక్కడ కలియును? ఇవి కలియుట వలన ఏమి ప్రయోజనము సిద్ధించును? భగవాన్ కశ్యపుడు ఈ విధముగా ఉత్తర మిచ్చెను.

**ఆకాశమువలన** - శబ్ద, శ్రోత్ర, లఘుతా, సూక్ష్మతా, వివేకము, ముఖము కంఠము కోష్ఠములు ఉత్పన్నమగును.

**వాయువు** - స్పర్శ, త్వచ, రూక్షతా, ప్రేరణా, ధాతువుల పరివర్తనము, ప్రాణ, అపానములు శరీర చేష్టలుత్పన్నమగును.

**అగ్ని** - రూపము, చక్షువు, ప్రకాశము, పిత్తము, పక్తి, ఊష్మ, శరీర వృద్ధి ఉత్పన్నమగును.

**జలము**- రసము, జిహ్వ, శైత్యము, మృదుతా, ద్రవ, స్నేహ, క్లేదము, శ్లేష్మ, మేద, రక్త, మాంస, మరియు శుక్రములు తున్నమగును.

**పృథ్వీ** - గంధము, ఘ్రాణము, గురుత్వము, స్థిరము, మూర్తి, ఇవి ఉత్పన్నమగును.

**మాతృజములు** : రక్తము, మాంసము, నాభి, హృదయము, క్లోమము యకృత్, ప్లీహ, వృక్కములు, వస్తి, పురీషధారణం, ఆమాశయము, ఉత్తరగుద, క్షుద్రాంత్రము, స్థూలాంత్రములు.

**పితృజములు** : కేశములు, రోమములు, స్మశ్రువులు, నఖములు, దంతములు అస్థి, సిరలు, స్నాయువులు ధమనులు శుక్రము.

**ఆత్మజములు** : ఆయువు, ఆత్మజ్ఞానము, మనసు, ఇంద్రియములు ప్రాణాపానములు, ధారణం, ఆకృతి, స్వరవర్ణ, ఉపచయ, సుఖదుఃఖములు, ఇచ్ఛాద్వేషములు, స్మృతి, అహంకారము, ప్రయత్నము, అవస్థానాంతరగమనము, సత్వము, వివిధ యోనులలో ఉత్పత్తి;

**సాత్మ్యజములు** :- ఆరోగ్యము, ఉత్థానము, సంతోషము, ఇంద్రియ ప్రసాదము, స్వరవర్ణ, బీజసంపత్తు, మేధస్సు, ప్రహర్ష భూయిష్టతే।

**రసజములు** :- శరీరాభినిర్వృత్తి, శరీర అభివృద్ధి, ప్రాణము. బంధము, వృత్తి, పుష్టి, ఉత్సాహము.

కళ్యాణము, రోషము, మోహాత్మకము అని సత్వము 3 విదములుగా చెప్పబడినది. ఇందులో ఆత్మ జీవ శరీరమునకు మధ్య సంబంధము కలిగించు సత్వము, శుభాశుభాది మిశ్రిత భావములను సూచించును. ఈ భావములు వారివారి కర్మలను ఆశ్రయించి ఉండును. కాలము ప్రతీక్షించుచుండును. కాలముతో కూడిన వాయువు శరీరమును విభాజనము ధారణము చేయును.

**తత్ర శ్లోకాః** –

**శోణితాద్ధృదయం తస్య జాయతే హృదయాద్యకృత్ ॥**
**యకృతో జాయతే ప్లీహా ప్లీహ్నః పుప్పుసముచ్యతే ॥ 5 ॥**

పరస్పర నిబంధాని సర్వాణ్యేతాని భార్గవ।
తేషామధస్తాద్విపులం స్రోతః కుణ్డలసంస్థితమ్ ॥ 6 ॥

జరాయుణా పరివీతం స గర్భాశయ ఉచ్యతే।
ఆమపక్వాశయౌ తస్మిన్నన్నపానాశ్రయౌ గుదః ॥ 7 ॥

తస్మాత్ సంజాయతే బస్తిః పరిష్యందాశ్చ పూర్యతే।
ధమనీముఖ సంస్థానే స్రోతసీ చాప్యధః స్మృతే ॥ 8 ॥

విణ్మూత్రకృమిపక్వామకఫపిత్తాశయాః పృథక్।
సంత్యేతే దేహినాం కోష్ఠే స్త్రియా గర్భాశయోఽష్టమః ॥ 9 ॥

శుక్రమజ్జాస్థి పితృతో మాతృతో మాంసశోణితమ్।
షట్కోశం ప్రవదంత్యేకే దేహ . . . . . . . . . . . . ॥ 10 ॥

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥

(ఇతి తాడపత్రపుస్తకే 81 తమం పత్రమ్।)

గర్భము యొక్క రక్తముచే హృదయము ఉత్పన్నం అగును. హృదయముతో యకృత్, యకృత్ నుండి ప్లీహ, ప్లీహం నుండి పుపుసములు ఉత్పన్నం అగును. ఓ భార్గవా। ఈ అంగములన్ని పరస్పరము సంబంధము కలిగి ఉండును వీటి క్రింద జరాయువుతో కూడిన కుండలినీ చక్రములో ఒక పెద్ద స్రోతస్సు ఉండును. దీనినే గర్భాశయము అందురు. ఇందులో ఆమాశయము, పక్వాశయము, అన్నపాన ఆశ్రయములు గుదము ఉండును. దాని ద్వార వస్తి ఉత్పన్నమగును. ఇది పరిష్యందము ద్వారా పూరింపబడును. దీని క్రింద ధమని ముఖ సంస్థానము మరియు స్రోతస్సులు ఉండును. మనుష్యుల యొక్క కోష్టములో మలమూత్ర కృమి పక్వ, ఆమ, కఫ, పిత్తాశయములు వేరువేరుగా ఉండును. స్త్రీలలో ఇదికాక ఎనిమిదవది గర్భాశయముకూడా ఉండును. తండ్రి యొక్క అంశము వలన గర్భములో శుక్రము, అస్థి మజ్జ ఉత్పన్నం అగును. తల్లి అంశము వలన మాంసము, శోణితము ఉత్పన్నం అగును. కొందరు దేహములో ఆరు కోశములు ఉండునని చెప్పెదరు.

# శరీరవిచయశారీరాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

ద్వాత్రింశత్తు మతా దంతాస్తావన్త్యో ఖలికాని చ ।
పాణిపాదాంగులాస్థీని షష్టిః స్యుర్వింశతిర్నఖాః ।
పాణిపాదశలాకాస్తు వింశతిః పరికీర్తితాః ।
పాణిపాదశలాకానామధిష్ఠానచతుష్టయమ్ ।
ద్వే పార్ష్ణ్యోరస్థినీ కూర్చాశ్చత్వారః పాదయోః స్మృతాః
ద్వావేవ హస్తమణికౌ చత్వార్యాహురరత్నిషు ।
జాన్వస్థినీ ద్వే సంఖ్యాతే చత్వార్యస్థీని జంఘయోః ।
ద్వావూరునలకౌ ద్వే చ ఖ్యాతే జానుకపాలికే ।
ద్వావంసావంసఫలకావపి ద్వావేవ చాక్షకౌ ।
ద్వే బాహునలకే ద్వే ద్వే శ్రోణితాలూషకే తథా ।
ఏకం జత్రు భగాస్త్వేకం గ్రీవా పంచదశాస్థికీ ।
భార్గవాఽస్థీని పృష్ఠ్యాణి చత్వారింశచ్చ పఞ్చ చ ।
చతుర్దశాస్థీన్యురసి హన్వస్థ్యేకం తు నిర్దిశేత్ ।
శిరసస్తు కపాలాని చత్వార్యాహుర్మనీషిణః ।
చతుర్వింశతిః పార్శ్వే చ తావంతి స్థాలకాని చ ।
చతుర్వింశతిరేవాహుః స్థాలకార్బుదకాని చ ।
ద్వౌ శంఖౌ పరిసంఖ్యాతౌ ద్వే హనుమూలబంధనే ।

**లలాటనాసికాగణ్డకూటాస్త్యేకం వినిర్దిశేత్।**
**ఇత్యస్థిసంఖ్యా సామాన్యాద్ వృద్ధిహ్రాసౌ నిమిత్తజౌ।**

| | | | |
|---|---|---|---|
| దంతములు | 32 | శ్రోణ్యస్థులు | 2 |
| దంత ఉలూఖములు | 32 | తాల్వస్థులు | 2 |
| హస్తపాద అంగుళ్యాస్థులు | 60 | జత్రుదేశములో | 1 |
| నఖములు | 20 | భగాస్థి | 1 |
| హస్తపాద శలాకాస్థులు | 20 | గ్రీవాస్థులు | 17 |
| శలాకాస్థులు అధిష్టానములు | 4 | పృష్ఠాస్థులు | 45 |
| పార్ష్ణి దేశ అస్థులు | 2 | ఉరస్థులు | 14 |
| పాదకూర్చాస్థులు | 4 | హన్వస్థి | 1 |
| హస్తమణి బంధాస్థులు | 2 | శిరఃకపాలాస్థులు | 4 |
| అరత్ని అస్థులు | 4 | పార్శ్వాస్థులు | 24 |
| జాను అస్థులు | 2 | పార్శ్వాస్థుల స్థాలకములు | 24 |
| జంఘాస్థులు | 4 | అర్భు దాకృతి స్థాలకములు | 24 |
| జంఘుప్రదేశ నళకాస్థులు | 2 | శంఖ దేశ అస్థులు | 2 |
| జాను కపాళిక | 2 | హనుమూల అస్థులు | 2 |
| అంసలు | 2 | లలాటాస్థి | 1 |
| అంసఫలకములు | 2 | నాసికాస్థి | 1 |
| అక్షకాస్థి | 2 | గండాస్థి | 1 |
| బాహునళకాస్థులు | 2 | కూటాస్థి | 1 |
| | | మొతం | 363 |

ఇవి సాధారణ రూపముగా అస్థుల సంఖ్య చెప్పబడినది. ఇందు కారణవశమున వృద్ధిహ్రాసలు ఏర్పడవచ్చును.

**దశైవాయతనాన్యాహుః ప్రాణానాం తాని మే శృణు।**
**మూర్ధాऽథ హృదయం బస్తిః కంఠౌజః శుక్రశోణితమ్।**
**శంఖౌ గుదం తత్రస్త్రీణి మహామర్మాణి వాదితః।**

ప్రాణములకు దశ ఆయతనములు చెప్పబడినవి ఇవి నేను చెప్పెదను వినుము.

| | | | | |
|---|---|---|---|---|
| 1. మూర్ధ | 2. హృదయము, | 3 వస్తి, | 4. కంఠము | 5. ఓజస్సు, |
| 6. శుక్రము | 7. శోణితము, | 8,9- శంఖప్రదేశములు | | 10. గుద. |

నాభిః ప్లీహా యకృత్ క్లోమ హృద్వృక్కౌ గుదబస్తయః।
క్షుద్రాంత్రమథ చ స్థూలమామపక్వాశయౌ వపా।
కోష్ఠాంగాని వదంతి జ్ఞాః ప్రత్యాంగాని నిబోధ మే।

కోష్ఠాంగములు :

| | | | |
|---|---|---|---|
| 1. నాభి | 2. ప్లీహ | 3. యకృత్ | 4. క్లోమ |
| 5. హృదయము | 6. వృక్కలు | 7. గుద | 8. వస్తి |
| 9. క్షుద్రాంత్రము | 10. స్థూలాంత్రము | | 11. ఆమాశయము |
| 12. పక్వాశయము | | 13. వపా | |

ప్రత్యంగాలు:–

అక్షిణీ నాసికే కర్ణౌ స్తనావోష్ఠౌ కుకుందరౌ।
హస్తౌ పాదౌ భృవౌ కూటౌ బాహుజంఘోరుపిండికాః।
సృక్కిణీ కర్ణ శష్కుల్యౌ కర్ణపుత్రాక్షితారకే।
వృషణౌ దంతవేష్టౌ చ శంఖకావుపజిహ్వికే।
దంతలోహాధిమూలాని ద్వే ద్వే సర్వాణి నిర్దిశేత్।
బస్తిర్బస్తిశిరః శేఫః పృష్ఠం సచిబుకోదరం।
లలాటమాస్యం గోజిహ్వా శిరోహృదయమేకశః।
పాణిపాదతలేష్వేవ చత్వారి హృదయాని తు।
శాఖాహృదయసంజ్ఞాని పంచమం చేతనాశ్రయం।
అక్షిబంధాని చత్వారి విద్యాద్వింశతిరంగులీః।

ఇపుడు ప్రత్యంగములను వినుము.

2 కళ్ళు, 2 నాసిక, 2 కర్ణములు, 2 స్తనములు, 2 కుకుందరములు, 2 హస్తములు 2 పాదములు, 2 కనుబొమలు, 2 కూటములు, 2 బాహుపిండికలు,

2 జంఘాపిండికలు, 2 ఉరుదేశపిండికలు, 2 సృక్కిణి, 2 కర్ణశుష్కులు, 2 కర్ణపుత్రకములు, 2 అక్షితారకములు, 2 వృషణములు, 2 దంతవేష్టములు, 2 గండములు, 2 వంక్షణములు, 1 బస్తి, 1 వస్తిశిరస్సు, 1 శేఫము, 1 పృష్టము, 1 చుబుకం, 1 ఉదరం, 1 లలాటం, 1 ఆస్యం, 1 గోజిహ్వ, 1 శిరస్సు, 4 పాణిపాదతలములు, 1 హృదయము, 4 అక్షబంధనములు, 20 అంగుళులు మొత్తము 87 ప్రత్యంగములు.

**స్రోతాంసి ద్వివిధాన్యాహుః సూక్ష్మాణి చ మహంతి చ ।**
**మహంతి నవ జానీయాద్ ద్వే చాధః సప్త చోపరి ।**
**నాభిశ్చ రోమకూపాశ్చ సూక్ష్మస్రోతాంసి నిర్దిశేత్ ।**

స్రోతస్సు రెండు ప్రకారవములు - 1. సూక్ష్మవములు 2. స్థూలవములు, స్థూలస్రోతస్సులు 9. అందులో 2 క్రింది భాగమున, మిగిలిన 7 పైభాగమున శిరస్సులో ఉండును. నాభి మరియు రోమ కూపములు సూక్ష్మస్రోతస్సులు.

**హృదయాత్ సంప్రతాయంతే సిరాణాం దశ మాతరః ।**
**ఊర్ధ్వం చతస్రో ద్వే తిర్యక్ చతస్రో౽ధోవహాః సిరాః ।**
**వ్యాప్నువంతి శరీరం తా భిద్యమానాః పునః పునః ।**
**పర్ణానామివ సీవన్యః సరణాచ్చ సిరాః స్మృతాః ।**

హృదయమునుండి 10 మాతృసిరలు వెలువడి వాటిద్వారా 4 పై భాగమునకు 2 తిర్యక్ భాగమునకు 4 అధో భాగమునకు వెడలును. ఈ 10 సిరలు తిరిగి రెండుగా విభజింపబడి సమస్తశరీరములో వ్యాపించును. ఏవిధముగా ఆకులలో ఈనెలు ఉండునో అదే విధము సర్వశరీరములో సరణము చేయుటచే వీటిని సిరలు అందురు.

**యథా కాష్ఠమయం రూపం తృణరజ్జ్వోపవేష్టితమ్ ।**
**భవేల్లిప్తం మృదా బాహ్యం తథేదం దేహసంజ్ఞకమ్ ।**
**అస్థీని స్నాయుబద్ధాని స్నాయవో మాంసలేపనాః ।**
**సిరాభిః పుష్యతే నిత్యం తస్య సర్వం త్వచా తతమ్ ।**

ఏవిధముగా కట్టెలుతో నిర్మింపబడిన ఇల్లు గడ్డి తాళ్లతో బంధింపబడి

పైన మట్టితో లేపము జేయబడినదో అదే విధముగా దేహము ఇల్లువలె నున్నది. ఇందులో అస్థులు స్నాయువుల ద్వారా బంధింపబడి ఉండును. స్నాయువులపై మాంసము కప్పబడి ఉండును. సిరల ద్వారా నిరంతము వీటి పోషణ జరుగుచుండును. ఇవన్ని త్వచచే కప్పబడి యుండును.

త. . . . . .తః కర్ణమూలాభ్యాం ధమనీనాం శతం శతమ్ ।
తాసు నిత్యోఽనిలస్తిష్ఠన్నగ్నీషోమౌ విభర్త్యధి ॥

ప్రతి కర్ణమూలములో వందమనులు వ్యాపించియుండును. ఇందులో ఎల్లప్పుడు వాయువుండి అగ్ని సోమములను ధరించును.

సాగ్రే శతసహస్రే ద్వే బహిరన్తశ్చ కూపకాః ।
రోమకూపాని తావన్తి జాతన్యైకైకశో యది ॥

వృద్ధిహ్రాసౌ నిషేకాచ్చ స్వభావాద్విశ్వ కర్మణః ।
చతుర్భాగవిహీనాని స్త్రీణాం విద్ధి స్వభావతః ॥

కూపకే కూషకే చాపి విద్యాత్ సూక్ష్మం సిరాముఖం ।
ప్రస్విద్యమానస్తైః స్వేదం విముఞ్చతి సిరాముఖైః ॥

జాతస్య వర్ధమానస్య యూనో వృద్ధస్య దేహినః ।
స్వేనాంజలిప్రమాణేన ద్రవాణి ప్రమిమీమహే ॥

తర్వాత 2 లక్షల బాహ్య అభ్యంతర కూపకములుండును రోమ కూపములు కూడ ఇంతే ఉండును. ఇవి పుట్టినప్పటిను విశ్వకర్మ స్వభావాను సారముగా వృద్ధిహ్రాసలు నొందును. స్త్రీలలో ఈ సంఖ్య 4 వ భాగము తక్కువగానుండును. ప్రతిరోమ కూపములో 1,2 సూక్ష్మ సిరలుండును. స్వేదము వచ్చినప్పుడు ఈ సిరల ద్వారనే బహిర్గతమగును. ఇప్పుడు సద్యోజాత, వృద్ధి చెందుతున్న, యువకుల వృద్ధుల శరీర ద్రవములు వారివారి అంజలిననుసరించి ప్రమాణములు చెప్పబడును.

మజ్జమేదోవసామూత్రపిత్త శ్లేష్మాణి విట్ తథా ।
ఏకద్విత్రి చతుష్పఞ్చషట్సప్తాఞ్జలికాః స్మృతాః ॥

శోణితాఞ్జలయో౭ష్టౌ తు నవ పక్తిరసస్య తు ।
ద్వైవాఞ్జలయః ప్రోక్తా ఉదకస్య త్వగాశ్రయాః ॥
తేనోదకేన పుష్యంతి ధాతవో లోహితాదయః ।
అతీసారే పురుషం చ తతో మూత్రం ప్రవర్తతే ॥
వ్రణో లసీకా పూయం చ పిచ్చా చాతః ప్రవర్తతే ।
భవంతి తస్మిన్ దుష్టే చ దద్రుకండూవిచర్చికాః ॥
త్వగామయాః కిలాసాని పాదూ కేశవధస్తథా ।
తదగ్నిమారుతోద్విద్ధం (కూ)పకైః స్వేద ఉచ్యతే ॥
శ్లేష్మణస్తు ప్రమాణేన ప్రమాణం తుల్యమోజసః ।
శుక్రస్యార్ధాఞ్జలిర్ద్వోహ మస్తిష్కస్య తథైవ చ ॥
ఏతత్ ప్రమాణముద్దిష్టముత్కృష్టం సర్వమేవ తు ।
ప్రజ్ఞాప్తపిశితీయస్య తతో మధ్యం తతో౭ధమమ్ ॥

మజ్జా మేద వసా మూత్ర పిత్త శ్లేష్మ మలనులు క్రమముగా ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరు, ఏడు, అంజలులుండును. రక్తము 8 ఆహార రసము 9 అంజలులుండును. త్వచనాశ్రయించియుండు ఉదకము 10 అంజలులుండును. ఈ ఉదకము వలననే రక్తాది ధాతువుల పోషణము జరుగును. ఇదే అతిసారములో పురీషరూపములో మూత్రముగాను బైల్వెడలును. ఈ జలము వ్రణములో లసికా పూయము పిచ్ఛిల ద్రవముగా వెలువడును. ఈ ఉదకము దూషించబడినప్పుడు దద్రు, కండు విచర్చికా కిలాసము పామా మొదలగు త్వగ్రోగములు కేశములు రాలిపోవుట జరుగును. ఇదే జలము అగ్ని వాయువుల సంయోగముతో రోమ కూపములద్వారా బైటకొచ్చినప్పుడు స్వేదమనబడును. శ్లేష్మ సమాన ప్రమాణముగానే ఓజస్సు (6 అంజలులు) ఉండును. శుక్రము అర్ధాంజలి ప్రమాణముండును. మస్తిష్కము కూడ ఇంతే ఉండును. ఇవి ప్రజ్ఞాప్త పిశితమను పురుష సంహననము గల వ్యక్తిలో సంపూర్ణ శరీరము నందు ద్రవముల ఉత్కృష్ట ప్రమాణము చెప్పబడినది. మధ్య వ్యక్తులలో మధ్యమముగా అధమవ్యక్తులలో అధమ ప్రమాణముగా ఉండును.

**శుక్రం తు షోడశే వర్షే సంపూర్ణం సంప్రవర్తతే।**
**అన్యోన్యసంశ్రయాణ్యాహురన్యోన్యగుణవంతి చ॥**
**మహాభూతాని దృశ్యాని దార్వగ్నితిలతైలవత్॥**

16వ సంవత్సరములో పురుషునియందు శుక్రము సంపూర్ణముగా వ్యక్తమగును. ఏ విధముగా కర్రలో అగ్ని తిలలలో తైలముండునో అదే విధముగా పంచమహాభూతములు కూడ పరస్పరము ఆశ్రయించుకొని ఒకటి ఇంకోదాని గుణములు కల్గియుండును.

**శరీరసంఖ్యా నిర్దిష్టా యథాస్థూలం ప్రకారతః॥**
**దేహావయవసూక్ష్మం తు భేదానన్త్యం సుదుర్వచమ్॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః॥**

స్థూలముగా శరీరావయముల యొక్క సంఖ్య చెప్పబడినది దేహములో సూక్ష్మావయవముల భేదములనంతము. కావున వీటిని పరిగణించుట అత్యంత కష్టము. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను

**ఇతి (శారీరస్థానే) శరీరవిచయం నామ శారీరమ్।**

# జాతిసూత్రీయ శారీరాధ్యాయః

**అథాతో జాతిసూత్రీయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇప్పుడు జాతిసూత్రీయమను శారీరమును వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**జాతౌ జాతౌ ఖలు స్వభావ ఏవాకృతి భేద నిర్వర్తయితా భవతి. స్వభావతో హ్యస్య వాయుపరమాణవః సంయోగవిభాగచేష్టాధికారా ఆకుంచనప్రసారణ కోష్ఠాంగప్రత్యంగ ధాతుచేతనాస్రోతాంసి విభజన్తి. సమత్యేకే ధాతురివ నిషిక్తః పురుషః పురుషమభినిర్వర్తయతి, గౌర్గామశ్వాఽశ్వమేవమాది । నృణామపి తు మధ్యే గర్భనిర్వృత్తిః । తత్ర ద్వయోః దంపత్యోః స్వభావాత్ స్వకర్మపరిణామాద్వా ప్రజాభివృద్ధిర్భవతి, తౌ ధన్యౌ; అతోఽన్యథా భిషజితవ్యౌ । స్నేహస్వేదవమన విరేచనాస్థాపనానువాసనైః క్రమశ ఉపహరేన్మధురౌషధసిద్ధాభ్యాం క్షీరఘృతపుష్టం పురుషం, స్త్రియం తు తైలమాంసా (మాషా) భ్యామిత్యేకే; సాత్మ్యైరేవేతి ప్రజాపతిః ॥ 3 ॥**

ప్రతి జాతిలో స్వభావముగానే ఆకృతి భేదముండును. సంయోగము విభాగము చేష్టను కల్గించు వాయు పరమాణు స్వభావము చేతనే వీటి యొక్క ఆకుంచన ప్రసారణములు కోష్ఠాంగములు ప్రత్యంగములు, ధాతు, చేతన స్రోతస్సుల విభజనము జరుగును. ఏ విధముగా మూసలలో పోయబడిన పురుషుడు పురుషుని, గోవు గోవును, గుఱ్ఱము గుఱ్ఱమును ఉత్పన్నము చేయునో అదే విధముగా మనుషులలో కూడ గర్భ నిర్వృత్తి జరుగును. భార్యాభర్తలు తమ

స్వభావానుసారముగా, స్వ కర్మ పరిణామానుసారముగా తమ సంతానము నొందినచో వారు ధన్యులు. దీనికి విపరీతముగా ఏకారణముచేతనైనా సంతానము కల్గక పోయినచో వారికి చికిత్స చేయవలెను స్నేహనము స్వేదనము వమనము విరేచనము ఆస్థాపన అనువాసన వస్తుల ద్వారా క్రమముగా శోధనము చేసి ఘృతముతో పుష్టి చేయబడిన పురుషునికి మధుర ఔషధములచే సిద్ధము చేయబడిన ఘృతమును మరియు స్త్రీకి తైలమును మాంసము ( మాష) సేవించవలెను అని కొందరు చెప్పెదరు. కాని ప్రజాపతి కశ్యపమతానుసారము ఎవరికేది సాత్మ్యమో అదే సేవించవలెను.

**యథా చ పుష్పమధ్యే ఫలమనిర్వృత్తం సుసూక్ష్మమస్తి న చో పలభ్యతే యథా చాగ్నిర్దారుషు సర్వశతః ప్రయత్నాభావాన్నోపలభ్యతే, తథా స్త్రీపుంసయోః శోణిత శుక్రే కలామేక్షేస్వకర్మామక్షేచ భవతః। షోడశవర్షయోర్హి శోణితశుక్రయోర్మధ్యే ప్రభవతః; అర్వాగపి యదాహార విశేషాదారోగ్యాచ్చ పూర్ణే భవత ఇతి పరిషత్॥**

ఏ విధముగా పుష్పములో ఫలము సూక్ష్మముగా అనుత్పన్నమై అదృశ్యావస్థలో నుండి ఉపలబ్ధముగాదో, కర్రలో అంతటను అగ్ని ఉండి ప్రయత్న లోపముచే లభించదో అదే విధముగా స్త్రీ పురుషులలో శోణిత శుక్రములు కాలము కర్మనపేక్షించి ఉచిత సమయమందు ప్రస్ఫుటమగును. స్త్రీపురుషులలో 16వ సం॥ నుండి శోణిత శుక్రములు పనినారంభించును. అంతకు ముందు కూడ ఆహారవిశేషము వలన ఆరోగ్య కారణమున శోణిత శుక్రములు పూర్ణము గావచ్చును.

**రజస్వలాయాశ్చేత్ ప్రథమేఽహని గర్భ ఆపద్యేత తం వాత గర్భమాచక్షతే విఫలం వాత పుష్పమివోద్భిదానాం, ద్వితీయేఽహని చేత్ సంస్రతే చ్యవతే వ, తృతీయేఽహని సూతికాసనే మ్రియతే, న వా దీర్ఘాయుర్భవతి హీనాంగశ్చ జాయతే, అత ఊర్ధ్వ మృతుర్ద్వా దశాహం బ్రాహ్మణీనాం, ఏకదశాన్ క్షత్రియాణాం, దశాహం వైశ్యానాం నవరాత్రమితరాసామ్। ఋతుర్బీజ కాలమపేక్షత ఇత్యాహుర్ మహర్షయః। అత ఊర్ధ్వ మకాలజమాహుః । అకాలజం హీనం దుర్బలమస్థిర-మధృతమహీన భంగురం ధాన్యమివ భవతి ।**

రజస్వల స్త్రీ రజోదర్శనం ప్రథమ దినమున గర్భం ధరించినచో అది వృక్షముల యొక్క వాతపుష్పము వలె వాతగర్భం అనబడును ఇది ఫలశూన్యమగును. రెండవ దినమున గర్భాధానం జరిగిన చో గర్భపాతము అగును. మూడవదినమున గర్భం ధరించినచో బాలుడు సూతికాగృహం నందే మరణించును. మరణించనిచో దీర్ఘాయువు కాక హీనాంగములు కలవాడగును. 4వ దినము నుండి తిరిగి రజోదర్శనం వరకు స్త్రీ పురుషులు పరస్పరము సహవాసము చేయవచ్చును.

ఒక వేళ రజోదర్శనం కానిచో గర్భం ధరించినదని తెలిసికొనవలెను. అపుడు తిరిగి మైథునం చేయకూడదు. ఋతుబీజములు కాలాన్ని అనుసరించి కూడ గర్భధారణ ఆధారపడి ఉండును అని మహర్షులు చెప్పిరి. అకాలములో గర్భం ధరించిన అకాలములో కలుగు ధాన్యమువలె హీనగుణములు కలిగి దుర్బలముగా అస్థిరము, అదృఢముగా, సన్నగా భంగురముగ ఉండును.

**యుగ్మేష్వహఃసు పుత్రకామోఽన్యత్ర కన్యార్థీ హర్షితస్తృప్తోఽనురుద్ధః స్త్రియముపేయాదితి సిద్ధమ్ ॥ 6 ॥**

పురుషుడు, పుత్రోత్పత్తిని కోరినచో ప్రసన్నమై తృప్తిగా ఉండి, ఇతర స్త్రీని కోరనివాడై యుగ్మదినములలో అనగా 4,6,8,10,12 వ రాత్రులలో స్త్రీతో సహవాసము చేయవలెను.

**అథ శుద్ధస్నాతాం స్త్రియం చతుర్థేఽహని స్నానగృహే శ్వేతేన ఏవాఽన్యేన వాససాఽవగుణ్యానవలోకయన్తీ శుచిర్దేవగృహం ప్రవిశ్యోద్ధతాఘ్నిం ప్రజ్వలన్తం ఘృతాక్షతేనాభ్యర్చ్య బ్రాహ్మణమీశ్వరం విష్ణుం స్కందం చ సంప్రేక్ష్యాభివాద్య, నిష్క్రమ్య సూర్యాచంద్రమసావితా, న తు ప్రేతపిశాచ రక్షాంసి, శుద్ధస్నాతమాత్రా హి స్త్రీ యం వా పశ్యతి మనసా వాఽభిధ్యాయతి తాదృశాచారవపుషం ప్రాయేణ జనయతి; తస్మాద్దేవగోబ్రాహ్మణగురు వృద్ధాచార్యాన్ సతః పశ్యేత్, కల్యాణమనాశ్చ స్యాత్। న తు సంధ్యయోః స్నానం మైథునం వోపేయాన్నాన్యమనా ఇతి ॥ 7 ॥**

తరువాత స్నానాదుల చే శుద్ధమైన స్త్రీ 4 వ దినమున స్నానగృహములో

శ్వేత వస్త్రములు ధరించి పవిత్రముగా దేవగృహమున ప్రవేశించి ప్రజ్వలితమైన హవనములో ఘృతము, అక్షింతలతో పూజచేసి బ్రాహ్మణ, ఈశ్వర, విష్ణు, స్కందములను చూసి అభివాదము చేసి, సూర్యచంద్రులకు నమస్కరించవలెను. ప్రేత పిశాచ రాక్షసులకు నమస్కారము చేయకూడదు.

స్నానము చేసి శుద్ధమైన స్త్రీ ప్రథమముగా ఎవరిని చూచునో వారినే మనసునందు ధ్యానించును కావున మొదలు స్త్రీ దేవత, గోవు, బ్రాహ్మణ, గురువు బుద్ధి పురుషులను దర్శించవలెను. మనసు ప్రసన్నంగా ఉంచుకోవలెను. సంధ్యాకాలములో స్త్రీ స్నానము, మైథునం చేయకూడదు. అన్య మనస్కురాలై ఉండకూడదు.

**తత ఋత్విక్ పుత్రీయా మిష్టిం నిర్వపేత్ । సిద్ధమాంసౌదన వాతఘ్నౌ వా ఆజ్యభాగౌ, యవమయః పురోడాశో ఉష్టాకపాలో వ్రీహి మయశ్చరు ఉభౌ వాగాయుర్యుతౌ ప్రజాయేతే, న త్వదే. . . . . . . షే '' ఆ బ్రహ్మన్ బ్రాహ్మణ'' ఇతి యజమాన భాగమభిమంత్ర్య శేషం దంపతీ ప్రాశ్నీయతాం । శ్వేత ఋషభో అశ్వో వా హిరణ్యం వా భిషజే సైవ దక్షిణా, సైవమునాహితాగ్నేః, శాలాగ్నౌ నిత్యం హోమం హుత్వా, తేనైవ మంత్రేణ హృతశేషం తా ప్రా(శ్నీతః) । శయనీయే మృదుస్పాస్తీర్ణోపహితేఉస్యై భర్తా . . . . . . . . త్ర లక్ష్మణామధ్విరాలోద్య, ''సోమః పవత'' ఇత్యేతేన శతజప్తేన సావిత్ర్యా వ్యాహృతిభిః ''అపో దేవిరుపసృజా'' ఇతి మంత్రేణ నస్యం దత్త్వా, వామదేవ్యం జపిత్వా, దక్షిణేన పార్శ్వేన స్త్రియం శాయయీత, వామపార్శ్వేన పుమామార్ద్వోత్తరేణోపశయీత। శనైః ప్రజార్థం చాచరేత్। బీజేఉషసిక్తే విధార్యామపర్పేత్। శీతోదకేన చ శౌచం కుర్యాత్। తత ఊర్ధ్వమగ్నికర్మప్రతాపాయాసవ్యాయామశోకాదివర్జనమితి ॥ 8 ॥**

తదనంతరం ఋత్విక, పుత్రీయ ఇష్టి చేయవలెను. ఆజ్యాహుతి కొరకు వాత నాశకములతో సిద్ధం చేయబడిన మాంసం । మాంస ఓదనములు, 8 కపాలములతో సంస్కృతం చేయబడిన యవల పురాడాశనం మరియు వ్రీహిధాన్యంలో చేయబడిన చరు (హవివిశేషయు) మొ॥ పదార్థములను సిద్ధం చేసి ఉంచుకొనవలెను. తర్వాత భార్య భర్తలిద్దరు వాణీ ఆయు యుక్తులగుదురు. తర్వాత ఓం అబ్రహ్మన్ బ్రాహ్మణ మొ॥ తంత్రములను ఉచ్ఛరించి యజమాన

భాగమును అభిమంత్రితం చేసి శేషభాగమును దంపతులు తినవలెను. అనాహితాగ్ని తెల్లటి ఎద్దు, గుర్రము, ధనము వైద్యునకు దక్షిణగా నివ్వవలెను. తదనంతరము శాలాగ్నిలో ఆహుతి వేసి అదే మంత్రముల ద్వారా దంపతులిద్దరు యజ్ఞ శేషమును తినవలెను. దాని తర్వాత భర్త మృదు అస్తీర్ణ యుక్తమైన పరుపుపై భార్యను పవలింప చేసి లక్ష్మణ అను ఔషధమును జలములో కలిపి 'సోమః పవత' అను మంత్రంను నూరుసార్లు జపించి గాయిత్రి మంత్రం ద్వారా 'అపోదేవిరుపస్పృజ' అను మంత్రంతో ఔషధంను నస్యము చేయవలెను. తదనంతరం వాయుదేవుని స్తుతించి కుడి వైపు స్త్రీని పడుకోబెట్టి ఎడమ వైపున పురుషుడు పడుకోవలెను. తర్వాత పైన క్రింది స్థితిలో ఉండి పడుకోవలెను. తర్వాత మెల్లమెల్లగా సంతానోత్పత్తికై మైథునం చేయవలెను.

**సా చేదిచ్ఛేత్ గౌరమోజస్వినం శుచిమాయుష్మన్తం పుత్రం జనయేయమితి, తస్యా యేవం శుద్ధస్నానాత్ ప్రభృతి శుక్లయవసక్తూనాం మధుఘృతాభ్యాం శ్వేతాయాః శ్వేతపుంవత్సాయా గోః క్షీరేణ సంసృజ్య మన్థం రాజతే పాత్రే కాంస్యే వా సదా పాయయేత్, శాలిగౌరయవక్షీరదధిఘృతప్రాయం చ కాలే మాత్రయా అశ్నీయాత్, పుష్పాభరణవాసాంసి చ శుక్లాని బిభ్రుయాత్, సాయం ప్రాతశ్చ శ్వేతమశ్వం వృషభం వా పశ్యేత్, సౌమ్యహితప్రియకథాభిరాసీత, అనుకూల-పరివారా చ స్యాదిష్టమపత్యం జనయతి । యా తు శ్యామం లోహితాక్షం వ్యూఢోరస్కం పుత్రమిచ్ఛేత్ కృష్ణం వా తత్ర తాదృగుపచారో భోజనవసన-కుసుమాలంకారాణాం, తాదృగ్దేశానుచింతనం చేతి । యవాగూం తు కన్యార్థినీభ్యో దద్యాత్, క్షీరోదకతిలసిద్ధాస్తు వర్ణ్యాః । గౌరశ్యామకృష్ణేభ్యోఽన్యే వర్ణా నిన్దితాః॥**

ఆస్త్రీ గౌరవవర్ణం ఓజస్వి పవిత్రవము దీర్ఘాయువు కల పుత్రుని కోరుకొన్నచో ఆమె స్నానముచే శుద్ధమగుటకు మొదటి దినము నుండే మధుఘృత సహితముగా యువసక్తును చేసి మంధములో తెల్ల జీవితమైన దూడగల ఆవు యొక్క పాలను కలిపి వెండి, లేదా కంచు పాత్రులతో త్రాగించవలెను. మరియు సమయానుకూలముగా శాలి తెల్లయువలు పాలు పెరుగు నెయ్యి కలిపి మాత్రానుసారముగా సేవించవలెను. ఆమె శ్వేతపుష్పములను, శ్వేత వస్త్రములను ధరించవలెను. ఉదయము, సాయంత్రము తెల్లని గుర్రం, తెల్లని ఎద్దును

దర్శించవలెను. సామ్యము, హితకరములు ప్రియమైన కథలు చెప్పుచు అనుకూలమైన పరివారము యొక్క వ్యక్తి ఉండవలెను ఈ విధముగా తను కోరుకున్న పుత్రున్ని జన్మ నిచ్చును. ఏ స్త్రీ శ్యామ వర్ణం ఎర్రని నేత్రములు కలవానిని విశాలమైన ఉరస్సుకలవాడు, కృష్ణవర్ణం కల పుత్రున్ని కోరుకొనునో ఆ స్త్రీ భోజన, వస్త్ర పుష్ప అలంకారాదులు అదే విధంగా చేసుకొనవలెను. అదేవిధముగా దేవ చింతనము కూడా చేయవలెను.

కన్యను కోరుకొనే స్త్రీకి యవాగు ఇవ్వవలెను. సిద్ధం చేయబడిన క్షీరోదకమును ఇవ్వవలెను. గౌర, శ్యాను, కృష్ణవర్ణములు తప్ప మిగిలిన వర్ణములు నిందితములు.

**ఆహారశ్చతుర్విధః, షడ్రసాశ్రయో, వింశతివికల్పోగురులఘుశీతోష్ణ-స్నిగ్ధరూక్షమందతీక్ష్ణస్థిరసరమృదుకఠినవిశదపిచ్ఛిలశ్లక్ష్ణఖరసూక్ష్మస్థూలసాంద్రద్రవ-వికల్పాత్, తేన త్వగాదయః శుక్రాన్తా ధాతవ ఆప్యాయన్తే । తేషాం సమానం వర్ధనమవిరుద్ధాశనమ్। వాతాదీనాం తు ధాతూనామన్యే ధాతవ ఆప్యాయితా భవన్తి, భుజ్యమానం మాంసం మాంసస్య శోణితం శోణితస్యేతి, తదధర్మభయాదనిష్టం, తత్ గుణైస్తు శుచిభిరాహారైః క్షీణధాతూనాప్యాయయేత్। శుక్రక్షయే క్షీర-ఘృతోపయోగో మధురస్నిగ్ధజీవనానాం చాన్యేషామపి ద్రవ్యాణామవిదాహినాం ప్రశస్యతే, మూత్రక్షయే పునరిక్షురసవారుణీమణ్డద్రవమధురామ్లలవణతక్రగుడ-త్రపుసోపక్లేదినాం, పురీషక్షయే యవాన్నవికృతికుల్మాషమాషషష్టికయావక గోరసామ్లలవణస్నిగ్ధశాకోపయోగః, వాతక్షయే కటుతిక్తకషాయలఘురూక్షశీత-యవాన్నోపయోగః, పిత్తక్షయే కటులవణామ్లతీక్ష్ణోష్ణక్షారాణాం, కఫక్షయేస్నిగ్ధ-మధురగురుసాంద్రాదీనామ్ ॥ 10 ॥**

ఆహారము నాలుగు విధములుగా ఉండును. షడ్రసాశ్రితమై ఉండును. గురు లఘు శీత ఉష్ణ స్నిగ్ధరూక్ష మంద తీక్ష్ణ స్థిర సర మృదు కఠిన విశద పిచ్ఛిల, శ్లక్ష్ణఖర, సూక్ష్మస్థూల సాంద్రద్రవ అను వికల్పాది భేదములతో 20 ప్రకారములుగా ఉండును. ఆ ఆహారము త్వచనుండి శుక్రపర్యం తం సంపూర్ణదాతువులను పోషించును. సమాన గుణములు సమాన గుణ భూయిష్టద్రవ్యముల సేవనచే

వాటి వృద్ధి కలుగును. కాని విరుద్ధాశనము చేయకూడదు. వాతాది ధాతువులకు అన్య ధాతువులు వృద్ధిపొందించినవి అగును. మాంస సేవనం వలన మాంస ధాతు వృద్ధిపొందును. శోణిత సేవనం వలన శోణితం వృద్ధి చెందును. కాని అధర్మము వలన వీటి సేవన హితకరం కాదు. కావున ఆ ధాతువుల గుణములు కలిగిన అన్య పవిత్రాహారము వలన క్షీణము చెందిన ధాతువులను వృద్ధి పొందించవలెను. శుక్ర క్షయంలో క్షీరము, ఘృతం, మధురస్నిగ్ధ జీవనీయ అవిదాహి ద్రవ్యముల సేవనము ప్రశస్తము. మూత్రక్షయములో చెరుకు రసం, వారుణి, మండం, ద్రవం, మధుర, అమ్లలవణ తక్ర, గుడ, త్రపుస మొ॥ ఉపక్లేది ద్రవ్యములు హితకరం పురీషక్షయంలో యవాన్నం, కుళుత్థం, మాష, షష్టిక, యవాగు గోరసనము ఆమ్లలవణ మరియు స్నిగ్ధ శాకములను సేవించవలెను. వాతక్షయంలో కటు, తిక్త, కషాయ, లఘు, రూక్ష, శీత ద్రవ్యములు, యవాన్నం సేవించవలెను.

పిత్తక్షయంలో కటు, లవణ, ఆమ్ల తీక్ష్ణ ఉష్ణ, మరియు క్షార ద్రవ్యములను సేవించాలి. కఫక్షయంలో స్నిగ్ధ మధుర, గురు, సాంద్ర ద్రవ్యములను సేవించవలెను.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

**యాని ద్రవ్యాణి పుణ్యాని మంగల్యాని శుచీని చ।**
**నవాన్యభగ్నఖండాని పున్నామాని ప్రియాణి చ॥**
**గర్భిణ్యై తాన్యుపహరేద్వాసాంస్యాభరణాని చ।**
**న స్త్రీనపుంసకాఖ్యాని ధారయేద్వా లభేత వా॥**

**గర్భిణీ అచారవ్యవహారములు :-** పుణ్యాకారకము, మంగళ మయము పవిత్రము, నవీనము, అభగ్నము, అఖండితము, పురుషనామము కలిగినవి ప్రియద్రవ్యములు, వస్త్ర ఆభరణాదులు గర్భిణికి ఇవ్వవలెను. స్త్రీ మరియు నపుంసకలింగము కల ద్రవ్యములను గర్భిణి ధరించకూడదు.

**ధూపితార్చితసంమృష్టం మశకాద్యపవర్జితమ్।**
**బ్రహ్మఘోషైః సవాదిత్రైర్వాదితం వేశ్మ శస్యతే॥**

(ప్రాతరుత్థాయ) శౌచాంతే గురుదేవార్చనే రతా ।
అర్చేదాదిత్యముద్యంతం గంధధూపార్ఘ్యవార్జపైః ॥

క్షీయమాణం చ శశినమస్తం యాంతం చ భాస్కరమ్ ।
న పశ్యేద్గర్భిణీ నిత్యం నాత్యుభౌ రాహుదర్శనే ॥

సోమార్కౌ సగ్రహౌ శ్రుత్వా గర్భిణీ గర్భవేశ్మని ।
శాంతిహోమపరా౽౽సీత ముక్తయోగం తు యాచయేత్ ॥

న ద్విష్యాదతిథిం భిక్షాం దద్యాన్న ప్రతివారయేత్ ।
స్వయం ప్రజ్వలితే చాగ్నౌ శాంత్యర్థం జుహుయాద్ ఘృతం ॥

పూర్ణకుంభం ఘృతం మాల్యం పూర్ణపాత్రం ఘృతం దధి ।
న కిఞ్చిత్ ప్రతిరుధ్నీయాన్న చ బధ్నీత గర్భిణీ ॥

సూత్రేణ తనునా రజ్జ్వా స్తంభనం బంధనాని చ ।
వర్జయేద్గర్భిణీ నిత్యం కామం బంధాని మోక్షయేత్ ॥

గర్భిణి ఉండు గృహములో ఎల్లపుడు ధూపనం, పూజ చేయవలెను. దోమలు మొ॥ నవి ఉండకూడదు. సంగీత వాయిద్యములు ఉండవలెను. గర్భిణి ఉదయముననే స్నాన శౌచాది నిత్య కర్మలను ఆచరించి గురుదేవతార్చనలను చేయవలెను. గంధధూప అర్ఘ్య జపాదుల ద్వారా సూర్యున్ని పూజించవలెను. కృష్ణపక్షము నందలి చంద్రుని, సాయంకాలం నందు సూర్యుని, రాహుకేతువులను చూడకూడదు. సూర్య చంద్ర గ్రహణ కాలముల యందు గర్భగృహములో సూర్య చంద్ర గ్రహశాంతికై హోమాది కర్మలు చేయవలెను. అతిథులను ద్వేషించకూడదు. వారికి భిక్ష పెట్టవలెను. ఎపుడు తిరిగి పంపకూడదు. స్వయం శాంతి కొరకు అగ్నిలో ఘృతమును ఆహుతి నివ్వవలెను. పూర్ణకుంభములు, ఘృతము, పుష్పమాలలు పెరుగుతో నిండిన పాత్రలు గర్భిణి అవరోధించకూడదు. తాళ్ళు, దారములచే కట్టబడకూడదు వస్త్రములను వదులుగా ధరించవలెను.

అథేమాని రూపాణి గర్భిణ్యా ఉపలక్షయేత్ ।
యాని దృష్ట్వా విజానీయాద్బాలజన్మాన్యుపక్రమేత్ ॥

తరువాత క్రింది లక్షణములను చూసి బాలుడు జన్మించ బోవునని అనగా ఉపస్థిత ప్రసవము అని తెలుసుకోవలెను.

**ముఖగ్లానిః క్లమో౽ఙ్గానామక్షి బంధన ముక్తతా ।**
**కుక్షేశ్చ స్యాదవస్రంసస్త్వధో భాగస్య గౌరవమ్ ॥**
**పృష్ఠపార్శ్వకటీబస్తివంక్షణం చాతితుద్యతి ।**
**యోని ప్రసవణౌదార్య భక్త ద్వేషారతిక్లమాః ॥**

ముఖగ్లాని, అంగములందు శిథిలత, అక్షి బంధన శిథిలత, కుక్షిశిధిలత, అధోభాగం గురుత్వం, పృష్ఠ పార్శ్వ కటి, వస్తి, వంక్షణములందు అధికమైన పీడా, యోని స్రావము, ఉదారత, భక్త ద్వేషము, అరతి, అలసిపోవుట ఇవి ఉపస్థిత ప్రసవ లక్షణములు.

**ఏతాని దృష్ట్వా రూపాణి కృత్వా బ్రాహ్మణవాచనమ్ ।**
**ప్రవిశేయుః స్త్రియో వృద్ధాః కుశలాః శస్తధావితాః ॥**

పైలక్షణములను చూసిన వెంటనే బ్రాహ్మణులచే స్వస్తి వాచనములు చేసి, వృద్ధులు, కుశలురు స్నానం చేసి శుద్ధం అయిన స్త్రీలు, గర్భగృహం నందు గర్భిణిని చూడవలెను.

**గర్భిణీం సాంత్వయేయుస్తా హర్షయేయుః ప్రియంవదాః ।**
**ఆశ్వాసయేయుర్ధర్మార్థౌ చోదయంతం ప్రజాపతిమ్ ॥**
**లోకాన్ పుత్రవతీనాం చ సుఖాని వివిధాని చ ।**
**కీర్తయేయురపుత్రాణాం దుఃఖాని నిరయాదిషు ॥**
**అదితిం కశ్యపం దేవమింద్రాణీమింద్రమశ్వినౌ ।**
**ఆయుష్మతాం పుత్రవతాం మఙ్గల్యానాం చ కీర్తనమ్ ॥**

ప్రియవచనములు చెప్పు స్త్రీలు ధర్మార్థముల నిమిత్తమై ప్రజాపతి బ్రహ్మను పూజిస్తూ గర్భిణిని సాంత్వవచనములచే ప్రసన్నము చేయవలెను. పుత్రవతి స్త్రీల యొక్క వివిధ సుఖములను మరియు పుత్రరహిత స్త్రీల దుఃఖములను వర్ణించవలెను. అదితి, కశ్యప ఇంద్రాణి అశ్వినీ కుమార మొ॥ పుత్రవంతుల మంగళకర దేవతలను కీర్తించవలెను.

తం(త్రీవర్ణోఽల్పశః స్రావః పిచ్ఛిలః పుత్రజన్మనీ।
కింశుకోదక సంకాశః పుత్రికాజన్మ శంసతి ॥

యోని నుండి గుడూచి రసం వలె పిచ్ఛిల అల్పస్రావము ఉన్నచో పుత్రుడు జన్మించును. పలాశపుష్ప సమానమైన స్రావమున్నచో పుత్రిక జన్మించును.

సూతేరూర్ధ్వం తు యే స్రావా నిందితాఞ్ శమయేత్తు తాన్।
తస్యా అస్యామవస్థాయాముపయాచేత దేవతాః ॥

ప్రసవానంతరము యోని స్రావము నిందితము. దానిని శాంతింప చేయవలెను అట్టి అవస్థలో దేవతలను ప్రార్థించవలెను.

అవ్యావృతే స్త్రియా గర్భే వివృతే చాపరాముఖే।
గ్రాహీషు వర్తమానాసు సా వివర్తేత గర్భిణీ॥

స్త్రీకి గర్భసంకోచము కలిగినపుడు జరాయు ముఖము విస్తృతమైనపుడు గ్రాహి ( ప్రసవవేదన) ఉన్నపుడు గర్భిణి ప్రసవమునకు సిద్ధముగా ఉండవలెను.

న తీక్ష్ణం గ్రాహిశూలేషు క్షిప్రం నారీ ప్రజాయతే।
విలమ్బితాభిరావీభిర్గర్భః క్లేశయతే స్త్రియమ్ ॥

ప్రసవవేదన తీక్షణముగా ఉన్నపుడు గర్భిణి శీఘ్రముగా ప్రసవించును. ప్రసవవేదన ఆలస్యం అయినచో సరిగా రానిచో గర్భమునకు గర్భిణీకి అత్యంతక్లేశం అగును.

కేచిదస్యామవస్థాయాం వ్యాయామం ముసలాదికమ్ ।
జృంభా చంక్రమణాద్యం చ భిషజో బ్రువతే హితమ్ ॥

కొందరు వైద్యులు ప్రసవవేదనలు ఆలస్యం అయినపుడు ముసలకము మొదలగు వాటి ద్వారా వ్యాయామము జృంభ, చంక్రమణము చేయించవలెను. అని చెప్పిరి.

వర్జనీయం తు తత్ సర్వం భగవానాహ కశ్యపః ।
నార్యాః ప్రసవకాలే శరీరముపపద్యతే ॥

త్రయో దోషాః ప్రకుప్యంతి విచాల్యంతే చ ధాతవః ।
గర్భిణీ తదవస్థా హి యత్నధార్యా విశేషతః ॥

కాని భగవాన్ కశ్యపుడు పైక్రియలు నిషిద్ధములని చెప్పెను. ఎందుకనగా ప్రసవకాల సమయమున స్త్రీ శరీరము అత్యంత మృదువై, వాతపిత్తకఫములు ప్రకుపితమై ధాతువులు స్థాన విచలితమై ఉండును. గర్భిణి ఈ అవస్థను అతి ప్రయత్నముగా ధారణ చేయవలెను.

అధికం సౌకుమార్యం హి గర్భిణ్యాః క్లేద్యమేవ చ।
స్రావకాలే విశేషేణ విషాద భయసంశ్రయః॥
ఏకపాదో యమకులే పాద ఏక ఇహ స్థితః।
దృష్ట్వా దుఃఖం స్త్రియస్తస్యా ఇత్యేవం బ్రువతే మిథః॥

ఈ సమయం నందు గర్భిణి అత్యంత సుకుమారముగా ఉండును. క్లేదము వృద్ధిచెంది ఉండును. పైక్రియల వలన గర్భస్రావం జరిగినపుడు విషాదము, భయముగా ఉండును. ఇతర స్త్రీలు ఆమెను చూచి ఒక పాదము యమలోకం నందు, ఒకపాదం భూమిపై చెప్పుదురు.

తస్యాస్త్వస్యామవస్థాయాం వ్యాయామో న ప్రశస్యతే।
వ్యాయామః సేవ్యమానో హి గర్భిణీమాశు నాశయేత్॥
అతి చఙ్క్రమణేనాపి హన్యాద్గర్భముపస్థితమ్।
అత్యయం ప్రాప్నుయాద్ఘోరం దేహాంతకరణం మహత్।

కావున గర్భిణికి ఈ అవస్థలో వ్యాయామము హితకరం కాదు. వ్యాయామము వలన గర్భిణికి మృత్యువు సంభవించ వచ్చును. అతి చంక్రమణము వలన గర్భము నష్టమొందును. ఆ స్త్రీని అంతమొందించు ఘోరభయంకర వ్యాధి అగును.

ఉపవిష్టాఽసకృత్తస్మాదనిర్విణ్ణాత్రపాన్వితా।
వృద్ధస్త్రీద్రవ్యసంపన్నా ప్రజాయేత ప్రజార్థినీ॥

కావున ప్రసవేచ్ఛ కలిగిన స్త్రీ ప్రసన్న మనస్కురాలై లజ్జారహితమై వృద్ధస్త్రీలతో కూడి ధనసంపన్న యుక్తమై చాలాసార్లు ప్రసవము చేసిన స్త్రీలతో ప్రజననము చేయించుకొనవలెను.

వచా లాఙ్గలికీ కుష్ఠం చిరబిల్వోలచిత్రకాః।
మూర్ఛితం ముఖరాజిఘ్రేత్తథా శీఘ్రం ప్రజాయతే॥

ఆజిఘ్రేద్భూర్జధూపం వా సమేరోర్గుగ్గులోస్తథా।
అథ ప్రపద్యతే గర్భస్తథా క్షిప్రం విముచ్యతే॥
పార్శ్వసంధికటీపృష్ఠం తైలేనోష్ణేన మ్రక్షితమ్।
మృద్గీయురవకర్షేయుః శనైః ప్రాజ్ఞ్యః స్త్రియః సుఖాః॥

చిరకాలప్రసవ చికిత్స

వచ, లాంగలి, కుష్ఠ, కరంజ, ఏల, చిత్రక, వీటి చూర్ణంను పీల్చినచో శీఘ్రముగా ప్రసవము నొందును. భూర్జపత్రముల ధూపము, లేక సరళ దేవదారు, గుగ్గులు పీల్చినచో శీఘ్రముగా గర్భము తన స్థానము నుండి జారి క్రిందికి వచ్చును. మధ్య మధ్యలో నిపుణులైన స్త్రీలు సుఖోష్ణతైలముచే పార్శ్వ, సంధులు, కటి, పృష్ఠ ప్రదేశమున మెల్లగా అభ్యంగము చేయవలెను. మరియు అపకర్షణము చేయవలెను.

దుర్బలాం పాయయేన్మద్యమిత్యేకే, నేతి కశ్యపః।
పూర్వక్షిష్టా తథైవాస్యా యవాగూం తృషితా పిబేత్॥

పై చెప్పిన చికిత్స కన్న కొందరు వైద్యులు ఒకవేళ దుర్బలంగా ఉన్నచో మద్యమును త్రాగించవలెనని చెప్పెదరు. కాని కశ్యపుడు ఇది సరికాదని చెప్పెను. క్లాంతి, దప్పి అయినపుడు యవాగును త్రాగించవలెను.

యదా గర్భోదకం యోనౌ సశూలం సంప్రవర్తతే।
కాలేన చోదితో గర్భో విముచ్య హృదయోదరమ్॥
బస్తిశీర్ష మధోభాగమవగృహ్ణోతి జన్మని।
గ్లానిశ్చ జాయతేఽత్యర్థం యోన్యుత్పీడన భేదనమ్॥
ఇత్యేతైః కారణైర్విద్యాద్గర్భస్య పరివర్తనమ్।
అథాస్యాః ప్రసవశ్చేతి తతః పర్యఙ్క మారుహేత్॥
ప్రావారముపధానం వా . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . .

(ఇతి తాడపత్రపుస్తకే 89 తమం పత్రమ్)

ఎపుడైతే శూలసహితమైన గర్భోదకం యోని నుండి స్రవించునో అపుడు గర్భము హృదయప్రదేశం నుండి సడలి క్రిందికి వచ్చును. వస్తి శీర్షమును దాని క్రింది భాగమును తాకును. గ్లాని అధికముగా ఉండును. యోనిలో పీడనం వేదనానుభవం కలుగును. ఈ లక్షణములతో గర్భము క్రింది వైపు పరివర్తనం చెందినదని ప్రసవము కానున్నదని తెలుసికొనవలెను. ఇట్టి ఉపస్థిత ప్రసవస్త్రీని దుప్పటి దిండ్లుకల పీటపై పరుండబెట్టి ప్రవహణము చేయించవలెను.

**(శారీరస్థానస్యైతావానేవ భాగ ఉపలబ్ధః)**

# పఞ్చమం ఇంద్రియస్థానమ్

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

# ఓషధభేషజేంద్రియాధ్యాయః

**అథాత ఓషధ భేషజీయమింద్రియం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు ఔషధ భేషజేంద్రియ అధ్యాయం వ్యాఖ్యానించెదము అని కశ్యపుడు చెప్పెను.

**ఓషధం భేషజం ప్రోక్తం ద్విప్రకారం చికిత్సితమ్ ।**

**తయోర్విశేషం వక్ష్యామి భేషజౌషధయోర్ద్వయోః ॥ 3 ॥**

చికిత్స రెండు ప్రకారములుగా చెప్పబడినది. ఒకటి ఔషధ చికిత్స రెండు భేషజ చికిత్స. ఇపుడు ఈ రెంటి యొక్క భేదములను చెప్పెదను.

**ఓషధం ద్రవ్య సంయోగం బ్రువతే దీపనాదికమ్ ।**

**హుతవ్రతతపోదాన శాంతికర్మ చ భేషజమ్ ॥ 4 ॥**

ఔషధ భేషజ భేదము. దీపనాది ద్రవ్యసంయోగముచే చేయబడు చికిత్స ఔషధం అనబడును. మరియు హోమ వ్రత, తప, దాన, శాంతికర్మాదులు భేషజం అనబడును.

**ఉభయం తద్యదా జంతో: కృతం న కురుతే గుణమ్ ।**
**క్షణాయురితి సంజ్ఞాత్వా న చికిత్సేద్విచక్షణ: ॥ 5 ॥**

పై రెండు చికిత్సల ద్వారా రోగికి లాభం కలుగనిచో బుద్ధిమంతుడైన వ్యక్తి అతడు క్షీణాయుడని చికిత్స చేయకూడదు.

**యస్య గోమయచూర్ణాభం చూర్ణం మూర్ధని జాయతే ।**
**సస్నేహం భ్రశ్యతే చైవ మాసాంతం తస్య జీవితమ్ ॥ 6 ॥**

ఏ మనుష్యునికైతే తలపై పేడచూర్ణం వంటి స్నిగ్ధ చూర్ణం ఏర్పడునో మరియు స్వయం విలీనం అగునో అతడు ఒక మాసం జీవించునని తెలుసుకోవలెను.

**కుక్షి: స్నాతానులిప్తస్య పూర్వం యస్య విశుష్యతి ।**
**ఆర్ద్రేషు సర్వగాత్రేషు మాసార్ధం తస్య జీవితమ్ ॥ 7 ॥**

ఏపురుషునికైతే స్నానము అను లేపనం తర్వాత అన్ని అంగములు పచ్చిగా ఉన్నప్పటికి మొదలు కుక్షి పై భాగం ఎండిపోయినచో అతడు 15 దినములు జీవించును.

**స్వపాధిపానగో నాశో జ్యోతిషాం పతనాని చ ।**
**అగ్నిదాహోపశాంతిశ్చ పతనం గృహవృక్షయో: ॥ 8 ॥**
**గృహాటవీ ప్రవేశశ్చ స్వప్నం స్వప్నే విగహితమ్ ।**
**కృష్ణాం దండధరాం నగ్నాం ముండాం లోహితలోచనామ్ ॥ 9 ॥**
**స్వప్నే దృష్ట్వైవ జానీయాద్యమదూతానుపస్థితాన్ ।**

స్వప్నంలో పర్వతముల నాశం, ప్రకాశించు పదార్థములు క్రింద పడిపోవుట అగ్ని దాహముచే శాంతి, గృహము వృక్షములు పడిపోవుట గుహలో, అడవిలో ప్రవేశించుట, నిందిత స్వప్నమును చూచుట, నల్లటి రంగుకల, దండధారణము కలిగి ముండిత శిరస్సు, ఎర్రని నేత్రములు కలిగిన స్త్రీని చూచునో అతడు మృత్యువును సమీపించుచున్నాడని తెలుసు కోవలెను.

**దీర్ఘకేశస్తనవతీం విరాగకుసుమాంబరామ్ ॥ 10 ॥**

**స్వప్నే దృష్ట్వా స్త్రియం కృష్ణాం కాళరాత్రీం నివేదయేత్।**

స్వప్నములో పొడుగు వెంట్రుకలు, పొడుగుస్తనములు పొడుగు నఖములు కలిగి విరాగ పుష్పము నక్షత్ర యుక్తమై నల్లని స్త్రీని చూచునో అది కాళరాత్రి అనగా అంతిమ రాత్రి అని గ్రహించవలెను.

**గంధాన్ పుష్పాణి వాసాంసి యా రక్తాని నిషేవతే ॥ 11 ॥**
**యదా స్వప్నే శిశుర్వాఽపి తదా స్కందగ్రహోద్భయమ్।**
**మయూరం కుక్కుటం బస్తం మేషం వాయోఽధిరోహతి ॥ 12 ॥**
**రక్తార్చితః సహైశ్చైర్వా తత్రాపి స్కందతో భయమ్।**
**ఘణ్టాం పతాకాం యః స్వప్నే విధ్వస్తాం భువి పశ్యతి ॥ 13 ॥**
**శయనం శోణితాక్తం వా తత్రాపి స్కందతో భయమ్।**

స్కంధగ్రహాక్రాంతం అయిన శిశువు తల్లి లేక శిశు స్వప్నంలో గంధయుక్త వస్తువులు ఎర్రని పుష్పములు మరియు వస్త్రములను ధరించుట లేక నెమలి. కోడి. మేక, గొర్రెపై స్వారి చేయుట రక్తచందనంచే అతడి శరీరం అర్చితం అగుట లేక గంటలు, పతాకము, భూమిపై పడి నశించుట, శయన వస్త్రములు రక్తముచే తడిసి ఉండుట. వీటి వలన స్కంధగ్రహము కలుగునని తెలిసికొనవలెను.

**రక్తపుష్పామ్బరధరా రక్తచందనరూషితా ॥ 14 ॥**
**నృత్యతే సహ భూతైర్వా స్కందాపస్మారతో భయమ్।**

స్వప్నంలో తల్లి ఎర్రని పుష్పములు, వస్త్రములు ధరించి, రక్తచందనం లేపనం చేసికొని పిశాచములచే నృత్యము చేస్తున్నట్లుగా చూసినచో స్కంధాపస్మారము వలన భయం అని తెలుసుకొనవలెను.

**రక్తపద్మవనం ప్రాప్య ధాత్ర్యాత్మానం యదాఽర్చతి ॥ 15 ॥**
**బాలం వా పద్మమాలాభిస్తదా స్కందపితుర్భయం।**

ధాత్రి ఎర్రని కమల వనంలో ప్రవేశించి పద్మమాలలచే తననుమరియు బాలున్ని అర్చనచేసినచో స్కంధం యొక్క పితాభయంగా గుర్తించవలెను.

**రక్తపుష్పవనం ధాత్రీ స్వప్నేఽగ్నిం వా యదా విశేత్ ॥ 16 ॥**

**దహ్యతే వాఽగ్నినా బాలః పౌండరీకాద్భయం తదా ।**

ధాత్రి స్వప్నములో ఎర్రని పూలవనంలో అగ్నిలో ప్రవేశించి ఆమె శిశువు అగ్నిలో దహింపబడినచో పుండరీక గ్రహభయంగా తెలుసుకొనవలెను.

**''సముద్రాదిషు తోయేషు నిమగ్నే రేవతిభయమ్'' ॥ 17 ॥**

స్వప్నంలో సముద్రము - జలంలో బాలుడు మునిగినచో రేవతీ భయంగా తెలుసుకొనవలెను.

**శుష్కకూపనదీదర్శం నిహన్యాచ్ఛుష్కరేవతీ ।**
**మాంసాదాన్ పక్షిణో దృష్ట్వా శకున్యాబధ్యతే శిశుః ॥ 18 ॥**

స్వప్నంలో ఎండిన బావులు, నదులు, చూసినచో, శిశువు శుష్కరేవతిచే మరణించును. స్వప్నంలో మాంసభక్షి పక్షులను చూసినచో శకుని గ్రహం ద్వారా మరణం చెందును.

**అవడీనాభిదష్టస్తు సద్యో మరణమృచ్ఛతి ।**
**హరితాలాదిభీ రంగైర్మణ్డితః పీతకాంబరః ॥ 19 ॥**
**మాంసలోఽలఙ్కృతః స్వప్నే తం హంతి ముఖమండికా ।**

బాలుడు స్వప్నంలో ఏదైనా పక్షిద్వారా కాటు వేయబడినచో అతడు ముఖమండికా గ్రహము వలన శీఘ్రముగా మరణించును. స్వప్నంలో హరితాలము మొదలగు రంగులతో ఆకాశము పసుపు వర్ణముగా కనపడినచో మాంస సేవనం అలంకార భూషితం అయినచో ముఖమండిక వలన మరణించును.

**నక్షత్రగ్రహచంద్రార్కతారకాఽక్షికనీనికాః ॥ 20 ॥**
**దృష్ట్వా ప్రపతితాః స్వప్నే పూతనాభ్యో భయం భవేద్ ।**

స్వప్నంలో నక్షత్రములు, గ్రహములు, చంద్ర, సూర్య, కనీనికము, క్రిందపడినట్లుగా చూచినచో పూతనగ్రహము వల్ల మరణించును.

**సర్వాణ్యేతాని రూపాణి నైగమేష్యాం ప్రపశ్యతి ॥ 21 ॥**

పై చెప్పిన అన్ని స్వప్నములు నైగమేష గ్రహంలో కలుగును.

**కీటవృశ్చికసర్పైర్వా దష్టః స్యాద్విషమృత్యుకః ।**
**శ్వభిర్దష్టైః ఖరైర్వాపి దక్షిణాం యాతిముణ్డితః ॥ 22 ॥**

**కృష్యతే మృద్యతే తైర్వా జ్వరస్యాంతస్తదుచ్యతే ।**

స్వప్నంలో కీటకములు, తేలు, పాము, ద్వారా కాటువేయబడి మరణించినచో లేక ముండితం అయిన కుక్క, దుష్టప్రాణి గాడిద ద్వారా దక్షిణ దిశవైపు తీసికుపోబడినచో అతడు జ్వరము ద్వారా మరణించును.

**ప్రార్థితం కల్పితం దృష్టమనుభూతం శ్రుతం చ యత్ ॥ 23 ॥**

**భావితః పశ్యతి స్వప్నే హ్రస్వం దీర్ఘం దివా చ యత్ ।**

**అఫలాః సర్వ ఏవైతే నిదానోక్తాస్తు దోషజాః ॥ 24 ॥**

**స్వప్నప్రకారములు :-**

1. ప్రార్థితం. 2. కల్పితం 3. దృష్టం 4. అనుభూతము,
5. శ్రుతం 6. భావితం 7. అతిచిన్నవి 8. అతిదీర్ఘమైనవి
9. దినమునందు కలుగు స్వప్నములు 10. నిదాన స్థానమున చెప్పిన దోషజములు ఇవన్ని నిష్ఫలములు.

**యథా తు ఫలవాన్ స్వప్నో వృద్ధజీవక ! తచ్ఛృణు ।**

**అదృష్టమశ్రుతానుక్తమకల్పితమభాషితమ్ ॥ 25 ॥**

**కార్యమాత్రం చ యః స్వప్నో జీర్ణాంతే ఫలవాంస్తు సః ।**

**ఏతాంశ్చాన్యాంశ్చ దుస్స్వప్నాన్ దృష్ట్వా రోగీ వినశ్యతి ॥ 26 ॥**

**స్వస్థస్తు సంశయం గత్వా ధర్మశీలో విముచ్యతే ।**

ఓ వృద్ధజీవకా ఫలవంతములగు స్వప్నములను వినుము.

1. అదృష్టము - ఎపుడూ చూడనిది.
2. అశ్రుతము - ఎపుడూ విననిది.
3. అనుక్తము - ఎప్పుడూ చెప్పనిది
4. అకల్పితము - ఎపుడూ కల్పించబడనిది.
5. అభాషితా - ఎపుడూ భాషణము చేయబడనిది.

ఈ స్వప్నములు ఫలవంతములు అగును. అన్యదుస్స్వప్నములను చూచినచో రోగి నశించును. స్వస్థుడు రోగపీడితుడు అగును. వీటి ద్వారా కేవలము ధర్మపరాయణుడైన వ్యక్తి మాత్రమే తప్పించుకొనును.

**యద్యదేవ ద్విజాదీనాం స్వప్నే శీతకృశాత్మనామ్ ॥ 27 ॥**
**మలినాంబరపుష్పాణాం దర్శనం న ప్రశస్యతే ।**
**తేషామేవ తు హృష్టానాం శుద్ధపుష్పాంబరాత్మనామ్ ॥ 28 ॥**
**దర్శనం శస్యతే స్వప్నే తైశ్చ సంభాషణం శుభమ్ ।**

స్వప్నములో శీత కృశ శరీరము గల బ్రాహ్మణులు మలిన వస్త్రములు మలిన వర్గ పుష్పములు ధరించినట్లుగా కనపడుట అప్రశస్తము స్వప్నములో ప్రసన్నశుద్ధ పుష్పములు వస్త్రములు ధరించినట్లు గాంచినచో అది శుభప్రదము.

**ప్రాసాద వృక్షశైలాంశ్చ హస్తిగోవృషపురుషాన్ ॥ 29 ॥**
**అధిరోహంతి యే స్వప్నే తేషాం స్వస్త్యయనం కృతమ్ ।**
**సూర్యసోమాగ్నివిప్రాణాం నృణాం పుణ్యకృతాం గవామ్ ॥ 30 ॥**
**మత్స్యామిషస్య చాషస్య దర్శనం పుణ్యముచ్యతే ।**

స్వప్నములు భవనములు, వృక్షములు, పర్వతములు, స్వప్నంలో సూర్య, చంద్ర, అగ్ని, విప్ర, పుణ్యాపురుషులు, గో, మత్స్యమాంసం, చాష అను చేప శుభములుగా చెప్పబడినవి. బ్రాహ్మణులు, పుణ్యా పురుషులు గో, మత్స్య, మాంస, చాషమనుచేప దర్శనము శుభముగా చెప్పబడినది.

**శుక్ల పుష్పా దర్శచ్ఛత్ర గ్రహణం తోయలంఘనమ్ ॥ 31 ॥**
**స్వ రక్త దర్శనం చైవ సురాపానం చశస్యతే ।**

స్వప్నములో శ్వేత పుష్పములు, అర్ధము, గొడుగు, నీరుతోడుట స్వరక్త దర్శనము, సురాపానము కనపడినచో ప్రశస్తము.

**గవాశ్వరథయానం చ యానం పూర్వోత్తరేణ చ ॥ 32 ॥**
**రోదనం పతితోత్థానం రిపూణాం నిగ్రహస్తథా ।**
**పఙ్కకూపగృహేభ్యశ్చ సముత్తారోఽధ్వనస్తథా ॥ 33 ॥**
**ఏవంవిధాని చాన్యాని సిద్ధయే మునయోఽబ్రువన్ ।**

ఆవు అశ్వరథప్రయాణము తూర్పు ఉత్తరదిశలవైపు వెళ్లుట, ఏడ్చుట, క్రింద పడి లేచుట, శత్రునాశనము, బురద, బావులు, గృహములు, మార్గమును దాటుట ఇలాంటి అన్యస్వప్నములు ఫలవంతములని మునులు చెప్పినారు.

అదారుణత్వం రోగాణాం వైద్యభైషజ్యసంభవమ్ ॥ 34 ॥
ధృతిర్జన్మానుకూల్యం చ సత్త్వం ధర్మశ్చ భూతయే ।

ఈ విధమైన స్వప్నములతో రోగము భయంకరము గాదు. వైద్యుడు ఔషధము ద్వారా స్వస్థుడగును. ధారణశక్తి వృద్ధినొంది జీవితమనుకూలముగా ఉండును. సత్త్వ, ధర్మ కళ్యాణ వృద్ధి కల్గును.

దృష్ట్వా స్వప్నాన్ దారుణాన్వేతరాన్ వా
ప్రాతః స్నాతః సర్షపానగ్నివర్ణాన్ ।
హుత్వా సావిత్ర్యా సర్పిషాక్తాంస్తిలాంశ్చ
ప్రాతః పాపైర్ముచ్యతే వ్యాధిభిశ్చ ॥ 35 ॥

దారుణమైన స్వప్నములు చూచినపుడు స్నానము ద్వారా పవిత్రమై అగ్ని సమానవర్ణమైన ఆవాలను ఘృతయుక్తమైన నువ్వులను గాయత్రీ మంత్రము ద్వారా అగ్నిలో ఆహుతి చేయవలెను. తద్వార పవిత్రమై పాపములు వ్యాధులు తొలగి పోవును.

కౌమారభృత్యమతివర్ధనముక్తమేత-
జ్ఞాత్వా హి దేహగత మింద్రియమాది రూపైః ।
శ-శ్చికిత్సితపరాంస్తు వివర్జయధ్వం
శాస్త్రం చ ధర్మమతయః పరిపాలయధ్వమ్ ॥ 36 ॥

కౌమర భృత్యము శ్రేష్ఠమైనదిగా చెప్పబడినది. ప్రారంభ లక్షణములలో రోగి దేహగత అరిష్ట లక్షణములు తెలుసుకొని రోగిని వర్జించవలెను ధర్మవంతుడై శాస్త్రము ననుసరించవలెను. ధర్మ కర్మ శాస్త్రములలో మనసు లగ్నము చేయవలెను. తద్వార లాభము చేకూరును.

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

అని భగవంతుడైన కశ్యపుడు చెప్పెను.

వృద్ధ జీవకీయే కౌమారభృత్యే వాత్స్య ప్రతి సంస్కృతే ఇంద్రియస్థానే
ఔషధ భేషజీయం నామేంద్రియమ్ ॥
సమాప్తాని చేంద్రియాణి ॥

# షష్ఠం చికిత్సిత స్థానమ్

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## జ్వరచికిత్సితాధ్యాయః

**అథాతో జ్వరచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇప్పుడు జ్వర చికిత్సను వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ప్రజాపతిం సమాసీనమృషిభిః పుణ్యకర్మభిః।**

**పప్రచ్ఛ వినయాద్విద్వాన్ కశ్యపం వృద్ధజీవకః ॥ 3 ॥**

పుణ్యకర్ములైన ఋషులతో ఆసీనుడైన ప్రజాపతి కశ్యపునుద్దేశించి వృద్ధ జీవకుడీ విధముగా అడిగెను.

**సూత్రస్థానే భగవతా నిదిష్టో ద్వివిధో జ్వరః।**

**పునరష్టవిధః ప్రోక్తో నిదానే తత్త్వదర్శినా ॥ 4 ॥**

భగవాన్! సూత్రస్థానములో జ్వరము 2 విధములుగా తత్త్వ దర్శి మీరు చెప్పినారు. నిదాన స్థానములో 8 విధములుగా చెప్పబడినది.

తేషాం జ్వరాణాం కతమో జాతమాత్రస్య జాయతే ।
పూర్వరూపం చ రూపం చ కిఞ్చ తస్య చికిత్సితమ్ ॥ 5 ॥
ఇతరేషాం జ్వరాణాం చ పూర్వరూపం సలక్షణమ్।
చికిత్సితం చ కిం తేషామామజీర్ణజ్వరేషు చ ॥ 6 ॥
క్షీరపస్య చ కిం పథ్యం పథ్యం కించాన్నభోజినః ।
క్షీరాన్నభోజినః కించ జ్వరితస్య శిశోర్హితమ్ ॥ 7 ॥
కాం చ వృత్తిం . . . . . . . . . . . . . . . . .

(ఇతి తాడపత్రపుస్తకే 92 తమం పత్రమ్)

నవజాత శిశువులలో పైచెప్పిన ద్వివిధ అష్టవిధ జ్వరములలో ఏ జ్వరము సంభవించును. ఆ జ్వరము యొక్క పూర్వరూప రూప, చికిత్సలేమి? అన్య జ్వరముల పూర్ణరూప లక్షణ చికిత్సలేమి? ఆమజ్వరము మరియు జీర్ణ జ్వరములో క్షీరప, అన్నభోజి, క్షీరాన్నభోజులకు ఏమి పథ్యము? ఆ జ్వరము యొక్క ప్రవృత్తి ఏమి?

# గర్భిణీచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

సంయోజ్య మధునా శీతం క్షీరం మధురసాధికమ్ ।
శర్కరా మధు తైలం చ యష్టీమధుకఫాణితమ్ ॥
ఏతే హి లోహితా ఘ్నంతి తథైవ పరికర్తికామ్ ।

పరికర్తిక : మధురద్రవ్యములతో సిద్ధము చేయబడిన క్షీరమును శీతలముచేసి అందులో తేనె తైలము శర్కర యష్టిమధు ఫాణితము కలిపి ఇవ్వవలెను.

ఫాణితం తిలకల్కం చ శర్కరా మధుకం తథా ॥
తండులోదక సంయుక్తం సద్యో హంతి ప్రవాహికామ్ ।
కాశ్మర్యవృక్షత్వక్కల్కం శ్యామామూలం తథైవ చ ॥
యవాగూం దధిమండేన సిద్ధామల్పఘృతాం పిబేత్ ।
కిరాతతిక్తకం లోధ్రం యష్టీమధుకమేవ చ ॥
పాతవ్యం మధుసంయుక్తం సద్యో హన్తి ప్రవాహికామ్ ।

ప్రవాహికా : ఫాణితము, తిలకల్కము శర్కర యష్టిమధును తండులోదకముతో ఇవ్వవలెను. గంభారి త్వక్ కల్కము త్రివృత్, యవాగూ పెరుగు యొక్క మండముతో కొంచెము ఘృతము కలిపి ఇవ్వవలెను. కిరాతతిక్త లోధ్ర యష్టి మధు చూర్ణమును తేనెతో ఇవ్వవలెను.

వర్షాభూమూల నిష్క్వాథం యోజయేద్దేవదారుణా ॥
తత్ పిబేన్మధుసంయుక్తం శూనా స్త్రీ మూర్వయా సహా ।

శోథ : పునర్నవా మూల క్వాథములో దేవదారు చూర్ణము మూర్వ తేనె కలిపి సేవించవలెను.

పిప్పల్యజోర్కమూలాని వాజిలేణ్డరసం తథా ॥
మాహిషేణ పిబేద్దధ్నా కామలాయాం చికిత్సితమ్ ।

కామలా : పిప్పలి, ఊడుగవేరును గుఱ్ఱము యొక్క మలమును పిండిన రసములో కలిపి, గేదె పెరుగుతో సేవించవలెను.

మాతులుఙ్గరసః పేయః సైంధవేన సుయోజితః ॥
హృది శూలస్య భైషజ్యం శ్రేష్ఠమిత్యాహ కశ్యపః ।
పిప్పలీమూలకల్కస్తు పత్రం గంధప్రియఙ్గవః ॥
మాతులుఙ్గరసశ్చైవ హృదిశూలస్య భేషజమ్ ।
ప్రియఙ్గవోఽథ పిప్పల్యో భద్రముస్తం హరేణవః ॥
క్షౌద్రం బదరచూర్ణం చ షడఙ్గం హృదయౌషధమ్ ।

హృదయరోగము : మాతులుంగ రసములో సైంధవలవణమును తగిన ప్రమాణములో కలిపి సేవించిన హృత్ శూలలో శ్రేష్ఠమని కశ్యపుడు చెప్పెను. పిప్పలీమూలకల్కము, తేజపత్ర, గంధప్రియంగును మాతులుంగ రసముతో సేవించవలెను. ప్రియంగు పిప్పలి భద్రముస్త హరేణు మధు, రేగు పండ్లు ఈ 6 హృదయ రోగ ఔషధములు.

స్నిగ్ధో మాంసరసః పథ్యః సైంధవేనావచూర్ణితః ।
మాహిషే షష్టికా వాఽపి స్యాదన్లే త్వచి మారుతే ।

త్వక్ గత వాయు రోగములో సైంధవలవణము స్నిగ్ధ మాంసరసము షష్టికధాన్యము గేదె పెరుగుతో సేవించవలెను.

భద్రదారుహరీతక్యౌ సైంధవం కుష్ఠమేవ చ ।
సఫాణితం ఘృతం చైవ లేహ ఊర్ధ్వానిలాపహః ।

ఊర్ధ్వవాతములో దేవదారు హరీతకి సైంధవలవణము కుష్ఠ ఫాణితంలో నెయ్యి కలిపి అవలేహము చేసి సేవించవలెను.

**పిప్పల్యో గైరికం భార్గీ హిఙ్గు కర్కటకీ తథా।**
**సమాక్షికో భవేల్లేహో హిక్కా-శ్వాస నిబర్హణః।**

**హిక్కా-శ్వాస :** పిప్పలి, గైరికము, భారంగి, హింగు, కర్కాటక శృంగి చూర్ణములు మధుతో కలిపి సేవించవలెను.

**పిప్పలీ పిప్పలీమూలం ముస్తా నాగరమేవ చ।**
**దీపనీయం పిబేదేతం పయసా శర్కరాఽన్వితమ్॥**

పిప్పలి పిప్పలీమూలము ముస్తా శుంఠిచూర్ణమును శర్కరక్షీరము కలిపి సేవించిన అగ్ని దీప్తమగును.

**నిత్యం స్నాతా చ హృష్టా చ శుక్ల వస్త్రధరా శుచిః॥**
**దేవవిప్రపరా సౌమ్యా గర్భిణీ పుత్రభాగినీ।**

**నైవోన్నతా న ప్రణతా న గురుం ధారయేచ్చిరమ్॥**
**ఉద్వేజనం తథా హాస్యం సంఘాతం చాపి వర్జయేత్।**

**గర్భిణీ ఆచరణములు :** పుత్రేచ్ఛగల గర్భిణీ నిత్యస్నానము, ప్రసన్నము శుభ్రవస్త్రధారణ, మనసు పవిత్రముగా నుంచుకొనుట, దేవతలు బ్రాహ్మణులను సన్మానించుట, సౌమ్యముగా నుండుట, చేయవలెను. ఉన్నతముగా ఎక్కుట, ఎక్కువగా వంగుట, భారమును ఎత్తుట వణకుట, ఎక్కువ నవ్వుట, ఆఘాతము వీటిని చేయకూడదు.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః॥**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ఇతి గర్భిణీ చికిత్సితమ్।**

# దుష్ప్రజాతాచికిత్సితాధ్యాయః

**అథాతో దుష్ప్రజాతాచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇప్పుడు దుష్ప్రజాతా చికిత్సితాధ్యాయమును వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**యే స్త్రీణాం దుష్ప్రజాతానాం వ్యాధయః సంభవంతి హి ।**
**నామతస్తాన్ ప్రవక్ష్యామి తేషాం చైవ చికిత్సితమ్ ॥**

దుష్ప్రజాతకు సంబంధించిన రోగముల పేర్లు వర్ణన చికిత్స చెప్పెదను.

**యాః కృచ్ఛ్రేణ ప్రజాయంతే ప్రసూతాశ్చామయంతి యాః ।**
**స్నేహ స్వేదైస్తతస్తాసాం క్షిప్రం వాయుః ప్రశామ్యతి ॥ 4 ॥**
**యవాగూం దీపనీయాం తు స్మృతిమాన్ దాతుమర్హతి ।**
**యథా శేతే సుఖం నారీ నీరుజా శయనే సుఖే ॥ 5 ॥**

కష్టపూర్వక ప్రసవము మరియు దానికి సంబంధించిన వ్యాధులు స్నేహ స్వేదనముద్వారా శీఘ్రముగా ప్రకోపించిన వాతము శాంతినొందును. బుద్ధిమంతుడైన వ్యక్తి దీపనీయ యవాగును ఇవ్వవలెను. తద్వార ఆస్త్రీ రోగ రహితమై సుఖముగా శయనించును.

రాత్రౌ నిర్గమనాత్రాసాత్ సహసోత్పతనాదపి ।
ఈర్ష్యాశోకభయక్రోధాన్నానావేగవిధారణాత్ ॥ 6 ॥

ఏతైశ్చాన్యైశ్చ నారీణాం వ్యాధయః సంభవంతి హి ।
సూతికానాం దివాస్వప్నాదజీర్ణాధ్యశనాదపి'' ॥ 7 ॥

రోగనిదానము : రాత్రులందు బయట తిరుగుట, భయము, సాహసము, పడుట, ఈర్ష్య, శోక, భయ, క్రోధము, వేగ ధారణములు దివాస్వప్నము అజీర్ణము అధ్యశనము మొదలగు కారణముల వలన ప్రసూత స్త్రీలో రోగములు కల్గును.

యోనిపృష్ఠకటీభేదశాఖావాయురసృగ్దరః ।
వాతాష్ఠీలా చ గుల్మశ్చ హృది శూలం ప్రవాహికా ॥ 8 ॥
పురీషమూత్రసంరోధ ఆధ్మానం శూలమేవ చ ।
శూయతే దుష్యతే యోనిర్యోనిశూలం చ దారుణమ్ ॥ 9 ॥
వేపథుశ్ఛర్దనం మోహో మన్యాస్తమ్భో హనుగ్రహః ।
జ్వరాతిసారో వైసర్పో దద్రుపామా విచర్చికాః ॥ 10 ॥
కిటిభాన్యథ విస్ఫోటా గాత్రే చార్ధ శిరోరుజా ।
హృద్రోగాశ్చాక్షి రోగాశ్చ ప్లీహా శ్వయథుకామలే ॥ 11 ॥
ఏతే చాన్యే చ బహవో దుష్ప్రజాతాశరీరజాః ।
వ్యాధయః సంప్రకుప్యంతి చికిత్సితమతః పరమ్ ॥ 12 ॥

రోగముల పేర్లు :- దుష్ప్రజాతస్త్రీలో యోని భేదము, పృష్ఠభేదము, కటిభేదము, శాఖావాయు, రక్తప్రదరము, వాతాష్ఠీల, గుల్మ, హృచ్ఛూల, ప్రవాహికా, పురీషరోధము, మూత్రరోగము, ఆధ్మానము, శూల, కంపము, వమనము, మోహము మన్యాస్తంభము, హనుగ్రహము, జ్వరము, అతిసారము, విసర్ప, దద్రు, పామ, విచర్చిక, కిటిభ, శరీరములో విస్ఫోటము, అర్ధావభేదము. హృద్రోగము, అక్షిరోగము, ప్లీహ, శ్వయథు, కామల, అన్యరోగములు కలుగును. తరువాత వీటి చికిత్స చెప్పబడును.

ద్వే పఞ్చమూలే భార్గీ చ మధుశిగ్రుః శతావరీ ।
ఉశీరం చందనం చైవ స్వదంష్ట్రా మదయంతికా ॥ 13 ॥
ద్వే బలే వసుకః పాఠా పయస్యా హ్యమృతా తథా ।
వృషాదనీ సుగంధా చ తథా కార్యా పునర్నవా ॥ 14 ॥

మూర్వా గృధ్రనఖీ ముస్తా మోరటస్తిల్వకస్తథా ।
ఇత్యేతాసాం తు మూలాని యథాలాభం సమానయేత్ ॥ 15 ॥

యవకోలకులత్థానాం త్రయః ప్రస్థాః సమాస్తతః ।
ఏతాన్యష్టగుణే తోయే పాచయేద్భిషగుత్తమః ॥ 16 ॥

అష్టభాగస్థితం తం తు పరిపూతం నిధాపయేత్ ।
తత్రావాపమిదం దద్యాన్ముష్టికాన్యౌషధాని తు ॥ 17 ॥

పిప్పలీ పిప్పలీమూలం చిత్రకం హస్తిపిప్పలీ ।
చవ్యం ద్వే రజనీ చైవ శృఙ్గవేరం వచాఽభయా ॥ 18 ॥

కుష్ఠం రాస్నాఽజమోదశ్చ విడఙ్గం మరిచాని చ ।
భద్రదారురథైలా చ భార్గీకుటజతండులాః ॥ 19 ॥

ఏతేషాం కార్షికా భాగా లవణానాం పలం భవేత్ ।
తైలప్రస్థం వసాప్రస్థం నిష్క్వాథో ద్విగుణో భవేత్ ॥ 20 ॥

క్షీరప్రస్థో దధిప్రస్థో జలప్రస్థస్తథైవ చ ।
మాతులుఙ్గామ్రపేశీనాం రసప్రస్థార్ధయోజితమ్ ॥ 21 ॥

శనైర్మృద్వగ్నినా సిద్ధమథైనమవతారయేత్ ।
అభ్యఙ్గనేషు పానేషు బస్తికర్మణి చోత్తమమ్ ॥ 22 ॥

యే తు వాతసముత్థానాః సూతికానాముపద్రవాః ।
సర్వేషాం శమనం శ్రేష్ఠమేతత్త్రై వృతముత్తమమ్ ॥ 23 ॥

చికిత్స – ద్విపంచమూలములు, భారంగి, మధు శిగ్రు, శతావరీ, ఉశీరం, చందనం, గోక్షురం, గోరింట, బలాద్వయం, వసుకం, పాఠా, జీవంతి, గుడూచి, ఇంద్రవారుణీ, నల్లజీరక, పునర్నవా, మూర్వ, రేగు, ముస్త, లోధ్ర, వీటి మూలములు యథాలభ్యముగా, రేగు, యవ, కుళత్థములు మూడు ప్రస్థములు తీసికొనవలెను. వీటిని 8 భాగముల జలంలో పక్వం చేయవలెను. అష్టమాంశము మిగిలినపుడు తీసి వడబోసి ఉంచుకొనవలెను. ఇందులో క్రింది ద్రవ్యములు ముష్టిక ప్రమాణంలో ప్రక్షేపములుగా చేయవలెను. పిప్పలి, పిప్పలీమూలం, చిత్రకము, గజపిప్పలీ, చవ్యము, హరిద్ర, దారుహరిద్ర, ఆర్ద్రకం, వచ, హరీతకి,

కుష్ఠ, రాస్నా, అజమోద, విడంగ, మరిచ, దేవదారు, చిన్నఏల, భారంగి, ఇంద్రయవ, ప్రత్యేకముగా ఒక కర్షము, పంచలవణములు ఒక పలము, తిలతైలం ఒక ప్రస్థము, వస ఒక ప్రస్థము, పాలు ఒక ప్రస్థము, పెరుగు ఒక ప్రస్థము, జలము ఒక ప్రస్థము. మాతులుంగము, మామిడి రసం అర్ధ ప్రస్థము వీటిని అన్నింటిని కలిపి మృదు అగ్నిపై మెల్లగా పక్వం చేసి ఉంచుకొనవలెను. ఇది అంజనార్థం, పానమునకు, వస్తికిని ఉత్తమము. ఇది ప్రసూత స్త్రీలలో వాతముచే ఉత్పన్నం అగు అన్ని ఉపద్రవములను శాంతింపచేయును కావున ఇది ఉత్తమ త్రైవృత యోగము అనబడును.

**ఏతేషామేవ సర్వేషాం కల్కం నిష్క్వాథ్య పాయయేత్ ।**
**యః కశ్చిత్ సూతికావ్యాధిస్తం త్రిరాత్రేణ సాధయేత్ ॥ 24 ॥**

పై చెప్పిన ద్రవ్య కల్కం క్వాథం చేసి సేవించినచో ప్రసూత వ్యాధులు మూడు దినములలో శాంతించును.

**ద్వే పఞ్చమూల్యౌ భార్గీ చ రాస్నా ద్వే చ పునర్నవే ।**
**శిగ్రుర్వ్యంసపదీ . . . . . . . . . . . . . . . . . .**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . .**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . .**

**(ఇతి తాడపత్రపుస్తకే 101 తమం పత్రమ్)**

# బాలగ్రహచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . శ్చాభియాచనమ్ ।
బ్రాహ్మణ్యభావాత్ కృద్ధాఽపి ప్రాహ స్వానుగ్రహం వచః ।
ఏషాం వ్యతిక్రమాణాం త్వం ఫలమాప్నుహి రేవతి ! ॥

సర్వగ్రహాణామేకా త్వం తుల్య వీర్య బలద్యుతిః ।
భవిష్యసి దురాధర్షా దేవానామపి పూజితా ॥

ఏ ఇంటిలో దేవయోగము పితృయోగము ఉండదో బ్రాహ్మణులు, అతిథులు సత్కరింపబడరో, ఆచారవ్యవహారములు పాటించరో ఆ ఇంటిలో ఏదో ఒక గ్రహము గుప్తరూపములో ప్రవేశించి బాలుడిని చంపును. బ్రాహ్మణ్య భావముతో ఉగ్రుడైనప్పటికి అనుగ్రహ పూర్వకముగ రేవతి నీవు ఈ వ్యతిక్రమ ఫలం పొందుము. వీర్యము, బలము సమానం అగుటచే నీవు అన్నిగ్రహముల కంటె దుర్ధర్షవి అగుదువు, మరియు దేవతలచే పూజింపబడుదువు.

నామభిర్బహుభిశ్చైవ త్వాం వక్ష్యంతి జనా భువి ।
వారుణీ రేవతీ బ్రాహ్మీ కుమారీ బహుపుత్రికా ॥
శుష్కా షష్ఠీ చ యమికా ధరణీ ముఖమణ్డికా ।
మాతా శీతవతీ కణ్డూః పూతనాఽథ నిరుష్ట్రికా ॥
రోదనీ భూతమాతా చ లోకమాతామహీతి చ ।
శరణ్యా పుణ్యకీర్తిశ్చ నామాని తవ వింశతిః ॥

ప్రపంచములో నిన్ను అనేక పేర్లతో పిలిచెదరు. వారుణీ, రేవతి, బ్రాహ్మీ, కుమారి, బహుపుత్రికా, శుష్కా, షష్ఠీ యమికా, ధరణీ, ముఖమండికా, మాతా, శీతవతి, కండూ, పూతనా, నిరుంచికా, రోదిని, భూతమాతా, లోక మాతామహీ, శరణ్యా, పుణ్యకీర్తి, ఇవి నీ ఇరవైపేర్లు.

**యే చ త్వాం పూజయిష్యంతి శ్రద్ధధానా జనా భువి ।**
**నైతేషాం సర్వభూతేభ్యో భవిష్యతి భయం క్వచిత్ ॥**

ప్రపంచంలో నిన్ను ఎవరు శ్రద్ధాపూర్వకంగా పూజించెదరో వారికి భూతభయం ఉండదు.

**సాయం ప్రాతశ్చ నామాని యో జపేత్తవ వింశతిమ్ ।**
**శుచిర్నరః ప్రజాస్తస్య వర్ధిష్యన్తి విహాత్మనః ॥**

ఎవరైతే ఉదయము, సాయంకాలము శుభ్రము పవిత్రమైన 20 నామములను జపించెదరో వారి సంతానము రోగరహితమై జీవించెదరు.

**తత ఉగ్రేన తపసా స్కంధమారాధయన్ పునః ।**
**తస్యా మనీషితం జ్ఞాత్వా రేవతీ మబ్రవీద్ గుహః ॥**

**భ్రాతౄణాం చ చతుర్ణాం వై పంచమో నందికేశ్వరః ।**
**భ్రాతా త్వం భగినీ షష్ఠీ లోకే ఖ్యాతా భవిష్యసి ॥**

తర్వాత రేవతి మనోగత ఇచ్ఛను తెలుసుకొని తీవ్ర తపస్సుద్వారా స్కంధమును పూజిస్తూ కార్తికేయుడు నలుగురు తమ్ములతో పాటు ఐదవ భ్రాతృడు నందికేశ్వరుడు, ఆరు నీవు భగినీ (అక్క) రూపములో ప్రసిద్ధులగుదురు అని చెప్పెను.

**యథా మాం పూజయిష్యంతి తథా త్వాం సర్వదేహినః ।**
**అస్మత్తుల్యప్రభావా త్వాం భ్రాతృమధ్యగతా సదా ॥**

ఏ ప్రకారముగా సంపూర్ణ ప్రాణకోటి నా పూజ చేయుదురో అదే విధముగా నిన్ను కూడా పూజిస్తారు. నాతో సమానమైన ప్రభాశాలివగు నీవు ఎల్లపుడు భ్రాతృలతో కలిసి ఉందువు.

**షణ్ముఖీ నిత్యలలితా వరదా కామరూపిణీ ।**
**షష్ఠీ చ తే తిథిః పూజ్యా పుణ్యా లోకే భవిష్యతి ॥**

నీవు ఆరుముఖముల దానివి ఎల్లపుడు ప్రసన్నురాలివై వరములను ఇచ్చుదానిని కామరూపిణివి అగుదువు. లోకములో పుణ్యకారకమగు షష్ఠీ తిథి యందు నీ పూజ చేయబడును.

**ఇత్యేవం భగినీ జజ్ఞే షష్ఠీ స్కందస్య ధీమతః ।**
**తస్మాత్ సా సతతం పూజ్యా సా హి మూలం సుఖాయుషోః ॥**

ఈ విధముగా షష్ఠీ (రేవతి) బుద్ధిమంతుడు అగు స్కంధుని యొక్క భగినీ రూపములో వెళ్ళును. కావున దానిని నిత్యం పూజింపవలెను. రేవతి సుఖము, ఆయువునకు మూలము.

**తస్మాచ్చ సూతికాషష్ఠీం పక్షషష్ఠీం చ పూజయేత్ ।**
**ఉద్దిశ్య షణ్ముఖీం షష్ఠీం తథా లోకేషు నందతి ॥**

కావున ప్రసవానంతరము ఆరవతిథి మరియు కృష్ణపక్షము శుక్లపక్ష తిథులయందు రేవతి పూజ చేయవలెను. ఈ విధముగా దేవతలు మరియు అసురుల ద్వారా కూడా పూజింపబడు రేవతి ప్రసిద్ధమయినది.

**ఇత్యేవం రేవతీ జజ్ఞే సురాసురసమస్కృతా ।**
**వృద్ధజీవక ! కర్మాణి శృణు తస్యాః ప్రధానతః ॥**

ఓ వృద్ధ జీవక ఇపుడు నీవు ఆ రేవతి యొక్క కర్మలను వినుము.

**జ్వరాతిసారో వైసర్పః పీడనేంద్రియదూషణమ్ ।**
**ఆనాహః శూలమరుచిర్మి . . . .నం శ్వాసకాసతృట్ ॥**
**నిద్రానాశోఽతినిద్రా చ ముఖపాకో వ్రణోద్భవః ।**
**ఏకాఙ్గకః పక్షవధః క్షీరాలసవిశూచికాః ॥**
**హిక్కా మూర్చా మదో మోహో రోదనం స్తబ్ధనేత్రతా ।**
**స్వరవర్ణాగ్నిభేదశ్చ పాండుత్వం కామలాఽరతిః ॥**
**క్షీరదూషణనాశౌ చ శిరోరుగ్ఘృదయద్రవః ।**
**నాసాక్షికర్ణరోగాశ్చ త్రాసకుఞ్చనరోదనమ్ ॥**

**యే చాన్యే చైవ వివిధా యే రోగా నానుకీర్తితాః ।**
**రేవతీరోషసంభూతా భూయిష్ఠం త ఉదాహృతాః ॥**

**రేవతి గ్రహం ద్వారా కలుగు రోగములు :**

జ్వరము, అతిసారము, విసర్ప, పీడ, ఇంద్రియ దూషణం, ఆనాహము, శూల, అరుచి, శ్వాస, కాస, తృష్ణ, నిద్రానాశము, అతినిద్ర, ముఖపాకము, వ్రణోత్పత్తి, ఏకాంగవాత, పక్షాఘాతం, క్షీరాలసకము, విశూచిక, హిక్క, మూర్ఛ, మద, మోహము, రోదనం, నేత్రస్తబ్ధము, స్వరభేదము, వర్ణభేదము, అగ్నిభేదము, పాండు, కామలా, అరతి, క్షీరదోషము, క్షీర నాశము, శిరశ్శూల, హృదయ ద్రవము, నాసారోగము, అక్షిరోగము, కర్ణరోగము, త్రాసము, కుంచనం, మొదలగు అన్యరోగములు కూడా కలుగును. ఇవి అన్ని రేవతి క్రోధము వలన ఉత్పన్నం అయినవని గ్రహించవలెను.

**తస్మాత్ సాధారణీం తస్యాః క్రియాం కుర్యాద్విచక్షణః ॥**
**అతశ్చ రేవతీమేకే గ్రహమేకే వదంత్యపి ।**

కావున బుద్ధిమంతుడగువాడు దీని యొక్క సాధారణ చికిత్స చేయవలెను. కొందరు రేవతినే సంపూర్ణ గ్రహముగా చెప్పెదరు.

**అశ్వగంధాఽజశృంగీ చ సారివే ద్వే పునర్నవే ॥**
**క్షుద్రా సహే విదారీ చ కషాయః పరిషేచనే ।**

**చికిత్స :-** అశ్వగంధ, మేషశృంగీ, సారిబాద్వయం, పునర్నవా ద్వయం, కంటకారి, మాషపర్ణీ, విదారికంద వీటి కషాయముతో పరిషేచనము చేయవలెను.

**పలఙ్కషా సర్జరసః కుష్ఠం గిరికదంబకః ॥**
**దేవదారు సమఞ్జిష్ఠం సురా తైలం సువర్చికా ।**
**నలదం తుంబరు త్వక్ చ సమభాగాని కారయేత్ ॥**
**ఏతేన గాత్రామభ్యజ్య తతః సంపద్యతే సుఖీ ।**

గుగ్గులు, సర్జరసము, కుష్ఠ, గిరికదంబము, దేవదారు, మంజిష్ఠ, సుర, తిలతైలం, సువర్చికా, జటామాంసి, తుంబురు, త్వక్, వీటిని సమభాగములుగా తీసికొని తైలపాకము చేసి అభ్యంగనము చేసిన వ్యక్తి స్వస్థుడగును.

**అశ్వకర్ణస్య పుష్పాణి ధాతక్యాస్తిందుకస్య చ ॥**

**కకుభస్య చ పుష్పాణి దాడిమస్య ధవస్య చ ।**
**త్వక్షీరీ మధుకం చైవ క్షీరేణ సహ పాచయేత్ ॥**
**తతో మాత్రం పిబేద్బాలస్తతః సంపద్యతేసుఖీ ।**

అశ్వకర్ణ పుష్పములు, ధాతకి, తిందుక, అర్జున, దాడిమ, మరియు ధవ వీటి పుష్పములను వంశలోచనవు, యష్టిమధు వీటిని క్షీరపాకం చేసి మాత్రానుసారముగా సేవించిన బాలుడు స్వస్థుడగును.

**ఏతేష్వేవ ఘృతం పక్వమతీసారమరోచకమ్ ॥**
**హంతి తృష్ణాఽరుచిచ్ఛర్దీః శర్కరామధుసంయుతమ్ ।**

పైన చెప్పబడిన అశ్వకర్ణాది ఔషధములతో ఘృతపాకము చేసి సేవించిన అతిసారము, అరుచి, నశించును. ఈ ఘృతములో శర్కరా, తేనె కలిపి ఇచ్చిన తృష్ణ, అరుచి వమనం శాంతించును.

**ఉలూకగృధ్రరోమాణి కట్వలాబూస్తథాఽజటీ ॥**
**యవాః శ్వేతా ఘృతం గవ్యం పేయోఽయం రేవతీనుదే ।**

గుడ్లగూబ, గ్రద్దవీటి రోమములు, కటు ఆలాబు, భూమ్యామ్లకి, శ్వేత యవలు, ఘృతములో కలిపి సేవించిన రేవతి రోగము నష్టమగును.

**వరుణారిష్టకా చోభౌ పుత్రజ్జీవకచి(త్ర)కౌ ॥**
**ఏతేషాం తు త్వచం బాలో మాతా ధాత్రీ చ ధారయేత్ ।**
**ఉపద్రవాంశ్చ శమయేద్దృష్ట్వా స్వైః స్వైశ్చికిత్సితైః ॥**
**నక్షత్రే చాస్య రేవత్యాం పుష్టికర్మాణి కారయేత్ ।**

వరుణ, నింబ, మహానింబ, పుత్రం జీవకము, చిత్రమూలము, వీటి త్వచను బాలుడు, మాతా, ధాత్రి ధరించవలెను. ఆయా చికిత్సల ద్వారా ఉపద్రవములను శాంతింప చేయవలెను. ఇవి కాక రేవతి నక్షత్రములో రేవతి పుష్టికర్మలు చేయవలెను.

**అతశ్చోర్ధ్వం ప్రవక్ష్యామి పూతనాయాశ్చికిత్సితమ్ ॥**
**యదుక్తం పూర్వభైషజ్యం తచ్చ సర్వం ప్రచారయేత్ ।**

తర్వాత పూతనాగ్రహ చికిత్స చెప్పెదము. రేవతి గ్రహములో చెప్పబడిన చికిత్స నంతయు ఇందులో చేయవలెను.

అసురోదుంధుభిర్నామ సురాసుర భయఙ్కరః ॥
స్కందమాయోధయన్మోహాత్ క్రుద్ధం దృష్ట్వా చ షణ్ముఖమ్ ।
వివేశ క్రౌఞ్చస్య గుహాం మాతులస్య మహాగిరేః ॥
స్కందస్తం చ మహాశైలం మాతులం తం చ దానవమ్ ।
శక్త్యా జఘాన యుగపత్తతో గృహావధాద్ గుహః ॥
ఆసీద్వర్ణ పరిభ్రష్టస్తం సమేత్య సురాసురాః ।
దిశః సముద్రాః సరితో మహాభూతాని తోయదాః ॥
పూత్యర్థం ధూపయామాసుస్తతః పూతోఽభవద్ గుహః ।
యస్మిన్ దేశే తు భగవాన్ పూతః స్కందో మహాబలః ॥
సంజజ్ఞే పూతనా తస్మాత్ సర్వలోకభయఙ్కరీ ।
తామబ్రవీద్ గుహః పుణ్యాం పూతనామగ్రతః స్థితామ్ ॥
యాహి త్వం భిన్నమర్యాదా(న్) చేత్యుక్తాఽఽహ తథాఽస్త్వితి ।
మలజా పూతనా క్రౌఞ్చీ వైశ్వదేవీ చ పావని ॥
పఞ్చనామేతి చాప్యుక్తా శృణు తస్యాశ్చికిత్సితమ్ ।

**పూతన** - దేవతలు, రాక్షసులలో అనగా అత్యంత శక్తిశాలి అగు దుందుభి రాక్షుసుడు కార్తికేయునిచే యుద్ధం చేయుచుండగా అతడి క్రోధం చూసి అజ్ఞానంతో అతడి మామ క్రౌంచిని యొక్క విశాల పర్వత గుహలో చొరబడెను. కార్తికేయుడు (స్కంద) తన శక్తితో ఒక్కసారిగా దుందుభి రాక్షసున్ని, క్రౌంచుడిని, విశాల పర్వతమును నష్టమొందించెను. ఈ విధముగా గుహను వధించుటచే అతడు గుహ అనబడును. ఈ యుద్ధము వలన కార్తికేయుని వర్ణనాశమైనది కావున అతని పవిత్రుని చేయుటకు దేవతలు, రాక్షసులు, దిశలు, సముద్రములు, నదులు, మహాభూతములు, మేఘములు అతని దగ్గరికెళ్ళి ధూపనం చేసిరి. ఈ విధముగా అతడు పవిత్రుడు అయ్యెను. ఏ దేశములో మహా బలి భగవాన్ స్కందుడు పవిత్రుడయినాడో ఆదేశము లోకులకు భయంకర పూతనాగ్రహరూపము ప్రసిద్ధం అయినది. అప్పుడు గుహుడు తన ముందున్న పుణ్యాకారకమైన పూతన

నుద్దేశించి నీవు భిన్న ఆచారముగల ( యజ్ఞబలిహోమాదులు చేయని వారిని) వారిలో ప్రవేశించుము. పూతన శిరసావహించెను. మలజా, పూతన, కౌంజీ, వైశ్వదేవి పావనీ ఈ 5 పేర్లు చెప్పబడినవి. ఇప్పుడు చికిత్స వినుము.

**కరఞ్జ శోభాఞ్జన కావాస్ఫోటా హ్యోటరూషక: ॥**
**సప్తపర్ణశ్చ నిమ్బశ్చ భార్గీ చ పరిషేచనమ్ ।**

**పూతనాచికిత్స** : కరంజ తిక్త మధుర శోభాంజనము, సారిబా, వాసా సప్తపర్ణి, వేప, భారంగి ఈ ఔషధములతో పరిషేచనము చేయవలెను.

**సురాసౌవీరకాభ్యాం చ హరితాలం మన:శిలా ॥**
**కుష్ఠం సర్జరసం చైవ తైలమభ్యఞ్జనం పచేత్ ।**

సురా, కాంజికము, హరితాలము, మణశ్శిలా, కుష్ఠ మరియు సర్జరసము వీటిచే సిద్ధమైన తైలముతో అభ్యంగము చేయవలెను.

**పిప్పలీ పిప్పలీమూలం బృహతీ కంటకారికా ॥**
**శాలపర్ణీ పృశ్నిపర్ణీ మధూకం మధుకస్తథా ।**
**ఏతం సంభృత్య సంభారం క్షీరే సర్పిర్విపాచయేత్ ॥**
**ఛర్దిం హిక్కాం చ శమయేదేతత్ సర్పిర్నిషేవత: ।**

పిప్పలి, పిప్పలీ మూలం బృహతీ, కంటకారి, శాలిపర్ణి, పశ్నిపర్ణి, ఇప్పపువ్వు, యష్టిమధు పాలతో కలిపి ఘృత పాకము చేసి సేవించిన ఛర్ది, హిక్క శమించును.

**కుక్కుటస్య పురీషం చ కేశాశ్చర్మ పురాణకమ్ ॥**
**జీర్ణాం చ భిక్షుసఙ్ఘాటీం సర్పనిర్మోచనం ఘృతమ్ ।**
**ధూపమేతం ప్రయుఞ్జీత సంధ్యాకాలే సుఖఙ్కరమ్॥**

కుక్కుట పురీషము, కేశములు, చర్మము, బౌద్ధభిక్షు జీర్ణవస్త్రము సర్ప కుబుసం, ఘృతము వీటితో సాయంకాలము ధూపనం వేసిన సుఖకరముగా నుండును.

**అనన్తా కుక్కుటీం బింబీమరిష్టామథ కర్కటీమ్ ।**
**సూత్రేణ గ్రథితా ఏతా ధారయేత్ పాణిపాదయో: ॥**

అనంతా, కుక్కుటీ, బింబీ, వేప, కర్కాటకశృంగి వీటిని పాణి పాదము లందు ధరించవలెను.

**యో యశ్చాభిభవేద్వ్యాధిస్తం చ తం చ నివర్తయేత్ ।**

ఆ రోగి మరియు ఎవరైన ఆ వ్యాధిగ్రస్తులైనచో చికిత్స చేయవలెను.

**అక్షిరోగ చికిత్సాభిః శమయేదన్ధపూతనామ్ ॥**

**శీతజ్వారచికిత్సాభిః శమయేచ్ఛీతపూతనామ్ ।**

అక్షిరోగ చికిత్సలచే అంధపూతనను శమింపచేయవలెను. శీతకారక చికిత్సలచే శీతపూతన శమింప చేయవలెను.

**పిప్పలీ పిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః ॥**

**పచేద్ ఘృతం పఞ్చమూల్యా సైంధవేన చ పణ్డితః ।**

**దీపనీయమితి ప్రోక్తం సర్పిరేతన్మహాత్మనా ॥**

**సక్షౌద్రశర్కరం లేహ్యం శమయేచ్ఛీత పూతనామ్ ।**

శీతపూతన చికిత్స పిప్పలీ, పిప్పలీమూలం, చవ్యము, చిత్రకము, శుంఠి, లఘు పంచమూలము, సైంధవలవణమువీటితో ఘృతము సిద్ధము చేసి సేవించిన దీపనీయము. మధుశర్కరతో ఈ ఘృతము సేవించిన శీతపూతన శమించును.

**రాస్నా పునర్నవా కుష్ఠం తగరం దేవదారు చ ॥**

**పత్రాగురుహరేణ్వశ్చ గుడూచీ త్రిఫలా సితా ।**

**దశమూలం చ తైః సర్పిః పచేత్ క్షీరే చతుర్గుణే ॥**

**విశుద్ధం లేహయేద్బాలం శామ్యతే కటపూతనా ।**

రాస్నా, పునర్నవ, కుష్ఠ , తగరము, దేవదారు, తేజపత్రము, అగరు, హరేణు, గుడూచి, త్రిఫలా, ఖండశర్కరా, దశమూలములు వీటికి నాల్గింతలు క్షీరము కలిపి ఘృతపాకము సిద్ధము చేయవలెను. బాలుడు సేవించిన శీతపూతన శమించును.

**బిల్వాఙ్కోతా కపిత్థార్కా కార్పాసమటరూషకమ్ ॥**

**ఉరువూకస్య పత్రాణి వంశస్యాశ్మంతకస్య చ ।**

**ప్రపౌణ్డరీకం మధుకం శతపుష్పా పునర్నవా ॥**

ఏతైస్తైలం ఘృతం వాఽథ పయసా యోజితం పచేత్।
ఏతేన గాత్రమభ్యజ్య సక్షారం పాయయేదిదమ్ ॥

మృద్వీకాం చ పయస్యాం చ శ్రీపర్ణీం సారివా తథా।
మధూకం నాగపుష్పం చ శీతపాకీయుతం పిబేత్ ॥
శర్కరామధుసంయుక్తం తదా సంపద్యతే సుఖీ ॥

అథాస్య ధూపనం దద్యాత్ సాయం ప్రాతరతంద్రితః।
గోలోమీసర్పనిర్మోకం వచాం సిద్ధార్థకాంస్తథా ॥

సంసృజ్య సర్పిషా తేన ధూపయేత్ సంధ్యయోర్భిషక్।
ఇత్యంధపూతనాయాస్తు బిల్వాంకోఠాది భేషజమ్ ॥

బిల్వ అంకోఠ, కపిత్థ, అర్క, కార్పాస, వాసా, రక్త ఏరండ, వంశీ, అశ్మంతక పత్రము, కమలము, యష్టిమధు, సోంపు, పునర్నవా వీటిని క్షీరముతో కలిపి ఘృత పాకము చేయవలెను. దీనితో అభ్యంగము చేసి, దీనితో క్షారము కలిపి పానము చేయవలెను. మునగ, జీవంతి, శ్రీపర్ణి, సారివా, ఇప్పపువ్వు, నాగకేసరములు, గుంజ, శర్కర మధు కలిపి సేవించినచో సుఖము నొందును. తర్వాత ఉదయము సాయంత్రము శ్వేత దూర్వ సర్ప నిర్మోకము, వచా, శ్వేత సర్షపము ఘృతముతో ధూపనము వేయవలెను. ఈ విధముగా అంధ పూతనము యొక్క బిల్వ అంకోఠాది ఔషధములు.

జాతమాత్రం పురా స్కందముమాశఙ్కరసన్నిధౌ।
గంధాలఙ్కారపుష్పాద్యైర్మణ్డయామాస షణ్ముఖమ్ ॥

ఇషుకం చిత్రకం చాస్య లలాటచక్షుషి (వ్యధాత్)।
నాసికాగణ్డచిబుకవక్త్రే చిత్రవిశేషకాన్ ॥

గంధర్వాప్సరసశ్చైనం రమయంతి గణాస్తథా।
తతోఽబ్రవీద్బాలభావాన్మాతరం భగవాన్ గుహః ॥

ఏతమేవ మహాదేవజటాభారం విభూషణమ్।
దేహీతి న చ లేభే తం పునః పునరపి ధ్రువమ్ ॥

గుహస్త్వలభమానస్తం రుషితో లలితః సదా ।
అపవిద్ధ్య క్షితౌ సర్వం నిర్మృజ్య ముఖమణ్డలమ్ ॥
తతః క్షుబ్ధాస్త్రయో లోకా నష్టజ్ఞానా విచేతసః ।
దమ్పతీ చాపి సంవిగ్నౌ దదతుశ్చామృతోద్భవమ్ ॥
తతః ప్రభృతి సప్తానాం చంద్రః శిరసి దృశ్యతే ।
రుద్రస్కందాదినందీనాం రేవత్యాశ్చ మహాత్మనః ॥
అపవిద్ధం తు యత్ క్రోధాత్ స్కన్దేన ముఖమణ్డలమ్ ।
తతో గ్రహః సా బభూవ దారుణా ముఖమణ్డికా ॥
నిర్దహిష్యన్నివ క్రోధాత్తతస్తామబ్రవీద్గుహః ।
అన్నం కురు మహాభాగే సంకీర్ణాకార కర్మణామ్ ॥
తథాఽస్త్వితి చ సా ప్రాహ స్కందస్య పరిచారికా ।
ఏవం ముఖాచి(కా)జజ్ఞే శ్రుణు తస్యాశ్చికిత్సితమ్ ॥

మొదట ఎప్పుడో ఉద్భవించిన షణ్ముఖ స్కందునకు పార్వతీ పరమేశ్వరుల సమీపమున సుగంధిత వస్తువులు అలంకారములు, పుష్పములు మొదలగు వాటి ద్వారా అలంకరించబడెను. అతని లలాటమున నేత్రములపై బాణ చిహ్నములు అన్యచిత్రములు అలంకరించబడెను. ఇదే విధముగా నాసిక, చెంపలు, చిబుకము ముఖముపై కూడ వేర్వేరు చిహ్నములు వేయబడెను. గంధర్వులు, అప్సరసలు, గణపతులు ఇతనితో క్రీడించసాగిరి. అప్పుడు భగవాన్ గుహ బాలభావునితో మాతాతో ఇట్లనెను. ''మహాదేవుని శిరస్సు నందు చంద్రరూప ఆ భూషణము నాకిమ్ము''. పలుసార్లు అడిగినప్పటికి కార్తికేయునకు లభ్యము కానందున కృద్ధుడై అలంకృతమైన ముఖమండలమును వికృతము మలినముచేసి భూమిపై పడవేసెను. దీనితో త్రిలోకములలో విక్షోభము ఉత్పన్నమయ్యెను. వారి జ్ఞానము నష్టమై చిత్త విభ్రమము నొందిరి. అప్పుడు పార్వతీ శంకరులు అమృతముచే ఉత్పన్నమైన చంద్రుని ఇచ్చిరి. అప్పటి నుండి రుద్రుడు, కార్తికేయుడు, నంది, రేవతి మొదలగు ఏడుగురి శిరస్సులపై చంద్రునిచే అలంకరించబడెను. కృద్ధుడై క్రిందపడవేసిన వికృత ముఖమండలము ముఖమణ్డికా

అను భయంకర గ్రహముగా మారెను. కార్తికేయుడు ఎవరి కర్మలు ఆకారము సంకీర్ణమగునో వారిని భోజనముగ చేసుకొమ్మని ముఖమణ్డికను నాదేశించెను. అప్పుడు ముఖమణ్డికా శిరసావహించెను. ఈ విధముగా ముఖమణ్డికాగ్రహము ఉత్పన్న మయ్యెను.

**కపిత్థబిల్వతర్కారీబింబీగన్ధర్వహస్తకాః ।**
**తైలమేతైస్తు సంయుక్తం హితమభ్యఞ్జనం శిశోః ॥**

చికిత్స :- కపిత్థ, బిల్వ, అగ్నిమంథ, బింబి, ఏరండముచే సిద్ధమైన తైలముతో అభ్యంగము చేయించవలెను.

**ఖుడ్డాకం పఞ్చమూలం చ శ్యోనాకోఽథ మధూలికా ।**
**మధూకాని త్వచః క్షీరీ పిప్పల్యస్తైర్ఘృతం పచేత్ ॥**
**గవ్యం క్షీరం గవాం పక్వం శర్కరామధు సంయుతమ్ ।**
**పిబేత్ కోలమితం బాలస్తతః సంపద్యతే సుఖీ ॥**

లఘు పంచమూలములు, శ్యోనాకము, మధూలిక, మధుకము (ఇప్పపూవు), పంచక్షీరివృక్షముల త్వక్, పిప్పలి, వీటితో గోఘృతం సిద్ధం చేసికొనవలెను.

ఇందులో ఆవుపాలు పోసి శర్కర మధు కలిపి ఒక కోల మాత్రము ఇచ్చినచో బాలుడు స్వస్థుడగును.

**కుష్ఠం సర్జరసం చైవ యవాః సర్పిశ్చ ధూపనమ్ ।**
**సర్పవీరల్లచాషాణాం జిహ్వానాం ధారణం మణేః ॥**
**జీర్ణే భోజనమప్యస్య తతః శస్తం ప్రదాపయేత్ ।**

కుష్టం, సర్జరసము, యవలు, ఘృతం వీటితో ధూపనం చేయవలెను. సర్పము, వీరళ్ళము, చాష, జిహ్వాము, మరియు మణుల ధారణం చేయవలెను.

మొదటి భోజనం జీర్ణం అయిన తర్వాత, రెండవ భోజనం ఇవ్వవలెను.

**అతఃశ్చోర్ధ్వం ప్రవక్ష్యామి శీతపూతనయాఽర్దితే ॥**
**నాదేయీ సురసా బిమ్బీ కపిత్థం జీవకస్తథా ।**
**నదీభల్లాతకం శ్యామా బిల్వం శీతశివం తథా ॥**

ఏతం కషాయం నిష్క్వాథ్య పరిషిఞ్చేత్ సుఖామ్బునా ।
ఏతేన పరిషిక్తస్య తైలమభ్యఞ్జనం శృణు ॥
గోమూత్రం బస్తమూత్రం చ ముస్తకం దేవదారు చ ।
కుష్ఠం చ సర్వగంధాశ్చ తైలమభ్యఞ్జనం పచేత్ ॥

**ఇపుడు శీతపూతన చికిత్స :** ముస్త, తులసీ, బింబి, కపిత్థ, జీవకం, నదీభల్లాతకము, త్రివృత, బిల్వ, శైలేయ పుష్పం వీటి క్వాథముతో పరిషేచన చేయవలెను. తర్వాత గోమూత్రము, అజామూత్రము, ముస్త, దేవదారు, కుష్ఠము, చిన్న ఏలకులు, మొ॥ సర్వగంధ ద్రవ్యములచే సిద్ధం చేయబడిన తైలముతో అభ్యంగనము చేయబడును.

ఖదిరం రోహిణీసారం పలాశం కకుభత్వచమ్ ।
ఏతం సంభృత్య సంభారం క్షీరే సర్పిర్విపాచయేత్ ॥
తత్ సిద్ధం లేహయేత్ కాలే శర్కరాక్షౌద్రమాత్రయా ।
శీతపూతనయా గ్రస్తో ముచ్యతే పథ్య భోజనః ॥

ఖదిర, రోహిణి ( కట్ఫల సారం), ఫలాశ, అర్జున త్వక్, వాటి కషాయం 3 భాగములలో ఒక భాగం పాలు కలిపి ఘృతపాకం చేయవలెను. ఇందులో శర్కర, తేనె కలిపి ఉచిత కాలములో సేవించిన మరియు పథ్య సేవన చేసిన శీతపూతనా గ్రహము తొలగిపోవును.

గృధ్రోలూకతరక్షూణాం పురీషాణి సమానయేత్ ।
అగ్నికో బస్తలోమాని పిచుమన్దశ్చ ధూపనమ్ ॥
శీతపూతనయా గ్రస్తే తచ్ఛేదం చ చికిత్సితమ్ ।

గృధ్ర, గుడ్లకూబ, తరక్షూణా వీటి పురీషములు, చిత్రకం, మేక వెంట్రుకలు, వేప వీటితో ధూపనం వేయాలి.

ఈ విధముగ శీతపూతనా గ్రహబాలకుని పూర్వోక్తం మరియు ఇది చికిత్స.

అత ఊర్ధ్వం తు సర్వేషాం శృణు సామాన్యభేషజమ్ ॥
అగ్నిమన్థః కురబకో వరుణః పారిభద్రకః ।

నిశాఽనలః పోటగలః పూతికా రోహిషస్తథా ॥
ఏతేన పరిషిక్తస్య తైలమభ్యఞ్జనం శృణు ।
ప్రియఙ్గూ రోచనా చైవ శతపుష్పా కుటన్నటమ్ ॥
తాలీసపత్రం నలదం తథా చందన సారివే ।
మధూకాఙ్కోఠమఞ్జిష్ఠాపృథ్వీకాభూతికాని చ ॥
ఏతైస్తైలం సమం సిద్ధం ముద్గామ్లోదక సంయుతమ్ ।
ఏతేన బాలమభ్యక్తం ముఞ్చత్యాశు పితృగ్రహాః ॥
బిమ్బీకాశ్మర్యమధుకం కులత్థా బదరా యవాః ।
ఖుద్దాక పఞ్చమూలస్య నిష్క్వాథం చాత్ర దాపయేత్ ॥
ఖర్జూరం ముస్తకం చైవ నారికేల ఫలాని చ ।
నాళికాఙ్కురమృద్వీకా మధూకం మధుకం తథా ॥
ఏతాని శుష్కచూర్ణాని . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

ఇపుడు అన్ని గ్రహముల సామాన్య చికిత్స వినుము. అగ్నిమంథ, కురబకము, వరుణ, పారిభద్ర, హరిద్ర, చిత్రక, పోట గల, పూతిక, రోహిష వీటి క్వాథముతో పరిషేకం చేసిన తర్వాత ఈ క్రింది తైలంతో అభ్యంగనం చేయవలెను.

ప్రియంగు, (కంపిల్లము లేక కంకుష్ఠం) రోచన, సోపు, తగరం, తాళిసపత్రి, జటామాంసి, రక్తచందనం, సారిబ, ఇప్పపూపు, అంకోరము, మంజిష్ట, పెద్ద ఏలకులు, భూనింబ, వీటితో సిద్ధం అయిన తైలంనుపెసర, మరియు కాంజి కలిపి అభ్యంగనం చేసినచో పితృగ్రహం తొలిగిపోవును. బింబి, గంభారి, యష్టిమధు, కుళుత్థ, రేగు, యవలు, లఘుపంచమూలములు వీటి కషాయం ఇవ్వవలెను. ఖర్జూరం, ముస్త, నారికేళఫలం, కమల నాళాంకురం, మృద్వీక, ఇప్పపూవు, యష్టిమధు వీటి యొక్క శుష్క చూర్ణం ఇచ్చినచో సర్వగ్రహములు తొలగును.

# ప్లీహహలీమకచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . .. . . . . దోఽగ్నిబలసంక్షయః ।
మూర్ఛా తృష్ణా భ్రమస్తంద్రీ విషాదారుచి గౌరవమ్ ॥

హలీమక లక్షణములు :- అగ్ని మరియు బలము క్షీణించుట, మూర్ఛ తృష్ణ, భ్రమ, తంద్ర, విషాదం, అరుచి, గౌరవం ఇవి హలీమక లక్షణములు.

తస్య ప్రతిక్రియాం కుర్యాద్వాతపిత్తహరీం బుధః ।
గుడూచీస్వరసే సిద్ధం సక్షీరం మాహిషం ఘృతమ్ ॥

ఉపస్నిగ్ధం తతస్తం తు స్రంసయేద్బలకాలవిత్ ।
రసేనామలకానాం తు త్రివృద్వ్యుక్తేన యుక్తితః ॥

మధురాణ్యవిదాహీని విరిక్తం నిత్యమాశయేమ్ ।
దుర్బలస్య ప్రయోజ్యా తు నిత్యం గుడహరీతకీ ॥

చికిత్స : వివేకవంతుడు వాత, పిత్త హర చికిత్స చేయవలెను. అనగా రోగము వాతికం అయినచో వాత నాశక, పైత్తికం అయినచో పిత్త నాశక చికిత్స చేయాలి.

పిత్తహలీమక చికిత్స - గుడూచిస్వరసంలో మహిషఘృతం పాలు, విధిగా సిద్ధం చేసి ఇవ్వవలెను. ఈ ఘృత సేవనం వలన స్నేహనం జరిగిన తర్వాత బలము, కాలము, తెలిసిన వైద్యుడు ఆమలకీ స్వరసంలో త్రివృత్ చూర్ణం కలిపి యుక్తిపూర్వకంగా విరేచనం చేయవలెను. తర్వాత మధుర, అవిదాహి పదార్థములు

ఎల్లప్పుడు సేవించవలెను. రోగి దుర్బలుడు అయినచో ఎల్లప్పుడు గుడహారీతకిని ఇవ్వవలెను.

**రక్తపిత్తౌషధం యచ్చ తచ్చాప్యత్ర ప్రశస్యతే ।**
**ధాత్రీఫలానాం పక్వానాం స్వరస్యాఢకం భవేత్ ॥**
**పిప్పల్యో మధుకం ద్రాక్షా చందనోశీరబాలకమ్ ।**
**ఘృతప్రస్థం పచేదేతైః పక్వే దద్యాచ్చ శర్కరామ్ ॥**
**తల్లిహేన్మధునా ప్రాతః పథ్యాశీ నీరుజో భవేత్ ।**
**ఏతత్ పిత్తోత్తరే కార్యం, శృణు వాతోత్తరేఽపి తు ॥**

**రక్తపిత్త చికిత్స** - ఇందులో చేయవలెను. పక్వ ఆమలకి ఒక ఆఢకం రసంలో ఒక ప్రస్థం ఘృతం మరియు పిప్పలి, యష్టిమధు, ద్రాక్ష చందనం, వట్టివేర్లు, నేత్రబాల, మొ॥ ఔషధముల కల్కం వేసి ఘృతపాకం చేయవలెను. అందులో శర్కర, మధు కలిపి రోగి ఉదయకాలంన సేవించి పథ్యభోజనం చేయవలెను. ఇందువలన రోగం నశించును. ఇది పిత్తాధిక్య హలీమక చికిత్సగా చెప్పబడింది.

**కల్యాణకం బలాతైలం కౌమారం వా ప్రయోజయేత్ ।**
**కామలాపాణ్డుశోథానాం తుల్యం కుర్యాచ్చ భేషజమ్ ॥**
**పథ్యాశినా చ సతతం సేవ్యాఽగస్త్యహరీతకీ ।**

**వాతికహలీమక చికిత్స** :- ఇందులో కళ్యాణ కారక బలా తైలం, మరియు కుమార కళ్యాణ ఘృతంను ప్రయోగించవలెను. కామల, పాండు, శోథ చికిత్సలను చేయవలెను. పథ్యం ను సేవించవలెను. అగస్త్య హరీతకి సేవించవలెను.

**ఇతిహస్మాః భగవాన్ కశ్యపః ॥**

ఈ విధంగా భగవాన్ కశ్యపుడు చెప్పెను. ఇది ప్లీహహలీమక చికిత్సితాధ్యాయము.

ప్లీహో హలీమక చికిత్సితమ్ ।

# ఉదావర్తచికిత్సితాధ్యాయః

అథాత ఉదావర్తచికిత్సితమధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము ఉదావర్త చికిత్సను వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

కషాయ కటు తిక్తరూక్ష శీత పూతి శుష్క-శాక వల్లూరపిణ్యాక సునిషణ్ణక దుగ్ధికా కోద్రవ శ్యామా కనీవార యవ కకట్ట వేత్రాగ్ర కర్కంధూ కపిత్థ బిల్వ కరీర గాఙ్గేరుకీ లికుచ పారావత భవ్య కాంజిక శుక్తారనాల తుషోదక ముద్గ కలాయాతసీ ప్రభృతినిషేవణాద్రుక్షాత్మనో వాత భూయిష్ఠ ప్రకృతేర్వేగ విధారణాదనిలః ప్రకుపితో దేహమూర్ధ్వ ముదాముత్య వాయునోదానేన ప్రత్యాహతో గుదమాసాద్యాశయమ్। కృత్వాఽధోవహాని స్రోతాంసి దూషయిత్వా విణ్మూత్ర కఫపిత్తానిల శుక్ర మార్గానుపరుణద్ధి, తత ఆనాహముపజనయితి ప్రాణహరం, తల్లక్షణం వా। క్షీరముపసేవమానస్య శిశోరచిరం వాకటీ ధారణా ద్దృష్టి గుద సంరోధ నాదతిరోదనాత్ ప్రజాగరాగ స్నేహాత్క్షీరానుపసేవనాద్వేగ విధారణ్యా ఉపవాస ప్రమితాశన విషమాశన ప్రజాగర చిత్తేర్ష్యా వ్యాయామ నిత్యాయాః క్షీరమామోద్యతే వాయునా, తత్ పీయమాన ముదావర్తాయ సంపద్యతే। తత్ర షడుదావర్తాః వాతవిణ్మూత్ర శుక్రచ్ఛర్దిక్షవథూనాం సంధారణా దప్రవృత్తేశ్చ షణ్ణాం షడుచ్యన్తే। తదుదావర్త సామాన్యాత్తు తమేక మేవాహురేకే తేషాం నవీగాన్ ధారణీయేఽధ్యాయే లక్షణాన్యౌషధాని ప్రోక్తాని। తానీహాపి తు దారుణత్వా దస్య వ్యాధేర్యత్కించిదుప దేక్ష్యామః। శూల మూర్ఛాదాహానాహ ధ్మానాని, ప్రవృత్తిద్వేషో, వైవర్ణ్యం, సంజ్ఞానాశ

**స్ఖలనపతనవిలపన తృష్ణా హిక్కా శ్వాస ప్రస్వేదాఽఙ్గార పరికర్తికాభి రభీక్ష్ణం బాధ్యతే, బస్తి గుద హృదయ పార్శ్వ వంక్షణోదర శూల మూరుపాదో వ్యథా చేత్యుదావర్త లక్షణాని । పంచాదౌ పూర్వ రూపాణి భవంతి ॥ 3 ॥**

**ఆనాహ హేతువులు** - కషాయ, కటు, తిక్త, రూక్ష, శీత, పూతి, ద్రవ్య, ఎండిన శాకములు, ఎండిన మాంసములు, పిణ్యాకము, సునిషణ్ణక (Marsilea inradrifolia), దుర్గికా, కోద్రవ, శ్యామాక, నీవారములు, యవలు, కకట్ట, నేత్రాగ్ర, కర్కంధు, కపిత్థ, బిల్వ కరీర, గాంగేరుకే, లికుచ, పారావత, భవ్య, కాంజీ, శుక్తం, ఆరనాళం, తుషోదకం, ముద్గ, కలాయ (బఠాణి), అలసీ మొ॥ సేవించుటచే రూక్ష, వాత ప్రకృతి పురుషులు మలమూత్రాదుల వేగధారణం చేయుటచే ప్రకోపించిన వాయువు శరీరం ఊర్ధ్వ భాగమున అవరోధించబడిన ఉదాన వాయువు ద్వారా ఆవృతం అయి గుదభాగములో స్థానం ఏర్పరచుకొని అధోవహ స్రోతస్సులను దూషించి మల మూత్ర కఫ పిత్త వాయు శుక్ర మార్గములను బంధించును. తద్వారా ప్రాణనాశకమైన ఆనాహము దాని లక్షణములు ఉత్పన్నం అగును. ఉదావర్తము ఆరు విధములుగా ఉండును. వాత, పురీష, మూత్ర, శుక్ర, ఛర్ది, క్షవథు ఈ ఆరింటిని ఆపుట లేక అప్రవృత్త కారణముగా 'ఆరు' ప్రకారముల ఉదావర్తములు జనించును. వీటి అన్నిటిలో ఉదావర్తం సామాన్యం అగుట వలన కొందరు ఒకే ఉదావర్తమని చెప్పెదరు. ''న వేగాన్ ధారణీయాధ్యాయములో'' ఉపర్యుక్త 'ఆరు' విధముల ఉదావర్త లక్షణ, చికిత్సలు చెప్పబడినవి. ఈ వ్యాధి ధారణం అగుటచే ఇందులోని కొన్ని లక్షణములు ఇక్కడ కూడ చెప్పబడినవి. శూల, మూర్ఛ, దాహ, ఆనాహ, ఆధ్మానం, ప్రవృత్తి, ద్వేషము, వివర్ణత, సంజ్ఞానాశము, స్ఖలనం, పతనం, విలపనము, తృష్ణ, హిక్క, శ్వాస, స్వేద, నిప్పులవలె మండుట, పరికర్తిక, వీటివలన నిరంతరం బాధ ఉండును. వస్తి, గుద, హృదయము, పార్శ్వము, వంక్షణము, ఉదరములలో శూల కలుగును. ఊరు పాదము, వ్యథ మొ॥ ఉదావర్త లక్షణములు. మొదటి 5 లక్షణములు అనగా, శూల మూర్ఛ, దాహము, ఆనాహము, ఆధ్మానము, ఇవిపూర్వరూపములు.

**పక్వాజన మాదావుష్ణ లవణాతైలాభ్యక్తం యథా యోగం స్విన్న శరీరం ఫలవర్తి భిరుపక్రమేత్। విస్రంసితం చ సంతముష్ణ స్నిగ్ధ మధుర లవణప్రాయముశనం।**

యవగోధూమ షష్టిక శాక ఘృత ప్రాయ మానూపౌదక మాంస ప్రాయం వా ఆహారమనుపద్రవాయ బలినే ఉపకల్పయేత్। కోశాతకీ కష్ట్వలాబు బీజపిప్పలీ సైంధవ హింగు వచ హరితాల మణః శిలా మాషచూర్ణైర్గోమూత్రపిష్టైః ఫలవర్త్య ఉపవాతా ఘృతాక్తే కటు తైలాక్తేవా గుదే శలాకయా ప్రణయేత్। పూర్వవదేవ చోపచారః। ప్రంక్షణాచ్ఛాదన పరిషేకాశనాని తాని చాస్యస్నిగ్ధోష్ణాని విదధ్యాతి। సక్తువాట్యాకుల్మాషాపూపాపాస్తుకయవశాకసుధాపత్రత్రివృచ్ఛాకపుష్పాబ్జలశ్రీవారి-కాశ్రీఫలాసువర్చలాకాకమాచీకలాయపాలజ్యాద్యదిభిశ్చ శాకైర్ఘృతసిద్ధైర్భోజయేద్యవాన్నమ్। త్రివృత్పీలుయవహోత్కారాన్ వా గోమూత్రేణ పాయయేత్। త్రివృద్ధరీతకీశ్యామాసుధాః క్షీరేణ యుక్తా మూత్రైర్వాఉఉనాహభేదనమ్। త్రిఫలాదన్తీశ్యామాత్రివృత్కమ్పిల్లకమేలుష్వర్ణక్షీరీ- వచాస్తులాసీలికాగ్రహూష్మచూర్ణాని సుధాక్షీరేణ గుటికా ఆమలక మాత్రీః కృత్వా తత ఏకాం భక్షయిత్వోష్ణోదక మూత్రానుపానా దానా హైర్ముచ్యతే। ఏతాన్యేవ త్రిఫలాదీని క్షీరమూత్ర వర్తితాని పంచకటుక పంచలవణ హింగు కుష్ఠ క్షారద్వయ శతపుష్పా పాఠా శ్రీఫలయుతాని చూర్ణాని కృత్వా బిడాలపదకం క్షీర మద్యోష్ణ వారి గోమూత్రాన్యతమ పీతమానాహ శూలగుల్మ భగందరార్శసాం నిర్ఘాశనం చూర్ణం నారాచక మిత్యుచ్యతే తత్ ॥ 4 ॥

ముందుగా ఉష్ణ లవణయుక్త తైలంలో అభ్యక్తం అయిన రోగిని అవశ్యకతానుసారముగా స్వేదనం చేయించి ఫలవర్తుల ద్వారా చికిత్స చేయవలెను. విరేచనం అయిన తర్వాత ఉపద్రవములు లేనిచో బలవంతుడైన రోగికి ఉష్ణ స్నిగ్ధ మధుర మరియు లవణరస ప్రధానమైన ద్రవ్యములు యిన, గోధుమలు, షష్టిక, శాకములు ఘృత యుక్తములు అనూప, ఔదక జంతు మాంసములు, ఇవ్వవలెను. కోశాతకి, కటుతుంబి బీజములు, పిప్పలి, సైంధవ లవణము, హింగు, హరితాళము, మణిశిల, మాషచూర్ణములను గోమూత్రములో భావన చేసిన ఫలవర్తులను ఘృతం మరియు కటుతైలము పూసి, గుదములో శలాకద్వారా ప్రవేశింప చేయవలెను. ఈ ఉపచారములు మొదట చెప్పినట్లుగానే చేయవలెను. అభ్యంజనము ఆచ్ఛాదనము, పరిషేకము భోజనము మొ॥ అన్నిస్నిగ్ధ మరియు ఉష్ణ ద్రవ్యములుకావలెను. సక్తు, వాట్యా (యవసుండను), కుల్మాష, అపూపము, పూరీలు యవలు, శాకములు, సుధాపత్రములు, త్రివృత

శాకములు, ఏరండములు, శ్రీఖల, సువర్చల, కాకమాచి, కలాయ, పాలంక్య పాలకూర మొ॥ నెయ్యిలో వేయించి శాకములతో కూడిన యవాన్నం రోగికి ఇవ్వవలెను. త్రివృత్, పీలు, యవో త్క్షారము గోమూత్రముతో త్రాగించవలెను. త్రివృత్, హరీతకి, శ్యామా, సుధా వీటిని క్షీరము లేక గోమూత్రముతో కలిపి సేవించిన ఆనాహం నశించును. త్రిఫల, దంతి, శ్యామ, త్రివృత్, కంపిల్లకము, కపిల, స్వర్ణక్షీరి, వచ, సప్తల, నీలికా శ్వేతసర్షప వీటి చూర్ణమును సుధాక్షీరములో కలిపి ఆమ్లక ప్రమాణములో వటి చేసి ఉష్ణజల లేక గోమూత్రం అనుపానముగా సేవించినచో ఆనాహం శాంతించును. క్షీరం, గోమూత్రం, లేకుండా ఉపర్యుక్త త్రిఫలాదులు, పంచకోలములు, పంచలవణములు హింగు, కుష్ట, క్షారద్వయం, శతపుష్ప, పాఠ, బిల్వ చూర్ణమును ఒక కర్షమాత్రలో పాలు, మద్యము, ఉష్ణ జలం లేక గోమూత్రమును అనుపానముగా సేవించినచో ఆనాహ, శూల, గుల్మ, భగంధర, అర్శస్సు నశించును. దీనిని నారాచక చూర్ణము అందురు.

తత్ర శ్లోకాః –

> **యది వ్యతిక్రమేదేతానుదావర్త ఉపక్రమాన్।**
> **యుక్తోష్ణలవణం తస్య నిరూహముపకల్పయేత్ ॥ 5 ॥**
> **ఆస్థాపనం చ . . . . . . . . . . . . . . . . . . . .**
> **. . . . . . . . . . . . . . . . . . . . . . . .**
> **. . . . . . . . . . . . . . . . . . . . . . . .**

**(ఇతి తాడపత్రపుస్తకే 114 తమం పత్రమ్)**

ఒకవేళ ఉదావర్త రోగము పై ఉపక్రమములచే శమించనిచో ఉష్ణ లవణ యుక్త నిరూహ ఆస్థాపన వస్తి చేయవలెను.

# రాజయక్ష్మచికిత్సితాధ్యాయః

. . .  . . . . . . . . . . . . . . . . . .  . . . . . . . .

. . .  . . . . . . . . . . . . . . . . . .  . . . . . . . .

. . . . . . . (రోగా) నీకవినాశనమ్ ।
పిప్పల్యో వింశతిః శ్రేష్ఠా ఉదకార్ధాఢకే శృతాః ॥
చతుర్భాగావశేషం తం ఛాగక్షీరేణ తావతా ।
శృతం నిత్యం పిబేచ్ఛోషీ తేనైవాశ్నీత నిత్యదా ॥
వినా వాఽన్నోదకం శక్త్యా తత్ప్రధానో విముచ్యతే ।

20 ఉత్తమ పిప్పలిని అర్ధ ఆఢక జలంలో పక్వం చేయవలెను. చతుర్థావశేష జలం ఉన్నపుడు మేకపాలను కలిపి పక్వం చేయవలెను. క్షీరపాకం సిద్ధం చేసుకొని శోష రోగి ప్రతి దినం సేవించవలెను. శక్తి అనుసారము అన్నం, జలమును విడిచి పెట్టి ఈ దుగ్ధాహారమునే సేవించవలెను. అట్లు చేసినచో శోష శమించును.

ద్వాదశాబ్దానతీతో వా స్నిగ్ధస్విన్నో వశోధితః ॥
పిబేత్ క్షీరేణ పిప్పల్యః పఞ్చ పఞ్చ చ వర్ధయేత్ ।
శతం తథైవ హ్రాసయేద్భోజనోదకవర్జితః ॥
పిప్పలీవర్ధమానం తు సర్వరోగవినాశనమ్ ।

రోగము 12 సం॥ పురాతనం అయినచో రోగి స్నేహనము స్వేదనము మరియు శోధనం చేసి పాలతో పిప్పలిని సేవించవలెను. ప్రతి దినము 5, 15 పిప్పళ్ళను పెంచుతూ 100 వరకు తీసికొనిపోయి, తిరిగి అదేప్రకారము

క్రమముగా తగ్గించవలెను. భోజనం, జలం త్యజించవలెను. ఇది పిప్పలీ వర్ధమాన యోగం సర్వరోగములను హరించును.

**పిప్పలీనాం శతం వాఽపి శృతం తోయాఢకే సదా ॥**

**పాదశిష్టం సమక్షీరం శ్రపయేత్ పునరేవ తత్ ।**

**కఫాధికే తు సక్షౌద్రం, సఘృతం పవనాధికే ॥**

**పిత్తోత్తరే శర్కరయా సేవమానః సుఖీభవేత్ ।**

100 పిప్పళ్ళను ఒక అఢక జలంలో పక్వం చేసి, చతుర్థావ శేషము ఉన్నపుడు అదే ప్రమాణంలో క్షీరం కలిపి, పక్వం చేయువలెను. దీనిని కఫాధిక్యములో తేనెతోనూ, వాతాధిక్యములో ఘృతం తోను, పిత్తాధిక్యములో శర్కరతోను కలిపి సేవించిన రోగి స్వస్థుడగును.

**పిప్పలీవర్ధమానం తు వాతశ్లేష్మోత్తరే హితమ్ ॥**

**సర్వత్ర పిప్పలీక్షీరం హితం కాలాదిదర్శనాత్ ।**

వాతకఫాధిక్యతలో పిప్పలీ వర్ధమాన యోగము హితకరంగా ఉండును. కాలానుసారంగా పిప్పలీక్షీరం సర్వత్ర హితకరం.

**శరన్ముఖే నాగబలామూలాన్యుద్ధృత్య శోషయేత్ ॥**

**సన్నిధాయ నవే భాండే బ్రహ్మచారీ జితేంద్రియః ।**

**స్త్రీశూద్రవర్జీ విజనే చూర్ణం క్షీరేణ పాయయేత్ ॥**

**ప్రథమే దివసే కర్షం తతశ్చోర్ధ్వం వివర్ధయేత్ ।**

**తతః పలం పలం నిత్యం పాయయేత్ పయసాశుచిః ॥**

**జీర్ణే తస్మిన్ పిబేత్ క్షీరం భక్తోదకవివర్జితః ।**

**మాసాత్ సోపద్రవం శోషం హంతి నాగబలాన్నృణామ్ ॥**

**ప్రజామాయుర్బలం మేధాం ప్రయతాయ దదాత్యపి ।**

**షణ్మాసేన శ్రుతధరః సర్వరోగవివర్జితః ॥**

**అశీతికోఽపి చ యువా భవేత్ సంవత్సరాన్నరః ।**

శరదృతు ప్రారంభములో నాగబలామూలం సంగ్రహించి ఎండించి చూర్ణించి క్రొత్తపాత్రలో ఉంచుకొనవలెను. రోగి జితేంద్రియుడై బ్రహ్మ వర్య

పూర్వక వనంలో ఉండి ఈ చూర్ణమును పాలతో సేవించవలెను. అపుడు స్త్రీ మరియు శూద్ర సహవాసం చేయకూడదు. మొదటి రోజు ఒక కర్షప్రమాణ మాత్రలో చూర్ణం మింగవలెను. తర్వాత దానిని వృద్ధి చేస్తూ ప్రతిరోజు శుద్ధము పవిత్రమైన పాలలో ఒక పలము మాత్రము సేవించాలి. అది జీర్ణం అయిన తర్వాత పాలను సేవించి అన్న పానములను వర్జించాలి నాగబల ఒక మాసం సేవించనచో ఉపద్రవయుక్త శోషరూపము నష్టమగును. సంతానం , ఆయుష్షు, బల, మేధస్సు వృద్ధి చెందును. ఆరు మాసములలో అన్ని రోగములు నష్టం చెంది శ్రుతధరుడగును. స్మరణ, ధారణ శక్తి వృద్ధి పొందును. ఒక వర్షము సేవించినచో 80 సం॥ వృద్ధుడు కూడా యువకుడగును.

**మండూకపర్ణ్యాః శుంఠ్యాశ్చ బ్రాహ్మ్యాశ్చ మధుకస్య చ ॥**
**తద్గుణః సర్వరోగఘ్నో విధిర్నాగబలాసమః ।**

పై ప్రకారముగను మండూకపర్ణి, శుంఠి, బ్రాహ్మి , యష్టిమధు ప్రయోగించవలెను. ఇవి కూడా సర్వరోగములను నష్టము నొందించును.

**ఉద్వర్తితస్త్వజాలేండైరజామూత్రాభిషేచితః ॥**
**అజాక్షీర పిబేన్నాన్యదజాభిశ్చ వసేత్ సహ ।**
**అధస్తాదవచేళజానాం వసంఛోషీ విముచ్యతే ॥**
**ఆజం రసాయనం హ్యేతత్ క్షయఘ్నం బలవర్ధనమ్ ।**

క్షయ రోగి మేకల పురీష రసముతో ఉద్వర్తనం చేసికొనవలెను. మేక మూత్రంతో పరిషేచనం చేసికొనవలెను. మేక పాలు తప్ప వేరేపాలు వాడకూడదు. మేకలతో పాటు ఉండవలెను. మేకలు ఎక్కడ నిద్రించునో అక్కడ నిద్రించవలెను. తద్వార క్షయ నష్టమొంది బలం వృద్ధి చెందును.

**హరీతకీనాం శ్రేష్ఠానాం ద్వే శతే జర్జరీకృతే ॥**
**దశమూలసుధాదంతీకరఞ్జాధోగుడాసనాః ।**
**మయూరకం దేవదారు నిచులం కుటజాటజీ ॥**
**కటంకటేరీ బృహతీ రాస్నా శ్యోనాకచిత్రకౌ ।**
**వరుణం చేతి సంకుట్య పఞ్చవింశతికైః పలైః ॥**

షడ్ద్రోణేఽపాం పచేదేతద్యావత్ పఞ్చాఢకం స్థితమ్ ।
తస్మిన్ పూతే గుడతులాం దత్వా భూయశ్చసాధయేత్ ॥
పరివృత్తం సమాలక్ష్య ఘృతభాండే నిధాపయేత్ ।
మరిచాని విడఙ్గాని భార్గీ శక్రయవాంస్తథా ॥
ఆవపేత్ కుటజ బీజాని పిప్పలీప్రస్థమేవ చ ।
మధుప్రస్థం చ సంసృజ్య మాసాదూర్ధ్వం ప్రయోజయేత్ ॥
పథ్యాశీ మాత్రయా కాలే ముచ్యతే కఫజైర్గదైః ।
మహాభయారిష్ట ఇతి కశ్యపేన ప్రకల్పితః ॥

ఇలా ఉత్తమ హరీతకీ యొక్క ముక్కలు, దశమూలములు, సుధ, దంతి, కరంజ, అధోగుడము ఆసనము, అపామార్గము, దేవదారు, నిచుల, కుటజ, అటజీ, కటంకేరి (దారుహరిద్ర), బృహతి, రాస్నా, శ్యోనాక, చిత్రక, వరుణ వీటిని దంచి కలిపి 25 పలములు తీసికొని 6 ద్రోణముల జలములో పక్వం చేయవలెను. 5 ఆఢకములు ఉన్నపుడు వడబోసి అందులో 1 తు॥ బెల్లం కలిపి పక్వం చేయవలెను. తర్వాత ఘృతలేపనం చేసిన పాత్రలో పోసి, మరిచ, విడంగం, భారంగీ, ఇంద్రయవ, కుటజ, పిప్పలీ చూర్ణం ఒక ప్రస్థం ప్రక్షేపముగ వేయవలెను. ఒక ప్రస్థం మధు కలుపవలెను. మాత్రకాలానుసారంగా ఇది ఒక సం॥ సేవించిన శ్లేష్మక రోగములు నష్టం అగును. ఇది కశ్యపునిచే చెప్పబడిన మహాభయారిష్టము.

అపామార్గోఽశ్వ గంధాచ నాకులీ గౌరసర్షపాః ।
తిలా బిల్వం చ కల్కః స్యాత్ క్షయేషూద్వర్తనం హితమ్ ॥

క్షయరోగములో అపామార్గం, అశ్వగంధ, గంధనాకులీ, తెల్లావాలు, నువ్వులు, బిల్వ కల్కం ఉద్వర్తనమునకు హితకరం.

లశునానాం పలశతం నిస్తుషం జర్జరీకృతమ్ ।
జలద్రోణేషు దశసు శ్రపయేత్ పాదశేషితమ్ ॥
ఘృతాఢకద్వయం తత్ర విపచేజ్జీవనైః సహ ।

**ఆజస్య పయసో ద్రోణం క్వాథం చ దశమూలికమ్ ॥**
**ఆవపేత్తద్ ఘృతం గోప్యం ప్రయోజ్యం మాసతః పరమ్ ।**
**ఇంద్రాణీఘృతమిత్యేతద్రాజయక్ష్మ వినాశనమ్ ॥**
**వంధ్యాషణ్ఢకవృద్ధానాం కామదం పథ్యభోజినామ్ ।**

వందపలముల లశునం పొట్టు తీసి యవకుటం చేసి పది ద్రోణముల నీటిలో పక్వం చేసి చతుర్థావశేషము ఉన్నపుడు దించి జీవనీయ ఔషధములు 2 ఆఢకముల ఘృతము ఒక ద్రోణము మేక పాలు, దశమూలల క్వాథము కలిపి పక్వం చేయవలెను. ఘృత సిద్ధమైనపుడు దించుకొని గుప్తస్థానంలో ఉంచవలెను. ఒకమాసం తర్వాత దీనిని సేవించవలెను దీనిని ఇంద్రాణీ ఘృతం అందురు. ఇది రాజయక్ష్మమును నశింపచేయును. పథ్యసేవనం చేయు వంధ్య నపుంసకులు వృద్ధులకు కామశక్తిని కలిగించును.

**లశునం వాఽపి కల్పేన యథోక్తేనోపచారయేత్ ।**
**ఘృతస్యార్ధాఢకే గవ్యే జర్జరం లశునాఢకమ్ ॥**
**ఘృతభాండే సమావాప్య వర్షం ధాన్యేషు గోపయేత్ ।**
**షణ్మాసమష్టమాసం వా చతుర్మాసమథో తతః ॥**
**పేయం నాగబలావచ్చ సర్వరోగైర్విముచ్యతే ।**

లేదా యథోక్త కల్పం ద్వార లశునమును సేవించాలి. అర్ధాఢక గోఘృతములో ఒక ఆఢకం యవకుటము చేసిన లశునం వేసి నెయ్యిపూసిన పాత్రలో వేయవలెను. ఒక సంవత్సరం వరకు ధాన్యరాశిలో ఉంచవలెను. దీనిని ఆవశ్యకతానుసారము ఆరు మాసములు, 8 మాసములు లేక 4 మాసముల వరకు నాగబలా వలె సేవనం చేసిన అన్నిరోగములు నశించును.

**ఇంద్రాణీఘృతకల్పేన ద్రాక్షాసర్పిర్విపాచయేత్ ॥**
**తథా పీలుఘృతం చైవ సర్వరోగైర్విముచ్యతే ।**

ఇంద్రాణీ ఘృతము వలెనే ద్రాక్షాఘృతమును మరియు పీలు ఘృతమును పక్వము చేయవలెను. వీటి సేవన వలన కూడ అన్ని రోగములు శాంతించును.

**ఇష్టయో రోహిణీస్నానం తయోర్మంగళసేవనమ్ ॥**

**రుద్రపూజా ధృతిః శౌచం బ్రహ్మచర్యం చ శాన్తయే ।**

ఈ రోగశాంతి కొరకు యజ్ఞము రోహిణి నక్షత్రములో స్నానము, రుద్రపూజ, ధైర్యం, పవిత్రత, బ్రహ్మచర్య పాలనం చేయవలెను.

**షడేకాదశ చోక్తాని యాని రూపాణి యక్ష్మిణః ॥**
**త ఏవోపద్రవాస్తేషామశాంతౌ స్వం చికిత్సితమ్ ।**

యక్ష్మ రోగములో షడ్ లక్షణములు, ఏకాదశ లక్షణములు అవే ఉపద్రవములు అనబడును. వాటికి వాటి వాటి చికిత్స చేయవలెను.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

**(ఇతి) చికిత్సితేషు రాజయక్ష్మచికిత్సితమ్ ॥**

ఇది చికిత్సాస్థానముతో రాజయక్ష్మ చికిత్స అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

# గుల్మచికిత్సితాధ్యాయః

**అథాతో గుల్మినాం చికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

గుల్మ చికిత్సను వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**వాతాది సర్వరక్తోత్థాః కుక్షిహృత్పార్శ్వబస్తిజాః ।**

**పఞ్చ పఞ్చాపదామగ్ర్యా గుల్మాః సూత్రే నిదర్శితాః ॥ 3 ॥**

వాతాది దోషములు వేరు వేరుగా, సన్నిపాతము, రక్తజము అని అన్నిరోగములలో ముఖ్యమైన ఐదు గుల్మములను సూత్రస్థానములో చెప్పబడింది. 1. కుక్షి, 2. హృదయము. 3,4 ఇరుపార్శ్వములు 5. వస్తిలో ఉద్భవించును.

**చేష్టాన్నపానసామాన్యా దోషాః ప్రకుపితా నృణామ్ ।**

**ఆమాశయమధిష్ఠాయ తతో గుల్మాన్ ప్రకుర్వతే ॥ 4 ॥**

చేష్ట మరియు సామాన్య అన్నపానములతో ప్రకుపిత దోషములు ఆమాశయమును చేరి గుల్మమును కలిగించును.

**వాతలేష్వన్నపానేషు వాతలో యః ప్రసజ్జతి ।**

**ధావతి ప్లవతేఽధీతే భృశం గాయతి నృత్యతి ॥ 5 ॥**

**శీత వాతాంబుసేవీ చ శీతరూక్షకటుప్రియః ।**

**వ్యాధిక్లిష్టః కృశో రూక్షః సేవతే తీక్ష్ణమౌషధమ్ ॥ 6 ॥**

**ఉదీరయతి చ్ఛర్దిం చ బలాచ్ఛర్దయతేఽపి వా ।**

**నిరుణద్ధి చ వాతాదీన్ తృప్తః పిబతి వా బహూః ॥ 7 ॥**

శీఘ్రయానేన వా యతి వ్యవాయం వాఽతిసేవతే।
వ్యాయామాధ్యయనస్త్రీషు బాలో రూక్షశ్చ యో రతః ॥ 8 ॥
ఏతైశ్చాన్యైశ్చ కుపితో మారుతో దోషసంచయమ్।
కరోతి యత్ర తత్రాస్య స్థానే గుల్మో నిచీయతే ॥ 9 ॥

వాతగుల్మనిదానం

వాత ప్రకృతి కల మనుష్యులు వాత ప్రధాన అన్నపానములు సేవించుట వలన, అధికంగా పరిగెత్తడం, ఈదడం, చదవడం, గానం చేయుట, నృత్యం చేయుట, శీతల వాయు, జల సేవన వలన శీతల, రూక్ష, కటు పదార్థములు ఎవరికి ఇష్టమో, కృశులు, మరియు రూక్షులు తీక్ష్ణ ఔషధం సేవించువారు, వమన వేగ ఉదీర్ణము, బలపూర్వక వమనం, వేగావరోధం, తృప్తి నొందిన తర్వాత అధికజలపానం, శీఘ్రముగా పోవు వాహనములపై ప్రయాణము చేయుట, అతి మైథునం, బాలుడు, రూక్షవ్యక్తి వ్యాయామం చేయుట, అధ్యయనం, స్త్రీసేవనం ఈ కారణముల వలన ప్రకుపితవాయువు ఏయేస్థానమును ఆశ్రయించునో ఆస్థానములో గుల్మం కలుగును.

అగ్ని నాశోఽరుచిః శూలం ఛర్ద్యుద్గారాంత్రకూజనమ్।
పురీషవర్తనం కార్శ్యం గుల్మానాం పూర్వలక్షణమ్ ॥ 10 ॥

గుల్మం యొక్క పూర్వ రూపములు - అగ్నినాశం, అరుచి, శూల, ఛర్ది, ఉద్గారం ఆంత్రకూజనం, మలం ఆగిపోవుట, కృశత్వం.

శూలం మూర్ఛాజ్వరస్తోదః కార్శ్యం తృష్ణారుణాత్మతా।
పార్శ్వాంసాక్షకశూలం చ వాతగుల్మస్య లక్షణమ్ ॥ 11 ॥

వాతగుల్మ లక్షణాలు - శూల, మూర్ఛ, జ్వర, తోద, కార్శ్యము, తృష్ణ, అరుణవర్ణము, పార్శ్వ, అంస, చంకలలో శూల.

ఊషాయణం జ్వరో దాహస్తృష్ణా విడ్భేదపీతతాః।
పిత్తగుల్మే విజానీయాత్ పిత్తలాన్నోష్ణ సేవినః ॥ 12 ॥

పిత్తగుల్మ లక్షణములు - పిత్తప్రధాన అన్నము, ఉష్ణపదార్థ సేవనం వలన, దాహము, జ్వరం, తృష్ణ, ఉష్ణత్వం, విట్ భేదము, పీతత్వం కలుగును.

**రోమహర్షో జ్వరశ్ఛర్దిరరుచిర్హృదయగ్రహః ।**
**మూత్రాక్షినఖవిట్ శౌక్ల్యం శైత్యం చ కఫ గుల్మినః ॥ 13 ॥**

**కఫగుల్మ లక్షణములు** - రోమహర్షం, జ్వరం, ఛర్ది, అరుచి, హృద్గ్రహం, మూత్రం, నేత్ర, నఖములు, మలములు తెల్లవిగా, చల్లనివిగా ఉండును.

**సర్వాణ్యేతాని రూపాణి లక్ష్యన్తే సాన్నిపాతికే ।**

**సన్నిపాతిక :** సన్నిపాతిక గుల్మములో పై అన్ని లక్షణములు ఉండును.

**రక్తగుల్మః స్త్రియా యోనౌ జాయతే న నృణాం క్వచిత్ ॥ 14 ॥**

రక్తగుల్మం కేవలం స్త్రీలలో మాత్రమే కలుగును. పురుషులలో ఎప్పుడూ కలుగదు.

**దుష్ప్రజాతా గర్భా చ గర్భస్రూర్భహా మైథునా ।**
**అన్వక్షగర్భకామా చ బహ్వా శీతార్తవా చ యా ॥ 15 ॥**
**ఉదావర్తన శీలా చ వాతలాన్ననిషేవిణి ।**
**యా స్త్రీ తస్యాః ప్రకుపితో వాతో యోనిం ప్రపద్యతే ॥ 16 ॥**
**నిరుణద్ధ్యార్తవం తత్ర మాసికం సంచినోతి చ ।**
**రక్తే చ సంస్థితే నారీ గర్భిణ్యస్మీతి మన్యతే ॥ 17 ॥**

**రక్తగుల్మ నిదాన సంప్రాప్తిః -**

దుష్ప్రజాత స్త్రీ, ఆమ గర్భము, గర్భ స్రావము, అతిమైథునం, అతి శీఘ్ర గర్భధారణం, ఆర్తవము అతి శీతలముగా ఉండుట, ఉదావర్తము, వాతకారక అన్న సేవనం, ఈ కారణముల వలన ప్రకుపితమైన వాతం యోనిలో ప్రవేశించి ఆర్తవారోధము కలుగుటచే రక్తం స్థిరం నొందుట వలన స్త్రీ గర్భం కలిగినదని భావించును.

**స్తన మణ్డల కృష్ణత్వం రోమరాజిః సదోహదా ।**
**గర్భిణీరూపమవ్యక్తం భజతే సర్వమేవ తు ॥ 18 ॥**
**విపాకపాండుకార్శ్యాని భవంత్యభ్యధికాని తు ।**
**ఇత్యేవం లక్షణం స్త్రీణాం రక్తగుల్మం ప్రచక్షతే ॥ 19 ॥**

**రక్తగుల్మ లక్షణములు**

ఆ స్త్రీ స్తనమండలములు నల్లగానగుట, రోమరాజి, గర్భిణీ కోరికలు, అవ్యక్త రూపముగా గర్భిణీ యొక్క అన్ని లక్షణములు కనబడును. అజీర్ణం, పాండు, కృశత్వము విశేష రూపముగా జనించును.

**అనేక దోష సంఘాతో గుల్మవద్గుల్మ ఉచ్యతే।**
**త్రిదోషజా ధృతే గుల్మాః సిద్ధ్యంతి నచిరోత్థితాః॥**

**గుల్మ స్వరూపము**

గుల్మము వలె అనేక దోషసంఘాతము వలన కలుగునది కావున గుల్మము అంటారు. అన్ని చిరకాలపు గుల్మములు త్రిదోషములు లేకుండా కలుగనేరవు.

**గుల్మినం ప్రథమం వైద్యః స్నేహస్వేదోపపాదితమ్ ।**
**యథాస్వదోషశమనైరౌషధైః సముపక్రమేత్ ॥ 11 ॥**

మొదట వైద్యుడు గుల్మ రోగికి స్నేహనము, స్వేదనం చేసి, దోషానుసారముగా శమనౌషధములను ఇవ్వవలెను.

**బృంహణం చాతి గుల్మేషు భృశం చాతివిరూక్షణమ్ ।**
**అతిసంశోధనం చైవ గుల్మినాం న ప్రశస్యతే ॥ 12 ॥**

గుల్మరోగిలో అతి రూక్షణం, అతి బృహణం, అతి సంశోధనం హితకరం కాదు.

**అభయా పిప్పలీ వ్యోషం యావశూకోఽథ చిత్రకః ।**
**సౌవర్చలం విడఙ్గాని వచా చేత్యక్షసంమితాః ॥ 13 ॥**
**సమ్యక్పక్వం ఘృతప్రస్థం తత్ పిబేచ్చ యథాబలమ్ ।**
**ఘృతం దశాంగమిత్యేతద్వాతగుల్మ నివారణమ్ ॥ 14 ॥**

**వాతగుల్మ చికిత్స :-**

హరీతకి, పిప్పలీ, త్రికటు, యవక్షారం, చిత్రకం, సౌవర్చలవణం, విడంగాలు, వచా, ప్రత్యేకముగా ఒక కర్షము, ఒక ప్రస్థం ఘృతం తీసికొని పక్వం చేసి శక్త్యానుసారము సేవించవలెను. ఇది దశాంగ ఘృతం అనబడును. ఇది వాత గుల్మమును నశింపచేయును.

**సైంధవం యువశూకశ్చ పిప్పలీ హస్తి పిప్పలీ।**
**శుంఠీ చిత్రక ఇత్యేషాం షడ్భాగాః పలికా పృథక్ ॥ 25 ॥**
**తుల్యక్షీరం ఘృతం ప్రస్థం పక్వం షట్పలముచ్యతే।**
**షట్పలం సర్వగుల్మేషు వైద్యాః ప్రాహుర్యథాఽమృతమ్ ॥ 26 ॥**

సైంధవం, యవక్షారం, పిప్పలి, గజపిప్పలి, శుంఠి, చిత్రకం, ఇవి ఆరు ఒక్కొక్కటి ఒక పలము, పాలు ఒక ప్రస్థం ఘృతం ఒక ప్రస్థము ఇవి యథావిధిగా ఘృత పక్వం చేయవలెను. ఇది షట్పలఘృతం అనబడును. ఇదిఅన్ని గుల్మములలో షట్పల ఘృతం అమృత సమానం.

**అభయా పిప్పలీ ద్రాక్షా గుడూచి సపునర్నవా।**
**లవణక్షారగంధర్వభార్గీరాస్నారసాఞ్జనమ్ ॥ 28 ॥**
**తుల్యక్షీరం పచేదేతైర్ఘృతముక్షసమైర్భిషక్।**
**శైశుకం నామ తత్ సర్పిర్వాతగుల్మనివారణమ్ ॥ 28 ॥**

హరీతకి, పిప్పలీ, ద్రాక్ష గుడూచి, పునర్నవా, సైంధవలవణం, స్వర్జక్షారం ఏరండం, భారంగి, రాస్నా, రసాంజనం ఇవి ప్రత్యేకం ఒక కర్షము, పాలు , ఘృతం సమాన మాత్రలో తీసికొని, ఘృతపక్వం చేయవలెను. ఇది శైషుక ఘృతం అనబడును. ఇది వాతగుల్మహరం.

**స్నిగ్ధస్విన్నసమాశ్వస్తం గుల్మినం స్రంసయేత్తతః।**
**విరేచనేన మృదునా తైలేనైరండజేన వా॥ 29 ॥**

స్నేహనం మరియు స్వేదనం చేయించిన రోగికి, ఆశ్వాసనం ఇచ్చి మృదువిరేచనం ఏరండ తైలంతో చేయించవలెను.

**విరిక్తం చ యథాకాలం నాతిరూక్షాణి భోజయేత్।**
**యుక్తామ్లలవణోష్ణాని యుక్తస్నేహరసాని చ ॥ 30 ॥**
**భోజయేద్గుల్మినం నిత్యం నిదానగురువర్జకమ్।**
**న చాతిభోజనం నిత్యం శస్యతే సర్వగుల్మినామ్ ॥ 31 ॥**

విరేచనానంతరం ఉచిత కాలంలో అత్యంత రూక్షములు కాని, తగిన ప్రమాణంలో ఆమ్లలవణములు కలిగి స్నిగ్ధ ఉష్ణమైన ఆహారములను ఇవ్వవలెను. రోగి గురుపదార్థ విధాన పరివర్జనం చేయవలెను. అన్ని గుల్మముల యందు అధిక భోజనం హితకరం కాదు.

**పిప్పలీ పిప్పలీమూలం చవ్యం చిత్రకనాగరమ్ ।**
**బిల్వం కపిత్థం బదరం వృషకం గణికారికామ్ ॥ 32 ॥**
**హింగుదాడిమజీవంతీవృక్షామ్లం సామ్లవేతసమ్ ।**
**పౌష్కరం శటిదంత్యౌ చ లవణాని చ సర్వశః ॥ 33 ॥**
**ద్వౌ క్షారావజమోదం చ తుల్యం శుష్కాణి చూర్ణయేత్ ।**
**మాతులుఙ్గరసేనైతే వటకా బదరోపమాః ॥ 34 ॥**
**కృతాః సుఖాంబునా పేయా మద్యైరమ్లేన వా భిషక్ ।**
**వాతగుల్మముదావర్తం ప్లీహశూలం చ నాశయేత్ ॥ 35 ॥**

పిప్పలి, పిప్పలీమూలం, చవ్యం, చిత్రకం, శుంఠి, బిల్వ, కపిత్థం, బదరీ, వాసా, అగ్నిమంథ, హింగు, దాడిమ, జీవంతి, వృక్షామ్లము, అమ్లవేతసం, పుష్కరమూలం, శఠీ, దంతి, పంచలవణములు, క్షారద్వయం, అజామోదం, ఇవన్ని సమానమాత్రలో తీసికొని చూర్ణం చేయవలెను. దానిని మాతులుంగ రసంలో భావన చేసి, వటిగా చేయవలెను. ఇవి వేడినీరు లేక మద్య అనుపానంతో సేవించిన వాతగుల్మం, ఉదావర్తం, ప్లీహశూల, నశించును.

**మయూరాంస్తిత్తిరీన్ క్రౌఞ్చాన్ కపోతాన్ వనకుక్కుటాన్ ।**
**యవగోధూమశాలీంశ్చ వాతగుల్మే సదాఽశ్నియాత్ ॥ 36 ॥**

**వాతగుల్మంలో పథ్యములు-**

మయూరం, తిత్తిరీపక్షి, క్రౌంచం, కపోతము, వనకుక్కుట, యవలు, గోధుమలు, శాలి అన్నం సేవించవలెను.

**యది తు స్నిహ్యమానస్య వాతగుల్మో న శామ్యతి ।**
**హితమాస్థాపనం తస్య తథైవాప్యనువాసనమ్ ॥ 37 ॥**
**క్షీరానుపానమభయాం సగుడాం సంప్రయోజయేత్ ।**

స్నేహం చేసినప్పటికి, వాతగుల్మం శమించనిచో ఆస్థాపన వస్తి, అనువాసన వస్తిని ఇచ్చి హరీతకి గుడమును పాల అనుపానంతో సేవించవలెను.

**గుల్మినాం బద్ధ వర్చానాం . . . . . . . . . . . . . . . . .**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

మలబంధం ఉన్న గుల్మ రోగులలో . . . . . .

# కుష్ఠచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

స్వేదో వాఽతిఖరత్వమఙ్గానామతిశ్లక్ష్ణతా వా వైవర్ణ్యం రౌక్ష్యం లోమహర్షః పిపాసా గౌరవం రాగో దౌర్బల్యం వేపథుః పిడకారుషాం సంభవశ్చాతివేదనా చ క్షతవిసర్పణమితి ॥

కుష్టుపూర్వ రూపములు - స్వేదము, అంగఖరత్వం లేక అతిశ్లక్ష్ణత, వర్ణవికృతి, రూక్షత్వం, రోమహర్షం, తృష్ణ, గురుత్వం, ఎఱ్ఱగా అగుట, దుర్బలత్వము, వణుకుట, పిడికలు, వ్రణములు, వేదన, క్షత విసర్పము, మొదలుగునవి.

తత ఊర్ధ్వమక్రియావతాం కుష్ఠాని జాయన్తే । తత్ర శ్యావారుణశూల కండూచిమిచిమఖరత్వ పారుష్య సంస్తమ్భాయా మైర్వాతోత్తరాణి విద్యాత్; దాహ వేదనాజ్వర విస్ఫోటోష్మాయున పాకస్రావ కోథాణి కర్ణాక్షి ప్రోత్థానైః శీత మధుర కషాయ సర్పిరనుశయైశ్చ పిత్తోత్తరాణి విద్యాత్; శ్వేతపాండు ఘనోత్సేధ గురు స్థైమిత్య స్తంభః మహాపరిగ్ర హాగ్నిసాదైః శీతాది తరానుశయైః కఫోత్తరాణి విద్యాత్; వ్యావిద్ధ రూప బహుస్ఫుటిత పరిస్రావ కృమి దాహరుజోపేత శరీరావయువ పాతన మశుచి విగంధి శోథ బహుల మనేకోపద్రవం సాన్నిపాతికం రక్తత్వాత్ కాకణమి త్యుచ్యతే। ద్విదోషజాని తరాణి, తాన్యను వ్యాఖ్యామః :- వాతోత్తరే కపాలకుష్టం, పిత్తోత్తరే త్వౌదుంబరం, కఫోత్తరే మణ్డలకుష్ఠం, వాతపైత్తికం ఋష్యజిహ్వం, పిత్తశ్లైష్మికం పౌణ్డరీకం సిధ్మం చ, ఇతి సామాన్యలక్షణం । విస్తరతస్త్వష్టాదశ కుష్ఠాని, తాన్యను

వ్యాఖ్యాస్యామః:- సిధ్మం చ విచర్చికా చ పామా చ దద్రుశ్చ కిటిభం చ కపాలం చ స్థూలారుష్కం చ మణ్డలకుష్ఠ చ విషజం చేతి నవసాధ్యాని; పౌణ్డరీకం చ శ్విత్రం చ ఋష్యజిహ్వం చ శతారుష్కం చౌదుమ్బరం చ కాకణం చ చర్మదలం చైకకుష్ఠం చ విపాదికా చేతి నవాసాధ్యాని। సర్వంతు కుష్ఠం త్వఙ్మాంస రుధిర లసీకాశ్రయం స్పర్శఘ్నం చేతి; వర్ధమాన చ వైరూప్యకరం భవతి। తత్తు రజోధ్వస్తమలాబు వారణ పుష్ప పుష్ప సదృశం సిధ్మం, శ్యామలోహిత వ్రణ వేదనా స్రావ పాకవతీ విచర్చికా; కణ్డూతోదపాక స్రావారుష్మతీపామా; రౌక్ష్య కణ్డూదాహస్రావవంతి మణ్డలాని వృద్ధిమంతి దద్రుః; కృష్ణశ్యావారుణ ఖర పరుష స్రావ వృద్ధిమంతి గురూణి ప్రశాన్తాని చ పునః పునరుత్పద్యన్తే కిటిభాని; కృష్ణ ఖర పరుష మలిన మనేక సంస్థాన మణ్డలం మణ్డూలమృతు సంధిషూష్ణే చాతి బాధతే కపాలాకృతి కపాలం; పిచ్ఛాస్రావ వేదనా దాహకండూతోదజ్వరవైసర్ప మహోవ్రణ పరిగ్రహం మృదుఖర నిభం మహోరుష్కం; మణ్డలైర్బంధు జీవ కుసుమోపమైర్దాహకండూ వేదనాస్రావవద్భిర్మణ్డల కుష్ఠం; లూతా కీట పతంగ సర్పదశన దష్టముపేక్షితం వ్యభిచారేణ ఖరీభవతి కృచ్ఛసాధ్యం విషజం; మహోశయసముత్సేధం జాతం చిరాద్భేది పుండరీకపలాశవర్ణం పౌండరీకం; శ్వేత భావాచ్ఛ్విత్రం పఞ్చవిధముత్తరత్రోపదేక్ష్యామః; ఋష్య జిహ్వోపమం పారుష్య వైవర్ణ్య గౌరవర్ణ విక్లేదైః ఋష్య జిహ్వం; నీలలోహిత పీతాసితై రనేకైరరుర్భిః ఖరైః స్రావిభిరుపద్రుతం; శతారుష్కం, పక్వోదుంబరఫల సదృశమస్రావి జడమనేకమౌదుమ్బరం వ్యాఖ్యాతం; కాకణం హస్తి చర్మసదృశం ఖరం; వృద్ధి మచ్చర్మదలం వైసర్పోద్భవం నిత్యవిసర్పి స్రామవేదనా క్రిమిమదేకకుష్ఠం; పాణిపాదాఙ్గుష్ఠోష్ఠజంఙ్ఘాదణ్డదేశేషుస్ఫుటిత స్రావివేదనావతీమ విపాకినీం విపాదికాం విద్యాత్; సర్వరోగాశ్చైవ మోహాదుపేక్ష్యమాణా అసాధ్యతాం యాంతి, అసాధ్యాస్త్వేశు నృణాం ఘ్నంతి; తస్మాదాత్మహితాయాశు ప్రయతేత।

యజ్ఞ, యాగ, బలి, హోమ, అతిథి సేవ మొ॥ క్రియలు చేయని వారికి కుష్ఠము వచ్చును.

**వాతిక కుష్ఠ లక్షణములు** - శ్యావ, అరుణ, శూల, కండు, చిమిచిమాయనము, ఖరత్వము, పారుష్యం, స్తబ్ధత్వం, ఆయామము.

**పైత్తిక కుష్ఠ లక్షణములు** - దాహము, వేదన, జ్వరము, విట్భేదము,

ఉత్సేధము, పాకము, స్రావము, క్లోదము, నిక్కల శీఘ్రవృద్ధి శీతలమధుర కషాయ ద్రవ్యములు, ఘృతంతో శాంతినొందుట

**కఫజకుష్ఠ** - శ్వేత, పాండు, ఘన ఉత్సేధము, గురుత్వము, స్నైమిత్యము స్తంభము, విశాలమూలం, అగ్ని సాదము, శీతవిపరీత ద్రవ్యముల వలన శాంతినొందుట.

**సాన్నిపాతిక కుష్ఠ** - అన్నిలక్షణములు కలిసి ఉండుట, బహుస్ఫుటితం పరిస్రావము, కృమి, దాహ యుక్తము, శరీరావయవములు తెగిపోవుట, అపవిత్రం, దుర్గంధి, శోథా ధిక్యము, అనేక ఉపద్రవములతో కూడి ఉండుట - రక్తవర్ణముగా ఉండుటచే కాకణకము అనబడును.

ఇవి కాక ద్విదోషజములు వీటిని ముందు వ్యాఖ్యానించెదము. వాతాధిక్యముచే కపాల కుష్ఠము, పిత్తాధిక్యముచే ఔదుంబరము, కఫాధిక్యతచే మండల కుష్ఠము, వాత పిత్తాధిక్యతచే ఋష్యజిహ్వము, పిత్త శ్లేష్మాధిక్యతచే పౌండరీకము మరియు సిధ్మకుష్ఠము అగును. ఇవి సంక్షేపముగా చెప్పబడినవి. ఇపుడు మనము విస్తారంగా 18 కుష్ఠములను వ్యాఖ్యానించెదము. 1. సిధ్మ కుష్ఠ, 2. విచర్చిక, 3. పామా, 4. దద్రు, 5. కిటిభ, 6. కపాల, 7. స్థూలారుష్క, 8. మండల, 9. విషజ ఇవి సాధ్యకుష్ఠములు (9)

1. పౌండరీకము, 2. శ్విత్రం, 3. ఋష్యజిహ్వక, 4. శతారుష్క, 5. ఔదుంబర, 6. కాకణకం, 7. చర్మదళ, 8. ఏకకుష్ఠము 9. విపాదిక ఇవి అసాధ్య కుష్ఠములు.

ఈ అన్ని కుష్ఠములు త్వచ, మాంస, రక్త, లసీకాశ్రితములై ఉండును. స్పర్శజ్ఞానము నశించి, వృద్ధి చెందునవి కావున విరూపత్వము కలిగించును.

**సిధ్మ కుష్ఠ** - దుమ్ము పారినట్లు కనబడుట, అలాబు, వారుణీ పుష్ప సమానముగా ఉండునది.

**విచర్చిక** - కృష్ణ రక్త వర్ణ వ్రణములు ఉండును. వేదన స్రావము పాకము కలుగును.

**పామా** - కండూ, తోద, స్రావము, చిన్న చిన్న వ్రణములు ఉండును.

**దద్రు** - రూక్షత, కండూ, దాహ, స్రావ యుక్త మండలాకారములై వృద్ధి చెందును.

**కిటిభ** - కృష్ణ, శ్యామ అరుణ వర్ణము ఖరత్వము కఠినము, స్రావయుక్తము వృద్ధి చెందునవి. ఒకసారి వృద్ధి చెంది మరోసారి శాంతించును.

**కపాలకుష్ట** - కృష్ణవర్ణ, ఖరత్వము, కఠినముగా, మలినము, అనేకస్థానములలో మండలా కారముగా ఉండును. కండూ ఋతుసంధి కాలంలో ఉష్ణకాలం అధిక బాధకలిగించును. కుండపెంకు అకృతిలో ఉండును.

**స్థూలారుష్క** - పిచ్ఛిలము, స్రావం, వేదన దాహ, కండూ, తోద, జ్వర, విసర్పము, మూలము నందు పెద్ద పెద్దవ్రణములు ఉండి, మృదు ఖరత్వం ఉండును.

విషజ కుష్ట - దోమలు, కీటకములు, పతంగములు సర్పము మొ॥ కాటు వేసినాక ఉపేక్షించినచో అక్కడ ఖరత్వము చెందును. ఇది కృచ్ఛ్ర సాధ్యం.

**పౌండరీక** - విశాల ఆశయము కలిగి ఉన్నతముగా ఉండి, మెల్లగా ఉత్పన్నం చెందునది మెల్లగా స్ఫుటించునది రక్తకమలం పలాశపుష్ప వర్ణముగా ఉండునది.

శ్విత్ర **కుష్టం** - శ్వేతముగా ఉండునది కావున శ్విత్రము. ఇది 5 విధములుగా ముందు చెప్పబడును.

**ఋష్యజిహ్వకం** - జింకనాలుక ఆకారంతో పోలి ఉండి, కఠినంగా వివర్ణం గౌరవర్ణం తోదయక్తముగా ఉండునది ఋష్యజిహ్వము.

**శతారుకుష్ట** - స్రావయుక్తం, నీల, రక్త, పీత, కృష్ణ మొ॥ అనేక వర్ణములతో కఠిన వ్రణములు ఉండును.

**కాకణ** - ఇది ఏనుగు చర్మ సమానముగా గరకుగా ఉండును ఇది అసాధ్యము.

చర్మదళ - ఇది నిరంతరం వృద్ధి చెందునది.

**ఔదుంబరం** - పక్వము చెందిన మేడిపండు వలె, స్రావము లేక అనేక మూలములు కలిగి ఉండును.

ఏక కుష్టం - విసర్పం నుండి ఉత్పన్నం అగునది, ఎల్లపుడు వ్యాపించునది, స్రావ, వేదన, కృమి యుక్తం.

**విపాదిక** - పాద, హస్త, అంగుష్ఠములు, ఓష్ఠములు, జంఘా దండముల యందు కలిగి, స్ఫుటిత, స్రావము, వేదన, అతిపాకం కలిగి ఉండును.

అన్ని కుష్ఠములు అజ్ఞాన పూర్వకముగా ఉపేక్షించినచో అసాధ్యములు అగును. అసాధ్యములైనవి రోగిని చంపివేయును. కావున తమ హితంను దృష్టి యందుంచుకొని చికిత్సాప్రయత్నం చేయాలి.

**కుష్ఠేష్వాదౌ వాతోత్తరేషు ఘృతాచ్ఛపానమనేకశో మణ్డాన్తరితం ప్రశస్యతే తిక్తసర్పిష ఇతరోత్తరయోః, వమనవిరేచనాస్థా(పన) . . . . . . . . . . . . . . .**

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .**

**. . . . . . . . . . . . . . . . . . . . . . .**

**(ఇతి తాడపత్రపుస్తకే 120 తమం పత్రమ్)**

వాత కుష్ఠములో మొదట మండరహితముగ అచ్ఛఘృతపానం చేయించవలెను. పిత్త శ్లేష్మకలో తిక్త ఘృతపానం వమన విరేచన ఆస్థాపన . . . . . . . . . . . .

# మూత్రకృచ్ఛ్రచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

కటీస్కన్ధాతిధరణాత్ పిత్తం కృద్ధం కఫానిలౌ ।
అనుసృత్య యదా బస్తిం దూషయన్తి తదాశ్రయాః ॥
మూత్రకృచ్ఛ్రం తదా జన్తోర్దారుణం సంప్రవర్తతే ।

నిదానం : కటీ, స్కంధములపై అధిక భారము మోయుటచే ప్రకోపించిన పిత్తకఫములు వాయువుతో కూడి వస్తిని దూషింపచేయును అపుడు భయంకరమైన మూత్రకృచ్ఛ్ర రోగము కలుగును.

సఫేనమల్పమరుణం కాలం వా శూలసంతతమ్ ।
మూత్రమానద్ధవర్చస్త్వం వాతాఘాతస్య లక్షణమ్ ॥

**వాత మూత్రకృచ్ఛ్రము యొక్క లక్షణములు :** మూత్రము ఫేణయుక్తమై, కొంచం కొంచెంగా వచ్చును, అరుణ వర్ణం లేక నల్లగా ఉండును. మూత్ర త్యాగసమయమున వేదన, మలావరోధం ఉండును.

సదాహవేదనం పీతముత్కృష్ణం బాష్పసంహితమ్ ।
స్విద్యమానముఖో మూత్రం కురుతే పైత్తికే శిశుః ॥

**పైత్తిక మూత్రకృచ్ఛ్రము :-** మూత్రదాహము, వేదన, పీతవర్ణం కలిగి ఉండుట ఉష్ణము ఆవిరితో కూడి ఉండుట, మూత్ర త్యాగం చేయునపుడు ముఖముపై చెమట వచ్చును.

**బహులం కురుతే మూత్రమల్ప బాధం సితం ఘనమ్ ।**
**బస్తిగౌరవశోథా చ మూత్రాఘాతే కఫాత్మకే ॥**

**కఫజ మూత్రకృచ్ఛ్రము** - మూత్రం ఎక్కువగా వచ్చుట, మూత్రం చేయునపుడు కొద్దిగా కష్టంగా ఉండుట, శీతవర్ణం, సాంద్రమై వస్తి యందు శోథ, గురుత్వము కలిగి ఉండును.

**ద్వంద్వజం ద్వంద్వరూపేభ్యః సర్వేభ్యః సాన్నిపాతికమ్ ।**
**రక్తజం పిత్తవజ్ఞేయం సరక్తస్య చ మూత్రణాత్ ॥**

రెండు దోషములు మూత్రకృచ్ఛ్రంలో మిశ్రమమై ఉన్నచో అది ద్వంద్వజమని అన్ని దోషలక్షణములు ఉన్నచో అది సన్నిపాతికమునబడును.

**రక్తజ మూత్ర లక్షణములు** : పైత్తిక మూత్రకృచ్ఛ్రం వలె అగును. ఇందులో రక్తం వచ్చును.

**విశేషః సన్నిపాతోత్థే మూర్చా భ్రమ విలాపకాః ।**
**సర్వేషు కార్శ్యమరతిరరుచిః సానవస్థితిః ॥**
**తృష్ణాశూలవిషాదాతిస్త ఏవ స్యురుపద్రవాః ।**

సన్నిపాతజములో మూర్ఛ, భ్రమ, ప్రలాపము విశేషముగా ఉండును. అన్ని మూత్రకృచ్ఛ్రములలో కృశత, అరతి, అరుచి, మానసిక అస్థిరత, తృష్ణ, శూల, విషాదం, పీడ మొ॥ ఉపద్రవములు ఉండును.

**చిరాత్ ప్రమేహాః కుప్యంతి సద్యః కృచ్ఛ్రాణి దేహినామ్ ।**
**విశేషః కృచ్ఛ్రమేహానాం కృచ్ఛ్రే దాహోఽతి చేంద్రియే ॥**
**కుచ్ఛ్రాణయాశు నివర్తంతే ప్రమేహాస్తు ప్రసఙ్గినః ।**
**పిత్తప్రాయాణి కృచ్ఛ్రాణి వాతస్థానాశ్రయాణి చ ॥**

**ప్రమేహ - మూత్రకృచ్ఛ్ర భేదములు :-**

ప్రమేహము ఆలస్యముగా ప్రకోపించును మూత్రకృచ్ఛ్రము శీఘ్రముగా ప్రకోపించును. మూత్రకృచ్ఛ్రములో మంటగా ఉండును. త్వరగా ప్రశమించును. ప్రమేహము మెల్లమెల్లగా తగ్గును. మూత్రకృచ్ఛ్రములో పిత్తప్రధానమై వాయుస్థానం ఆశ్రయముగా ఉండును.

**తస్మాత్ సామాన్యయోగేన చికిత్సా హ్యుపదేక్ష్యతే ।**

కావున చికిత్స సమానముగా ఉండును.

**శరమూలాని నిష్క్వాథ్య శీతం పూతం చ తజ్జలమ్ ॥**

**శర్కరామధుసంయుక్తం పిబేత్ కృచ్ఛ్రోపశాంతయే ।**

మూత్రకృచ్ఛ్రములో శరమూల క్వాథములో శర్కరా, మధు, కలిపి త్రాగవలెను.

**మధుకం శరమూలం చ త్రిఫలా శితవారికా ।**

**శృతం సశర్కరాక్షౌద్రం మూత్రకృచ్ఛ్ర నివారణమ్ ॥**

యష్టి, శరమూల, త్రిఫలా, సితవారిక, వీటి క్వాథంలో శర్కర, మధు కలిపి సేవించిన మూత్రకృచ్ఛ్రం శమించును.

**తార్ణస్య పఞ్చమూలస్య రసం నిష్క్వాథ్య పాయయేత్ ॥**

**శర్కరాక్షౌద్రసంయుక్తం సర్వకృచ్ఛ్ర నివారణమ్ ।**

తృణపంచమూల స్వరస క్వాథములో శర్కరామధు కలిపి సేవించిన అన్ని మూత్రకృచ్ఛ్రములు శాంతించును.

**శతావరీ పృథక్పర్ణీ కులత్థబదరాణి చ ।**

**శర్కరామధుసంయుక్తో లేహో మూత్రగ్రహాపహః ॥**

శతావరి, పృశ్నిపర్ణి, కులుత్థా, రేగుపళ్ళు, శర్కర, మధు వీటితో అవలేహము చేసి సేవించిన మూత్రగ్రహము నష్టము అగును.

**విపరీతం ప్రమేహేభ్యో మూత్రకృచ్ఛ్రేషు కల్పయేత్ ॥**

**ఔషధం పానమన్నం చ సుస్నిగ్ధం మృదు శోధయేత్ ।**

మూత్రకృచ్ఛ్రంలో ప్రమేహ విరుద్ధ ఔషధములు.. ఆహార విహారములు మరియు స్నిగ్ధ మృదు శోధనము చేయవలెను.

**మధురాణీక్షు వికృతీస్త్ర్రపుసాని ఘృతం పయః ।**

**సేవేత వర్జ్యయేన్నిత్యం యతసంగ్రాహీ విదాహి చ ॥**

మధుర పదార్థములు, ఇక్షు వికారములు, త్రపుసము, ఘృతం, పాలు,

మూత్రకృచ్ఛ్రంలో సేవించవలెను. సంగ్రాహి, విదాహి, పదార్థములను సేవించకూడదు.

**ఊషకోఽథ బృహత్యౌ ద్వే శ్వదంష్ట్రా వసుకావుభౌ ॥**
**శృంగవేరం యవాశ్చైవ దర్భో వృషాదనీ బలా ।**
**పిప్పలీ తైః శృతం క్షీరం ఘృతమాత్రాది మూర్ఛితమ్ ॥**
**సరక్తే పాయయేత్ కృచ్ఛ్రే క్షిప్రమేతేన సిద్ధ్యతి ।**

రక్తజమూత్రకృచ్ఛ్ర చికిత్స - ఊషకం, బృహతీ, కంటకారీ, గోక్షుర, కుటజద్వయం, ఆర్ద్రక, యవ, దర్భ, వృషాదని, బలా, పిప్పలి, వీటిని క్షీరపాకం చేసి, ఘృతములో మూర్ఛితం చేసి సేవించిన రక్తజమూత్రకృచ్ఛ్రం వెంటనే నశించును.

**కనీయసీం పఞ్చమూలీం కులత్థం బదరాణి చ ॥**
**శర్కరామధుసంయుక్తో లేహో మూత్రగ్రహే హితః ।**

లఘు పంచమూలాలు, కుళుద్ధం, రేగుపళ్ళు, శర్కర, మధు కలిపి అవలేహం చేసి సేవించిన మూత్రగ్రహం శమించును.

**ససైంధవో రసః కార్యో మూత్రాఘాతే ఘృతాయుతః ॥**
**సతార్ణపఞ్చమూలో వా రాస్నాగోక్షురకేణ వా ।**

తృణపంచమూల స్వరసంలో సైంధవలవణము, ఘృతం కలిపి లేదా రాస్నా, గోక్షురతో కలిపి సేవించిన మూత్రకృచ్ఛ్రం శమించును.

**ద్వౌ కరఞ్జౌ నిగర్భా(?) చ కార్పాసో మధుశిగ్రుకః ॥**
**శ్వదంష్ట్రా వసుకౌ ద్వౌ చ మృణాలం చోత్పలాని చ ।**
**పిప్పల్యః సైన్ధవం చైవ సూక్ష్మైలా మరిచాని చ ॥**
**ఏతైః సిద్ధాం పిబేద్బాలో యవాగూం ససువర్చలామ్ ।**

కరంజ, పూతికరంజ, నిగర్భా, కార్పాస, మధు, శిగ్రు, గోక్షుర, మధుర మరియు తిక్తకుటజ, కమలనాళము, ఉత్పలము, పిప్పలి, సైంధవలవణము, చిన్న ఏలకులు, మరిచము మరియు సువర్చలా వీటితో సిద్ధమైన పేయను బాలునకివ్వవలెను.

**ఏతైరేవౌషధైస్స్నేహం శర్కరామధుసంయుతమ్ ॥**

**ప్రయుఞ్జీత ఘృతం చైవ పక్వం కృచ్ఛ్ర నివారణామ్ ।**

పైచెప్పిన ఔషధములతో ఘృతము తేనె కలిపిగాని, ఘృత పాకము చేసిగాని ప్రయోగించిన మూత్రకృచ్ఛ్రము నశించును.

**కనీయసీ పఞ్చమూలీ పఞ్చకోలయవైః సహ ।**

**కులత్థ మధుశిగ్రూణి కార్యశ్చ సతిలో భవేత్ ॥**

**మందస్నేహో రసస్త్వేష సౌవర్చలయుతో భవేత్ ।**

**మూత్రాఘాతే ప్రయోక్తవ్యః శర్కరాసు విశేషతః ॥**

పంచమూలములు, పంచకోలములు, యవలు, కులుత్థ, మధుశిగ్రు, తిల వీటి స్వరసములో కొంచెముస్నేహము సౌవర్చలవణము కలిపి సేవించిన మూత్రఘాతము విశేషించి శర్కరా జన్య మూత్ర కృచ్ఛ్రములుపశమించును.

**ఏకత్రిదోషజైః కృచ్ఛ్రైః శర్కరాస్తుల్యలక్షణాః ।**

**సువర్ణచూర్ణసదృశాస్తథా సర్షపసన్నిభాః ॥**

**రోచనేవ గవాం పిత్తే సంభవన్త్యనిలాత్మనామ్ ।**

**వాతేనోన్మథితం మూత్రం ఖజితం పాపకర్మణామ్ ॥**

**శర్కరాః స్యుర్వివృద్ధాస్తా అశ్మర్యః సంభవన్త్యథ ।**

ఆవు పిత్తములో క్రమముగా గోరోచనము ఏర్పడినట్లు వాతాధిక్యముచే వ్యక్తులలో ఏకదోషజము, త్రిదోషజముచే మరియు పాపకర్మల ద్వారావాయువు మూత్రమును మధించి శర్కరా సదృశమైన సువర్ణ చూర్ణము మరియు ఆవాలవంటి శర్కర ఏర్పడును. దీనినే అశ్మరి అందురు.

**తదేతల్లక్షణం తాసాం నిత్యమేవ తు వేదనా ॥**

**శర్కరా సహమూత్రేణ నిర్ధావత్యపి కస్యచిత్ ।**

**శల్యవత్యశ్మరీ బస్తౌ వర్ధమానావతిష్ఠతే ॥**

**క్షీయతే క్షీయమాణస్య పుష్యమాణస్య పుష్యతి ।**

**అశ్మరీ మరియు శర్కరా లక్షణములు :-** నిత్యవేదన, మూత్రముతో పాటు శర్కర బైల్వెడలును. ఆ శల్య రూపమైన అశ్మరి వస్తిలో వృద్ధి అగును. రోగి క్షీణించే కొలది అశ్మరి వృద్ధి చెందును.

**తస్మాన్న నిత్యం రుజతి తస్యోద్ధరణ మిష్యతే ॥**
**అశ్మర్యుద్ధరణం తీక్ష్ణమౌషధం స్రోత ఈరణమ్ ।**
**సాహసాదతిబాలేషు సర్వం నేచ్ఛతి కశ్యపః ॥**

కావున రుగ్ణావస్థలో అశ్మరిని తీయకూడదు. ఆ అవస్థలు తీక్ష్ణౌషధములతో స్రోతస్సులను భేదించి కూడ అశ్మరిని తీయకూడదు. కశ్యప మతానుసారము చిన్నబాలుడిలో అశ్మరిని ఎప్పుడూ తీయకూడదు.

**ఇతి హ స్మాహ భగవాన్ (కశ్యపః) ॥**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతిచికిత్సాస్థానే మూత్ర చికిత్సితాధ్యాయః)**

# ద్విప్రణీయ చికిత్సితాధ్యాయః

అథాతో ద్విప్రణీయం నామాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు ద్విప్రణీయమను అధ్యాయమును వ్యాఖ్యానించెదను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

సూత్రస్థానే భగవతా ద్వౌ ప్రణౌ పరికీర్తితౌ ।
తయోర్విస్తరమిచ్ఛామి శ్రోతుం లక్షణమేవ చ ॥ 3 ॥
అనుగ్రహాయ బాలానాం చేష్టాహారౌషధాని చ ।
ఇతి పృష్టః స శిష్యేణ సంపూజ్యాహ ప్రజాపతిః ॥ 4 ॥

భగవాన్! సూత్రస్థానములో రెండు విధముల ప్రణములను చెప్పి ఉన్నారు. బాలుర దృష్ట్యానుసారము వీటి లక్షణములు చేష్ట, ఔషధము, ఆహారము మొదలగునవి సవివరముగా బోధించగలరు ఈ విధముగా పూజామంత్రము, శిష్యుని ప్రశ్నకు సమాధానంగా ప్రజాపతి కశ్యపుడు ఇట్లు చెప్పెను.

తరతంత్రస్య సమయం ప్రబ్రువన్న చ విస్తరమ్ ।
న శోభతే సతాం మధ్యే లుబ్ధః కాక ఇవాచితః ॥ 5 ॥
అవశ్యం భిషజా త్వేతజ్జ్ఞాతవ్యమనసూయయా ।
తస్మాత్ సమయమాత్రం భో శృణు బాలహితేప్సయా ॥ 6 ॥

ఇతర సందర్భములలో ఈ విషయమును సంక్షేపముగా చెప్పవలెను. అపుడు విస్తారముగా వివరించు వ్యక్తి పూజింపబడని లోభి కాకి వలె సజ్జనుల సమూహములో అమర్యాదగా ఉండును. మరియు అసూయా రహితముగా వైద్యునికి ఈ విషయము నందు కూడా జ్ఞానం అత్యావశ్యకము. కావున ఈ విషయములో బాలుని హితము కొరకు చెప్పుచున్నాను.

**అథ ఖలు ద్వౌ వ్రణౌ నిజశ్చాగన్తుశ్చ। నిజో వాతాద్యేకైకసర్వద్వంద్వజః। క్షతభగ్న విద్ధపాటితదగ్ధచ్ఛిన్ననిష్పిష్టాభిరూ నశస్త్రత్వణకాష్ఠాగ్నివిషదన్తనఖశాప-మంత్రమూలకర్మాదిజ ఆగన్తు। తస్య నిజవదేవ లక్షణమౌషధం చ స్వతర్క్యేణాను-విదధ్యాత్ ॥ 7 ॥**

నిజము, ఆగంతుకము అని వ్రణము 2 విధములు. ఇందులో నిజవ్రణములు వాతాది దోషాను సారముగా దోషజము, ద్వంద్వజము, సన్నిపాతజము.

ఆగంతుకవ్రణము - క్షతము, భగ్నము, విద్ధము, పాటనము, దగ్ధము, ఛిన్నము, నిష్పిష్టము, అభిలూనము ( కోసుకొనుట) మరియు శస్త్ర, త్వణ, కాష్ట, అగ్ని, విష, దంత, నఖ, శాప, మంత్ర, మూల మొ॥ కర్మలచే ఉత్పన్నం అగునవి.

ఈ ఆగంతు వ్రణములో లక్షణములు చికిత్స తమ బుద్ధిని అనుసరించి నిజవ్రణము వలెనె గ్రహించవలెను.

**స్తమ్భకాఠిన్యాల్పస్రావశూలతోదస్ఫురణకషాయాస్యత్వైర్వాతికం విద్యాత్, జ్వరదాహమోహ, తృష్ణాశుపాకలోహిత్యావదారణారుచిదౌర్గంధ్యైః పైత్తికం విద్యాత్, స్తైమిత్యశైత్యమార్దవమందవేదనాస్నేహపాణ్డువిరకారిత్వాతిస్రావైః కఫజం విద్యాత్, సర్వరూపం సాన్నిపాతికం, ద్విదోషం సంసృష్టం విద్యాత్ ॥ 8 ॥**

వాతిక వ్రణ లక్షణములు - స్తంభ, కాఠిన్యము, అల్ప స్రావము, శూల, తోద, స్ఫురణము, ముఖము నందు కషాయ రుచి, మొదలగునవి.

పైత్తిక వ్రణ లక్షణములు - జ్వరము, దాహము, తృష్ణ ఆశుపాకము, ఎరుపువర్ణం, అరుచి, దుర్గంధ, అవదారణము.

శ్లేష్మవ్రణ లక్షణములు - స్తిమిత, గురుత, మందవేదన స్నిగ్ధత, చిరకాలత్వం, అధిక స్రావము.

ఇత్యత్ర శ్లోకః -

సర్వవ్రణానాం ప్రకృతిరుక్తా దోషదర్శనాత్।
న హి దోషానానాశ్రిత్య వ్రణః కశ్చిచ్ఛరీరిణాః ॥ 9 ॥

దోషాను సారము అన్ని వ్రణములలో ప్రకృతి చెప్పబడినది. ప్రాణులలో ఏ వ్రణము అయినప్పటికి దోషాశ్రయం లేకుండా ఉండదు.

**తేషామ్ ఉపక్రమం ధాత్రీబాలనిగ్రహౌ, సంశమనం, బన్ధనమ్, ఉల్లిక్లిన్నప్రక్షాలనం, కల్కప్రణిధానం, శోధనం, రోపణం, సవర్ణీకరణమ్; ఇత్యేతైః స్నేహపానసంభోజనోపనాహస్వేదోష్ణపరిషేకమధురామ్లలవణైర్వాతవ్రణం, శీతోదకదుగ్ధపరిషేకశీతప్రలేపనమధురకషాయతిక్తకల్కఘృతపానముద్గశాలి జాఙ్గలోపచారైరుష్ణామ్లకటులవణబంధనసంపూరణవర్జనైశ్చ పైత్తికవ్రణమ్, ఉష్ణతీక్ష్ణతిక్తకటుకషాయక్షారసంశోధనోపనాహస్వేదనోష్ణవారిపరిషేకలఙ్ఘనబంధన స్రావణైః కఫవ్రణం శమయేత్। అతో యుక్త్యేతరాన్। స్రావణపాటనదహన సీవనైషణసాహసాదీన్యతిబాలేషు న కుర్యాదితి ॥ 10 ॥**

వ్రణోప క్రమములు - ధాత్రి మరియు బాలక చికిత్స, సంశమనము, బంధనము, ఉల్లిక్లిన్న, ప్రక్షాళనము, కల్క ప్రణిధానము, శోధనము, రోపనము, సవర్ణీకరణము మొదలగునవి.

**వాతవ్రణచికిత్స** :- స్నేహపానము, స్నిగ్ధభోజనము, స్నిగ్ధ ఉపనాహము స్నిగ్ధ స్వేదము, ఉష్ణపరిషేకము మరియు మధుర ఆమ్ల లవణ ద్రవ్యములతో చికిత్స చేయవలెను.

**పైత్తిక వ్రణ చికిత్స** : శీతల జలము, దుగ్ధ పరిషేకము శీతల లేపము మరియు మధుర కషాయ తిక్త ద్రవ్యములతో చేసిన కల్కము, ఘృతపానము, ముద్గశాలి, జాంగల పశుపక్షి మాంస రసము నివ్వవలెను. ఉష్ణ ఆమ్ల కటు లవణ, బంధన, సంపూరణాదులను త్యజించవలెను.

**కఫజ వ్రణ చికిత్స** : ఉష్ణ, తీక్ష్ణ, తిక్త, కటు, కషాయ, క్షార, సంశోధన, ఉపనాహ, స్వేదన ఉష్ణజల పరిషేకము, లంఘనము, బంధనము, స్రావణముల ద్వారా చికిత్స చేయవలెను. ఇదే యుక్తితో ఇతర వ్రణ చికిత్సలను చేయవలెను. స్రావణము

(Drainage), పాటనము (Incision), దహనము (caesterisation) సీవనము (Suturing), ఏషణము (Probing) మరియు సాహసాదులను అతి చిన్న బాలురలో ప్రయోగించకూడదు.

అత్ర శ్లోకాః -

[illegible]థా బద్ధం నిధాపయేత్ ।
యథౌషధం న పతతి బాలకం చ న పీడయేత్ ॥ 11 ॥

పురాణ మరియు ప్రక్షాళిత వస్త్రములచే వ్రణబంధనము చేయవలెను. తద్వారా ఔషధం పడిపోకుండా మరియు బాధ కలుగకుండా ఉండును.

వైసర్పః శ్వయథుర్దాహో జ్వరస్తృడతిబన్ధనాత్ ।
శిథిలాదనవస్థానం మధ్యమస్తు ప్రశస్యతే ॥ 12 ॥

బంధనము దృఢముగా ఉన్నచో విసర్పం , శోథ, దాహం, జ్వరము, తృష్ణ కలగును. బంధనం వదులుగా ఉన్నచో ఔషధము తొలగి పోవుట, మధ్యస్థముగా ఉండు బంధనం ప్రశస్తము.

వాతార్కతృణకాష్ఠామ్బుమక్షికాదిభయాద్ వ్రణమ్ ।
బంధో రక్షతి శీఘ్రం చ దహ్యతే న చ ఖాదతి ॥ 13 ॥

బంధనము వాయు, భూతము, తృణ, కాష్ఠ, జలము, మాక్షిక మొదలగు కీటకములచే వ్రణమును రక్షించును. తద్వార వ్రణము దహించపడదు మరియు తినబడదు.

జ్వరవైసర్పదాహార్తం రక్తపిత్తోల్బణం వ్రణమ్ ।
న బధ్నీయాద్ద్విరహ్నస్తు సర్వం ప్రక్షాలయేద్ వ్రణమ్ ॥ 14 ॥

జ్వరము, విసర్పము, దాహము, రక్తపిత్తాధిక్య వ్రణములపై బంధనము చేయకూడదు. ఈ వ్రణములలో రోజుకు రెండు సార్లు ప్రక్షాళనం చేయవలెను.

ద్వే హరిద్రే తిలాః సర్పిః సైంధవం మధుకం త్రివృత్ ।
అరిష్టపత్రమిత్యేష కల్కః శోధనరోపణః ॥ 15 ॥

హరిద్ర, దారుహరిద్ర, తిల, ఘృతము, సైంధవం, యష్టి, త్రివృత్, నింబపత్రములు వీటి కల్కం వ్రణశోధనం, రోపణం చేయును.

**శోధనే రోపణే చైవ యుక్త్యా క్షౌద్రరసక్రియా ।**
**తత్ర నిర్వాపణే చోక్తా ఘృతేనోదకసక్తవః ॥ 16 ॥**

వ్రణ శోధన రోపనములలో యుక్తి పూర్వకముగా మధు మరియు రసక్రియలను ప్రయోగించవలెను. నిర్వాపణము కొరకు నీటిలో తయారు చేసిన సత్వములను ఘృతముతో కలిపి వాడవలెను.

**సమజ్ఞాధాతకీపుష్పమగ్రస్థామలకీత్వచమ్ ।**
**ఘృతం కృష్ణాస్తిలా మాంసీ కల్కో౾యం వ్రణరోపణః ॥ 17 ॥**

మంజిష్ట, ధాతకి పుష్పము, అగ్రస్థ, ఆమలకి, ఘృతము, కృష్ణతిలలు, జటామాంసి వీటి కల్కం వ్రణరోపనం చేయును.

**ఏతైరేవౌషధైః సర్వైః సర్పిస్తైలమథో పచేత్ ।**
**వ్రణరోపణమిత్యాహుః కటఫలం వా౾వచూర్ణితమ్ ॥ 18 ॥**

ఈ ఔషధములను ఘృత, తైల పాకం చేసి వ్రణరోపనార్థమై లేపనం చేసి కట్ ఫలమును అవచూర్ణం చేయవలెను.

**జ్వరదాహపిపాసార్త్యా పచ్యమానం వ్రణం వదేత్ ।**
**తేషాం నివృత్తౌ జానీయాత్ పక్వం పీనోన్నతాకృతిమ్ ॥ 19 ॥**

**పచ్యమాన వ్రణలక్షణములు** - జ్వర, దాహ, తృష్ణ, మొదలగు ఈ లక్షణములు నివృత్తిచెంది ఉన్నతముగా, పెద్దదిగా అయినచో పక్వవ్రణముగా తెలిసికొనవలెను.

**మర్మస్థశ్చేదుపేక్ష్యః స్యాద్బాలం ధాత్రీం చ పూరయేత్ ।**
**గోదధ్నా మ్రక్షితం చైనం బధ్నీయాల్లవణాన్వితమ్ ॥ 20 ॥**

మర్మస్థానములో ధాత్రి, బాలురలో వ్రణమును ఉపేక్షించవలెను. వ్రణభాగమును కొంచెముగా మర్దన చేసి గోదధి నందు సముద్రలవణం కలిపి వ్రణపూరణం చేయవలెను.

**అమర్మజం పాటయేద్వా నేత్యేకే పూర్వదర్శనాత్ ।**
**రక్తక్షయాదల్పభావాద్యన్యాద్బాలం కుపణ్డితః ॥ 21 ॥**

మర్మస్థానం నందు లేని వ్రణమును పాటనం చేయవలెను. పూర్వ దర్శనజ్ఞానం లేనిచో పాటనం చేయకూడదు అని కొందరు చెప్పెదరు. ఎందుకనగా

అజ్ఞాన వైద్యులు రక్తక్షయమును కలిగించి బాలున్ని మరణింపచేస్తారు.

**పాటితం వా ప్ర . . . . . . . . . . . . . . . . . .**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

**(ఇతి తాడపత్రపుస్తకే 126 తమం పత్రమ్)**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

**. . . . . . . . . . (మఞ్జి)ష్ఠాఽథ మనఃశిలా ।**

**ప్రలేపః సఘృతక్షౌద్రః సవర్ణకరణః పరమ్ ॥ 22 ॥**

**సవర్ణీకరణ యోగము :-** మంజిష్ట, మనః శిల, మొదలగునవి మధుతో కలిసి లేపనం చేసిన సవర్ణకరమగును.

**త్రిఫలా జాతిపుష్పాణి కాసీసం లోహపత్రికా ।**

**లేపః సగోమయరసః సవర్ణకరణః పరమ్ ॥ 23 ॥**

త్రిఫల, జాతీపుష్పం, కాసీసం, లోహ చూర్ణం వీటిని గోమయ రసంతో కలిపి లేపనం చేసిన సవర్ణీకరణం చెందును.

**చతుష్పదానాం త్వగ్రోమఖురశృఙ్గాస్థిభస్మనా ।**

**తైలాక్తా చూర్ణితా భూమిర్భవేల్లోమరుహా పునః ॥ 24 ॥**

**లోమోత్పాదము :** చతుష్పాద జంతువుల త్వచ, లోమములు, గిట్టలు, అస్థిభస్మము అవచూర్ణం చేసినచో వ్రణరోపన భాగం నందు లోమములు ఉత్పన్నం అగును.

**అథ ఖలు బాలానామష్టౌ పిడకాః స్వశరీరదోషాత్ స్వదోషాచ్చోత్పద్యన్తే ॥ తాసాం నిదానలక్షణే ప్రోక్తే; నామరూపచికిత్సాం చ బ్రూమః – శరావికా చ కచ్ఛపికా చ జాలినీ చ తాః కఫప్రాయాః, సర్షపికా చాఽలజీ చ విద్రధిశ్చ తాః పిత్తాధికాః, వినతా వాతాధికా, సర్వదోషజా త్వరుంషికా । తాసాం లక్షణాని మధ్యే నిమ్నా శరావికా, శ్లక్ష్ణోన్నతా కచ్ఛపికా, సిరాజాలతనుచ్ఛిద్రవతీ జాలినీ, సర్షపాభాఽల్పా ఽఽశుపాకినీ బహులా వా సర్షపికా, బహూపద్రవాఽఽశుపాకవిసర్పాఽలజీ, వినతా తూదరే పృష్ఠే వాఽవగాఢనీలా రుజావతీ; మాంసపాకస్తు పిత్తప్రకోపో వా**

ఉత్పద్యతే, స ఏవ సంధిషు మర్మసు వా విద్రధిరిత్యుచ్యతే, విదహ్యాశు అఙ్గం విదీర్యత ఇతి విద్రధిః, సా బహిరన్తశ్చోత్పద్యతే; తే చోమే బాలానాం కృచ్ఛ్రసాధ్యే। త్రిదోషజా త్వరుంషికా చతుర్విధా దోషభేదాదేకైకాధికసమదోషత్వాత్; శూలతోదాటోపస్ఫురణానాహపాకా వాతలిఙ్గాని, జ్వరతృష్ణాదాహమోహమద ప్రలాపాః పిత్తలిఙ్గాని, శైత్యపైచ్ఛిల్యబహుక్లేదారుచిస్తైమిత్యాని కఫలిఙ్గాని, సర్వైః సమదోషత్వమ్, అన్యత్రాపి చ వ్రణే పూర్వోక్తాని చ లక్షణాని ॥ 25 ॥

బాలురలో స్వశరీర దోషముల కారణాల వలన అష్ట విధములయిన పిడకలు కలుగును. వాటి నిదాన లక్షణములు చెప్పబడినవి. ఇపుడు వాటి పేర్లు స్వరూపం చికిత్స చెప్పబడును.

శరావిక, కచ్ఛపిక, జాలిని, ఇవి కఫాధిక్యం కలవి. సర్షపిక, అలజి, విద్రధి ఇవి పిత్తాధిక్యము కలవి. వినీత, వాతాధిక్యం అరుంషిక త్రిదోషజము.

శరావిక లక్షణములు - మధ్యభాగం నిమ్నంగా ఉండును.

కచ్ఛపిక - శ్లక్ష్ణంగా, ఉన్నతముగా ఉండును.

జాలిని - సిరాయుక్తం అయి జాలము వలె ఉండును. ఇందులో చిన్న చిన్న ఛిద్రములు ఉండును.

సర్షపిక - ఆవాల వలె ఉండి శీఘ్రముగా పక్వం నొందునవి అనేకముగా ఉండును.

అలజి - అనేక ఉపద్రవములతో కూడి శీఘ్రముగా పక్వం నొంది అన్నివైపులా వ్యాపించునది.

వినత - ఇది ఉదరం నందు పృష్ఠభాగం నందు గాఢ నీలవర్ణం కలిగి అధికమైన బాధ కలిగించును.

విద్రధి - మాంసం పాకం చెంది పిత్తప్రకోపం కలిగి సంధులు, మర్మస్థానములలో కలుగును. ఇది శీఘ్రంగా విదాహం నొంది అంగములను విదీర్ణం చేయును కావున విద్రధి అనబడును. ఇది బాహ్యం, అభ్యంతరం అని రెండు విధములు. బాలురలో ఈ రెండును కృచ్ఛ్రసాధ్యం.

అరూంషిక - త్రిదోషజము, 4 విధములుగా ఉండును. దోషభేదముచే, రెండు దోషముల ఆధిక్యంలో 3, మూడు దోషములు సమానంగా ఉండుట వలన, మొతం 4.

వాత అరూంషిక లక్షణములు - శూల, తోద, ఆటోపము, స్ఫురణము, ఆనాహం, పాము ఉండును.

పైత్తిక అరూంషిక లక్షణాలు - జ్వర, తృష్ణ, దాహ, మోహ, మద ప్రలాపం.

శ్లేష్మిక అరూంషిక లక్షణములు - శీత, పిచ్ఛిలత, బహుస్వేదము, అరుచి, స్థిమితత.

సమదోషజ అరూంషిక - దీనిలో పైచెప్పిన అన్ని లక్షణములు మరియు ఇతర వ్రణ లక్షణములు ఉండును.

తత్ర శ్లోకాః -

**పూర్వం శరావికాద్యాసు సుస్నిగ్ధస్య విరేచనమ్ ।**
**శస్యతే చ భిషక్ ! తాసు వ్రణకర్మ యథోచితమ్ ॥ 26 ॥**

**చికిత్స** - ప్రప్రథముగా శరావిక మొదలగు పిడికలలో స్నేహనం చేసి విరేచనం చేయించవలెను. తరువాత యథోచిత వ్రణ చికిత్సను చేయవలెను.

**నివర్తనమపక్వాసు పిడకాసు ప్రయోజయేత్ ।**
**పరిషేకైః ప్రలేపైశ్చ ఘృతపానైర్హితాశనైః ॥ 27 ॥**

అపక్వ పిడికలలో పరిషేకము, ప్రలేపము, ఘృతపానము, హితకరమైన అన్నం ఇచ్చి శాంతింప చేయవలెను.

**అరూంషికాసు సతతం శిరసో ముణ్డనం హితమ్ ।**
**స్నాపనం మ్రక్షణం చైవ వ్రణఘ్నైస్తైలైరనేకశః ॥ 28 ॥**

అరూంషికా చికిత్స - శిరోముండనం చేసి స్నానం చేయించి వ్రణరోపణ తైలములను ఉపయోగించవలెను.

**ద్వే హరిద్రే త్రికటుకం సైన్ధవం వా (చ) మనఃశిలా ।**
**సువర్ణజో జపా జాతిర్వచా కుష్ఠం రసక్రియా ॥**
**అశ్వఘ్నమూలోదకణాదశమూలం ఫలత్రయమ్ ।**
**ఏతైర్గోమూత్రసంయుక్తైః ప్రమృద్గీయాదరూంషికామ్ ॥ 29 ॥**
**ఏతైరేవ పచేత్తైలం హంతి తచ్చాప్యరూంషికామ్ ।**

హరిద్ర, దారు హరిద్ర, త్రికటు, సైంధవలవణం, మనఃశిల బంగారు వన్నెకల జపాకుసుమం, జాతీ ఫలం, వచ, కుష్టం పేటి రసక్రియ, అశ్వఘ్న

మూలం, జలపిప్పలీ దశమూలములు, త్రిఫల వీటి చూర్ణమును గోమూత్రంలో కలిపి అరూంషిక మర్దనం చేయ వలెను. ఈ ఔషధములచే సిద్ధం చేయబడిన తైలం కూడా అరూంషికను నశింపచేయును.

అథ చేద్వేదనాం దద్యాత్తిలైరుద్వర్తయేత్తతః ॥ 30 ॥

స్వాదునా వ్రణతైలేన నవనీతేన వా దిహేత్।

అరూంషికలో వేదన కలిగినచో తిలలతో ఉద్వర్తనం చేయవలెను. లేదా స్వాదు వ్రణ తైలమును, లేదా వెన్నను లేపనం చేయవలెను.

అథో సలోహితాం ఛిన్నాం క్షురేణారూషికాం భిషక్ ॥ 31 ॥

తుల్యాభ్యాం క్షీరమూత్రాభ్యాం సిద్ధోష్ణాభ్యాం ప్రలేపయేత్।

రక్తపూర్ణమైన అరూంషికలో క్షురేణుతో పాటనం చేసి ఘృతం, గోమూత్రం సమానంగా తీసికొని పక్వం చేయవలెను. ఇది వేడిగా ఉన్నపుడే లేపనం చేయవలెను.

న చేదేవం నివర్తేరన్ స్రావణం తు తతః పరమ్ ॥ 32 ॥

పై చెప్పిన చికిత్సలతో శమించనిచో స్రావణం చేయవలెను.

యదా పక్వేష్టకాచూర్ణైరభీక్ష్ణం గుణ్డ్యతే శిశుః।

త్రపుసైర్వారుబీజం వా ఖాదతోఽఙ్గేషు శుష్యతి ॥

మేదోఽభివర్ధనం చాన్నం దివాస్వప్నం చ సేవతే।

తస్య మేదః ప్రకుపితం వాయునా త్వజమాహృతమ్ ॥

మేదఃపూర్ణత్వచానద్ధా జనయత్యరకీలికాః।

తవకర్తన దృశ్యన్తే చ క్వచిత్ క్వచిత్ ॥ 33 ॥

కర్ణ్యన్తుగోస్తనప్రఖ్యా వర్ధమానా భవన్తి చ।

అరకీలిక నిదానం సంప్రాప్తి : బాలుడి శరీరంపై నిరంతరం ఇటుక చూర్ణం పడుట, త్రపుస, ఏర్వారు బీజములను తినుట వలన అంగములు శుష్కించుట, మేదో వర్ధక ఆహారం భుజించి దివాస్వప్నం చేయుట వీటిద్వార మేదోధాతువు ప్రకుపించి వాయుద్వారా త్వచను చేరును. త్వచనందు మేదోధాతువు పూరించుట వలన అరకీలక ఉత్పన్నం అగును. మొదట చిన్న చిన్నగ పుట్టి మెల్లగా వృద్ధి చెంది, కర్ణ్యందు మరియు గోస్తనాకారముగా వృద్ధి చెందును.

**తాసాం దహనమేవాగ్రే తప్తైః స్నేహైర్గుడేన వా ॥**

**ఏకైకశో హితం జంతోశ్ఛిత్వా వా క్షారసారణమ్।**

**బన్ధనం క్షారసూత్రైర్వా వ్రణకర్మ తతః పరమ్ ॥ 34 ॥**

చికిత్స - మొదట ఉష్ణస్నేహము లేక గుడము ద్వారా దహనం చేయవలెను. లేదా ఒక్కొక్క కీలికను ఛేదించి వాటిపై క్షారమును ప్రతిసారణం చేయవలెను. లేదా క్షార సూత్రంచే బంధనం చేయవలెను. తర్వాత వ్రణచికిత్స చేయవలెను.

**విరుద్ధాధ్యశనపూతిపర్యుషితాత్యుష్ణవిషవనాశనాత్పర . . . . ణాదవలఙ్ఘనాదవధూననార్ద్రబీజానాం కోద్రవశణబీజమూలకాతసీకార్పాసానాం తువరీకులత్థాదీనాం దహ్యమానానాం గంధాఘ్రాణాత్ తథా వస్త్రావకర్తనాలభల్లాతకాస్థి . . . . . . ॥35 ॥**

విరుద్ధ భోజనం, అధ్యశనం, పూతి, పర్యుషిత, అత్యుష్ణ, విషనాశనం, లంఘనం, బీజములు కోద్రవము, శణబీజము, ముల్లంగి, అతసీ, కార్పాస, యవలు, కుళుత్థ, వీటి గంధములను సేవించుట వస్త్రములచే కోయబడుట హరతాళము భల్లాతకము, అస్థి మొదలగు వాటిచే ఈ రోగము కలుగును.

**. . . . . . . . . . . . . శాలిపిష్టకసాధితమ్ ।**

**శీతం సశర్కరక్షౌద్రనవనీతం . . . . . . .**

**. . . . . . . లేహయేన్నవనీతం వా లేహయేద్వా తపశ్చితమ్ ।**

**దీప్తాగ్నిమవమన్దాగ్ని స్తన్యేనైవ తు ధారయేత్ ॥ 36 ॥**

దీప్తాగ్నికల బాలురకు శాలి బియ్యం పిండిచే సిద్ధం చేయబడి చల్లబడిన తరువాత అందులో మధు, శర్కర, వెన్న, కలిపి లేక మీగడ కలిపి నాకించవలెను. మందాగ్ని కలవానికి కేవలం పాలనే ఇవ్వవలెను.

**చపలానాం తు బాలానాం సర్వతాం వా తథా భృశమ్ ॥**

**తృణకాష్ఠేష్టకాశస్త్రైరన్యైర్వాఽపి క్షతం భవేత్ ।**

**ఆమచ్ఛేదవదే దారుణస్తస్య చాత్యయః ॥ 37 ॥**

చపలము ఎక్కువగా ఆడుకొను బాలురకు తృణ, కాష్ఠ, ఇటుకలు శస్త్రము మరే ఏవస్తువుతో నైనను క్షతము కలుగును. ఇది ఆమచ్ఛేదము వలె భయంకర రోగమగును.

సందధ్యాత్తం వినిర్మృజ్య సిఞ్చేదుష్ణోదకేన చ ।
అథాతిరుధిరస్రావే సంస్తమ్భ్యః శీతవారిణా ॥ 38 ॥

చికిత్స - ఉష్ణజలముతో శుభ్రమగునట్లు పరిషేచనము చేయవలెను. రక్తస్రావము అధికముగా ఉన్నచో శీతలజలముతో పరిషేచనము చేయవలెను.

స్వేదయేద్వా ప్రసక్తే తు దహనం క్షారమేవ వా ।
సహితం మధుసర్పిర్భ్యాం బధ్నీయాత్ పథ్యభోజినః ॥ 39 ॥
ఉభయోర్ఘృతపానం చ విదధ్యాద్ వ్రణవత్ క్రియామ్ ।

ఆవశ్యకతానుసారము స్వేదము దహనం క్షారకర్మ చేసి మధు+ఘృతము లేపనం చేసి బంధనం చేయవలెను. పథ్య సేవన చేయవలెను. ఈ ఇద్దరిలో ఘృతపానం చేయించి, వ్రణోపచారం చేయాలి.

శీతకాలేషు భూయిష్ఠం బాలానాం కుక్షిశాయినామ్ ॥
స్వమూత్రోపహతాఙ్గానాం మూత్రసంక్లిన్నవాససామ్ ।
తృణేషు వా శయానానాం స్నానోద్వర్తనవ్యాజనామ్ ॥
కృమిమత్కుణయూకానాం సంభవాత్తైశ్చ భక్షణాత్ ।
గాత్రం దద్రులతాం యాతి కటిదేశే విశేషతః ॥ 40 ॥

శీతకాలములో కడుపుపై శయనించు వారికి స్వమూత్రంలో తడిసిన వారికి మూత్రంతో తడిసిన వస్త్రములు కలవానికి గడ్డిపై పడుకును వానికి స్నానాదులు లేనివానికి కృమి నల్లులు, పేలు వాటి ద్వారా కుట్టబడుట వలన శరీరముపై విశేషించి కటి ప్రదేశములో దద్రు కలుగును.

మ్రక్షణోద్వర్తనస్నానం గంధధూపనిషేవణమ్ ।
బాలానాం శస్యతే తత్ర శయ్యాయాశ్చ వికల్పనమ్ ॥
నిత్యమేవ తు బాలానాం నిశి స్నేహవిమర్దనమ్ ।
హితం నిద్రాకరం బల్యం వర్ణనం శ్రమనాశనమ్ ॥ 41 ॥
తస్మాచ్చ శస్యతే నిత్యం బాలానాం పరిమర్దనమ్ ।

చికిత్స - ఉద్వర్తనము, స్నానము చేయించి, సుగంధములు ధూపన ప్రయోగం

చేయవలెను. శయ్యను మార్చవలెను. రాత్రులందు ప్రతిదినము మర్దన చేయవలెను. తద్వార సుఖ నిద్ర, బలవృద్ధి కలిగి కాస, శ్రమ నశించును. కావున బాలునకు నిత్యము తైల మర్దన చేయవలెను.

**మహాసేనస్య తుష్ట్యర్థం సృష్టః శక్రేణ ధీమతా ॥**
**కుఞ్జరో దుస్సహో నా ఐరావణ బలద్యుతిః ।**
**స స్కందేనోపవాహ్యశ్చ కృతః శాఖవిశాఖయోః ॥**
**ఆభ్యాం పరమతుష్టాభ్యాం గ్రామపోఽస్త్వశ్మభిః కృతః ॥ 42 ॥**
**ఉపగ్రహాణాం సర్వేషామాధిపత్యం చ లమ్భితః ।**

మహాసేనుని తృప్తి పరుచుటకు బుద్ధి శాలి అగు ఇంద్రుడు ఐరావత బల సమానముగా దుస్సహను ఏనుగును పుట్టించును. ఆ స్కందునికి వాహన యోగ్యముగుటచే శాఖ, విశాఖ గ్రహములలో ఉత్పన్నము చేయబడినవి. అతి సంతుష్టులై శాఖ, విశాఖలు ఈ దుస్సహానును ఏనుగును గ్రామాధిపతిగా చేయబడెను.

**స యదా క్రుధ్యతే జన్తోః పూజాకాలేష్వపూజితః ॥**
**పక్షచ్ఛిద్రేషు సంధ్యాసు సమాజేషూత్సవేషు చ ।**
**స్వప్నే త్రాసయతే బాలం చతుర్దంష్ట్రో మహాగజః ॥ 43 ॥**
**సుబుద్ధ్యతే త్రాస్యమానః సహసా విత్రసన్ ద్రుతమ్ ।**

పక్షవము, చిద్రయ...సంధ్యాకాలము, సమాజము, ఉత్సవములు మొదలగు పూజాకాలములో పూజ చేయనిచో పైచెప్పబడిన నాలుగు దంతములు కల మహాగజము బాలుడుని స్వప్నంలో భయపెట్టును. బాలుడు భయపడి వెంటనే మేల్కొనును. బాలుడి ఏ అంగంలో ఇది స్పర్శించునో ఆ భాగములో వ్రణం కలుగును. ఇవి చాలా వరకు మేదో లసీకా యుక్తమై ఉండును. కొన్ని పక్వం చెందును. మరి కొన్ని శమించును. స్వకులోచిత మర్యాదానుసారము ఈ దుస్సహమునకు పంచమీ తిథి నందు పూజ చేసినచో ఈ వ్రణములు నశించును.

**యత్రైతమఙ్గం స్పృశతి గణ్డస్తత్రాస్య జాయతే ।**
**మేదోలసీకాపూర్ణాని ప్రసజ్యన్తే బహూన్యపి ॥**

**పచ్యన్తే కానిచిత్తేషాం నిరాయాన్త్యపరాణ్యపి ।**

**దుఃసహం పూజయేత్తత్ర పఞ్చమ్యాం నాగసత్తమమ్ ॥**

**కులోచితేన న్యాయేన తథా నశ్యన్తి తాన్యపి ।**

**ఘృతక్షీరాశినో నిత్యం శ్లైష్మికస్యాతిభోజినః ॥ 44 ॥**

**స్వపతో మాంసమేదోఽసృగ్వృద్ధః సంవర్తతే గదః ।**

ఘృతము, పాలు, అధికముగా సేవించుట శ్లేష్మ ప్రకృతి కలవానికి అధ్యశనము, అధిక స్వప్నము, దివాస్వప్నం చేయువారికి మాంసం, మేధస్సు, రక్తం వృద్ధి చెంది రోగము తీవ్రమగును.

**తస్మాన్మాతాసుతౌ చాత్ర వమనేనోపపాదయేత్ ॥ 45 ॥**

**శాల్యన్నముద్గమణ్డాంస్తు సప్తాహం చోపహారయేత్ ।**

కావున మాతాపుత్రులు ఇద్దరికి వమనం చేయించి ఒక వారం వరకు శాల్యన్నము, ముద్గమండం ఇవ్వవలెను.

**అశామ్యత్సు వివర్ధత్సు శరదాహోఽపి శస్యతే ॥ 46 ॥**

**తథైషాం ఛిద్యతే మూలం పక్వేషు వ్రణవత్ క్రియా ।**

అప్పటికీ రోగము శమించనిచో శలాకాతో దహనము చేయవలెను తద్వార దాని మూలము నశించును. పక్వము చెందినచో వ్రణచికిత్స చేయవలెను.

**ఇతి వివిధరోగభేషజం మునిః**

**శిశుజనహితాయ సఖ్యపోఽబ్రవీత్ ।**

**తదిదముపలక్ష్య పణ్డితో భిష-**

**క్శిశుజనహితాయ ధారయేత్ సదా ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 47 ॥**

ఈ విధముగా కశ్యపముని వివిధ రోగ చికిత్సలను ఉపదేశించెను. వివేక వంతుడైన వైద్యుడు బాలుడి హితము కొరకు ఈ చెప్పిన నిదానములు పాటించవలెను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ఇతి (చికిత్సాస్థానే) ద్వివ్రణీయోఽధ్యాయః ॥**

ద్వివ్రణీయాధ్యాయము సమాప్తము.

# ప్రతిశ్యాయచికిత్సితాధ్యాయః

**అథాతః ప్రతిశ్యాయచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు ప్రతిశ్యాయ చికిత్సితాధ్యాయమును వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**గురుమధురశీతరూక్షాభ్యవహారాత్ సతతం ద్వివిధం వా స్తన్యం పీత్వా పీత్వా స్వపతో నిత్యం గురుత్వాజీర్ణయోశ్చ స్నానాత్ సశ్లేష్మణశ్చ శీతోదకపానాదవగాహనాచ్చ భుక్తే చాతిపిబతో వేగవిధారణాచ్చ సతతం సంరుద్ధవేగస్యాభ్యవహారాచ్చ నిత్యం చానుపహితశాయినోఽతిపార్శ్వశయనశాయినోఽపావృతముఖశాయినోఽత్యైశ్చ నిద్రానైర్మన్దాగ్నేర్విషమాశినో వాతః ప్రకుపిత ఊర్ధ్వకఫాశయం ప్రదూష్య స్రోతాంసి ప్రతిశ్యాయయతి; స యదా ముఖస్రోతాంసి దూషయతి తదా ముఖరోగాజాయన్తే, యదా శ్రోత్రం తదా కర్ణరోగాః, యదా నాసికామూలం ప్రతి కఫం పిత్తమసృగ్వా శ్యాయయతి తదా ప్రతిశ్యాయ ఇత్యుచ్యతే ॥ 3 ॥**

**ప్రతిశ్యాయ నిదానము సంప్రాప్తి :**

మధుర, గురు, మధు, శీత, రూక్ష పదార్థ సేవనమపుడు రెండు రకముల పాలను సేవిస్తూ నిద్రపోవుట, గురుపదార్థములు సేవించి అజీర్ణంగా ఉన్నపుడు స్నానము చేయుట శ్లేష్మయుక్తమగు వ్యక్తి చల్లని నీరు త్రాగుట, చల్లటి నీళ్ళలో మునుగుట భోజనానంతరం అధిక ద్రవసేవనం, వేగావరోధము, దుశ్శయనము ఎపుడు ఒకే వైపు పరుండుట, ముఖం కప్పుకొని పడుకొనుట మొదలగు అన్ని

కారణముల వలన మందాగ్ని కలవాడికి విషమ భోజనం చేయువాడికి ప్రకోపించిన వాయువు ఊర్ధ్వ కఫాశయంను దూషింప చేసి స్రోతో ప్రతిగమనం కలిగించును. దూషిత వాయువు ముఖస్రోతస్సును దూషించి ముఖరోగములను కలుగజేయును. కర్ణ స్రోతస్సులను దూషింపచేసినచో కర్ణరోగములు, నాసికామూలములో చేరినచో కఫపిత్తరక్త ప్రతిగమనం చేయును. ఇదే ప్రతిశ్యాయ రోగము.

**తస్య ప్రతినద్ధా ఇవ శిరోముఖనాసికా భవన్తీష్టానిష్టావ్యక్తాశ్చ గ(న్ధా)...తే తస్య వాతాత్ ప్రతిబన్ధః, కఫాద్వైశద్యం, రక్తాత్ పరిక్లేదః, పిత్తాద్దౌర్గన్ధ్యం స్రోతస ఉపజాయతే ॥ 4 ॥**

శిరస్సు, ముఖము, నాసికలు, వాయువుతో నింపబడి బంధింపబడును. కావున ఇష్ట, అయిష్ట గంధములు తెలియకుండును, వాతముతో స్రోతో ప్రతిబంధము కఫముతో వైశద్యము రక్తముతో ప్రక్లేదము, పిత్తముతో దుర్గంధం కలుగును.

**స ఏతదవస్థో జాడ్యారోచకహృల్లాస ప్రతిఘాతార్థం భృశోష్ణతీక్ష్ణామ్ల లవణేషు ప్రసజ్యతే, తతోఽస్య పిత్తం ప్రకుప్యతి । బలాభివర్ధనాత్తస్య జ్వరం తృష్ణామన్తర్దాహమరతి . . . నీ స్రోతసాం వైగన్ధ్యం పాకం చ దివాకరావర్తం చోత్పాదయతి ॥ 5 ॥**

ఈ స్థితిలో జడత్వం, అరుచి, హృల్లాసము, పోగొట్టుకొనుటకు అత్యంత ఉష్ణ తీక్ష్ణ, అమ్లలవణ పదార్థములను సేవించును. దీని వలన పిత్తప్రకోపము చెందును. పిత్తాధిక్యము అగుటచే జ్వరము, తృష్ణ, అంతర్దాహము, అరతి, స్రోతోదుర్గంధం, పాకం, సూర్యావర్తము సంక్రమించును.

**అతశ్చైనం చతుర్విధమృషయో వదన్తి – వాతికః, పైత్తికః, శ్లైష్మికః, సాన్నిపాతిక ఇతి । తద్యథా – యో రౌతి న రమతే జాగర్త్యభీక్ష్ణం క్షౌతి నాసికా చోత్తానస్యాపి తనుశ్లేష్మ . . . . . . . . . . . . .**

**(ఇతి తాడపత్రపుస్తకే 132 తమం పత్రమ్)**

**. . . . . . . . . . . . . . . . . .ర్భవతి స్నిగ్ధోష్ణలవణామ్లోపశయి చేత్తం ప్రతిశ్యాయం వాతికం విద్యాత్; జ్వరదాహపిపాసాప్రలాపితాతాలుశోష-ముఖనాసికాక్షిపాకైరాశుకఫసంపాకైః . . . . . .(పైత్తి)కం విద్యాత్;**

**చిరకారిత్వారోచకహృల్లాసశిరోగౌరవాతిస్రావమన్దక్షవథుమన్యాగ్రహహృదయ ప్రలేపావిపాకైరుష్ణకటుకషాయరూక్షోపశయైః ప్రతిశ్యాయం కఫజం విద్యాత్, సర్వరూపం స్రోతోవైగన్ధ్యక్రిమి . . . . . . (సాన్నిపాతికం విద్యాత్) ॥ 6 ॥**

ఋషులు నాలుగు ప్రకారముల ప్రతిశ్యాయం చెప్పిరి.

1. వాత 2. పిత్త 3. శ్లేష్మ 4. సన్నిపాతిక.

**వాతజ ప్రతిశ్యాయ లక్షణములు :** ఏడ్చుట, అప్రసన్నత, ఎప్పుడు మేల్కొని ఉండుట, తుమ్ముట, శయనించుట వలన ముక్కునుండి పల్చని శ్లేష్మ స్రావం కలుగుట. స్నిగ్ధ ఉష్ణ లవణ యుక్త ఆహారంను సేవించిన శమించినచో వాతిక ప్రతిశ్యాయంగా తెలిసికొనవలెను.

**పిత్తజప్రతిశ్యాయ లక్షణములు :**

జ్వర, దాహ, పిపాస, ప్రలాప, తాలు శోష, ముఖ నేత్ర నాసికాపాకము, కఫం శీఘ్రముగా పక్వం చెందుట.

**శ్లేష్మజ ప్రతిశ్యాయ లక్షణములు :**

చిరకారిత్వము, అరుచి, హృల్లాసము, శిరోగురుత్వము, అతిస్రావము, తుమ్ములు, మన్యగ్రహము, హృదయ ప్రలేపము, అతిపాకము, ఉష్ణ, కటు, కషాయ, రూక్షభోజనం వలన శమించును.

**సన్నిపాతిక ప్రతిశ్యాయ లక్షణములు :**

పై చెప్పిన అన్ని లక్షణములు ఉండుట, స్రోతో దుర్గంధం, క్రిములు ఉండుట.

(తత్ర) శ్లోకాః –

**వాతశ్లేష్మోత్తరః ప్రాయః ప్రతిశ్యాయస్త్రిదోషజః ।**
**బలాగ్నివర్ణశమనో నిహన్తా చాప్యుపేక్షితః ॥ 7 ॥**

వాతశ్లేష్మాధిక్యముగా ఉన్నచో అది త్రిదోషజముగానే పరిగణించవలెను. ఇది బలము, జఠరాగ్ని, వర్ణమును నశింప చేయును. ఉపేక్షించినచో రోగిని చంపును.

**తస్మాత్ ప్రథమతస్తస్మిన్నుపవాసః ప్రశస్యతే ।**
**సుఖోష్ణం దీపనీయామ్బు పిబేద్వా పాఞ్చమూలికమ్ ॥ 8 ॥**

కావున ఇందులో ప్రారంభం నుండే ఉపవాసం చేయవలెను. పంచమూల క్వాథము, దీపనీయ ద్రవ్య క్వాథము, సుఖోష్ణముగా సేవింపవలెను.

**యథాశక్త్య . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . దకేఽపి వా ॥**
**యవాగూం రక్తశాలీనాముష్ణాం త్రిలవణాన్వితామ్ ।**
**పిబేద్యవానామథవా దృష్ట్వా దోషబలాబలమ్ ॥ 9 ॥**

దోషబలానుసారము రక్తశాలి, ఉష్ణయవాగును సైంధవము, సౌవర్చ, విడాలవణములు కలిపి త్రాగించవలెను. యవలతో చేసిన యవాగును కాని సేవించవలెను.

**అగ్నిప్రావరణోపేతో నివాతశయనాసనః ।**
**లఘ్వన్నముష్ణం భుఞ్జానో ముచ్యతే నాతిసంపిబేత్ ॥ 10 ॥**
**వేష్టనం ధూమపానం చ . . . . . . . . . . . . . . . .**
**. . . . . . . . . . . . . . . . . గుడహరీతకీమ్ ।**

ఎవరికైతే నిద్రించు కూర్చొను స్థానములో అగ్ని, ఉష్ణ వస్త్ర యుక్తముగా నుండుట గాలి చక్కగా ప్రసరించక పోవునట్టి స్థలములో ఉండుట, లఘు, ఉష్ణ అన్నం సేవించుట వలన ప్రతిశ్యాయము శమించును. ఈ రోగి అధిక జలపానం చేయరాదు. వేష్టనము, ధూమ్రపానము, గుడహరీతకి సేవించవలెను.

**జీర్ణే చ సర్పిషః పానం నిశి భుక్త్వా ప్రశస్యతే ॥**
**అశామ్యమానే తేనాపి పురాణం పాయయేద్ఘృతమ్ ।**
**షట్పలం పఞ్చగవ్యం వా కల్యాణకమథాభయమ్ ।**
**యవాన్నం చ సదాఽత్యుష్ణం లవణస్నేహవ(ర్జి)తమ్ ।**
**పిప్ప . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . నం పిబేద్వా మరిచాన్వితమ్ ॥**

జీర్ణ ప్రతిశ్యాయములో రాత్రి భోజనం తర్వాత ఘృతం సేవించవలెను. తద్వార శమించనిచో షట్పల ఘృతం, పంచగవ్య ఘృతం, కళ్యాణఘృతము, అభయాది ఘృతము మరియు లవణ ఘృతయుక్త యవాన్నము మరియు పిప్పల్యాది క్వాథము సేవించవలెను.

**మరిచాని ముఖే నిత్యం ధారయేదాపరిక్షయమ్ ।**
**సైన్ధవోష్ణోదకోపేతాం పిబేచ్ఛుణ్ఠీం విముచ్యతే ॥ 12 ॥**

రోగము నశించువరకు ఎల్లపుడు ముఖం నందు మరీచధారణం చేయవలెను. సైంధవలవణము శుంఠి ఉష్ణజలముతో సేవించవలెను.

**పిప్పలీవర్ధమానం వా యుఞ్జానో వా గుడాభయామ్ ।**
**పథ్యాశీ రోగతత్త్వజ్ఞః సాత్మ్యజ్ఞశ్చ విముచ్యతే ॥ 13 ॥**

రోగతత్వము, సాత్మ్యము తెలిసిన వ్యక్తి వర్ధమాన పిప్పలి పథ్యానుసారముగా సేవించుట. అభయాగుడం సేవించుట వలన రోగంచే విముక్తుడగును.

**పటోలపత్రత్రిఫలా . . . . . . . . . . . . . . . .**
**. . . . . . . . . . . . . ప్రతిశ్యాయాద్విముచ్యతే ॥ 14 ॥**

పటోల పత్రము, త్రిఫల సేవించుటవలన ప్రతిశ్యాయము శమించును.

**అపానం సపిషాఽభ్యజ్య నివాతే స్వేదయేత్ సదా ॥ 15 ॥**
**విష్టమ్భిగురుశీతాన్నం దివాస్వప్నం చ వర్జయేత్ ।**
**ప్రతిశ్యాయస్య యత ప్రోక్తమేతత్ సర్వం చికిత్సితమ్ ॥ 16 ॥**
**అతిబాలస్య తత్ సర్వం ధాత్రీ కుర్యాదశఙ్కితా ।**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

**( ఇతి చికిత్సాస్థానే ప్రతిశ్యాయచికిత్సితమ్ ।)**

ప్రతిశ్యాయ రోగి జలత్యాగము చేయవలెను. శరీరముపై ఘృతమర్దన చేసి నివాతస్థానంలో స్వేదనం చేయవలెను. విష్టంభి, గురు శీతల అన్నము దివాస్వప్నము నిషిద్ధము. ఈ ప్రతిశ్యాయ చికిత్సను అతి బాలురలో ధాత్రికి నిస్సంకోచముగా చేయవచ్చునని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

ప్రతిశ్యాయ చికిత్స సమాప్తము.

# ఉరోఘాత చికిత్సితాధ్యాయః

**(అథాత ఉరోఘాత) చికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు ఉరోఘాత చికిత్సను వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**స్వహేతుకుపితా దోషా ఉరోఘాతం చతుర్విధమ్ ।**
**కుర్వన్తి సేవమానానాం లౌల్యమధ్యశనాది చ ॥ 3 ॥**

**ఉరోఘాత నిదానము :**

జిహ్వా లోలత, అధ్యశనము, చేయువ్యక్తికి స్వకారణముచే ప్రకుపిత వాతాది దోషములు 4 విధములైన ఉరోఘాతములు తెలుపబడును.

**శీతజ్వరః ప్రతిశ్యాయః కణ్ఠః శూకైరివావృతః ।**
**ఉత్కాసిక(కా)మందక . . . . . . . . . . . ॥ 4 ॥**

ఈ వ్యాధిలో శీతజ్వరము, ప్రతిశ్యాయము కంఠములో శూక ధాన్యము ఉన్నట్లుగా ఉండుట.

**. . . . . సమేతి సమాఖ్యాతా సర్వరోగవినాశినీ ।**
**ఏషైవ వ్యోషసహితా హన్త్యురోఘాతముద్బలమ్ ॥ 5**

. . . మొదలగు ద్రవ్యములను కలిపి ప్రయోగించుటవలన నశించును. ఈ ద్రవ్యములతో త్రికటు కలిపి ప్రయోగించుట వలన భయంకర వాలము కూడా నశించును.

**కఫాధికే తు సక్షౌద్రా లీఢాఽఽరోగ్యాయ కల్పతే ।**

కఫాధిక్య ఉరోఘాతములో పై చెప్పిన యోగము మధుతో కలిపి సేవించిన ఆరోగ్యం కలుగును.

**పిత్తశ్లేష్మోత్తరో వ్యాధిరురోఘాతస్త్రిదోషజః ॥ 6 ॥**

**తస్మాత్ పిత్తకఫఘ్నాని ధాత్రీ (నిత్యం సమాచరేత్) ।**

త్రిదోషజ ఉరోఘాతము ఇందులో పిత్తశ్లేష్మాధిక్యము ఉండును. కావున ధాత్రికి నిత్యము పిత్త కఫనాశక ద్రవ్యములను ఇవ్వవలెను.

**(ఇతి చికిత్సాస్థానే ఉ) రోఘాతచికిత్సితమ్ ॥**

★ ఉరోఘాత చికిత్స సమాప్తము★

# శోఫచికిత్సితాధ్యాయః

అథాతః శోఫచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు శోఫ చికిత్సను వ్యాఖ్యానించెదను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

వమనవిరేచనోపవాసవ్యాధికర్శనాపథ్యాజీర్ణేషు యః సదాఽత్యర్థలవణామ్ల కటుక్షారోష్ణోపసేవీ భ(వతి) ........యనాన్తే వా లవణాదిషు ప్రసజ్యతే, యథేష్టం చ శీతోదకస్నానపానశయనవ్యవాయవ్యాయామాదిభిర్వ్యభిచరతి తథా తద్గుణక్షీరా వా భవతి, తస్యాః శ్వయథుర్నామ రోగ ఉత్పద్యతే దారుణశ్చతుర్విధః। దోషాహ్యాస్యాః ............................ వథః కృష్ణారుణవర్ణోఽల్పో రూక్షః పిపీలికాపూర్ణ ఇవ సవేదనః పీడితశ్చ నిమ్నో భవత్యనిమిత్త(రుజ)శ్చోష్ణస్నేహాభ్యాం ప్రశామ్యతి తం వాతికం విద్యాత్; నీలలోహితపీత ............................ ॥ 3 ॥

(ఇతి తాడపత్రపుస్తకే 133 తమం పత్రమ్)

**శోథనిదానము :** వమన, విరేచన, ఉపవాస, మరియు వ్యాధులతో బాలురు అతికృశుడై ఉండుట అపథ్యము, అజీర్ణరోగములో అధిక లవణ, అమ్ల, కటు, క్షార, ఉష్ణపదార్థములను సేవించుట, లవణ పదార్థముల యందు అధిక ఇచ్ఛను కలిగి ఉండుట. ధాత్రి శీతల జలస్నాన, పానము చేయుట అధిక శయనము వ్యవాయము, వ్యాయామము చేయుట ఇవే గుణములు కలిగిన స్తన్యము ఉండుట వీటి వలన నాలుగు విధములైన భయంకర శోథ కలుగును.

**వాతిక శోథలక్షణము :** కృష్ణ, అరుణ వర్ణము, అల్పముగా, రూక్షముగా ఉండుట, చీమలు పాకినట్లుగా ఉండుట, వేదనా యుక్తముగా ఉండుట, నిమ్నంగా ఉండుట. కారణము లేకయే కలుగుట ఉష్ణ స్నిగ్ధ ద్రవ్యములచే శాంతించుట ఇవి వాతికశోథ లక్షణములు.

**పిత్త శోథ లక్షణములు :** నీలము, పీత, లోహిత వర్ణంగా ఉండును.

★ ఇంతే ఉపలబ్ధము★

# కృమిచికిత్సితాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . న లాభతః సముపానయేత్ ।
పాదశేషే జలద్రోణే శృతే సర్పిర్విపాచయేత్ ॥
ప్రస్థం సైన్ధవసంయుక్తం తత్ పరం కృమినాశనమ్ ।
విడఙ్గఘృతమిత్యేతల్లేహ్యం శర్కరయా సహ ॥
సర్వకృమీన్ ప్రణుదతి వజ్రో ముక్త ఇవాసురాన్ ।

**విడంగఘృతము :** కలపవలసిన ద్రవ్యములను యథాలభ్యముగా గ్రహించి ఒక ద్రోణము నీటిలో చతుర్థావశేషముగా పక్వం చేయాలి. అందులో ఒక ప్రస్థము ఘృతము కలిపి కొంచెం లవణం కలపవలెను. ఇది అత్యంత కృమి నాశకము. దీన్నే విడంగ ఘృతం అందురు. వజ్రం చే అసురులు ఏవిధంగా నశించుదురో అదే విధంగా ఈ ఘృతం చక్కెరతో లేహనం చేసినచో సర్వవిధకృములు నశించును.

తిక్తోష్ణకటురూక్షాణాం మూత్రాణాం లవణస్య చ ॥ 2 ॥
స్నేహస్వేదోపసేవా చ పథ్యం చ కృమినాశనే ।

కృమి నాశనం కొరకు తిక్త, ఉష్ణ, కటు, రూక్షపదార్థములను గోమూత్రమును, సైంధవము, స్నేహనము, స్వేదనం పథ్యముగా చెప్పబడినవి.

**బహిఃక్రిమీణాం స్నానాద్యం ద్విప్రణీయే ప్రకీర్తితమ్ ॥ 3 ॥**
**అతిబాలస్య తు శిశోర్ధాత్రీ సర్వం సమాచరేత్ ।**

ద్వి ప్రణీయాధ్యాయంలో బాహ్య క్రిములకొరకు స్నానాదులు నిర్దేశింపబడినవి. అతి చిన్న శిశువు కొరకు ధాత్రి పై చెప్పబడిన సంపూర్ణ చికిత్సను ఆచరింపవలెను.

**సంశోధనైర్విశుద్ధం చ పథ్యాన్నైశ్చ లఘూకృతమ్ ॥ 4 ॥**
**భావితం చౌషధైః క్షీరమమృతత్వాయ కల్పతే ।**

వమన, విరేచనాదులతో సంశోధనము చేసికొని పథ్యాహారము సేవించిన రోగికి వివిధ ఔషధములతో సిద్ధము చేయబడిన క్షీరము అమృతోపముగా ఉండును.

**అ(నా)త్యుష్ణం కటుతైలం తు గుదే దత్త్వా ససైన్ధవమ్ ॥ 5 ॥**
**స్వేదయేద్ గుదమఙ్గుల్యా తథాఽఽశు లభతే సుఖమ్ ।**

సుఖోష్ణముగా ఉండు సర్షప తైలము, సైంధవలవణముతో కలిపి గుదమునందు అంగుళి ద్వారా స్వేదనము చేసినచో శీఘ్రముగా సుఖం నొందును. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

★క్రిమి చికిత్సా ధ్యాయము సమాప్తం★

# మదాత్యయచికిత్సితాధ్యాయః

**అథాతః పానాత్యయచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు పానాత్యయ చికిత్స వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**మద్యప్రవృత్తౌ రోగస్తు ప్రోచ్యతే త్రివిధో నృణామ్ ।**
**పానాత్యయో విభ్రమశ్చ పానాపక్రమ ఏవ చ ॥ 3 ॥**

మద్య ప్రవృత్తులలో మనిషికి 3 విధములైన రోగములు కలుగును.

1. పానాత్యయము 2. విభ్రమము 3. పానాపక్రమం.

**తత్ర యోఽధ్యుషితే పానే త్వజీర్ణే పిబతే నరః ।**
**తత్ పానమత్యయం యాతి తస్మాత్ పానాత్యయో మతః ॥ 4 ॥**

**పానాత్యయ హేతువులు :** సేవించిన మద్యం జీర్ణం కాకముందే పునః మద్యపానం చేసిన పానాత్యయం కలుగును.

**విభ్రాన్తానాం తు పానానాం సేవనాత్ ( పానవిభ్రమః ) ।**
**సహసా పానవిచ్ఛేదః పానాపక్రమ ఉచ్యతే ॥ 5 ॥**

**పానవిభ్రమ హేతువులు :**

విభ్రాంత మద్యపానముచే పాన విభ్రమము కలుగును.

**పానాపక్రమ హేతువులు:**

మద్యపానం అలవాటు కలవాడికి మద్యం లభించనిచో కలుగు అవస్థను పానాపక్రమం అందురు.

**దీపనం రోచనం వృష్యం రతివైశద్యకారకమ్ ।**
**కార్శ్యచిత్తశ్రమహరం హర్షణం బలవర్ధనమ్ ॥ 6 ॥**
**యుక్త్యోపసేవితం మద్యం సాత్త్వికానాం విశేషతః ।**
**ప్రమోదారోగ్యపుష్టీనాం తన్మూలం చాన్నభోజనమ్ ॥ 7 ॥**

**యుక్తి పూర్వకముగా సేవించిన మద్యగుణములు :**

సాత్త్వికపురుషులలో యుక్తి పూర్వకముగా సేవించిన మద్యం దీపనం, రోచకం, వృష్యం, మైథునశక్తిని వృద్ధినొందించునది, పురుషత్వం, మానసిక శ్రమను దూరం చేయునది, హర్షం, బలవృద్ధిని కలిగించునది. ప్రమోదం, ఆరోగ్య మూలకారణం. ఇది అన్నం, భోజనం.

**స్తన్యక్షయే చ ధాత్రీణాముత్పన్నే చాప్య . . . . . ।**
**. . . . . . . . . వాతశూలేషు శీతకే విషమజ్వరే ॥ 8 ॥**
**నారీణాం సుకుమారీణాం రోగేషు వివిధేషు చ ।**
**సూతానాం దుష్ప్రజాతానాం యోనిభ్రంశేఽతిమైథునే ॥ 9 ॥**
**దన్తజన్మని బాలానాం పీడితానాం పిపాసయా ।**
**తాలుకణ్ఠోష్ఠశోషే చ రోదితేఽతిప్రజాగరే ॥ 10 ॥**
**వాతశ్లేష్మాత్మకే వ్యాధౌ మద్యమాహుర్యథాఽమృతమ్ ।**

**మద్యసేవన అర్హులు :**

స్తన్యక్షయం, వాతిక శూల, శీతజ్వరం, విషమజ్వరం, సుకుమార స్త్రీల వ్యాధులందు, సూతిక, దుష్ప్రజాత, యోని భ్రంశం, అతిమైథునం, దంతోత్పత్తి కాలం, దాహం తాలు, కంఠ, ఓష్ఠ శోష, రోదనాంతరం, అతిజాగరణం, వాతిక శ్లైష్మిక వ్యాధులలో మద్యం అమృత సమానం.

**తదేవాతిప్రసఙ్గేన పీయమానం పునః పునః ॥ 11 ॥**

**సర్వవ్యాధిముఖం ప్రోక్తం విషవత్ కారయత్యపి ।**
**మదాత్యయం వాతకరం కృచ్ఛ్రసాధ్యం కరోతి వా ॥ 12 ॥**

మద్యము అధిక మాత్రలో పునఃపునః సేవించిన సర్వ రోగకారణం అగును. విషం వలె వాయువును వృద్ధి పొందించి కృచ్ఛ్ర, సాధ్యమగు మదాత్యయ రోగమును కలిగించును.

**తరుణం వాఽప్యజీర్ణే వా యో మద్యమతిసేవతే ।**
**లఘుసత్త్వో నిరాహారో రసస్తస్య విదుష్యతి ॥ 13 ॥**
**అనిలం రూక్షతీక్ష్ణత్వాత్ పిత్తమౌష్ణ్యాద్విపాకతః ।**
**యుగపత్ కుపితౌ దోషౌ ప్రాప్తావామాశయం తతః ॥ 14 ॥**
**విష్టబ్ధశ్లేష్మణా(ఽ)త్యర్థా విష్టవేతే మహాసిరాః ।**
**తతో హృదయమూలాసు విప్లుతాసు సిరాసు చ ॥ 15 ॥**
**శరీరం క్లిశ్యతేఽత్యర్థం తస్య వక్ష్యామి లక్షణమ్ ।**

మదాత్యయరోగ సంప్రాప్తి :

లఘు సత్వము కలవాడు నిరాహారవ్యక్తి నవీన మద్యం సేవించిన, అజీర్ణముగా ఉన్నపుడు అతిగా మద్యపానం సేవించిన రసము దూషితమగును. ఈ రసము రూక్షము, తీక్ష్ణము గల దగుటచే వాయువు, ఉష్ణవిపాకము కల పిత్తదోషమును ఒకేసారి ప్రకోపించి ఆమాశయంలో చేరును. తరువాత దూషితమైన కఫము వలన మహాసిరలలో హృదయ మూల సిరలలో ప్రవేశించును. దీనివలన శరీరములో అతిక్లేశము కలుగును. 4 లక్షణములు చెప్పుచున్నాను.

**ముహ్యతే ఘృష్యతే రౌతి దహ్యతే జ్వర్యతే భృశమ్ ॥ 16 ॥**
**హృద్ద్రవో వేపథుస్తర్షః పార్శ్వశూలం శిరోరుజా ।**
**అరుచిః స్వేదవిష్టమ్భౌ విహ్వలత్యతిసార్యతే ॥ 17 ॥**
**శుష్యతే . . . . . . . . . యాతి విలపత్యపి ।**
**ఏవం మదాత్యయం విద్యాత్తస్య వక్ష్యామి లక్షణమ్ ॥ 18 ॥**

**మదాత్యయ లక్షణములు :-**

మనిషి మూఢుడగుట, ఘర్షణము, శబ్దం చేయుట, దాహము, జ్వరము కలుగును. హృద్రవము, కంపం, హర్షము, పార్శ్వశూల, శిరోరోగము, రుచి స్వేదనము, విష్టంభనం కలుగును. విచ్చల విడిగా ప్రవర్తించును. అతిసారం కలుగును. శరీరం శుష్కించుట, విలాపము నొందుట.

**హృత్పార్శ్వపర్వరుజనం ప్రలాపో ఽతిప్రజాగరః ।**
**ఉన్మత్త ఇవ చాభాతి పవనోత్థే మదాత్యయే ॥ 19 ॥**

**వాతిక మదాత్యయ లక్షణములు :**

హృత్శూల, పార్శ్వశూల, సంధిశూల, ప్రలాపము, జాగరణం, ఉన్మత్తము, కలుగును.

**స్రోతఃపాకో జ్వరో దాహో విడ్భేదః స్వేదపీతతా ।**
**ఛర్ది రక్తప్రకోపో వా పీతం పశ్యతి పైత్తికే ॥ 20 ॥**

**పైత్తిక మదాత్యయలక్షణములు :**

స్రోతోపాకం, జ్వరం, దాహ, అతిసారం, స్వేదము పసుపుగా అగుట, ఛర్ది, రక్తప్రకోపము, పీతవర్ణంగా కనపడుట.

**ఆ . . . . . . . సేకచ్ఛర్దిశీతజ్వరాలసాః ।**
**తంద్రా స్తమ్భో విసంజ్ఞత్వం విషాదశ్చ కఫాత్మకే ॥ 21 ॥**

**శ్వాసకాసభ్రమోత్పాదవిడ్భేదానాహవేపకాః ।**
**శూలమోహౌ చ సామాన్యా సర్వరూపస్తు సర్వజః ॥ 22 ॥**

**శ్లేష్మిక మదాత్యయ లక్షణములు**

కఫ ప్రసేకము, వమనం, శీత జ్వరము, అలసరోగము, తంద్ర, స్తంభము, స్తన్యాభావము, విషాదము, శ్వాస, కాస, భ్రమ, ఉత్పాదము, అతిసారము, ఆనాహము, కంపనము, శూల, మోహం కలుగును.

**త్రిదోషజ మదాత్యయ లక్షణములు :** అన్ని లక్షణములు ఉండును.

**భూయిష్ఠమామప్రభవం ప్రవదన్తి మదాత్యయమ్ ।**
**తస్మాన్మదాత్యయే పూర్వం హితం లఙ్ఘనమేవ తు ॥ 23 ॥**

మదాత్యయ రోగము విశేషించి ఆమదోషముచే ఉత్పన్నం అగునని చెప్పబడును. కావున మదాత్యయంలో ప్రప్రథమంగా లంఘనం హితకరం.

**ప్రకాఙ్క్షా లాఘవం స్థైర్యమింద్రియాణాం ప్రసన్నతా ।**
**రోగోపశాన్తిర్వాక్శుద్ధీ రూపం సమ్యగ్విశోషితే ॥ 24 ॥**

లంఘనంచే ఆమదోషము సరిగా శోషించబడిన తర్వాత ఆహారాభిలాష, లఘుత్వం, స్థిరత, ఇంద్రియ ప్రసన్నత, రోగశాంతి, వాక్శుద్ధి కలుగును.

**ఏతాని కృత్వా వికృతిం యాతి చాతివిశోషణాత్ ।**
**అసంప్రాప్తిమథైతేషాం జానీయాత్తమలక్షితే ॥ 25 ॥**

ఆమము అధికముగా శోషించబడినచో పైలక్షణములు కలిగిన తర్వాత అందులో వికారము కలుగును. లంఘణం సరిగా కానిచో పై లక్షణములు ఉత్పన్నం కావు.

**ఇత్యేతైః కారణైర్దృష్ట్వా విదగ్ధమదపీడితమ్ ।**
**పాయయేత్తర్పణం కాలే శీతం దాడిమవారిణా ॥ 26 ॥**

పై చెప్పిన కారణములు గల రోగి విదగ్ధ మదపీడితుడుగా తెలిసికొని యథాసమయంగా దానిమ్మ రసముతో శీతల తర్పణము చేయవలెను.

**యేనైవ మద్యేన భవేత్ సముత్పన్నో మదాత్యయః ।**
**తథైవోపహరేత్ పాతుం బహుశీతోదకాన్వితమ్ ॥ 27 ॥**
**కాయాగ్నిస్తన్మయో హ్యస్య సిరా రసవహాస్తథా ।**
**మనశ్చ భావితం తేన తస్మాత్తద్ధ్యస్య భేషజమ్ ॥ 28 ॥**

ఏ మద్యముతో నైతే రోగికి మదాత్యయ రోగం ఉత్పన్నం అవుతుందో దాన్ని అధికంగా మరియు శీతల జలంతో పాటు కలిపి ఆ మద్యం అనగా సజాతీయ మద్యం త్రాగుట కొరకు ఇవ్వవలెను. ఎందుకనగా ఆ మదాత్యయ రోగులలో కాయాగ్ని, సిర, రసవహ నాడులు తన్మయ అనగా ఆమద్యమునకు అనుకూలంగా అయి ఉంటాయి. మరియు మనస్సు కూడా ఆ మద్యమునకే భావితం అగును. కావున ఇదే ( మద్యం) దీనికి చికిత్సగా ఉంటుంది.

**అథవా స్నానవిక్షిప్తయథర్తుసుఖవారిణా ।**
**స్నాతానులిప్తం ప్రయతం మనోజ్ఞానువేశ్మగమ్ ॥ 29 ॥**

**పాయయేత్తర్పణం యుక్త్యా హృద్యపాత్రోపనాయకమ్ ।**

అలిసి పోయిన వారికి, క్లేశయుక్తులకు వేరు వేరు ఋతువుల అనుసారముగా సుఖకరమైన జలముతో స్నానం చేసి, చందనం మొదలగు లేపనములు పూసుకొని, సుందర ఆసనములు, సుందరమైన ఇంటిలో కూర్చొనచేసి హృద్యమైన మనసుకింపయిన పాత్రలందు ఉంచబడిన మద్యమును యుక్తిపూర్వకంగా సేవింపచేయవలెను.

**సక్తవః పారణా హృద్యా అథవా లాజసక్తవః ॥ 30 ॥**

**విడసౌవర్చలాజజ్యః సుశీతం దాడిమోదకమ్ ।**

**తన్మద్యమల్పతక్రం చ రూషితాః సక్తవో౽ల్పశః ॥ 31 ॥**

హృద్యములైన సత్తు, పారణా, లాజసత్తు ఇవ్వవలెను. మరియు విడాలవణం, సౌవర్చలవణం, జీరకం కలిపిన దానిమ్మ రసముతో చేసిన మద్యం నందు కొంత మజ్జిగ కలిపి ఇవ్వవలెను. తర్వాత రెండు రకాల సత్తును ఇవ్వాలి.

**కుతేరభూస్తృణక్షౌద్రజమ్బీరసుముఖాదయః ।**

**(ఇతి తాడపత్రపుస్తకే 136 తమం పత్రమ్)**

**యుక్తామ్లాః షాడవా ముఖ్యాః పక్వాపక్వాః సుగన్ధినః ॥ 32 ॥**

కుతేర (తులసీభేదం), భూతృణం, మధు, జంబీర, సుముఖి, మొదలైనవి మరియు పులుపుగా పక్వమైన లేదా అపక్వ షాడాదులను ఇవ్వవలెను.

**కేశరం మాతులుఙ్గానామార్ద్రకం జీవ(ర)దాడిమమ్ ।**

**శర్కరాగుడఖణ్డాని జాఙ్గలాన్యామిషాణి చ ॥ 33 ॥**

**అమ్లానమ్లాని సిద్ధాని సంస్కృతాని విభాగశః ।**

బిజౌరాల కేశరాలు, అల్లం, జీరక, దానిమ్మ, శర్కర, బెల్లం అమ్ల, అమ్లము కానివి క్రమంగా సిద్ధించినవి మరియు సంస్కరింపబడిన జాంగల పశు, పక్షుల మాంసంను ఇవ్వాలి.

**ఉపోదికాం తక్రసిద్ధాం సిద్ధాం వా గుడచుక్రయోః ॥ 34 ॥**

**ఏవంవిధాం త్వమక్షీరీం పానాత్యయనిపీడితమ్ ।**

పానాత్యయ రోగముతో పీడింప బడిన రోగికి తక్రంతో లేదా బెల్లముతో మరియు చుక్రములతో తయారుచేయబడిన ఉపోదికా. మరియు అవక్షీరం ఇవ్వవలెను.

**యథాలాభోపసంపన్నాం పాయయేత్ సిద్ధయే భిషక్ ॥ 35 ॥**

పై ప్రయోగములలో యథాలభ్యముగా గ్రహించి త్రాగించవలెను.

**కానిచిద్ధ్యత్ర భక్ష్యాణి కానిచిత్ స్వాదయద్ బుధః ।**
**జిఘ్రేత్ పశ్యేత్ పిబేత్ కిఞ్చిచ్ఛ్రద్ధాజననకారణాత్ ॥ 36 ॥**

ఏవైతే రోగికి భక్షణీయములో అవి అన్నియు తినిపించవలెను. ఏవైతే రోగికి ఇష్టమైన వాటి వాసన చూచుట. ఇష్టమైన వస్తువులు చూచుట. ఇష్టమైనవి త్రాగించుట చేయవలెను.

**సుఖం చాస్యానుజానీయాదృతుయోగ్యం యథాక్రమమ్ ।**
**యచ్చ యచ్చానుశేతేఽస్య తత్తదేవోపచారయేత్ ॥ 37 ॥**

ఋతు అనుసారము సుఖ స్వాస్థ్యములను తెలుసుకొని ఏ ఆహార విహారములు అనుకూలమో వాటిని సేవించవలెను.

**క్రమేణ చాస్య సంసర్గమన్నపానేషు యోజయేత్ ।**
**దుకూలక్షౌమకదలీపద్మపత్రాది సేవయేత్ ॥ 38 ॥**
**చందనాని చ ముక్తాని శీతాని వివిధాని చ ।**

రోగికి మెల్లగా సంసర్జన క్రమములో అన్నపానములు ఇవ్వవలెను. ఉత్తరీయ వస్త్రము పట్టు వస్త్రము అరటి కమల పత్రములు చందనము, ముత్యములు మొదలగు శీతల ద్రవ్యములను ప్రయోగించవలెను.

**ఉష్ణాని త్వన్నపానాని రూక్షాణి చ గురూణి చ ॥ 39 ॥**

**అగ్నిసూర్యోపసేవాం చ దివాస్వప్నం విశోషణమ్ ।**
**శోకాధ్వమైథునాయాసాన్ వ్యాయామాంశ్చ వివర్జయేత్ ॥ 40 ॥**
**మణ్డా యవాగ్వో యూషాశ్చ న శస్యన్తే మదాత్యయే ।**

**మదాత్యయ రోగ అపథ్యములు :-**

ఉష్ణ, రూక్ష, గురు, అన్నపానములు, అగ్ని మరియు సూర్య సేవనములు, దివాస్వప్నములు, లంఘనాదుల ద్వారా శోషణము, శోకము, మార్గగమనము, మైథునము, అధిక పరిశ్రమ వ్యాయామము ఇవి త్యజించవలెను. మండము, యవాగు, యూష సేవించకూడదు.

**ఏవం చేన్నోపశామ్యేత తత్రేమాం కారయేత్ క్రియామ్ ॥ 41 ॥**

పై ఉపచారముల వల్ల కూడ మదాత్యయ రోగము శాంతించనిచో కింద చెప్పబడు చికిత్స చేయవలెను.

**ఉశీరం తిన్త్రిడీకం చ దాడిమస్వరసం మధు।**
**పానాత్యయే పిత్తకృతే శ్రేష్ఠం తర్పణపానకమ్ ॥ 42 ॥**

పైత్తిక మదాత్యయములో ఉశీరం, చింతపండు, దాడిమ స్వరసంలో తేనె కలిపి ఇచ్చినచో శ్రేష్టమైన తర్పణపానకముగా ఉండును.

**కాశ్మర్యం దాడిమం ద్రాక్షా: ఖర్జూరాణి పరూషకమ్।**
**దద్యాత్ కుడవశస్తాని లోధ్రాదీని తు యుక్తిత: ॥ 43 ॥**

గంభారి, దాడిమ, ద్రాక్ష, ఖర్జూరము, పరూషకము, లోధ్ర మొదలగునవి యుక్తి పూర్వకముగా కుడవ మాత్రలో ఇవ్వవలెను.

**లోధ్రామలకమఞ్జిష్ఠా: సూక్ష్మం పి(ష్ట్వా) . . . . . ।**
**తోయాఢకే ప్లుతం స్థాప్యం సజాతి వా సకేశరమ్ ॥ 44 ॥**

**తృష్ణాం ఛర్దిమతీసారమదమూర్ఛావిలాపకమ్।**
**అనవస్థానమరుచిం గ్లానిం చైతదపోహతి ॥ 45 ॥**

లోధ్ర, ఆమలకీ, మంజిష్ట, జాయఫల, నాగకేశరములు, చూర్ణము చేసి ఒక ఆఢక జలములో ఉంచి దాన్ని సేవించిన తృష్ణ, ఛర్ది, అతిసారము, మదము, మూర్ఛ, ప్రలాపము, మానసిక అస్థిరత, గ్లాని దూరమగును.

**లామజ్జకమృణాలత్వఙ్మధుకాన్యుత్పలం తథా।**
**పలం పలం గుడూచ్యా ద్వే అష్టౌ గుడపలాని తు ॥ 46 ॥**

**జలాఢకే నవే భాణ్డే గోపయేత్ కేశరాన్వితమ్ ।**
**వాతపిత్తోత్తరం హన్తి మదం సోపద్రవం నృణామ్ ॥ 47 ॥**

లామజ్జకం, మృణాళం, దాల్చిని, యష్టిమధు, ఉత్పలం, ఇవి ఒక్కొక్క పలము, గుడూచి రెండు పలములు బెల్లము 8 పలములు, జలము ఒక ఆఢకం నీటిని ఒక కొత్తకుండలో పోసి కొంచెం కుంకుమ పూవు కలిపి సురక్షిత స్థానములో ఉంచవలెను. దీని ప్రయోగంచే ఉపద్రవ యుక్తమైన వాత, పిత్త, మదాత్యయ రోగము నశించును.

**లోకసిద్ధాని చాన్యాని పానకాన్యుపకల్పయేత్ ।**
**సమద్యాన్యన్నపానాని భూయిష్ఠం చోపపాదయేత్ ॥ 48 ॥**

ప్రసిద్ధములైన ఇతర పానకములు కూడా ఇవ్వవలెను. మద్యంతో అన్నపానములను తగినంత మాత్రలో ఇవ్వవలెను.

**అథానుబంధం కుర్వీత స రోగీ చ బలీ భవేత్ ।**
**యథాదోషం తతస్తస్య కుర్యాత్ సంశోధనం బుధః ॥ 49 ॥**

అనుబంధ రూపముగా ఇతరవ్యాధులున్నచో బలవంతుడైన రోగికి దోషానుసారముగా సంశోధనము చేయవలెను.

**మద్యయుక్తం త్రివృచ్చూర్ణం పేయం స్యాదనులోమనమ్ ।**
**పానకేనాప్యవత్ కార్యం సమద్యగుడయుక్తయా ॥ 50 ॥**

మద్యంతో పాటు త్రివృత్ చూర్ణంను ఇచ్చిన అనులోమనంగా ఉండును. మద్యంతో పాటు గుడయుక్త పానకమును ఇచ్చిన కూడా అదేవిధముగా పనిచేయును.

**వైసర్పదాహజ్వరయోరేవం చోక్తా పరిక్రియా ।**
**పిపాసాజ్వరదాహార్తే సైవ కార్యా మదాత్యయే ॥ 51 ॥**

విసర్పము, దాహము, జ్వరము, చికిత్సను మదాత్యయంలో కలిగిన జ్వరము, పిపాసలో కూడా చేయవలెను.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 52 ॥**

అని ఈ విధంగా భగవాన్ కశ్యపుడు చెప్పెను.

మదాత్యయ చికిత్స సమాప్తం.

నిజైరాగన్తుభిశ్చైవ . . . . . రో జ్వరాదిభిః ।
అనాథః క్లిశ్యతే బాలః క్షీణమాంసబలద్యుతిః ॥ 12 ॥
సంశుష్కస్ఫిచబాహూరుర్మహోదరశిరోముఖః ।
పీతాక్షో హృషితాఙ్గశ్చ దృశ్యమానాస్థిపఞ్జరః ॥ 13 ॥
ప్రమ్లానాధరకాయశ్చ నిత్యమూత్రపురీషకృత్ ।
నిశ్చేష్టాధరకాయో వా పాణిజానుగమోఽపి వా ॥ 14 ॥
దౌర్బల్యాన్మన్దచేష్టశ్చ మన్దత్వాత్ పరిభూతకః ।
మక్షికాకృమికీటానాం గమ్యశ్చాసన్నమృత్యురుక్ ॥ 15 ॥
విశీర్ణహృష్టరోమా చ స్తబ్ధరోమా మహానఖః ।
దుర్గన్ధీ మలినః క్రోధీ ఫక్కః శ్వసితి తామ్యతి ॥ 16 ॥
అతివిణ్మూత్రదూషికాశిఙ్ఘాణకమలోద్భవః ।
ఇత్యేతైః కారణైర్విద్యద్వ్యాధిజాం ఫక్కతాం శిశోః ॥ 17 ॥

**వ్యాధిజ ఫక్క రోగ లక్షణములు :-**

నిజ, అగంతుక జ్వరాది రోగములతో అనాథ బాలురకు క్లేశము కలిగి వాడి మాంసం, బలము, తేజస్సు క్షీణించును. నితంబములు, బాహు, జంఘ శుష్కించును. ఉదరము, శిరస్సు, ముఖము పెద్దవిగా కనిపించును. కళ్ళు పీతవర్ణంగా మారును. అంగహర్షము కలిగి శరీరము కేవలము అస్థి పంజరము వలె కనిపించును. అధర కాయము మలినముగా ఉండును. మల మూత్రములు ఎల్లపుడు బయల్వెడలును. అధః భాగము నిశ్చేష్టముగా ఉండి చేతుల మోకాళ్ళ సహాయంతో కదులుచుండును. దుర్బలత్వంచే చేష్టలు మందగించును. తద్వారా ఈగలు, కృమి కీటకాదులు ముసరి శీఘ్రముగా మృత్యువు నొందించు రోగములను ఉత్పన్నం చేయును. రోమములు విశీర్ణమై స్తబ్ధముగా ఉండును. నఖములు పెద్దవిగా ఉండును. రోగి దగ్గర దుర్గంధం వచ్చును. మలినముగా క్రోధుడై ఉండును. శ్వాస గతి వికృతముగా ఉండును. మల మూత్రాధిక్యత దూషిత సింఘాణం ( నాసికామలం) మలినము మొ॥ లక్షణములను చూచి వ్యాధి జఫక్క రోగముగా గుర్తించవలెను.

గర్భిణీమాతృకేనైవ . . . . . . . . . . . . . . ।

**(ఇతి తాడపత్రపుస్తకే 137 తమం పత్రమ్)**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥

. . . . . . . . . . . . . . . . మనాథానాం విశేషతః ॥

ప్రదుష్టగ్రహణీకాశ్చ ప్రాయశో బహుభోజినః ॥

ఫక్కా భవన్తి తస్మాచ్చ భుక్తం తేషామపార్థకమ్ ।

మందాగ్నిత్వాద్రవో (సో) త్సర్గాద్బహుమూత్రపురీషిణః ॥ 18 ॥

తల్లి గర్భిణిగా ఉండు బాలునకు, అనాథబాలునకు, దుష్ట గ్రహణి రోగము కల బాలుడు, అధికంగా భుజించు బాలుడు ఫక్క రోగి అగును. కావున భుజించిన ఆహారం వ్యర్థం అగును. అగ్ని మాంద్యం వలన, రసము ఉత్సర్గము నొందుటచే మలమూత్రములు అధికముగా ఉండును.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥

. . . . . . . . . . . . . . కారయేత్ క్రియాత్ ॥ 19 ॥

ఈ రోగులలో క్రింది చికిత్స చేయవలెను.

కల్యాణకం పిబేత్ ఫక్కః షట్పలం వా యథాఽమృతమ్ ।

సప్తరాత్రాత్ పరం చైనం త్రివృత్ క్షీరేణ శోధయేత్ ॥

శుద్ధకోష్ఠస్తతః ఫక్కః పి . . . . . . . . . . . . . ।

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥

న తు బ్రాహ్మీఘృతం శూద్రః పిబేత్తద్ధ్యస్య నాశనమ్ ।

ప్రజాక్షయేణ యుజ్యన్తే శూద్రా బ్రాహ్మీం పిబన్తి యే ॥ 20 ॥

మృతాః స్వర్గం న గచ్ఛన్తి ధర్మశ్చైషాం విలుప్యతే ।

చికిత్స:- కళ్యాణక ఘృతం, షట్పల ఘృతం, అమృత ఘృతం పానం చేయవలెను. వాటి ద్వారా స్నేహనం అయిన పిదప 7 రోజుల తర్వాత రోగికి త్రివృత క్షీరముచే శోధనం చేయవలెను. కోష్ఠ శోధనానంతరం బ్రాహ్మీ ఘృతం సేవించవలెను. కాని

శూద్రులకు బ్రాహ్మీ ఘృతం ను సేవింపనీయురాదు. దీని వలన వారు నశించుదురు. శూద్రులు బ్రాహ్మీ ఘృతం సేవించిన వాడి సంతానం క్షయించును. వాడు మృత్యువు తర్వాత స్వర్గం పొందక వాడి ధర్మము కూడా నశించును.

**దీప . . . . . . . . . . . . . . . . . . . . ॥**

**. . . . . . . . . . . . . . . . . . . . . ।**

**. . . . . . . . . . . . . . .ల్యా వా రాస్నయా మధుకేన వా ॥**

**పునర్నవైకపర్ణీభ్యామేరణ్డశతపుష్పయోః ।**

**ద్రాక్షాపీలుత్రివృద్భిర్వా శృతం క్షీరం ప్రయోజయేత్ ॥ 21 ॥**

**ఏతాని త్వేవ సర్వాణి సంభృత్య మతిమాన్ భిషక్ ।**

రాస్నా, యష్టి మధు, పునర్నవ, ఏకపర్ణి, ఏరండ, శతపుష్ప, ద్రాక్ష, పీలు, త్రివృత్, వీటిచే సిద్ధ క్షీర ప్రయోగం చేయాలి. వివేకవంతుడైన వైద్యుడు వీటిని సేకరించి ఉంచుకోవలెను.

**మాంసస్య . . . . . . . . . . . . . . . . . . . . ॥**

**. . . . . . .పునర్యూషం సంస్కృతం క్షీరమేవ వా ।**

**శాల్యన్నేన సహాశ్నీయాత్ పిబేత్తం చాపి నిత్యశః ॥**

**తేన ప్రాణం చ లభతే యాతి రోగైశ్చ ముచ్యతే ।**

**తేనైవ తైలం విపచేత్ ఫక్కానాం సర్వథోదితమ్ ॥ 22 ॥**

మాంసము, యూషము, సంస్కరించబడిన క్షీరము, శాల్యన్నం నిత్యం సేవించవలెను. వీటి వలన ప్రాణ లాభం కలిగి రోగం నశించును. ఈ ద్రవ్యములచే తైలం సిద్ధము చేసి ఫక్కరోగం నందు ఉపయోగించవలెను.

**రాస్నామధు . . . . . . . . . . . . . . . . ।**

**. . . . . ఘృతం వా తైలం వా క్షీరం యూషమథో రసమ్ ॥ 23 ॥**

**ద్విఃసంస్కృతం ప్రయుఞ్జీత సర్వరోగైర్విముచ్యతే ।**

ఇదే విధంగా రాస్నా, యష్టి, మొ॥ ఔషధములచే ఘృత తైల క్షీర యూష మాంస రసములను సిద్ధం చేసి ప్రయోగించినచో అన్ని వ్యాధులు నశించును.

**కఫాధికం చేన్మన్యేత మూత్రమిశ్రం పయః పిబేత్ ॥ 24 ॥**
**ప్రయోగేణ హితాశీ చ ఫక్కరోగైర్విముచ్యతే ।**

ఈ వ్యాధి కఫ ప్రధానం అయినచో క్షీరములో గోమూత్రం కలిపి త్రాగవలెను. దీని సేవన మరియు పథ్యభోజనముచే ఫక్కరోగము నశించును.

**ఏరణ్డాంశుమతీబిల్వ . . . . . . . . . . . ॥**
**. . . . . . . శాస్త్రే కార్యా దశపలాః పృథక్ ।**
**యవకోలకులత్థానాం ప్రస్థం ప్రస్థం సమావపేత్ ॥**
**అపాం పచేచ్చతుర్ద్రోణే కషాయం పాదశేషిమ్ ।**
**తైలప్రస్థం దధిప్రస్థం కషాయం చ పునః పచేత్ ॥**
**తత్ సిద్ధం గోపయేద్యత్నాత్ సర్వథా సంప్రయోజయేత్ ।**
**బంధ్యాపఙ్గు . . . . . . . . . . . . . . . . ॥**
**. . . . . . . తే ఇక్ష్వాకోః సుబాహోః సగరస్య చ ।**
**నహుషస్య దిలీపస్య భరతస్య గయస్య చ ॥**
**ఏతేన లేభిరే పుత్రా గతిమాయుర్బలం సుఖమ్ ।**
**రాజ్ఞాం పూర్వోపదేశాచ్చ రాజతైలమితి స్మృతమ్ ॥**
**అనుగ్రహప్రవృత్తా హి రాజ్ఞామాసీ . . . . . . ।**
**. . . . . . . . . . . . . . ప్రశస్యతే ॥ 25 ॥**

**రాజతైల ప్రయోగము** - ఏరండము, అంశుమతి, బిల్వ, మొదలగు ద్రవ్యములు ఒక్కొక్కటి 10 పలములు. యవ, కోల, కుళుత్థములు ఒక్కొక్క ప్రస్థములు, జలం 4 ద్రోణములు, వీటిని క్వాథము చేసి చతుర్థావశేషముగా ఉంచుకొనవలెను. ఒక ప్రస్థము తైలము, ఒక ప్రస్థము పెరుగు పై కషాయంలో తిరిగి పక్వం చేయవలెను. తైల సిద్ధం అయిన తర్వాత గ్రహించి సురక్షిత స్థానంలో ఉంచవలెను. దీని సమ్యక్ ప్రయోగం వలన వంధ్యత్వం, పంగుత్వం, మొ॥ రోగములు నశించును. ఈ తైల ప్రయోగంచే ఇక్ష్వాకు, సుబాహు, సగర, నహుష, దిలీప, భరత, గయ, మొ॥ రాజుల యొక్క పుత్రులు గతి, ఆయు, బలము, సుఖం పొందిరి. రాజులకు

మొదట ఉపదేశించుట వలన ఇది రాజతైలం అనబడెను. రాజుల యొక్క అనుగ్రహం పొందుటకు దీని ప్రయోగం ప్రశస్తమైనది.

**త్రిచక్రం ఫక్కరథకం ప్రాజ్ఞః శిల్పికనిర్మితమ్ ।**
**విదధ్యాత్తేన శనైర్గృహీతో గతిమభ్యసేత్ ॥ 26 ॥**

పై చికిత్సతో పాటు బుద్ధిగల వైద్యుడు నిపుణుడైన పనివాడితో త్రిచక్ర ఫక్క రథమును తయారు చేయించి దాని సహాయంతో ఫక్కరోగిని మెల్లమెల్లగా నడకను అభ్యాసింప చేయవలెను.

**బస్తయః స్నేహపానాని స్వేదాశ్చోద్వర్తనాని చ ।**
**వాతరోగేషు బాలానాం సంసృష్టేషు విశే(షతః) ॥**

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . .జన్తోః సుఖాశ్చ శయ్యాసనబస్తియోగాః ॥ 27 ॥**

దీనితో పాటు వాతరోగం సంసర్గము అయి ఉన్నచో వస్తి, స్నేహపానం, స్వేదనం, ఉద్వర్తనం, మొ॥ చేయవలెను. వాడికి సుఖకర శయ్య, ఆసనములు, వస్తియోగములు ప్రయోగించవలెను.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।**

ఇది ఫక్క చికిత్స భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ఇతి (చికిత్సాస్థానే) ఫక్కచికిత్సితమ్ ।**

# ధాత్రీచికిత్సితాధ్యాయః

**అథాతో ధాత్రీచికిత్సితం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు ధాత్రీచికిత్స వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**ధాత్రీచికిత్సాం నిఖిలాం వక్తుమర్హసి మే మునే ॥ 3 ॥**
**సుఖం దుఃఖం హి బాలానాం ధాత్రీమూలమసంశయమ్ ।**

ఓ మహర్షి మీరు నాకు సంపూర్ణ ధాత్రి చికిత్సను ఉపదేశించండి. ఎందుకనగా బాలురలో అన్ని సుఖ దుఃఖముల కారణము ధాత్రి పై అధారపడి ఉండును.

**ఇతి పృష్టః స శిష్యేణ స్థవిరేణ మహాతపాః ॥**
**ధాత్రీచికిత్సితం కృత్స్నం ప్రోవాచ వదతాం వరః ॥ 4 ॥**

ఈ విధంగా జ్ఞానుడైన శిష్యుని ద్వారా ప్రశ్న విన్న తర్వాత మహా తపస్వి శ్రేష్ఠ మహర్షి కశ్యపుడు సంపూర్ణ ధాత్రి చికిత్సను ఉపదేశించెను.

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . .(పు)ష్పికీ ధాత్రీ తీక్ష్ణాగ్నిర్వాతపైత్తికీ ॥ 5 ॥**
**సమధాతుః సమాగ్నిస్తు విషమైర్విషమాగ్నికీ ।**

ఏ ధాత్రికయితే మాసిక స్రావము నియమ పూర్వకంగా ఉండునో వాత పిత్త ప్రధానం అయిఉండునో ఆ ధాత్రి తీక్ష్ణాగ్ని కలదై ఉండును. వాతాదిధాతువుల యొక్క సమావస్థ యందు అగ్ని సమముగా ఉండును. వాటి విషమావస్థచే అగ్ని విషమావస్థను పొందును.

**ఆయురారోగ్యయోర్మూలం ప్రజానాం చ సమాగ్నితా ॥ 6 ॥**

**విషమః సర్వరోగాణాం మూలం ప్రోస . . . . . . . . . . ।**

**(ఇతి తాడపత్రపుస్తకే 138 తమం పత్రమ్।)**

సమాగ్ని ప్రాణులకు ఆయు ఆరోగ్యమును కలిగించును. విషమాగ్ని సర్వరోగములకు మూలము. మరియు శరీరమును నశింప చేయును.

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**

**తీక్ష్ణస్య బృంహణం నిత్యం మన్దాగ్నేర్దీపనక్రియా ॥**

**పథ్యాశనం తు సతతం విషమాగ్నేః సుఖావహమ్ ।**

**కల్యాణకం షట్పలం వా ప్రయోగేనోపయుజ్యతే ॥**

**యథాబలం యథాయోగం పఞ్చక . . . . . . . ।**

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 7 ॥**

**. . . . . . . . . . . . . . . .తి యథావిధి ।**

తీక్ష్ణాగ్ని పురుషుడు ఎల్లపుడు బృంహణమును ఉపయోగించ వలెను. మందాగ్నిలో దీపనం, విషమాగ్నిలో పథ్యసేవనం, సహకారముగా ఉండును. ఇందులో కళ్యాణ ఘృతము లేదా షట్పలఘృతం ప్రయోగించాలి. ఆవశ్యకతానుసారంగా బలం చూసి యథావిధిగా పంచకర్మను చేయవలెను.

**న తూపయోజయేత్ క్షారం క్షారప్రాయౌషధాని వా ॥ 8 ॥**

**ప్రజావినాశనః క్షారో ధాత్రీణాం స న శస్యతే ।**

ఇందులో క్షార ప్రధాన ద్రవ్యములను ఉపయోగించకూడదు క్షారము సంతాన నాశకము కావున ధాత్రికి అప్రశస్తము.

**మ్రక్షణోద్వర్తనస్నానం శుక్లామ్బరనిషేవణమ్ ॥**

**మృష్టమన్నం సుఖా . . . . . . . . . . . . . . . ।**

**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 9 ॥**

. . . . . . . (ధ)ర్మరతిర్ధాత్రీణాం సుఖహేతవః ।

వారి ఈ మ్రక్షణము, ఉద్వర్తనం, స్నానం, శుభ్రవస్త్రములను ధరించుట పవిత్ర భోజనము ఇవి ధాత్రి యొక్క ధర్మ, రతి సుఖకారకములు.

**మేదస్వినీనాం ధాత్రీణాం సిరాకర్మ ప్రశస్యతే ॥ 10 ॥**

మేధస్వి, స్థూలమైన ధాత్రికి సిరావ్యధన చేయవలెను.

**స్నేహస్వేదోపపన్నానామూర్ధ్వం చాధశ్చ శోధనమ్ ।**
**తతః సా మేదసి క్షీణే స్రోతఃసు వివృతేషు చ ॥ 11 ॥**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . . . . . . .యో రసః ॥**
**కృశాం చ నష్టపుష్పాం చ బృంహయేత్తేన సిద్ధ్యతి ।**

స్నేహ స్వేదములు చేయించి ఊర్ధ్వ అధః శోధనములు చేయవలెను. తద్వారా మేదోక్షయ కలిగి స్రోతస్సులు తెరచుకొని స్వస్థముగా ఉండును. కృశ మరియు నష్టపుష్పము కలిగిన ధాత్రికి బృంహణము చేసిన స్వస్థము అగును.

**బలామూలతులా ధౌతా దశమూలం శతావరీ ॥**
**గుడూచీ రోహిషం రాస్నా వృశ్చికాలీ పునర్నవా ।**
**వృషః సహచరోశీరసారివామూర్వచ . . . . . . ॥**

**. . . . . . . . . . . . . .కాకజఙ్ఘాంఽశుమత్యపి ॥**
**అశ్వగన్ధా మృగైర్వారుః కాలాఽథ నవమాలికా ।**
**అతిముక్తకశార్ఙ్గేష్టాకపిత్థం త్రిఫలేతి చ ॥**
**దశమూలాత్ ప్రభృత్యేతే భాగా దశపలాః స్మృతాః ।**
**యవాః కులత్థా మాషాశ్చ . . . . . . . . . . ॥**
**।**
**. . . . . . . . . . . (జల) ద్రోణే చతుర్భాగావశేషితే ॥**
**తం కషాయం పరిస్రావ్య పునరగ్రావధిశ్రయేత్ ।**
**అథేమాన్యౌషధాన్యత్ర పలికాని విధాపయేత్ ॥**

ద్వే మేదే ద్వే హరిద్రే చ కాకోల్యౌ వృషజీవకౌ ।
మాషపర్ణీ . . . . . . . . . . . . . . . . . . . ॥
. . . . . . . . . . . . . . . . . . . . . . ।
త్వక్పత్రచన్దనోశీరం ద్వే బలే లవణద్వయమ్ ॥
మూర్వా శ్వదంష్ట్రా శార్ఙ్గేష్టా శ్యామా ద్రాక్షా సురోహిణీ ।
మధుకం హస్తిపిప్పల్యః కుష్ఠం వ్యాఘ్రనఖం వచా ॥
సూక్ష్మైలాగురుకాశ్మర్యః శతపుష్పా పరూషకమ్ ।
. . . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . .ని చ ॥
శఙ్ఖపుష్పీ విశల్యా చ వృశ్చికాలీ మధూలికా ।
దాడిమాని చామ్లాని గుగ్గుల్వాది సుగన్ధి చ ।
అక్షోటం పనసం భవ్యం ప్రాచీనామలకాని చ ॥
శతావరీ విదారీ చ మధుపర్ణీ విషా(ణికా) ।
. . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . (క)షాయార్ధాఢకం భవేత్ ।
లవఙ్గపుష్పం కర్పూరం స్పృక్కాఽథ కటుకాఫలమ్ ॥
ఆఢకం తిలతైలస్య క్షీరద్రోణం చ పాచయేత్ ।
తత్ సిద్ధం ప్రతిసంహృత్య బలాతైలం నిధాపయేత్ ॥ 12 ॥
ఘృతభాణ్డే దృఢే దాన్తే . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . . . . . ॥
. . . . . . . . . . . . . .సాం ప్రముఖణేషు (ప్ర)శస్యతే ।

**బలా తైల నిర్మాణ విధి :**

బలామూలం, ఒక తులా- (100 పలములు) దశమూలములు, శతావరి, గుడూచి, రోహిష తృణము, రాస్నావ, వృశ్చికాలి, పునర్నవ, వృష సహచర, ఉశీర, సారిబ, మూర్వ, కాకజంఘ, అంశుమతి, అశ్వగంధ, ఇంద్రవారుణి, త్రివృత్, నవమాలిక, అతి యుక్తక, కాకమాచి, కపిత్థ, త్రిఫల, దశమూలము ప్రత్యేకము పది పలములు.

యవ, కుళుళ్థ, మాష, జలము 4 ద్రోణములు, వీటిని పక్వం చేసి చతుర్థావశేషంగా కషాయం చేసికొని తిరిగి అగ్నిపై ఉంచవలెను. తర్వాత ఈ క్రింది ఔషధములను ఒక్కొక్కటి ఒక్క పలము అందులో వేయవలెను. మేద, మహామేద, హరిద్ర, దారు హరిద్ర, కాకోలీ, క్షీరకాకోలి, వృషభకం, జీవకము, మాషపర్ణి, దాల్చిన, తేజపత్ర, చందన, ఉశీర, బల, అతిబల, సైంధవ, సావర్చలవణం, మూర్వ, గోక్షుర, కాకమాచి, శ్యామ, ద్రాక్ష, కటుకరోహిణి, యష్టి, గజపిప్పలి, కుష్ట, వ్యాఘ్ర నఖ, వచ, ఏల, అగరు, గంభారి, శతపుష్ప, పరూషక, శంఖపుష్పి, లాంగలి, వృశ్చికాలి, మధూలిక, దాడిమ, మొ॥ అమ్లద్రవ్యములు, గుగ్గలు మొ॥ సుగంధ ద్రవ్యములు అక్షోట, పనస, భవ్య, పురాణ ఆమలకీ, శతావరి, విదారి కంద, మధుపర్ణి, విశాణిక, లవంగ పుష్పము, కర్పూరము, స్పృక్క, కటుక ఫలము వాటి యొక్క కషాయం అర్థ ఆఢకం, తిలతైలం ఒక ఆఢకం, క్షీరం ఒక ద్రోణము అన్నిటిని కలిపి పక్వం చేయాలి ఇది సిద్ధం అయిన తర్వాత ఒక దృఢమైన హస్తిదంతంతో చేయబడిన ఘృతాక్త పాత్రలో పోసి ఉంచుకొనవలెను. మ్రక్షణార్థము ఈ తైలము ప్రశస్తము అయినది.

శాఖాగతం కోష్ఠగతమస్థిమజ్జసిరాగతమ్ ॥
బహిరాభ్యన్తరాయామం హనుస్తమ్భం శిరోభ్రమమ్ ।
ఏకపక్షవధం శోషమ్లానకార్దితగుల్మినమ్ ॥
బధిరం మేప (మానం చ) . . . . . . . . . . . . ।
॥
. . . . . . . . . (ఉ) పస్మారమున్మాదం కటపూతనామ్ ।
కర్ణశూలం శిరఃశూలం బ్రధ్నం మారుతకుణ్డలమ్ ॥
అశీతిం వాతికాన్ రోగాన్ యోనిదోషాంశ్చ వింశతిమ్ ।
రేతోదోషాన్ గ్రహాన్ సర్వాన్ బలాతైలమపోహతి ॥
వృద్ధ్యాం . . . . . . . . . . . . . . . . ।
. ॥
. . . . .జ్వరే జీర్ణే తృతీయకచతుర్థకే ।
నారీణాం దుష్ప్రజాతానాం యోనిశూలే శ్రమేషు చ ॥

నానాతిసారజ్వరయోః కఫరోగేషు సర్వశః) ।
నాజీర్ణకృశమూర్ఛాసు న ఛర్ద్యాం చ ప్రయోజయేత్ ॥ 13 ॥
(ఇతి తాడపత్రపుస్తకే 139 తమం పత్రమ్।)

**బలాతైల ఉపయోగము :** శాఖ, కోష్ఠ, వస్తి, మజ్జ, సిరాగత రోగములు, బాహ్యాయామము, అంతరాయామము, హనుస్తంభము, శిరోరోగము, ఏకాంగవాతము, పక్షవధ, శోష, వ్లానక, అర్దితము, గుల్మ, బధిరత, కంపవాతము, అపస్మారము, ఉన్మాదము, కటపూతన (గ్రహరోగం) కర్ణశూల, శిరశ్శూల, ఆంత్ర వృద్ధి, వాతకుండలిక, 80 వాతరోగములు, 20 యోనిదోషములు, వీర్య దోషములు, సంపూర్ణగ్రహరోగములు, నష్టమగును. వృద్ధి, జీర్ణజ్వరము, తృతీయక, చతుర్థక జ్వరము, దుష్ప్రజాత రోగములలో ఈ తైలంను ప్రయోగించవలెను. కాని, అజీర్ణ, కృశత, మూర్ఛ, ఛర్దిరోగములలో ప్రయోగించరాదు.

ఏతేనైవ విధానేన రాస్నాతైలం విపాచయేత్ ।
నిహన్తి రోగాన్ భూయిష్ఠం య ఏతే పరికీర్తితాః ॥ 14 ॥

పై చెప్పిన విధంగానే రాస్నాతైలమును సిద్ధం చేయవలెను. పై చెప్పబడిన రోగములను నష్టమొందించును.

శతావర్యా బదర్యాశ్చ గుడూచ్యా మధుకస్య చ ।
పునర్నవాయా ద్రాక్షాయాః పీలోః సహచరస్య చ ॥
వృషస్య నాగవీర్యాయా అనన్తాశతపుష్పయోః ।
స్వనామపాకతైలానామేష ఏవ (విధిః స్మృతః) ॥ 15 ॥

ఇదే విధముగా ఆయాపేర్ల అనుసారము బదరి, శతావరి, గుడూచి, యష్టమధు, పునర్నవా, ద్రాక్ష, పీలు, సహచర, ఋద్ధి, నాగవీర్య, అనంత, శతపుష్ప మొ॥ తైలములను పై విధముగానే పక్వం చేసికొనవచ్చును.

. . . . . . . .లం పక్వం తైలే సహాచరే ॥ 16 ॥
దద్యాన్నిర్మథ్య సతతమేతదత్ర విశేషణమ్ ।

ఇదేవిధంగా సహచర తైలమును కూడా తయారు చేసికొనవచ్చును. ఇందులో దీనిని నీటియందు చిలికి తైలములో వేయాలి.

**శ్యోనాకతైలస్య విధిః స ఏవ పరికీర్తితః ॥ 17 ॥**

**కషాయే మధుమాంసస్య దద్యాత్ త్రింశత్పలాని తు ।**

శ్యోనాక తైలం కూడా ఇదేవిధంగా తయారు చేసికొనవలెను. ఇందులో శ్యోనాక క్వాథములో 30 పలముల మధు, మాంసం వేయవలెను.

**కపిత్థతైలస్య విధిః స ఏవ పరికీర్తితః ॥ 18 ॥**

**కపిత్థానాం తు పక్వానాం తులాం దద్యాత్ స. . . ।**

కపిత్థ తైలం కూడా ఇదే విధంగా సిద్ధం చేసికోవాలి. పక్వం అయిన కపిత్థపలము 10 పలములు తీసికోవాలి.

**. . . . . . . .దేవ ప్రకీర్తితమ్ ॥ 19 ॥**

**కేవలం స్వరసస్యాత్ర దద్యాత్తైలాచ్చతుర్గుణమ్ ।**

ఈ తైలమును కూడా పై విధంగానే చేసికోవాలి. దీని స్వరసమును తైలములో 4 భాగము తీసికోవాలి.

**మీనతైలం చ మీనానాం కషాయేణ రసేన చ ॥ 20 ॥**

**పక్వం బలాతైలమివ వాతవ్యాధిషు శస్యతే ।**

చేపకషాయం, మరియు రసము పక్వం చేసి మీనతైలం సిద్ధం చేసికోవలెను. ఇది కూడా బలాతైలం వలె వాతవ్యాధులలో ప్రయోగించాలి.

**బలాకాహంసవల్గూనాం క్రౌఞ్చసారసయోరపి ॥ 21 ॥**

**ఆటీశకనకానాం చ తైలాన్యాహుః స్వనామభిః ।**

ఇదే విధంగా ఆయాపేర్ల అనుసారంగా, బలాక, హంస, వల్గు, క్రౌంచ, సారస, ఆటీ మొ॥ పక్షుల తైలములు కూడా తయారు చేసికొనవచ్చును.

**. . . . . . . . . . .(దౌర్గ)న్ధ్యనాశనమ్ ॥ 22 ॥**

**విధానం కీర్తితం పణ్యం షణ్ఢబన్ధ్యాప్రజాకరమ్ ।**

ఇది దుర్గంధ నాశము, నపుంసకత్వం, వంధ్యాస్త్రీలలో పుత్రోత్పత్తి కొరకు చెప్పబడినది.

యోనినాసాముఖశ్రోత్రదౌర్గన్ధ్యే పిచ్ఛిలేషు న ॥ 23 ॥
కపిత్థతైలం పిచుభిర్ధారయేయుః సదా స్త్రియః ।

యోని, నాసిక, ముఖము, శ్రోత్రము, వీటి దుర్గంధం మరియు పిచ్ఛిలత్వములలో స్త్రీలు ఎల్లపుడు కపిత్థ తైలయుక్త పిచును ధారణ చేయవలెను.

సహకారరసేనాపి తద్వత్తైలం ప్రశస్యతే ॥
వివిధానాం చ తైలానాం హృద్యా . . . . . . ।
. . . . . . . . . . . .న్ధానాం చ నిషేవణమ్ ॥ 24 ॥

ఆమ్రరసంతో కూడా తైలం ఇదే విధముగా సిద్ధం చేయవలెను. అన్ని విధములగు హృద్యమైన తైలములను ఇదే విధముగా ప్రయోగించవలెను.

అత ఊర్ధ్వం ప్రవక్ష్యామి ధాత్రీణాం శేషకర్మ యత్ ।
స్నేహపానాత్ ప్రసూతానాం షష్ఠీమల్లకభక్షణాత్ ।
అతిమాత్రాశనాచ్చైవ విరుద్ధాజీర్ణభోజనాత్ ॥
షష్ఠిగ్రహః కుమారాణాం జాయతే దేహనాశనః ।
అసాధ్యశ్చానుష(ఙ్గీ చ) . . . . . . . . . . ॥
. . . . . . (మితా) హారా ధర్మశీలా తపస్వినీ ।
జీర్ణాశినీ చ సతతం షష్ఠీమతితరత్యసౌ ।
ప్రాప్తాయాం వఞ్చనాయాం చ పఞ్చకర్మాణి కారయేత్ ॥ 25 ॥
అథవా తపసోగ్రేణ శివం స్కన్దం చ తోషయేత్ ।

ధాత్రికి మిగిలిన చికిత్సను చెప్పెదను. ప్రసూత స్త్రీలకు స్నేహపానం, షష్టిక, మల్లకం అను మత్స్యమును భుజించుట, అధ్యశనము, విరుద్ధ భోజనం, అజీర్ణ భోజనం, చేయువారి పిల్లలకు, షష్టి అను గ్రహరోగం ఉత్పన్నం అగును. ఇది అసాధ్యం అనుషంగి. ఇందులో మితాహారంను సేవించువారు, ధార్మిక స్వభావశీలురు, తపస్వినులు, జీర్ణానంతరం భోజనం చేయువారు ఇలాంటి ధాత్రి షష్టి గ్రహరోగ ముక్తురాలగును. పై చెప్పిన చికిత్సచే శమించనిచో పంచకర్మలు చేయవలెను. లేదా తీవ్ర తపస్సు వలన శివుడిని స్కంధుని తృప్తి చేయవలెను.

అజీర్ణం చాపి ధాత్రీణాం నిత్యమేవ న శస్యతే ॥

**అజీర్ణదూషి (తా దోషా ధాత్రీణాం జనయన్తి హి) ।**
**. . . . . (ఉ) రుచిగ్లానిమదమోహవిచర్చికాః ॥**
**పామాకుష్ఠాలజీగుల్మహృద్రోగశ్వాసకాసకాః ।**
**హిక్కాతంద్రాశ్రమశ్వాసచ్ఛర్ద్యపస్మారవిగ్రహాః ॥**
**రక్తపిత్తభ్రమోన్మాదశూలశోషగలగ్రహాః ।**
**ఊరుస్తమ్భః ససంన్యాసస్తథాఽన్యే చ మహాగదాః ॥ 26 ॥**

ధాత్రికిపుడు అజీర్ణం చేయకూడదు. అజీర్ణముతో దూషితమైన దోషము, అరుచి, గ్లాని, మద, మోహ, విచర్చిక, పామా, కుష్టము, అలజి, గుల్మం, హృద్రోగము, శ్వాస, కాస, హిక్క, తంద్ర, శ్రమ శ్వాస, ఛర్ది, అపస్మార, గ్రహరోగ, రక్త పిత్త, భ్రమ, ఉన్మాద, శూల, శోష, గలగ్రహ, ఊరుస్తంభ, సంన్యాస మొ॥ భయంకర రోగములు కలుగును.

**మితపథ్యాశన్మాతుః పుత్రే తేషామసంభవః ॥ 27 ॥**
**సుఖోదయశ్చ ధాత్రీణాం తస్మాత్తదుపపాదయేత్ ।**

మాత, పరిమితాహారం, పథ్యభోజనం చేయుటచే బాలుడికి పై చెప్పిన వ్యాధులు కలగవు. ధాత్రి కూడా సుఖముగా ఉండును. కావున మిత, పథ్యకర భోజనం చేయవలెను.

**వృద్ధజీవక ! లోకేఽస్మిన్త్రయో దుష్కరకారిణః ॥ 28 ॥**
**భిషగ్ధాత్రీ చ బాలశ్చ త ఏవ సుఖదుఃఖితాః ।**

ఓ వృద్ధ జీవకా! ఈ ప్రపంచములో ముగ్గురు వ్యక్తులు దుష్కర కార్యము చేయగలవారున్నారు.

ఒకటి 1. వైద్యుడు, 2. ధాత్రి, 3. బాలుడు. వీరు సుఖమును, దుఃఖమును అనుభవింతురు.

**పరిజ్ఞానం వినా వాతాద్యౌషధకల్పనే శిశోః ॥**
**. . . . . . . . . . . . . . . . . . . . . . ।**
**శాస్త్రానుసారచేష్టాభిరిఙ్గితైర్నిత్యదర్శనైః ॥ 29 ॥**

కర్తవ్యం భేషజం బాలే స కథం నాఽపరాధ్నుయాత్।

శిశువులలో వాతాది దోషములను తెలియకనే ఔషధ కల్పన చేయవలసి ఉండును. కావున ఎల్లపుడు శాస్త్రానుసారంగా కర్మ, ఇంగిత జ్ఞానము, దర్శనం ద్వారా బాలచికిత్స చేయవలెను. ఇందులో తప్పు జరుగకూడదు.

భిషక్కౌమారభృత్యస్తైః కారణైనిత్యదుఃఖితః ॥
దుష్కరం చాపి కురుతే యుఞ్జన్ సాధారణాః క్రియాః।
గర్భిణ్యాః సహ గర్భేణ ధాత్ర్యాః సహ సు(తేన చ) ॥
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . । 
. . . . . . . . . . . . . . . . . .జ్ఞాతుమదూషకమ్ ॥ 30 ॥

కౌమార భృత్య వైద్యుడు అయా, కారణములతో నిత్య వ్యాధుల సాధారణ చికిత్స చేస్తూ గర్భ సహిత గర్భిని, పుత్రసహిత ధాత్రి చికిత్స చేయుట అత్యంత దుష్కర కార్యము.

ధాత్రీ పుత్రశరీరార్థం స్వశరీరోపశోషణమ్ ॥
స్నేహాత్ ప్రాప్నోతి సుబహూన్ క్లేశాంశ్చాన్యాన్ సుదారుణాన్।
ఆశాస్నేహకృపాధర్మాద్రక్షణార్థం చ మాతరః।
సహన్తే సర్వదుఃఖాని మానినీ చాత్ర కీర్త్యతే।
గర్భాత్ ప్రభృతి బాలోఽపి . . . . . . . . ॥ 31 ॥
(ఇతి తాడపత్రపుస్తకే 140 తమం పత్రమ్।)

అధికం పీడ్యతే దుఃఖైరకుర్వన్నపి తత్ స్వయమ్।
తస్మాచ్ఛ ధాత్రీ సతతం శుభచేష్టాఽశనస్థితిః ॥

మాతా భవతి పుత్రాణాం భుంక్తే పుత్రఫలాని చ।

ధాత్రి ప్రేమ వలన పుత్రుని కొరకు తన శరీరము శోషణ చేయును. మరియు అనేక దారుణమైన క్లేశములను సహించును. అశా, స్నేహము, కృప, ధర్మం, పుత్ర రక్షణ కొరకు తల్లి అన్ని విధములగు దుఃఖములను సహించును. ఈ కారణముగా తల్లి కీర్తించ బడును.

గర్భం మొదలుకొని బాలురు స్వయముగా కర్మలను చేసికొన జాలకుండుట వలన అనేకవిధములైన బాధలను అనుభవించును. కావున ధాత్రి నిరంతరము తన శుభకార్యములచే అహార విహారముల ద్వారా తన పుత్రుల యొక్క తల్లి అయి పుత్రరూప ఫలమును భోగించును.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 32 ॥**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతి) వృద్ధజీవకీయే కౌమారభృత్యే చికిత్సాస్థానే ధాత్రీచికిత్సితాధ్యాయః ॥ (స)మాప్తాని చ చికిత్సితాని ॥**

ధాత్రి చికిత్సితాధ్యాయము సమాప్తం.

# సిద్ధిస్థానమ్

## రాజపుత్రీయా సిద్ధిర్నామ ప్రథమోఽధ్యాయ

అథాతో రాజపుత్రీయాం సిద్ధిం వక్ష్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము రాజపుత్రీయ సిద్ధిని గురించి తెలిసికొనెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

భగవన్ రాజపుత్రాణామన్యేషాం వా మహాత్మనామ్ ।
కతివత్సర (యుక్తస్య బస్తికర్మ సమీరి)తమ్ ॥ 3 ॥

స్నేహప్రమాణం కిం బస్తౌ బస్తయః కే చ తద్ధితాః ।
కేషు రోగేషు శస్యంతే బస్తయః కేషు గర్హితాః ॥ 4 ॥

ఆస్థాపనమవస్థాయాం కస్యాం కేషు గదేషు చ ।
వస్తికర్మప్రమాణం కిం . . . . . . . . . . . ॥ 5 ॥

హితాహితం వ్యాపకాః కాః కిం చ తాసాం చికిత్సితమ్ ॥ 6 ॥
ఋషిమధ్యే తథా పృష్టః ప్రశ్నాన్ ప్రోవాచ కశ్యపః ।

జీవకుడు కశ్యపునితో ఈ క్రింది ప్రశ్నలు అడిగెను. ఓ భగవాన్! రాజపుత్రులు మరియు మహాపురుషులకు ఎన్ని సంవత్సరముల వయస్సు నందు

వస్తికర్మ చేయవలెను. వస్తిలో స్నేహపరిమాణము ఎంత? వారికొరకు ఏ విధమైన వస్తువులు హితకరమైనవి ? ఏ రోగములలో వస్తినివ్వవలెను. ఎవరి ఎవరికి వస్తి ఇవ్వకూడదు? ఆస్థాపన వస్తి ఏ అవస్థలలో మరియు ఏ వ్యాధులలో చేయవలెను? వస్తి ప్రమాణము ఎంత ? మరియు ఎన్ని వస్తులు ఇవ్వాలి? వస్తి యొక్క హితము, అహితం, వ్యాపకము, మరియు వాటి చికిత్స ఏమి? ఋషి సమూహము ఈ ప్రశ్న వేసిన తర్వాత మహర్షి కశ్యపుడు ఈ క్రింది జవాబు నిచ్చెను.

**నిబోధ సమ్యగ్బ్రువతా మహత్కార్యం ప్రచోదితమ్ ॥ 7 ॥**
**బస్తికర్మ హి దుర్జ్ఞానం బాల (కేషు విశేషతః) ।**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 8 ॥**

మీరు శ్రద్ధగా వినుడు. మీరు గంభీరమైన ప్రశ్నలు వేసినారు. వస్తి కర్మ జ్ఞానము ప్రత్యేకించి పిల్లల్లో అతి కఠినమైనది.

**శిశూనామశిశూనాం చ బస్తికర్మామృతం యథా ।**
**భిషజామర్థయశసీ, శిశోరాయుః, ప్రజాం పితుః ॥ 9 ॥**

**త్రయమేకపదే హన్తి భేషజం దురనిష్ఠితమ్ ।**
**తస్మాదాపన్నరోగేషు వాతప్రాయేషు దేహిషు ॥ 10 ॥**

శిశువులలో మరియు ఇతరులలో కూడా వస్తి అమృత తుల్యము. ఈ వస్తివలన వైద్యులకు ధనము, యశస్సు, శిశువులకు ఆయుష్షు, తండ్రికి సంతాన ప్రాప్తి కలుగును. ఒక వేళ వస్తి సమ్యక్ప్రయోగము కానిచో పై చెప్పిన ముగ్గురు ఒకేసారి నష్టము అగుదురు. వాత ప్రధానమైన రోగములలో వస్తినివ్వవలెను.

**. . . . . . . . . . . . . . . . . . . . . ।**
**(జన్మప్రభృతి బాలానాం) బస్తికర్మోపకల్పయేత్ ॥ 11 ॥**

గార్గ్య బాలురలో జన్మించినప్పటి నుండి వస్తిని ఇవ్వవచ్చని చెప్పెను. మాఠరుడు ఇది సరికాదు అని చెప్పెను. ఎందుకనగా ఆ సమయమున వాడు అతి చిన్నవాడు. ఒక మాసం తరువాత వస్తిని ఇవ్వవలెను. అపుడు బాలుడు స్థిరముగా ఉండును.

**ఇత్యాహ గార్గ్యో నేత్యాహ బాలత్వాది (ద)తి మాతరః।**
**మాసేన శస్యతే మాసాద్ బాలో హి స్యాదవస్థితః ॥ 12 ॥**

**అల్పాన్తరత్వాన్నేత్యాహ తమాత్రేయః పునర్వసుః।**
**చతుర్మాస్యోఽనువాస్య (స్తు) . . . . . . . . . ॥ 13 ॥**

ఆత్రేయ పునర్వసుడు ఇట్లు చెప్పెను. ఇది సరికాదు ఎందుకనగా ఆ సమయంలో బాలునికి అంతరావయవములు, ఆంతరికశబ్దము అత్యల్పంగా ఉండును. కావున 4 వ మాసమున అనువాసన వస్తిని ఇవ్వవలెను.

**. . . . . . . . . ప్రాహ స్తన్యక్షీరఘృతాశనాత్।**
**ఊర్ధ్వాధో బృంహమాణస్తు రోగైః సంతర్పణోద్భవైః ॥**
**కృచ్ఛ్రసాధ్యో భవేద్గ్రస్తస్తస్మాత్ సంవత్సరాద్ధితమ్।**
**తదా శక్యశ్చ శక్తశ్చ బాలో వ్రజతి జల్పతి ॥**
**మతి . . . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . . . . . . ॥ 14 ॥**

. . . ఇది సరికాదు - స్తన్యము, క్షీరము, ఘృత సేవన వలన ఊర్ధ్వ అధోభాగముల ద్వారా బృంహణము చేయబడి సంతర్పణ జన్యరోగములచే ఆక్రాంతమైన బాలుడు కృచ్ఛ్రసాధ్యం కాగలడు. కావున ఒక సంవత్సరం తర్వాత వస్తికర్మను ఇవ్వవలెను అని చెప్పెను. అపుడు బాలుడు శక్తి, సామర్థ్యములు కలిగి ఉండును. నడచుట, సంభాషణము, భోజనము సేవించువాడూగా ఉండును అని చెప్పెను.

**పారాశర్యస్తు నేత్యాహ తదా దుర్లలితో హి సః ॥ 15 ॥**

పరాశరుడు - ఇది సరికాదు అని చెప్పెను. ఎందుకనగా అపుడు బాలుడి పాలన, పోషణ, సరిగ్గా జరగదు. కావున 3 వ సం॥ తర్వాత వస్తి కర్మ చేయవలెను.

**నేతి భేలస్తమబ్రవీత్।**
**అల్పాన్తరత్వాద్వ్యాఘాతాద్విభ్రమాణామసంసహాత్ ॥ 16 ॥**
**షడ్వర్షప్రభృతీనాం తు భేల . . . . . . . . . ।**

భేళుడు ఇట్లు చెప్పుచున్నాడు - ఇది సరికాదు ఎందుకనగా అపుడు బాలునికి

ఆంత్రిక శక్తి అల్పముగా ఉండును. మరియు వ్యాపత్తులను నిభ్రమములను సహించలేడు. కావున 6 సం॥ల తర్వాత వస్తి కర్మ చేయవలెను అని చెప్పెను.

**. . . . . షు పక్షేషు సూక్ష్మేష్వపి పునః పునః ॥**
**నిశ్చయార్థం తతః సర్వే కశ్యపం పర్యచోదయన్।**
**స తేభ్యో నిశ్చయం ప్రాహ శిశూనాం బస్తికర్మణి ॥ 17 ॥**

**అథస్తనో ఉన్నభోక్తా చ వయదావా . . . . . ।**

ఈ విధముగా గంభీరమైన వాదోపవాదములు జరుగుటవలన వారందరూ నిశ్చిత జ్ఞానము కొరకు మహర్షి కశ్యపుని ప్రార్థించిరి. అపుడు కశ్యపుడు తిరుగాడుచుండు బాలుడు, అన్నం సేవించు బాలునికి వస్తికర్మను చేయవలెనని చెప్పెను.

**భిషక్ పుణ్యాహే కనకరజతతామ్రకాంస్యత్రపుసీసలోహగజదన్తతరువేణు శృఙ్గాస్థినలానామన్యతమస్యోపపత్త్యామత్రకం కారయేత్ శ్లక్ష్ణమవ్రణమృజు గులికాముఖం గోపుచ్ఛ . . . ॥ 18 ॥**

వస్తి నేత్రము - మంగళకర దినము నందు వైద్యుడు బంగారు, వెండి, రాగి, కంచు, వంగము, సీసము, లోహము, హస్తిదంతం, కర్ర, వెదురు, శృంగము, అస్థి, కమలనాళము వీటిలో ఏదైనా నునుపుగా వ్రణము కలిగించనిదిగా, చక్కగా, గోళాకారం ముఖము కలిగి గోపుచ్ఛ సమానమైన వస్తి నేత్రము తయారు చేసుకొనవలెను.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

**. . . నోష్ణోదకపరిషేకగన్ధమష్క్యవసనకుసుమరోచనాప్రతిసరాభ్యలఙ్కారణ భోజనవినోదాన్ క్రమేణ సుఖమాప్నుయాత్।**

**. . . . మృష్టోత్పాదనోష్ణోదకపరిషేకభోజనాన్యహన్యహని ప్రాగనువాసనాదిష్వస్తే పశ్చాన్నిరూహేభ్య అ . . . . . . . . .**

**. . . . . . కోష్ణోదకోపచారబ్రహ్మచర్యోపసేవనం చ విరిక్తవిదితి పరిషత్ ॥ 19 ॥**

ఏ రోగికైతే వస్తి చేయవలసి ఉన్నదో వానికి క్రమముగా ఉష్ణజల పరిషేకము సుగంధితము శ్వేత వస్త్రము, పుష్పధారణ, రుచికరమైన ప్రతిసారము, అలంకారము, భోజనము, వినోదము మొదలగు సుఖకర భావములను సేవింపచేయవలెను. అనువాసన వస్తికి పూర్వము స్నేహ మర్దనము, ఉష్ణజల పరిషేకం, ఉష్ణ భోజనము ప్రతిదినము ఇవ్వవలెను. తరువాత నిరూహవస్తి చేసినవారికి తిరిగి అనువాసన వస్తి చేయవలెను. తరువాత విరేచనమును చేయించి రోగికి ఉష్ణజల ఉపచారము బ్రహ్మ చర్యము మొదలగునవి చేయించవలెను.

తత్ర శ్లోకాః -

ఏతేన విధినా బస్తీన్ దద్యాదేకాన్తరం భిషక్ ।
అహన్యహని బస్తీనాం ప్రణిధానం వినాశనమ్ ॥

స్నేహో గురుః స్వభావేన బహుత్వాద్య . . . . . ।
. . . . . . . . . చ్ఛూలం జ్వరోఽరుచిః ॥

ఆనాహోష్మానకృమయే విడ్భేదః కుష్ఠసంభవః ।
అపస్మారజడత్వాద్యాస్తస్మాదేకాన్తరం హితః ॥ 20 ॥

ఈ విధానములో వైద్యుడు ఒక దినము విడిచి ఒక దినము వస్తిని ఇవ్వవలెను. ప్రతిరోజు వస్తినిచ్చుట అహితకరము. ఎందుకనగా స్నేహము స్వభావముగానే అతి గురువగుట వలన శూల, జ్వర, అరుచి, ఆనాహము, ఆధ్మానము, కృమి, అతిసారం, కుష్ఠ, అపస్మారము, జడత్వం, మొ॥ రోగములు కలుగును. కావున ఏకాంతరముగా ఇవ్వవలెను.

ఏకాన్తరమపి ప్రాప్తే బస్తౌ దేయే శరీరిణామ్ ।
న దేయో ధాతువైషమ్యే ధాతూనేవ స సాదయేత్ ॥ 21 ॥

ఏకాంతరముగా వస్తి నిస్తూ ధాతువులు కూడా సమావస్థనందు ఉండునట్లు చూడవలెను. ధాతువుల విషమత్వం నందు ఇచ్చిన అనువాసన వస్తి ధాతువులను నశింప చేయును.

. . . . . . . . . . . . . . . . (వి)చక్షణః ।
నిరూహయేదర్థతస్తు హ్రాసవృద్ధ్యా నిరూహయన్ ॥ 22 ॥

తర్వాత జ్ఞాని అయిన వైద్యుడు రోగికి నిరూహవస్తిని ఇవ్వవలెను. నిరూహవస్తి మెల్లమెల్లగా పెంచవలెను.

**జడీభవన్తి స్రోతాంసి స్నేహదానాత్ పునః పునః ॥**
**ఉద్ఘాటనార్థం శుద్ధ్యర్థం తేషామాస్థాపనం హితమ్ ॥ 23 ॥**

**నిరూహకాలే సంప్రాప్తే యో బాలో న నిరూహ్యతే ।**
**స . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 24 ॥**

**స్విన్నం పర్యుషితం జీర్ణం నివాతశయనాదికమ్ ।**
**స్వభ్యక్తమకృతాహారం భిషగ్బాలం నిరూహయేత్ ॥ 25 ॥**

ఎక్కువ సార్లు అనువాసన వస్తిని చేయుట వలన స్నేహము వలన రోగి స్రోతస్సులు జడత్వం నొందును. ఆ స్రోతస్సులను శుద్ధి చేయుటకు ఆస్థాపన వస్తిని ఇవ్వవలెను. నిరూహవస్తి ఇవ్వవలసినపుడు ఇవ్వకపోయినచో అనేక రోగములు కలుగును.

**వాతం మూత్రం పురీషం చ దేహినాం విషమస్థితమ్ ।**
**అనులోమయతే శీఘ్రం నిరూహః సాధు యోజితః ॥ 26 ॥**

స్వేదనము చేసినవారికి, మొదటి దినము భోజనము జీర్ణమైన రోగికి నివాతస్థలములో శయనించువాడికి, శరీరముపై తైల మర్దనము చేసినవారికి ఎవడైతే భోజనము చేయలేదో అట్లాంటి బాలునకు నిరూహవస్తిని ఇవ్వవలెను.

**సమ్యక్ నిరూహ లక్షణములు :**

1) విషమావస్థలో ఉన్న వాతము, మూత్ర, పురీషములు శీఘ్రముగా అనులోమనము అగును.

**ఆమం జడత్వమరుచిం విష్టమ్భం దో . . . . . . . ।**
**. . . . . . . . . . . . . దీపయత్యపి ॥ 27 ॥**

సమ్యక్ ప్రకారముగా చేయబడిన నిరూహవస్తి ఆమరోగము జడత్వం, అరుచి, విష్టంభమును పోగొట్టి అగ్నిని వృద్ధి పొందించును.

వస్త్రస్య ధావనమివ దర్పణస్యేవ మార్జనమ్ ।
ఆస్థాపనం నృణాం తద్వత్ ప్రాజ్ఞైః కాలోపపాదితమ్ ॥ 28 ॥

ఉచిత కాలంలో ఇవ్వబడిన ఆస్థాపన వస్తి వస్త్రమును ఉతికినట్లుగా అద్దమును శుభ్రపరిచినట్లుగా ఉండును.

అనువాసనవచ్చాస్య విధిః సర్వః ప్రశస్యతే ।
నిరూహః పునరావృత్తాన్న తు వేగాన్ విధారయేత్ ॥ 29 ॥

నిరూహవస్తి అనంతరము అనువాసన వస్తిలో వలెనే సంపూర్ణవిధిని ఆచరించవలెను. నిరూహవస్తి పునరావృత వేగములను ధారణం చేయదు.

నిరుపద్రవమాశ్వస్తం . . . . . . . . . . . . . ।
. . . . . . . . .ణాం వికారే స్నానమిష్యతే ॥ 30 ॥

ఉపద్రవ రహితమైన రోగికి ఆశ్వాసనము ఇచ్చి స్నానము చేయించవలెను.

హృద్రోగే పార్శ్వశూలేషు కుష్ఠేషు కృమికోష్ఠిషు ।
ప్రమేహోదరగుల్మేషు వాతశూలే సకుణ్డలే ॥

సంసృష్టదోషరోగేషు లీనగమ్భీరగేషు చ ।
రక్తే శ్లేష్మణి వా దుష్టే నిరూహముపకల్పయేత్ ॥ 31 ॥

నిరూహవస్తి అర్హుడు : హృద్రోగము, పార్శ్వశూల, కుష్ఠ, కృమిరోగ, ప్రమేహ, ఉదర రోగము, గుల్మం, వాత శూల, వాతకుండల, సంసృష్ట దోషములు, గంభీర వ్యాధులు, రక్తశ్లేష్మ దూషితములు ఈ వ్యాధుల యందు నిరూహవస్తి చేయవలెను.

. . . . . . . . . . . . . . . . . . . యేత్ ॥
ఆకేశాగ్రనఖాగ్రేభ్యో బస్తిర్బృంహయతే నరాన్ । 32 ॥

వస్తి కేశములు మొదలుకొని నఖాగ్రముల వరకు సంపూర్ణ శరీరమునకు బృంహణం కలిగించును.

వర్ణతేజోబలకరమాయుష్యం శుక్రవర్ధనమ్ ।
యోనిప్రసాదనం ధన్యం వన్ధ్యానామపి పుత్రదమ్ ॥ 33 ॥

**బస్తికర్మ( కృతం) కాలే బాలానామమృతోపమమ్ ।**
**వాతికాన్ వాతానసృం( ష్టాన్) . . . . . . . . . . ॥**
**. . . . . . . . . . . . . హాబీజం సర్వం బస్తిరపోహతి ।**

**వస్తిగుణములు :** సకాలములో నివ్వబడిన వస్తికర్మ బాలురకు అమృత సమానము, ఇది వర్ణము, తేజస్సు, బలము, ఆయువు, శుక్రమును వృద్ధి పొందించును. యోని ప్రసాదనము. వంధ్యలలో పుత్రున్నిచ్చుకారణమున ధన్యము. వాతము, వాత సంసృష్ట రోగవమును నశింపచేయును. అన్ని రోగవముల బీజవములను నశింపచేయును.

**యాసాం చ గర్భాః స్రంసన్తే జాతా వా న ధృధాః సుతాః ।**
**సుకుమార్యశ్చ యా నార్యః సుభగా నిత్యమైథునాః ॥**

**బహుస్త్రీకాశ్చ యే బాలా ఈశ్వరాణామయౌవనాః ।**
**సంక్షీయన్తేఽతిసఙ్గాద్వా యే చ . . . . . . ।**
**. . . . . . . . . . . . . తేషాం ప్రశస్తమమృతం యథా ॥ 34 ॥**

గర్భస్రావము అగుస్త్రీలకు పుట్టిన బాలురు బలహీనముగా ఉన్న అతి సుకుమారులైన స్త్రీలకు, నిత్య మైథునం చేయువారికి బహుస్త్రీలు కల పురుషునికి, ధనవంతులైన బాలురకు యౌవ్వన పూర్వము స్త్రీ సంగమము చేసి క్షీణించిన వారికి వస్తి అమృత సమానము.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।**

రాజపుత్రీయ సిద్ధియను అధ్యాయము సమాప్తం అయినదని కశ్యపుడు చెప్పెను.

**ఇతి రాజపుత్రీయ సిద్ధిర్నామ ప్రథమోఽధ్యాయః.**

# త్రిలక్షణా సిద్ధిర్నామ ద్వితీయో௨ధ్యాయ

**అథాతస్త్రిలక్షణాం సిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము త్రిలక్షణ సిద్ధిని గురించి వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**త్రివిధం లక్షణం పశ్యేన్నృణాం పఞ్చసు కర్మసు ।**
**దుర్యో . . . . . . . . . . . . . . . . . . . . ॥ 3 ॥**

ప్రాణులకు పంచ కర్మ చేయునపుడు 3 విధములైన లక్షణములను దృష్టి నందుంచుకొనవలెను. 1. దుర్యోగము, 2. అతియోగము, 3. సమ్యక్ యోగము.

**. . . . . . . . . . . . . . . . . . . . . . . చ పణ్డితః ।**
**శరీరయాత్రాం కాయాగ్నిం శక్తిం వర్ణం బలం స్వరమ్ ॥ 4 ॥**
**దోషాంశ్చ వికృతాన్ దృష్ట్వా యథాదోషం విశోధయేత్ ।**
**సర్వదోషాః ప్రశామ్యన్తి బలమాయుర్వపుర్వయః ॥**
**అగ్నిః ప్రజాశ్చ . . . . . . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥**

విజ్ఞులు శరీరయాత్ర, జఠరాగ్ని, శక్తి, వర్ణ, బల, స్వర దోష వికృతాదులను వీక్షించి యథానుసారముగా శోధనము చేయవలెను. తద్వారా దోషములు శాంతించి బలము ఆయువు శరీరము వయస్సు అగ్ని సంతానము వృద్ధి చెందును.

విరేచనేన శుద్ధ్యన్తి ప్రసీదన్తీన్ద్రియాణి చ ।

ధాతవశ్చ విశుద్ధ్యన్తే బీజం భవతి కార్ముకమ్ ॥ 5 ॥

విరేచనము వలన ఇంద్రియశుద్ధి ప్రసన్నత కల్గును. రస రక్తాది ధాతువులు శుద్ధినొందును. బీజము సమర్థముగా పనిచేయును.

మేదోదౌర్గన్ధ్యకఫజై రోగైర్వాన్తశ్చముచ్యతే ।

రోగోపశాన్తిర్హ్రాసో వా విశుద్ధిలాఘవాను: . . . ॥ 6 ॥

వమనము వలన రోగి మేధస్సు దుర్గంధము కఫరోగములనుండి ముక్తి నొందును. రోగ శాంతి, హ్రాసము కల్గును. శరీరవృద్ధి లఘుత్వము కల్గును.

(ఆమాశ) యస్య పూర్ణత్వం గౌరవం హృదయస్య చ ॥

శీతజ్వరాగమాధ్మానం ష్ఠీవనం చ ముహుర్ముహు: ।

శిరోగ్రహో ఽరుచిర్జాడ్యమగ్నిసాదో ఽతినిద్రతా ॥

ఆలస్యం వ్యాధివృద్ధిశ్చ విద్యాద్దుర్వాన్తలక్షణమ్ ॥ 7 ॥

వమన అయోగ లక్షణములు : ఆమాశయము పూర్ణముగా నుండుట హృద్గౌరవములు, శీతజ్వరము, ఆధ్మానము, మాటిమాటికి ఉమ్మి వచ్చుట, శిరోగ్రహము, అరుచి, జడత్వము, అగ్నిమాంద్యము, అతి నిద్ర, ఆలస్యము మరియు రోగవృద్ధి కల్గును.

. . . . . . . . సాం చ వ్యథనమతివాన్తస్య లక్షణమ్ । 8 ॥

వమనాతి యోగలక్షణము: - సమస్త స్రోతస్సులలో పీడ కల్గును.

యదా తు పిత్తం రక్తం వా పురీషం మిశ్రమేవ వా ।

వమత్యవిరసం శూలీ న స సిద్ధ్యతి కుర్వత: ॥ 9 ॥

వమనములో పిత్త రక్త పురీషములు కలిసి, పల్చగా శూల యుక్తముగా నున్నచో చికిత్సచేసినను శాంతించదు.

ఆమపక్వాశయౌ పిత్తం గుదౌ గర్భాశయాస్సృజే ॥

విరేక . . . . . . . . . . . . . . . . . . . . । 

. . . . . . . . . . . క్షుద్వాతమూత్రానులోమతా ।

లాఘవం చాగ్నిదీప్తిశ్చ సమ్యక్ప్రంసితలక్షణమ్ ॥ 10 ॥

**సమ్యక్ విరేచనలక్షణములు :** ఆమాశయం, పక్వాశయం, పిత్తం, గుద, గర్భాశయం, రక్తం, ఇవి స్వష్టముగా ఉండును. ఆకలి పెరుగును. వాయు, మూత్రముల గతి అనులోమనమగును. దేహములో లఘుత్వము వచ్చును. అగ్నిదీప్తి కలుగును.

కృచ్ఛ్రవిణ్మూత్రతా త్వక్షపిడకా జ్వరసంభవః ।

అరుచిర్గౌరవాధ్మానే దుర్విరిక్తస్య లక్షణమ్ ॥ 11 ॥

**విరేచన అతియోగ లక్షణములు :** మల మూత్ర త్యాగం కష్టముగా ఉండుట. త్వచపై పిడికలు, జ్వరము అరుచి, గురుత్వం, ఆధ్మానము కలుగును.

మూర్ఛా శూలం గుదభ్రంశో వాత . . . . . . . ।

. . . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 12 ॥

**విరేచన అయోగ లక్షణములు :** మూర్ఛ, శూల, గుదభ్రంశం, మొదలగు వాతవికారములు కలుగును.

బృంహణం కర్శనం చైవ ద్వివిధం నస్యకర్మ తు ।

బృంహణం వాతరుగ్ర్వాయే కఫాధిక్యే తు కర్శనమ్ ॥

బృంహణం వివిధైః స్నేహైర్మధరౌషధసంస్కృతైః ।

రూక్షైర్వా కటుసిద్ధైర్వా స్నేహైః కర్శనముచ్యతే ॥ 13 ॥

నస్యకర్మ 2 విధములుగా ఉండును. ఒకటి బృంహణము రెండు కర్శణము. బృంహణ నస్యము వాతప్రధాన వ్యాధుల యందు, కర్శన నస్యము శ్లేష్మ ప్రధాన వ్యాధుల యందు చేయబడును. అనేక ప్రకారములైన మధుర ఔషధములచే సంస్కరింపబడిన స్నేహము ద్వారా బృంహణ నస్యము రూక్షకటు ద్రవ్యముల సంస్కరణముచే సిద్ధము చేయబడిన నస్యము కర్శనముగా ఉపయోగపడును.

తే గుణా బృంహణ . . . . . . . . . . . ।

. . . . . . . . . . . . . . . నస్యముచ్యతే ॥ 14 ॥

పై చెప్పబడిన గుణములు కలిగిన బృంహణ, కర్శన నస్యములు ప్రశస్తమైనవి.

**రోగశాన్తిః ప్రమోదశ్చ దేహయాత్రానువర్తనమ్ ।**
**స్మృతిమేధాబలాగ్న్యాప్తిరిన్ద్రియాణాం ప్రసన్నతా ॥ 15 ॥**
**విద్ధి సమ్యక్కృతే నస్యే దుర్యోగస్తదలక్షణైః ।**

సమ్యక్ నస్య లక్షణములు - రోగ శాంతి, ప్రమోదము, శరీర యాత్ర అనువర్తనము, స్మృతి, మేధ, బల, జఠరాగ్ని, తృప్తి ఇంద్రియ ప్రసన్నత, కలుగును.

**ఉన్మాదవాతపిత్తాంశ్చ . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . (హృ)ద్ద్రవా ।**
**సూర్యావర్తో న తృప్తిశ్చ నస్యేనాత్యపతపితే ॥ 16 ॥**

శిరోవిరేచన అతియోగ లక్షణములు - ఉన్మాదము, వాత, పిత్త ప్రకోపము, సూర్యావర్తము, హృద్రవము, తృప్తి కలుగకపోవుట.

**అగ్నిదీప్తిర్వయఃస్థానం పుష్టిర్వర్ణో ధృతిర్బలమ్ ॥**
**వాతానులోమతా శాన్తిః స్వనువాసితలక్షణమ్ ॥ 17 ॥**

అనువాసన సమ్యక్ లక్షణములు :- అగ్ని దీప్తి, ఆయుస్థాపనం పుష్టి, వర్ణము, ధృతి, బలము, వాతానులోమనం, రోగశాంతి కలుగును.

**విషాదస్తృప్తిరరుచిర . . . . . . . . . . . ।**
**. . . . . . . . . . . . . . . . . . . . .ణమ్ ॥ 18 ॥**

అనువాసన అతియోగ లక్షణములు : విషాదము, తృప్తి, అరుచి, మొదలగు లక్షణములు కలుగును.

**విష్టమ్భో గాఢవర్చస్త్వం రోగవృద్ధిర్వివర్ణతా ।**
**వేపథుర్వాతవృద్ధిశ్చ రూపం దురనువాసితే ॥ 19 ॥**

అనువాసన అయోగ లక్షణములు - మల బంధము, మలము గట్టిపడుట రోగవృద్ధి, వివర్ణత, కంపము, వాతవృద్ధి కలుగును.

శుద్ధస్ఫటికసంకాశం యదా శ్లేష్మ విరిచ్యతే ।
వినా మూత్రపురీషేణ . . . . . . . . . ॥

. . . . . . . . . . . . . . . . . . . . ।
నిరుపద్రవతా క్షుచ్చ నిరూఢః సమ్యగుచ్యతే ॥ 20 ॥

సమ్యక్ నిరూహ లక్షణములు : మూత్ర పురీషములు లేక కేవలము శుద్ధ స్ఫటికాభమైన శ్లేష్మము విరేచనముగా వచ్చుట. ఉపద్రవములు కలుగక ఉండుట. ఆకలి కలుగును.

విణ్మూత్రనిగ్రహః శూలమానాహో వ్యాధిసన్నతిః ॥
తన్ద్రీ నిద్రాఽరుచిస్తృప్తిర్దుర్నిరూహస్య లక్షణమ్ ॥ 21 ॥

నిరూహ అయోగ లక్షణములు - మలమూత్రావరోధం, శూల, ఆనాహము, రోగవృద్ధి, తంద్ర, నిద్ర, అరుచి, తృప్తి కలుగును.

వాతప్రకోపో బలవాన్ సర్వదేహో . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 22 ॥

నిరూహ అతియోగ లక్షణములు : సంపూర్ణ శరీరములో అతిగా వాయు ప్రకోపము కలుగుట.

. . . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . .(బ) స్తయః కర్మసంజ్ఞితాః ।
అన్తరేషు నిరూహాః స్యురతశ్చోర్ధ్వం న దాపయేత్ ॥ 23 ॥

కర్మ సంజ్ఞక వస్తులు కూడా ఉండును. వీటి మధ్యలో నిరూహవస్తులు ఇవ్వవలెను. తర్వాత ఇతర వస్తులను ఇవ్వకూడదు.

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 24 ॥

త్రిలక్షణసిద్ధి అను పేరుగల అధ్యాయము సమాప్తి అయినది
అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

# వమన విరేచన సిద్ధిర్నామ తృతీయోఽధ్యాయః

అథాతో వమనవిరేచనీయాం సిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము వమన విరేచన సిద్ధి అను అధ్యాయము వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

. . . . మయస్స్వలక్షణైర్వమనేనోపపాదయేద్విధివదుపస్నిగ్ధమగ్నిబలాపేక్షీ వా యథాశక్తిస్విన్నముషితమపరేద్యువిజీర్ణభక్తం ప్రాతరేవ దన్తకాష్ఠాద్యను . . . . . . . . . కటభలనిచులశిరీషాదీనాం లాభాతః పల్లవాన్ సర్వశో వాఽఽహృత్యాపాం ద్రోణమాత్రేఽధికే వారిణ్యుత్క్వాథ్య గృహాఖ్పకృతవేధనవహాన్తైనమస్పలీవత్సకత్ర- పుసమదనబీజా . . . . (ఉప) విష్టమానే ప్రాఙ్ముఖో భిషగాలోడ్య తం కషాయం గృహధ్వాన్యదిక్త్వైర్నాతిఘనోష్ణశీతమాకణ్ఠాత్ పాయయేత్, యథాబలమరిష్టం వా పఞ్చషట్కాలోత్తరమథ విధాయోత్పలకు(ముద) . . . . . .న వేగముత్పన్నమవ- గృహ్ణీయాత్, న వేగాన్తరే విశ్రమయేత్, ఉపసంగృహీతపార్శ్వః స్యాదీషన్న్యుబ్జః ॥3॥

ఆయా లక్షణానుసారముగా రోగికి వమనము చేయవలెను. దీనికొరకు యథావిధిగ స్నేహనము చేసి అగ్ని బలము వీక్షించి, యథాశక్తి స్వేదనము చేయబడిన వానికి రాత్రి నిద్రించిన వాడికి మరుసటి రోజు రాత్రి భోజనము పూర్తిగా జీర్ణం అయిన తర్వాత ప్రాతః కాలమున దంత ధావనాదుల అనంతరం కటభ ఫలము, సముద్రఫలము, శిరీష మొదలగు ద్రవ్యములను యథాలభ్యముగా

వాటి పత్రములను గ్రహించి ద్రోణము జలము నందు వేసి క్వాథము చేయవలెను. గౌరసర్షప కృత వేధనము, వచ, సైంధవము, పిప్పలీ, ఇంద్రియత, త్రపుస, మదన ఫల బీజము, కల్కం చేయవలెను. ఉత్తరముఖముగా రోగిని కూర్చుండబెట్టి పై చెప్పిన క్వాథమును అతి గాఢంగా, అతి ఉష్ణముగా, అతి శీతలముగా కానిదానిలో పై కల్క ద్రవ్యములు కలిపి కంఠపర్యంతం త్రాగించవలెను. 5,6 కాలముల తర్వాత అరిష్టమును త్రాగించి ఉత్పలము, కుముద నాళముల ద్వారా కంఠమునందు స్పృశించవలెను. ఉత్పన్నం అయిన వేగమును నిరోధించరాదు. వమన వేగములకు మధ్యలో విశ్రాంతి తీసికోకూడదు. పార్శ్వములను వత్తుచు కొంచెం ముందుకు వంగి వమనమునకొరకై కూర్చుండవలెను.

**వమనం తు ద్విత్రివేగం కనీయః, చతుష్పఞ్చవేగం మధ్యమం, షట్సప్తవేగముత్తమమితి కౌత్సః, శ. . . . . . .మహతాం కృశమధ్యబలవతాం యోగ్యమితి పారాశర్యః, వ్యాధ్యపేక్షమితి భూయాంసః ॥ 4 ॥**

కౌత్సులు - వమన కనిష్ట మాత్రలో రెండు లేక 3 వేగములు ఉండును. మధ్యమ మాత్రలో 4, 5 వేగములు, ఉత్తమమాత్రలో 6-7 వేగములు కలిగి ఉండును. పరాశరుడు - వమన మాత్ర కృశ మధ్య బలమైన వ్యక్తులను అనుసరించి ఉండును. వివిధములైన వ్యాధిని అనుసరించి వమన మాత్ర ఉంటుందని చాలా మంది చెప్పిరి.

**అథైనం వాన్తవమష్టాభిరద్భిరాచావ్య నివాతే ప్రాక్‌శిరసం శాయయిత్వాఽపామార్గపిప్పలీశిరీషాన్యతమతణ్డులా . . . . . రితవిలగ్నస్య కఫస్యాకర్షణార్థం సంక్షుభ్య తిష్ఠన్ ప్రతిశ్యాయశిరోరోగాక్ష్యభిష్యన్దకర్ణశూల-కర్ణపాకమన్యాగ్రహదన్తపుప్పుటకదన్తమూలశోథకణ్ఠగలగ్రహ . . . . . . . . స్య భణ్డాదిదివాజాగరోష్ణోదకోపచార ఉపదిష్టః పథ్యతమః । శృఙ్గవేరశృతముదకం పిపాసితః పిబేదీషదుష్ణమ్ । అల్పశోఽపి శీతం హ్యస్య ప్రతిశ్యాయాదీన్ ప్రకో (పయతి) . . . . . కుష్ఠహృల్లాసజ్వరారుచినిద్రాత న్ద్రీరుపజనయతి, తస్మాదిత్యేతత్ షడ్వర్షాదీనామర్థే తదుపదేక్ష్యామోఽతిబాలో హ్యశక్త ఏనం విధిమనుష్ఠాసహితే చక్షురాఖ్యాతి న . . . . . . దుపగృహ్య దేయమాత్రజ్ఞశమనం ?డజ్ఞమాత్రం బదరాస్థిమాత్రం బదరమాత్రమామలకమాత్రమౌషధం సర్వమేవ**

సంభృతం స్యాత్। వమనోపగం విరేచనోపగం వా చాతుర్మాస్యాన్ష్టమ . . . . . .షు సర్వాణి సశర్కరాణీతి వృద్ధకాశ్యపః। తేషాం పలాద్యర్ధపలద్విత్రిపలాన్యలోడనాని యుక్త్యా వా తతో విధార్య భిషగ్ధాత్రీ వా కుశలా క్షుప్తనఖయాఽఙ్గుల్యాఽన్త ఖావయిూ . . . . . . . . . . . . .థ సర్వేణ గౌతమీ వాఽఙ్గలీ హీనా స్యాన్నస్యకేనేతి వృద్ధకాశ్యపః, అతిబాలస్య సక్షౌద్రశర్కరమపామార్గతణ్డులద్వయం త్రయం వేతి వైదేహో జనకః ॥

అథ ఖలు . . . . . . . నైరతిబాలే హి భగవన్ ! భిషగ్వమనాదీని ప్రయుఞ్జానః కాలమాత్రవయోవ్యాధిబలాబలానామనభిజ్ఞో బాలవినాశాయాత్మ-ధర్మవినాశాయ చ సంపద్యత ఇత్యా(హ) . . . . . . . మితి వార్యోవిదః, ధాత్రీగురులఘుత్వహేతోరితి వాత్స్యః, ధాత్రీశర్మణి శిశుశర్మేతి భూయాంసః ॥

అథ భగవాన్ కశ్యపోఽబ్రవీదనుయ్యోగేతత్ సర్వమప్యసాధకమ . . . .మితి ॥

వమనానంతరము రోగికి ఉష్ణ జలం ఇచ్చి నివాతస్థానం నందు ఉత్తర దిశ వైపు శిరస్సును ఉంచి పడుకోబెట్టవలెను. అపామార్గము, పిప్పలీ, శిరీష మొ॥ ద్రవ్యములలో ఏదైన ఒకదానితో బియ్యమునందు కలిపి కఫ శేషమును బహిర్గతము చేయుటకు రోగికి ఇవ్వవలెను. ఎందుకనగా కఫశేషము వలన ప్రతిశ్యాయము శిరోగము, అక్షిరోగము, అభిష్యందనము కర్ణశూల, కర్ణ పాకను, మన్యాగ్రహము, దంత పుప్పుటకము, దంతమూల శోథ, కంఠగ్రహము గల గ్రహము మొ॥ రోగములు కలుగును. వమనానంతరము మండ సేవనము. పగటినిద్ర చేయకుండుట ఉష్ణజలము మొ॥ ఉపచారములు పథ్యములుగా చెప్పబడినవి. దాహము వేసినచో ఆర్ద్రకము వేసి సిద్ధం చేసిన జలం ఇవ్వవలెను. జలము శీతలముగా ఉన్నచో ప్రతిశ్యాయార్ధము ప్రకోపించును. అత్యంత బాలునికి వమనం చేయించినచో కుష్ఠము, హృల్లాసము, అరుచి, నిద్ర, తంద్ర కలుగును. కావున 6 సం॥ ల తర్వాతనే వమనం చేయించవలెను. అతిపిన్న బాలుడు అశక్తుడగుటచే వమనము వలన చక్షురోగ పీడితుడు అగును. బాలునికి రోగ శాంతి కొరకు విడంగ ఫల మాత్రము, బదరీబీజ ప్రమాణము లేక ఆమలకీ ప్రమాణం వయోనుసారముగా ఔషధం త్రాగించవలెను.

**వృద్ధ కాశ్యపుడు** - బాలురకు వమనోపయోగ ద్రవ్యములు, విరోచనోపయోగ ద్రవ్యములు 4 లేక 8 వ మాసంలో శర్కరను కలిపి ఇవ్వవలెను. వమన ద్రవ్యమును యుక్తి పూర్వకముగా వయస్సు ననుసరించి ఒకటి, ఒకటిన్నర, రెండు, మూడు పలములు నీటియందు బాగుగా కలిపి ఇవ్వవలెను. తర్వాత వైద్యుడు లేదా ధాత్రి నఖములు కత్తిరించిన వేలితో బాలుని కంఠములో ఉంచి వేగప్రవృత్తిని చేయవలెను.

**వైదేహ జనకుడు** - అతి చిన్న బాలునికి మధు శర్కరతో 2 లేక 3 పొట్టు వలిచిన అపామార్గ బీజములను ఇవ్వవలెను.

భగవాన్! కాలము, మాత్ర, అవస్థ, రోగబలము, అనభిజ్ఞ వైద్యుని ద్వార అతిచిన్న బాలునికి వమనాదుల ప్రయోగము చేయుటచే బాలుడు మరియు వైద్యుడిద్వారా ధర్మనాశనము కలుగుచున్నది.

**వాత్స్యుడు** - ధాత్రి గురుత్వ, లఘుత్వ కారణము వలన చాల రోగములు కలుగుచున్నవి, కావున అనేకాచార్యులు ధాత్రి, స్వస్థురాలైనచో శిశువు కూడా స్వస్థుడగును. అని చెప్పెదరు. భగవాన్ కశ్యపుడు ఇట్లు చెప్పెను. ఇది సరికాదు అందరి అభిప్రాయాలు వేరు వేరు రూపములలో సిద్ధాంతముగా ఏర్పడదు అని.

**తత్ర శ్లోకాః –**

**శిశోర్వ్యాధౌ సముత్పన్నే ధాత్రీణామేవ శోధనమ్ ।**
**అలం బాలసుఖాయేతి కో లోకే నావబుధ్యతే ॥**

**యస్తు కాయగతస్తస్య దోషాణాం పూర్వసంచయః ।**
**అనుద్ధృతే కథం తస్మిన్ . . . . . . . . . . . . .**
**. . . . . . . . (వ్యాధిస్తస్య) ప్రశమ్యతి ॥**
**అనాగతవిధాతస్తు న వర్ధయతి వా౨౨శయమ్ ॥ 6 ॥**

బాలుడికి రోగము కలిగినపుడు ధాత్రికి శోధనము చేసినచో బాలుడు స్వస్థుడగునను వాస్తవము ఎవరికి తెలియదు? కాని బాలుని శరీరములో దోషములు పూర్వ సంచయము అయినపుడు వాటిని దూరము చేయక రోగమెట్లు శాంతించును? దాని వలన బాలుని భవిష్యత్తు నాశనమగును. వాడి ఆశయములు వృద్ధి పొందవు.

**ఉభయోస్తు యదా సమ్యక్ శోధనం కురుతే భిషక్ ॥**
**తదాఽఽరోగ్యం భవత్యాశు శిశోర్లేఖా యథాఽశ్మని ॥ 7 ॥**

ధాత్రి మరియు బాలునికి ఇద్దరికి శోధనము చేసినచో శిశువు శీఘ్రముగా ఆరోగ్యం పొందును. ఇది శిల్పలిఖిత సమాన సత్యం.

**దోషాణామాశయో ధాత్రీ భూధరాః సరితా(మివ) ॥**
**. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .।**
**. . . . . . . . . . . . . రోభూతో దోషో బాలం ప్రబాధతే ॥**
**తయోః సంశోధనమృతే న శాన్తిరితి ధారణా ॥ 8 ॥**

ఏ విధముగా పర్వతము నదులకు ఆధారమో అదేవిధముగా ధాత్రి దోషములకు ఆశయమై ఉంది. ప్రకుపితములైన దోషములు ధాత్రి నుండి బాలునికి వ్యాపించి బాధించును. కావున వీరిద్దరికి సంశోధనం చేయనిచో బాలుర రోగము శాంతించదు.

**స్వయం ఛర్దయతే యస్తు పీతం పీతం పయః శిశుః ।**
**న తం కదాచిద్బాధన్తే వ్యాధయో దేవమానుషాః ॥ 9 ॥**

ఏ బాలుడు మాటి మాటికి దుగ్ధపానం చేయుచు స్వయముగానే వమనం చేయునో వాని దైవ మానుష వ్యాధులు ఎన్నటికి బాధించవు.

**స్తనమౌ . . . . . . . . . . . . . . . . . . . . . .।**
**. . . . . . . . . . . . . . . . . . . . రార్యతే ॥**
**ముఖపాకం చ బాలానాం కుర్యాద్ధాత్ర్యా జ్వరం తథా ।**
**తస్మాద్బలాదివామూచ్యా దద్యాదేవౌషధం శిశోః ॥ 10 ॥**

స్తనము ద్వారా దోషములు బాలునిలో ప్రవేశించును. బాలురలో ముఖపాకం, ధాత్రికి జ్వరం మొదలగునవి కలిగించును. కావున బాలునికి బలపూర్వకముగా స్తన్యం ద్వారానే ఔషధమును ఇవ్వవలెను.

**అథ ఖలు విధివదుపస్నిగ్ధస్విన్నసుఖోషితజీర్ణాహార . . . . . . . . . . (ద) త్తిశ్యామాకమ్బిల్లకసీలికాసప్తలావచావిషాణికాదీనాం పూర్వోక్తానాం లాభతః కర్షిణాం భాగానర్ధపలినాం వా ప్రస్థద్విప్రస్థమాత్రీష్వప్సు చతుర్భాగావశేష . . . .**

**మూత్రసంయుక్తం నాతిద్రవోష్ణాశీతం పాయయేత్ కాలబలవయోగదావేక్షమ్ । బాలం తు పూర్వవదాఢకేన ప్రపాయయేన్నవనీతేన వా సార్ధమేతం లేహయేత్తుపశ్చిత్తం నిత్యం ద్విత్రివేగం చతు . . . . . . . . . . . వేకద్విత్రిప్రస్థమ్ । అత ఊర్ధ్వమతియోగమాచక్షతే । తత్రాపి వమనవదుపచారః సర్వ ఇతి ॥**

ఇపుడు విరేచన విధి వర్ణించబడును. వమనం చేయించిన 15 దినములకు విరేచనం చేయించవలెను. తర్వాత విధిపూర్వకముగా స్నేహనం స్వేదనం చేయబడిన వానికి, రాత్రి సుఖపూర్వకముగా నిద్రించినవాడికి, పూర్వభోజనం పచింపబడినవానికి దంతి, త్రివృత్, కంపిల్లకము, నీలిక, సప్తల, వచ, అజశృంగి యధాలభ్యంగా ఒక కర్షము లేదా అర్ధఫలము మాత్రము ఒకటి లేదా రెండు ప్రస్థముల నీటిలో చతుర్థావ శేషము పక్వం చేసి అందులో గోమూత్రము కలిపి అతి ద్రవముగా, అతి ఉష్ణముగా, అతి శీతలముగా ఉండ నట్టి అవస్థలో కాల, బల, రోగ అనుసారముగా త్రాగించవలెను. బాలురకు శంఖాకృతి పాత్రద్వార ఔషధమును కషాయం చేసి త్రాగించవలెను. లేదా వెన్నలో కలిపి మీగడతో పాటు నాకించవలెను. విరేచన సమ్యక్ యోగంలో 2,3 లేక 4 వేగములు కలుగవలెను. సమ్యక్ ప్రకారము అయిన తర్వాత ధూమ్రపానం తప్ప వమనంలో చెప్పిన విధానమంతయు బలవర్ణములు కలుగు వరకు పాటించవలెను.

**తత్ర శ్లోకాః –**

**పిత్తాన్తం వమనం కుర్యాత్ కఫాన్తం చ విరేచనమ్ ।**
**స్వయం చోపరతం శ్రేష్ఠమనాబాధం త . . . . . . ॥ 12 ॥**

పిత్తాంతము వరకు వమనము, కఫాంతము వరకు విరేచనము స్వయముగానే నిలిచిపోవుట ఉపద్రవ రహితముగా అగుట శ్రేష్ఠమని చెప్పబడెను.

**. . . . . . . . . . . . న తు వేగాన్ విధారయేత్ ॥ 13 ॥**

ప్రవృత్తములగు వమన విరేచన యోగములను నిరోధించకూడదు.

**హస్తస్వేదం చ శూలేషు బాలకానాం విధాపయేత్ ॥**
**షడ్వర్షప్రభృతీనాం తు పటస్వేదః ప్రశస్యతే ॥ 14 ॥**

పిల్లలకు శోధన కాలములో శూల కలిగినచో హస్తస్వేదనం చేయవలెను.

6 సంవత్సరములపైన వయస్సు కలిగిన పిల్లలకు పటస్వేదము చేయవలెను.

**అథ ఖల్వతిబృంహణాదతిరౌక్ష్యాదతికార్శ్యాదతిమాంసమేదో . . . . (ఽ)త్యల్పౌషధత్వాదౌషధస్యాతిఘనత్వాదతిద్రవత్వాదత్యుష్ణత్వాదతిశీతత్వాదతి-మధురత్వాదతిలవణత్వాదతికషాయత్వాదత్యమ్లత్వాదక్షారత్వాదతిబీభత్స-రూపరసగన్ధ(త్వాత్) . . . . . . . . . . .న్నస్య పీతౌషధస్య వా ప్రచలాయతః ప్రస్వపతోఽన్యమనసః శీతవాతశీతగృహశీతోదకశీతామ్బరోపసేవనాదు-పానత్పాదుకాగ్నివర్జనాద్వేగవిధారణాద్ వేగప్రేరణాత్. . . . . . . (వమనవిరేచ) నౌషధీనాం దుర్యోగాతియోగావుత్పద్యేతే; తయోర్లక్షణాని భవన్తి - ఆధ్మానప్రతిశ్యాయవిబన్ధహృదయోపగ్రహశూలపరికర్తికాచ్ఛర్దిశిరోగ్రహ-ప్రవాహికాహిక్కాశ్వాసకాసతాలుశోషకణ్ఠ . . . . . . . . . . (ముఖవై) రస్యనిష్ఠీవికోరోఘాతజ్వరవిషాదస్రోతోమలప్రాదుర్భావా దుర్యోగలక్షణోపద్రవాః । శ్రమదౌర్బల్యవిషాదమోహస్మృతిశ్రోత్రభ్రంశవాక్తం-మత్వవిప్రలాపజీవాదానపక్వాశయశూలాప్లవన . . . . . . . ముఖహృదయశోషమన్యాపార్శ్వక్షేపహృదయకమ్పకేశముఖాఙ్గరూక్షతాకటి-బస్తివఙ్క్షణశూలమేఢ్రదాహగుదశూలపాకభ్రంశాతీసారోరుకమ్పజానుఘాతసజ్ఞా . . . . . చ మహోగదా అతియోగాదుత్పద్యన్తే ॥ 15 ॥**

వమన విరేచన అయోగ అతియోగ కారణములు అతి బృంహణము, అతిరూక్షము, అతికృశత్వము మాంస, మేధస్సు ఆధిక్యత, అత్యల్ప ఔషధము అతిగాఢత, అతి ద్రవము, అతి శీతత్వము, అతి ఉష్ణము అతిమధురము, అతికటు అతి లవణము, అతి కషాయము, అత్యమ్లము, అతిక్షారము అగుట వలన ఔషధి రూపరస గంధములు అతిబీభత్సము అగుటచే సేవించిన ఔషధము స్థాన చలనం అగుటచే దివాస్వప్నము శీతలవాయువు, శీతల గృహము శీతల జల వస్త్ర సేవనముచే అన్యమనస్కుడగుటచే పాదరక్షలు, అగ్ని త్యాగముచే ప్రవృత్త వేగములను ధారణ చేయుట, అప్రవృత్త వేగములను ఉదారము చేయుట మొదలగు వాటి వలన వమన విరేచనముల అయోగము, అతియోగము కలుగుచున్నది.

**అయోగ లక్షణములు :** ఆధ్మానము, ప్రతిశ్యాయము, విబంధము హృదయోప క్రమము, శూల, పరికర్తిక, ఛర్ది, శిరోగ్రహము, ప్రవాహిక, హిక్క, శ్వాస, కాస,

తాలుశోష, కంఠము, ముఖవైరస్యము, అతిష్ఠీవనము, ఉరోఘాతము, జ్వరము, విషాదము, స్రోతస్సులయందు మల ప్రాదుర్భావము.

**అతియోగ లక్షణములు :** శ్రమ, దౌర్బల్యము, విషాదము, మోహము, స్మృతి భ్రంశము, శ్రోత్రభ్రంశము, జీవాదానము, పక్వాశయ శూల, అప్లవనము, ముఖశోష, హృదయశోష, మన్యాశ్రయము, పార్శ్వావక్షేపం, హృత్కంపము, కేశముఖాంగముల రూక్షత, కటి వస్తి వంక్షణ శూల మేఢ్రదాహము, గుదశూల, గుదపాకము, గుదభ్రంశము, అతిసారము ఉరుకంపము, జానుఘాతము మొదలగు మహారోగములు అతియోగముచే గలుగును.

**వమనం చ విరేకాయ, విరేకో వమనాయ ।**
**యదా భవతి తం ప్రాహురతియోగవిపర్యయమ్ ॥ 16 ॥**

వమనం చేయించినపుడు విరేచనం అగుట, విరేచనం చేయించినపుడు వమనం అగుట అతియోగ లక్షణములుగా తెలిసికొనవలెను.

క్రూరకోష్ఠేఽనుపస్నిగ్ధోఽల్పేనౌషధేన మృదునా . . . . . (ప్రతి) శ్యాయానాహకఫప్రసేకాః । సశ్లేష్మణిజ్వరేఽతీసారే చౌషధం కుర్వతో విబన్ధ ఉత్పద్యతే మృద్వల్పౌషధేన వా । అతివిస్రంసనాద్గుదభ్రంశానిలప్రకోపసంజ్ఞానాశ . . . . . . . . . . . . . . (పరి) కర్తికాః । స్నేహస్వేదహీనస్యాజీర్ణే పిబతశ్చౌషధం ప్రవాహికాశూలచ్ఛర్దిహిక్కాధ్మానశ్వాసకాసారోచకహృల్లాసగ్రహాః । అతిస్నిగ్ధస్య శూలతన్ద్రీనిద్రాగుదస్రావశిరో . . . . . దాహోష్ణసంవేష్టాగ్నిసాదయుష్మాణః । వేగవిధారణాద్దోషత్రయప్రకోపశ్చాల్పజీవాదానోన్మాదభ్రమాః । స్నేహస్వేదోపపన్నం మృదుకోష్ఠమపి బహునౌషధేన య ఉపక్రమతే తస్యౌషధం జీవాదానాయ (సంపద్యతే) . . . . . గుణమవాప్నోత్యనిలం చాస్య ప్రకోపయతి; స ప్రకుపితః ప్రలాపోన్మాదహిక్కాశ్వాసకాసతాలుశోషతృష్ణాశూలబాధిర్యవాగ్గ్రహాబీజోపఘాత-తిమిరపుష్పోపఘాతాయ (సంపద్యతే) . . . . . . మతిలవణమతికషాయమతి-ప్రతాన్తకాలమనుదీరితమవశోషితమౌషధం వమనీయముపకల్పితమస్య విరేచనాయ సంపద్యతే । అజీర్ణే సశ్లేష్మణి వాఽతిద్రవమతిశీత . . . . . . . . యతో వా విరేచనం వమనాయ సంపద్యతే; తమౌషధవిపర్యయమాచక్షతేఽతియోగం చ ।

స్నేహనిరూహయోశ్చోర్ధ్వభావం చ దోషాణాం మన్ద్రప్రవృత్తిర్వ్యోగోఽ-ప్రవృత్తిరయోగః । తయో . . . . శోధ(న)మిష్యతే నిరూహో వా । త(ద)స్య పరికర్తికాధ్మానపరిస్రావాటోపశూలనిద్రాతివిషాద- రోగోపశమాయ భవతి । త్రిఫలాచిత్రకోరుపూగదన్తీశ్యామాసిద్ధంచైవం ఘృతం పాయయేత్ ప్రయోగేణ; (అథవా జీవనీయౌషధసిద్ధం సర్పిస్తైలం పయో వా బస్తినా దద్యాద్ విబన్ధాటోప-శూలపరిస్రావప్రవాహికామారుతోపశాన్తయే) . . . . . . త్రిఫలాకాశ్మర్యమృద్వీకా-గన్ధర్వ్యబ్మూలశ్శృతం వా పయోవిబన్ధపరిస్రావయోర్బస్తి ప్రశస్యతే । గన్ధర్వతైలం చాస్యానువాసనే ప్రశస్యతే సర్వానిలామయోపశమనం సిద్ధం వా గన్ధర్వకషాయేణ హిఙ్గుదారు . . . . . . . . . . . . . . . దారుబిల్వశలాటు-పథ్యాపూతికకల్కైనామ్లకాఞ్జికయోపసిద్ధేన పూర్వవదేవానువాసనం సర్వోపద్రవ-శమనమాహురేర్గన్ధర్వతైలమిత్యుచ్యతేఽనువాసనీయమితి ॥ 17 ॥

క్రూర కోష్ఠునికి స్నేహనము సరిగా చేయని వానికి అల్ప, మృదు ఔషధము కూడా ప్రతిశ్యాయము ఆనాహము కఫప్రసేకమును కలిగించును. శ్లేష్మ ప్రకోపము, జ్వరము, అతిసారములో అల్ప, మృదు ఔషధములు కూడా విబంధమును కలిగించును. అతి విరేచనము వలన గుదభ్రంశం, వాత ప్రకోపము, సంజ్ఞానాశము, పరికర్తికా రోగము కలుగును. స్నేహ, స్వేదములు చేయనివానికి అజీర్ణము ఉన్నపుడు ఔషధ సేవన చేసినచో ప్రవాహిక, శూల, ఛర్ది, హిక్క, ఆధ్మానము శ్వాస, కాస, అరుచి, హృల్లాసము, హృద్గ్రహము కలుగును. అతిస్నేహముచే శూల, తంద్ర, నిద్ర, గుదస్రావము, భ్రమ దాహ, ఓష్ఠసంవేష్టనము, అగ్ని మాంద్యము, యక్ష్మ రోగము కలుగును. వేగావరోధము వలన త్రిదోషప్రకోపము, జీవరక్తము వెడలుట, ఉన్మాదము, భ్రమ కలుగును. స్నేహస్వేదములు చేసినప్పటికి మృదుకోష్టము కలవానికి అధిక ఔషధ సేవనంచే జీవరక్తం వెడలుట వాతప్రకోపము తద్వారా ప్రలాపము, ఉన్మాదము, హిక్క, శ్వాస, కాస, తాలుశోష, తృష్ణ, శూల, బధిరత, వాగ్గ్రహము బీజోపఘాతము, తిమిరము, పుష్పోపఘాతము మొదలగు రోగములు ఉత్పన్నం అగును. అతి లవణ అతికషాయి ద్రవ్యములను వమనము కొరకై అధికంగా ఉపయోగించిన అనుదీరిత అవిశిష్ట ఔషధము విరేచనం కలిగించును. విరేచనం కొరకు అజీర్ణం

కఫప్రకోపము ఉన్నపుడు ఔషధమును ఇచ్చిన, అతిద్రవము శీతల ద్రవ్యముచే వమనం చేయించిన ఔషధం యొక్క అతియోగము అనబడును. అనువాసన వస్తి నిరూహ వస్తి ఊర్ధ్వ భాగము చెందుట వలన మందప్రవృత్తి కలుగును. ఇది ఔషధం యొక్క అయోగము అనబడును. ఈ రెండింటి లోపల శోధనం చేయించవలెను. లేదా నిరూహ వస్తి చేయించవలెను. తద్వారా పరికర్తిక, ఆధ్మానము, పరిస్రావము, ఆటోపము, శూల, నిద్ర, అతివిషాదము మొదలగు రోగములు శాంతించును. మరియు త్రిఫల, చిత్రకము, ఏరండము, త్రివృత్‌చే సిద్ధం చేయబడిన ఘృత ప్రయోగము చేయవలెను. త్రిఫల, మునగ, గంభీర, గంధపాషాణం మొదలగు వాటి త్వచ మూలములతో క్షీరపాకము విబంధము పరిస్రావములలో వస్తిరూపంలో ఇవ్వవలెను. సమస్త వ్యాధుల శాంతి కొరకు అనువాసన వస్తికొరకు ఏరండ కషాయముతో సిద్ధం చేసిన ఏరండ క్షీరమును ప్రయోగించవలెను. హింగు, దారుహరిద్ర, దేవదారు, బిల్వ, హరీతకి, లతాకరంజ, వీటికల్కంను కాంజికముతో తైలపాకం చేసి అనువాసన వస్తిని ఇచ్చిన పై చెప్పిన ఉపద్రవములన్నియు శాంతించును. ఇది గంధర్వ తైలం అనబడును.

శ్లో :-

**. . .మానస్య తథాఽతిమాత్రం శీతామ్బునా లేహనమేవ పథ్యమ్ ॥**
**తథోభయో: శీతకషాయపాన . . . . . . . . . . . . .**
**ఘృతేన చైన సశిరస్కమాశు దిగ్ధం సుశీతేన జలేన సిఞ్చేత్ ॥**
**పాదో చ ధావ్యా శిశిరో(దకేన) . . . . . . . .**
**. . . . . . . . . . . . . . . . . . . . . .స్త: ॥ 18 ॥**

రెండింటిలో అనగా వేగముల అతి యోగము, అయోగములు అతి శీతల జలముతో పై చెప్పిన ఔషధ ద్రవ్యములను లేహనము చేయించవలెను. శీతల కషాయ పానం చేయించవలెను. శిరోసహిత శరీరంను ఘృతముతో మర్దనం చేసి శీతల జల పరిసేచనము పాదప్రక్షాళనము చేయవలెను.

**సకట్ఫలం పద్మయవాసమోచం సకేశరో శీరసమఙ్గయుక్తమ్ ॥**

**ఏతైః సుపిష్టైః శిశిరామ్బుయుక్తైః కల్కైస్తథా శీతపయోద్రుమాణామ్ ।**
**ప్రలిప్యమానం సశిరస్కపాదం సం . . . . . . . . . ॥**
**. . . . . . . . . . .శ్చ శయ్యాశనపానభోజ్యైః ।**
**సంస్థాపయేదత్యయమాశు విద్వాన్ గృహ యథా ప్రజ్వలితైకదేశమ్ ॥ 19 ॥**

కల్వలము, పద్మము, యవాస, మోచరసము, నాగకేసంములు, గసాలు, మొదలగు వాటిని శీతల జలంతో మర్దించి శీతల క్షీరవృక్షముల కల్కంతో రోగికి ఆపాదమస్తకము లేపనము చేయవలెను. శీతల శయ్య శీతల ఆసనము శీతల పాన భోజనముల ద్వారా దగ్ధమగుచున్న గృహమును రక్షించునట్లుగా వైద్యుడు రోగిని రక్షించవలెను.

**ద్రవ్యైస్తు తైరేవ యథోపవర్త్యా శృతే జలే ఛాగపయోఽర్ధమిశ్రే ।**
**సంస్కృత్య శాల్యుత్తమలాజపేయాం . . . . . . . . . ॥**
**. . . . . . . . . . . . . . . .ద్రుతేచ్ఛర్దిరుదీర్యతే హి ।**
**అల్పాల్పకం చైవ విలమ్బితం చ శీతం కషాయం తు పిబేద్వరిష్ఠమ్ ॥ 20 ॥**

వమన అయోగములో పై చెప్పిన ద్రవ్యములను జలంలో పక్వం చేసి అందులో సగభాగము మేకపాలను పోసి శాలి, లాజ, పేయసిద్ధం చేసి ఇచ్చిన శీఘ్రముగా వమన ప్రవృత్తి కలుగును. వమన వేగము కొంచెం కొంచెం మెల్ల మెల్లగా ఉన్నచో శీతల కషాయమును సేవించవలెను.

**ఫలామ్లవల్కాశ్చ రసాఞ్జనం చ లోధ్రం చ తత్తణ్డులవారియుక్తమ్ ।**
**పిబేద్విరేకే వమనేన వృద్ధే తేనాశుశాన్తిం లభతే (హి బాలః) ॥ 21 ॥**

వమన అతి యోగములో విరేచనము కలిగిన అమ్లఫలముల త్వక్‌ను రసాంజనము, లోధ్రను, బియ్యపు నీటిలో మర్దించి త్రాగించవలెను. దీనివలన శీఘ్రముగా బాలుడు శాంతించును.

**. . . . . . . . . . . . . . . . . . . .నామ్ ।**
**తత్ స్థాపనం శ్రేష్ఠముదాహరన్తి కపిత్థసిద్ధశ్చ రసశ్చ మధ్వా ॥ 22 ॥**

మొదలగు ఔషధములు ప్రవృత్తమగు వమనంను నిరోధించుటకు శ్రేష్ఠముగా చెప్పబడినవి. కపిత్థ రసము తేనెలో సేవించిన వమన స్థాపనం కలుగును.

జమ్బ్వామ్రవేతసపయో(ద్రుమా)గ్రైస్త్రోయం విపక్వమథ దుగ్ధమిశ్రమ్ ।
భూయః శృతం ప్రవరమాహురేతత్ పానే తథా బస్తి ( విధౌ ప్రయుక్తమ్) ॥ 23 ॥

నేరేడు, మామిడి, జలవేతసము, క్షీరవృక్షముల యొక్క అగ్రభాగము వీటిని నీటితో పక్వం చేసి, క్షీరముతో పక్వం చేసి, సేవించిన వస్తివలన కలుగు వమనాతి యోగములో శ్రేష్ఠమైనది.

. . . . . . . . . . . . . . . . .ఘ్నమోచౌ ।
ధాతక్యథైతైరుదకం పయో వా శృతం యవాగూశ్చ హితాஉతియోగే ?
మాంసాని ముఖ్యాని చ జాఙ్గలాని సంస్కృత్య యూషాస్రసకాపయశ్చ
సాజ్యే విదధ్యాదతియోగశాన్త్యై . . . . . . . . . ॥ 24 ॥

వమనాతి యోగమును గౌరసర్షపము, మోచరసం, ధాతకి, మొదలగు ద్రవ్యములతో జలపాకము, క్షీరపాకము లేక యవాగును సిద్ధం చేసి ఇవ్వవలెను. జాంగల పశు, పక్షిమాంసము, యూషము క్షీరపాకము చేసి ఘృతముతో ఇచ్చిన అతియోగము శాంతించును.

. . . . . . . . . . . . . . . . . . .సీ విరేకో గుదశూలపాకా ।
ఉపద్రవాశ్చాపి న కీర్తితా యే సర్వే శమం యాన్తి భవత్యరోగః ॥ 25 ॥

పై చెప్పిన ఉపచారముల వలన విరేచనం గుదశూల గుదపాకము మొదలగునవి ఇంకా చెప్పబడని ఉపద్రవములన్నియు శాంతించును.

స్వభ్యక్తగాత్రస్య తు వాతశూలే స్వేదం యథాయోగ్యముశన్తి వైద్యాః ।
పేయాం పిబేద్దీపన . . . . . . . . . . . . . . . . . . . ॥ 26 ॥

వాతజ శూలలు శరీరము అభ్యక్తము చేసి స్వేదనము చేయించి అగ్ని దీపనం అగు పేయము సేవించవలెను.

(ఇ)తి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 27 ॥
అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

( ఇతి సిద్ధిస్థానే) వమన విరేచనీయసిద్ధి ( ర్నామ తృతీయోஉధ్యాయః)

# నస్తఃకర్మీయాసిద్ధిర్నామ చతుర్థోఽధ్యాయః

అథాతో నస్తఃకర్మీయాం సిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు నస్తకర్మీయ అధ్యాయమును వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

శోధనం పూరణం చైవ ద్వివిధం నస్యముచ్యతే ॥ 3 ॥

నస్యము రెండు ప్రకారములుగా ఉండును. 1. శోధనము 2. పూరణము.

కఫానిలాధికత్వే ష. . . . . . . . . కప్రశ్రీకాపిప్పలీక్ష్వాకుషవప్రవరకశిగ్ర-బీజశిరీషబీజాపామార్గబీజనక్తమాలబీజలసునబీజమయూరకస్విన్నవసౌవర్చలవ-రాజ్ఞత్వగ్జ్యోతిష్మతీవిశ్వభేషజాద్యన్యతమం ద్వే త్రీణి . . . . (ధా)తాయాం దృషది బీజపూరకస్వరసమూర్ఛితమాత్రకస్వరమూర్ఛితం వా తయోర్వాఽన్యతమం క్షౌద్రమృద్వీకాసంయుతమాదూకే సమూహ్యైషదుష్ణం కృత్వాఽఽతురాయ ప్రాక్శిరసే శయానాయోన్న (తనాసాగ్రాయ) . . . . . . . గలధమనీముఖలలాట-నాసికాశిరఃశ్మశ్రుముఖమన్యాదేశాన్సర్వతః స్వేదయిత్వా భిషగ్భిషగనుమలో వా వామేనాఙ్గుష్ఠేనావనమ్య నాసికాగ్రం శిరస్తో భవేద్ దక్షిణో . . . . త్వన్యత్రాల్పశోఽల్పశో దత్త్వా శ్లేష్మాణమాకర్షయేదభీక్ష్ణం వ హృదయాదీనఙ్గావయవాన్ స్వేదయేత్ పరిమృద్గీయాదను స్వల్పకఫప్రసేచనాత్। త్రిచతుష్పఞ్చ కృత్వేతి వా. . . . . .తః శుష్కచూర్ణాని ప్రథమనాని జిఘ్రతో వస్త్రపుటికాబద్ధాని భవన్తి। క్షౌద్రయుతాని త్వపీడః స్యాత్। ముఖనాసికయోరలం కఫం విఘాతయతీతి పరిషత్ ॥ 4 ॥

కఫవాతాధిక్యతలో పృష్ణిపర్ణి, పిప్పలీ, ఇక్ష్వాకు, క్షవక, ప్రవరక, శిగ్రు బీజము, శిరీష బీజము, అపామార్గ బీజములు నక్తమాల లశునబీజము, సైంధవము, సౌవర్చలము, అమ్ల వేతసము, దాల్చిన, జ్యోతిష్మతి, విశ్వభేషజము, మొదలగు వాటిలో రెండు లేక మూడు ఔషధములను నీటితో కడిగి సానపై అరగదీసి బీజపూరక రసము లేదా ఆర్ద్రక స్వరసముతో మూర్చితము చేసి మధు లేక శిగ్రు కలిపి శంఖాకృతి పాత్రలో ఉంచి కొంచెం వేడి చేయవలెను.

అపుడు రోగిని ఉత్తర దిశవైపు శిరస్సును ఉంచి నాసికను పైకి ఉంచి పడుకోబెట్టవలెను. రోగి కంఠ ధమనుల ముఖము లలాటము, నాసిక, శిరస్సు, శ్మశ్రు, ముఖము, మన్యాప్రదేశము ఆవశ్యకతానుసారముగా స్వేదనము చేసి వైద్యుడు లేకవైద్యునిచే అనుమతి పొందిన వేరెవరయినా ఎడమచేతి బొటన వేలితో నాసికాగ్రమును శిరస్సు వైపు కొంచెముగా వంచి కుడి చేతితో పిచికారి ద్వారా కొంచెం కొంచెం స్నేహము నాసికలో వేయవలెను. శ్లేష్మమును నిరంతరం బయలు వెడలించవలెను. తర్వాత శేషశ్లేష్మ సేచనము కొరకు హృదయాది అంగములను స్వేదనము చేయుచు మెల్ల మెల్లగా మర్దనము చేయవలెను. ఈ విధముగా 3,4,5 సార్లు - చేయవలెను. తర్వాత ఔషధ శుష్క చూర్ణమును వస్త్రములో మూట కట్టి ప్రదమన నస్యం చేయవలెను. దీని వలన ముఖము మరియు నాశికాశ్రితమైన కఫము నశించునని పండితులు చెప్పెదరు.

తేరైవ కటుతైలమజ్జామూత్రసిద్ధ . . . . . . . . . . . బాలాయ ధాత్ర్యఙ్కగతాయ బలాదుపగృహ్య దేయం; వ్యాధిర్హ్యపేక్ష్యమాణో విషవత్ పరిణమతి, తస్మాన్నాతిద్రుతం నాతివిలమ్బితం నాతిఘనం నాతితనుం నాత్యుష్ణం నాతిశీతం . . . . . . .ద్వా పిపాసతః పీతవతో వా నాపక్వే ప్రతిశ్యాయే నాజీర్ణే న వాతశిరోరోగజ్వరయోర్న శ్రమే న శిరఃస్నాతుకామస్య న సద్యఃశిరఃస్నాతస్య న రజస్వలాయాః . . . . . కర్మ విదధ్యాదన్యత్రాత్యయాత్ । తస్యాతిద్రుతం దత్తమౌషధం ప్రాణానుపరుణద్ధి, ఖాని చాస్యోపతప్యన్తే, శ్వాసకాసహిక్కా-లాలాస్రావవాగ్గ్రహాయాసాశ్చోత్పద్యన్తే। . . . . . .వాఽత్యుష్ణం దాహం వ్రణాన్ దివాకరావర్తం చోత్పాదయతి । అతిశీతం విష్టమ్భయతి । అతిబహు సకృదాశు ప్రత్యాగచ్ఛతి । అల్పం శశ్వదావేజయతి । అతిబహుశో వాతప్రకో. . . .

**(అ)తితీక్ష్ణమజస్రం స్మృతిభ్రంశోన్మాదవాతాదీన్ ప్రకోపయతి। ఏతేనైవోపచారో వ్యాఖ్యాతః ॥ 5 ॥**

పై చెప్పిన ఔషధములనే కటు తైలము, మజ్జ, గోమూత్రాదులచే సిద్ధము చేసి బాలుని ధాత్రి ఒడిలో పడుకోబెట్టి నస్యం చేయవలెను. వ్యాధిని ఉపేక్షించుటచే విషముగా పరిణామము నొందును. కావున బాలునికి అతి శీఘ్రముగా, అతి మెల్లగా, అతి ఘనము, అతి పలుచన, అత్యుష్ణము, అతిశీతలం కాని నస్యం చేయవలెను. ఈ నస్య కర్మను అత్యవసర పరిస్థితిలో తప్ప సాధారణముగా తృష్ణ, జలపానాదులను అపక్వ ప్రతిశ్యాయము, అజీర్ణము, వాత రోగము, శిరోరోగము, జ్వరము, శ్రమ, శిరస్నాన ఇచ్ఛకలవారికి, శిరస్నానము చేసినవారికి, రజస్వలకు చేయించకూడదు. రోగికి అతి శీఘ్రముగా ఇవ్వబడిన ఔషధముచే ప్రాణావరోధం శ్రోతోపీడ కలిగించును. వాడికి శ్వాస, కాస, హిక్క, లాలాస్రావము వాగ్రహము ఆయాసము, మొదలగునవి ఉత్పన్నం అగును. అత్యుష్ణ నస్యముచే దాహము, వ్రణము, సూర్యావర్తము కలుగును. అతిశీతముచే విష్టంభము కలుగును. ఒకసారి ఎక్కువ మాత్రలో ఇవ్వబడిన నస్యము శీఘ్రముగా బయల్వెడలును. అల్పమాత్రలో ఇచ్చిన నస్యము నిరంతరము ఉత్క్లేశించును. ఎక్కువసార్లు చేసిన నస్యము వాతప్రకోపము కలిగించును. అతి తీక్ష్ణ నస్యముచే నిరంతరము స్మృతి భ్రంశం, ఉన్మాదము వాతప్రకోపము కలుగును. వీటి ద్వారానే ఉపచారము చెప్పబడినవి.

**అథ పీతవతో నస్యకర్మణా నాసాస్రావశిరోరోగగౌరవకఫప్రసేకా . . . . పక్వే ప్రతిశ్యాయే ఘ్రాణోపఘాతపూతినాసపోర్మర(మిమ్మిన?) నాసార్శాంసి। అజీర్ణప్రతిశ్యాయే పార్శ్వోపరోధకణ్ఠోర్ధ్వంసకాసశ్వాసచ్ఛర్దిజ్వరారోచకారతయః। శిరఃస్నాతస్య . . . . . (ఉర్ధా)వభేదకజ్వరాగ్నినాశాః। వాతజ్వరాదిషు తానేవ రోగాన్ సంతనోతి। రజస్వలాయా ఋతుర్వ్యాపద్యతే। శుద్ధస్నాతాయా యోనిరుపశుష్యతి। గర్భిణ్యా హీనాఙ్గస్య . . . . .పఘాతారోచకా। బుభుక్షితస్య క్లమహారుచీ। తృషితస్య కాసశ్వాసకఫచ్ఛర్దయః। అథ ఖల్వేషాం యథార్థమౌషధముపదేక్ష్యామః - రూక్షం స్నిగ్ధం వోభయం హి నస్తఃకర్మ . . . . (తే)షాం స్వం స్వం చికిత్సితమవిరుద్ధమ్। అయం చాత్ర విశేషః- మృద్వీకాదాడిమ జమ్బ్వామ్రముస్తశృతం కషాయం శీతం స్రుతం పూతం సక్షౌద్రశర్కరం**

**పాయయేచ్చర్ద్యామ్ । పూర్వవచ్చ. . . . . . . ప్రశస్యతే రక్తశాలిముద్గమణ్డ- సైన్ధవోష్ణభోజనం చ స్వేదలఙ్ఘనకవలగ్రహావపీడష్ఠీవనాని చ ధూపనధూమపానే చ ప్రతిశ్యాయే లఙ్ఘనమితి పరిషత్ ॥ జీర్ణే . . . . . . ॥ 6 ॥**

జలపానము తర్వాత నస్యం చేసిన శిరోరోగము, నాసాస్రావము శరీర గురుత్వము, కఫప్రసేకము కలుగును. పక్వ ప్రతి శ్యాయములో నస్య కర్మ చేసిన ఘ్రాణనాశము, నాసికనుండి దుర్గంధము వచ్చుట సార్మిరము, మిస్మిన, నాసార్శస్సు కలుగును. నవీన ప్రతిశ్యాయములో నస్యకర్మ చేసిన పార్శ్వోపరోధము, కంఠోధ్వంసము, కాస, శ్వాస, ఛర్ది, జ్వరము, అరుచి, అరతి కలుగును. శిరస్నానము చేసిన వారికి నస్య, కర్మ చేసినచో అర్ధావభేదకము, జ్వరము అగ్నిమాంద్యము కలుగును. వాతజ్వరము నందు నస్య కర్మ చేసినచో రోగవృద్ధి కలుగును. రజస్వలకు నస్య కర్మ చేసిన ఆర్తవ వ్యాధులు కలుగును. శుద్ధస్నానము తర్వాత నస్య కర్మ చేసిన యోని శోషణము అగును. గర్భిణికి నస్య ప్రయోగము చేసిన బాలుడు అంగహీనుడుగా పుట్టును. అరుచికలుగును. ఆకలి కలిగినపుడు నస్యము చేసినచో అరుచి క్లమ కలుగును. తృష్ణగా ఉన్నపుడు నస్య కర్మ చేసినచో కాస, శ్వాస, కఫవమనం కలుగును. ఇపుడు మనము వీటి చికిత్సను ఉపదేశము చెసెదము. నస్యకర్మను రూక్షము, స్నిగ్ధము, మిశ్రమముగా చేయుట వాటి వాటి అవిరుద్ధ చికిత్సలు చేయవలెను. ఈ క్రింది వాటిలో విశిష్టముగా ఉండును. వమనం నందు శిగ్రు దాడిమ బీజము నేరేడు, ఆమ్ర బీజములు, ముస్త నీటి కషాయములో శీతలం చేసి వడబోసి మధు శర్కర కలిపి త్రాగించవలెను. ప్రతిశ్యాయంలో రక్తశాలి, ముద్గమండము సైంధవ యుక్తముగా ఉష్ణభోజనం స్వేదనము, లంఘనము, కవలధారణము, అవపీడనము, ష్ఠీవనము, ధూపనము, ధూమ్రపానము చేయించవలెనని పండితుల అభిప్రాయము.

**కఫప్రసేకే త్రిఫలాచూర్ణం ససైన్ధవం సక్షౌద్రం వా లిహ్యాత్ । చక్షుషోరుక్తం సైన్ధవమరీచరసాఞ్జనమనఃశిలా వా౽జాక్షీరపిష్టా వర్త్యః కణ్డూతిమిరోపదేహా- దూషికాశమన్యో భవన్తి । రుక్క్రియా వా స . . . . . . శిరోవిరేచనధూమపానావపీడన- మనవిరేచననిరూహపథ్యభోజనాని శస్యన్తే । దేవదారుతాలీసమాంసీముస్తశిగ్రగన్ధర్వ- వాసకపునర్నవాకల్కైః సక్షౌద్రైస్తైలం పక్వమభీక్ష్ణముపచార్యమాణస్య యో౽తినస్యా . . . .ర్య తృష్ణాలోః శీతతో వేపమానస్య తీక్ష్ణం శిరోవిరేచనమనిలశఙ్క-**

**హనుస్తమ్భదివాకరావర్తాతిమోహానుపజనయతి జ్వరం వా సోపద్రవం; తేషు కుమారతైలం యష్టీమధుకతైలం పునర్నవాతైలం ఘృతం వా తద్వత్సంస్కృతం వా. . . . తక్రం ప్రశస్యతే, జాఙ్గలశ్చ సంస్కృతో రసః। నిద్రానాశే మత్స్యమాంస-దధియవగోధూమశాలిషష్టికాన్నగుడసంస్కృతాని స్నేహ లవణమేషణోపదంశ-యుక్తాన్యానయన్తి నిద్రామ్। రజస్వలాయాః స్నాతాయా గర్భిణ్యాశ్చ పుష్పాధ్యాయయూ(షాధ్యాయ). . . .యేభ్యోఽధ్యాయేభ్యో భేషజం విదధ్యాత్। క్షీరం వా జీవనీయోపసిద్ధమితి పరిషత్ ॥ 7 ॥**

కఫప్రసేకములో త్రిఫలా చూర్ణమునందు లవణము లేదా మధు కలిపి ఇవ్వవలెను. నేత్ర రోగములలో సైంధవలవణము మరిచము రసాంజనము మణిశిల మేకపాలతో చేసిన వర్తిని నేత్రకండు, తిమిరము, ఉపదేహాదులను శాంతింప చేయునని చెప్పబడినది. లేదా వీటి రసక్రియనే ఉపయోగించ వచ్చును. తర్వాత శిరోవిరేచనము, ధూమ్రపానము, అవపీడనము, వమనము విరేచనము నిరూహవస్తి పథ్యభోజనము ప్రశస్తమైనది. నస్యాధిక ఉపద్రవములలో దేవదారు తాళిసపత్రి, జటామాంసి ముస్త, శిగ్రు, ఏరండ, వాసా, పునర్నవ తేనె తైలముతో పక్వము చేసి ఎల్లప్పుడు సేవించవలెను. తృష్ణ, శీతకంపిత రోగిలో తీక్ష్ణ విరేచనము చేయుటవలన శంఖ హనుస్తంభము, సూర్యావర్తము అతిమోహము, ఉపద్రవయుక్త జ్వరము కల్గును. ఇందులో కుమార తైలము, యష్టిమధు తైలము, పునర్నవతైలము లేదా వీటితో సిద్ధముచేయబడిన ఘృతము, మరియు.... సంస్కారయుక్త జాంగల మాంసరసము ప్రశస్తమైనది. నిద్రానాశములో సంస్కారయుక్త స్నేహలవణ త్రికటు, మరియు ఉపదంశయుక్త చేపల మాంసము పెరుగు, యవలు, గోధుమ, శాలి, షష్ఠిక అన్నము గుడముతో నిద్ర ఉత్పన్నమగును. రజస్వల, శుద్ధ స్నాత, గర్భిణీ స్త్రీ పుష్పాధ్యాయ, యూషాధ్యాయములలో చెప్పబడిన ఔషధముచే చికిత్సించవలెను. జీవనీయ ఔషధములచే సిద్ధ దుగ్ధమును సేవించవలెనని పండిత సమ్మతము.

**తత్ర శ్లోకాః -**

**కుమారతైలమేతేషాం వ్యాధీనాం శమనం పరమ్।**
**నస్యే పానే తథాఽభ్యఙ్గే పురాణం ఘృతమేవ చ**

**లఙ్ఘనం ధూమధూపౌ చ స్వేదోష్ణాపరిషేచనమ్ ।**
**ఉపనాహో౽వపీడశ్చ శ. . . . . . . . . . ॥ 8 ॥**

పై చెప్పిన వ్యాధులు కుమార తైలము లేక పురాణఘృతముతో నస్యము అభ్యంగము చేయించిన శాంతించును. లేదా లంఘనము ధూమ్రపానం ధూపనము, స్వేదనము, ఉష్ణ పరిషేచనము, ఉపనాహము, అవపీడనము చేయవలెను.

**యవాన్నం శాలయో ముద్గధాత్రీదాడిమసైన్ధవమ్ ।**
**హితం నస్యవిధౌ భోజ్యం తదా హ్యార్తస్య విభ్రమే ॥ 9 ॥**

నస్యకర్మ చేసినపుడు విభ్రమము కలిగినచో యవాన్నము, శాల్యన్నము ముద్గ, హరీతకి, దాడిమ, సైంధవలవణము సేవించవలెను.

**నస్యకర్మణి బాలానాం స్తనపానాం విశేషతః ।**
**కటుతైలం ప్రయుఞ్జీత ఘృతం వా సైన్ధవాన్వితమ్ ॥**

**బిన్దుం బిన్దుమథో ద్వౌ ద్వౌ త్రీంస్త్రీన్ వా రోగదర్శనాత్ ।**
**అఙ్గుల్యా నాసయోర్ద్వ్యాదపిదధ్యాత్ క్షణం తతః ॥**
**తేనాస్య పచ్యతే శ్లేష్మా శ్లేష్మణా న చ బాధ్యతే ॥ 10 ॥**

నస్యకర్మ చేసినపుడు క్షీరాదునకు కటు తైలము లేదా సైంధవ యుక్తఘృతం ప్రయోగించవలెను. రోగము ఉన్నంత వరకు వేళ్ళతో నాసారంధ్రము అందు రెండుమూడు స్నేహ బిందువులను వేసి కొద్ది కాలము నాసారంధ్రములు మూయవలెను. తద్వార శ్లేష్మము పక్వం నొంది కష్టము కలిగించదు.

**స్నానాదీన్ పరిహారాంశ్చ యథోక్తానుపచారయేత్ ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 11 ॥**

తర్వాత స్నానాది యథోక్త పరిహారములను ఆచరించవలెను. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

. నస్తఃకర్మీయ సిద్ధిర్నామ చతుర్థోధ్యాయము సమాప్తము.

# క్రియా సిద్ధిర్నామ పంచమోఽధ్యాయః

**అథాతః క్రియాసిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము క్రియాసిద్ధిని గురించి వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**క్రియాణాం సిద్ధిమన్విచ్ఛన్నిత్యం బ్రూయాద్భిషఙ్నరః ।**
**తైలపాత్రమివాత్మానం . . . . .రోగదర్శనాత్ ॥ 3 ॥**

వమన విరేచనాది క్రియాసిద్ధి కోరు వ్యక్తి రోగము ఉన్నంత వరకు తైల పాత్రతుల్యముగా భావించవలెను.

**అజీర్ణం మైథునం యానముచ్చైర్భాష్యం దివాశయమ్ ।**
**అతిచఙ్క్రమణాస్థానమసాత్మ్యాది చ వర్జయేత్ ॥ 4 ॥**

రోగి స్వాస్థ్యము నొందు వరకు అజీర్ణము, మైథునము, ప్రయాణము ఉచ్చస్వరములో మాట్లాడుట, దివాస్వప్నము, అతి చంక్రమణము, అధికముగా కూర్చొనుట, అసాత్మ్య భోజనము మొదలగునవి వర్జించవలెను.

**అజీర్ణే వర్ధతే వ్యాధిః పునః కార్శ్యం చ జాయతే ।**
**క్రియాయాం మైథునాచ్చాఙ్గ్యం పాణ్డుత్వం చ నిగచ్ఛతి ॥ 5 ॥**

పంచకర్మ సమయములో అజీర్ణం అయినచో వ్యాధి పునర్వృద్ధి పొందును.

శరీరం కృశించును. వమనాది కర్మలను చేయునపుడు మైథునము చేసినచో నపుంసకత పొందు కలుగును.

**యోఽతీవ నిత్యం రమతే యానాద్వాతశ్చ కుప్యతి ।**
**అగ్నిసాదో దివాస్వప్నాత్ కఫవృద్ధిర్జ్వరోఽరుచిః ॥ 6 ॥**

నిత్యము ప్రయాణము చేయువానికి వాయువు ప్రకోపించును, దివాస్వప్నము వలన అగ్ని మాంద్యము, కఫవృద్ధి, జ్వరము, అరుచి కలుగును.

**మన్యాస్తమ్భః శిరఃశూలం వాక్పార్శ్వహనుసంగ్రహః ।**
**కణ్ఠోద్ధ్వంసః శ్రమో గ్లానిర్జ్వరశ్చాత్యుచ్చభాషణాత్ ॥ 7 ॥**

అత్యుచ్చ భాషణము వలన మన్యాస్తంభము, శిరఃశూల, వాగ్రహము, పార్శ్వగ్రహము, హనుగ్రహము, కంఠోధ్వంసము, శ్రమ, గ్లాని, జ్వరము కలుగును.

**కటీవఙ్క్షణపాదోరుజానుబస్త్యనిలామయః ।**
**శర్కరాశ్మరిఖల్ల్యాద్యా అతిచఙ్క్రమణోద్భవాః ॥ 8 ॥**

అతి చంక్రమణము వలన కటి, వంక్షణ, పాద, ఊరు, జాను, వస్తి ప్రదేశములలో బాధ, వాతరోగములు, శర్కర, అశ్మరీ, ఖల్లీ వాతము మొదలగు రోగములు కలుగును.

**సుప్తతాఽధరకాయస్య తన్ద్రీజాడ్యాదివిభ్రమాః ।**
**వాతశోణితహృల్లాసప్రసే . . . . . . . . . . . . . ॥ 9 ॥**

అధికముగా కూర్చునుట వలన అధోభాగము సుప్తి నొందుట తంద్ర, జడత్వము, విభ్రమము, వాతరక్తము, హృల్లాసము కఫ ప్రసేకము ఇత్యాది వ్యాధులు కలుగును.

**వైవర్ణ్యమరుచిర్గ్లానిః కణ్డుపాణ్డుజ్వరభ్రమాః ।**
**కామలాకుష్ఠవైసర్పపామాద్యాశ్చాప్యసాత్మ్యజాః ॥ 10 ॥**

అసాత్మ్యము, అహితకర భోజనము వలన వైవర్ణ్యము, అరుచి, గ్లాని, కండూ, పాండు, జ్వరము భ్రమ, కామల, కుష్ఠ, విసర్ప, పామ, మొదలగు రోగములు కలుగును.

**తేషాం చికిత్సితం స్వం స్వమవిరుద్ధం విధాపయేత్।**
**కృశాన్ సంబృంహయేశ్చాపి కర్శయేత్ పరిబృంహితాన్ ॥ 11 ॥**

వీటికి పరస్పర అవిరుద్ధ చికిత్స చేయవలెను. అనగా కృశత్వములో బృంహణము, బృంహణము నందు - కర్శనము చేయవలెను.

**అతిదీర్ఘమతిస్థూలం జర్జరం స్ఫుటితం తను।**
**కుటి(లం) . . . . . . . . చ వర్జయేత్ ॥ 12 ॥**

వస్తి నేత్ర దోషములు - అతి దీర్ఘము, అతి స్థూలము, జర్జరము, స్ఫుటితం, పలుచగా నుండుట, కుటిలము మొదలగు దోషములతో కూడిన వస్తి నేత్రమును వర్జించవలెను.

**అతిహ్రస్వః ఖరః స్థూలస్తనుదీర్ఘచిరస్థితాః।**
**ఛిద్రీ మహానుపహతో వర్జితా బస్తయో నవ ॥ 13 ॥**

వస్తి దోషములు - అతిహ్రస్వము, ఖరము, స్థూలము, పలుచగా ఉండుట, దీర్ఘముగా ఉండుట, అధిక కాలము వరకు ఉండుట, ఛిద్రయుక్తమై ఉండుట, పెద్దదిగా ఉండుట ఉపహతమైన అను తొమ్మిది దోషములు కలిగిన వస్తిని వర్జించవలెను.

**అప్రాప్తమతినీతం చ విన్యస్తమతిపీడితమ్।**
**స్రుతం విలగ్నం శిథిలం రుద్ధవాతం చిరాచిరమ్ ॥ 14 ॥**

**ప్రజ్ఞాపరాధజా దోషాః ప్రణేతుర్బస్తికర్మణి।**
**. . . . . . . . . . . . . . . భగన్దరమ్ ॥ 15 ॥**

వస్తికర్మ యందు వస్తి చేయువాని ప్రజ్ఞాపరాధము వలన ఈ క్రింది దోషములు కలుగును. వస్తి పూర్తిగా చేరకుండుట, అధికముగా చేరుట, వస్తి తలక్రిందులగుట, అధికమైన బాధ కలుగుట, స్రావము లోపలనే ఉండిపోవుట, అధికమైన బాధ కలుగుట, స్రావము లోపలనే ఉండిపోవుట, శిథిలత, వస్తివలన వాయువు నిరోధించబడుట, చిరకాలము పట్టుట, శీఘ్రముగా బయలు వెడలుట వీటి ద్వారా భగందరాది రోగములు కలుగును.

**జీవకర్షభసిద్ధేన తం ఘృతేనానువాసయేత్।**
**నిరూహయేత్ స్రంసయేద్వా తతః సంపద్యతే సుఖీ ॥ 16 ॥**

చికిత్స - ఇందులో జీవకము, ఋషభకము మొదలగు ఔషధములచే సిద్ధమైన ఘృతమును అనువాసన వస్తి చేయించవలెను. తరువాత నిరూహవస్తి ఇచ్చి విరేచనము చేయించవలెను. దీనివలన రోగి స్వస్థుడగును.

**క్షీరం యవాన్నశాకాని జాఙ్గలాన్యామిషాణి చ।**
**భోజయేత్ స్నేహయుక్తాని గుదరోగోద్భవే శిశుమ్ ॥ 17 ॥**

బాలుడికి గుద సంబంధిత రోగములు కలిగినచో పాలు, యవాన్నము, శాకములు స్నేహయుక్త జాంగల మాంస భోజనము సేవింప చేయవలెను.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

క్రియా సిద్ధియాధ్యాయము సమాప్తము.

# వస్తి కర్మీయాసిద్ధిర్నామ షష్ఠో౽ధ్యాయః

(అథాతో వస్తికర్మీయాం సిద్ధి) వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు వస్తికర్మీయ సిద్ధిని వ్యాఖ్యానించెదమని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

. . . . .గుదే మలాభిభూతే గుదే సముపస్థితానిలే వోపస్థితపురీషే వా సంస్థితశ్లేష్మణి వా నేత్రే వా జిహ్మే శిథిలవత్యపీడితే న స్నేహః పక్వాశయమనుప్రాప్నోతి । తమయోగం విద్యాత్ ॥ 3 ॥

**వస్తి అయోగములు :** గుదమునందు మలము నిండి ఉన్నప్పుడు, వాయు పురీష శ్లేష్మములు ఉన్నప్పుడు, వస్తి నేత్రము వక్రముగా నున్నను, వస్తిపుటకము శిథిలమైనచో వస్తి క్రియనందు ప్రయుక్తమగు స్నేహము పక్వాశయములో ప్రవేశించదు.

యః . . . . వాతపిత్తకఫపురీషమూత్రాభిమతస్య . . . . . గచ్ఛన్నూర్ధ్వం వా ప్రపద్యతే, విరిక్తస్రుతవిశోషితతృషితబుభుక్షితశ్రాన్తచిన్తేర్ష్యాయాసశోకభయార్తస్య వా న ప్రత్యాగచ్ఛతి తమతియోగం విద్యాత్ ॥ 4 ॥

**వస్తి అతియోగము :** గుదమునందు వాత పిత్త కఫ మూత్రపురీషములు వ్యాప్తమై ఉండుటవలన పక్వాశయము కంటె కూడ పైకి వెళ్లను, స్నేహ విరేచనము చేయించినవానికి, స్రావముగు చున్నవానికి శోషణము చెందిన వానికి, తృష్ణ, క్షుధా, శ్రమ, చింత, భయ, ఈర్ష్య, పరిశ్రమ, శోకయుక్తమై ఉన్న వానికి తిరిగి స్నేహము బైటకు రాదు - ఇది అతియోగము.

తయోస్తృష్ణామూర్చాహృల్లాసజ్వరదాహహృద్రోగశ్వయథుశూలార్శః పాణ్డుకా (మ)లా.....తిస్తైమిత్యాద్యా రోగా ఉత్పద్యన్తే। తత్రాపి యథాదోషం స్నేహస్వేదవమనవిరేచనాస్థాపనఫలవతిహితమితాశనాదిభిః శమమాపద్యతే ॥ 5 ॥

అయోగము, అతియోగములు రెంటియందును తృష్ణ, మూర్ఛ, హృల్లాసము జ్వరము దాహము హృద్రోగము, శ్వయథు, శూల, అర్శస్సు, పాండు కామల స్తిమితతా మొదలగు రోగములు కల్గును.

ఇందులో దోషానుసారము స్నేహన స్వేదన వమన విరేచన ఆస్థాపన ఫలవర్తి హితాహారము నివ్వవలెను.

**తత్ర శ్లోకాః –**

**భృశముత్పీడితో బస్తిర్బాహుల్యాద్వాతమూర్ఛితః ।**
**.......................... ॥**

**....పిత్తకఫసంమిశ్రో ముఖే నిపతితేఽపి వా ।**
**విష్టమ్భయతి వా తీవ్రం ప్రాణానుపరుణద్ధి వా ॥ 6 ॥**

అధిక పీడనము వలన అధికమైన వస్తి కారణమున వాతము మూర్ఛితమై పిత్త కఫములతో కలిసి వస్తి ముఖమును అధో భాగమునకు వంచివేయును. తద్వారా తీవ్ర విష్టంభము కల్గి ప్రాణావరోధము కల్గి మృత్యువాత బడును.

**తృణ్మూర్చాస్వేదహృల్లాసదాహగౌరవవిభ్రమాః ।**
**ఊర్ధ్వమాగచ్ఛతస్తస్య రూపాణ్యేతాని లక్షయేత్ ॥ 7 ॥**

వస్తి తిరిగి బైటకు రాకున్నచో తృష్ణ మూర్ఛ, స్వేదము హృల్లాసము, దాహము, గురత్వము విభ్రమము కల్గును.

**ఏతాని రూపాణ్యవ(లభ్య) ......... ।**
**...... (విశ్రా)మ్య విశ్రామ్య పునః పునశ్చ ॥**

**నిపీడయేజ్జాతబలం బలేన శీతాభిరద్భిః పరిషేచయేచ్చ ।**
**విత్రాసయేద్భీషయేద్రోదయేచ్చ బ్రుయాన్మృతాన్ వా స్వజనేష్టబన్ధూన్ ॥**
**................................ ॥ 8 ॥**

రోగికి పై లక్షణములు కల్గినపుడు, విశ్రాంతి నిచ్చి బలపూర్వకముగా పీడనము చేయవలెను. శీతల జలముతో పరిషేచనము చేయవలెను. భయపెట్టుట, ఏడిపించుట, బెదరించుట చేయవలెను. మృత బద్ధ హత విహితావస్థలలో ఉన్న ప్రియ బంధు జనుల సమాచారము వినిపించి, శీతల జలయుక్త విసనకర్రతో విసరవలెను.

**కుష్ఠం సుపిష్టం కుముదేన సార్ధం గవ్యం చ పిత్తం ప్రపిబేజ్జలేన ।**
**గోమూత్రయుక్తామభయాం పిబేద్వాయుక్తం త్రివృత్ సైన్ధవసప్తలాద్యైః ॥ 9 ॥**

**వస్తి అయోగ చికిత్స :** కుముదము కుష్ఠము గోపిత్తము కల్కముచేసి జలముతో ఇవ్వవలెను. గోమూత్రహరీతకి, లేదా త్రివృత సైంధవలవణము, సప్తలా కలిపి ఇవ్వవలెను.

**విరేచనద్రవ్యకషాయసిద్ధం సతైలముష్ణం లవణీకృతం చ ।**
**నివృత్తదోషస్య సపఞ్చమూలమాస్థాపనేఽత్యన్తముశన్తి(వృద్ధాః) ॥**
**. . . . . . . . . . . . . . .మ్బుయుక్తేన రసేన చైనమ్ ।**
**సంభోజయేజ్జాఙ్గలకేన శాలీన్ స్నానాది సర్వం పరిహారయేచ్చ ॥ 10 ॥**

దోషములు నివృత్తి అయినవాడికి వృద్ధ వైద్య తైలము, లవణం కలిపి విరేచనద్రవ్యముల కషాయములతో సిద్ధమైన పంచమూల క్వాథము వేడిగా నున్నప్పుడు ఆస్థాపనము నివ్వవలెను. జలము జాంగల మాంసరసము శాల్యన్నము సేవించవలెను. స్నానాదులు వర్జించవలెను.

**తతోఽస్య సాత్మ్యాగ్నిబలాద్యవేక్ష్య సంబృంహయేద్బస్తిభిరేవ బాలమ్ ॥ 11 ॥**

తర్వాత బాలునికి సాత్మ్యము అగ్ని బలానుసారము వస్తి ద్వారా బృంహణము చేయవలెను.

**ఆనాహినం శూలరుజాపరీతం సుస్నిగ్ధగాత్రం ఫలవర్తియోగైః ॥**
**విస్రంసయేత్ పథ్యభుజం యథోక్తం . . . . . . . । 12 ॥**

ఆనాహ శూల రోగికి సంపూర్ణ శరీరము స్నేహనముగావించి ఫలవర్తుల ద్వారా మలమును స్రంసనము చేయవలెను. యథోక్త పథ్యము సేవించవలెను.

. . . . . . . . . . . . గైశ్చ సకిణ్వసిద్ధార్థకమాషచూర్ణైః ॥
సస్నైన్ధవైస్తైలగుడోపపన్నైర్యవోపమాః ఫలవర్తివిదద్ధ్యాత్ ॥ 13 ॥

**ఫల వర్తి నిర్మాణ విధి :** కిణ్వము, శ్వేతసర్షప, మాష, సైంధవ, గుడము కలిపి యవసమాన ఫలవర్తులను చేయవలెను.

ఆనాహినస్తాః ప్రణయేదపానే షట్ సప్త పఞ్చేతి వయోనురూపమ్ ।
తాభివిరిక్తే లభతే స శమే విరేచయేత్తదసిద్ధౌ తు తీక్ష్ణైః ॥ 14 ॥

ఆనాహరోగికి అవస్థానుసారము 6,7,5 గుదవర్తులను వేయవలెను. విరేచనము పిదప రోగి శాంతించును. విరేచనము కాకున్నచో తీక్ష్ణ ఔషధముల నివ్వవలెను.

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

వస్తి కర్మీయ సిద్ధి సమాప్తము.

# పఞ్చ కర్మీయ సిద్ధిర్నామ సప్తమోఽధ్యాయః

అథాతః పఞ్చకర్మీయాం సిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము పంచకర్మీయ సిద్ధిని వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

అథ ఖలు భగవన్ దేహినాం వ్యాధయః కే వమనసాధ్యాః ? కే న; కే విరేచనసాధ్యాః ? కే న; కేఽనువాసనసాధ్యాః ? కే న; కే నిరూహ (సాధ్యాః? కే న;). . . . . . (భ)గవాన్ కశ్యపః - కఫజ్వరారుచి-ముఖవైరస్యకఫప్రసేకకఫహృద్రోగవిసూచికాకాసశ్వాసగలగ్రహగలశుణ్డికా-గలగణ్డగణ్డమాలారోహిణికావిదారికాధోరక్తపిత్తహృల్లాసప్రమేహహలీ (మక). . . . . స్కన్దగ్రహాస్కన్దాపస్మారస్కన్దపిత్రనైగమేషక్షీరగౌరవక్షీరవృద్ధిక్షీరఘనత్వా-జీర్ణపరికర్తికాహృల్లాసశూలాటోపాతివిరిచ్యమానగరితవిషపీతాద్యా వమనసాధ్యా ఇతి ॥ 3 ॥

వృద్ధ జీవకుని ప్రశ్న భగవాన్! ప్రాణుల యొక్క ఏయేవ్యాధులు వమన సాధ్యము ? ఏ వ్యాధులు వమన అసాధ్యములు ?

ఏ వ్యాధులు విరేచన సాధ్యములు ? ఏ వ్యాధులు విరేచన అసాధ్యము? ఏ వ్యాధులు అనువాసన సాధ్యములు? ఏ వ్యాధులు అనువాసన సాధ్యములు కావు? ఏ వ్యాధులు నిరూహ సాధ్యములు ? ఏ వ్యాధులు నిరూహ అసాధ్యములు? ఏ వ్యాధులు శిరోవిరేచన సాధ్యములు ? ఏ వ్యాధులు శిరోవిరేచన అసాధ్యములు?

భగవాన్ కశ్యపుడు ఈ ప్రశ్నలు ఆలకించి ఈ విధంగా చెప్పెను. వమన సాధ్య వ్యాధులు :

**వమన సాధ్య వ్యాధులు :** కఫజ్వరం, అరుచి, ముఖవైరస్యం, కఫప్రసేకము, కఫ జహృద్రోగము, విశూచిక, కాస, శ్వాస, గలగ్రహము, గలశుండిక, గలగండ, గండమాల, రోహిణిక, విదారిక, అధోగత రక్తపిత్తము, హృల్లాసము, ప్రమేహము, హలీమకము, స్కందగ్రహ, స్కందాపస్మర, స్కందపిత, నైగమేష, క్షీరగౌరవము, క్షీర వృద్ధి, క్షీరఘనత్వము, అజీర్ణము, పరికర్తిక, శూల, ఆటోపము, అతి విరేచనము, గరవిషము, ఈ వ్యాధులు వమన సాధ్యములు.

**తత్ర శ్లోకాః -**

**కఫాధికాశ్చ యే రోగాః . . . . . . . . . . . . ।**

**. . . . . . . . . . . . . . . . . . . . . . . ॥ 4 ॥**

కఫప్రధాన రోగములలో వమనం శ్రేష్టముగా చెప్పబడినది.

**వృద్ధజీవక ! పుష్పిణ్యృతుమతీ గర్భిణీ కుటీగతాఽల్పక్షీరా లఘుక్షీరా నష్టక్షీరా ఫీరచ్ఛర్దనపుత్రా ప్రవృదిసీ సుభగా పణ్డితమానినీ జాఠరీ వాతజ్వరీ స్థూలో ఽక్షిరోగీతృష్ణాలుమూర్చావాన్నిరూఢో ఽనువాసితః క్షతః క్షీణఃసోప. . . . . . .గైన్నో ఽతిబాలో ఽతివృద్ధో గుల్మప్లీహోర్ధ్వరక్తలోమవ్యాపత్కర్ణరోగశిరః- కమ్పార్దితార్ధావభేదకసూర్యావర్తరేవతీపాణ్డురీకశకునీపూతనాముఖమణ్డికార్తాశ్చ న వామ్యాః, అగర్భా గర్భకామా వివర్ణక్షీరా స్రవత్క్షీరా మన్దాగ్నయో . . . .వైసర్పశోణితార్శోవిషమాగ్నికుష్ఠశ్వయథుశ్విత్రోర్ధ్వరక్తప్లీహగుల్మమధుమేహ- హలీమకకామలాపాణ్డురోగహృద్రోగకృమికోష్ఠాపస్మారోపస్తమ్భోదావర్తకఫోన్మాద- విద్రధిశ్లీపదయోని . . . .ద్యా ఇతి ॥ 5 ॥**

**వమన అనర్హులు :** ఓ వృద్ధ జీవకా! పుష్పిణీ, ఋతుమతీ, గర్భిణీ, కుటి యందు నివసించునది, అల్పస్తన్యము కలది, లఘుస్తన్యము కలది, స్తన్యనాశము కలది, ఎవరి పుత్రుడైతే క్షీరపానము చేయుచున్నాడో, వమనములు అగుచున్న వారికి, తనకు తను పండితుడు అన్న కొన్నివానికి ఉదరరోగి, వాతజ్వరము, స్థూలురు, అక్షిరోగము, తృష్ణ, మూర్ఛ, నిరూహ, అనువాసన వస్తులు తీసికొన్నవాడు

క్షతక్షీణుడు, అతి బాలుడు, అతివృద్ధుడు, గుల్మ, ప్లీహ, రోగవములు ఊర్ధ్వరక్తము, లోమవ్యాపత్తు, కర్ణరోగము, శిరః కంపము, అర్దితవాతము, అర్ధావభేదకము, సూర్యావర్తము, రేవతీ, పుండరీకము, శకుని, పూతన ముఖమండిక, మొ॥ గ్రహరోగములలో వమనం చేయించకూడదు.

**విరేచనార్హులు :** గర్భం నిలువని వారికి, గర్భ ఇచ్చు కలవారికి, విప్లుతి దుష్టము, దుష్టస్రావము, అగ్ని మాంద్యము, విసర్పము, రక్తార్శసు, విషమాగ్ని, కుష్ఠు, శ్వయథు, శ్వేతకుష్టము, ఊర్ధ్వరక్తము, ప్లీహవృద్ధి, గుల్మం, మధుమేహము, హలీమక, కామల, పాండురోగము, హృద్రోగము, కృమికోష్ఠము, అపస్మారము, ఊరుస్తంభము, ఉదావర్తము, కఫోన్మాదము, విద్రధి, శ్లీపద, యోని రోగములలో విరేచనము చేయించవలెను.

తత్ర శ్లోకాః -

> వ్యాకులాన్ సన్నిపాతోత్థాన్ పైత్తికాన్ కఫపైత్తికాన్।
> సంసృష్టాన్ కఫమూలాంశ్చ స్రంసనేనాభ్యుపక్రమేత్ ॥ 6 ॥

సన్నిపాతము వలన ఉత్పన్నం అయిన పైత్తిక, కఫపైత్తిక సంసృష్ట, కఫప్రధాన రోగులను, విరేచనం ద్వార చికిత్స చేయవలెను.

**అనుపస్నిగ్ధరిక్తకోష్ఠకృశస్థూలదుష్లాఫ (దుర్బల?) లలితసుకుమార-శ్రీధనవష్ట . . . .షక్షతపక్షహతతృష్ణాతాలుశోషోరుస్తమ్భార్దితహనుగ్రహ-వాతహృద్రోగరేవతీకేవలవాతార్తాశ్చ న విరేచ్యాః ॥ 7 ॥**

**విరేచన అనర్హులు:** స్నేహనం చేయనివాడికి, రిక్త కోష్టము, కృశ, స్థూల, దుర్బల, లలిత, సుకుమార, ధనరహితుడు, క్షతుడు, పక్షాఘాత తృష్ణ, తాలు శోష ఉరుస్తంభ, హనుగ్రహ, వాతిక హృద్రోగ, రేవతి శుద్ధవాయు ప్రకోప రోగులలో విరేచనం చేయించకూడదు.

**ప్రతిశ్యాయకాసశ్వాసశోషహిక్కాముఖశోషాపస్మారగలగ్రహరోహిణికా . . . . తిముఖార్బుదాధిమన్థనాసార్శాలజ్యాపజిహ్వకాగలగణ్డగణ్డమాలాగలశుణ్డీ-కాక్ష్యభిష్యన్దాశ్చ నస్తతో విరేచ్యాః ॥ 8 ॥**

**శిరోవిరేచన అర్హులు :**

ప్రతిశ్యాయము, కాస, శ్వాస, శోష, హిక్క, ముఖశోష, అపస్మారము, గలగ్రహము, రోహణిక, ముఖార్బుదము, అధిమంథ, నాసార్శస్, అలజి, ఉపజిహ్వక, గలగండ, గండమాల, గలశుండిక, నేత్రాభిష్యందములలో నస్యము ద్వారా శిరోవిరేచనం చేయించవలెను.

**దన్తచాలహనుస్తమ్భమన్యాస్తమ్భశిరోగ్రహబాధిర్యకర్ణశూలార్ధావభేదకసూర్యావర్తాపతా (నక) . . . . స్వరభేదవాగ్గ్రహౌష్ఠస్ఫురణతిమిరముఖనాసికాదౌర్గన్ధ్యకాలపలిత-ఖాలిత్యానిలాత్మకార్తాశ్చ నస్తత ఉపస్నేహ్యా ఇతి ॥**

**స్నేహనస్య అర్హులు:** దంతచలనం, హనుస్తంభము, మన్యాస్తంభము, శిరోగ్రహము, బాధిర్యము, కర్ణశూల, అర్ధావభేదకము, సూర్యావర్తము, అపతానకము, స్వరభేదము, వాక్‌గ్రహము, ఓష్ఠ స్ఫురణము, తిమిరము, ముఖనాసికా దుర్గంధము, పాలిత్యము, ఖాలిత్యము, వాతరోగులయందు స్నేహన నస్యము చేయవలెను.

అత్ర శ్లోకః -

> **స్నేహయేద్వాతికాన్నస్తః కఫజాంస్తు విరేచయేత్ ।**
> **ఊర్ధ్వజత్రుగతాన్ రోగాంస్తద్ధి తేషాం పరాయణమ్ ॥ 10 ॥**

ఊర్ధ్వ జత్రుగత రోగములు వాతగతమైనచో స్నేహన నస్యము చేయించవలెను. శ్లేష్మజమైనచో నస్యము ద్వారా విరేచనము చేయించవలెను. ఇదే వాటి ముఖ్య చికిత్స.

**. . . . . . . . . . . .శోషమర్మవాతప్లీహవాతగుల్మమూత్ర-కృచ్ఛ్రపక్వాశయశూలకుక్షివాతకుణ్డలయోనిశూలోదావర్తసన్ధిగ్రహగాత్రవేష్టగాత్ర-భేదాపతానకార్దితాల్పపుష్పానష్టపుష్పానష్టబీజాకర్మణ్యబీజపరీతా... (అనువాస్యా ఇతి) ॥ 11 ॥**

**అనువాసన అర్హులు :** శోష, మర్మవాతము, ప్లీహవాతము, గుల్మము, మూత్ర కృచ్ఛ్రము, పక్వాశయ శూల, కుక్షిశూల, వాత కుండల, యోని శూల, ఉదావర్త, గాత్రవేష్టనము, సంధిగ్రహము, గాత్ర భేదము, అపతానకము, అల్పార్తవము, నష్టార్తవము, నష్టబీజము, అసమర్థ వీర్యము, దుష్టవీర్యము వీటిలో అనువాసన వసి చేయవలెను.

అత్ర శ్లోకః -

**వాతికా వాతభూయిష్ఠాః శోషణాః స్తమ్భనా గదాః ।**
**హుణ్డనా భఞ్జనాశ్చైవ తేఽనువాస్యా హితైషిణా ॥ 12 ॥**

హితము కోరు వైద్యుడు వాత ప్రధాన, ఎవరికైతే శోషణము, స్తంభనము హుండనము, భంజనము చేయవలెనో వానికి అనువాసనము చేయవలెను.

**హృదయగ్రహపాణ్డుత్వశ్వయథూదరప్రమేహకుష్ఠరోగార్శోభగన్దరరాజయక్ష్మవిసర్ప**
**. . . . . కఫరోగార్తాంశ్చ నానువాసయేత్ ॥ 13 ॥**

**అనువాసన అనర్హులు :** హృద్గ్రహ, పాండు, శ్వయథు. ఉదరరోగములు ప్రమేహము, మధుమేహము, కుష్ఠము, అర్శస్, భగందరము, రాజయక్ష్మ, విసర్పము, కఫజరోగములలో అనువాసనము చేయించరాదు.

**హృద్రోగోదావర్తవాతగుల్మవాతోదరవిబన్ధమూత్రగ్రహబస్తికుణ్డల-ప్రమేహరక్తగుల్మయోనిజాడ్యోపరోధపార్శ్వరుజామధుమేహకుష్ఠశ్విత్ర-భగన్దరాపస్తమ్భసంస్పృష్ట. . . . . హృదయద్రవకృశవ్యాధిపరిగతరక్తాతీసారమూర్ఛా-శోథమైథునశ్రమభయచిన్తేర్ష్యాప్రజాగరహతాశ్చ న నిరూహ్యా ఇతి ॥ 14 ॥**

**నిరూహ అర్హులు :** హృద్రోగము, ఉదావర్తము, వాతగుల్మము, వాతోదరం విబంధము, మూత్రగ్రహము, వస్తికుండలము, ప్రమేహము, రక్తగుల్మము, యోని జడత, యోని మార్గావరోధము, పార్శ్వశూల, మధుమేహము. కుష్టము, శ్విత్రము, భగందరము, అపస్తంభము, సంస్పృష్టము ఈ వ్యాధులలో నిరూహము చేయవలెను.

**నిరూహ అనర్హులు :** హృద్రవము, కృశ, వ్యాధి యుక్తుడు, రక్తాతిసారము, మూర్ఛ, శోథ, మైథునము, శ్రమ, భయ, చింత, ఈర్ష్య, రాత్రి జాగరణము, ఈ వ్యాధులలో నిరూహం చేయకూడదు.

అత్ర శ్లోకాః -

**స్నేహప్రమాణం యద్బస్తౌ నిరూహస్త్రిగుణస్తతః ।**
**ఏకే తు సమమేవాహుర్వయఃకాలాదిదర్శనాత్ ॥ 15 ॥**

వస్తిలో ఉపయోగించు స్నేహం కంటె నిరూహవస్తిలో మూడింతలు స్నేహం తీసికొనవలెను. మరియు కొందరు ఆచార్యులు కాలము, అవస్థను అనుసరించి నిరూహంలో కూడ సమానముగా తీసికొనవలెను అని చెప్పెదరు.

**నిరూహం యది వా బస్తిమల్పమల్పం మహర్షయః ।**
**ప్రశంసన్తి బహుత్వజ్ఞాః ప్రభూతాదత్యయో ధ్రువః ॥ 16 ॥**

మహర్షులు నిరూహం మరియు వస్తి క్రియను క్రమక్రమముగా చేయవలెనని చెప్పిరి. ఎందుకనగా అధికముగా చేయుటచే నిశ్చితముగా రోగములు ఉపద్రవములు కలుగును.

**య ఏతే కఫజా రోగా ఏతే సంతర్పణోద్భవాః ।**
**తే చాపతర్పణీయాః స్యుర్లఙ్ఘనీయాస్త ఏవ చ ॥ 17 ॥**

కఫము, మరియు సంతర్పణము వలన ఉత్పన్నమగు వ్యాధుల్లో అపతర్పణము మరియు లంఘనము చేయించవలెను.

**య ఏవ వాతికా రోగాస్తేఽపతర్పణజాః స్మృతాః ।**
**త ఏవ బృంహణీయాః స్యుః సంసృష్టాస్తు తతః పరమ్ ॥ 18 ॥**

వాతరోగములు అపతర్పణ జన్యములుగా భావించబడును. వాటిలో బృంహణ చికిత్స చేయవలెను. తర్వాత సంసృష్ట ( మిశ్రిత దోష రోగములు) రోగముల చికిత్స చేయవలెను.

**స్నేహస్వేదోపపన్నానామూర్ధ్వం చాధశ్చ శోధనమ్ ।**
**సమసంసృష్టరోగాణాం స్నేహనం న తు బస్తిభిః ॥ 19 ॥**

సమస్త సంసృష్ట రోగములలో స్నేహస్వేదములను చేయించి ఊర్ధ్వ, అధః శోధనములను చేయవలెను. వీటియందు వస్తిద్వార స్నేహనమును చేయకూడదు.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 20 ॥**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

పంచకర్మీయ సిద్ధి అను సప్తమాధ్యాయము సమాప్తము.

# మంగళ సిద్ధిర్నామ అష్టమోఽధ్యాయః

**అథాతో మఙ్గలసిద్ధిం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము మంగళసిద్ధిని వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**మఙ్గలాన్యేవ సతతం ప్రజానామభివర్ధయేత్ ।**
**సర్వే గృహస్థాః సేవేరన్ దానాని చ తపాంసి చ ॥ 3 ॥**

బాలుర యొక్క మంగళకర భావములను నిరంతరము వృద్ధి చేయవలెను. గృహస్థులు దానము, తపస్సుల సేవనము చేయవలెను.

**మఙ్గలాచారయుక్తానాం నిత్యం చ నియతాత్మనామ్ ।**
**దదతాం జుహ్వతాం చైవ వినిపాతో న విద్యతే ॥ 4 ॥**

మంగళాచరణము చేయువారు, నిత్యం సంయమనముతో ఉండువారు, దానము హవనము చేయువారు, రోగాది ఆపత్తులతో బాధపడరు.

**ఆమః పక్వోఽపి వా స్నేహో బస్తి . . . . . ।**
**. . . . . . . .నిత్యే చ తచ్ఛోక్తమనువాసనమ్ ॥ 5 ॥**

బాలునికి ఆమ లేక పక్వ స్నేహముతో నిత్యము వస్తి మరియు అనువాసన వస్తి ఇవ్వవలెను.

**కషాయైర్వివిధైర్మిశ్రః స్నేహః స్నేహైశ్చ మూర్ఛితః ।**
**సక్షౌద్రమూత్రలవణో నిరూహో దోషహానాత్ ॥ 6 ॥**

వివిధములైన కషాయములతో మిశ్రమమైన స్నేహము అందులో మధు, గోమూత్రం సైంధవలవణము వేసి ఇచ్చిన నిరూహదోషములను నివారించును.

త్రిఫలాశ్వగన్ధాభూతీకదశమూలపునర్నవాః।
బలాగోక్షుర కోశీర. . . . . . . . . . . . . . ॥

. . . . . . . . . . . .లీనాని కుట్టయేత్।
అష్టభాగావశేషం తం జలద్రోణే విపాచయేత్॥

తతస్తేన కషాయేణ ద్వౌ ప్రస్థౌ తైలసర్పిషోః।
పచేచ్చతుర్గుణే క్షీరే కల్కం చేమం సమావపేత్ ॥

సైన్ధవం మధుకం ద్రాక్షాం శతపుష్పాం మహాసహామ్।
బీజాని చాత్మగు(ప్తాయా) మోర్వారుకస్య చ॥

విడఙ్గకుఞ్చికవచావృషకం శిరివారికా।
జీవనీయాని సర్వాణి దద్యాత్ ఖరబుషామపి॥

శైశుకో నామ స స్నేహో బస్తికర్మణి శస్యతే।
బాలానాం సర్వరోగఘ్నో నిర్దిష్టః పుణ్యకర్మణా ॥ 7 ॥

త్రిఫల, అశ్వగంధ, భూతీక, దశమూలములను, పునర్నవ, బలా, గోక్షురగసాలు, దంచి ఒక ద్రోణ జలములో వేసి అష్టావశేషముగా ఉంచుకొనవలెను. ఆ కషాయములో 2 ప్రస్థములు తైలము, ఘృతమును మరియు కషాయంలో 4వ భాగము క్షీరము, కలిపి ఇందులో సైంధవలవణం, యష్టిమధు, ద్రాక్ష, శతపుష్ప మాషపర్ణి, ఆత్మగుప్త బీజములు, దోసకాయ బీజములు, విడంగములు, నల్లజీరక, వచ, వృషక, చాంగేరి, జీవనీయ గణము, కర్బుష, మొదలగు వాటి కల్కంను వేసి పక్వం చేయాలి. ఇది శిశుస్నేహము. వస్తికర్మకు ఉత్తమం అయినది. బాలురలో ఇది శిశుస్నేహము. వస్తికర్మకు ఉత్తమం అయినది. బాలురలో ఇది సర్వరోగములను నశింపచేయునని మహర్షి కశ్యపుడు చెప్పెను.

వమనం స్రంసనీయాని దశమూలం చ శోధయేత్।
తత్కషాయం పరిస్రావ్య గోమూత్రలవణాన్వితమ్॥

ఘృతతైలార్ధయుక్తోష్ణం నిరూహముపకల్పయేత్ ।
తేనాస్య విలయం దోషా యాన్తి వహ్నిశ్చ దీప్యతే ॥ 8 ॥

వమనము, స్రంసనము, ద్రవ్యములు, దశమూలములను శోధన చేసి వీటిని కషాయము చేయవలెను- వీటిని వడబోసి గోమూత్రము, లవణము, కషాయములో అర్ధప్రమాణము, ఘృతము కలుపవలెను. ఈ స్నేహనమును ఉష్ణముగా ఉన్నపుడే నిరూహము ఇవ్వవలెను. తద్వార దోషములు విలీనమై అగ్ని దీప్తి నొందును.

శ్లేష్మామదనబీజానామాఢకం నిస్తుషీకృతమ్ ।
విపాచయేదపాం ద్రోణో చతుర్భాగావశేషితమ్ ॥

ఉపకుఞ్చీఖరబుషాపిప్పల్యః సైన్ధవం వచా ।
త్రపుసో . . . . . ని శతపుష్పా యవాన్యపి ॥

స కషాయః సమాయుక్తః క్షీరగోమూత్రకాఞ్జికైః ।
సర్వానిలామయహరః స నిరూహోఽర్ధతైలికః ॥ 9 ॥

త్రిఫల మరియు మదనఫల బీజములను పైపొట్టుతీసి ఒక ఆఢక ప్రమాణంలో ఒక ద్రోణము జలములో వేసి చతుర్థావశేషముగా కషాయం చేయవలెను ఇందులో కృష్ణ జీర, కరబుష, పిప్పలి, వచ, త్రపుస బీజములను, శతపుష్ప అజమోద క్షీరము, గోమూత్రం కాంజికము మరియు కషాయంలో అర్ధభాగం తిలతైలం వేసి పక్వం చేయాలి. ఇది సమస్త వాత రోగములను నశింప చేయును.

త్రిఫలా సారివా శ్యామా బృహత్యౌ వత్సకత్వచమ్ ॥
త్రాయమాణాబలారాస్నాగుడూచీనిమ్బకూలకమ్ ।
. . . . . . . . . . . . . . . . . (క)ల్పయేత్ ॥

మహాసహా శక్రయవాః శతపుష్పాఽథ వత్సకః ।
మధూకాంశుమతీద్రాక్షాః సముద్రాన్తాఽథ బాలకమ్ ॥
క్షీరక్షౌద్రఘృతోపేతో నిరూహః పిత్తనాశనః ॥ 10 ॥

త్రిఫలములు, సారిబ, త్రివృత్, బృహతీద్వయం, కుటజత్వక్, త్రాయమాణ, బలా, రాస్న, గుడూచి, నింబ, పటోలపత్ర, మాషపర్ణి, కుటజ, శతపుష్ప, కుటజ, మధూక, శాలిపర్ణి, ద్రాక్ష, అపరాజిత, నేత్రబాల, వీటి కషాయంలో క్షీరం మధు, ఘృతం వేసి నిరూహ వస్తిని ఇచ్చిన పిత్తరోగములను నశింపచేయును.

**త్రిఫలాదారుభూతీకకరఞ్జద్వయచిత్రకాన్ ॥**
**ఏకాష్ఠీలాం విషాణీ చ . . . . . . . . . . ।**
**(కణా)మూలం త్రివృద్దన్త్యౌ పూర్వకల్పేన శోధయేత్॥**
**ఊర్ధ్వాధః శోధనైః కల్కైర్యుక్తో లవణతైలయోః ।**
**ఈషదుష్ణః సగోమూత్రో నిరూహః కఫనాశనః ॥ 11 ॥**

త్రిఫల, దేవదారు, భూతీక, కరంజ, పూతికరంజ, చిత్రక, పాఠ, క్షీరకాకోళి, పిప్పలీమూలం, త్రివృత్, దంతీమూలం, ద్రవంతి, ఈ ద్రవ్యముల కషాయంలో లవణ, తైలం కలిపి ఇచ్చిన ఉష్ణ నిరూహము కఫ రోగములను నశింపచేయును.

**కతృణోశీరభూతీకత్రిఫలా . . . . . . . . . . ॥**
**రాస్నాశ్వగన్ధాశ్వదంష్ట్రాశిగ్రశ్యామాః శతావరీ ।**
**ఏలాపునర్నవాభార్గ్యః సపటోలా గుడూచ్యపి ॥**
**త్రిపలీనాం జలద్రోణే పచేత్ పాదార్వశేషితే ।**
**తతస్తేన కషాయేణ పేష్యాణీమాని యోజయేత్ ॥**
**వచాజమోదో మదనపిప్పలీ . . . . . . . . . . ॥ 12 ॥**

కతృణము, గసాలు, భూతీక, త్రిఫల, రాస్నా, అశ్వగంధ, గోక్షుర, శిగ్రు, త్రివృత్తు, శతావరి, ఏల, పునర్నవ, పటోల పత్ర, భారంగి, గుడూచి, మొదలగు ద్రవ్యములను మూడు ఫలములు తీసికొని ఒక ద్రోణం జలంలో పక్వం చేసి చతుర్థావశేషంగా ఉంచుకొనవలెను, ఇందులో వచ, అజమోద, మదనఫలము, పిప్పలి వీటి కల్కం వేసి పక్వం చేసి నిరూహం ఇచ్చిన త్రిదోషహరం.

- ఉపలబ్ధ సిద్ధిస్థానము సమాప్తం-

# కల్పస్థానమ్

## ధూపకల్పాధ్యాయః

. . . . . . . . . . . . . . . . . . . . . . ।
. . . . . . . . . . . . . . . . . . . . . . ॥
. . . . . . . (కు)ష్ఠం పూతికమున్బరం వచా ॥
**సర్షపా బస్తలోమాని ధూపః స్యాద్ధిఙ్గుసంయుతః ॥ 1 ॥**

కుష్ఠ, పూతీకరంజ, పత్తి, వచ, సర్షప, మేకవెంట్రుకలు, హింగు, వీటిని ధూపనంగా వేయవలెను.

**ఘృతం మేషవిషాణం చ వాజికుఞ్జరయోః ఖురౌ ॥**
**కపిశల్యకబభ్రూణాం లోమభిర్ధూప ఉత్తమః ॥ 2 ॥**

ఘృతము, గేదెకొమ్ములు, గుఱ్ఱము, ఏనుగు గిట్టలు, కోతి, శల్యక, బభ్రు, వీటి యొక్క రోమములను ధూపమును ఉత్తమంగా చెప్పబడింది.

**ఘృతం సర్జరసం కృష్ణే భల్లాతకశిలేయకే ॥**
**ద్వే హరిద్రే జతూశీరసర్షపాః పుష్పమార్జకమ్ ।**
**విడఙ్గం తగరం పత్రం వచా హిఙ్గు సబాలకమ్ ॥**
**కౌమారో నామ ధూపోఽయం యుక్తో వర్ధయతి ప్రజాః ॥ 3 ॥**

ఘృతము, సర్జరసం, కృష్ణ (సౌవీరాంజన), భల్లాతకము, శిలేయకము హరిద్ర, దారుహరిద్ర, లాక్ష, గసాలు, సర్షప, తులసీపుష్పములు, విడంగము,

తగరము, తేజపత్రి, వచ, హింగు, నేత్రబాల, ఇది కుమార అనుధూపము, దీని సమ్యక్ ప్రయోగము వలన బాలురు వృద్ధి చెందుదురు.

**ఘృతం సర్పస్య నిర్మోకో గృధ్రకౌశికయోశ్చ విట్।**
**వచా హిఙ్గు చ ధూపః స్యాదపస్మారగ్రహాపహః ॥ 4 ॥**

ఘృతము, సర్ప కుబుసం, గ్రద్ధ, గుడ్లగూబ పురీషము, వచ, హింగు వీటి ధూపము అపస్మారం, గ్రహరోగములు హరించును.

**ఘృతం గుగ్గులు బిల్వం చ దేవదారు నమేరు చ।**
**ఏష మాహేశ్వరో ధూపో యవయుక్తో గ్రహాపహః ॥ 5 ॥**

ఘృతము, గుగ్గులు, బిల్వ, దేవదారు, సరళదేవదారు, యవలు, వీటిని మహేశ్వర ధూపం అందురు. ఇది గ్రహరోగములను హరించును.

**ఆగ్నేయస్తు స్మృతో ధూపో గోబాలా ఘృతసంయుతాః।**
**బ్రాహ్మణానాం విశేషేణ సర్వరోగేషు శస్యతే ॥ 6 ॥**

ఆవు వెంట్రుకలు ఘృతంతో కలిపిన అది ఆగ్నేయ ధూపం అనబడును. ఇది సమస్త రోగములకు ప్రశస్తమైనది.

**ఘృతం హయఖరోష్ట్రాణాం బాలాం కేశాశ్చ మాతృకాః ॥**
**నఖాశ్చతుష్పదాం లాభాద్ధూపో భద్రఙ్కరః స్మృతః।**
**పిశాచయక్షగన్ధర్వభూతస్కన్దకఫార్దితే ॥**
**ధూపమేతం ప్రయుఞ్జీత యమిచ్ఛేదగదం క్షణాత్। 7 ।**

ఘృతము, గుఱ్ఱము, గాడిద, ఒంటె, వీటి రోమములు మరియు లోమములు వీనిని మరియు ఇతర చతుష్పాద జంతువుల యథాలభ్యముగా నఖములు వీటి ధూపము కళ్యాణ కారకముగా చెప్పబడినది. పిశాచ, యక్ష, గంధర్వ, భూత, స్కంధ, మరియు కఫరోగములలో ఈ ధూపన ప్రయోగముచే శీఘ్రంగా తగ్గును.

**ఘృతం సిద్ధార్థకో హిఙ్గు దేవనిర్మాల్యముక్షతాః ॥**
**సర్పత్వగ్భిక్షుసంఘాటీ ధూపో రక్షోఘ్న ఉచ్యతే। 8 ।**

ఘృతము, శ్వేత సర్షప, హింగు, దేవనిర్మాల్య, బియ్యం, పాముకుబుసం, బౌద్ధ భిక్షు పురాణ వస్త్రము, వీటి ధూపం రక్షోఘ్నంగా చెప్పబడినది.

**ఘృతం సిద్ధార్థకాః క్షౌద్రం మేషశృఙ్గమజాపయః ॥**

**ఖరస్య మూత్రం బాలాంశ్చ సోమం చైవాత్ర యోజయేత్ ।**

**ఏష ధూపోత్తమో నామ్నా పరః ప్రేతనివారణః ॥**

**పరః ప్రేతాభిభూతేషు పూతనాయాం చ శస్యతే । 9 ।**

ఘృతము, శ్వేతసర్షప, మధు, గొఱ్ఱె కొమ్ములు, మేకపాలు, గాడిద మూత్రము, వెంట్రుకలు, కర్పూరం, వీటిని ఉత్తమ ధూపంగా చెప్పబడినది. ఇది ప్రేతనాశకము, పూతన గ్రహరోగమును నాశనము చేయును.

**ఘృతం సిద్ధార్థకాః శ్వేతాః కుష్ఠం భల్లాతకం వచా ॥**

**బస్తలోమాని తగరం భూర్జావర్తం సగుగ్గులు ।**

**దశాఙ్గో నామ ధూపోఽయం ప్రయోజ్యః సర్వరోగిషు ॥**

**అపస్మారే విశేషేణ గ్రహేషుపగ్రహేషు చ ॥ 10 ॥**

ఘృతము, శ్వేత సర్షపములు, కుష్ట, భల్లాతక, వచ, మేక వెంట్రుకలు, తగరం, భూర్జపత్రములు, గుగ్గులు, ఇది దశాంగధూపం అనబడును. ఇది అపస్మార, గ్రహ, ఉపగ్రహ రోగముల్లో ప్రయోగించవలెను.

**ఘృతం సిద్ధార్థకాః శ్వేతాశ్చోరకం సపలఙ్కషమ్ ॥**

**శూకరీ జటిలా చేతి ధూపో మోహ ఇతి స్మృతః ॥ 11 ॥**

ఘృతము, శ్వేత సర్షపములు, చోరక, గుగ్గులు, వరాహకంద, జటామాంసి, ఇది మోహమును కలిగించు ధూపము.

**స్మృతం శ్రీవేష్టకా. . .రలాక్షాపద్మకచన్దనమ్ ॥**

**సదేవదారుసురసం శాలజం చేతి యోజయేత్ ।**

**ధూపోఽయం వారుణో నామ గ్రీష్మకాలే ప్రశస్యతే ॥**

**శకున్యాం పౌణ్డరీకే య రేవత్యాం చ కఫాధికే ॥ 12 ॥**

శ్రీవేష్టకము, లాక్ష, పద్మకము, చందనము, దేవదారు, తులసి, శారిజ ఇది వారణమను ధూపనం. శకుని, పుండరీకం, రేవతి, కఫరోగములలో గ్రీష్మకాలం నందు ప్రయోగించవలెను.

**ఘృతం మజ్జా వసా లాక్షా ధూపో౽యం చతురఙ్గికః ॥**
**అల్పదోషే కృశే బాలే ప్రయోజ్యో గ్రహవైకృతే ॥ 13 ॥**

ఘృతము, మజ్జ, వస, లాక్ష, ఇది చతురంగికమను ధూపము. అల్ప దోషములు కలవానికి కృశుడు బాలుడు గ్రహరోగములో ప్రయోగించవలెను.

**ఘృతం వచా తరక్షోశ్చ విష్ఠా లోమాని చర్మ చ ॥**
**ప్రసహానాం పురీషం చ ధూపో నన్దక ఉచ్యతే ॥ 14 ॥**

ఘృతము, వచ, భల్లూక విష్టము, లోమములు, చర్మము, ప్రసహ పక్షులపురీషము, వీటిని నందక ధూపము అందురు.

**ఘృతం కణా వ్రీహితుషాః కపిలోమత్వచం వచా ॥**
**సర్షపాః కుష్ఠమేలా చ కణాధూపో గ్రహాపహః । 15 ॥**

ఘృతము, పిప్పలీ, వడ్లపొట్టు, కోతివెంట్రుకలు, మరియు త్వచ, వచ, సర్షప, కుష్ఠ, ఏలకులు వీటిని కర్ణధూపము అందురు. ఇది గ్రహరోగములను నశింపచేయును.

**ఘృతం సర్పత్వంచ బిల్వం సరః సిద్ధార్థకా జతు ॥**
**శ్రీధూప ఇతి నిదిష్టః శ్రీకామేషూపయోజయేత్ ॥ 16 ॥**

ఘృతము, పాముకుబుసం, బిల్వము, సరము, శ్వేతసర్షప, లాక్ష, ఇది శ్రీధూపము అనబడును. ఐశ్వర్యము కోరువారికి ఈ ధూపం ప్రయోగించవలెను.

**శ్వవిణ్మూత్రం మయూరాణాం లోమాన్యథ వచా ఘృతమ్ ।**
**సర్షపాశ్చేతి ధూపో౽యం గ్రహఘ్న ఇతి విశ్రుతః ॥ 17 ॥**

కుక్క పురీషమూత్రములు, నెమలి ఈకలు, వచ, ఘృతము, సర్షప, ఇది గ్రహఘ్న ధూపము అనబడును.

**ఘృతం కుఞ్జరదన్తం చ తనుజాన్యజమేషయోః ॥**
**గోశృఙ్గమితి ధూపో౽యం పుణ్యః పుణ్యజనావహః ॥ 18 ॥**

ఘృతము, ఏనుగుదంతము, మేక, గొఱ్ఱె వెంట్రుకలు, ఆవుకొమ్ము ఇది పుణ్యకారక ధూపము.

**ఘృతం స్థౌణేయకం మాంసీ తగరం పరిపేలవమ్ ॥**

**హ్రీబేరం శతపుష్పాం చ హరితాలం మనఃశిలామ్ ।**
**ముస్తం హరేణుకామేలాం ధూపార్థముపకల్పయేత్ ॥**
**శిశుకో నామ ధూపోఽయం సర్వరోగగ్రహాపహః ।**
**ధూపనే చానుధూపే చ ప్రతిధూపే చ భార్గవ ! ॥ 19 ॥**

ఘృతము, స్థౌణ్యకము, జటామాంసి, తగరము, జలముస్త, హ్రీబేరం, సోంపు, హరతాళము, మణిశిల, ముస్త, హరేణుక బీజము, ఏలకులు, ఇవి శిశుకమను ధూపము. ఇది సర్వగ్రహరోగ హరము. ఓ భార్గవ ! ఈ ధూపము అను ధూపము, ప్రతి ధూపములుగా ప్రయోగించవచ్చును.

**ఘృతం సిద్ధార్థకా లాజాః కుశాః సహ . . . . . ।**
**సర్వతుల్యా భవేద్ బ్రాహ్మీ ధూపోఽయం బ్రాహ్మ ఉచ్యతే ।**
**బ్రాహ్మణక్షత్రవైశ్యేషు ప్రయోజ్యో భిషజా భవేత్ ।**
**సర్వరోగేషు సతతం క్షిప్రం రోగాన్నిరస్యతి ॥ 20 ॥**

ఘృతము, శ్వేతసర్షప, లాజ, కుశ, వీటి అన్నిటికి సమానంగా బ్రాహ్మి ఇది బ్రాహ్మ ధూపం అనబడును. ఇది బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు అన్ని రోగములలో నిరంతరం ప్రయోగించిన శీఘ్రముగా రోగములను హరించును.

**ఘృతం శ్వదంష్ట్రా వసుకా హరిద్రే పరిపేలవమ్ ।**
**వచా భార్గీ చ ధూపోఽయం ప్రతిధూపః సుఖావహః ॥ 21 ॥**

ఘృతము, గోక్షుర, వసుక, హరిద్ర, దారుహరిద్ర, జలముస్త, వచ, భారంగి, ఈ ధూపము ప్రతిధూపము సుఖకరము.

**ఘృతం చ పద్మకోశీరం వాలకం కేసర రసమ్ ।**
**ప్రతిధూప ఇతి ఖ్యాతః సర్వరోగేషు శస్యతే ॥ 22 ॥**

ఘృతము, పద్మకము, గసాలు, నేత్రబాల, నాగకేసరములు, సర్జరసం, ఇది ప్రతిధూపము సమస్త రోగములలో ప్రశస్తము.

**ఘృతం వానరలోమాని కుక్కుటాణ్డం వచా యవాః ।**
**( ఇతి తాడపత్రపుస్తకే 167 తమం పత్రమ్ ।)**
**సిద్ధార్థకాశ్చ ధూపోఽయం ప్రతిధూపమహోదయః ॥ 23 ॥**

ఘృతము, కోతివెంట్రుకలు, కోడి గ్రుడ్లు, వచ, యవలు, శ్వేతసర్షప, ఇది ప్రశస్తమైన ప్రతిధూపము.

**ఘృతం నిమ్బస్య పత్రాణి మూలం పుష్పం ఫలం త్వచమ్ ।**
**అరిష్టో నామ ధూపోఽయమరిష్టం కురుతేక్షణాత్ ॥ 24 ॥**

ఘృతము, వేపాకు, మూలము, పుష్పము, బెరడు, ఫలము, వీటిని అరిష్ట ధూపము అందురు. క్షణమాత్రములో రోగములను నశింప చేయును.

**ఘృతం నిమ్బస్య పత్రాణి ఖరమూత్రం వచా జతు ।**
**సర్షపాశ్చాత్ర ధూపోఽయం ప్రతిధూపశ్చ శస్యతే ॥ 25 ॥**

ఘృతము, వేపాకులు, గాడిదమూత్రము, వచ, లాక్ష, సర్షప, ఇవి ధూపము, ప్రతిధూపమునకు ప్రశస్తముగా చెప్పబడినది.

**ఘృతం నిమ్బస్య పత్రాణి జతుసర్జరసాక్షతాః ।**
**భాసోలూకశకృచ్చేతి ధూపోఽపస్మార నాశనః ॥ 26 ॥**

ఘృతము, వేపాకులు, లాక్ష, సర్జరసము, బియ్యము, భాస (ఒక రకమైన గ్రద్ద) గుడ్లగూబ పురీషము ఇది అపస్మారంను నశింప చేయును.

**ఘృతం నిమ్బస్య పత్రాణి సురసాశ్వత్థయోస్తథా ।**
**గోమేషబస్తబాలాశ్చ ధూపోఽయ సర్వరోగహా ॥ 27 ॥**

ఘృతము, వేపాకు, తులసీ పత్రములు, అశ్వత్థ పత్రములు, ఆవు, గొఱ్ఱె, మేక వెంట్రుకలు ఈ ధూపము సర్వరోగములను నశింపచేయును.

**ఘృతాక్షతం జాతిపుష్పం మధు సిద్ధార్థకా వచా ।**
**గణధూప ఇతిఖ్యాతః సర్వభూతరుజాపహః ॥ 28 ॥**

ఘృతము, బియ్యము, జాజిపూలు, మధు, శ్వేత సర్షప, వచ, ఇది గణధూపము. ఇది సమస్త భూతరోగములను నశింపచేయును.

**ఘృతం శల్లకిధూపశ్చ పుష్పం జాతిశిరీషయోః ।**
**నమేరుణా సమాయుక్తో ధూపః స్వస్తిక ఉచ్యతే ॥ 29 ॥**

ఘృతము, శల్లకీ పుష్పములు, జాజిపూలు, శిరీషపుష్పము, సంళ

దేవదారు పీటిని స్వస్తిక ధూపము అందురు.

**ఘృతం గుగ్గులుసంయుక్తం, దేవదారు ఘృతాన్వితమ్।**
**కాలాగురు చ సఘృతం, సర్షపాశ్చాపి సర్పిషా ॥**
**తృణమూలస్య పత్రాణి సారం పుష్పఫలం త్వచమ్।**
**పఞ్చ ధూపాః సమాఖ్యాతాః సఘృతా గ్రహనాశనాః ॥ 30 ॥**

ఘృత యుక్త గుగ్గులు, ఘృతయుక్త దేవదారు, కృష్ణాగరు, ఘృతము, ఘృతయుక్త సర్షపము, తృణ పంచమూలముల పత్రములు, సారము, పుష్పములు, ఫలములు, త్వచ, ఇవి గ్రహరోగములను నశింపచేయు పంచధూపములు చెప్పబడినవి.

**గుగ్గుల్వాదీని చైతాని దశాఙ్గం చ సమాపయేత్।**
**గృహధూప ఇతి ఖ్యాతో న క్వచిత్ ప్రతిహన్యతే ॥ 31 ॥**

పై చెప్పబడిన గుగ్గులాది ధూపం, దశాంగ ధూపం కలిపినచో గృహధూపము అనబడును. ఇది ఎపుడూ చెడిపోదు.

**సిద్ధార్థాశ్చేతి ధూపాస్తే చత్వారింశదుదాహృతాః।**
**భిషక్సిద్ధికరా నృణాం పుత్రదా రోగనాశనాః ॥ 32 ॥**

ఈ విధముగా 40 రకములు చెప్పబడెను. ఇవి చికిత్స సిద్ధి, పుత్ర ప్రాప్తి రోగహరముగా చెప్పబడును.

**ఏతైర్బాలాన్ సమాపన్నానరిష్టాగారమేవ చ।**
**వస్త్రశయ్యాసనాద్యం చ బాలానాం ధూపయేద్భిషక్ ॥ 33 ॥**

ఈ ధూపములు బాలురకు రోగి గృహం నందు వస్త్రములు, శయ్యా, ఆసనములు మొదలగు వాటికి ధూపనం చేయవలెను.

**పూర్వమేవ భిషగ్ధూపం పుష్యయోగేన సంహరేత్।**
**ఉపోషితః శుచిః స్నాతో మైత్రాగ్నేయోత్తరాసు వా ॥**
**వాచయిత్వా బలి కృత్వా శ్రుత్వా శబ్దాన్మనోఽనుగాన్।**
**చతస్రః శుచయః కన్యాః కుట్టయేయుర (తన్ద్రితాః) ॥**

. . . . . . . .తం ధూపం నిదధ్యాద్భాజనే నవే ।
గోపయేచ్చ సుపిహితం కాలే చైనం ప్రయోజయేత్ ॥
తత్కాలమపి చాపన్నః సంభృత్యాశు ప్రయోజయేత్ ।
నను తస్మిన్ ధ్రువా సిద్ధిర్యథాపూర్వోపకల్పితే ॥
ఆఘ్రాతపరధూపస్తు యది న ప్రతిధూప్యతే ।
ఆశు తం రోగమాప్నోతి తదర్థం ధూప్యతే పునః ॥ 34 ॥

ప్రప్రథమముగా వైద్యుడు ఉపవాసం చేసి, స్నానం చేసి పవిత్రమై, మైత్ర, ఆగ్నేయ, ఉత్తర దిశలందు పుష్యమీ నక్షత్రంలో ధూపన ద్రవ్యములను సంగ్రహించవలెను. స్వస్తి వాచనము బలికర్మ మనసు అనుకూల శబ్దములను ఆలకించి, పవిత్రమైన నలుగురు కన్యలు ప్రమాదరహితమై ఈ ధూపన ద్రవ్యములు దంచి, కొత్త పాత్రయందు ఉంచి అవశ్యకతానుసారముగా ప్రయోగించవలెను. వెంటనే కూడా ప్రయోగించవచ్చును. ఈ విధమైన ధూపనంచే నిశ్చయముగా సిద్ధి కలుగును. ఒకసారి ధూపనం చేసిన తరువాత తిరిగి ప్రతిధూపనం చేయనిచో శీఘ్రంగా రోగం ఉత్పన్నం అగును. కావున తిరిగి ధూపనం చేయవలెను.

ధూపశ్చైవానుధూపశ్చ ప్రతిధూపశ్చ జీవక !।
త్రివిధో ధూప ఉద్దిష్టః కర్మభేదాచ్చికిత్సకైః ॥ 35 ॥

ఓ జీవక! వైద్యులు కర్మ భేదం చే 3 విధములైన ధూపములు చెప్పెదరు.
1. ధూపం, 2. అనుధూపము, 3. ప్రతిధూపం.

కౌమారభృత్యాస్త్వపరే జఙ్గమస్థావరాశ్రయాత్ ।
ద్వియోని బ్రువతే ధూపం కశ్యపస్య మతే స్థితాః ॥ 36 ॥

కౌమార భృత్య ఆచార్యులు కశ్యపమతానుసారం జంగమస్థావర భేదముచే 2 విధములుగా చెప్పినారు.

కుతో ధూపాః సముత్పన్నాః కిందైవత్యాః కిమాశ్రయాః ।
కైర్నామభిర్మతాస్తేషు దహ్యమానేషు కిం జపేత్ ॥

**ఏవం మహాజనగతశ్చోచ్యతే భిషజా భిషక్ ।**

**తస్మాన్నిర్ణయమేతేషాం ప్రశ్నానాం శృణు తత్త్వతః ॥ 37 ॥**

ధూపము ఎక్కడ ఉత్పన్నం అయినది? దీని దేవత ఎవరు? దీని ఆశ్రయం ఎవరు? వీటి పేరేమి ? ప్రయోగానంతరం ఏ జపం చేయవలెను? ఒక వైద్యుడు ఇంకో వైద్యున్ని ప్రశ్నించును. కావున ఈ ప్రశ్నల యిదార్థ ఉత్తరం వినుము.

**జాతా జాతా ఋషిసుతా హ్రియన్తే రాక్షసైర్యదా ।**

**తదా మహర్షయః సర్వే వహ్నిం శరణమన్వియుః ॥**

**హోమజాపతపోయుక్తాస్తతస్తుష్టోఽగ్నిరబ్రవీత్ ।**

**ఇమాన్ ధూపాన్ ప్రయచ్ఛధ్వం చ మదర్పితాన్ ॥**

**రక్షోభూతపిశాచేభ్యో న భయం వో భవిష్యతి ।**

**జాతేషు వర్ధమానే చ రోగే ధాత్ర్యాం చ యుక్తే హ ॥ 38 ॥**

ఋషుల పుత్రులను రాక్షసులు హింసించుచున్నపుడు హోమ జపతపాదులతో సంపన్నులైన మహర్షులు అగ్నిదేవున్ని శరణు జొచ్చిరి. దానితో అగ్ని ప్రసన్నం అయి నేనిచ్చు ఈ ధూపములను గ్రహించి ప్రయోగించుము. వీటి ద్వారా రాక్షస, భూత, పిశాచ మొదలగు భయములు తొలిగిపోవును. జన్మించిన బాలురకు ధాత్రికి ఈ ధూపములను ప్రయోగించవలెను.

**తతస్తే మునయస్తుష్టాః కశ్యపం లోకవర్ధనమ్ ।**

**ఋషిలోకహితం జ్ఞాత్వా యుయుజుస్తత్ర కర్మణి ॥ 39 ॥**

అపుడు ప్రసన్నమైన మునులు లోక వృద్ధిని కాంక్షించు కాశ్యప మహర్షి ఋషుల హితం కోరువాడని గ్రహించి అతన్ని ఈ కార్యంనకై నియోగించిరి. ఈ విధంగా అగ్ని దేవతలనుండి ధూపములను గ్రహించి, ఇంకా వృద్ధి చెందించి సమస్త భూతములను బాలురను రక్షించిరి.

**అగ్నేః సకాశాద్ధూపాన్ స సంలబ్ధ్వా చాధికోఽభవత్ ।**

**అధృష్యాః సర్వభూతానాం కుమారాస్తే చ రక్షితాః ॥ 40 ॥**

ఈ విధముగా అగ్ని దేవతనుండి ధూపములను గ్రహించి, వాటిని వృద్ధి పరిచి సర్వభూతముచే ఆక్రాంతము కాని బాలకులను రక్షించెను.

ఏవం ధూపాః సముత్పన్నాః ప్రజానాం హితకామ్యయా ।
నిర్దిష్టాశ్చాగ్నిదైవత్యా జఙ్గమస్థావరాశ్రయాః ॥ 41 ॥
విధూరస్యనువాకేన సర్వమేవాభిమన్త్ర్య చ ।
ప్రయుఞ్జీత శిశౌ రక్షాం దహ్యమానే జపేత్త్విదమ్ ॥ 42 ॥

ఈ విధంగా లోక కళ్యాణార్థమై ధూపం ఉత్పన్నం అయినది. దీని దేవత అగ్ని, జాంగమ, స్థావరములు దీని అశ్రయములు,

విధూరసి మొదలగు అనువాకములను ఉచ్చారణ చేసి సంపూర్ణ ధూపములను అభిమంత్రితం చేసి శిశురక్షణకై ప్రయోగించవలెను. ధూపం వేసిన తర్వాత ఈ క్రింది మంత్రంను జపించవలెను.

అగ్నిస్త్వా ధూపయతు, బ్రహ్మే త్వా ధూపయతు, శివస్త్వా ధూపయతు, వసవస్త్వా ధూపయతు, రుద్రస్త్వా ధూపయతు, ఆదిత్యాస్త్వా ధూపయతు, మరుతస్త్వా ధూపయన్తు, సాధ్యస్త్వా ధూపయతు, దేవా ఋభవస్త్వా ధూపయన్తు, విశ్వే త్వా దేవా ధూపయన్తు, సర్వే (ఇతి తాడపత్రపుస్తకే 168 తమం పత్రమ్) త్వా దేవా ధూపయన్తు, ఛన్దాంసి త్వా ధూపయన్తు, పృథివీ త్వా ధూపయతు, అన్తరిక్షం త్వా ధూపయతు, ద్యౌస్త్వా ధూపయతు, దిశస్త్వా ధూపయన్తు, దిశాం త్వా పతయే ధూపయన్తు, దేవీరాపస్త్వా ధూపయన్తు, శివస్త్వా పవమానో ధూపయతు, మిత్రస్త్వా సవితా సూర్యో ధూపయతు, చన్ద్రస్త్వా సోమో ధూపయతు, నక్షత్రాణి త్వా సుప్రజాత్వాయ ధూపయన్తు, నక్షత్రాణాం త్వా దేవతాః సుమనసే ధూపయన్తు, అహోరాత్రాణి త్వా శాన్తయే ధూపయన్తు, ఋభవస్త్వా పుణ్యాయ కర్మణో ధూపయన్తు, సంవత్సరాస్త్వాఽఽయుషే బ్రహ్మవర్చసే బలాయ ధూపయన్తు, ప్రజాపతిస్త్వా సుప్రజాత్వాయ ధూపయతు, అశ్వినౌ త్వాఽఽరోగ్యాయ దీర్ఘాయుష్ట్వాయ సహసే శేవ(శ్రేయ)సే ధూపయతామ్, మాతరస్త్వా స్నిహో ధూపయన్తు, పితరస్త్వా తనోరచ్ఛేదాయ స్వధాయై ధూపయన్తు, కుమారస్త్వా కౌమారాయ వసవే ధూపయతు, శాఖస్త్వా యౌవనాయ ధూపయతు, విశాఖస్త్వా మధ్యాయ వయసే ధూపయతు నైగమేషస్త్వా జరసే ధూపయతు, సర్వే త్వా దేవా దివ్యాయ ధామ్నే ధూపయన్తు, సర్వే త్వా ఋషయో బ్రహ్మవర్చసాయ ధూపయన్తు, సర్వాస్త్వా నద్యః సుపీతాయ ధూపయన్తు, సర్వే త్వా పర్వతాః స్థైర్యాయ

**ధూపయన్తు, సర్వాస్త్వౌషధో ఉన్నాద్యాయ ధూపయన్తు, సర్వే త్వా వనస్పతయః సువ్రతానాం శ్రేష్ఠ్యాయ ధూపయన్తు, సర్వే త్వా పశవః శక్త్యై శాన్త్యై ధూపయన్తు, సత్యేవ త్వా ధూపయామ్యృతేన త్వా ధూపయామ్యృతసత్యాభ్యాం త్వా ధూపయామి, నమో దేవేభ్య ఇతి జపేత్। ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥**

**(ఇతి కల్పస్థానే) ధూపనకల్పః ॥**

అగ్నికి ధూపము, బ్రహ్మకు ధూపనం, శివుడికి ధూపనం, వసువులకు ధూపం, రుద్రునకు ధూపం, ఆదిత్యునకు ధూపము, మరుతమునకు ధూపము, సాధ్యదేవతకు ధూపము, ఋగ్ దేవతకు ధూపము, విశ్వ దేవతకు ధూపము, సర్వదేవతలకు ధూపము, ఛందమునకు ధూపము, పృథ్వికి ధూపము, అంతరిక్షమునకు ధూపము, ధౌన్యకు ధూపము, దిశలకు ధూపనం, దిశాధిపతికి ధూపనం, జల దేవతలకు ధూపనం, శివునకు ధూపము, మిత్ర, సవిత, సూర్య ఆదిత్యులకు ధూపనం సోమమను చంద్రునకు ధూపము, నక్షత్రములకు ఉత్తమ సంతానంకై ధూపం నక్షత్ర దేవతలకు ఉత్తమ మనస్సుకొరకై ధూపనం, పగలు, రాత్రి శాంతికై ధూపనం, రుభు దేవతకు పుణ్య కర్మ కొరకై ధూపం, సంవత్సరము ఆయువు, బ్రహ్మతేజస్సు బలము కొరకు ధూపనం, ప్రజాపతికి ఉత్తమ సంతానమునకై ధూపనం అశ్వదేవతకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు బలము శ్రేయస్సు కొరకు ధూపనం. మాతృదేవతకు స్నేహము కొరకై ధూపనం, పితృదేవతకు శరీర అక్షతకు అన్నం కొరకై ధూపనం. కార్తికేయునకు కుమార అవస్థ సంపత్తునకై ధూపనం, విశాఖకు మధ్యమ వయస్సునకై ధూపనం, నైగమేషమునకు జరానాశం కొరకు ధూపనం, సమస్త దేవతలకు దివ్య తేజస్సుకై ధూపనం సర్వఋషులకు బ్రహ్మవర్చస్సుకై ధూపనం, సమస్త నదులకు ఉత్తమ పానమునకై ధూపనం, సమస్త పర్వతములకు స్థైర్యం కొరకు ధూపనం, సమస్త ఔషధులకు అన్నం కొరకై ధూపనం, సమస్త వనస్పతులకు ఉత్తమ వ్రతముల శ్రేష్టమునకై ధూపనము. సమస్త పశువులకు శక్తి, శాంతి కొరకు ధూపనం, సత్యముద్వారా ధూపనం, ఋతువు ద్వారా ధూపనం, ఋతువు, సత్యం ద్వారా ధూపనం చేయుచున్నాను. సమస్త దేవతలకు నమస్కారం అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

ధూపన కల్పాధ్యాయం సమాప్తం -

# లశున కల్పాధ్యాయః

**అథాతో లశునకల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనం లశునకల్పం వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**హుతాగ్నిహోత్రమాసీనం గఙ్గాద్వారే ప్రజాపతిమ్।**
**పప్రచ్ఛ స్థవిరః కాలే ప్రజానాం హితకామ్యయా ॥ 3 ॥**

అగ్ని హోత్రునికి ఆహుతిచ్చి గంగాద్వారమున స్థితమైన ప్రజాపతి కశ్యపునితో జ్ఞాని వృద్ధ జీవకుడు లోక కళ్యాణార్థమై ఉచిత కాలములో క్రింది ప్రశ్నలు వేసెను.

**భగవంల్లశునోత్పత్తిం ప్రయోగం చోపయోజనే।**
**శ్రోతుమిచ్ఛామికాలం చ రోగాన్, యేషు న యేషు చ ॥ 4 ॥**

**వ్యాపదశ్చాస్య కాః సన్తి, కి చ తాసాం చికిత్సితమ్।**
**అన్నపానం చ కిం తత్ర, పరిహారః ఫలం చ కిమ్ ॥ 5 ॥**

ఓ భగవాన్! నేను లశునం యొక్క ఉత్పత్తి, ప్రయోగం, ఉపయోగం, కాలమును తెలిసికొనగోరుచున్నాను. దీనిని ఏ రోగములలో ప్రయోగించవలెనో వేటిలో ప్రయోగించకూడదో, దీని ప్రయోగముచే ఏ ఉపద్రవములు కలుగును వీటి చికిత్స ఏమి? లశున ప్రయోగ కాలములో ఏ ఆహారం సేవించవలెను? అపుడు పథ్యమేమి? మరియు దాని ఫలితమేమి?

ఇతి పృష్టః స శిష్యేణ మునిరాహ ప్రజాహితమ్ ।
శృణు సౌమ్య ! యథోత్పన్నం లశునం ససరాయణమ్ ॥ 6 ॥

ఈ విధముగ శిష్యుని ద్వారా ప్రశ్నించబడిన మహర్షి కశ్యపుడు లోక కళ్యాణార్థమై జవాబిచ్చెను. ఓ సౌమ్యుడా! లశున ఉత్పత్తి గురించి శ్రద్ధగా వినుము.

న లేభే గర్భమిన్ద్రాణీ యదా వర్షశతాదపి ।
తదైనాం ఖాదయామాస శక్రోఽమృతమితి శ్రుతిః ॥ 7 ॥

సవ్యేన పరిరభ్యైనాం బాహునాం చారుణా స్విహా ।
వ్రీడన్తీం సాన్త్వయన్ దేవీం పతిర్భార్యామపాయయత్ ॥ 8 ॥

తస్యాస్తు సౌకుమార్యేణ హ్రియా చ పతిసన్నిధౌ ।
అమృతస్య చ సారత్వాదుద్గార ఉదయద్యదా ॥ 9 ॥

యదృచ్ఛయా చ గామాగాదమేధ్యే నిపపాత చ ।
తతోఽబ్రవీచ్ఛచీమిన్ద్రో బహుపుత్రా భవిష్యసి ॥ 10 ॥

ఏతచ్చాప్యమృతం భూమౌ భవిష్యతి రసాయనమ్ ।
స్థానదోషాత్తు దుర్గన్ధం భవిష్యత్యద్విజోపగమ్ ॥ 11 ॥

లశునం నామతస్తచ్చ భవిష్యత్యమృతం భువి ।
ఏవమేతత్ సముత్పన్నం, శృణు తస్య క్రియావిధిమ్ ॥ 12 ॥

100 సంవత్సరములవరకు ఇంద్రాణికి గర్భము రానపుడు ఇంద్రుడు ఆమెకు అమృత పానం చేసెను. ఇంద్రుడు సిగ్గుపడుచున్న పత్ని శచీదేవిని తన సుందర బాహుభుజములతో స్నేహ పూర్వకముగా దరిచేర్చి సాంత్వనము చెబుతూ అమృతం త్రాగించెను. ఇంద్రాణి సుకుమారి అగుటచే పతి సమక్షంలో లజ్జాన్వితురాలై అమృతసార కారణముచే త్రేన్పు వచ్చినది. లద్వార ఆ అమృతము భూమిపై అపవిత్ర స్థానంలో పడినది. అపుడు ఇంద్రుడు ఇంద్రాణితో బహుసంతానం కలదానివి అగుదువు ఈ అమృతం కూడా భూమిపై రసాయన రూపములో ఉత్పన్నం అగును. కాని స్థాన దోషం చే ఇది దుర్గంధయుక్తంగా ఉండును. మరియు బ్రాహ్మణులు సేవించరు. మరియు ఆ అమృతం లశునం అను పేరుతో ప్రసిద్ధి చెందినది. ఈ విధంగా లశునం ఉత్పన్నం అయినది.

ఇపుడు దాని కర్మను వినుము.

**రసోఽస్య బీజే కటుకో నాలే లవణతిక్తకౌ ।**
**పత్రాణ్యస్య కషాయాణి, విపాకే మధురం చ తత్ ॥ 13 ॥**

దీని బీజములు కటురసం, పుష్పనాళం లవణ తిక్తరసం, పత్రములు కషాయరసముగా ఉండును. విపాకం మధురం.

**స్వాదుస్తిక్తః కటుశ్చాత్ర యథాపరపరోత్కటాః ।**
**స్వాదుత్వాద్గురు సస్నేహం బృంహణం లశునం పరమ్ ॥ 14 ॥**

దీనిలో మధుర తిక్తకటు రసములు క్రమంగా బలంగా ఉండును. మధురంచే గురు, స్నేహయుక్తంగా ఉండుటచే లశునం అత్యంత బృంహణం.

**రససాధారణత్వాచ్చ సాధారణరుజాపహమ్ ।**
**ఆయుష్యం దీపనం వృష్యం ధన్యమారోగ్యమగ్నిమమ్ ॥ 15 ॥**

**స్మృతిమేధాబలవయోవర్ణచక్షుః ప్రసాదనమ్ ।**
**ముఖసౌగన్ధ్యజననం స్రోతసాం చ విశోధనమ్ ॥ 16 ॥**

**శుక్రశోణితగర్భాణాం జననం హ్రీనిషేధయోః ।**
**సౌకుమార్యకరం కేశ్యం వయసః స్థాపనం పరమ్ ॥ 17 ॥**

మిగిలిన సాధారణ రసముల వలన సాధారణ రోగములను నష్టం మొందించును. ఇది ఆయుష్యం, దీపనం, వృష్యం, ధన్యం, ఆరోగ్యకరం, స్మృతి, మేధా, బలం, అవస్థ, వర్ణవృద్ధి కరం, చక్షుష్యం. ముఖ దుర్గంధం ను నశింపచేసి సుగంధంను కలిగించును. స్రోతోశోధనం శుక్ర, శోణిత, గర్భములను వృద్ధి పొందించును. లజ్జ మరియు నిషేధంను పుట్టించును. సుకుమారత్వంను కలిగించును. వెంట్రుకలకు హితకరం. వయస్థాపనం.

**అమృతోద్భూతమమృతం లశునానాం రసాయనమ్ ।**
**దన్తమాంసనఖశ్మశ్రుకేశవర్ణవయోబలమ్ ॥ 18 ॥**

**న జాతు భ్రశ్యతే జాతం నృణాం లశునఖాదినామ్ ।**
**న పతన్తి స్తనాః స్త్రీణాం నిత్యం లశునసేవనాత్ ॥ 19 ॥**

**న రూపం భ్రశ్యతే చాసాం న ప్రజా న బలాయుషీ।**
**(ఇతి తాడపత్ర పుస్తకే 169 తమం పత్రమ్)**
**సౌభాగ్యం వర్ధతే చాసాం దృఢం భవతి యౌవనమ్ ॥ 20 ॥**

అమృతం నుండి ఉత్పన్నం అయిన ఈ లశునం అమృత రసాయనం. లశునం సేవించువారికి ఉత్పన్నం అగు దంతములు, మాంస, నఖ, స్మశ్రు, కేశ, వర్ణ, అవస్థ, బలం ఎపుడూ క్షీణింపవు, లశునం సేవించు స్త్రీల స్తనములు ఎపుడు శిథిలం నొందవు. కిందికి జారవు. స్త్రీ రూపం, సంతానం బలం ఆయువు క్షీణింపవు. వారి సౌభాగ్యం వృద్ధి చెంది. యవ్వనవంతులుగా ఉండును.

**ప్రమదా௨తివిధాయాపి లశునైః ప్రాప్నుతే మృజామ్।**
**నచైనాం సంప్రబాధన్తే గ్రామ్యధర్మోద్భవా గదాః ॥ 21 ॥**

స్త్రీలు లశునమును అత్యధికంగా సేవించినా కూడా శుద్ధముగా ఉందురు. వారికి మైథునం వల్ల ఉత్పన్నమగు రోగములు రావు.

**కటిశ్రోణ్యఙ్గమూలానాం న జాతు వశగా భవేత్।**
**న జాతు బన్ధ్యా భవతి న జాత్వప్రియదర్శనా ॥ 22 ॥**

లశునం సేవించుటచే స్త్రీలకు కటి శ్రోణి ఇతర అంగముల రోగములు రావు. స్త్రీలు ఎప్పుడూ వంధ్య, అప్రియదర్శనులు కారు.

**దృఢమేధావిదీర్ఘాయుర్దర్శనీయప్రజా భవేత్।**
**అశ్రాన్తో గ్రామ్యధర్మేషు శుక్రధాశ్చ భవేన్నరః ॥ 23 ॥**

లశునమును సేవించుటచే పురుషులు కూడా దృఢము, మేధావి, దీర్ఘాయువు, దర్శనీయం సంతాన యుక్తంగా ఉందురు. మైథునం నందు అలసిపోరు శుక్రధారణం అగును.

**యావతీభిశ్చ సమియాత్తావత్యో గర్భమాప్నుయుః।**
**నీలోత్పలసుగన్ధిశ్చ పద్మవర్ణశ్చ జాయతే ॥ 24 ॥**

ఎంతమంది స్త్రీలతో మైథునం చేయుదురో వారందరికీ గర్భం వచ్చును. గర్భం కూడా నీలకం వలె సుగంధం, పద్మవర్ణముగా ఉండును.

గాత్రమార్దవమాప్నోతి కణ్ఠమాధుర్యమేవ చ ।
గ్రహణీదోషశమనం పరం కాయాగ్నిదీపనమ్ ॥ 25 ॥

దీని సేవనచే శరీరం మృదువుగా, కంఠం మధురముగా ఉండును. గ్రహణీ దోషములు శమించును. జాఠరాగ్ని ప్రదీప్తి చెందును.

చ్యుతభగ్నాస్థిరోగేషు సర్వేష్వనిలరోగిషు ।
పుష్పరేతోభ్రమే కాసే కుష్ఠరోగేషు సర్వశః ॥ 26 ॥

క్రిమిగుల్మకిలాసేషు కణ్డ్వాం విస్ఫోటకేషు చ ।
వైవర్ణ్యతిమిరశ్వాసనక్తామాన్ధ్యాల్పభోజనే ॥ 27 ॥

జీర్ణజ్వరే విదాహే చ తృతీయకచతుర్థకే ।
స్రోతసాముపఘాతేషు గాత్రజాడ్యోపశోషయోః ॥ 28 ॥

అశ్మరీమూత్రకృచ్ఛ్రేషు కుణ్డలేఽథ భగన్దరే ।
ప్రదర ప్లీహశోషేషు పాణ్డుల్యే వాతశోణితే ॥ 29 ॥

లశునాన్యుపయుఞ్జీత మేధాగ్నిబలవృద్ధయే ।
ముచ్యతే వ్యాధిభిః క్షిప్రం వపుశ్చాధికమాప్నుతే ॥ 30 ॥

లశునము ప్రయోగము చేయదగు రోగములు - అస్థిచ్యుతము, అస్థి భగ్నము, అన్యఅస్థి రోగములు, సమస్త వాత రోగములు, ఆర్తవరోగములు వీర్య సంబంధ రోగములు, భ్రమ, కాస, కుష్ఠ వ్యాధి, కృమి, గుల్మ, కిలాస, కండు, విస్ఫోటకం, వివర్ణత, తిమిర, శ్వాస, నక్తాంధ్య, అల్ప భోజనం, జీర్ణజ్వరం, విదాహం, తృతీయక, చతుర్థక, చాతుర్థక, సంతతజ్వరములు, స్రోతావరోధం, జడత్వం, ఉపశోష, అశ్మరీ, మూత్రకృచ్ఛ్రము, కుండలము భగంధరము, ప్రదరము, ప్లీహరోగములు, శోష, పాండుత, వాతరక్త, మొదలగు రోగములలో మేధ, అగ్ని, బలవృద్ధికొరకు లశునమును ప్రయోగించవలెను. దీనివలన రోగి శీఘ్రముగా రోగముక్తుడగును శరీరము వృద్ధి కలుగును.

నాన్యత్రచ్ఛ్లైష్మికే వ్యాధౌ పైత్తికే వా ప్రయోజయేత్ ।
ప్రాసిక్తః స్థవిరోఽనగ్నిః సూతికా గర్భిణీ శిశుః ॥ 31 ॥

**ఆమే జ్వరేఽతిసారే చ కామలాయాం తథాఽర్శసి ।**
**ఊరుస్తమ్భవిబన్ధేషు గలవక్త్రరుజాసు చ ॥ 32 ॥**
**సద్యోవాన్తే విరిక్తే చ కృతనస్యే విశోషితే ।**
**తృష్ణాచ్ఛర్దిపరీతేషు హిక్కాశ్వాసాతివృద్ధిషు ॥ 33 ॥**
**అధృతివ్యసహాయేషు దరిద్రేషు దురాత్మసు ।**
**దత్తబస్తినిరూహేషు లశునం న ప్రయోజయేత్ ॥ 34 ॥**

లశున ప్రయోగము చేయకూడని రోగములు : కఫపిత్త రోగములు, శరీరహ్రాసం, వృద్ధావస్థ, అగ్నిమాంద్యము, సూతిక, గర్భం, శిశు ఆమరోగములు, జ్వరము అతిసారము, కామల, అర్శస్సు, ఊరుస్తంభం, విబంధం, గళముఖరోగములు, సద్యోవాంత, విరిక్త, శిరోవిరేచనం, శోష, తృష్ణ, ఛర్ది, హిక్క, శ్వాస, ధైర్య రహిత అసహాయం, దరిద్ర దురాత్మ రోగి, వస్తినిరూహవస్తిచేసిన వారికి లశునమును ప్రయోగించకూడదు.

**అక్షీణాగ్నిబలానాం తు సర్వరోగేషు శస్యతే ।**
**పౌషే, మాఘేఽథవా మాసే లశునాన్యుపయోజయేత్ ॥ 35 ॥**

ఎవడి జఠరాగ్ని బలము క్షీణింపదో వారికి సర్వరోగములలో లశునం ప్రయోగించవచ్చును. పుష్య మాఘ మాసములలో ఆయుష్కాపనం కోరువారు హృద్యమగు పొట్టు తీసిన లశునంను వాడవలెను.

**వయస్థాని సుహృద్యాని నిస్తుషాణ్యవిశోధితమ్ ।**
**కాయాగ్నికాలసాత్మ్యేన మాత్రా స్యాన్నియమోఽపి చ ॥ 36 ॥**

దీని మాత్ర, సేవనా నియమము జఠరాగ్ని, కాలము, సాత్మ్యమును అనుసరించి ఉండును.

**చతుష్పలీ భవేన్మాత్రా లశునానాం కనీయసీ ।**
**షట్పలీ మధ్యమా, శ్రేష్ఠా పలాష్టౌ చ దశాథ వా ॥ 37 ॥**

లశునం యొక్క లఘు మాత్ర 4 పలములు, మధ్యమ మాత్ర ఆరు పలములు, ఉత్తమ మాత్ర 8 లేక 10 పలములు.

శతం షష్టిః శతార్ధం చ మాత్రాః స్యుర్గణితేష్వపి ।
శుష్కేషు బద్ధబీజేషు, పలవద్ధరితేషు తు ॥ 38 ॥
అథవా యావదుత్సాహం భక్షయేదపి మూర్ఛితః ।

శుష్క మరియు బద్ధ బీజలశునము సంఖ్యానుసారము శ్రేష్ఠమాత్ర నూరు, మధ్యమ మాత్ర 60, నికృష్ట మాత్ర 50, కాని ఆర్ద్ర లశున మాత్ర బలానుసారముగా ఉండును. లేదా ఎప్పటి వరకు ఉత్సాహముగా తినునో, తినుచూ, తినుచు రోగి మూర్ఛ వచ్చునంత వరకు తినవచ్చును.

పుణ్యేఽహని నరో (ధీరో) లశునానుపచారయేత్ ॥ 39 ॥
బహ్వగ్నికే నిరుద్వేగం నివాతశరణః సుఖీ ।
మార్గకౌశేయకార్పాసకోపయా(?) జినకమ్బలైః ॥ 40 ॥
వాసోభిర్నిర్మలైర్యుక్తో భృశం చాగరుధూపితైః ।
ధూపైశ్చాన్యైశ్చ యుక్తః స్యాన్నిత్యం (విధృత) పాదుకః ॥ 41 ॥
లశునాన్యానయేదన్యస్త్వథాన్య ఉపకల్పయేత్ ।
పత్రాణి వర్జయేదేషాం బీజం నాలం చ కల్పయేత్ ॥ 42 ॥
సూక్ష్మచ్ఛిన్నాని కృత్వా చ సర్పిషా ప్లావయేద్భృశమ్ ।
హైయఙ్గవీనం తు ఘృతం తైలం బాలోచితం నవమ్ ॥ 43 ॥
ప్లావనం యావదుత్సాహం తిష్ఠేయుశ్చాప్లుతాన్యపి ।
ద్విత్రిపఞ్చదశాష్టాహం ప్రశస్తస్నేహభావితమ్ ॥ 44 ॥
ఆత్మచిన్తామనుస్వాపం దన్తకాష్ఠం వివర్జ్య చ ।
జీర్ణాహారః సుఖోత్థాయీ బ్రాహ్మణాన్ స్వస్తివాచ్య చ ॥ 45 ॥
అసిత్వా భక్షయేత్తాని సేవ్యముష్ణోదకం సదా ।
ఉపదేశేఽపి దాతవ్యమార్ద్రకం విశ్వభేషజమ్ ॥ 46 ॥
కేసరం మాతులుఙ్గానామథ వా జీవదాడిమమ్ ।
మూలకం వర్జయిత్వా చ దద్యాద్ధరితకాన్యపి ॥ 47 ॥

లశునం సేవించు విధానం - పుణ్యదినములలో అగ్ని దీప్తమున్నపుడు ధీరుడైన మనిషి లశునం సేవించవలెను. ఆ సమయంలో రోగి ఉద్వేగ రహితముగా ఉండి,

నివాతస్థానం నందు సుఖ పూర్వకముగా మృగ చర్మం, పట్టు, నూలు, కంబళి యుక్తముగా నిర్మల వస్త్రం కలిగి అగరుతో ధూపనం చేసుకొని నిత్యం పాదుకలు ధరించి ఉండవలెను. లశునం గ్రహించు వ్యక్తి ఒకరు మరియు దానిని శుద్ధం చేయు వ్యక్తి వేరొకరు ఉండవలెను. దాని ఆకులు తీసివేసి, బీజము మరియు నాళము చిన్న చిన్న ముక్కలుగా చేసి, ఘృతంలో వేయించవలెను. దీనిని రోగిని అనుసరించి వెన్న లేదా నవీన తైలంను ఉపయోగించవలెను. నెయ్యిలో వేయించినప్పుడు అవిసూనె అడుగు భాగమునకు చేరునంతవరకు వేయించవలెను. శరీరం బాగా స్నేహనం అయిన తర్వాత ఆవశ్యకతానుసారం, రెండు, మూడు, ఐదు, పది, ఏడు, పదిహేను దినములవరకు ఆత్మచింతనం చేసిన తర్వాత పగటి నిద్ర త్యజించి దంతధావనం తర్వాత పూర్వ ఆహారం జీర్ణం అయిన పిదప సుఖపూర్వకముగా శయనం నందు కూర్చొని బ్రాహ్మణులకు స్వస్తివాచకం చెప్పి సేవించవలెను. ఎల్లప్పుడు ఉష్ణ జలంనే సేవించవలెను. కూరగాయలు, అల్లం, శుంఠి, నాగకేసరం, జీవనీయగణద్రవ్యములు, దాడిమ, ఇవి కలిపి సేవించవలెను. ఉల్లంగి తప్ప మిగిలిన హరిత వర్గం అంతయు సేవించవచ్చును.

**అజ్ఞానామపి భృష్టానాం చూర్ణం స్యాదవచూర్ణనమ్ ।**
**త్వక్పత్రశుంఠీమరిచసూక్ష్మైలాజాతిమిశ్రితమ్ ॥ 48 ॥**
**లవణాన్యపి సర్వాణి లాభతస్తత్ర చూర్ణయేత్ ।**

వేయించిన లశునంలో దాల్చిన, తేజపత్ర, శుంఠి, మరిచ, ఏల, జాజికాయ, మొదలగునవి యథాలభ్యంగా చూర్ణం చేసి ప్రయోగించవలెను.

**సుజాతం మద్యమప్యస్య యుక్తితః సముదానయేత్ ॥ 49 ॥**

బాగా సిద్ధమైన మద్యం కూడా యుక్తి పూర్వకంగా సేవించవలెను.

**లశునాన్యన్తరా ఖాదేత్ పిబేన్మద్యం తథాఽన్తరా ।**
**సుఖమగ్నిముపాసీనో భక్షయేత్తృప్తయే శనైః ॥ 50 ॥**

సుఖపూర్వకంగా అగ్నిదగ్గర కూర్చొని, లశునము, మద్యము మధ్యమధ్యలో సేవించవలెను. ఈ విధంగా తృప్తి పొందునంత వరకు సేవించవలెను.

**ఉష్ణోదకం వా మద్యం వా శృతం వాఽనుపిబేత్ పయః ।**
**హేత్వగ్నిరోగసాత్మ్యజ్ఞో ద్వితీయం న చ భక్షయేత్ ॥ 51 ॥**

తర్వాత ఉష్ణజలము, మద్యము, వేడి చేసిన పాలు తాగవలెను. రోగ హేతువులు జఠరాగ్ని, రోగం, సాత్మ్యము తెలిసికొను వ్యక్తి ఏ ఇతర వస్తువునూ సేవించకూడదు.

తతః కలాయచూర్ణేన హస్తముష్ణోదకేన చ।
(ఇతి తాడపత్రపుస్తకే 170తమం పత్రమ్)
ప్రక్షాల్య ముఖమోష్ఠౌ చ గురుప్రావరణోఽగ్నిమాన్ ॥ 52 ॥
తామ్బూలపత్రం సస్వాకం (?) సజాతీకటుకాఫలమ్।
లవఙ్గపుష్పకర్పూరకక్కోలకఫలాన్వితమ్ ॥ 53 ॥
నిష్ఠీవన్ ధారయేదాస్యే న చ నిద్రాం దివా భజేత్।
తేనాస్య విలయం శ్లేష్మా యాతి మూర్ఛా చ శామ్యతి ॥ 54 ॥
సౌగన్ధ్యం జాయతే చాస్య దౌర్గన్ధ్యం చ వినశ్యతి।
తృషితస్తు పిబేదుష్ణం దీపనీయశృతం జలమ్ ॥ 55 ॥
అత్యన్తపైత్తికో వాఽపి కదుష్ణం పాతుమర్హతి।
శృతం ముస్తకశుణ్ఠీభ్యాం సశుణ్ఠీబాలకేన వా ॥ 56 ॥
శుణ్ఠ్యా వా కేవలం కోష్ణం నిశి పీత్వా సుఖం స్వపేత్।
ఏతేన విధినా ఖాదేత్ పక్షం మాసమృతుం తథా ॥ 57 ॥
త్రిమాసం హైమనం వాఽపి చతురో వా జితేన్ద్రియః।
ద్రవ్యమాసాద్య రోగం చ యథాకాలం ప్రయోజయేత్ ॥ 58 ॥
రూక్షాణి తు న భక్ష్యాణి తాని పిత్తభయాద్బుధైః।
అన్నమప్యల్పశో దేయం శృణు యాదృశకం హితమ్ ॥ 59 ॥

తర్వాత బఠాణాల పిండి ఉష్ణజలముతో చేతులు ముఖం ఓష్టములు ప్రక్షాళనం చేసికొనవలెను. భారీ వస్త్రములను ధరించి అగ్నిని సేవించవలెను. సస్వాత, జాజికాయ, కటుకీ, లవంగము, కర్పూర, తక్కోల ఫలములు, మొదలగు మసాల వస్తువుల యుక్తమగు పానమును ముఖములో ధారణం చేయవలెను. మొదటి సారి ఉమ్మివేయవలెను. దివాస్వప్నం చేయకూడదు. తద్వార శ్లేష్మము విలీనమై మూర్ఛ శాంతించును. ముఖ దుర్గంధం నష్టం అయ్యి సుగంధితమగును.

దప్పి వేసినపుడు దీపనీయ ద్రవ్య సిద్ధ జలపానం చేయువలెను. అధికంగా పిత్త ప్రకోపం అయినచో కొంచెం ఉష్ణజలం త్రాగివచ్చును. ముస్త, శుంఠి, నేత్రబాల కేవలం శుంఠి ద్వారా పక్వమైన ఉష్ణ జలంను రాత్రియందు త్రాగి శయనించవలెను. ఈ విధంగా ఒక పక్షం ఒక మాసం సంపూర్ణరుతువు దీనిని సేవించవలెను. లేదా హేమంతఋతువులో మూడు లేక నాలుగు మాసములు జితేంద్రియుడై రోగి కాలానుసారం సేవించవలెను. బుద్ధిమంతుడైన వ్యక్తి పిత్త ప్రకోపభయిముచే రూక్షపదార్థంలను సేవించకూడదు. హితకరమైన అన్నం కూడ కొంచెం కొంచెం ఏ విధంగా సేవించవలెనో చెప్పెదను వినుము.

**కపాలభృష్టవక్వాః స్యుర్యవగోధూమముణ్డకాః ।**
**రూక్షాః సుగన్ధయో హృద్యాః పూపటా లవణైర్యుతాః ॥ 60 ॥**
**శాలీనాం పోలికాశ్శ్రేష్ఠా ముద్గకుల్మాషసంస్కృతిః ।**
**సక్తుపిణ్డ్యః సులవణాః కుస్నేహాః పఙ్క్తిపట్టితాః ॥ 61 ॥**
**లావైణతిత్తిరిశశకపిఞ్జలచకోరకాః ।**
**మాంసార్థం జాఙ్గలాశ్చాన్యే విఘేయా మృగపక్షిణః ॥ 62 ॥**
**అభ్యుష్ణాః సంస్కృతానమ్లలవణస్నేహవేషణైః ।**
**మాంసం శస్తం ఫలామ్లం వా కోలామలకదాడిమైః ॥ 63 ॥**
**నామ్లకో దాడిమే సిద్ధశ్చాఙ్గేర్యామలకేన వా ।**
**బుర్బు(?)ర్వృషస్య వా పుష్పమథవా బాలమూలకమ్ ॥ 64 ॥**

సుగంధితము, హృద్యం, లవణయుక్త వ్యంజనములను మట్టికుండ పెంకులో వేయించిన యవలు, గోధుమలతో చేసిన రొట్టెలు శాలి ధాన్యంతో చేసిన రొట్టెలు పెసలు ఉలవలతో చేసిన పదార్థములు లవణయుక్తముగా అల్పస్నేహం తో చేసిన 5 రేకలు కల పిండమును ఇవ్వవలెను. లావుక పక్షి, ఏణ (మృగవిశేషం) తిత్తిరి పక్షి, కుందేలు, కపింజలము, చకోరము, మొదలగు జాంగల పశుపక్షుల మాంసం ఇవ్వవలెను. మరియు మాంసం వేడిగా మలినరహితంగా లవణ సహితంగా మసాల రేగు, ఉసిరిక, దాడిమతో సంస్కృతం చేసినదై ఉండవలెను. దాడిమ, చాంగేరి, ఆమలకితో సిద్ధం చేసిన వృష్యపుష్పం బలామూలముతో ప్రయోగించవలెను.

**యః స్నేహం బహు భుఞ్జీత రూక్షాన్నం తస్య శస్యతే ।**
**అల్పస్నేహాశినో భోజ్యం సుస్నిగ్ధం తు నిధాపయేత్ ॥ 65 ॥**

స్నేహం అధికముగా సేవించువారికి రూక్ష ఆహారం ఇవ్వవలెను. ఎవరయితే అల్పంగా స్నేహం వాడతారో వారికి స్నిగ్ధ భోజనం ఇవ్వవలెను.

**కుష్ఠీ శ్వాసీ తమీ కాసీ ప్రమేహీ వాతకుణ్డలీ ।**
**ధ్యాయీ ప్లీహ్యార్శసో గుల్మీ భక్షయేయువినాఽమ్భసా ॥ 66 ॥**

కుష్ఠ, శ్వాస, తమకశ్వాస, కాస, ప్రమేహ, వాతకుండల, ప్లీహ, అర్శస్సు, గుల్మ రోగములకు లశునంతో పాటు జలం ఇవ్వకూడదు. లశున సేవానంతరం కొన్ని రోజుల వరకు యూష సేవనం చేయవలెను.

**భక్షితాన్తే తతో యూషం విదధ్యాత్ పానభోజనే ।**
**లశునానాం పలం పిష్టం ద్విపలం దాడిమస్య చ ॥ 67 ॥**

**ద్విపలం ద్విపల దద్యాన్మాంసస్య ఘృతతైలయోః ।**
**సువేషణం సులవణం సోష్ణం క్షుధితమాశయేత్ ॥ 68 ॥**

ఆకలి వేసినపుడు లశునము, దానిమ్మ, మాంసం, ఘృతము, తైలము ప్రత్యేకం రెండు పలములు కలిపి దంచి మసాలా, లవణం కలిపి వేడివేడిగా సేవించవలెను.

**శాలిషష్టికగౌరాణాం భక్తం తేనాల్పశో భజేత్ ।**
**త్ర్యహం సదధితక్రం తు యూషమస్యోపపాదయేత్ ॥ 69 ॥**

**తతస్త్ర్యహే సశుక్తం తు ముద్గమణ్డాద్యతః పరమ్ ।**
**న పర్యుషితమశ్నీయాద్యూషం నిత్యం తు సాధయేత్ ॥ 70 ॥**

శాలి, షష్టిక ధాన్యంతో చేసిన అన్నం కొంచెం కొంచెం మూడు రోజుల కొరకు తక్రం, దధితో తినవలెను. తరువాత యూషను సేవించవలెను. తరువాత 3 రో॥ వరకు శుక్తము, ముద్గమండ సేవించవలెను. పర్యూషిత పదార్థములను సేవించకూడదు. యూష కూడా తాజాగా వాడవలెను.

**విరుద్ధాని విదాహీని వర్జయేచ్చాకగోరసాన్ ।**
**అభిష్యన్దీని చాన్నాని మాంసం భక్ష్యేక్షవాణి చ ॥ 71 ॥**

**ఆధ్వానం మైథునం చిన్తాం శోకవ్యాయామశోషణమ్।**
**అహితం వర్జయేత్ సర్వం నివాతశయనాసనః ॥ 72 ॥**

**లశున సేవన తర్వాత అపథ్యం** – విరుద్ధం మరియు విదాహం ఉత్పన్నం చేయు శాకములు గోరసము (dairy products), అభిష్యంది, మాంసము, ఇక్షు వికారములు ఇవ్వకూడదు. మార్గగమనం, మైథునం చింత శోకం, వ్యాయామము, శరీర శోషణం చేయు సంపూర్ణ అహితకరములు త్యజించవలెను. నివాత స్థానంలో కూర్చొనుట, శయనం చేయవలెను.

**త్యజచ్ఛీతోపచారాంశ్చ లశునాన్యుపయోజయేత్।**
**శీతోపచారాత్ స్నేహాచ్చ జలోదరమవాప్నుయాత్ ॥ 73 ॥**

**లశునసేవన కాలంలో ఉపద్రవములు** - శీతల జలం సేవించకూడదు. సేవించినచో స్నేహస్వేదము చేసినచో జలోదరం కలుగును.

**స్నేహాదణ్డోపచారాచ్చ పాణ్డుశోఫరుజాభయమ్।**
**స్నేహాద్ గుర్వన్నపానాచ్చ గ్రహణీదోషకామలే ॥ 74 ॥**

స్నేహము, అండములు సేవించుట వలన రోగికి పాండు, శోఫ కలుగును. స్నేహము గురు అన్నపానములు సేవించుట వలన గ్రహణి వికారములు కామల కలుగును.

**కుమద్యమత్స్యగవ్యైస్తు జ్వరకుష్ఠక్షయాహతిః।**
**రూక్షేభ్యశ్చోష్ణకాలే చ సర్వపిత్తరుజాభయమ్ ॥ 75 ॥**

**శూలాతిసారసాధ్మానహృల్లాసచ్ఛర్ద్యరోచకాః।**
**హిక్కా విషూచికా శ్వాసనిద్రేఽన్యేఽత్రాప్యుపద్రవాః ॥ 76 ॥**

దూషిత మద్యం, చేపలు గోదుగ్ధం, మొదలగునవి సేవించుట చే జ్వరం, కుష్ఠ, క్షయ రోగములు కలుగును. రూక్షులకు ఉష్ణకాలంలో లశునం సేవించుట వలన సమస్త పిత్తరోగములు కలుగును. మరియు శూల, అతిసారం, ఆధ్మానం, హృల్లాసము, ఛర్ది, అరోచకము, హిక్కా, విషూచిక, శ్వాస, నిద్ర, మొదలగు ఉపద్రవములు కలుగును.

**ఉపద్రవప్రతీకారః కారయః స్వైః స్వైశ్చికిత్సితైః ।**
**ఛర్ద్యజీర్ణవిదాహేషు గౌరవే కఫసంభవే ॥ 77 ॥**

**లఙ్ఘయిత్వా యథాయోగం పథ్యాశీ పునరాచరేత్ ।**
**విరేకం వమనం నస్యం కుర్యాచ్చ కవలగ్రహాన్ ॥ 78 ॥**

**దేహవ్యాధిబలాపేక్షీ తీక్ష్ణాంస్త్వన్య వివర్జయేత్ ।**
**శ్రద్దధానో భవేద్ధీమాన్న త్వరేతోద్విజేత వా ॥ 79 ॥**

ఆయా చికిత్సల ద్వారా అగు ఉపద్రవములకు ప్రతీకారం చేయవలెను. ఛర్ది, అజీర్ణ, విదాహం, కఫప్రకోపము గురుత్వం చెందినచో ఆవశ్యకతానుసారంగా లంఘనం చేయించి, పథ్యసేవనచేసి దేహబలవ్యాధి అనుసారం విరేచనం, వమనం నస్యం, కవలగ్రహం ప్రయోగించవలెను. తీక్ష్ణవస్తువులను త్యజించవలెను. స్వాస్థత నందు విశ్వాసం ఉంచి శీఘ్రత ఉద్వేగంలను దూరంగా ఉంచవలెను.

**అథ పథ్యాశనే వృత్తే సప్తాహాత్ సర్వభోజినమ్ ।**
**నిరుపద్రవమాశ్వస్తం బలినం లశునాదినమ్ ॥ 80 ॥**

**పాయయేత్త్రిఫలాయుక్తం సర్పిః సలవణం త్ర్యహమ్ ।**
**( ఇతి తాడపత్రపుస్తకే 171 తమం పత్రమ్ ।)**
**న విహన్యాద్యథాఽఽహారః పక్వమన్నం చ భోజయేత్ ॥ 81 ॥**

తర్వాత పథ్య సేవనం ఒక వారంలో సంపూర్ణ భోజనం చేయవలెను. ఉపద్రవ రహితం అయిన బలవంతుడైన లశునం సేవించు వ్యక్తికి ఆశ్వాసనము నిచ్చి త్రిఫలా యుక్త ఘృతంలో లవణం వేసి 3 రోజులు త్రాగించవలెను. దీని మాత్ర ఆకలిని నశింపచేయకుండు నటుల మరియు భోజన మాత్రలో తక్కువ కాకూడదు. తరువాత పక్వాన్నం ఇవ్వవలెను.

**కాయే దోషోఽన్య యో లీనః స తేనాశు ప్రశామ్యతి ।**
**న చ స్నేహకృతో దోషః పశ్చాత్తం సంప్రబాధతే ॥ 82 ॥**

రోగి శరీరంలో లీనమైన దోషశేషములు ఈ విధానములో శీఘ్రంగా నశించును. స్నేహముచే ఉత్పన్నమైన దోషములు తిరిగి కష్టమును కలిగించవు.

**పామా విస్ఫోటకాః కణ్డూర్బాధిర్యం జాడ్యముత్తతే ।**
**ఏతే హ్యేతం ప్రబాధన్తే యద్యసౌ న విరిచ్యతే ॥ 83 ॥**

రోగికి విరేచనం చేయింపనిచో పామ, విస్ఫోటము, కండు, బాధిర్యం, జడత్వం, అంగ శుద్ధి కలుగును.

**తస్మాన్మృదువిరేకః స్యాత్రివృత్త్రిఫలయా ఘృతమ్ ।**
**విదధ్యాత్ సోష్ణలవణముమ చోష్ణోదకం పిబేత్ ॥ 84 ॥**

కావున త్రివృత్తు లేదా త్రిఫలాయుక్త ఘృతములో లవణం వేసి వేడి చేసి ఇచ్చినచో మృదువిరేచనం అగును. తరువాత ఉష్ణజలం అనుపానంగా ఇవ్వవలెను.

**గురుదేవాగ్నిపూజాశ్చ భక్షయన్ వర్జయేద్బుధః ।**
**స్నాత్వా సుగన్ధిర్ప్రృద్యాత్మా పూజయేద్ గురుదేవతాః ॥ 85 ॥**

లశునం సేవించునపుడు బుద్ధిమంతుడు గురువు, దేవదాయి, అగ్ని పూజించకూడదు. స్నానం చేసిన తర్వాత సుగంధ యుక్తమై ప్రసన్న ఆత్మతో గురువు దేవతాదులను పూజింపవలెను.

**అత ఊర్ధ్వం ప్రవక్ష్యామి లశునే శేషకర్మ యత్ ।**
**బీజాఢకం జలద్రోణే జర్జరీకృతమావపేత్ ॥ 86 ॥**

**జలానిత్యేఽగ్ని . . . (?)వా గోపయేత్ షష్టికేషు వా ।**
**అవ్యాధిరమరప్రఖ్యో జీవేద్వర్షశతం నరః ॥ 87 ॥**

**యావద్వర్షస్థితం ఖాదేత్తావద్వర్షశతాన్యపి ।**
**జహాతి చ త్వచం జీర్ణాం జీర్ణాం త్వచమివోరగః ॥ 88 ॥**

తర్వాత లశునం యొక్క శేష కర్మలను చెప్పెదను. ఒక ద్రోణ జలంలో ఒక ఆఢకము లశున బీజములను దంచివేసి అగ్నిపై పక్వం చేయవలెను. అపుడు షష్టిక ధాన్యం నందు ఉంచవలెను. దీని సేవన వలన మనిషి వ్యాధి రహితంగా అమరుడై 100 సంవత్సరములు జీవించును. ఎన్ని సంవత్సరముల వరకు దీనిని సేవించునో అన్ని వందల సంవత్సరముల వరకు రోగరహితమై అమరునితో సమానంగా జీవించును. ఏవిధంగా సర్పం పాత చర్మం వదలి కొత్త చర్మం ధరించునో

అదే విధంగా ఎంత పురాతనం అయిన ఘృతం సేవించుదురో అన్ని వందల సంవత్సరముల వరకు పాతత్వచను వదలి కొత్త త్వచను పొందుదురు.

**లశునానాం పలం నిత్యం పలే ద్వే వా ఘృతస్య తు ।**
**మధునః కిఞ్చిదవ స్యాత్తల్లీఢ్వాఽను పిబేత్ పయః ॥ 89 ॥**
**సంవత్సరమజీర్ణాన్తే భుఞ్జీత పయసౌదనమ్ ।**
**సోఽపి సర్వరుజాహీనః శతవర్షాణి జీవతి ॥ 90 ॥**

లశునం ఒక పలం, ఘృతం 2 పలములు. ఇందులో కొంచెం తేనె కలిపి అవలేహం చేసుకొని సేవించి తరువాత పాలు త్రాగవలెను. ఒక వర్షం వరకు భోజనం జీర్ణం అయిన తదుపరి పాలు అన్నం తినవలెను. తద్వార రోగరహితమై 100 సంవత్సరములు జీవించును.

**ఆమాని యో న శక్నోతి తస్య భృష్టాని సర్పిషి ।**
**పత్రపూపలికావచ్చ సంస్కృతాన్యుపయోజయేత్ ॥ 91 ॥**

ఎవరైతే ఆమలశునం సేవింపజాలరో వారు నెయ్యిలో వేయించి ఆకులతో పకోడీలు వలె సంస్కరించి తినవలెను.

**సిద్ధాని సహ మాంసైర్వా యవాగ్వా దాధికేన వా ।**
**నిమ్నదకాశ్చ శస్యన్తే నానాద్రవ్యోపసంస్కృతాః ॥ 92 ॥**

మాంసము, యవాగు, దధితో సిద్ధమైన నానాద్రవ్యములతో సంస్కరించి వాడవలెను. నిమందకం (పూర్తిగా పేరని పెరుగు)తో కలిపి వాడాలి.

**లశునానాం పలశతం జలద్రోణేషు పఞ్చసు ।**
**క్వాథయేద్ద్రోణశేషం తం పచేద్భూయో ఘృతాఢకే ॥ 93 ॥**
**ఆఢకం పయసో దద్యాద్గర్భం చేమం సమావపేత్ ।**
**లశునానాం పలశతం బీజానాం శ్లక్ష్ణసంస్కృతమ్ ॥ 94 ॥**
**దీపనం జీవనం వృష్యం యత్కించిత్ సర్వమావపేత్ ।**
**అక్షవద్ధశమూలం చ తత్ సిద్ధమవతారయేత్ ॥ 95 ॥**
**ఏతత్ పానే చ భోజ్యే చ హితం సమధుశర్కరమ్ ।**

100 పలముల లశునం, 5 ద్రోణముల జలంలో వేసి పక్వం చేయవలెను. ఒక ద్రోణం శేషంగా ఉన్నపుడు ఒక అఢకం ఘృతం కలిపి మళ్ళీ పక్వం చేయవలెను. ఇందులో ఒక ఆఢకం పాలు 100 పలములు సంస్కరించిన లశున బీజములు అన్ని దీపనీయ జీవనీయ వృష్య ఔషధములను కలిపి ఒక కర్షం విశము ' లములు కలిపి సిద్ధం చేసికొనవలెను. ఇందులో తేనె శర్కర కలిపి భోజన సమయంలో ప్రయోగించవలెను.

**తేనైవ విధినా తైలం బస్తికర్మణి శస్యతే ॥ 96 ॥**

పై విధంగానే తైలం సిద్ధం చేసి వస్తిని ఇవ్వవలెను.

**క్లీబవన్ధ్యాతివృద్ధానామపి వీర్యప్రజాప్రదమ్ ।**
**విరేకవమనద్రవ్యైః సంస్కృతే కుష్ఠముషణమ్ ॥ 97 ॥**

ఇది నపుంసకులకు, వంధ్య, అతి వృద్ధులకు కూడా వీర్యం సంతానం కలిగించును. విరేచన, వమన ద్రవ్యములతో సంస్కరించిన కుష్ఠముపై రోగులకు హితకరం.

**శ్విత్రనాడీక్రిమీణాం చ పానభోజనముక్షణో ।**
**ప్రయుక్తమారోగ్యకర గన్ధసర్పిరనుత్తమమ్ ॥ 98 ॥**

శ్విత్ర, నాడీవ్రణ, కృమిరోగములలో పానం, భోజనం, రాయిటకు గంధ సర్పి శ్రేష్ఠం అయినది.

**అథ గన్ధమహన్నామ ధనినాముపదిశ్యతే ।**
**యం దృష్ట్వా భజ్యతే శీఘ్రం సాక్షాదపి సదాగతిః ॥ 99 ॥**
**రోగానీకేన సహితః సహితశ్చ మరుద్గణైః ।**

ఇపుడు ధనవంతులకొరకు గంధమహాత వర్ణించబడును. తద్వారా రోగసమూహం మరుతగణంతో పాటు, సాక్షాత్తు వాయువు శీఘ్రముగా పలాయనం చెందును.

**లశునం న్యాయతః ఖాదేన్మకుటం రచయేదపి ॥ 100 ॥**
**కుర్యాల్లశునమాలాం చ శిరసః కణ్ఠయోరపి ।**
**బహిః ప్రావరణస్యాపి కుర్యాల్లశునకమ్బలమ్ ॥ 101 ॥**

**హస్తయోః పాదయోః కణ్ఠే బధ్నీయాద్గుచ్ఛితాన్యపి ।**
**అధస్తాద్వాససశ్చాపి విదధ్యాచ్ఛయనాశనే ॥ 102 ॥**
**దద్యాల్లశునచీరాణి గృహద్వారేషు సర్వశః ।**
**భార్యాణాం భ్రాతృపుత్రాణాం దాసీనాముపచారిణామ్ ॥ 103 ॥**
**సర్వేషామాత్మవత్ కుర్యాత్ కృతే గన్ధవరే బుధః ।**
**అన్నపానాని సర్వాణి కుర్యాల్లశునవన్తి చ ॥ 104 ॥**
**వాదయన్తు చ వాదిత్రం గాన్తు గీతాని చేచ్ఛయా ।**
**నటా భల్లాశ్చ మల్లాశ్చ దర్శయన్త్వాత్మశిక్షితమ్ ॥ 105 ॥**
**గన్ధమాల్యాన్నపానాని యథార్థముపకల్పయేత్ ।**
**దృష్ట్వా గన్ధమహం వాతో ద్వారాదేవ నివర్తతే ॥ 106 ॥**

లశునమును విధిపూర్వకముగా సేవించవలెను. లశునముతో కిరీటం చేసి ధరించవలెను. శిరస్సు, చెవుల యందు లశునంతో చేసిన దండలను వేసికోవలెను. కప్పుకొను దుప్పటి మరియు కంబలి యందు కూడా లశునంలు కుట్టి చేతులకు కాళ్ళకు, కంఠంనందు లశున గుచ్ఛములను కట్టుకొనవలెను. శయన ఆసనములపై పరుచు వస్త్రములపై కూడా లశునం పరచవలెను. ఇంటి ద్వారములకు లశునయుక్త వస్త్రములను వేలాడదీయవలెను. ఈ గంధవర కల్పములో భార్య, సోదరుడు, పుత్రులు, దాసి, ఉపచారికలు, అందరూ తన విధముగనే లశునవంతులను చేయవలెను. మనోల్లాసమునకై వాయిద్యము, గీతాలాపనం, నృత్యము, మల్లయుద్ధం మొదలగు విద్యాప్రదర్శనలు వీక్షించవలెను. గంధ ద్రవ్యములు మాలను అన్నపానములు, యధాశక్తిగా లశునయుక్తం చేయవలెను. ఈ గంధ మహతను చూసి వాయువు ద్వారం నుండే పలాయనం చేయును.

**దేవదారువనే భైక్షం చరతా ఛన్నరూపిణా ।**
**అవజ్ఞాతేన రుద్రేణ మునిభార్యా నిరీక్షితాః ॥ 107 ॥**
**తతస్తాసాం ప్రజా నాసీత్తతస్తాః శరణం యయుః ।**
**భద్రకాలీముమాం దేవః స చ తుష్టోఽబ్రవీద్వచః ॥ 108 ॥**

అయం గన్ధమహో నామ తం కురుధ్వమృషిస్త్రియః ।
సర్వరోగవినాశాయ బలరూపప్రజాకరమ్ ॥ 109 ॥
ఉన్మాదవిషశాపఘ్నం వాతానీకవిశాతనమ్ ।
అశ్మనీవ ధ్రువా లేఖా ప్రజా ఉ వశ్యం భవిష్యతి ॥ 110 ॥
తతస్తా బ్రహ్మవాదిన్యశ్చక్రుర్గన్ధమహం తదా ।
లేభిరే చేప్సితాన్ కామాఞ్శాస్త్రం చేదం ప్రచక్రిరే ॥ 111 ॥
(ఇతి తాడపత్రపుస్తకే 172తమం పత్రమ్)

దేవదారు వనములో ప్రచ్ఛన్న రూపముగా అజ్ఞాతముగా భిక్షుకొరకై తిరుగుతున్న మహాదేవులు మునిస్త్రీలను చూసెను. వారు సంతానము లేని కారణమున మహాదేవుని శరణు చొచ్చిరి అపుడు మహాదేవుడు ప్రసన్నుడై భద్రకాళి ఉమతో ఈ మునిస్త్రీలకు సంపూర్ణ రోగ నాశం కొరకు బలరూప సంతానం కొరకు గంధమహత్తును ప్రయోగించమని చెప్పెను. ఇది ఉన్మాదము, విష, శాప, వాతరోగములను నశింపచేయును. ఇది శిలా లిఖితమువలె నిశ్చయముగా సంతానమును కల్గించును. అపుడు మునిస్త్రీలు గంధమహత్తును ప్రయోగించి అభీప్సితములైన మనోరథములను ప్రాప్తినొంది ఈ శాస్త్రమును ప్రారంభించిరి.

ఆఖ్యాతం గురుపుత్రాయ రహస్యం హ్యేతదుత్తమమ్ ।
భిషజా న ప్రమాదేన వక్తవ్యం యత్రకుత్రచిత్ ॥ 112 ॥

ఆచార్యుని ద్వార గురుపుత్రుని కొరకు ఈ ఉత్తమ రహస్యమును ప్రకటించిరి కావున వైద్యుడు ప్రమాదవశమున ఇది అందరికీ చెప్పకూడదు.

సమ్యక్ సుభాషితశ్చాహం త్వయేదం ప్రాప్నువన్మనే ।
యం పఠిత్వా భిషగ్లోకే న క్రియాస్వవసీదతి ॥ 113 ॥

ఓ భగవాన్! సుభాషితమైన మీ ద్వారా ఈ ప్రయోగమును ప్రాప్తినొంది తెలుసుకొను వైద్యుడు చికిత్సలో మూఢుడు కాడు.

గిరిజం క్షేత్రజం చైవ ద్వివిధం లశునం స్మృతమ్ ।
అమృతేన సమం పూర్వం తదలాభే పరం హితమ్ ॥ 114 ॥

లశునము 2 రకములు. 1 గిరిజం, 2. క్షేత్రజం. మొదటిది అమృత తుల్యం. దాని అభావములో రెండవదాన్ని ప్రయోగించాలి.

**దేవవైద్యద్విజవరైరుపయోజ్యం చ సిద్ధయే ।**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 115 ॥**

దేవతలు, వైద్యుడు, బ్రాహ్మణుల ద్వారా సిద్ధి కొరకు దీనిని ఉపయోగించవలెను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతి) కల్పేషు లశునకల్పః ॥**

లశున కల్పాధ్యాయం సమాప్తం.

# కటు తైల కల్పాధ్యాయః

**అథాతః కటుతైలకల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనం కటుతైలకల్పం వ్యాఖ్యానించెదము. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**కటుతైలోపదేశం తు వక్ష్యామి ప్లీహనాశనమ్ ।**
**న హ్యతః పరమం కిఞ్చిదౌషధం ప్లీహశాన్తయే ॥ 3 ॥**

ప్లీహమును నశింపచేయు కటు తైలప్రయోగమును ఉపదేశించెదను. ప్లీహను శాంతింప చేయు ఔషధులలో దీనిని మించి మరొకటి లేదు.

**ప్లీహోదరిణమాదౌ తు బలినం నిరుపద్రవమ్ ।**
**కల్యాణకేన వా స్నిగ్ధం సర్పిషా షట్పలేన వా ॥ 4 ॥**
**మాత్రయా పాయయేత్తైలం పథ్యచేష్టాశనస్థితిమ్ ।**
**పఞ్చప్రయోగాస్త్వస్యోక్తా మాత్రాసాత్మ్యభోజనైః ॥ 5 ॥**

మొదట బలవంతుడు ఉపద్రవరహితమైన ప్లీహోదర రోగికి కళ్యాణఘృతము లేదా షట్పల ఘృతం ద్వారా స్నేహనం చేసి మాత్రానుసారం తైలమును ప్రయోగించవలెను. తరువాత చేష్ట, ఆహారము, నివాసములో పథ్యం సేవించవలెను. మాత్ర, సాత్మ్యము, భోజనమునుసరించి దీనిప్రయోగము 5 విధములుగా చెప్పబడినది.

**పలాని ద్వాదశ జ్యేష్ఠా, మధ్యమా షట్పలా స్మృతా ।**
**మాత్రా చతుష్పలీ హ్రస్వా, యావద్వాఽగ్నిబలం భవేత్ ॥ 6 ॥**

దీని గరిష్ట మాత్ర 12 పలములు, మధ్యమ మాత్ర 6 పలములు, హ్రస్వ మాత్ర 4 పలములు, లేదా అగ్ని బలానుసారము మాత్రను నిశ్చయించవలెను.

**స్నేహపీతోపచారం చ విదధ్యాదఖిలం భిషక్ ।**
**ప్రజాగరనివాతాగ్నిస్వాతన్త్ర్యామ్బరసేవినామ్ ॥ 7 ॥**

స్నేహపానానంతరం వైద్యుడు రోగికి సంపూర్ణ ఉపచారములు అనగా జాగరణము, నివాతస్థానము, అగ్ని, స్వతంత్ర పూర్వకముగా ఆకాశసేవనం మొదలగునవి చేయించవలెను.

**పీతమాత్రే క్రమం విద్యాద్ వ్యథా తన్ద్రీ చ జీర్యతి ।**
**ఉద్గారశుద్ధిర్వైశద్యలాఘవాని జరాం గతే ॥ 8 ॥**

స్నేహపానం తరువాత బాధకలుగును. స్నేహం జీర్ణం అగునపుడు తంద్ర, జీర్ణం అయిన పిదప శుద్ధోద్గారం, విశదత, లఘుత్వం కలుగును.

**కృశం చాతివిరిక్తం చ మణ్డాదిభిరుపక్రమేత్ ।**
**బలీ మన్దవిరిక్తశ్చ భుఞ్జీత మృదుమోదనమ్ ॥ 9 ॥**

కృశుడు మరియు అతి విరిక్తునకు ( విరేచనం చేయించినివానికి) మండం మొదలగు వాని ద్వారా ఉపచారం చేయించవలెను. బలవంతునుకి, మంద విరిక్తుడుకి మృదు ఓదనం ఇవ్వవలెను.

**ఈషత్స్నేహోమ్లయూషేణ సంస్కృతేన యథాబలమ్ ।**
**రోహితమోచయోర్వశ్యం కుర్యాత్ కామ్బలికం సదా ॥ 10 ॥**

బలానుసారం కొంచెం స్నేహం అమ్లయుక్త యూషము ద్వారా సంస్కృత మైన తైలమును రోహితకి, శాల్మలీ నిర్యాసము, కలిపి సేవించవలెను. మరియు కాంబళికమును సేవించవలెను.

**ఫలామ్లదీపనోపేతం కటుతైలోపసంస్కృతమ్ ।**
**తేనైనం భోజయేన్నిత్యం యావత్ప్రాణో యథా భవేత్ ॥ 11 ॥**

దీనిని ప్రాణులు యథాస్థిరమగునంతవరకు ఫలాఘ్నము. దీనిసీయ ద్రవ్యములతో యుక్తం అయిన కటుతైలముతో సంస్కరించబడిన భోజనమును ఇవ్వవలెను.

**లబ్ధప్రాణం తతస్త్వేనం మాత్రయా పాయయేత్ సదా ।**
**కటుతైలం యథాశక్తి సంస్కృతం నవమేవ వా ॥ 12 ॥**

ప్రాణులు సమ్యక స్థితం అయిన తర్వాత, ఉచిత మాత్రలో యథాశక్తి సంస్కృత లేదా నవీన కటుతైలమును సేవించవలెను.

**ద్రాక్షాకాశ్మర్యమధుకబాలకోశీరచన్దనైః ।**
**కటుతైలం పచేత్ క్షీరే ప్లీహ్ని దాహోత్తరే నృణామ్ ॥ 13 ॥**

ద్రాక్ష, గంభారి, యష్టిమధు, నేత్రబాల, గసాలు, చందనం, కటు తైలముతో క్షీరపాకం చేయవలెను. దీనిని ప్లీహ, దాహ పీడిత రోగములలో సేవించవలెను.

**జీర్ణేఽపరాహ్ణే చోద్వర్త్య లఘురుష్ణోదకాప్లుతః ।**
**అభయాం కటుతైలేన భృష్టాం దధిని సాధితామ్ ॥ 14 ॥**

**శాల్యోదనేన భక్షేత తథా కామ్బలికేన చ ।**
**తచ్చేద్విదాహం జనయేత్ పిబేత్ కల్యాణకం తతః ॥ 15 ॥**

స్నేహం జీర్ణం అయిన తర్వాత అపరాహ్ణ కాలములో ఉద్వర్తనము చేసి లఘు మరియు ఉష్ణజలము త్రాగి కటు తైలములో వేయించిన హరీతకిని పెరుగు శాలి అన్నముతో కాంబళికంతో కలిపి తినవలెను. దీనితో విదాహం ఉత్పన్నం అయినచో కళ్యాణఘృతమును సేవించవలెను.

**మత్స్యాః కటుకతైలం చ దధి మాషాః ఘృతం పయః ।**
**క్షారేణ పారిజాతస్య తత్ పక్వముపహారయేత్ ॥ 16 ॥**

**ఏతత్తైలఘృతం ప్రోక్తం ప్లీహగుల్మనివారణమ్ ।**
**దీపనం స్నేహనం బల్యం గ్రహణీపార్శ్వరోగనుత్ ॥ 17 ॥**

చేపలు, కటు తైలం పెరుగు, మాష, ఘృతము, పాలు, పారిజాత

క్షారములతో పక్వం చేసి ప్రయోగించవలెను. ఈ తైలము మరియు ఘృతం ప్లీహ, గుల్మ నాశము, దీపనం, స్నేహం బల్యం గ్రహణి, పార్శ్వ రోగహరం.

**కణికారత్వచతులాం చతుర్ద్రోణే పచేదపామ్ ।**
**పాదశేషే సమక్షీరే కషాయే తత్ర పాచయేత్ ॥ 18 ॥**

**ప్రస్థం కటుకతైలస్య ద్వౌ ప్రస్థౌ దధిమాషయోః ।**
**దశమూలోపసంసిద్ధరోహితరసమావపేత్ ॥ 19 ॥**

**క్షారజీవనవర్గం చ సైన్ధవం దీపనం చ యత్ ।**
**ఏతత్ సిద్ధం ప్రయోగేణ కర్ణికారీయముత్తమమ్ ॥ 20 ॥**

గన్నేరు త్వక్ 1 తుల (100 పలములు), 4 ద్రోణముల జలములో వేసి చతుర్థావశేషం ఉంచుకొని దాని సమానం పాలు కటుతైలం ఒక ప్రస్థము, దధి మాష రెండు ప్రస్థములు దశమూలములతో సిద్ధమైన రోహిత మత్స్య మాంసరసం, క్షారము, జీవనీయ వర్గం, సైంధవము అనే దీపనీయద్రవ్యములను వేసి పక్వం చేయవలెను. పిదప ఈ కర్ణికార తైలము ప్రయోగించవలెను.

**ఉద్వర్తనం బ్రహ్మచర్యం కటుతైలోపసేవనమ్ ।**
**సుఖాః శయ్యాసనస్వప్నాశ్చిన్తేర్ష్యాభయవర్జనమ్ ॥ 21 ॥**

కటు తైలంను సేవించునపుడు ఉద్వర్తనం, బ్రహ్మచర్యం పాటించాలి. శుభకర శయ్యాసనములను, స్వప్న, చింత, ఈర్ష్య, భయములను త్యజించవలెను.

**వామపార్శ్వోపశయనం దధిమత్స్యోపసేవనమ్ ।**
**లఘ్వల్పస్నిగ్ధసేవా చ శమయన్తి ప్లీహోదరమ్ ॥ 22 ॥**

వామపార్శ్వ శయనం, దధిమత్స్య సేవనం, లఘు, అల్ప స్నిగ్ధ పదార్థ సేవనచే ప్లీహోదరం శాంతించును.

**కర్ణికారస్య వా కల్కశ్చూర్ణితః స్వరసోఽపి వా ।**
**కటుతైలేన తక్రైర్వా సేవితః ప్లీహనాశనః ॥ 23 ॥**

గన్నేరు కల్కం, చూర్ణం, స్వరసం, కటు తైలం తక్రముతో సేవించినచో ప్లీహం నశించును.

**రాగసర్షపతైలం వా పూర్వవత్ ప్లీహనాశనమ్ ।**
**సేవితం మాత్రయా నిత్యం దధిమాషౌదకాశినామ్ ॥ 24 ॥**

నిత్య మాత్రానుసారం మాష, పెరుగు, అన్నం, సేవించువారికి రాగసర్షప తైలము పూర్వోక్తానుసారం సేవించిన ప్లీహోదరము నశించును.

**రాగసర్షపముష్టిం తు పిష్టం కాఞ్జికయోజితమ్ ।**
**పిబేత్ సలవణక్షారం భోజ్యం కామ్బలికేన చ ॥ 25 ॥**

**సప్తాహోదతివృద్ధోఽపి ప్లీహా ప్రశమమృచ్ఛతి ।**
**దాహశ్చేదతిబాధేత రసక్షీరం చ భోజయేత్ ॥ 26 ॥**

ఒక పిడికెడు ఆవాలు కాంజికముతో పాటు భావన చేసి అందులో లవణం, క్షారం కలపవలెను. దానిని కాంబలికముతో పాటు భుజించవలెను. దీనిని ఒక వారం వాడినచో అతిగా వృద్ధి చెందిన ప్లీహము కూడా నశించును దీని ప్రయోగము వలన అధికముగా దాహం కలిగినచో మాంసరసం, పాలు ఇవ్వవలెను.

**ఇత్యాహ భగవాన్ వృద్ధో జీవకో లోకపూజితః ।**
**బాలానాం మహతాం చైవ ప్లీహోదరనివర్తనమ్ ॥ 27 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।**

**(ఇతి తాడపత్రపుస్తకే 173 తమం పత్రమ్)**

ఈ విధంగా పిల్లల్లో పెద్దవాళ్లలో ప్లీహోదర శాంతికొరకు లోక పూజితుడైన భగవాన్ వృద్ధ జీవకుడు ప్రవచించెను అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతి కల్పస్థానే) కటుతైలకల్పః ॥**

కటు తైల కల్పాధ్యాయం సమాప్తం.

# షట్కల్పాధ్యాయః

**అథాతః షట్కల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము షట్కల్పమును వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**మారీచమృషిమాసీనం సూర్యవైశ్వానరద్యుతిమ్ ।**
**వినయేనోపసఙ్గమ్య ప్రాహ స్థవిరజీవకః ॥ 3 ॥**

సూర్యుడు, వైశ్వానర కాంతికలిగి ఆసీనుడైన మహర్షికాశ్యపుని సమీపించి నమ్రతా పూర్వకముగా వృద్ధజీవకుడు ప్రశ్నించెను.

**భగవన్నక్షిరోగేణ పరిక్లిష్టస్య చక్షుషః ।**
**కదా సంశమనం దేయం కిఞ్చ సంశమనం హితమ్ ॥ 4 ॥**

**కః ప్రయోగశ్చ తత్రోక్తః కిఞ్చ తత్ర హితాహితమ్ ।**
**ఇతి పృష్టః స కల్యాణం భగవాన్ ప్రశ్నమబ్రవీత్ ॥ 5 ॥**

ఓ భగవాన్! అక్షి రోగములతో పీడితులైన బాలుర నేత్రములకు ఎపుడు ఏ సంశమనము చేయవలెను ? ఏ ప్రయోగం చేయవలెను? అందులో ఏది హితకరం ఏది అహితకరం ? ఈ విధంగా ప్రశ్నించిన పిదప భగవాన్ కశ్యపుడు కళ్యాణకారక ఉత్తరమును ఇచ్చెను.

**అక్షిరోగేణ బాలేషు క్లిష్టం వాఽఽశ్చ్యోతనాదిభిః ।**
**రాగశ్వహాయథుశూలాస్రనివృత్తౌ షడహాత్ పరమ్ ॥ 6 ॥**

**అల్పశో వా నివృత్తేషు బాధమానేషు వాఽల్పశః ।**
**రాగాదిషు ప్రయుఞ్జీత కాలే సంశమనం హితమ్ ॥ 7 ॥**

అక్షిరోగపీడితులైన బాలుర నేత్రములలో రాగ, శోథ, శూల, రాగాదులు కొంచెం నివృత్తమైనపుడు ఉచితకాలములో హితకరమైన సంశమన ప్రయోగము చేయవలెను.

**దూషికా చోపలేపశ్చ దృష్టివ్యాకులతాఽరతిః ।**
**వర్త్మశోథః శిరోరోగః స్రావశ్చాఽక్షిపక్ష్మణి ॥ 8 ॥**
**ఏతాని దృష్ట్వా రూపాణి కుర్యాత్ సంశమనం విధిమ్ ।**
**స్తనపం సహ ధాత్ర్యా చ స్థాపయేత్ పథ్యభోజనే ॥ 9 ॥**

దూషిత (నేత్రమలము), ఉపలేపము ( ముఖలిప్తత), దృష్టివ్యాకులత, అరతి, వర్త్మశోథ, శిరోరోగము కనురెప్పలనుండి స్రావము వచ్చుట ఈ లక్షణములు ఉన్నపుడు సంశమనమును ప్రయోగించవలెను. స్తనపానములను చేయు శిశువు, ధాత్రి, ఇద్దరు పథ్య భోజనము సేవించవలెను-

**చక్షుష్యా పుష్పకం మాతా రోచనాఽథ రసాఞ్జనమ్ ।**
**కతకస్య ఫలం షష్ఠం తేషాం కల్పాన్నిబోధ మే ॥ 10 ॥**

చక్షురోగములలో చక్షుష్య, పుష్పకము, హరిద్ర, గోరోచనము, రసాంజనము, నిర్మలీ బీజము, ఈ ఆరు ద్రవ్యముల కల్పమును వినుము.

**జన్మతశ్చోత్తరో మాసాన్ పఞ్చ షడ్ వాఽక్షిరోగిణామ్ ।**
**విఘృష్య నారీస్తన్యేన చక్షుషీ ప్రతిపూరయేత్ ॥ 11 ॥**

జన్మించిన 4,5,6 మాసముల వరకు పైచెప్పిన ఔషధములను స్త్రీస్తన్యములో అరగదీసి నేత్రములో వేయవలెను.

**కాంస్యే హిరణ్యశకలం సస్తన్యక్షౌద్రనాభికమ్ ।**
**ఘృష్ట్వాఽక్షిణీ పూరయేద్వా సర్వానక్షిగదాఞ్జయేత్ ॥ 12 ॥**

కాంస్య పాత్రలో పాలు, తేనె, శంఖనాభి, స్వర్ణము అరగ దీసి నేత్ర పూరణము చేయవలెను. దీని వలన సంపూర్ణ అక్షిరోగములు నశించును.

**ఏతైః కల్యాణకైర్యాగావృషిభిః సంప్రకీర్తితా ।**
**నాభ్యఞ్జనకృతౌ ముఖ్యౌ కశ్యపేన మహర్షిణా ॥ 13 ॥**

పై చెప్పిన కళ్యాణ కారక ఔషధములను మహర్షి కశ్యపుడు నాభి అంజనముల రెండు ముఖ్య ప్రయోగములను తెలిపెను.

**శరద్ధేమన్తయోః పక్వాం చక్షుష్యాం గ్రాహయేద్భిషక్ ।**
**నవే కమణ్డలౌ చైనామనుగుప్తాం నిధాపయేత్ ॥ 14 ॥**

**తతః ఫలాన్యుపత్రింశద్యవాంశ్చ దశ సాధయేత్ ।**
**శరావే పూతికాం బద్ధ్వా గోమయాలోడితాం ప్లుతామ్ ॥ 15 ॥**

**యవసిద్ధా భవేత్సిద్ధా తతస్తాం నిస్తుషీకృతామ్ ।**
**స్తన్యపిష్టాం ప్రయుఞ్జీత విశేషశ్చోపదేక్ష్యతే ॥ 16 ॥**

శరత్, హేమంత ఋతువులలో వైద్యుడు చక్షుష్యను గ్రహించి కొత్త పాత్రలో జాగ్రత్తపరచవలెను. తరువాత శరావము వస్త్రముచే బంధించి పేడతో లేపము చేసి అందులో 30 పలముల చక్షుష్యం, 10 యవలను సిద్ధం చేయవలెను. యవలు, సిద్ధం అయిన తరువాత పొట్టు తీసి అరగదీసి లేపనం చేయవలెను. వీటి విశేష ప్రయోగం ముందు చెప్పబడును.

**సరాగే రోచనోపేతా సస్రావే చ ససైన్ధవా ।**
**దూషికామలశోథేషు ప్రయోజ్యా రసక్రియా ॥ 17 ॥**

**సపుష్పకాం సగోమూత్రాం ససైన్ధవరసక్రియామ్ ।**
**పిల్లిమాశోథజాడ్యేషు చక్షుష్యాం సంప్రయోజయేత్ ॥ 18 ॥**

ఎరుపు నేత్రములలో గోరోచనముతో, స్రావయుక్తము, సైంధవముతోను దూషిత, మల, శోథలలో చక్షుష్యములో రసక్రియను ప్రయోగించవలెను. పిల్లరోగం, శోథ, జడత్వంలో పుష్పకం, గోమూత్రం, సైంధవం, చక్షుష్యం యొక్క రసక్రియను ప్రయోగించవలెను.

**అష్మే తామ్రం చ కాస్యం చ విఘృష్య మరిచం తథా ।**
**చక్షుష్యయా సమాయుక్తం శమయత్యక్షిభూనిమాన్ ॥ 19 ॥**

పైచెప్పిన అక్షిరోగములలో అమ్లం నందు చక్షుష్యం తామ్రము, కాంస్యం, మరిచము అరగదీసి ప్రయోగించిన అక్షి రోగములు నశించును.

**చక్షుష్యాం రోచనాం స్తన్యం పుష్పకం చ సమానయేత్ ।**
**సర్వాక్షిరోగశమనో యోగోఽయం సంప్రకీర్తితః ॥ 20 ॥**

చక్షుష్య, గోరోచనం, స్తన్యం, పుష్పకం ఇవి అన్ని కలిపి యోగం చేయవలెను. ఇది సమస్త అక్షిరోగములలో శామకంగా చెప్పబడింది.

**ఏకాఽపి స్తన్యసంయుక్తా చక్షుష్యా సంప్రశస్యతే ।**
**చక్షుష్యాకల్ప ఇత్యేష, పుష్పకల్పం నిబోధ మే ॥ 21 ॥**

స్తన్యములో కేవలం చక్షుష్యం కలిపి ప్రయోగించినాకూడా కళ్ళకు హితకరంగా చెప్పబడును. ఈ విధంగా చక్షుష్య ఫలం చెప్పబడినది. ఇపుడు పుష్పక కల్పమును వినుము.

**నివాతే పుష్పకం పూతమపరాహ్ణే ప్రయోజయేత్ ।**
**నిశి వా శుష్కచూర్ణస్య పూరయిత్వాఽక్షిణీ స్వపేత్ ॥ 22 ॥**

నివాత స్థానములో అపరాహ్ణకాలము నందు పవిత్రమై పుష్పకమును ప్రయోగించవలెను. లేదా రాత్రి వేళలో దీని శుష్కచూర్ణంను కళ్లలో వేసికొని పడుకొనవలెను.

**రసాఞ్జనేన వా సార్ధం పుష్పకం మధునాఽపి వా ।**
**స్తన్యేన వా సమాయుక్తం సర్వానక్షిగదాఞ్జయేత్ ॥ 23 ॥**

పుష్పకం, రసాంజనం, తేనె, స్తన్యములో కలిపి ప్రయోగించిన అన్ని అక్షిరోగములు నశించును.

**ఏత ఏవ త్రయో యోగాః స్తన్యక్షౌద్రరసాఞ్జనైః ।**
**రోచనాయాః ప్రశస్యన్తే సర్వాక్షిగదశాన్తయే ॥ 24 ॥**

రోచనము, స్తన్యము, తేనె, రసాంజనం, కలిపి ఇచ్చిన అక్షి రోగములు శాంతికై ప్రశస్తం, అయినది.

**రసాఞ్జనస్య చాప్యేతే త్రయో యోగాః సహామ్బసా ।**
**కతకస్య ఫలస్యాపి యోగాశ్చత్వార ఏవ తే ॥ 25 ॥**

రసాంజనం కూడా ఈ మూడు యోగములతో చెప్పబడినది. నిర్మలీబీజము పై చెప్పిన అనుపానంతో మరియు నీటితో కలిపి 4 యోగములు అగును.

**అక్షిరోగప్రశమనాశ్చక్షుషశ్చ ప్రసాదనాః ।**
**ఉక్తసూత్రానుసారేణ బాలానాం హితకామ్యయా ॥ 26 ॥**

చెప్పబడిన సూత్రానుసారం, బాలుర హితము కోరి చక్షురోగ శమనము కొరకు నేత్రప్రసాదక యోగములు చెప్పబడినవి.

**స్వాదుర్వికాసినీ శీతా త్రిదోషశమనీ శివా ।**
**కషాయా స్తమ్భినీ స్నిగ్ధా చక్షుష్యా చక్షుషే హితా ॥ 27 ॥**

హరీతకి మధుర వికాస శీత త్రిదోషశామకం, కషాయం, స్తంభకం, స్నిగ్ధం. చక్షుష్యం నేత్రములకు హితకరం.

**రూక్షోష్ణతిక్తలవణాఽనలఘ్నీ పిచ్ఛిలా ఘనా ।**
**( ఇతి తాడపత్రపుస్తకే 174తమం పత్రమ్ ।)**
**మఙ్గల్యా పాపనాశనీ రోచనా పక్ష్మవర్ధనీ ॥ 28 ॥**

గోరోచనం - రూక్ష, ఉష్ణ, తిక్తము, లవణం, వాతనాశకం పిచ్ఛిలం, ఘనము, మంగళకారకము, పాపనాశకం, పక్ష్మములను వృద్ధి పొందించును.

**తీక్ష్ణముష్ణం మలహరం రక్తపిత్తకఫాపహమ్ ।**
**దృష్టిప్రసాదనం చాశు పుష్పకం శీతముత్తతః ॥ 29 ॥**

పుష్పకం- తీక్ష్ణం, ఉష్ణ, మలనాశకం. ఇది రక్తపిత్తం, కఫంను హరించును. దృష్టికి శీఘ్రముగా ప్రసాదనము కల్గించును. దీని ఆంతరిక గుణం శీతం

**త్రిదోషశమనం రూక్షం షడ్రసం చానుసారి చ ।**
**శోధనం పక్ష్మజననం చక్షుష్యం చ రసాఞ్జనమ్ ॥ 30 ॥**

రసాంజనం - ఇది త్రిదోషనాశకం, రూక్షము. ఇది ఆరు రసములను అనుసరించును. ఇది పక్ష్మ శోధనం, పక్ష్మోత్పత్తి చేయును. నేత్రములకు హితకరం.

**కషాయమధురం శీతమాశుదృష్టిప్రసాదనమ్ ।**
**వికాసి హ్లాదనం స్నిగ్ధం చక్షుష్యం కతకం విదుః ॥ 31 ॥**

నిర్మలబీజం - కషాయం, మధురం, శీతము, శీఘ్రముగా దృష్టి ప్రసాదనం చేయును. ఇది వికాసి, ఘ్లోదనం, స్నిగ్ధం మరియు చక్షుష్యంగా చెప్పబడినది.

ఇదం తైలం తు వక్ష్యామి నామ్నోక్తం పాఞ్చభౌతికమ్ ।
ప్రోక్తం తీర్థకరైః సర్వైః పఞ్చేన్ద్రియవివర్ధనమ్ ॥ 32 ॥

ఇపుడు నేను పాంచభౌతికం అను తైలమును వర్ణించెదను. ఆచార్యులు అందరు దీనిని పంచేంద్రియముల శక్తిని వృద్ధినొందించునది అని చెప్పెదరు.

జీవకర్షభకౌ ద్రాక్షా మధుకం పిప్పలీ బలా ।
ప్రపౌణ్డరీకం బృహతీ మఞ్జిష్ఠా త్వక్పునర్నవా ॥ 33 ॥
శర్కరాంశుమతీ మేదా విడఙ్గం నీలముత్పలమ్ ।
శ్వదంష్ట్రా సైన్ధవం రాస్నా భవేదపి నిదిగ్ధికా ॥ 34 ॥
సమభాగైః పచేదేతైస్తైలం వా యది వా ఘృతమ్ ।
చతుర్గుణేన పయసా సమ్యక్సిద్ధ నిధాపయేత్ ॥ 35 ॥

జీవకం, ఋషభకం, ద్రాక్ష, మధూకం, పిప్పలి, పుండరీక, బృహతీ, మంజిష్ట, దాల్చిన, పునర్నవ, శర్కర, శాలిపర్ణి, మేద, విడంగ, నేల కమలం, గోక్షుర, సైంధవలవణం, రాస్న, నిదిగ్ధిక, వీటి సమభాగాలు తీసికొని నాలుగు రెట్ల క్షీరముతో ఘృతం, లేదా తైలమును చక్కగా సిద్ధం చేసికొని ఉంచుకొనవలెను.

నస్యమేతత్ ప్రయుఞ్జీత యథా సిద్ధో నిదర్శనమ్ ।
అక్షిరోగైశ్శిరోత్థైశ్చ నస్యేనానేన ముచ్యతే ॥ 36 ॥

ఈ ఘృతము లేదా తైలమును నస్య రూపములో ప్రయోగించవలెను. ఈ నస్య ప్రయోగము వలన అత్యంత ప్రాచీన అక్షిరోగములు కూడ పూర్తిగా నశించును.

తిమిర పటలం కాచం పిల్లమాన్ధ్యాకులాక్షితామ్ ।
దూషికాం స్రావరాగౌ చ శోథం శూలం చ నాశయేత్ ॥ 37 ॥
ఖాలిత్యం పలితేన్ద్రాఖ్యౌ శిరోరోగముథార్దితమ్ ।
దన్తచాలం హనువ్యాధిం పూతిత్వం స్రోతసామపి ॥ 38 ॥

ప్రజాగరం ప్రలాపం చ వార్ధ్వంసం మూకతాం జడమ్।
బాధిర్యం హనుసందంశం స్మృతిలోపం చ నాశయేత్ ॥ 39 ॥
ఇన్ద్రియాణి ప్రసీదన్తి స్మృతిర్మేధా వపుర్బలమ్।
స్నేహేనానేన వర్ధన్తే మఙ్గల్యం పాఞ్చభౌతికమ్ ॥ 40 ॥
ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః।

దీని ప్రయోగం వలన - తిమిర రోగము ( లింగనాశము అను అక్షిరోగము), పటలం, కాచ, పిల్ల, అంధత్వంతో కూడిన దృష్టి దోషము, స్రావ, రాగ, శోథ, శూల మొదలగు అక్షిరోగములు ఖాలిత్య, పలిత, ఇంద్రలుప్త, శిరోరోగ, అర్దిత, దంత చలనం, హనురోగం, స్రోతోదుర్గంధం, నిద్రానాశము, ప్రలాపం, వార్ధ్వంసం, మూకత్వం, జడత, చెవిటితనం, హను సందంశం, స్మృతినాశం, మొదలగు రోగములను నశింప చేయును. ఈ స్నేహప్రయోగం చే ఇంద్రియములు ప్రసన్నం అగును. స్మృతి, మేధ, శరీరం మరియు బలవృద్ధి కలుగును. ఈ పాంచభౌతిక స్నేహం మంగళకారకము. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

ఇతి కల్పస్థానే షట్కల్పః ॥

షట్కల్పాధ్యాయం సమాప్తం

# శతపుష్పశతావరీకల్పాధ్యాయః

**అథాతః శతపుష్పా (శతా)వరీకల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము శతపుష్ప (సోంపు), శతావరీ కల్పమును వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**శతపుష్పాశతావర్యో రసవీర్యవిపాకతః ।**
**ప్రయోగతశ్చ భగవన్ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ॥3 ॥**

భగవాన్! నేను శతపుష్ప మరియు శతావరి ల యొక్క రస, వీర్య, విపాక, మరియు ప్రభావములను పూర్తిగా తెలిసికోగోరుతున్నాను.

**ఇతి పృష్టః స శిష్యేణ స్థవిరేణ ప్రజాపతిః ।**
**శతపుష్పాశతావర్యా ప్రోవాచ గుణకర్మతః ॥ 4 ॥**

ఈ విధముగా జ్ఞానవృద్ధ శిష్యుని ద్వారా ప్రశ్నించబడిన అనంతరం ప్రజాపతి కశ్యపుడు శతపుష్ప, శతావరి యొక్క గుణకర్మలను వర్ణించెను.

**మధురా బృంహణీ బల్యా పుష్టివర్ణాగ్నివర్ధనీ ।**
**ఋతుప్రవర్తనీ ధన్యా యోనిశుక్రవిశోధనీ ॥ 5 ॥**
**ఉష్ణా వాతప్రశమనీ మఙ్గల్యా పాపనాశనీ ।**
**పుత్రప్రదా వీర్యకరీ శతపుష్పా విదర్శితా ॥ 6 ॥**

శతపుష్ప గుణములు - మధురం, బృంహణం, బలదాయకం, పుష్టి వర్ణ, జఠరాగ్నిలను వృద్ధి నొందించును. ఆర్తవము కల్గించును. ధన్యము, యోని

మరియు శుక్రశోధనం చేయును. ఉష్ణము, వాతశామకం, మంగళకారకం, పాపనాశం పుత్రుని ఉత్పన్నం చేయును, వీర్య వర్ధకం.

**శీతా కషాయమధురా స్నిగ్ధా వృష్యా రసాయనీ ।**
**వాతపిత్తవిబన్ధఘ్నీ వర్ణౌజోబలవర్ధనీ ॥ 7 ॥**
**స్మృతిమేధామతికరీ పథ్యా పుష్పప్రజాకరీ ।**
**భూతకల్మషశాపఘ్నీ శతవీర్యా శతావరీ ॥ 8 ॥**

శతావరి వీర్యములో శీతం, కషాయరసం, మధురరసం, స్నిగ్ధం, వృష్యం, రసాయనం, వాత, పిత్త, విబంధములను నశింపచేయును. వర్ణ, ఓజో, బలవృద్ధి, కరం స్మృతి మేధస్సు, బుద్ధికరం పథ్య కరం, పుష్పం, పుత్రులను ఉత్పన్నం చేయును. భూత, పాప, శాపములను నశింపచేయును. వందవీర్యములను కలిగినది.

**తయోః ప్రయోగం బ్రువతే కృత్వా దోషవిశోధనమ్ ।**
**ప్రావృట్శరద్వసన్తేషు ధృతిపథ్యాన్నసేవినామ్ ॥ 9 ॥**

దోషశోధనం చేసి ప్రావృట్, శరత్, వసంత ఋతువుల్లో ధృతి పథ్యభోజనంతో దీనిని ప్రయోగించవలెను.

**ఆర్తవం యా న పశ్యన్తి పశ్యన్తి విఫలం చ యాః ।**
**అతిప్రభూతమత్యల్పమతిక్రాన్తమనాగతమ్ ॥ 10 ॥**
**అకర్మణ్యమవిస్రంసి కిఞ్జాతమ్పృతయశ్చ యాః ।**
**దుర్బలాఽదృఢపుత్రాశ్చ కృశాశ్చ వపుషాఽథ యాః ॥ 11 ॥**
**ప్రస్యన్దనా వివర్ణాశ్చ యాశ్చ ప్రమురమూర్తయః ।**
**స్పర్శం చ యా న విన్దన్తి యాశ్చ స్యుః శుష్కయోనయః ॥ 12 ॥**
**శతపుష్పాశతావర్యౌ స్యాతాం తత్రామృతం యథా ।**
**పుమానప్యుపయుఞ్జానో యథోక్తానాప్నుతే గుణాన్ ॥ 13 ॥**

ఆర్తవము రాని స్త్రీలలో మాసిక స్రావము విఫలము అయిన వారిలో అత్యధికం, అత్యల్ప స్రావం కలిగిన వారికి మాసిక స్రావము సమాప్తం అయినవారికి మాసిక స్రావం ప్రారంభం కాని వారికి, మాసిక స్రావము అకర్మణ్యముగా ఉండు

వారికి అనేక విధములైన స్రావములు కలుగువారికి, దుర్బలులకు బలహీన సంతానం కలవారికి కృశులకు అతిసార రోగులకు వివర్ణం, ప్రచుంవమూర్తులకు స్పర్శానుభవము లేనివారికి, శుష్కయోనులకు శతపుష్ప, శతావరి అమృత తుల్యం. పురుషులు కూడ ఇది సేవించినచో పైగుణములు ప్రాప్తం అగును.

**చూర్ణితాయాః పలశతం నవే భాణ్డే నిధాపయేత్।**
**తమ్మాత్రం శతపుష్పాయాః ప్రాతరుత్థాయ జీర్ణవాన్॥ 14 ॥**
**పలార్ధార్ధం పలార్ధం వా పలం వా సర్పిషా లిహేత్।**
**శక్త్యా వా తస్య జీర్ణాన్తే భుఞ్జీత పయసౌదనమ్॥ 15 ॥**
**విస్రంసితోపచారం చ విదధ్యాదత్ర పణ్డితః।**
**ఉపయుక్తే పలశతే యథేష్టాంల్లభతే సుతాన్॥ 16 ॥**

వంద పలముల శతపుష్ప చూర్ణంను కొత్తపాత్రలో ఉంచి, ప్రాతః కాలమున లేచి భోజనం జీర్ణం అయిన పిదప 1½ లేదా అర్ధ లేదా ఒకటి పలమాత్రలో లేదా శక్త్యానుసారము ఘృతంతో లేహనం చేసి అదిజీర్ణం అయిన పిదప పాలు అన్నం తినవలెను. వివేక వంతుడైన వాడు విరిక్తునకు సమానమైన ఉపచారము చేయవలెను. ఈ విధంగా 100 పలములు సేవించినచో యథేష్టముగా పుత్రప్రాప్తి కలుగును.

**అపి బన్ధ్యా చ షణ్డా చ సూయేతే శతపుష్పయా।**
**యువా భవతి వృద్ధోఽపి బలవర్ణౌ లభేత చ॥ 17 ॥**
**తేజసా చౌజసా బుద్ధ్యా దీర్ఘాయుష్కేణ మేధయా।**
**యుజ్యతే ప్రజయా ధృత్యా వలీపలితవర్జితః॥ 18 ॥**

శతపుష్ప ప్రయోగంతో వంధ్య, మరియు నపుంసకులకు కూడా పుత్రప్రాప్తి కలుగును. వృద్ధులకు కూడా బలవర్ణములు కలిగి యువకుడగును. ఇది వలీపలితములను నశింపచేసి తేజస్సును, ఓజస్సు, బుద్ధి, దీర్ఘాయుష్షును, మేధ, సంతానం, ధృతిమంతుడగును.

**అతో బిడాలపదకం లిహ్యాన్మధుఘృతాప్లుతమ్।**
**మేధావీ శతపుష్పాయా మాసాచ్ఛ్రుతధరో భవేత్॥ 19 ॥**

**(ఇతి తాడపత్రపుస్తకే 175తమం పత్రమ్)**

బుద్ధిమంతుడైన వారు ఒక మాసం వరకు కర్ష ప్రమాణములో శతపుష్పి చూర్ణమును మధు+ఘృతముతో కలిపి సేవించిన శ్వేత ధరుడగును.

**అగ్నికామస్తు మధునా, రూపార్థీ క్షీరసర్పిషా ।**
**బలకామస్తు తైలేన, ప్లీహకీ కటుతైలయుక్ ॥ 20 ॥**

**కామలాపాణ్డుశోథేషు మహిషీక్షీరమూత్రవత్ ।**
**గుల్మీ చైరణ్డతైలేన, కుష్ఠీ ఖదిరవారిణా ॥ 21 ॥**

**శుష్కవిణ్మస్త్వ్యవసయా పిబేన్మాంసరసేన వా ।**
**జీర్ణమాంసరసేనాద్యాన్ముద్గమణ్డేన కుష్ఠికః ॥ 22 ॥**

జఠరాగ్ని వృద్ధికి మధుతో, సౌందర్యవృద్ధికి పాలు నెయ్యితో, బలవృద్ధికి తిలతైలముతో ప్లీహోదరములో కటు తైలంతో, కామల పాండు శోథరోగములలో పాలు (గేదె) మూత్రముతో, గుల్మరోగికి ఏరండ తైలంతో, కుష్ఠరోగికి ఖదిర స్వరసం లేదా క్వాథము, శుష్కమలంలో చేపవస, మాంసరసము జీర్ణమాంసరసం ముద్గమండముతో శతపుష్పము సేవించవలెను.

**శతపుష్పాపలశతం జలద్రోణేషు పఞ్చసు ।**
**పాదావశేషం నిష్క్వాథ్య పూతం భూయో విపాచయేత్ ॥ 23 ॥**

**ధాత్రీచికిత్సితే వర్గః సామాన్యో య ఉదాహృతః ।**
**తైలాఢకం పచేత్తేన శనైః క్షీరే చతుర్గుణే ॥ 24 ॥**

**తత్ పక్వం నస్యపానాద్యస్నేహమ్రక్షణబస్తిషు ।**
**ప్రశస్తమృషిణా నిత్యం యథోక్తగుణలబ్ధయే ॥ 25 ॥**

100 పలము శతపుష్పం, 5 ద్రోణముల జలములో చతుర్థావశేషముగా పక్వం చేసి, వడ బోసి, ధాత్రిచికిత్సలో చెప్పిన సామాన్య వర్గముతో పలుమార్లు పక్వం చేయవలెను. తర్వాత, అందులో ఆఢక తైలంను నాలుగింతలు పాలు కలిపి పక్వం చేయవలెను. సిద్ధం అయిన పిదప యథోక్తగుణములు పొందుటకు నిత్య నస్యం, పానం, స్నేహము మ్రక్షణము (తైలముతో మర్దన) వస్తి, మొదలగు ప్రయోగములకై మహర్షి కశ్యపుడు శ్రేష్ఠమైనదని చెప్పెను.

**య ఏవం శతపుష్పాయా విధిర్దృష్టోఽత్ర సర్వశః ।**
**స ఏవోక్తః శతావర్యా ఘృతం పాకే తు శస్యతే ॥ 26 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।**

**శతపుష్ప సేవన విధానము** - శతపుష్ప చెప్పబడిన విధానము మిగిలిన అన్ని విధులలో ఘృతపాకము మొదలగు వాటిలో కూడ అదే విధానము పాటించవలెను. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతి కల్పస్థానే) శతపుష్పాశతావరీకల్పః ॥**

శతపుష్పాశతావరీ కల్పాధ్యాయము సమాప్తము

# రేవతీ కల్పాధ్యాయః

అథాతో రేవతీకల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము రేవతి కల్పాధ్యాయం వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**ప్రజాపతిర్వై ఖలు హ స్మైక ఏవేదం సర్వమాసీత్। స కాలమేవాగ్రేఽసృజత। తతో దేవాంశ్చాసురాంశ్చ పితౄంశ్చ మనుష్యాంశ్చ సప్త చ గ్రామ్యాన్ పశూనారణ్యా-నోషధీంశ్చ వనస్పతీంశ్చ। అథో స ప్రజాపతిరైక్షత, తతః క్షుదజాయత, సా క్షుత్ ప్రజాపతిమేవావివేశ, సోఽగ్లాసీత్, తస్మాత్ క్షుధితో గ్లాయతీతి । స ఓషధీః క్షుత్ప్రతీఘాతమపశ్యత్। స ఓషధీరాదత్। స ఓషధీరుషిత్వా క్షుధో వ్యత్యముచ్యత। తస్మాత్ ప్రాణిన ఓషధీరశిత్వా క్షుధో వ్యతిముచ్యన్తే। కర్మసు చ యుజ్యన్తే ॥ 3 ॥**

ప్రారంభంలో ప్రజాపతి బ్రహ్మ ఒక్కడే సర్వస్వము తర్వాత కాలంను మొదటగా సృష్టించెను. తర్వాత దేవ, అసుర, ఇతర, మనుష్యులు, ఏడు గ్రామీణ జాంగల పశువులు, ఓషధులు, వనస్పతులను సృష్టించెను. తదనంతరము ఇచ్ఛను దానితో అకలి ఉత్పన్నం అయ్యెను ఆకలి ప్రజాపతిలోనే ప్రతిష్టమై దానిలో గ్లాని కలిగెను. కావున ఆకలి అయిన వ్యక్తికి గ్లాని కలుగును. అతడు ఆకలి ప్రతీకారమునకై ఓషధులను చూచెను. అపుడు ఓషధులను సేవించి ఆకలి నుండి ముక్తి నొందెను. కావున సమస్త ప్రాణులు ఓషధులను తిని ఆకలి నుండి దూరమై తమ కార్యములను చేసికొనెను.

**స ప్రజాపతిరగ్రియమేవ రసమాసాం యస్మాదగ్రహీత్, తస్మాత్ స తృప్త ఏవ స్యాత్। బుజీషం ప్రాణిన ఓషధీనాం రసమశ్నన్తి। తస్మాదహరహః క్షుధ్యన్తి ప్రజాః ॥ 4 ॥**

ప్రారంభముననే ప్రజాపతి ఈ ఔషధముల యొక్క అన్నమును గ్రహించెను. దానితో తృప్తి పొందెను. అన్యప్రాణులు ఔషధముల యొక్క నీరసమును, చూర్ణమును మాత్రమే తినెదరు. కావున ప్రాణులను నిరంతరం క్షుద్బాధ కష్టం కలిగించును.

**ప్రజాపతిర్వ్యాసాం సారమఘసత్, స ప్రజాపతిస్తృప్తస్తాం క్షుధం కాలే న్యదధాత్। తతః స కాలః క్షుధితో దేవాంశ్చాసురాంశ్చ ప్రాభక్షయత ॥ 5 ॥**

ప్రజాపతి వీటి సారభక్షణము సేవించి తృప్తుడై అతడు క్షుధాకాలంలో ఆధానము చేసెను. దీని వలన ఆకాలంను క్షుధితమైన దేవతలను అసురులను భక్షణం చేయసాగెను.

**తే దేవాశ్చాసురాశ్చ కాలేన భక్ష్యమాణాః ప్రజాపతిమేవ శరణమీయుః। స ఏభ్యోఽమృతమాచఖ్యౌ, తేఽమృతం మమ్నుస్తదభవదితి। కో న్విదమగ్రే భక్షయిష్యతీతి। తం దేవా ఏవాభక్షయన్త। తతో దేవా అజరాశ్చామరాశ్చాభవన్। తే దేవా అమృతేన క్షుధం కాలం వానుదన్త। స కాలః ప్రతినున్న ఇమాని భూతాని తస్మాదాదత్తే, తతో దేవానసురా అభ్యషజన్త; తేఽన్యోఽన్యం యుయుధిరే। అథో దీర్ఘజిహ్వా నామాఽసురకన్యా సా దేవసేనాముషిణోత్। తే దేవాః స్కన్దమబ్రువన్ – దీర్ఘజిహ్వా నో బలం షిణోతి, తాం శాధీతి। సోఽబ్రవీత్ – వరం వృణుతేతి, తే దేవా ఓమిత్యూచుః। సోఽబ్రవీత్ – వసుష్వేకో రుద్రేష్వేక ఆదిత్యేష్వేకోఽహం స్యామితి। తే దేవా ఓమిత్యూచుః; స తథాఽభవత్। సోమో ధరోఽగ్నిరాతరిశ్వా ప్రభాసః ప్రత్యూషశ్చైతే పురా సప్త వసవ ఆసన్, తేషామష్టమో ధ్రువో నామాభవత్, ధ్రువో భవత్యేషు లోకేషు య ఏవం వేద। అజ ఏకపాదహిర్బుధ్న్యో హరో వైశ్వానరో బహురూపస్త్ర్యమ్బకో విశ్వరూపః స్థాణుః శివో రుద్ర ఇత్యేతే పురా దశ రుద్రా ఆసన్, తేషాం గుహ ఏకాదశోఽభవచ్ఛఙ్కరో నామ; సమ ఏషు లోకేష్వస్య భవతి (య ఏవం వేద)। ఇన్ద్రో భగః పూషాఽర్యమా మిత్రావరుణౌ ధాతా వివస్వానంశో**

**భాస్కరస్త్వష్టా విష్ణురితి ద్వాదశ పురా ఆదిత్యా ఆసన్ । తేషాం త్రయోదశో గుహోఽభవదహస్పతిర్నామ, తస్యైష త్రయోదశో మాసోఽధికస్తస్మాత్త్ర తమతి ముచ్యతే సర్వేభ్యోఽర్తిభ్యో య ఏవం వేద । తస్మాత్ సర్వేషు లోకేషు సర్వేషు ఛన్దఃసు సర్వాసు దేవతాసు స్కన్దో రాజాఽధిపతిరిత్యుచ్యతే । తస్మై నమో నమ ఇత్యుక్త్వా సర్వానర్థానారభేత, సిధ్యన్తి, య ఏవం వేద ॥ 6 ॥**

కాలము ద్వారా భక్షణము చేయబడుతున్న అసురులు దేవతలు ప్రజాపతిని శరణుజొచ్చిరి. ప్రజాపతి వీరికి అమృతం ఉపదేశించెను. వారు అమృతమును మంథనం చేసి దానిని పొందిరి. ఎవరు దీనిని మొదట సేవించవలెను అని ప్రశ్న ఉదయించెను. అపుడు మొదట దేవతలు సేవించిరి. తద్వారా దేవతలు అజరామరులైరి అమృతముచే దేవతలు ఆకలిని కాలమును అధిగమించిరి. పరాజితం అయిన కాలమును ప్రజాపతినుండి భూతములను వశపరుచుకొనిరి. అపుడు అసురులు దేవతలపై దండెత్తిరి. వారు పరస్పరం యుద్ధం చేసికొనిరి. దీర్ఘజిహ్వా అను అసుర కన్య దేవతలసేనను సంహారము చేయ దొడంగెను. ఆ దేవతలు స్కందునికి ''దీర్ఘజిహ్వా మా సేనను సంహారము చేయుచున్నది. మీరు దానిని వశపర్చుకొనుడ'' ని మొరపెట్టుకొనిరి. స్కందుడు నాకు వరమిమ్మని దేవతలనడిగెను. దేవతలు ' ఓం' ను ఉచ్చరించిరి. అప్పుడు స్కందుడు వస్తు, రుద్రుడు ఆదిత్యులలో ఒకరి నగుదునుగాక. దేవతలు ఓం కారమునుచ్చరించిన తర్వాత అదే విధముగా జరిగెను. ప్రాచీనకాలములో సోమ, ధర, అగ్ని, మాతరిశ్వ, ప్రభాస, ప్రత్యూష, ఆహ అను 7 వసు లుండిరి. ఇందులో 8 వది ధ్రువ పేరుతో వసువయ్యెను. సమస్త ప్రాణులలో నిశ్చితంగా నుండుటచే ధ్రువుడనే పేరు వచ్చెను. ప్రాచీనకాలములో అజ, ఏకపాత, అహిర్బుధ్న, హర, వైశ్వానర, బహురూప, త్ర్యమ్బక, విశ్వరూప, స్థాణు శివ ఈ 10 రుద్రులుండిరి. ఇందులో గుహుడు (కార్తికేయుడు) శంకరుడును 11వ రుద్రుడయ్యెను. ఈ లోకములలో ఇతడి కళ్యాణమగు గాక అను వ్యుత్పత్తి అను సారము ఈ పేరు వచ్చెను. ప్రాచీన కాలములో ఇంద్ర, భగ పూషా, అర్యమా, మిత్ర, వరుణ, ధాతా, వివస్వానుడు, అంశ, భాస్కర, త్వష్టా, విష్ణు ఈ 12 ఆదిత్యులుండిరి. ఇందులో కార్తికేయుడు అహస్పతి అను 13 వ మాసము అధికముగా నుండును. కావున ఆ మాసములో

అహస్పతి అను ఆదిత్యుడు తపించును. ఈవిధముగా సమస్త లోక ఛంద, దేవతలలో స్కందుడు రాజు, అధిపతిగా అయ్యెను. అతనికి నమస్కరించి అన్ని కార్యములు ప్రారంభించవలెను. ఈ విధి తెలిసిన వారందరికి కార్య సిద్ధి కల్గును.

అథో స దీర్ఘజిహ్వ్యై రేవతీమేవ ప్రాహిణోత్ । సా శాలావృకీ భూత్వాఽసురసేనామభ్యవర్తత। అథో దీర్ఘజిహ్వామేవాగ్రేఽభక్షయత్। తాం హత్వా శకునిర్భూత్వా సోల్కా సవిద్యుత్సాఽశ్మవర్షా సర్వప్రహరణవర్షిణీ బహురూపాఽసురానభ్యజయత్తేఽసురా వధ్యమానా బహురూపయా గర్భానీయుః మానుషీణాం చామానుషీణాం చ । అథో రేవతీ తావసురాన్ గర్భేష్వపశ్యత్ మానుషీణాం చామానుషీణాం చ । తత ఏనానబధీజ్జాతహారిణీ భూత్వా । తస్మాజ్జాతహారిణీ పుష్పం హన్తి వపుశ్చ హన్తి గర్భాంశ్చ హన్తి జాతాంశ్చ హన్తి జాయమానాంశ్చ జనిష్యమాణాంశ్చ హన్తి, యద్భవత్యాసు, రమధార్మికాణామపత్యమధర్మోపహతం విశేషేణ । సైషా వృద్ధజీవక ! రేవతీ బహురూపా జాతహారిణీ పిలిపిచ్ఛికేతి చోచ్యతే, రౌద్రీతి చోచ్యతే, వారుణీతి చోచ్యతే । సైషా స్కన్దవరాజ్ఞయా సర్వజాతిషు భూతా యాఽధార్మికాణి మూఢయత్యసతాం విచ్ఛేదాయ । వృద్ధజీవక ! తస్యాస్తు నిదానం చాగమనం చ పూర్వరూపం చ నివర్తనం చ భేషజం చోపదేక్ష్యామః । కస్మాత్, సంస(ర్గనే) హ్యేషామానురాణామసతాం సన్తోఽపి వధ్యన్తే । సంసర్గే హి జాతహారిణీ దివ్యేన చక్షుషా దృశ్యతే । తస్యాస్తు ధర్మ ఏవ నివృత్తికారణముక్తమితి ॥ 7 ॥

అతడు దీర్ఘజిహ్వ కొరకు రేవతిని పంపెను. అది శాల వృకి అయి అసుర సేనను సంహారము చేయదొడగెను. మొట్టమొదట దీర్ఘజిహ్వనే భక్షించెను. తర్వాత శకునిగా అయి ఉల్కలు, ఉరుములు మెరుపులు రాళ్లతో కూడిన వర్షమై అన్ని ఆయుధముల వర్షమును కురిపించి అనేక రూపములు ధరించి అసురులను పరాజితము చేసెను - ఈ విధముగ అనేకరూపములు కల్గిన శకుని ద్వారా పరాజితమైన అసురులు మనుష్యులలో మరియు ఇతర ప్రాణుల గర్భములో జొచ్చెను. రేవతి అది చూచి జాతహారిణిగా మారి సంహరించెను. ఈ విధముగా ఆజాతహారిణికి పుష్పము, వపు, గర్భము, ఉత్పన్నమైన, ఉత్పన్నమగు, ఉత్పన్నము

చేయు ప్రాణులను నష్టమొందించును. ప్రత్యేకించి అది అసుర, అధార్మికుల సంతానమును అధర్మ యుక్త ప్రాణులను నష్టమొందించును. ఓ వృద్ధజీవకా! ఈ విధముగా అనేక రూపములైన జాతహారిణి (పుట్టు ప్రాణులను హరించునది) రేవతి , పిలిపిచ్చికా, రౌద్రి, వారుణి మొదలగు పేర్లతో పిలవబడును. ఈ రేవతి స్కంధుని ఆజ్ఞతో అన్ని జాతులలో ఉత్పన్నమగు అధార్మికులను మూఢులుగా చేయును. దృష్టి నాశము చేయును. ఓ వృద్ధ జీవకా! ఇప్పుడు రేవతీ నిదానము, ఆగమనం (సంప్రాప్తి) పూర్వరూపము, నివృత్తి, చికిత్స మొదలగునవి ఉపదేశించబడును. దుష్టుల సంసర్గముతో సజ్జన ప్రాణుల వధకూడ జరుగును. సంసర్గముగుటచే ఈ జాత హారిణి దివ్య చక్షులకు మాత్రమే కనపడును. ధర్మాచరణము దాని నివృత్తి మార్గము.

అథ ఖలు యా స్త్రీ త్యక్తధర్మమఙ్గలాచారశౌచదేవక్రియా దేవ గోబ్రాహ్మణగురువృద్ధసద్ద్వేషిణీ దురాచారాఽహఙ్కృతాఽనవస్థితా వైరకలిమాంసహింసానిద్రామైథునప్రియా చణ్డాఽరున్తుదా ద్రుష్టశూకా పాపదూకా విగతసాధ్వసాఽథోఽకస్మాత్ప్రహసనాఽథోఽకస్మాత్ప్రరోదనాఽథోఽ-కస్మాచ్ఛోచనాఽనృతవాదినీ ఘస్మరాఽథో ఆహుః సర్వాశినీ స్వమతకారిణీ పథ్యవచనభోజనత్యాగినీ భృశమశ్రద్దధానా పరవిజాతోపహింసికా స్వార్థపరా పరార్థవిలమ్బినీ ప్రతీపా భర్తరి, పుత్రేషు చ నిఃస్నేహా, తైశ్చ నిత్యశపథా, శ్వశురనన్దాదేవరాన్ఋత్విజమన్యానన్ వా తత్ప్రనీయాన్మహతో వాఽమన్యతే తథైనాన్మన్యునా నిర్దహన్త్యభిశపన్తి వా, సపత్నీం వా దుఃశీలా పాపచక్షురభిధ్యాయతి, మన్త్రాసదౌషధకర్మభిర్వైనామభిచరతి, మూర్ధ్ని చాభిహన్తి బాలం, న చైషాం సుఖదుఃఖజ్ఞా భవతి, మిత్రద్రోహిణీ హ్యమఙ్గలవాదినీ శాన్తిహోమజపదానబలి-కర్మస్వస్త్యయనావష్టీమపరిచుమ్బనపరిష్వజనపరివర్జితా స్థానేష్వపి భవతి; తస్యా ఏభిః కర్మభిరన్యైశ్చాశుభైః పూర్వకైశ్చేహ కృతైరతిపానభోజనస్వప్నవ్యాయామసేవనైశ్చ ఛిద్రేష్వేతేష్వధర్మద్వారేషు జాతహారిణీ సజ్జతే। అథో పతిరస్యా ఏవంశీలో భవతి। తయోరసాధ్యాం జాతహారిణీం విద్యాత్। అథో దమ్పత్యో -

(ఇతి తాడపత్రపుస్తకే 177తమం పత్రమ్)

రేకతరోఽధార్మికో భవతి కృచ్ఛ్రా భవతి। ఉభయోస్తు ధార్మికయోరార్జవయో-

రనభిమానికయోరరోగయోశ్చ ప్రజా వర్తతే । యదా వా స్త్రీ ప్రథమగర్భిణీ మ్రియమాణాపత్యాభిరాలిభిర్వాఽన్యాభిరచౌక్షాభిరశుభాభిరసతీభిరమానుష-పరిగ్రహీతాభిర్జాతహారిణీసక్తాభిర్వా సంయోగముపైతి, సహ భుఙ్క్తే, సహ స్నాతి, వస్త్రాలఙ్కారం వా దదాతి, తాసాం స్నానమూత్రబలిభూమీరాక్రామతి, విశేషాదార్తవోపహతాని చైతాని కేశలోమనఖోద్వర్తనకజ్జీర్ణవస్త్రావకర్తనాన్యాక్రామతి, భోజనశేషం పానశేషమౌషధశేషం గన్ధశేషం పుష్పశేషం జీర్ణోపానహౌ వా దధాతి, తదా జాతహారిణీ సజ్జతే । యదా వైనాం ప్రథమగర్భిణీం వా దర్శనీయాం వపుష్మతీమరోగాం పీనశ్రోణిపయోధరోరుబాహువదనామభిజాయమాన-సౌభాగ్యాం సుకేశీం విశాలరక్తాన్తలోచనామభివర్ధమానలోమరాజిం స్నిగ్ధకరచరణ-నఖదృష్టిత్వచమతిసుకుమారీమకలేశసహామనాయాసపరమాం కాలయోగాదభి-వర్ధమానాగర్భాముపచీయమానవపుషమాప్యాయమానపయసం స్త్రియం గర్భిణీం దృష్ట్వా దురాత్మానోఽన్వీక్షన్తే చాస్యాః శాన్తికర్మ క్రియతే తదాఽస్యా జాతహారిణీ సజ్జతే । ఏతస్మాత్ కారణాత్ పుత్రీయా కామ్యేష్టిరహన్యహన్యుక్తా, సా హ్యస్యాః పాపం శమయతి తస్మాజ్జనన్యాఽపి సహ భోక్తుం నార్హతి గర్భిణీ ॥ 8 ॥

జాతహారిణీ ఎవరిని ఆక్రమించును? ఏ స్త్రీ ధర్మము, మంగళాచారము శౌచము, దేవతపూజ మొదలగు వాటిని త్యజించునో, దేవతలు, బ్రహ్మణ గురువృద్ధ సజ్జనులను ద్వేషించునో, దురాచారిణి అహంకారి అస్థిరచిత్తము గలది వైరము, కలి, మాంసము హింస నిద్ర మైథునము అందు ప్రియము గలది, చండ అరుంతుదా (మర్మ స్థలమును గాయపర్చునది) దందశూకా వావదూకా, విగతసాధ్వసా ఎల్లప్పుడు నవ్వునది, ఏడ్చునది, అసత్యభాషణము చేయునది ఘస్మరా, అన్నిటిని భక్షించునది, తన కిష్టము వచ్చినట్లు పనులు చేయుట, పథ్యవచనము, పథ్య భోజనము త్యజించునది, విశ్వాసము లేనిది, ఇతరుల సంతానమును చంపునది, అతిస్వార్థినీ, పరార్థములో ఆలస్యము చేయునది, పలికి ప్రతి కూలముగానుండునది పుత్ర వాత్సల్యము లేనిది, ఎప్పుడు అతనిపై శపథముచేయునది, తన మామ, మరిది, బావ, ఋత్విజులను అన్యులను అవమానించునది వారిని కోపముతో కొట్టునది శపించునది, దుశ్చరిత్ర గలస్త్రీ తన సవతి విషయములందు పాపయుక్త విచారము చేయునది మంత్రము, దూషిత

ఔషధములు దూషిత కర్మలచే వారిని అభిచారము చేయునది. పిల్లల శిరస్సును గాయపర్చునది, సుఖ దుఃఖముల జ్ఞానము తెలియనిది - మిత్రులకు ద్రోహము చేయునది, అమంగళ భాషణము చేయునది ఉచిత స్థలమునందు శాంతి, హోమ, జప, దాన, బలికర్మ స్వస్త్యయన, అవక్షీవనము ( ఉమ్మివేయుట) చుంబనము ఆలింగనము చేయనివారు, ఇలాంటి స్త్రీకి ఈ కర్మలవలన, పూర్వజన్మ కర్మలవలన అశుభకర్మలు అతిపానము అతిభోజనము, అతి స్వప్నము అతివ్యాయామము మొదలగు వాటి సేవన వలన ఉత్పన్నమైన దోషములు, అన్య అధార్మిక కార్యముల వలన జాతహారిణి ఆక్రమించును. దీని వలన ఆమెభర్త కూడ ఇదే స్వభావము ఆచరణ కలిగియుండును. వారిద్దరిలో అసాధ్య జాతహారిణి అని తెలుసుకొనుము. ఇద్దరిలో ఒకరు అధార్మికులైనచో ఆ జాతహారిణి కృచ్ఛ్ర సాధ్యమగును. ఇద్దరూ ధార్మికులై సరళప్రకృతి కల్గి అభిమాన శూన్యమై రోగ రహితమైనచో వారి సంతానము వృద్ధి చెందును. స్త్రీకే ప్రథమ గర్భమైనపుడు మరణించు సంతానము గల స్త్రీలతో మరియు అసుందరము అశుభము, అసతి, మనుష్యులు స్వీకరించని వారు మరియు జాతహారిణి యుక్త స్త్రీలతో సంయోగము చెందునది, వారితో భోజన స్నానములను చేయునది, వస్త్రాలంకారములు చేయునది, వారి స్నానమూత్ర బలిస్థానములను ఆక్రాంతము చేయునది. మరియు విశేషించి వారి ఆర్తవయుక్తమైన కేశ, రోమ, నఖ, జీర్ణమస్త్రములు, కత్తిరించిన నఖములు వెంట్రుకలు మొదలగువాటిని ఆక్రమించునది. వారి భోజన శేషములు, పానశేషములు, ఔషధ శేషములు, గంధ శేషమును పుష్పశేషమును ఆక్రమించునది. మరియు పాదచెప్పులను ధరించునది వీరిని అపుడు జాతహారిణి ఆక్రమణము చేయును. లేదా మొదటి గర్భము గల స్త్రీ దర్శనీయ శరీరము కలది రోగరహితము స్థూలశ్రోణి స్తనములు, ఊరు, బాహు, సుందరముఖం కల స్త్రీ, సౌభాగ్యవతి మంచి వెంట్రుకలు కలది, నేత్ర అంతర్భాగంలో విశాలము, రక్తవర్ణం అయి ఉన్నది శరీరముపై వెంట్రుకలు వృద్ధి చెంది ఉన్నది, కాళ్ళు చేతులు, నఖములు, దృష్టి, త్వచ, మిక్కిలి స్నిగ్ధం అయి ఉన్నది, సుకుమారి, క్లేశము, పరిశ్రమను సహించలేనిది కాలయోగముతో గర్భం వృద్ధిపొందునది శరీర వృద్ధి పాలవృద్ధి కలిగినది ఇలాంటి గర్భిణి స్త్రీని దుష్టులు చూసి ఈర్ష్యలు అగుదురు.

దీని శాంతికర్మ చేయనిచో జాతహారిణి ఆగ్రహించును. కావున ప్రతిరోజు పుత్రోత్పత్తి కొరకు కామ్యేష్టిని చేయు విధానం చెప్పబడినది. దీని ద్వారా ఆపాపం శాంతించును. కావున గర్భిణి స్త్రీ తన తల్లితో కూడా భోజనము చేయకూడదు.

**విశేషాత్ ప్రథమే గర్భే ప్రమాదం చాత్ర వర్జయేత్।**
**బహుయాజ్యస్య విప్రస్య సంప్రసక్తస్య యాజనే ॥ 9 ॥**
**విదుషోఽపి స్వదోషేణ సజ్జతే జాతహారిణీ।**
**అక్షేప్తా యశ్చ వాదేషు దామ్భికోఽహఙ్కృతశ్చ యః ॥ 10 ॥**
**సర్వే తే జాతహారిణ్యా భక్ష్యభూతాః సయాజకాః।**

విశేషించి ప్రథమ గర్భంలో ప్రమాదం చేయకూడదు. ఎందుకనగా యజ్ఞయాగాదులు చేయు బ్రాహ్మణులపై పండితులపై వారి దోషములచేతనే జాతహారిణి ఆక్రమణం చేయును. వివాదములో ఎక్కువగా ఆక్షేపించువారు ఎక్కువగా డంభము పలుకువారు, అహంకారి, యాజక మొదలగు వారి జాతహారిణి భక్ష్యములు అగుదురు.

**రాత్రౌ యదా గతా మార్గాత్ పతిః పాంసులపాదకః ॥ 11 ॥**
**స్పృశేదృతౌ వా గర్భే వా తదాఽఽవిశతి రేవతీ।**

రాత్రులందు మార్గస్ఖలిత భర్తల పాదములు ధూళిఅయి ఉన్నపుడు ఋతుకాలములో స్త్రీని స్పర్శించినపుడు రేవతి గర్భము నందు ప్రవేశించును.

**గృహీతాం జాతహారిణ్యా సేవిత్వా యః స్త్రియం పతిః ॥ 12 ॥**
**భార్యాముపైతి తత్కాలం సజ్జతే జాతహారిణీ।**

భర్త, జాతహారిణి ఆక్రాంతం అయిన స్త్రీని సంభోగం చేసి తన భార్యను కలిసినపుడు ఆమెను జాతహారిణి ఆక్రమించును.

**గృహీతం జాతహారిణ్యా గృహం నిత్యం చ వర్జయేత్ ॥ 13 ॥**
**ఆదదానం తతః కిఞ్చిద్గృహ్ణీతే జాతహారిణీ।**

జాతహారిణి ఆక్రాంతమైన ఇంటిని ఎల్లపుడూ త్యజించవలెను. లేనిచో ఆ ఇంటి నుండి ఏదైనా తీసికొన్న వారికి జాతహారిణి ఆక్రమించును.

**వధభేదాఙ్గకరణైర్గవాం బన్ధనదోహనైః ॥ 14 ॥**
**గోపాలస్య ప్రజా హన్తి గోమాతా జాతహారిణీ ।**
**మహిష్యుష్ట్రజపాలానామేవమేవ ప్రజాక్షయమ్ ॥ 15 ॥**
**కరోత్యధర్మసఞ్జాతా ప్రసక్తా జాతహారిణీ ।**

గోవధ, అంగభయం, బంధనం, దోహనము, మొదలగు కారణములచే జాతహారిణీ రూపమైన గోమాత గోపాలుర సంతానమును హత్యచేయును. ఇదే విధముగా అధర్మంచే ఉత్పన్నం అయిన జాతహారిణీ బర్రె, ఒంటె, మేకలను పాలించువారి వ్యక్తుల సంతానమును కూడా నష్టమొందించును.

**బ్రహ్మస్వహారిణాం లోకే విషమాణాం దురాత్మనామ్ ॥ 16 ॥**
**తస్కరాణాం శఠానాం చ ప్రజా హన్త్యుగ్రరేవతీ ।**

ఉగ్రస్వరూపం అయిన రేవతి ప్రపంచంలో బ్రహ్మను హరించు విషమ, దుష్ట, చోర, ధూర్త, వ్యక్తుల సంతానమును నష్టమొందించును.

**రసనాః పాపకార్యాణాం దుష్కులా భిన్నసేతవః ॥ 17 ॥**
**యే భవన్త్యనయప్రాయా నిర్దయాః సర్వజాతిషు ।**
**అరక్షిణస్తీక్ష్ణదణ్డా వృద్ధానాం శాసనాతిగాః ॥ 18 ॥**
**అనపేక్షితవృత్తాన్తా అధర్మస్య ప్రవర్తకాః ।**
**రాజ్ఞో యస్య చ దౌర్బల్యాత్ క్షయం యాన్తీహ చ ప్రజాః ॥ 19 ॥**
**గోబ్రాహ్మణం విశేషేణ హన్తి తం జాతహారిణీ ।**

ఏ వ్యక్తి పాపకర్మలను చేయునో, నీచకులము వాడు, మర్యాదను ఉల్లంఘించువాడు, అన్యాయము చేయువాడు, సమస్తజీవుల యందు దయారహితుడు, ఎవరి చేతరక్షింప బడనివాడు తీక్ష్ణ దండము ధరించువాడు, వృద్ధుల శాసనం పాటించని వాడు, అపేక్షిత వృత్తాంతం కలవాడు, అధర్మప్రవర్తకుడు దుర్బలుడైన రాజువలన ప్రజలు గోబ్రాహ్మణులు నశించుదురో వారిని జాతహారిణి నష్టమొందించును.

**ఏవమేవ దురాత్మానో రాజమాత్రా నృపాజ్ఞయా ॥ 20 ॥**
**ప్రజా యదా ప్రబాధన్తే హన్తి తాఞ్జాతహారిణీ ।**

ఇట్లే దుష్టులు రాజాజ్ఞతో ప్రజలను కష్టపెట్టినచో వారిని జాతహారిణి నష్టమొందించును.

**వణిక్ పణ్యోపఘాతీ యో యశ్చాప్యస్యం ప్రతీక్షక: ॥ 21 ॥**
**అతివార్ధుషికశ్చైవ హన్యన్తే బహురూపయా ।**

అన్యాయము చేయు వర్తకుడు, వారి అనుచరులు, అధిక ధనమును సంపాదించు ఇచ్ఛకలవారు, అనేక రూపములు కలిగిన జాతహారిణిచే నష్టం అగుదురు.

**కన్యాయా యశ్చ భూమేశ్చ హిరణ్యస్యాశ్వవాససామ్ ॥ 22 ॥**
**కుర్వన్తి యేఽనృతాన్యేషాం (ఘాతిని) జాతహారిణే ।**

ఎవరైతే కన్యా, భూమి, స్వర్ణము, అశ్వము, వస్త్రముల విషయములో అసత్య వ్యవహారము చేయుదురో వారిని జాతహారిణి నష్టమొందించును.

**సన్ధ్యయోరప్సు రజసి శూన్యదేవాలయేషు చ ॥ 23 ॥**
**మైథునం యాన్తి యే మోహాద్ఘ్నన్తి తాఞ్జాతహారిణీ ।**

ఎవరయితే అజ్ఞాన వశమున ఇరు సంధ్యలలో నదీ, సరస్సులలో, ధూళిలో, శూన్య దేవాలయములలో మైథునం చేయుదురో వారిని జాతహారిణి నష్టము చేయును.

**అధర్మద్వారమాసాద్య యదా విశతి రేవతీ ॥ 24 ॥**
**నారీం తదా భవన్త్యస్యా రూపాణీమాని జీవక ! ।**
**( ఇతి తాడపత్రపుస్తకే 178 తమం పత్రమ్)**

ఓ జీవకా! పై చెప్పిన అధర్మ మార్గములతో రేవతి ఎపుడు స్త్రీలో ప్రవేశించునో అపుడు ఆమె శరీరం మలినమై ఈ క్రింది లక్షణములు కలుగును.

**ప్రమ్లాయతస్తనోస్తస్యా రూపాణీమాని, హీయతే ॥ 25 ॥**
**దృష్టిర్వ్యాకులతాం యాతి యథాకాలం న పుష్యతి ।**
**భ్రష్టసత్త్వా నిరుత్సాహా కుక్షిశూలనిపీడితా ॥ 26 ॥**
**భవత్యప్రియరూపా చ తైస్తై ర్రోగైరుపద్రుతా ।**
**విపరీతసమారమ్భా విపరీతనిషేవిణీ ॥ 27 ॥**

ఉచ్ఛిష్టా వికృతా ధృష్టా సర్వార్థేషు ప్రవర్తతే ।
అర్థసిద్ధిర్న భవతి సంపచ్చాస్యాః ప్రలుప్యతే ॥ 28 ॥
గోజావిమహిషీష్వస్యా న జీవన్తి చ వత్సకాః ।
అయశః ప్రాప్నుతే ఘోరం వైధవ్యం వా నిగచ్ఛతి ॥ 29 ॥
కులక్షయం వా కురుతే ప్రసక్తా జాతహారిణీ ॥

దృష్టి హీనం అగుట, వ్యాకులత, సరిగ్గా పోషణ లేకుండుట మనస్సు పతితము అగుట, కార్యోత్సాహం లేకుండుట, కుక్షిశూల కలుగును. రూపము అప్రియం అగును. అనేక రోగములు కలుగును. అన్ని కార్యములు విపరీతమగును. విపరీత ఆచరణ కలిగి ఉండును. సమస్త విషయములలో ఉచ్ఛిష్ట, వికృత, ధృష్టముగా ప్రవర్తించును. ధనం లభించదు. సంపత్తు లుప్తమగును. వీరి ఆవులు, మేకలు, గొర్రెలు, బర్రెలు, మొదలగు వాటి సంతానం జీవించదు. భయంకరమయిన అపయశస్సు కలుగును. వైధవ్యం కలుగును. కులక్షయం కలుగును.

శాస్త్రతస్త్రివిధామాహుర్మునయో జాతహారిణీమ్ ॥ 30 ॥
సాధ్యాం యాప్యామసాధ్యాం చ తాసాం లక్షణముచ్యతే ॥

ఋషులు, శాస్త్రానుసారము 3 విధములైన జాతహారిణిని చెప్పిరి.
1. సాధ్యము, 2. యాప్యము, 3. అసాధ్యము. వాటి లక్షణములు చెప్పెదను.

ఆషోడశవర్షప్రాప్తా యా స్త్రీ పుష్పం న పశ్యతి ॥ 31 ॥
ప్రమ్లానబాహురకుచా తామాహుః శుష్కరేవతీమ్ ॥

**మొదలు సాధ్యజాతహారిణి లక్షణములు :** శుష్కరేవతి 16 సంవత్సరములు వచ్చిన స్త్రీకి రజోదర్శనం కాకుండుట, బాహువులు, కుచములు పలుచగా ఉండుట.

వినా పుష్పం తు యా నారీ యథాకాలం ప్రణశ్యతి ॥ 32 ॥
కృశా హీనబలా క్రుద్ధా సాఽపి చోక్తా కటమ్భరా ॥

**కటంభర :-** రజోదర్శనం కాకుండానే స్త్రీ నశించును. కృశత్వం, హీనబలము క్రోధం కలిగి ఉండును.

వృథా పుష్పం తు యా నారీ యథాకాలం ప్రపశ్యతి ॥ 33 ॥

**స్థూలలోమశగణ్డా వా పుష్పఘ్నీ సాఽపి రేవతీ ॥**

పుష్పఘ్ని : యథాకాలంలో రజో దర్శనం కలుగును కాని అది వ్యర్థం అగును. గండస్థలం స్థూలంగా, లోమయుక్తంగా ఉండును.

**కాలవర్ణప్రమాణైర్యా విషమం పుష్పముచ్చతి ॥ 34 ॥**
**అనిమిత్తబలగ్లానిర్వికుటా నామ సా స్మృతా ॥**

వికుట :- ఋతుస్రావము కాలము వర్ణము, ప్రమాణములలో విషమముగా ఉండును. కారణము లేకనే బలహాని, గ్లాని కలుగును.

**అభీక్ష్ణం స్రవతే యస్యా నార్యా యోనిః కృశాత్మనః ॥ 35 ॥**
**పరిస్రుతేతి సా జ్ఞేయా నారీణాం జాతహారిణీ ॥**

పరిశ్రుత : నిరంతరం యోని యందు స్రావము ఉండును.

**యస్యాస్త్వలక్ష్యమాలగ్నమణ్డం ప్రపతతి స్త్రియాః ॥ 36 ॥**
**అణ్డఘ్నమితి హ్యాహుస్తాం దారుణాం జాతహారిణీమ్ ॥**

అండఘ్ని : లక్ష్య యుక్తం అయిన అతికి ఉండిన అండము పడి పోవును. ఇది దారుణమైయిన అండఘ్ని జాతహారిణి.

**నాతినిర్వృత్తదేహాఙ్గో యస్యా గర్భో వినశ్యతి ॥ 37 ॥**
**దుర్ధరా నామ సా జ్ఞేయా సుఘోరా జాతహారిణీ ॥**

దుర్ధర : అంగములు అధికముగా ప్రస్ఫుటం కాని గర్భం నశించుట.

**సంపూర్ణాఙ్గం యదా గర్భం హరతే జాతహారిణీ ॥ 38 ॥**
**కాలరాత్రీతి సా ప్రోక్తా దుఃఖాత్ స్త్రీ తత్ర జీవతి ॥**

కాలరాత్రి : సంపూర్ణ అంగములు కలిగిన గర్భము, హరించబడును. దీనివలన స్త్రీ దుఃఖముచే జీవించును.

**యయా విసృజ్యతే గర్భః ప్రతీతో వాఽథ ముచ్యతే ॥ 39 ॥**
**స్త్రీవినాశాయ సా ప్రోక్తా మోహినీ జాతహారిణీ ॥**

మోహిని - గర్భము తన స్వస్థానం నుండి ముక్తి చెందును. దీని వలన స్త్రీ నశించును.

**యస్యా న స్పన్దతే గర్భః స్తమ్భనీ నామ సా స్మృతా ॥ 40 ॥**

స్తంభిని :- ఇందులో గర్భం స్పందించదు.

**ఉదరస్థో యయా క్రోశేత్ క్రోశనా నామ సా స్మృతా ॥**
**ద్వైతా జాతహారిణ్యో జీవమానాసు మాతృషు ॥ 41 ॥**
**అసాధ్యాః పుష్పఘాతిన్యః సాధ్యా గర్భోపఘాతికాః ।**
**జాయతే తు మృతం నిత్యం యస్యా నార్యాః సవే సవే ॥ 42 ॥**
**నాకినీమితి తాం విద్యాద్దారుణాం జాతహారిణీమ్ ।**

క్రోశనా : ఉదరస్థ గర్భము ఆక్రోశించును. ఈ విధముగా బ్రతికి ఉన్న స్త్రీలలో 10 విధములైన జాతహారిణి చెప్పబడినది. ఇందులో స్త్రీల మృత్యువు కలగదు. ఆర్తవం నశింప చేయునవి అసాధ్యము. గర్భమును నశింపచేయునవి సాధ్యములు.

ఇపుడు యూప్య జాతహారిణి భేదములు, లక్షణములు చెప్పబడును.

1. నాగిని- ప్రతి గర్భము మృత గర్భముగా ఉత్పన్నం అగుట.

**జాతం జాతమపత్యం తు యస్యాః సద్యో వినశ్యతి ॥ 43 ॥**
**పిశాచీ నామ సా ఘోరా మాంసాదీ జాతహారిణీ ॥**

పిశాచి - పుట్టిన వెంటనే మరణించుట. ఈ మాంసభక్షణము చేయు జాతహారిణిని పిశాచి అందురు.

ద్వితీయే దివసే యక్షీ, తృతీయేఽహని చాసురీ ॥ 44 ॥
కలిర్నామ చతుర్థేఽహ్ని, పఞ్చమేఽహ్ని చ వారుణీ ॥
షష్ఠేఽహని స్మృతా షష్ఠీ, సప్తమేఽహని భీరుకా ॥ 45 ॥
అష్టమే దివసే యామ్యా, మాతఙ్గీ నవమేఽహని ॥
దశమే భద్రకాలీతి, రౌద్రీ త్వేకాదశేఽహని ।
ద్వాదశే వధికా ప్రోక్తా, త్రయోదశే చ చణ్డికా ॥ 46 ॥
కపాలమాలినీ నామ చతుర్దశే చ రేవతీ ।
**తతః పక్షాత్ పరే కాలే విజ్ఞేయా పిలిపిచ్ఛికా ॥ 47 ॥**

పుట్టిన రెండవ రోజున మరణించు పుత్రుని కనునది యక్ష్య-
3వ దినమున నశించునది అసురీ.
4వ దినమున నశించునది కలి

5వ దినమున నశించునది వారుణి.

6వ దినమున నశించునది షష్ఠీ

7వ దినమున నశించునది భారుక

8వ దినమున నశించునది యామ్య

9 వ దినమున నశించునది మాతంగి

10వ దినమున నశించునది భద్రకాళి

11వ దినమున నశించునది రౌద్రి

12వ దినమున నశించునది వర్ధిక

13వ దినమున నశించునది చండిక

14వ దినమున నశించునది కపాలమాలిని

15వ దినతర్వాత నశించునది పిల్లిపిచ్చుక.

**ఏతాః షోడశ నిర్దిష్టా నామభిః కర్మభిః పృథక్ ।**
**దారుణా జాతహారిణ్యో యాప్యా ధర్మక్రియావతామ్ ॥ 48 ॥**

ఈ విధంగా ధర్మ కర్మయుక్తమగు స్త్రీలలో నామము కర్మానుసారం 16 ప్రకారముల దారుణ యాప్య జాతహారిణిలు చెప్పబడినవి.

**యస్యాస్తు గర్భరూపాణి పఞ్చ షట్ సప్త వా మునే ! ।**
**మ్రియన్తేఽనన్తరం వశ్యా అసాధ్యా జాతహారిణీ ॥ 49 ॥**

ఇపుడు అసాధ్య జాతహారిణి భేదములు, లక్షణములు చెప్పబడును. వశ్య - గర్భరూపం అయిన బాలుడు 5,6,7 మాసములలో నశించును.

**మ్రియన్తే దారకా యస్యాః కన్యా జీవన్త్యయత్నతః ।**
**కులక్షయకరీ నామ సాఽసాధ్యా జాతహారిణీ ॥ 50 ॥**

**కులక్షయకరి :** ఇందులో పుత్రులు మరణింతురు. కన్యలు అప్రయత్నంగానే జీవించెదరు.

**జాతం జాతమపత్యం తు యస్యాశ్చ మ్రియతే స్త్రియాః ।**
**ఘోరా పుణ్యజనీ నామ సాఽసాధ్యా జాతహారిణీ ॥ 51 ॥**

**పుణ్యజను :** ఉత్పన్నం అయిన వెంటనే మరణించుట.

**నిష్పన్నం మ్రియతేఽపత్యం యస్యాః ప్రాక్ షోడశాబ్దతః।**
**పౌరుషాదినీ సా ప్రోక్తా అసాధ్యా జాతహారిణీ ॥ 52 ॥**

పౌరుషాదిని : సంతానం 16 సంవత్సరముల పూర్వమే మరణించును.

**బిభర్త్యన్యం యదా గర్భం తదా పూర్వః ప్రమీయతే।**
**సందంశీతి వదన్త్యేనామసాధ్యాం జాత(హారిణీమ్) ॥ 53 ॥**

సందంశి : రెండవ గర్భం ధరించునపుడు మొదటి గర్భంన కలిగిన పుత్రుడు నశించును.

**గర్భేణైకం గ్రహేణైకం మృత్యునైకేన యుజ్యతే।**
**ఏషా కర్కోటకీత్యుక్తా దారుణా జాతహారిణీ ॥ 54 ॥**

కర్కోటికి- గర్భము ఒకసారి వ్యక్తి, ఒకసారి గ్రహము, ఒకసారి మృత్యుయుక్తం అగును.

**యమజం మ్రియతే యస్యా ఏకం వోభయమేవ వా।**
**తామాహురిన్ద్రవడవామసాధ్యాం జాతహారిణీమ్ ॥ 55 ॥**

ఇంద్రవడవా : ఒకరు లేక ఇద్దరు కవల పిల్లలు మరణింతురు.

**ఏకనాభిప్రభవయోరేకశ్చేన్మ్రియతే పురా।**
**మ్రియతే తద్వదప్యేకస్తామాహుర్బడవాముఖీమ్ ॥ 56 ॥**

బడబాముఖి - ఒకే నాభితో ఉత్పన్నం అగు కవలపిల్లలు ఒకడు మరణించినచో రెండవవాడు కూడా మరణించును.

**అథైవంవాదినమృషిం కశ్యపం లోకపూజితమ్।**
**పునరేవ మహాప్రశ్నమపృచ్ఛద్ వృద్ధజీవకః ॥ 57 ॥**

ఈ విధముగా ఉపదేశించు లోకపూజితుడైన మహర్షి కశ్యపునితో వృద్ధజీవకుడు తిరిగి ఈ క్రింది ప్రశ్నను అడిగెను.

**ఏకనాభికయోః కస్మాత్తుల్యం మరణజీవితమ్।**
**రోగారోగ్యం సుఖం దుఃఖం న తు తృప్తిః సమానజా ॥ 58 ॥**

ఒకే నాభి నుండి ఉత్పన్నం అగు కవల పిల్లల తృప్తి పోషణ సమానముగానే

లేనప్పటికి మృత్యు, జీవనము, ఆరోగ్యము, రోగము సుఖదుఃఖాదులు సమానంగానే ఎందుకుండును?

**అథ ఖలు భగవాన్ కశ్యప ఉవాచ -**
**ఏకమేవ హి తద్ బీజం భిన్నం వాయుబలాదథ ।**
**సమానకర్మకత్వాత్ ప్రాణ్నాద్వ్యైకత్వం చ జన్మ చ ॥ 59 ॥**
**తుల్యం నిషేకాద్ వృద్ధేశ్చ జన్మనః స్తనసేవనాత్ ।**
**తస్మాత్తుల్యం వయః ప్రోక్తం సుఖం దుఃఖం భవాభవౌ ॥ 60 ॥**
**లక్షణాకృతివర్ణాఙ్గబలప్రకృతితుల్యతా ।**
**న తు తృప్తివిసర్గాణాం పృథగ్భావాత్ సమానతా ॥ 61 ॥ ఇతి ।**

భగవాన్ కశ్యపుడు ఉత్తరము ఇచ్చెను. గర్భములో అది ఒకే బీజముగా ఉండును. అది సమాన కర్మల వలన వాయువు చే రెండుగా విభజింపబడును. వీరిద్దరి జన్మము ఒకే విధంగా ఉండును. వీరి నిషేకము (గర్భాదానము), వృద్ధి జన్మము స్తనపానాదులు సమానం అగుటచే వయస్సు సుఖదుఃఖములు భవ అభవములు సమానంగా ఉండును. వీరి లక్షణములు, ఆకృతి, వర్ణ, అంగములు బలము, ప్రకృతి మొదలగునవి సమానముగానే ఉండును. కాని వేరుఅగుటచే వారి పోషణ మలమూత్రాది విసర్గములు సమానముగా ఉండవు.

**అథ ఖలు వృద్ధజీవక ! త్రివిధైవ జాతహారిణీ ప్రోచ్యతే లోకభేదతః - దైవీ, మానుషీ, తిరశ్చీనేతి । తస్మాత్త్రయో లోకా భగవత్యా రేవత్యా బహురూపయా వ్యాప్తాః । ఇత్యతశ్చ సర్వలోకభయఙ్కరీ రేవతీ పఠ్యతే । తాం దేవా అ(మ)న్యన్త, తత ఏషాం ప్రజాః ప్రావృధ్యన్త; న ఏషాం ప్రజా విచ్ఛేదమగమత్ । నాస్య ప్రజా విచ్ఛిద్యతే య ఏవం వేద । తామథ రేవతీం సర్వలోకగురుమభివ్యాపికాం సర్వర్షీణాం కశ్యప ఏవాగ్రే తపసోగ్రేణాఽవిన్దత । తస్మై ప్రజాం బహులామాశిరాయుష్మతీ-మవిచ్ఛిన్నాం ప్రాదాత్ । తతః సర్వేభ్యోఽభ్యధికోఽభవత్ । రేవతీమేకశోఽభిజ్ఞశ్చ రేవతీకల్పం శిష్యేభ్యః ప్రాదాజ్జగద్ధితార్థమ్ ॥ 62 ॥**

ఓ వృద్ధజీవకా! లోకభేదముచే జాతహారిణి తిరిగి మూడు విధములుగా చెప్పబడినది. 1. దైవీ 2. మానుషీ 3. తిరశ్చీన ( పశుపక్షిసంబంధం అయినది. )

ఈ విధంగా ముల్లోకములలో అనేక రూపవతీ భగవతీ రేవతీ ద్వారా వ్యాప్తం అయినవి. కావున రేవతి సమస్తలోకములలో భయంకరమైనదిగా చెప్పబడినది. దేవతలు దానిని సన్మానించుదురు. కావున వారి సంతానం వృద్ధి పొందును. వారి సంతానం విచ్ఛిన్నం కాదు. ఎవరీ సత్యంను గ్రహింతురో వారి సంతానం విచ్ఛేదం కాదు. సమస్తలోకముల గురువుమరియు వ్యాపకం అయిన ఈ రేవతిని ఋషులందరి కంటె ముందు మహర్షి కాశ్యపుడు ఘోర తపస్సు ద్వారా తెలుసుకొనగలెగెను. కావున రేవతి కశ్యపునకు ఆశీర్వాదం ఇచ్చెను. అతడికి చాలా ఆయుష్మంతమైన సంతానం కలిగి అవిచ్ఛిన్నంగా ఉండును. కావున అధిక సంతానం అయినది. రేవతిని పూర్ణ రూపముగా తెలుసుకొని కశ్యపుడు లోక కళ్యాణార్థమై శిష్యులకు రేవతీ కల్పజ్ఞానం ప్రధానం చేసెను.

**అతో వృద్ధజీవక ! నిరుక్తా దైవీ రేవతీ; మానుషీమత్ర వ్యాఖ్యాస్యామః - తత్ర యథోక్తైరధర్మద్వారైర్యాం యాం స్త్రియమత్ర ప్రవిశతి, తాం తాం స్త్రియమనువర్తయిష్యామః ॥ 63 ॥**

ఈ విధముగా ఓ వృద్ధజీవకా! దైవీ రేవతి యొక్క వర్ణన చేయబడెను. ఇపుడు మనము మానుషీ రేవతిని వర్ణించెదము. యధోక్త అధర్మ ఉపాయముల ద్వారా ఏ స్త్రీలో అది ప్రవేశించునో అదే స్త్రీలో మనము అన్వయించుకొందుము.

**కస్మిన్ వయసి కాలే వా కస్మిన్ కర్మణి వా మునే ।**
**స్త్రియమావిశతే క్రుద్ధా భగవజ్జాతహారిణీ ॥ 64 ॥**

ఓ భగవాన్! క్రోధితమైన జాతహారిణి ఏ అవస్థా కాలకర్మలలో స్త్రీలో ప్రవేశించును.

**అథోవాచ భగవాన్ కశ్యపః -**

**రజస్వలాం గర్భిణీం వా ప్రసూతాం వా కుటీగతామ్**
**స్త్రియమావిశతే క్రుద్ధా త్రిషు కాలేషు రేవతీ ॥ 65 ॥**
**న చాధర్మమృతే నారీం విశతే జాతహారిణీ ।**
**మాతుః పితుః సుతానాం చ సాఽధర్మేణ ప్రవర్తతే ॥ 66 ॥**
**. . . . . . . . . . . మాతౄణాం చ ప్రజాక్షయమ్ ।**
**ఆయుః క్షయం చ బాలానాం కరోత్యేషా స్వకర్మజమ్ ॥ 67 ॥**

భగవాన్ కశ్యపుడు ఉత్తరం ఇచ్చెను. క్రోధితమైన రేవతి త్రికాలములలో రజస్వల, గర్భిణి, ప్రసూత, కుటి ప్రవేశిక రసాయనం సేవించు స్త్రీలో ప్రవేశించును. జాతహారిణి తల్లి, తండ్రి, పుత్రులలో అధర్మం లేక స్త్రీలో ప్రవేశించును. దీని ప్రవేశమునకు కారణము అధర్మమే. ఇదే తమ కర్మ కారణమును తల్లి సంతానము పుత్రుల ఆయుష్షును నాశనం చేయును.

అథ ఖలు వృద్ధజీవక ! ఇమాః స్త్రియశ్చతువిధా జాతహారిణ్యావిశ్య స్త్రియమత్ర ప్రవిశతి । వర్ణాం, వర్ణాన్తరాం లిఙ్గినీం, కారుకీమితి । తాః ఖల్వతో వ్యాఖ్యాస్యామః । అథో వృద్ధజీవక ! బ్రాహ్మణీం సమావిష్టాం గృహాగతాం స్త్రీం ప్రత్యుపతిష్ఠతే ఉ_భివాదయంతే సంవ్యవహరతే సంవదతి సంస్పృశతి సంభుక్తే ఉ_భిహన్త్యాక్రోశత్యుపహసతే పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమాక్రామతి వా తస్యా బ్రాహ్మణీ జాతహారిణీ భవతి । అథో ఆహుః - సైవైనాం బ్రాహ్మణీ ఋతుమతీముపసేచ్ఛేత్ । సైవ తత్ర ప్రాయశ్చిత్తిః । స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం కరోతి । నాస్యా బ్రాహ్మణీ జాతహారిణీ భవతి, యా ఏవం వేద । అథో వృద్ధజీవక! క్షత్రియామ్ జాతహారిణీం సమావిష్టాం గృహాగతాం స్త్రియం ప్రత్యుపతిష్ఠతే ఉ_భివాదయంతే సంవ్యవహరతే సంవదతి సంస్పృశతి సంభుక్తే ఉ_భిహన్త్యాక్రోశత్యుపహసతే పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమా-

(ఇతి తాడపత్రపుస్తకే 180తమం పత్రమ్)

క్రామతి వా తస్యాః క్షత్రియా జాతహారిణీ భవతి । అథో ఆహుః - సైవైనాం క్షత్రియా ఋతుమతీముపసేచ్ఛేత్, సైవ తత్ర ప్రాయశ్చిత్తిః । స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం కరోతి । నాస్యాః క్షత్రియా జాతహారిణీ భవతి, యా ఏవం వేద । అథో వృద్ధజీవక! వైశ్యాం జాతహారిణ్యా ఉ_ఉ_విష్టామథో మహాశూద్రీం స్త్రీం ప్రత్యుపతిష్ఠతే ఉ_భివాదయతే సంవ్యవహరతే సంవదతి సంస్పృశతి సంభుక్తే ఉ_భిహన్త్యాక్రోశ-త్యుపహసతే పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమాక్రామతి వా తస్యా వైశ్యా జాతహారిణీ భవతి, అథో శూద్రా, అథో మహాశూద్రీ వా । అథో ఆహుః - సైవైనాం వైశ్యావథో మహాశూద్రీ స్త్రియమృతుమతీముపసేచ్ఛేత్ । సైవ తత్ర ప్రాయశ్చిత్తిః । స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం కరోతి । నాస్యా వైశ్యా వా శూద్రా వా మహాశూద్రా వా జాతహారిణీ భవతి, యా ఏవం వేద । అథో వృద్ధజీవక! సూతమాగధవేన-

పుక్కసామ్బష్ఠప్రాచ్యకచణ్డాలముష్టికమేత(ద)దౌష్బద వాకద్రుమిడసింహ-
లోద్రఖశశకయవనపహ్లవతుఖా(షా) రకమ్బోజావన్త్యనేముకాభీరకహూణపార-
శవకులిన్దకిరాతశవరశమ్బరజా జాతహారిణ్యో భవన్తి। అథో ఆహుఃతామేవైనాం-
(వా)స్తికనిషాద ప్రభృతీనాం వర్ణసంకరాణాం వా యా స్త్రియో
జాతహారిణ్యాఽఽవిష్టా గృహిణీయుస్తాః స్త్రీః ప్రత్యుపతిష్ఠతే, అభివాదయతే,
అభినన్దయతే, సంవ్యవహరతి, సంవదతి, సంస్పృశతి, సంభుజ్క్తేఽభి-
హన్త్యాక్రోశతి, ఉపహతే పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమాక్రామతి వా తస్యాః ఏతా
వర్ణసంకరజా జాతహారిణ్యో భవన్తి। అథో ఆహుః తామేవైనాం స్త్రీయమృతు-
మతీమవసిఞ్చేత్। సైవ తత్ర ప్రాయశ్చిత్తిః। స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం
కరోతి। నాస్యా వర్ణసఙ్కరా జాతహారిణీ స్త్రీ జాతహారిణీ భవతి, యా ఏవం
వేద। అథో వృద్ధజీవక! లిఙ్గినీ పరివ్రాజికా శ్రమణకా కణ్డినీ నిర్గ్రన్థీ చీరవల్కలధారిణీ
తాపసీ చరికా జటినీ మాతృమణ్డలికీ దేవపరివారికా వేక్షణికా వా జాతహారిణ్యో
వా జాతహారిణ్యాఽఽవిష్టా వా గృహానుపేయాత్ తాం ప్రత్యుపతిష్ఠతేఽభి-
వాదయతే వా సంవ్యవహరతే వా సంస్పృశతి సంభుజ్క్తేఽభిహన్త్యాక్రోశత్యుపహతే
పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమాక్రామతి వా తస్యా లిఙ్గినీ జాతహారిణీ భవతి।
అథో ఆహుః - సైవైనాం లిఙ్గినీ స్త్రీయమృతుమతీమవసిఞ్చేత్। సైవ తత్ర
ప్రాయశ్చిత్తిః। స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం కరోతి। నాస్యా లిఙ్గినీ జాతహారిణీ
భవతి, యా ఏవం వేద। అథో వృద్ధజీవక! అయస్కారీ జాతహారిణ్యాఽఽవిష్టా
కార్ష్ణాయసేనార్ణో నాభ్యైత్యథో తక్ష్ణీ దారవేణాథో కులాలీ మార్త్తికేనాథో పదకరీ
చార్మణేనాథో మాలాకారీ ముక్తకుసుమేనాథో కువిన్దీ తానుకేనాథో సౌచికీ
స్యూతేనాథో రజకీ సురక్తేనాథో నేజికా నిర్ణిక్తేనాథో గోపీ తక్రేణాథో కారుకుణీ
(కీ)స్వేనార్ణ ణేన జాతహారిణ్యావిష్టా గృహానుపేయాత్ తాం స్త్రీ
ప్రత్యుపతిష్ఠతేఽభివాదయతే సంవ్యవహరతే సంవదతి సంస్పృశతి
సంభుజ్క్తేఽభిహన్త్యాక్రోశత్యుపహతే పదమృతునిర్మాల్యవాసోలఙ్కారమాక్రామతి
వా తస్యాః కారుకుణీ(కీ)జాతహారిణీ భవతి। అథో ఆహుః - సైవైనాం కారుకీ
స్త్రీయమృతుమతీమవసిఞ్చేత్। సైవ తత్ర ప్రాయశ్చిత్తిః। స్వేనైవైనాం భాగధేయేన
ప్రజావతీం కరోతి। నాస్యాః కారుకీ జాతహారిణీ భవతి, యా ఏవం వేద ॥ 68 ॥

ఓ వృద్ధ జీవకా! ఈ నాలుగు వర్ణముల స్త్రీలు (బ్రాహ్మణమొ॥) వర్ణాంతర, లింగిని, కారుకి ఈ నాలుగు విధములైన జాతిహారిణీ స్త్రీలలో ప్రవేశించి తిరిగి స్త్రీలలో ప్రవేశించును. వాటిని ఇపుడు వర్ణించెదము. ఏ స్త్రీ ఇంట్లోకి వచ్చిన బ్రాహ్మణీ జాతహారిణిచే అవరించబడిన స్త్రీ దగ్గర కూర్చుండునో దానికి అభివాదము చేయునో దానితో వ్యవహారణ చేయునో, దానితో సంభాషించుట, స్పర్శించుట దగ్గర కూర్చొని భుజించుట, కొట్టుట, తిట్టుట, దగ్గర పడుకొనుట, దాని పాదము ఋతు, మాల, వస్త్రాది అలంకారముల పై ఆక్రమించునో ఆస్త్రీలో బ్రాహ్మణీ జాతహారిణీ ప్రవేశించును. దీనికి ప్రాయశ్చిత్తము అదే బ్రాహ్మణీ ఋతుమతి స్త్రీని అవసించనము చేయుట. మరియు తన అంశచే దానిని సంతాన యుక్తం చేయుట ఎవరీ సత్యమును తెలిసికొందురో వారిని బ్రాహ్మణీ జాతహారిణీ బాధించదు. ఓ వృద్ధ జీవకా! ఏ స్త్రీ క్షత్రియ జాతహారిణీ ద్వారా ఆవహింపబడిన స్త్రీ దగ్గర కూర్చొనుట, అభివాదం చేయుట, వ్యవహారం చేయుట, మాట్లాడుట, స్పర్శించుట, భుజించుట, కొట్టుట, తిట్టుట, పడుకొనుట, పాద ఋతు, మాలా, వస్త్రాది అలంకారములను ఆక్రమించు ఆ స్త్రీలో క్షత్రియ జాతహారిణీ ప్రవేశించును. దీనికి ప్రాయశ్చిత్తము ఆ క్షత్రియ స్త్రీ ఋతుమతి స్త్రీని అవసించనం చేయుట, మరియు తన అంశచే దానిని సంతాన యుక్తం చేయుట. ఈ సత్యం తెలుసుకొన్న వారు క్షత్రియ జాతహారిణిచే ఆక్రాంతము కారు.

ఓ వృద్ధ జీవకా! ఎవరయితే జాతహారిణీ ద్వారా ఆవరించబడిన వైశ్య లేదా మహా శూద్ర స్త్రీ కూర్చొనుట, అభివాదం చేయుట వ్యవహారం చేయుట, మాట్లాడుట, స్పర్శించుట, కూర్చొనుట, కొట్టుట, తిట్టుట, పడుకొనుట, పాదములు, ఋతు, మతా వస్త్రాది అలంకారములపై ఆక్రమించుట చేయునో వారిని వైశ్య శూద్ర, జాతహారిణీ ఆవహించును. దీనికి ప్రాయిశ్చిత్తము, వైశ్య, శూద్రస్త్రీ ఈ ఋతుమతి స్త్రీని అవసించనము చేయుట. మరియు తన అంశచే సంతానయుక్తం చేయుట. ఎవరీ సత్యమును తెలుసుకొందురో వారిని, వైశ్య, శూద్ర జాతహారిని ఆవహించదు. ఓవృద్ధజీవకా! ఇది కాక సూత, మాగధ, పీణ పుక్కస, అంబష్ఠ, ప్రాచ్యక, చండాల, ముష్టిక, మేతడొంగ, డబాక, ద్రమిడ,

సింహల, ఉడు, కష, శక, యవన, పల్లత, తుకార, కంభోజ, అవంతు, అనేమక, అభీరక, కోణ, పారుష, వకుళాద, కిరాత, శబర, శంబర, మొదలగు దేశములలో ఉత్పన్నం అయిన జాతహారిణిలు కూడా ఉండును. ఏ స్త్రీలు ఈ నాస్తిక నిశాద మొదలగు వర్ణసంకర జాతహారుణలచే ఆక్రాంతమైన స్త్రీల దగ్గర కూర్చొనుట, అభివాదము చేయుట, వ్యవహారం, సంభాషణ, స్పర్శ, భుజించుట, కొట్టుట, తిట్టుట పడుకొనుట, పాద, ఋతు, మాల, వస్త్రాది అలంకారములపై ఆక్రమణం చేయుట వారిని వర్ణసంకర జాతహారిణి ఆక్రమించును. దీనికి ప్రాయశ్చిత్తము ఈ వర్ణసంకర స్త్రీలు ఋతుమతి స్త్రీని అవసించనము చేయుట మరియు తమఅంశచే సంతానవతిని చేయుట, ఈ సత్యం తెలుసుకొన్నవారు వర్ణ సంకర జాతహారిణిచే బాధింపబడరు. ఓ వృద్ధజీవకా! ఎపుడు లింగిని పరివ్రాజిక, శ్రమణక, ఖండని, నిర్గంధి, చీలతల్కాల ధారిణి తాపసి, చరిక, జటిని, మాతృమండలి, దేవ పరివారికి, వేశ్షణికా, మొదలగు జాతహారిణిలు లేదా ఈ జాతహారిణిలచే ఆక్రాంతమైన స్త్రీల గృహములలో వచ్చిన, కూర్చొనుట, అభివాదం వ్యవహారము, సంభాషణ, భుజించుట, స్పర్శ, కూర్చొనుట, కొట్టుట, తిట్టుట, పడుకొనుట పాద, ఋతు, మాల, వస్త్రమాలలపై ఆక్రమణం చేయుట చేయుదురో వారిని లింగినీ జాతహారిణి ఆక్రమించును, దానికి ప్రాయశ్చిత్తం లింగిని స్త్రీని ఋతుమతి స్త్రీని అవసించనము చేయుట తమ అంశముచే సంతానవతిని చేయుట. ఈ సత్యం ఎవరు తెలిసికొందురో వారిని లింగిని జాతహారిణి బాధించదు. ఓ వృద్ధజీవకా! ఎపుడు అయస్కారీన్ జాతహారిణిచే ఆక్రమించ బడిన స్త్రీ కృష్ణలోహంతో చేయబడిన తక్షిణి, దారవ (కఱ్ఱతో చేయబడిన శస్త్రం) చే కులారీ ( మట్టితో చేసిన ఉపహారం)చే పదకరు (చర్మంతో) మాలా కరీ యుక్త కుసుమంతో కువిందీ తానకముతో సౌచకీ స్యూతముతో, రజకీ ( రంగువస్త్రములతో) నేజిక వార్నిప్తముతో గోపీ తక్రముతో కారుకుణీ మొదలగునవి తమతమ ఉపహారములతో కూడిన జీవహారిణిలచే ఆవరించబడిన స్త్రీల గృహములలో వచ్చిన కూర్చొనుట, అభివాదం చేయుట వ్యవహారం, సంభాషణం, స్పర్శ, కొట్టుట, తిట్టుట, కూర్చొనుట, భుజించుట, పడుకొనుట, పాద, ఋతు, మాల, వస్త్రాలపై ఆక్రమించును. దీని ప్రాయశ్చిత్తము

ఆకారుకుని ఈ ఋతుమతీ స్త్రీని అవసించునను చేయుట మరియు తమ అంశచే సంతాన యుక్తం చేయుట ఈ సత్యం ఎవర తెలుసుకొందురో వారిని కారుకని జాతహారిణీ బాధించదు.

అత ఊర్ధ్వం వృద్ధజీవక ! తిరశ్చీం జాతహారిణీమనువ్యాఖ్యాస్యామః - పఞ్చవిధా హ్యేషా ప్రోచ్యతే । తద్యథా - శకునీ, చతుష్పదీ, సర్పా, మత్సీ, మనుష్యీరితి । తా ఏతా ప్రాయేణ సతామేవ ప్రసజ్జన్తే । వృద్ధజీవక ! యే శకునీం వర్షన్తీం ఘ్నన్తి ఘాతయన్తి వా తేషాం శకునిరూపా జాతహారిణీ ప్రసజ్జతే మహాగ్రహాః। సా కాకీ భాసీ కుక్కుటీ మయూరీ చాషీ సారికా తైలపాయికా ఉలూకీ ఖోలన్తికా గృధ్రీ శ్యేనీ భారద్వాజీ తతోఽన్యతమా వా భూత్వా స్వప్నేఽపూర్వాన్ దర్శయతి, గర్భిణీం సూతికాం బిభీషయతి, బాలం చోత్త్రాసయతి, మహావేగా మహాప్రాణా ఘోరరూపా రౌద్రాఽనాయతపక్షా వజ్రతుణ్డనఖదశనదంష్ట్రా వైదూర్యజ్వలన-సదృశలోచనా బహువిచిత్రమహాపత్రా కణ్ఠే కనకమణివిచిత్రగుణ ధారిణీ వివిధకుసుమగన్ధమనసుమనలోజ్జ్వలధారిణీ వరముకుటా నూపురకవికమ్బుకదాఙ్గ (టకా) దకుణ్డలనామఘణ్టాపతాకాఽఽతప త్రోల్కావిద్యున్మేఘ-మాలాఽలఙ్కృతా, భగవతః కుమారవరస్య గ్రానీ (?) చ స్వసా చ స్వప్నే ధర్షయిత్వా రోగాగమమనన్తరమస్య కరోతి । తతో మధ్యాహ్నేఽర్ధరాత్రే వా సన్ధ్యయోర్వా సుప్తే వా బాలగృహే నిలీయతే యథోక్తానామేకతమా; తతో బాల ఉచ్చైః క్రోశతి రోదితి త్రసతే వేపతే బిభేతి జ్వర్యతే విహ్వలతి నిస్తనతి ముహ్యతి విస్ఖలతి సూచ్యతే శూన్యతే విస్రంస్యతే రోగైరన్యైశ్చోపద్రూయతే । యా త్వభీక్ష్ణం శకునీం స్త్రీ స్వప్నే పశ్యతి తతః సాఽస్యాః శకునీ జాతహారిణీ సజ్జతే । తస్యా ఏవ శకున్యా నిభృతస్యా (నిలీనాయా?) ఏవ పురీషేణ షషోదకేన వైనాం వృద్ధస్త్రీ శకునినా(నీం) స్త్రీం తత్రావసిఞ్చేత్ । సైవ తత్ర ప్రాయశ్చిత్తిః । స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం స్త్రియం కరోతి । నాస్యాః శకునీ జాతహారిణీ భవతి యా శకునీం న హినస్తి, యా ఏవం వేద । అథో వృద్ధజీవక ! యే గాం ఘ్నన్తి ఘాతయన్తి వా, గోమాంసం చోపయుఞ్జతే తేషాం గోమాతా జాతహారిణీ ప్రసజ్జతే । ఏషా ఏనాం స్వప్నేఽభిద్రవతి గోపాలో వా వత్సకపాలో వా; అపాధ్యా తస్యా

గోమాతః జాతహారిణీ ప్రసజ్జతి । అథో ఆహుర్గోమధ్య ఏనాం గోమూత్ర పురీషాభ్యాముపోషితాం స్నపయేత్, సైవ తత్ర ప్రాయశ్చిత్తిః। స్వేనైవైనాం భాగధేయేన గాః ప్రజావతీం కరోతి। నాస్యా గోమాతా జాతహారిణీ భవతి, యా గాం న హినస్తి, య ఏవం వేద । ఏవమేవ మహిషీణామజానామవికానాం గర్దభీనాం శ్వాశ్వతరీణాముష్ట్రీణాం సూకరీణాం మూషికాణాం శునీనాం గలగోలికానాం గోపానాం విష్వఙ్బురాణాం మృగాదీనాం చైవమేష విధిరుక్తః ॥ అథో వృద్ధజీవక ! సర్పీం గృహచారిణీమగృహచారిణీం వా స్త్రీ హన్తి ఘాతయతి వా, తస్యాః సర్పీ జాతహారిణీ ప్రసజ్జతేఽథో విషమృత్యుమస్యాః ప్రజాయా ఆహుః। ఏనాం వల్మీకే నాగకులే వా సిఞ్చేదథో ఆహుర్వల్మీకశతమధ్య ఇతి । సైవ తత్ర ప్రాయశ్చిత్తిః । స్వేనైవైనాం భాగధేయేన ప్రజావతీం కరోతి, నాస్యాః సర్పీ జాతహారిణీ భవతి । యా సర్పాన్ న హినస్తి, నాస్యాః ప్రజాయా విషమృత్యుర్భవతి యా ఏవం వేద ॥ అథో వృద్ధజీవ ! యా మత్స్యమకరతిమిఙ్గిలనక్రశఙ్ఖశమ్బూకసుఖనకాదీని

(ఇతి తాడపత్రపుస్తకే 182 తమం పత్రమ్)

భూతాన్యుదకచరాణి హన్తి, తస్యాస్తేనాధర్మేణ రేవతీ క్రుద్ధా ప్రజా హినస్తి; మత్సీ వా మకరీ శుక్తిః శఙ్ఖీ భూత్వా స్వప్నే పూర్వం హర్షయతి, తతో హినస్తి భూయిష్ఠం; తస్యా అప్సు ప్రజా వినశ్యతి, జలత్రాసేన ఏకైకరోగైర్వా । అథో ఆహు । రోహిణీ స్నానే నైవైనాం ప్రత్యుదియాత్, సైవతత్ర ప్రాయశ్చిత్తిః । యా మత్స్యాన్ న హినస్తి నాస్యా మత్సీ జాతహారిణీ భవతి, యా ఏవం వేద। అథో వృద్ధజీవక ! యే వనస్పతీన్ హింసన్తి పరిగృహీతానపరి- గృహీతాన్ వా, తేషాం వనస్పతిదేవతా అభిక్రుధ్యన్తి। అగ్నిర్వైశ్వానరో నామ, సోమః పితృమాన్నామ, స్వధితి శివో నామ, ఆపో వరుణో నామ, భూమిర్నిబుతిర్నామ, గార్వియున్నామ గాః శ్లోకో నామ, దేవ పవ(మా)నో నామ, ఆదిత్యః పూషా నామ, దిశః కాష్ఠా నామ, ఇన్ద్రో వరుణో నామ, వాయుః ప్రాణో నామ; తా వై ద్వాదశ వనస్పతీనాం దేవతాః । ఏతా ఏవ వనస్పతీన్ ఘ్నన్తం ఘ్నన్తి । అథో ఆహుర్వనస్పతిమధ్యే విభ్రషేషు తా ఏవ దేవతాః స్థాలీపాకైర్యజేత । అగ్నిమాజ్యేన, సోమం శ్యామాకేన, శివం పాయసేన, ఆపో దధ్నా, భూమిం సప్తాన్నకేన, గ్రామధూపైః గాం వాఽగ్నిం పవమానం పిశితేన, పూషాణమన్నాద్యైః, దిశో మద్యైః; ఇన్ద్రం హవిష్యభోజనేనేతి। అథో అస్యా వనస్పతిదేవతాః ప్రజామేవ

**ప్రయచ్ఛన్తి, యా వనస్పతీన్ న హిన్సన్తి। నాస్యా వనస్పతిదేవతా జాతహారిణ్యో భవన్తి, యా ఏవం వేదేతి ॥ 69 ॥**

ఓ వృద్ధజీవకా! దీని తరువాత మనము తిరశ్చి (తిర్యక్‌జాతి) జాతహారణిని వ్యాఖ్యానించెదము. ఇది ఐదు విధములు.

1. శకుని. 2. చతుష్పది 3. సర్ప, 4. మత్సి 5. వనస్పతి.

జాతహారిణులు సామాన్యముగ సజ్జనులను ఆవహింపవు ఓ వృద్ధజీవకా! వృద్ధి చెందుచున్న శరాని స్వయంగానే హింసను పొందునో లేదా ఇతరులచే హింసను చేయించునో వారిని మహాగ్రహ రూపమైన శకుని రూప జాతహారిణి ఆవహించును. అది శకుని రూప జాతహారిణి కాకి, భాసి(గేదె) కుక్కుటి, మయూరి, చాషి, సారిక, తైలపాలిక, ఉలూకి, భోలంచిక, గృధ్ర, షేణు, భారద్వాజ, మొదలగు పక్షులు లేదా అన్యరూపములను ధరించిన స్వప్నములో అపూర్వ ఆకృతులను. చూపించునో గర్భిణి, సూతికా స్త్రీని భయపెట్టునో పిల్లవాడిని భయపెట్టునో మరియు మహావేగము, మహాప్రాణము, భయంకర రూపము, భయావణి, అనాయత పక్ష వజ్ర సదృశమైన నఖముదంతములు, దంష్ట్రములు కలది కంఠములో మణులతో కూడిన విచిత్రమాలను ధరించునది. రకరకములైన పుష్పములు గంధము, వస్త్రములు, ముసలము మరియు ఉజ్జ్వల పదార్థములను ధరించునది. శ్లేష్మకుటం కలది. నూపురక, వికంబూకత, అంగద, కుండల, వామకంఠ, పతాక, అతపత్ర, ఉల్కా, విద్యుత్, మేఘ-మాలాదులతో అలంకృతమైన భగవాన్ కార్తికేయుని గ్రాని మరియు సోదరి స్వప్నములో భయపెట్టి తరవాత రోగములను ఉత్పన్నం చేయును.

తర్వాత పై చెప్పబడిన జాతహారిణులలో ఏదైనా ఒకటి మధ్యాహ్నం, అర్ధరాత్రి సంధ్యాసమయంలో లేదా నిద్రించిన తర్వాత బాలగ్రహములో దాగి ఉండును. దీనివలన బాలుడు ఉచ్ఛస్వరములో అరచుట, ఏడ్చుట, భయపడుట, వణుకు, భయభీతుడగును. తద్వార జ్వరము వచ్చి విహ్వాలుడై దీర్ఘశ్వాసను తీసికొంటు మోహితుడగును. తల్లడిల్లును. దుఃఖించును. శూన్యము వలె అగును. మలాదులు స్రవించును. ఉపద్రవ స్వరూపమైన అన్ని రోగములు ఆక్రమించును. ఈ విధముగా ఏ స్త్రీ స్వప్నంలో నిరంతరము శకునిని చూచునో ఆ స్త్రీని శకుని

జాతహారిణి ఆవహించును. దానికి ప్రాయశ్చిత్తము అన్య వృద్ధ స్త్రీ శకుని పక్షి గూడులో ఉన్న పురీషమును పక్షోదకముచే ఆస్త్రీని సించనము చేయవలెను. మరియు తన అంశచే ఆమెను సంతాన యుక్తం చేయవలెను. ఎవరీ సత్యమును తెలిసికొందురో, శకునిని హింసించరో వారిని శకుని జాతహారిణి ఆవహింపదు. ఓ వృద్ధ జీవకా! ఏస్త్రీ గోవును హత్య చేయునో లేదా హత్య చేయించునో, గోమాంసప్రయోగము చేయునో వారిపై జాతహారిణి రూపధారణం చేసి గోమాత ఆవహించును ఈ జాతహారిణి స్వప్నములో ఆవులు, దూడలు పాలించు గోపాలురను పరిగెత్తించునో వీరిపై గోమాత రూపమున అసాధ్య జాతహారిణి ఆవహించును. దీనికి ప్రాయశ్చిత్తము ఆస్త్రీని గోవుల మధ్య కూర్చొ బెట్టి, గోమూత్రము, గోపురీషముతో స్నానము చేయించవలెను. ఆస్త్రీకి గోమాత తన అంశం చే సంతాన యుక్తము చేయును. ఎవరు ఈ సత్యము తెలిసికొందురో, గో హత్యను చేయరో వారిని గోమాత రూప జాతహారిణి ఆవహింపదు. ఈ విధముగా గేదె, మేక, గొర్రె, గాడిద, ఒంటె, పంది, ఎలుక, కుక్క, గళగోవిక, గోపాల, విశ్వంభర, మృగము, మొదలగు పశువులకు కూడా పై చెప్పబడిన విధమే చెప్పబడినది.

ఓ వృద్ధ జీవకా ! ఏ స్త్రీ ఇంట్లో, బయట విచరణము చేయు సర్పిముని హత్య చేయునో, లేదా చేయించునో ఆ స్త్రీని సర్పిని రూప జాతహారిణి ఆవహించును. ఈమె సంతానము విషముచే మరణించును. దీనికి ప్రాయశ్చిత్తము నూరు పుట్టల మధ్య నాగకులములో సించనము చేయవలెను. ఆ సర్పినీ రూప జాతహారిణి ఈ స్త్రీకి తన అంశచే సంతానయుక్తము చేయును. ఎవరీ సత్యమును తెలిసికొందురో సర్పమును చంపరో వారిని సర్పరూప జాతహారిణి ఆవహించదు. ఆమె సంతానము విషముచే మరణించదు. ఓ వృద్ధ జీవకా! ఏ స్త్రీ మత్స్యము మకరము, తిమింగలము, నక్రము, శంఖము, శంబూకము, సుఖనకము మొదలగు వానిని హత్యచేయునో ఆస్త్రీని అధార్మిక కృత్యముతో కృద్ధుడైన రేవతి ఆమె సంతానమును నశింపచేయును. స్వప్నములో చేపలు, మొసలి, శుక్తి, శంఖ, రూపము ధరించి, మొదట హర్షం ఉత్పన్న చేయును. తర్వాత అతి కష్టము కలిగించును. ఆమె సంతానమునకు జలత్రాస అన్యరోగములతో జలములో

మరణించును. దీని ప్రాయశ్చిత్తము రోహిణీ స్నానము చేయవలెను. ఎవరు ఈ సత్యము తెలిసికొందురో చేపలను హింసించరో వారికి మత్స్య జాతహారిణి ఆవహించదు. ఓ వృద్ధ జీవకా! ఏ స్త్రీ వనస్పతులను హింసించునో వనస్పతి దేవత కోపగించును. వైశ్వానరము అగ్నికి పితృమానము, సోమ, శివ, స్వధాకు, వరుణ జలమునకు, నిరుతి భూమికి వివుత గోవునకు శ్లోక గోవునకు పవిత్రవాయునకు దూష ఆదిత్యునకు కాష్ట దిక్కులకు వరుణ ఇంద్రునకు ప్రాణ వాయునకు మొదలగు 12 వనస్పతులకు దేవతలూగా చెప్పబడినది. ఈ దేవత వనస్పతులను హత్య చేయువారిని బాధించును. దీనికి ప్రాయశ్చిత్తము ఈ వనస్పతుల సమూహము మధ్యలో ఈ దేవతలకు స్థాలీ పాకం ద్వార పూజించవలెను. అగ్ని దేవతను ఘృతముతో సోమన శ్యామాకముతో, శివుని పాలతో పాయసముతో, జలమును పెరుగుతో భూమిని సప్తాన్నముతో గోవును అగ్నిని గ్రామధూపముతో, వాయువును మాంసంతో పూష అన్నముతో దిక్కులను మద్యముతో, ఇంద్రున్ని హవిష్య భోజనముతో ఆరాధించవలెను. ఎవరు వనస్పతులను హింసించరో వారిని సంతానయుక్తం చేయును. ఎవరు సత్యం తెలిసికొందురో వారిని వనస్పతీ జాతహారిణి ఆవహించదు.

తత్ర శ్లోకాః –

> అధర్మస్యాతిసంవృద్ధ్యా రేవతీ లభతేఽన్తరమ్ ।
> తద్వ్యాఽన్తరమతిక్రుద్ధా నానారూపైర్యథోదితైః ॥ 70 ॥
> అన్యైశ్చ దారుణతరైస్తతో హన్తి ప్రజా ఇమాః ।
> యౌగపద్యేన భార్యా వా మ్రియన్తే వా పృథక్ పృథక్ ॥ 71 ॥

అధర్మ వృద్ధి వలన రేవతి అంతరంగము పొందును. దోషములను కూడ గట్టుకొని క్రోధిత అయి పైన వర్ణించిన ఇంకా ఇతరములైన అనేక రూపములను ధరించి సంతానమును హత్య చేయును. దానితో పాటు స్త్రీని కూడా నశింపచేయును.

> గ్రస్తస్య జాతహారిణ్యా శిశో రూపాణి మే శృణు ।
> సద్యో రూపం తు తత్రైకం యదుచ్చైస్త్రస్తవాశితమ్ ॥ 72 ॥

స్తన్యదూషణమేవాగ్రే జ్వరస్తన్ద్రీ ప్రమీలకః ।
శిరోభితాపో వైవర్ణ్యం భృశం వా పాణ్డుపీతతా ॥ 73 ॥

తృష్ణాఽతిసారో వైస్వర్యం తాలుశోషః ప్రహర్షణమ్ ।
ముఖపాకో ముఖస్ఫోటో వైసర్పః పాణ్డుకామలే ॥ 74 ॥

జాగర్తి రోదితి భృశం పీడ్యతే చ ముహుర్ముహుః ।
శ్వసతే కాసతే క్షౌతి శీతీభవతి చ క్షణాత్ ॥ 75 ॥

నిశ్చేష్టో మృతకల్పశ్చ ముహుః స్థిత్వా ప్రచేష్టతే ।
న పుష్యతి యథాకాలం స్తనం న ప్రతినన్దతి ॥ 76 ॥

అపూర్వం చ జనం దృష్ట్వా భృశముద్విజతే శిశుః ।
బిడాలేనకులాఖూనాం శబ్దేనాశు ప్రరోదితి ॥ 77 ॥

మృదునాఽపి చ రోగేణ పీడామాప్నోతి దారుణామ్ ।
అభీక్ష్ణం త్రసతే సుప్తో న శర్మ లభతే సుఖాత్ ॥ 78 ॥

జాతహారిణి ఆవహించిన శిశులక్షణములను వినుము. తాత్కాలికముగా శిశువు భయముతో పెద్దగా రోదించును. తరువాత స్తన్య దూషితమగుట, జ్వరము, తంద్ర, ప్రమీలకము శిరోత్తాపము, వివర్ణత, అతిపాండు, పసుపు వర్ణముగా మారుట తృష్ణ, అతిసారము, వికృత స్వరము, తాలు శోష, ప్రహర్ష, ముఖపాకము, ముఖ స్ఫోటకము, విసర్పము, పాండు, కామల, మొదలగు వ్యాధులు కలుగును. బాలుడు అధిక జాగరణచే ఏడ్చును. అమితమైన బాధ కలుగును. శ్వాస, కాస, క్షవథు క్షణంలో చల్లబడును. నిశ్చేష్టము, మృత్యుతుల్యము అగును. కొంతసేపటికి సంజ్ఞాప్రాప్తి కలుగును. వాడి పోషణము సక్రమముగా జరగదు. పాలతో ప్రసన్నం కారు. అపరిచిత వ్యక్తిని చూసినపుడు అతిగా భయపడును. విడాలము, నకుల, ఎలుకల శబ్దము విని వెంటనే రోదించును. స్వల్ప వ్యాధితోనే అమితమైన బాధ కలుగును. నిరంతరము భయపడును. నిద్రించినపుడు సుఖముగా ఉండదు.

రూపాణ్యేతాని సంలక్ష్య భేషజం న వృణోతి యః ।
సోఽపత్యైః కురుతే కార్యం స్వప్నలబ్ధైర్ధనైరివ ॥ 79 ॥

ఎవరైతే పై లక్షణములను చూసి చికిత్స చేయరో వారి సంతానము స్వప్నములో ప్రాప్తించిన ధనము నష్టము అగునట్లు నశించును.

అత ఊర్ధ్వం వరణబన్ధముపక్రమిష్యామః। బన్ధో హి గర్భిణ్యాః క్షయతి ప్రాగష్టమాన్మాసాత్, అత ఊర్ధ్వం ప్రతిషేధస్తస్యాన్యత్ర। వృద్ధజీవక! శ్రద్ధధానానాం

(ఇతి తాడపత్రపుస్తకే 183 తమం పత్రమ్)

ధర్మక్రియావతాం త్రిరాత్రోపోషితానాం భిషక్ షుచిరుపోషితః ప్రజావరణం బధ్నీయాత్; బద్ధే చైనాం దక్షిణాభిరిష్టాభిర్యజేత్, సా హ్యస్యాః ప్రజాః ప్రయచ్ఛతి। తత్ర సంభారా రోహిణీస్నాన స్నాతా। స్నపనమప్యేకే రాత్రౌ చేత్ కుర్యాద్ గృహేషు, దివా చేదరణ్యేऽనుగుప్తముభయం దిగ్బన్ధం కృత్వాऽऽత్మరక్షామంత్ర విధాయారభేత్ తత్కర్మ। అథ శుచౌ దేశే గోచర్మమాత్రం గోమయేనాద్భిశ్చ స్థణ్డిలముపలిప్య భిషగహతవాసాః స్నాతోऽలఙ్కృతః ప్రాఙ్ముఖ

ణ

తీర్థేన త్రిః ప్రాశ్నీయాత్, ద్విరోష్ఠౌ పరిమృజేత్, తత్రిరిత్యేకే। ఆక్షిణీ కర్ణౌ నాసికేऽప్యపానం చోపస్పృశేత్। దుయ్య(దృశ్యే) మహతి సూర్యే స్థణ్డిలమభ్యుక్ష్య, హిరణ్యపాణిర్దర్భపిఞ్జూలీనాం గర్భవతీం గృహీత్వా, తయా లక్షణముల్లిఖ్య దర్భపిఞ్జులీమభ్యుక్ష్య బహిర్నిరస్యతి, తత్రాగ్నిం ప్రణయతి। యథాపూర్వోక్తం పరిసమూహ్య, పరిసమృక్ష్య, ప్రదక్షిణం బర్హిషా పరిస్తీర్యాగ్నేః పురస్తాత్ కాఞ్చనీం రాజతీముశీరమయీం దర్భమయీం వా ప్రతికృతిం ప్రతిష్ఠాప్య కుమారం షష్ఠీం విశాఖం చ, దక్షిణతో బ్రాహ్మణముత్తరత ఉదపాత్రం, ద్వాభ్యాం దర్భాభ్యామచ్ఛిన్నాగ్రాభ్యాం సమాభ్యాం విష్టరబద్ధాభ్యామాజ్యముత్పూయ, ఆజ్యమసి దేవభోజనమసి తేజోऽసి చక్షురసి శ్రోత్రమసీన్ద్రియమస్యాయురసి సత్యమసి హవిరసీతి। అథ జుహోతి దర్భస్రువేణ ఆఘారౌ హుత్వా గర్భిణీం స్త్రియం స్నాతాముషితాం శుక్లవసనోపసంవీతామలఙ్కృతాం దక్షిణత ఉదఙ్ముఖీం సుఖే పీఠేऽథోపవేశ్య ద్వౌ దర్భౌ హస్తే దత్త్వా, సా తూష్ణీమాసీత। అథ భిషగనుజ్ఞాతో నిత్యం హోమం హుత్వాऽऽజ్యభాగౌ హుత్వా మాతఙ్గ్యా విద్యయా జుహుయాత్। మాతఙ్గీ నామ విద్యా పుణ్యా దుఃఖప్రకలిరక్షోఘ్నీ పాపకల్మషాభిశాపమహాపాతకనాశనీ పాతకీ బ్రహ్మర్షిరాజర్షిసిద్ధచారణ-

పూజితాఽర్చితా మతఙ్గేన మహర్షిణా కశ్యపపుత్రేణ కనీయసా మహతా తపసోగ్రేణ పితామహాదేవాసాదితా సర్వభయనాశనీ సర్వలోకవశీకరణీ స్వస్తికరణీ శాన్తికరీ ప్రజాకరీ బన్ధనీ విమలా అమోఘకల్యాణీ; య ఇమాం విద్యాం శుచిరావర్తయతి స్వస్త్యయోః పూతో భవతి, నాన్య సర్వభూతేభ్యో భయం భవతి; య ఏనాం శుచిరహన్యహని జపతి బహుపుత్రో బహుధన ఆయుష్మానసమీవా సిద్ధార్థశ్చ భవతి, య ఇమాం విద్యాం శ్రాద్ధే ఆవాహయత్యక్షయమస్య పితరశ్చ శ్రాద్ధ అవతార్యన్తే। య ఇమాం గోమధ్యే జపేద్ బహ్వ్యోఽస్య భవన్తి గావః। య ఇమాం స్త్రీయమృతుస్నాతాం శ్రావయతే గర్భిణీ భవతి। య ఇమాం గర్భిణీం శ్రావయతి పుత్రవతీ భవతి। య ఇమాం కృచ్ఛ్రప్రసవాం శ్రావయత్యాశుముచ్యతే। య ఇమాం మ్రియమాణపుత్రాం శ్రావయతి జీవత్పుత్రా భవతి। యత్ర చైవ వేశ్మని సర్పాన్ రక్షాంసి చ గుహ్యకాన్ వా విద్యాత్ తత్ర సర్షపానష్టశతాభిమన్త్రితానవకిరేత్, సర్వే నశ్యన్తి। యో వా ద్విష్యాత్ తస్య వా ద్వారేఽవకిరేద్యః పూర్వమాక్రామతి, స ఆర్తిమాప్నోతి। దుర్గేషు జపతస్తస్కరమృగవ్యాలభయం న భవతి। రూపే రూపేఽశ్వమేధఫలమవాప్నోతి।

(ఇతి తాడపత్రపుస్తకే 184తమం పత్రమ్)

సర్వతీర్థేషు స్నాతో భవతి। సర్వోపవాసాః కృతాభవన్తి। సర్వాణి దానాని దత్తాని భవన్తి। అర్థవిద్యా, నచైతామూహేత్। నమో మాతఙ్గస్య ఋషి(వర్య)స్య సిద్ధకస్య నమ ఆస్తీకస్య, తేభ్యో నమస్కృత్వా ఇమాం విద్యాం ప్రయోజయామి, సా మే విద్యా సమృధ్ద్యతాం, సత్థవ హిలి మిలి మహామిలి కురుట్టా అట్టే మమటే తుమ్బిపసే కరటే గన్ధారి కేయూరి భుజఙ్గమి ఓజహారి సర్షపచ్ఛేదని అలగణిలగణి పుంసముసి కకికాకణ్టే హిలి హిలి బిడి బిడి అట్టే మట్టే అజిహట్టే కుక్కుకుక్కుమతి స్వాహా। ఇత్యేతయా మతఙ్గవిద్యయా శమీమయీనాం సమిధానమష్టశతం పాలాశీనామశ్వత్థమయీనామష్టశతం శ్వేతానాం పుష్పాణామష్టశతం సర్షపాణామగ్నివర్ణానామష్టశతం ఘృతం తైలం వసామిత్యుపకల్ప్య, సమధ్వాజ్యమేకధ్యమాలోడ్య, యుగపత్త్రిసః సమిధో హుత్వా మన్త్రాన్తే చాజ్యం జుహోతి; ఏవమష్టశతం హుత్వా ప్రతిసరం లక్ష్మణాపుత్రక్షీవఫలసముద్రఫేన-ప్రతిగ్రథితా(తం)లమ్బా(మ్బం)గ్రహస్త్రీవానుశుక్తిజీవోర్ణానాం రుద్రమాతఙ్గ్యా విద్యయాఽభిమన్త్ర్య కణ్ఠే విసర్జయేత్। అథైషా విద్యా రుద్రమాతఙ్గీ భవతి।

నైనామూహేత్ । నమో భగవతో రుద్రస్య మాతఙ్గి కపిలే జటిలే రుద్రశామే రక్ష రక్షేమం రిరక్షుమాజ్ఞాపయేతి స్వాహా । ఇత్యేతయా రుద్రమాతఙ్గ్యా ప్రతిసరం బధ్నీయాత్ । బద్ధే ప్రతిసరే ప్రజావరణం బద్ధం భవతి । నాస్యాః సర్వభూతేభ్యో భయం భవతి, ఆశా సమృధ్ధ్యతే, జీవత్పుత్రా సుభగా చావిధవా చ భవతి । తతః స్విష్టకృతం హుత్వా, యథా పూర్వోక్తం శాన్తిం జపిత్వా, మహావ్యాహృతిభిర్హుత్వా, దేవతామభ్యర్చ్య, విసర్జ్య, బలిం కృత్వాఽగ్నిమభ్యుక్ష్య, తూష్ణీం బ్రాహ్మణాన్ సాధూన్ పుత్రవత ఆయుష్మతశ్చాన్నవాసోదక్షిణాభిరభ్యర్చ్య, తత ఉపవసేత్ । తత్పూర్వమావహనముపసంగృహ్య చతుష్పథే వోదకే వా క్షీరవృక్షే వా నిదధాతి । ఏవమేతేన విధినా ప్రజావరణం బద్ధం భవతి, నాస్యాః ప్రజా న భవతీత్యాహ భగవాన్ కశ్యపః । అత ఊర్ధ్వ సప్తరాత్ర ప్రాజాపత్యం చరుం పయసి శృతం ప్రజాపతయే జుహుయాత్, పూర్వోక్తం గోఘృతమిత్యేకే । ప్రజాకామపశుకామాఽఽయుష్కా-మానామితి వా ॥ 80 ॥

ఇపుడు మనము వరుణ బంధం వర్ణించెదము. గర్భిణీస్త్రీకి 8వ మాసమునకు ముందు ఈ బంధమును చేయుదురు. తరువాత ఇది నిషేధము. ఓ వృద్ధ జీవకా! ఉపవాసము చేసి వైద్యుని పూజించి పవిత్రముగా ఉండునో ధర్మాచరణము చేయు స్త్రీ 3 దినముల వరకు ఉపవాసము చేసి ప్రజాదరణ బంధం చేయవలెను. బంధనము కట్టిన తరువాత ఇష్ట భక్షణచే వారిని పూజించవలెను. దీని ద్వారా సంతానం కలుగును. సంధార రోహిణి నక్షత్రములో స్నానం చేయవలెను. స్నానం రాత్రిపూట అయినచో ఇంట్లో, పగలయినచో అడవిలో స్నానం చేయవలెనని కొందరు చెప్పుదురు కాని, ఈ రెండు అవస్థలలో స్నానం సుప్తముగా దిగ్బంధముగా సురక్షితముగా చేయవలెను. తరువాత పేడతో పవిత్ర స్థలములో గోచర్మం అంత భాగమును (2100 హస్తమును) పేడతో అలికి కొత్త వస్త్రములను ధరించి అలంకృత అయి వైద్యుడు తూర్పు ముఖమున కూర్చొని ఆచమనము చేయవలెను. చేతులు పైకెత్తి శాంత శబ్దము ఝాగ రహితమై మరియు శీతల జలముతో అంగస్పర్శచేసి బ్రాహ్మ తీర్థము ద్వారా 3 సార్లు భక్షణము చేసి 2 సార్లు ఓష్ఠ పరిమార్జనం చేయవలెను. కొందరి మతానుసారం 3 సార్లు ఓష్ఠ పరిమార్జనం చేయవలెను. కళ్ళను, కర్ణములను, నాసికను, గుదమును,

స్పర్శించవలెను. తరువాత సూర్యుడు కనపడిన తర్వాత వేదికపై జలమును చల్లి హిరణ్య పాణి అయి దర్భ పింజాలీ యుక్తముగా గర్భవతిని దీసికొని ఆమెతో లక్షణములను వ్రాసి దర్భపింజాలపై నీళ్లను చిలకరించి బయటకు వచ్చి అగ్నికి నమస్కరించవలెను. తిరిగి పూర్వోక్తాను సారముగా అన్ని సమకూర్చుకొని వాటిని పవిత్రము చేసి కుశచే 4 దిక్కుల ప్రదక్షిణం చేసి స్వర్ణ, రజతము, గసాలు, లేదా దర్భచే చేయబడిన కుమార, షష్ఠి, విశాఖ, మూర్తులను స్థాపితము చేసి దక్షిణమున యజ్ఞ్య బ్రహ్మను ఉత్తరమున జలపాత్రను ఉంచి దీని అగ్రభాగమున పరస్పరము బంధనము చేసిన రెండు దర్భలతో ఘృతమును పవిత్రము చేసి ఆజ్యమసి, దేహభోజన మసి, తేజో అసి, చక్షురసి శ్రోత్రమసి, ఇంద్రియమసి, అయురసి, సత్యమసి, హవిరసి, మొదలగునవి చెప్పవలెను. దర్భాగ్రశువుల ద్వారా ఆధారములలో ఘృతము అహుతి చేసి హవనము చేయవలెను. తదనంతరము స్నాన ఉపవాసములు చేసి శుక్ల వస్త్రములను ధరించి అలంకృత అయిన గర్భవతిని దక్షిణము నుండి ఉత్తరముఖముగా కూర్చొండబెట్టి చేతులలో రెండు దర్భలను ఇవ్వవలెను. గర్భవతి శాంతముగా కూర్చొనవలెను. తర్వాత ఆజ్ఞతీసికొని వైద్యుడు నిత్య హోమం చేసి, అందులో ఆజ్య భాగం వేసి మాతుంగీ విద్యద్వారా అహుతినివ్వవలెను. మాతంగీ అను పుణ్యకారకము, దుస్వప్న కలి, రాక్షసాదులను నష్టంచేయు పాపము, కల్మషము, అభిశాపము, మహాపాపములను నశింపచేయునది, బ్రాహ్మర్షి, రాజర్షి, సిద్ధులు, చారణులు ద్వారా పూజిత అర్చిత విద్యలు, కశ్యపుని కనిష్ఠపుత్రుడు, మహర్షి మాతంగు ఘోర తపస్సు చేసి పితామహుడైన బ్రహ్మచే పొందెను. ఈ విద్య సంపూర్ణ బాధలను నష్టంపొందించును, సమస్తలోకములను వశం నందు ఉంచుకొనునది, కళ్యాణమును, శాంతిని చేయునది సంతానం ఉత్పన్నం చేయునది గర్భబంధనం చేయునది విమలము అత్యంత కళ్యాణయుక్తమైనది. ఇరు సంధ్యా కాలములో స్నానము చేసి శుచి అయి ఈ విద్యను ఆవృత్తి చేయువారు పవిత్రుడగును. వీడికి సమస్త ప్రాణులచే భయం కలుగదు. ప్రతిరోజు ఈ విద్యను జపించు వానికి బహు పుత్ర ప్రాప్తి, ధనప్రాప్తి, దీర్ఘాయుష్షు రోగరహితం, అన్ని కోరికలు నెరవేరును. శ్రాద్ధములో ఈ విద్యను స్మరించువానికి ఎపుడు నష్టం కలుగదు. పితృశ్రాద్ధములో అవతార్ణుడగును. ఆవుల మధ్యలో జపించువానికి ఆవులు కలుగును. ఋతుస్నాత

స్త్రీకి ఈ విద్యను వినిపించినచో గర్భవతి అగును. గర్భవతికి వినిపించు స్త్రీ బహుపుత్రులు కలది అగును. కష్టప్రసవ సమయమున వినిపించినచో శీఘ్రప్రసవం అగును. పుత్రుడు మరణించిన స్త్రీకి వినిపించినచో పుత్రుడు తిరిగి జీవించును. సర్పములు రాక్షసులు, గుహ్యాములు ఉన్న గృహములో 800 సార్లు మంత్రించిన సర్షపములను చల్లవలెను. దీనివలన అవన్నియు నశించును. ద్వేషించు వారి ద్వారములందు చల్లవలెను. మొదట దానిని దాటువాడు రోగపీడితుడు అగును. దుర్గములలో జపించినచో దొంగలు, మృగములు, సర్పముల భయం ఉండదు. దీనికి ప్రత్యేక రూపములో అశ్వమేధ యజ్ఞ్య ఫలము ప్రాప్తి చెందును. దీనిని చూచినంతనే సమస్త తీర్థములలో స్నానం చేసినట్లగును. సంపూర్ణ ఉపవాసం చేసినట్లగును. సంపూర్ణ దానం చేసినట్లుగును. అర్థవిద్య లేకుండగను ఈ మాతంగీ విద్యతో అన్ని పుణ్యఫలములు ప్రాప్తించును. అశ్వమేధ యజ్ఞ్యం, సంపూర్ణ తీర్థస్నానం ఉపవాసము, అన్ని దాన ఫలములు ప్రాప్తించును. మాతంగ ఋషి, సిద్ధకుడు, ఆస్తీకునకు నమస్కారము, వారందరికీ నమస్కరించి నేను ఈ విద్యను ప్రయోగింతును. ఈ విద్య నన్ను సమృద్ధిని చేయుగాక.

సత్థవ హిలిమిలి మహాములి కురుట్టా అట్టేమమట్ తుంచిపసే కరటే గంధారికేయూరి భుజంగమీ ఓజహారు సర్షప ఛేదనీ అలగణీలగణీ పంశుమసీ కకికాకండీ హిలిహిలి బడి బిడి ట్టే మట్ట్ అజిహట్టే కుక్కు కుక్కుమతి స్వాహా! ఈ మాతంగ విద్యద్వారా శనుఫలాశ అశ్వత్థ సమిధలు 800 శ్వేత పుష్పములు 800 అగ్నివర్ణమైన సర్షపములు 800 ఘృతతైల వస కలిపి వీటన్నిటిని మధు ఘృతములో ఆలోఢనము చేసి ఒకే సారి 3 సమిధలలో వేసి మంత్రము చివర ఘృతమును ఆహుతి ఇవ్వవలెను. ఈ విధముగా 800 సార్లు ఆహుతినిచ్చి లక్ష్మణ పుత్రంజీవములను సముద్ర ఫేణంతో గ్రథితమైన శ్వేతసర్షపము వాసు శుక్తి జీవ ఊర్ణ వీటితో చేయబడిన మాలను రుద్రమాతంగీ విద్యద్వారా అభిమంత్రం చేసి మెడలో వేసికొనవలెను. రుద్ర మాతంగీ విద్య ఈ క్రింది విధముగా ఉన్నది. దీనిని అధికముగా తర్కించక శ్రద్ధపూర్వకముగా అంగీకరించవలెను.

**నమోభగవతే రుద్రస్య మాతంగీ కపిలే జటిలే రుద్రశామే రక్ష రక్షేమం రాక్షమాజ్ఞాపయేతి స్వాహా।**

ఈ రుద్రమాతంగీ విద్యద్వారా మాలను కట్టవలెను. దీనిని కట్టిం తర్వాత ప్రజాతరణ బంధం అనబడును. సమస్త ప్రాణులచే భయరహితం అగును. ఆశావృద్ధి కలుగును. ఆ స్త్రీ పుత్రుడు జీవించును. ఉత్తమ ఐశ్వర్యము కలదగును. విధవకాదు. తరువాత స్విష్టకృత ఆహుతినిచ్చి శాంతి జపం చేసి మహా వ్యాహుతుల (భూ భువస్స్వేత్యాదులు) ద్వారా ఆహుతులను ఇవ్వవలెను. తర్వాత దేవతలను అభ్యర్చన, విసర్జన చేసి బలినిచ్చి అగ్నిలో జలం చిలకరించి శాంతం చేయవలెను. తరువాత నిశ్శబ్దంగా బ్రాహ్మణులు, సాధువులు, పుత్రవంతులకు, ఆయుష్మంతులకు అన్న వస్త్రం దక్షిణములద్వారా అభ్యర్చన చేసి కూర్చొనవలెను. ఆ సమస్త హవన ఉపకరణములను తీసికొని 4 మార్గముల కూడలిలో, నదిలో లేదా క్షీరవృక్షం పై ఉంచవలెను. ఈ పై విధంగా ప్రజావరణ బంధం కట్టబడును. దీని ద్వారా సంతానం కలుగకుండా ఉండుట జరగదు. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను. తర్వాత ఏడు రాత్రుల వరకు హవ్యాన్నంను పాలలో పక్వం చేసి ప్రజాపతికి ఆహుతినివ్వవలెను. కొందరు ఇందులో గోఘృతం ను ఆహుతి నివ్వవలెనని చెప్పెదరు. సంతానం కోరువారు సంతానం పశువులను కోరువారు అయుష్యం కోరువారు పై చెప్పబడిన ఆహుతులను ఇవ్వవలెను.

**ఇతి ప్రధానార్థముదాహృతం పరం**
**నృణాం హితార్థం భిషజాం యశస్కరమ్।**
**అలఙ్ఘనీయం హి రహస్యముత్తమం**
**శుచిః ప్రయుఞ్జీత న తు ప్రకాశయేత్ ॥ 81 ॥**

ఈ వరణ బంధం మనుష్యుల హితం కొరకు ప్రధానంగా చెప్పబడినది. వైద్యులకు యశస్సును ఇచ్చును. ఈ ఉత్తమ రహస్యంను దాటకూడదు. పవిత్రమై దీనిని ప్రయోగించవలెను. ఇతరులపై ప్రయోగించ కూడదు. అందరికీ ఈ రహస్యము తెలుపకూడదు. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

రేవతీ కల్పము సమాప్తం.

# భోజన కల్పాధ్యాయః

అథాతో భోజనకల్పం వక్ష్యామః ॥ 1 ॥

యథో వా చ భగవాన్ కశ్యపః ॥ 2 ॥

ఇపుడు మనము భోజనకల్పాధ్యాయం వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

మారీచమాసీనమృషిం పురాణం
హుతాగ్నిహోత్రం జ్వలనార్క తుల్యమ్ ।
తపోదమాచారనిధిం మహాన్తం
పప్రచ్ఛ శిష్యః స్థవిరోఽనుకూలమ్ ॥ 3 ॥

కిం లక్షణం భోః క్షుధితస్య జన్తోః
పిపాసితస్యాథ తథోభయస్య ।
భృశే చ మష్టే చ కథం ను విద్యాత్
తృషాక్షుధే తత్ర చ కిం హితం స్యాత్ ॥ 4 ॥

భోజ్యానుపూర్వీ చ కథం హితా స్యాద్
భక్తం క్వ దేశే పరిపచ్యతే చ ।
కిం లక్షణం భుక్తవతో మహాత్మన్!
మన్దాశితాత్యాశితయోశ్చ కాని ॥ 5 ॥

గుణాశ్చ దోషాశ్చ హి తత్ర కే స్యు-
రత్యుష్ణశీతాశనయోశ్చ కే చ ।

విపర్యయే కే చ భవన్తి దోషాః
క్షుత్తృష్ణయోర్భోజనపానయోగాత్ ॥ 6 ॥
(ఇతి తాడపత్రపుస్తకే 185తమం పత్రమ్)

మణ్డశ్చ కేషాం భవతి ప్రశస్తః
కేషాం ప్రశస్తో భగవన్న మణ్డః ।
మణ్డస్య సమ్యక్ చ నిషేవితస్య
గుణాశ్చ దోషాశ్చ విపర్యయే కే ॥ 7 ॥

కేషాం యవాగూరహితా హితా వా
కృతాకృతా చాప్యథ ముద్గమణ్డః ।
యూషశ్చ కస్మై విరసః ప్రదిష్టః
సమూలకో వాఽథ సదాడిమో వా ॥ 8 ॥

సజాఙ్గలో వా రసకాదనో వా
సంభోజనస్నానమథో హితం క్వ ।
ఇత్యేవముక్త్వా స బభూవ జోషం
ప్రజాపతిర్వాక్యమథో బభాషే ॥ 9 ॥

అగ్నిహోత్రము చేసి ఆసీనుడైన సూర్య ప్రభ దేదీప్యమానమైన తప యమ నియమాదుల నిధి అయిన మరీచి పుత్రుడు మహర్షి కశ్యపునితో జ్ఞాని అయిన వృద్ధ జీవకుడు అనుకూలావస్థలో చూసి ఈ క్రింది విధముగా ప్రశ్నించెను.

1. ఆకలి తో ఉన్న వ్యక్తి లక్షణములు ఏవి?
2. దప్పి గొన్న వ్యక్తి లక్షణములు ఏవి?
3. ఈ రెంటి లక్షణములు ఏవి?
4. ఆకలి, దప్పులు తీవ్రముగా మరియు మందముగా ఉన్నపుడు ఏమి లక్షణములు ఉండును?
5. ఈ అవస్థలో ఏది హితకరము?
6. భోజనము చేయునపుడు భోజ్యపదార్థముల క్రమము ఏవిధముగా ఉండవలెను?

7. భుజించిన పదార్థం ఏ స్థానములో పచనం నొందును?
8. ఓ మహాత్మ ! భోజనం చేసిన వాడి లక్షణములు ఏవి?
9. మంద అశిత, అత్యశిత లక్షణములు ఏవి?
10. అతి ఉష్ణ, అతి శీత భోజన గుణదోషములు ఏమి?
11. భోజనపానముల యోగముతో ఆకలి దప్పుల విపరీతావస్థలో ఏదోషము కలుగును?
12. మండము ఎవరికి హితకరము? ఎవరికి అహితకరము?
13. సమ్యక సేవనం చేసిన మండము యొక్క గుణములు ఏవి? మరియు అసమ్యక సేవనచే కలుగు దోషములు ఏవి?
14. యవాగు ఎవరికి అహితము? ఎవరికి హితకరము?
15. కృత అకృత యూషము ఎవరికి హితము? ఎవరికి అహితకరము?
16. ముద్గమండము ఎవరికి అహితము? ఎవరికి హితము?
17. విరసము, ముల్లంగి దాడిమ యుక్తమైన యూషము ఎవరికి హితము?
18. జాంగల మాంసరసము ఓదనము ఎవరికి హితకరము?
19. భోజనం మరియు స్నానము ఎవరికి హితకరము?

ఈ విధముగా ప్రశ్నించి శాంతించెను. ఇపుడు ప్రజాపతి కశ్యపుడు ఉత్తరం ఇచ్చెను.

**నాసర్వవిన్నో ఖలు మాంసచక్షుః**
**ప్రశ్నానిమాన్ వక్తుమిహోత్సహేత ।**

అసర్వజ్ఞ వ్యక్తి కేవలము ఈ మాంసచక్షువుల ద్వారా ఈ ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పలేదు.

**ఉత్సాహవర్ణస్వరదృష్టిహాని-**
**విషాదకార్శ్య శ్రమవాగ్వికారాః ॥ 10 ॥**
**భృశం చ పీడా హృదయస్య జన్తోర్**
**గ్లానిర్ముఖస్యాతిబుభుక్షితస్య ।**

**భుక్షిత వ్యక్తి లక్షణములు** - ఆకలిగొన్న వ్యక్తిలో ఉత్సాహము, వర్ణము, స్వరము, దృష్టి తగ్గి పోవును, శరీరంలో విశాదం, కృశత్వం, అలసిపోవుట, వాణి వికృతమగుట, రోగి హృదయంలో అత్యంతపీడ ముఖం నందు గ్లాని కలుగును.

**తాల్వోష్ఠజిహ్వాగలగణ్డశోషః**
**శ్రోత్రాక్షిదౌర్బల్యవిషాదమోహాః ॥ 11 ॥**
**స్మృత్యగ్నిమేధాసుఖవాక్యహాని-**
**ర్జిహ్వావివృద్ధిశ్చ పిపాసితస్య ।**

**పిపాస వ్యక్తి లక్షణములు** - తాలువు, ఓష్ఠ, జిహ్వా, గళము గండప్రదేశము ఎండిపోవును. కర్ణ నేత్రములు దుర్బలములు అగును. విశాదం మోహము కలుగును. స్మృతి శక్తి, జాఠరాగ్ని, మేధ, సుఖము, వాణిశక్తి, నశించును. జిహ్వావృద్ధి నొందును.

**ఏతాని రూపాణ్యుభయాని విద్యాత్**
**పిపాసితే చౌవ బుభుక్షితే చ ॥ 12 ॥**
**విశోషణం తత్ర శిరోరుజార్తి-**
**ర్మూత్రగ్రహో భుక్తవతశ్చ భేదః ।**
**తత్రాన్నపానాని యథోపజోషం**
**సాత్మ్యాని భోజ్యాని వదన్తి తజ్జ్ఞాః ॥ 13 ॥**

ఆకలి దప్పిగొన్న వ్యక్తులలో సామాన్య రూపముగా శరీరశోషణము శిరోరోగము, మూత్రగ్రహము, భోజనం వెంటనే మలవిసర్జనం మొదలగు లక్షణములు కలుగును. ఈ అవస్థలో వివేకుడు ఆవశ్యకతానుసారము సాత్మ్య అన్నపానములను సేవించవలెనని చెప్పెను.

**తృష్ణాబుభుక్షాభృశపీడితే తు**
**సకృత్ కృతం పూరణమప్రశస్తమ్ ।**
**ఓజో హి దగ్ధం జ్వలనానిలాభ్యాం**
**పునః పునః శోషయతే చ పీతమ్ ॥ 14 ॥**

**లోహం యథా తప్తమపోనిషిక్తం**
**తత్రాన్నపానస్య గతిః కథం స్యాత్ ।**

ఆకలి దప్పులతో ఎక్కువగా బాధపడుతున్నపుడు ఒకేసారి కడుపునిండా తినడం, పానం చేయుట ప్రశస్తం కాదు. ఎందుకనగా అగ్ని వాయువులచే

జ్వలింపబడిన ఓజస్సు సేవించిన దానిని వెంట వెంటనే శోషింపచేయును. 4 అవస్థలో అన్నపానములు పరిణామం చెందవు. వేడిచేసిన లోహము నీటిలో ముంచినపుడు ఉండు విధముగానే ఈ వ్యక్తి అన్నపానములు ఉండును.

సకృత్ప్రపీతస్య వదన్తి చైకే
తృప్తిం ప్రశస్తాం భిషజోఽనుచిన్త్య ॥ 15 ॥
సకృత్ప్రపీతస్య హి నశ్యతే క్షుద్
యథా పృథివ్యాః సకృదాప్లుతాయాః ।

కొందరు వైద్యులు దాహం వేసినపుడు ఒకేసారి నీళ్ళు త్రాగడం వలన పూర్తిగా తృప్తినొందెదరు. కాని ఒక్కసారిగా జలంతో ఆప్లుతం అయిన పృథ్వివలె ఒక్కసారిగా జలపానం చేసిన రోగికి ఆకలినశించును అని చెప్పెదరు.

ఆదాయ పిత్తం పవనో హ్యుదీర్ణ-
ఓజోదహం సంజనయేద్ధి తృష్ణామ్ ॥ 16 ॥
శిరోగతః స్థాననిరుద్ధవేగో-
హృత్క్లోమ సంతాపయతే తతస్తుట్ ।

తమస్వస్థానం నందు నిరోధించబడిన వేగములతో వాయువు శిరస్సునందు చేరి ఉదీర్ణమై పిత్తముతో ఓజస్సును జ్వలింపచేసి తృష్ణను కలిగించును. దానితో హృదయ కుహరముల యందు సంతాపం కలుగును. చివరకు తృష్ణ కలుగును.

శూలారతాధ్మానగుదప్రకోప-
జ్వరాఙ్గదాహశ్రమమోహతృష్ణాః ॥ 17 ॥
శయ్యాసనస్త్రీవిషయేష్వభక్తి-
ర్భవన్తి రూపాణ్యపతర్పితస్య ।

**అపతర్పిత వ్యక్తి లక్షణములు** - శూల, గ్లాని, ఆధ్మానము, గుదరోగ ప్రకోపము, జ్వరము, అంగదాహము, అలసిపోవుట, మోహము, తృష్ణ, శయ్యా, ఆసనము, మైథునములో ఇచ్ఛ లేకుండుట ఇవి అపతర్పిత వ్యక్తి లక్షణములు.

**ఆదాతుమిచ్ఛత్యపి యస్తు భూయో**
**మధ్యస్థతా చేద్భవతీప్సితేషు ॥ 18 ॥**
**తద్దేశకాలౌ భజతే చ యుక్త్యా**
**మన్దాశితం తం ప్రవదన్తి తజ్జ్ఞాః ।**

**మందాశిత వ్యక్తి లక్షణములు :-** మాటి మాటికి భోజనం తిను ఇచ్ఛ కలుగుట. ఇష్టమైన పదార్థములు మధ్యస్థముగా ఉండుట. ఆయా దేశకాలములు యుక్తి పూర్వకముగా సేవించువాడికి పండితుడు మంద అశితుడు అని చెప్పుదురు.

**అత్యాశితానాం వమనం ప్రశస్తం**
**మన్దాశితానామశనం తు యుక్త్యా ॥ 19 ॥**

అత్యశిత మరియు మందాశితుని ఉపక్రమం : కాల, దేశ, అవస్థ, బల, ఉపద్రవ ఔషధములను దృష్టిలో ఉంచుకొని ఎవరయితే బాగుగా ఎక్కువగా భుజించుదురో వారికి వమనం చేయించవలెను. మందాశితునకు యుక్తిపూర్వకంగా భోజనం చేయించవలెను.

**దృష్టిప్రసాదో వచన ప్రసిద్ధిః**
**స్వరస్య గామ్భీర్యమదైన్యమూర్జాః ॥ 20 ॥**
**ఇష్టేన్ద్రియార్థేషు మనఃప్రహర్షః**
**స్నిగ్ధం ముఖం భుక్తవతశ్చ విద్యాత్ ।**

**భుజించిన వాని లక్షణములు :** నేత్రములు నిర్మలంగా ఉండుట వాణి ప్రసిద్ధి, స్వరగంభీరం, దీన రహితంగా ఉండుట, శరీర ఊర్జ వృద్ధి చెందుట, ఇంద్రియ ఇష్ట విషయములలో మనసు ప్రసన్నముగా, సుఖస్నిగ్ధముగా ఉండుట.

**కాన్తిర్బలస్మృతిమేధావయాంసి**
**ప్రమోదసత్త్వస్థితిరఙ్గవృద్ధిః ॥ 21 ॥**
**దృఢేన్ద్రియత్వం స్థిరతాఽఽయుషశ్చ**
**సమ్యగ్గుణా భుక్తవతో నరస్య ।**

సమ్యక్ భోజనం చేసిన వ్యక్తి లక్షణములు : శరీరకాంతి, బలము, స్మృతి, మేధ, వయస్సు, ప్రాప్తించును. ప్రమోదము, సత్వస్థితి, అంగబుద్ధి కలుగును. ఇంద్రియములు దృఢముగా, ఆయువు స్థిరముగా ఉండును.

**భోజ్యస్య కాలం మునయో బుభుక్షాం**
**వదన్తి తృష్ణామపి పానకాలమ్ ॥ 22 ॥**

మునిగణము, ఆకలిని భోజన కాలముగా, తృష్ణను పానకాలముగా చెప్పెదరు.

**భోజ్యానుపూర్వీ తు యథా హితా స్యాత్**
**తాం తు ప్రవక్ష్యామి నిబోధ వత్స! ।**
**తృష్ణాక్షుధౌ చేద్యుగపద్భవేతాం**
**తయోర్భిషక్ తాం ప్రథమం చికిత్సేత్ ॥ 23 ॥**

మొదట ఏద్రవ్యమును తరువాత ఏ ద్రవ్యమును క్రమముగా తినవలెను అను విషయము చెప్పెదను. ఓ వత్స! దానిని నీవువినుము. ఆకలి దప్పి ఒకేసారి కలిగినచో వైద్యులు మొదట దప్పిని చికిత్స చేయవలెను.

**పూర్వం పిపాసాం శమయేద్విపశ్చిత్**
**త్రిభాగసాత్మ్యోచితపానయోగైః ।**
**తతోఽశనైః కుక్షితృతీయభాగం**
**సంపూరయేద్భాగమథావశిష్యాత్ ॥ 24 ॥**
**ఏవం హి భుఞ్జానమథో పిబన్తం**
**జితేన్ద్రియం సాహసవర్జినం చ ।**
**ఆరోగ్యమాయుర్బలమగ్నిదీప్తిః**
**ప్రజా చ ముఖ్యా భజతే సుఖం చ ॥ 25 ॥**

బుద్ధిమంతులైన వారు త్రిభాగ సాత్మ్యమును దృష్టిలో ఉంచుకొని తగిన పేయపదార్థములతో మొదట పిపాసను శాంతింపచేసి అనగా కుక్షిలో 3 వ భాగము పేయ లేదా ద్రవమును త్రాగవలెను. కుక్షిలో 3 వ భాగము భోజనంతో పూరించవలెను. మిగిలిన 3వ భాగము వాతాది దోషముల గతి కొరకు విడిచిపెట్టవలెను. ఈ కారణమున భోజనము సమ్యక ప్రకారము పచనం చెందును. ఈ విధముగా సేవించు వ్యక్తి జితేంద్రియుడు, సాహసరహిత వ్యక్తికి ఆరోగ్యం, ఆయువు బలము, అగ్నిదీప్తి, ఉత్తమ సంతానం, సుఖ ప్రాప్తి కలుగును.

**బుభుక్షితో యస్తు పిబేత్ పురస్తా-**
**దశ్నాతి చాన్నాని పిపాసితః సన్।**
**తస్యాశు రోగాః ప్రభవన్తి ఘోరా**
**విపర్యయాదానభవా అపాయాః ॥ 26 ॥**
**జ్వరాఙ్గదాహశ్రమకార్శ్యకుష్ఠ-**
**చ్ఛర్ది భ్రమానాహవిసూచికాస్తృట్।**
**యక్ష్మాతిసారౌ గలతాలుశోషౌ**
**దేహేన్ద్రియార్థేన్ద్రియవర్ణహానిః ॥ 27 ॥**

ఎవరయితే ఆకలి కలిగినపుడు నీరు త్రాగుదురో దప్పి వేసినపుడు అన్నం తినెదరో వారికి విపర్యయ కారణం వలన శీఘ్రముగా అపాయ యుక్తమైన భయంకర జ్వరం, అంగదాహము, శ్రమ, కృశత, కుష్టము, ఛర్ది, భ్రమ, ఆనాహ, విసూచిక, తృష్ణ, యక్ష్మ, అతిసారం, గళశోష, తాలుశోష మొదలగు రోగములు శరీర ఇంద్రియ విషయములు ఇంద్రియ వర్ణము, నశించును.

**ప్రతాన్తభోక్తుర్విషమాశినశ్చ**
**తోయాతిపస్యాతిమహాశనస్య।**
**విరోధ్యజీర్ణోధివిభోజనస్య**
**వహ్నిః ప్రశామ్యత్యపి చాన్నకాలే ॥ 28 ॥**
**తస్మాచ్చ పూర్వం న జలం పిబేయుః**
**స్నేహోపరిష్టాన్న న చాతిభుక్త్వా।**

**(ఇత తాడపత్రపుస్తకే 186తమం పత్రమ్)**

**పీతం హి సద్యః శమయత్యుదర్యం**
**తతో జ్వరాద్యాః ప్రభవన్తి రోగాః ॥ 29 ॥**

మాటిమాటికి భోజనం చేయువారు, విషమభోజనం చేయువారు, అధికంగా నీరు తాగువారు, అతిభోజనం చేయువారు, విరుద్ధభోజనం, అజీర్ణ భోజనం, అధ్యశనం, చేయు వారికి అగ్ని అన్న కాలంలో శాంతించును. ఈ విధంగా స్నేహం తర్వాత అధికభోజనం తర్వాత, నీరు త్రాగకూడదు. భోజనమునకు ముందు నీరు త్రాగకూడదు. ఈ అవస్థలలో నీరు త్రాగినచో జఠరాగ్ని శీఘ్రంగా మందగించి జ్వరాదులు కలుగును.

స్నేహం సమాక్రమ్య విచిత్రభోజ్యై
ర్జలం పిబేన్మధ్య ఇవా(హో)శనస్య ।
భుక్త్వాఽపి పిత్తప్రకృతిః పిబేచ్చ
మాత్రాం చ సర్వత్ర హితం చ సాత్మ్యమ్ ॥ 30 ॥

జిహ్వాష్ఠతాల్వన్త్రగలోదరౌజో
విదహ్యతే భుక్తఫలం న వేత్తి ।
ఆనాహదుర్నామజలోదరాసృగ్-
వైసర్పతృష్ణాక్షిశిరోరుజశ్చ ॥ 31 ॥

స్నేహసేవన మొదట చేసిన తర్వాత వివిధ భోజనముల ద్వారా ఆచ్ఛాదితం చేసి భోజనం మధ్యలో నీరు త్రాగవలెను. భోజనం చేసిన తర్వాత కూడ పిత్తప్రకృతి కలవాడికి తగిన మాత్రలో హితకరం, సాత్మ్యం అయిన జలం త్రాగవలెను. లేనిచో జిహ్వా, ఓష్ఠ, తాలువు, అంత్రములు, ఉదరము, ఓజస్సు, దహనమగును. భోజన ఫలప్రాప్తి కలగదు, ఆనాహము, అర్శస్సు, జలోదరము, రక్తవికారము, విసర్పము, తృష్ణ, అక్షిరోగములు, శిరోరోగములు కలుగును.

అత్యుష్ణపానాన్ననిషేవణేన
రేతోఽసృగణ్డోపచయశ్చ దుష్యేత్ ।
అగ్నిః క్షయం యాతి రసం న వేత్తి
శ్లేష్మా చ పిత్తం చ నిచీయతేఽస్య ॥ 32 ॥

అతి ఉష్ణ అన్నపాన సేవనచే వీర్యము, ఆర్తవము, బీజదోషము కలుగును. జాఠరాగ్ని క్షీణించును. రసజ్ఞానం కలుగదు. శరీరం నందు కఫపిత్త సంచయమగును.

శీతాన్నపానాతినిషేవణాత్తు
కఫానిలారోచకశూలవాతాః ।
హిక్కా శిరోనేత్రగలగ్రహాద్యా
ఆలస్యవిణ్మూత్రగురుత్వవృద్ధి ॥ 33 ॥

అతిశీతల అన్నపాన సేవనచే కఫవాతరోగములు అరుచి వాత శూల హిక్క, శిరోగ్రహము, నేత్రగ్రహము, గలగ్రహము, ఆలస్యము మలమూత్రములు, శరీర గురుత్వం వృద్ధి అగును.

స్నిగ్ధం చ పూర్వం మధురం చ భోజ్యం
మధ్యే ద్రవం శీతమథో విచిత్రమ్ ।
తీక్ష్ణోష్ణరూక్షాణి లఘూని పశ్చాద్
భోజ్యానుపూర్వీ ఖలు సాత్మ్యతశ్చ ॥ 34 ॥

భోజనములో మొదట స్నిగ్ధ మధుర పదార్థములను సేవించవలెను. భోజనము మధ్యలో శీతల ద్రవ్యములు వివిధ వ్యంజనములు సేవించవలెను. చివరన తీక్ష్ణ, ఉష్ణ, రూక్ష, లఘు పదార్థములను సేవించవలెను. లేదా తమ సాత్మ్యమును అనుసరించి చేయవలెను. ఇది భోజన క్రమము.

యః పైత్తికః క్షీణకఫో నిరోగో
మూర్చాశ్రమాత్యధ్వనిపీడితశ్చ ।
అత్యుష్ణపానాన్ననిషేవణాచ్చ
దృష్టిర్గతా మద్యనిషేవణాచ్చ ॥ 35 ॥

శుష్కం కఫం ష్ఠీవతి యశ్చ కృచ్ఛ్రాత్
ష్ఠీవంశ్చ యః క్లిశ్యతి నిర్వికారః ।
క్లేశాత్ ప్రసూతే తృషితా చ యా స్త్రీ
క్షీణేన్ద్రియో యశ్చ మదాత్యయార్తః ॥ 36 ॥

మన్దాశినో యోషితి జాగరూకాః
సంశోధనైర్యే మృదితాశ్చ మర్త్యాః ।
దగ్ధాశ్చ వైసర్పవిదాహినశ్చ
కాసేన కోపేన మదేన చార్తాః ॥ 37 ॥

ఉద్భ్రామితః పూగఫలేన యశ్చ
జగ్ధేన వా యో మదనేన మూఢః ।
కింపాకభల్లాతవిషోపసృష్టాః
క్షౌద్రాశినో యే గరపీడితాశ్చ ॥ 38 ॥

మద్యం పయస్తక్రమథో దధీని
యేఽశ్నన్తి వారాహమథాపి మత్స్యాన్।
తామ్బూలపూగోన్మథితాశ్చ యే స్యుః
కాలోచితా యస్య భవేచ్చ తృష్ణా ॥ 39 ॥

ఏతే తథాఽన్యేఽపి చ తద్విధా యే
తేషాం జలం శీతముశన్తి పథ్యమ్।
విష్టమ్భతృష్ణాగ్నినిపీడితా యే
తథా లభన్తే బలసత్త్వపుష్టిః ॥ 40 ॥

ఎవరికి శీతల జలము హితం - పిత్తప్రకృతివారికి, కఫము క్షీణించిన వాడికి, రోగరహితునికి, మూర్ఛ, శ్రమ, మార్గగమనముచే పీడించబడిన వాడికి, అత్యుష్ణ అన్నపానములు మధ్యము సేవించిన వానికి ధాతు క్షీణం కలిగిన వానికి కష్టముగా శుష్క కఫమును ఉమ్మివేయువాడు, ఉమ్మువేయునపుడు కష్టము కలుగువానికి, కష్టప్రసవం కలుగు స్త్రీ దాహం వేయువారికి ఇంద్రియములు క్షీణించిన వానికి మదాత్యయ రోగికి తక్కువగా భోజనం చేయువారికి స్త్రీలలో జాగరణ, అతి మైథునం చేయు వారికి, సంశోధనముచే శిథిలమైన వాడికి దగ్ధం అయిన వాడికి విసర్ప, విదాహ కాస, కోప, మదపీడితులకు పూగీఫలం అధికంగా సేవించిన వానికి మదన ఫల సేవనచే మూఢుడు అయిన వానికి విషముష్టి భల్లాతకంతో బాధపడు వానికి నిత్యంమధుసేవన చేయువానికి, గరవిషపీడితునికి, మద్యము, పాలు, తక్రము, పెరుగు, పందిమాంసం, చేపలు సేవించువారికి నీరు, పూగిఫలము, ప్రతిదినం సేవించువారికి కాలోచితమైన తృష్ణ కలవానికి విష్టంభ, తృష్ణ, అగ్ని పీడితునకు శీతల జలం పథ్యముగా చెపుదురు. దీనివలన బలసత్వములు పుష్టినొందును.

కౌరుక్షేత్రాః కురవో నైమిషేయాః
పాఞ్చాలమాణీచరకౌసలేయాః।

మత్స్యేయా దశార్ణాః శిశిరాద్రిజాశ్చ ॥ 41 ॥

సారస్వతాః సిన్ధుసౌవీరకాఖ్యా
యే చాన్తరే స్యుర్మనుజాః కురూణామ్ ।
ఉదగ్విపాట్సిన్ధువసాతిజాశ్చ
కాశ్మీరచీనాపరచీనఖశ్యాః ॥ 42 ॥
బాహ్లీకదాశేరకశాతసారాః
సరామణా యే చ పరేణ తేషామ్ ।
ఏషామమక్షార్యశనాదిరుక్తా
సాత్మ్యోచితత్వాద్భిషజా విధేయా ॥ 43 ॥
సా హ్యస్య తృష్ణాం శమయత్యుదీర్ణాం
బలం చ పుష్టిం చ రుచిం చ ధత్తే ।
వాతానులోమ్యం ప్రకృతిస్థతాం చ
విణ్మూత్రదేహేన్ద్రియజాం కరోతి ॥ 44 ॥
సంతర్పయత్యాశు చ తేన సైభ్యో
హితా మతా సాత్మ్యగుణేన చైవ ।

కురుక్షేత్రములో ఉండువారు, కురు, నిమిష నివాసులు, పాంచాల, మాణీచ, కౌసల,హారీతపాద, చర, శూరసేన, మత్స్య, దశార్ణ, శిశిరాద్రి, సారస్వత, సింధు, సౌవీరక, కురు, ఉద్గ, విపాట, సింధు, తసాద్రిజ, కాశ్మీర, చీన, అపరచీన, ఖస, బాహ్లీక, దాసేరక, శాతసార, రామణ, దేశములలో నివసించువారికి సాత్మ్యం అగుటచే వైద్యులు, క్షారరహిత భోజనం ను తెలిపినారు. దీని వలన వారికి ఉదీర్ణమైన పిపాస, శాంతి నొందును. బలపుష్టి అన్నములో రుచి వృద్ధి చెందును. వాయుగతి అనులోమము నొందును. మల ప్రవృద్ధ దేహ ఇంద్రియములు ప్రకృతిస్థనొందును. వ్యక్తికి శీఘ్రముగా సంతర్పణం జరుగును. సాత్మ్యం అగుటచే హితకరం అయింది.

పాత్రేషు హృద్యేషు సుపుష్పవత్సు
భుఞ్జీత దేశే చ మనోఽనుకూలే ॥ 85 ॥
తక్రం శుక్తం దధి మస్తుర్గుడం చ
ద్రాక్షా ముఖ్యాః సుకృతాః శక్తవశ్చ ।

శీతం హితం దాడిమవారి చార్యం
స్యాత్ సైన్ధవం భూస్తృణపల్లవాశ్చ ॥ 46 ॥
తాని త్రివృద్వాసకకారవ్యన్తాద్-
రసః కుఠేరాదిసమాతులుఙ్గాత్।
స్యాదార్ద్రకయుతాః శక్తవశ్చ
సర్పిర్వరిష్ఠం లఘవః షాడవాశ్చ ॥ 47 ॥
భక్ష్యాశ్చ ముఖ్యా లఘవః సుపక్వాః
సూపా రాగాః పానకం మద్యయోగాః।
అతో గణాద్యుక్తిమవేక్ష్య కుర్యాత్
సాత్మ్యాదవక్షారిమథో విధిజ్ఞాః ॥ 48 ॥

హృదయమునకు ఇంపైన పుష్పయుక్తమైన పాత్రలలో మనస్సుకు సానుకూలమైన స్థానములో కూర్చొని వాడికి తక్రము, శుక్తము, దధి, మస్తు, గుడము ద్రాక్ష బాగాతయారు చేసిన పాత్రలో సక్తు శీతలము, శ్రేష్ఠమైన దానిమ్మరసము, సైంధవము, భూస్తృణ పల్లవములు త్రివృత్, వాసా, కాకర, కుఠేర మాతులుంగరసము, ఆర్ద్రక స్వరస సహిత సక్తు ఉత్తమఘృతము, లఘుషాడవము ( మధుర అమ్ల) మొదలగు పానక విశేషములు లఘు మరియు సుపక్వ ప్రధాన భక్ష్యములు సూపము (పప్పు) రాగ ( ఊరగాయలు) పానకము, మద్య ప్రయోగము, మొదలగు ఉపర్యుక్త గణములు, విధి అనుసారము తెలిసిన వైద్యుడు సాత్మ్యము ననుసరించి ప్రయోగించవలెను. ఇది అవక్షారి భోజనం ( క్షార రహితమైనది).

కాశీన్సపుణ్డ్రాఙ్గకవఙ్గకాచాన్
ససా(గ)రానానుపకతా(కా)సలేయాన్।
పూర్వం సముద్రం చ సమాశ్రితా యే
కిరాతదేశ్యానపి పూర్వశైలాన్ ॥ 49 ॥
శాకైః సమస్త్యామిషశాలితైలై-
ర్ద్రవ్యైశ్చ తీక్ష్ణైః సముపక్రమేత।

కఫో హి తేషాం నిచితః స్వభావా-
ద్విలీయమానః కృశతాం కరోతి ॥ 50 ॥

ఇవి కాక కాశీ, పుండ్ర, అంగక, వంగ, కాచ నివాసులు సాగర తీరం వరకు మరి అనూప ప్రదేశ కౌసల దేశస్థులు తూర్పు సముద్ర తీరం నందు ఉండు వారు పూర్వ పర్వత కిరాత దేశస్థులకు చేపలు, శాలి బియ్యం, తైలయుక్త శాకము, అన్య తీక్ష్ణ ద్రవ్యములను ఇవ్వవలెను. ఇందులో సంచితమైన కఫస్వభావంతో విలీనమైన శరీరములో కృశత్వం ఉత్పన్నం చేయును.

కలిఙ్గకాన్ పట్టనవాసినశ్చ
సదక్షిణాన్ వాఽపి చ నార్మదేయాన్ ।
ఉచ్చావచద్రవ్యగుణాన్వితాభిః
పేయాభిరేతాన్ సముపక్రమేత ॥ 51 ॥

తైలాని కఙ్గ్వాఢక్రీయావకాశ్చ
మూలాని కన్దాశ్చణకాః కలాయాః ।
ఏతాని సాత్మ్యాని భవన్తి తేషాం
పేయాస్తథోష్ణాః పరిసిద్ధికాశ్చ ॥ 52 ॥

కళింగ, పట్టణ, దక్షిణ, నర్మదా నది తీరంన నివసించు వ్యక్తులకు నానావిధమైన ద్రవ్య గుణములతో కూడిన పేయను ప్రయోగించవలెను. వీరికి ప్రియంగు అఢీకి, యావక తైలము ( కుళుత్తితైలం) ముల్లంగి, కంద, శనగ, బఠాణీ, పేయ, ఉష్ణ పరిసిద్ధికా ( మండవిశేషం) మొదలగునవి సాత్మ్యములు.

పేయా హి సిద్ధా సహ దాడిమేన
తక్రేణ చుక్రేణ జలేన చోష్ణా ।
ససైన్ధవా చాశు విహన్తి తృష్ణాం
కాలోపపన్నా మరిచార్ద్రకాభ్యామ్ ॥ 53 ॥

దానిమ్మ గింజలు, తక్రము, చుక్రము, ఉష్ణజలంతో చేయబడిన పేయలో సైంధవము, మరిచము, ఆర్ద్రకం వేసి యోగ్యకాలంలో ప్రయోగించిన తృష్ణ శాంతించును.

పిత్తాత్మనః సర్పిషి సంస్కృతా వా
క్షీరోదకే శర్కరయాఽన్వితా వా।
జ్వరాతిసారశ్రమమోహకాసాన్
హిక్కాం చ తృష్ణాం చ హినస్తి పేయా ॥ 54 ॥

పిత్తప్రకృతి కలవానికి ఘృతముతో సంస్కరించిన లేదా క్షీరోదకంలో సిద్ధం చేసిన పేయలో చక్కెర కలిపి ప్రయోగించినచో జ్వరం అతిసారం, శ్రమ మోహము, కాస, హిక్క, తృష్ణ నశించును.

యద్యస్య సాత్మ్యం చ హితం చ భోజ్యం
శరీరదేశప్రకృతౌ స్థితం చ।
తత్తస్య వైద్యో విదధీత నిత్యం
కాలే చ హృద్యం లఘు మాత్రయా చ ॥ 55 ॥

శరీర దేశ ప్రకృతి అనుసారము, ఎవరికి ఏ భోజనము సాత్మ్యమో హితకరమో వైద్యులు అతనికి ఆభోజనము నిత్యము యోగ్య సమయములో మాత్రలో హృదయమునకు ఇంపగునట్లు లఘుభోజనమును ఇవ్వవలెను.

స్తనస్య వామస్య భవత్యధస్తా-
దామాశయస్తత్ర విపచ్యతేఽన్నమ్।
ధాతూరసః ప్రీణయతే విసర్పన్
కిట్టాన్మలానాం ప్రభవోఽఖిలానామ్ ॥ 56 ॥

వామస్థలమునకు క్రింద ఆమాశయం ఉండును. అందులో అన్నం పక్వం అగును. దానినుండి సంపూర్ణశరీరంలో ప్రసరించురసం ధాతువులను తృప్తి పొందించును. కిట్టం నుండి సర్వమలములను ఉత్పన్నం చేయును.

దీప్తాగ్నయో వర్ణబలాధనశ్చ
వ్యాయామనిత్యా బహుభాషిణశ్చ।
స్త్రీషు ప్రసక్తాః క్షయినో వినిద్రా-
రోగైర్విముక్తాః కృశదుర్బలాశ్చ ॥ 57 ॥

విశుష్కవిణ్మూత్రకఫాధ్వఖిన్నా-
నిపీడ్యమానా విషమజ్వరైశ్చ ।
ఏతే నరా మాంసరసం పిబేయుః
ప్రాగ్భోజనాద్వాతవికారిణశ్చ ॥ 58 ॥

**మాంసరససేవన అర్హులు** - జాఠరాగ్ని దీప్తి కలవారు, వర్ణ, బలములను కాంక్షించు వారు, నిత్యవ్యాయామము చేయువారు, అధికంగా మాట్లాడు వారు నిత్యము స్త్రీ సంభోగము చేయువారు క్షయరోగులు, నిద్రరానివారు, కృశులు దుర్బలురైన రోగులు, శుష్కించిన వారు, మలమూత్ర, కఫ, మార్గగమనులతో స్విన్నులైన వారు, విషమజ్వర పీడితులు, వాతవికారము కలవారు, వీరికి భోజన పూర్వమే మాంసరసం త్రాగించవలెను.

ప్రక్లిన్నకాయా గలవక్త్రరోగై-
రార్తాః క్షతాః పిత్తకఫాదితాశ్చ ।
జ్వరాతిసారగ్రహశోకనిద్రా-
ప్రమేహపాణ్డ్వామయకామలార్తాః ॥ 59 ॥
విషాన్వితాశ్చాపి మదాన్వితా వా
యే చోపసృష్టా వివిధైర్గరైర్వా ।
ఛర్ద్యూరువిష్కమ్భవికారిణశ్చ
నైతే నరా మాంసరసం పిబేయుః ॥ 60 ॥

**మాంసరసము సేవన చేయకూడని వారు :**

క్లిన్నశరీరము కలవారు, గళ, ముఖ రోగములు కలవారు, క్షత పిత్త, కఫ రోగులు, జ్వర, అతిసారము, గ్రహరోగము, శోకం, అధిక నిద్ర, ప్రమేహము, పాండు, కామల కలవారు, విష, మద, సంయోగజ విషపీడితులు, వమనం, ఊరుస్తంభం కలవారు మాంసరసం సేవించకూడదు.

తక్రం తు తేషాం భవతి ప్రశస్తం
ససైన్ధవం శర్కరయాఽన్వితం వా ।
సౌవర్చలేనాథ బిడేన యుక్తం
మధ్యేఽపి చాన్తేఽపి సనావనీతమ్ ॥ 61 ॥

వీరికి భోజన మధ్యములో, అంతము నందు సైంధవము, శర్కరా, సౌవర్చ లవణము, విడాలవణము, వెన్నతో కూడిన తక్రము ప్రశస్తముగా చెప్పబడినది.

**తక్రం హి సద్యో మథితం సుగన్ధి**
**రుచిం బలం పుష్టిమథో దధాతి ।**
**అమ్లోష్ణవైశద్యలఘు స్వరో(?) వా**
**నిషేవ్యమాణం జ్వలయత్యుదర్యమ్ ॥ 62 ॥**

తాజా తక్రము సుగంధిత తక్రము రుచి బలము పుష్టిని పెంపొందించును. అమ్ల ఉష్ణము విషదత్వమును చేయునది లఘు, స్వరవృద్ధిని చేయును. దీని సేవనచే జఠరాగ్ని ప్రదీప్తం అగును.

**వాన్తే విరిక్తే జ్వరితే విశుష్కే**
**మహోపవాసశ్రమపీడితే చ ।**
**తృష్ణాతిసారోరుగదోపతప్తే**
**వైసర్పపిత్తామయఘర్మితే చ ॥ 63 ॥**
**సంసృష్టరోగేషు మహాశనేషు**
**విదహ్యమానేషు జలోదరేషు ।**
**సద్యఃప్రసూతాస్వపి చాఙ్గనాసు**
**మణ్డం విదధ్యాదపి కామలాసు ॥ 64 ॥**

**మండ ప్రయోగమునకు అర్హులు :-** వమన, విరేచనములు చేసిన తరువాత జ్వర రోగములో శుష్కింప బడినవారికి దీర్ఘ ఉపవాసం, పరిశ్రమచే పీడితుడైన వాడికి, తృష్ణ అతిసారం, ఊరుస్తంభం, విసర్ప, పైత్తిక రోగములు, ఎండలో పీడితుడైన వాడికి, సంసృష్టదోషములతో ఉత్పన్నం అయిన రోగాలకు, అత్యధిక భోజనం చేయువారికి, శరీరములో విధాహం అగువానికి మండం ప్రయోగించవలెను.

**ఆమాతిసారజ్వరయోర్విబన్ధే**
**కఫోద్భవే శ్వాసగలామయేషు ।**
**హిక్కోపజిహ్వాగలశుణ్డికాసు**
**కాసేఽక్షిరోగే శిరసో గురుత్వే ॥ 65 ॥**

ఛర్ది(శమోన్మాదవిసూచికాసు
యోన్యామయే ప్లీహ్ని చ పీనసే చ।
గుల్మేషు హృద్రోగహలీమకేషు
వాతప్రకోపేష్వథ కేవలేషు ॥ 66 ॥

ధాత్ర్యాః ప్రవృద్ధే పయసి ప్రదుష్టే
బాలస్య నిద్రాకఫవాతవృద్ధౌ।
మూత్రాభివృద్ధౌ హృదయద్రవే చ
నిష్ఠీవికాలస్యవిషాదకేషు ॥ 67 ॥

ఛర్దేషు సర్వేషు తథా గ్రహేషు
పృష్ఠగ్రహే యక్ష్మణి హృద్గదే చ।
చిన్తా(శమోన్మాదమదోపతాపే
మణ్డం భిషఙ్నోపదిశేద్విపశ్చిత్ ॥ 68 ॥

మండ ప్రయోగ అనర్హులు - ఆమాతిసారం, జ్వరం, విబంధం, కఫంతో ఉత్పన్నం అయిన శ్వాస, గళరోగము, హిక్క, ఉపజిహ్వ, గలశుండిక, కాస, అక్షిరోగ శిరోభారము, వమనం, శ్రమ, ఉన్మాదం, విశూచిక, యోనిరోగములు, ప్లీహారోగములు, పీనసం, గుల్మం, హృద్రోగం, హలీమకం, శుద్ధవాతప్రకోపం, ధాత్రీప్రవృత్తస్తన్యం దూషితం అగుట, బాలుని నిద్రాధిక్యం, కఫవాతవృద్ధి, మూత్రవృద్ధి, హృదయద్రవం, నిష్ఠీవిక, ఆలస్యం, విషాదం, ఛర్దిరోగం, పృష్ఠగ్రహం, యక్ష్మ, హృద్రోగం, చింత, శ్రమ, ఉన్మాద మదపీడితావస్థలో వైద్యుడు మండమును ప్రయోగించకూడదు.

మణ్డో హి పీతః కఫినా గదే వా
కఫాత్మకే వర్ధయతే కఫస్తాన్।
సోఽస్యాగ్నిముత్సాద్య గదాన్ పునస్తాన్
ప్రకోపయన్ కష్టతరాన్ కరోతి ॥ 69 ॥

కఫప్రకృతి మనిషి కఫరోగములో మండసేవన చేసిన కఫవృద్ధి కలుగును. జఠరాగ్ని మందగించును. అదే రోగము తిరిగి ప్రకోపించి కష్టసాధ్యం అగును.

తస్మాత్తు తేషాం కఫానాం నరాణాం
న మణ్డమాహుర్భిషజః ప్రశస్తమ్ ।
స్యాన్ముద్రమణ్డోదక ఏవ తేషాం
ససైన్ధవవ్యోషయుతః సుఖాయ ॥ 70 ॥

కావున కఫప్రకృతి మనుష్యులకు మండప్రయోగము ప్రశస్తము కాదు. ఈ వ్యక్తుల కొరకు సైంధవము, త్రికటు మిశ్రిత+ ముద్గోదకము, సుఖకరముగా చెప్పబడినది.

కషాయతిక్తః కటుపాకిభావాత్
కఫం నిహన్త్యాశు హి ముద్గమణ్డః ।
తస్మాత్ కృశం రోగవిముక్తదేహం
దీప్తానలం వా సవిలమ్బిరోగమ్ ॥ 71 ॥

వ్యాయామినం వా బలినం సరోగం
యశ్చోచితో గోరసమాంసమత్స్యైః ।
సంయోజయేత్తం విరసేన యూష్ణా
సాస్రేణ వా గోరససాధితేన ॥ 72 ॥

ముద్గమండం - కషాయ, తిక్తరసములు కటువిపాక కారణంచే శీఘ్రముగా కఫంను నష్టమునొందించును. కావున కృశులకు శారీరక రోగముక్తులకు జఠరాగ్ని ప్రదీప్తం కలవారికి విలంబికా రోగము కలవానికి, నిత్య వ్యాయామము చేయువారికి, బలవంతులకు, రోగయుక్తులకు, గోదుగ్ధము, మాంసం, మత్స్య సాత్మ్యం కలవారికి మసాలా రహితమైన రక్తము లేక పాలతో సిద్ధము చేయబడిన యూషమును ఇవ్వవలెను.

త్రిప్రసృతో దీపనతోయసిద్ధః
స్యాత్తణ్డులైః సంపరిభృష్టకైర్వా ।
ముద్గైర్యవైశ్చాపి తథైవ లాజై-
ర్యుష్టః సుగన్ధిర్విశదేన పీతః ॥ 73 ॥

( ఇతి తాడపత్రపుస్తకే 188 తమం పత్రమ్ ।)

**మణ్డః క్షణోనాస్య బలం దధాతి**
**వ్యాధిస్తథా మార్దవమభ్యుపైతి ।**
**సర్వేన్ద్రియాణి ప్రకృతిం భజన్తే**
**భోజ్యానుపూర్వీ చ తథా కృతా స్యాత్ ॥ 74 ॥**

3 సార్లు ప్రస్రుతి చేయబడిన దీపనీయ జలముతో సిద్ధం చేయబడిన వేయించిన తండులములు, ముద్గ, యవ, లాజతో చేయబడిన ఉష్ణ, సుగంధిత విషద మండమును త్రాగుటచే క్షణంలో బలం కలుగును. రోగం మృదువగును. సంపూర్ణ ఇంద్రియములు ప్రకృతిస్థమగును.

ఇదీ భోజనక్రమము.

**మణ్డం యథోక్తం పిబతో గుణాస్తే**
**విపర్యయే చాపి విపర్యయః స్యాత్ ।**
**య ఏవ మణ్డస్య భవన్తి యోగ్యా . . . . ॥ 75 ॥**

యథోక్తముగా మండమును సేవించుటచే ఉపర్యుక్త గుణములు కలుగును. దీనికి విపరీతం అగుటచే గుణములు కూడా విపర్యయం అగును. మండ యోగ్యులు యవాగు యోగ్యులు.

**లఘ్వీ యవాగూర్న విదహ్యతే చ**
**దోషానులోమ్యం విదధాతి చోష్ణా ।**
**పిత్తం చ మాధుర్యగుణేన హన్తి**
**భోజ్యానుపూర్వీం క్రమశశ్చ యుఙ్క్తే ॥ 76 ॥**

యవాగు లఘువగుట వలన శరీరములో దాహం ఉత్పన్నం చేయదు. ఉష్ణ అవస్థలో ప్రయోగించుటచే దోషములను అనులోమనం చేయును. మాధుర్యంచే పిత్తమును నష్టం నొందించును. క్రమముగా భోజనక్రమముతో యుక్తమగును.

**సదాడిమా వాతకఫార్దితస్య,**
**సశర్కరా పిత్తకఫాన్వితస్య ।**

రసేన వా జాఙ్గలకేన సిద్ధా
సగోరసా వా సహ దాడిమైర్వా ॥ 77 ॥

హితాం నృణాం మారుతపీడితానాం
గుల్మే తథా ప్లీహి చ పీనసే చ ।
సభోజనస్నానవిహారయాన-
వ్యాయామసంభాషణగీతపథ్యామ్ ॥ 78 ॥

వేర్వేరు అనుపానములతో యవాగు సేవన- వాత కఫ పీడితులకు దాడిమ, పిత్తకఫపీడితులకు శర్కర, వాత పీడితులకు గుల్మ, పీనస రోగములతో భోజన, స్నాన, విహార, యాన, వ్యాయామ, సంభాషణ, గీతములు, ఎవరికి, విహార, యాన, వ్యాయామ, సంభాషణ, గీతములు, ఎవరికి హితకరమో వారికి జాంగల మాంసరసంతో సిద్ధం చేయబడిన లేదా గోదుగ్ధంతో సిద్ధం చేయబడిన దాడిమగింజలు వేసిన పేయను ప్రయోగించవలెను. స్వస్థావస్థలో కూడా రోగము నివృత్త అయినపుడు, అగ్ని మందగించినపుడు హితకరముగా చెప్పబడింది.

తత్స్వస్థవృత్తౌ చ హితాం వదన్తి
రోగే నివృత్తే జ్వలనే చ మన్దే ।
రోగే నివృత్తే జ్వలనే చ దీప్తే
రోగైర్విముక్తాః కృశదుర్బలాశ్చ ॥ 79 ॥

క్షీణేన్ద్రియా వర్ణబలాగ్నిహీనా-
వాతార్దితాః పిత్తనిపీడితాశ్చ ।
జ్వరాతిసారోదరపాయురోగ-
చిన్తేష్యపానాధ్వగరోగతప్తాః ॥ 80 ॥

కాసేన శస్త్రేణవిషేణచైవ
నిపీడితాః శోకహతాశ్చ నిత్యమ్ ।
వ్యాయామగోయాధ్యయనశ్రమార్తా-
ధూమాగ్నివాతాతపజాగరార్తాః ॥ 81 ॥

విదహ్యమానాక్షిగలాస్యనాసా-
విషీదమానాః స్మృతిబుద్ధిహీనాః।
ఆనాహినః శుష్కపురీషమూత్రా-
భగన్దరార్శోగ్రహకుణ్డలార్తాః ॥ 82 ॥

విశ్లిష్టభగ్నచ్యుతపీ(డి)తాఙ్గే
శుద్ధవ్రణో మాంసవివర్జితే చ।
జీర్ణజ్వరాన్యేద్యతృతీయకేషు
నిత్యజ్వరే చాపి చతుర్థకే చ ॥ 83 ॥

రక్షఃపిశాచోరగభూతయక్ష-
క్షుద్వ్రజతృష్ణాగ్నిహిమాహతాశ్చ।
స్త్రీబాలపుత్రాల్పవిశుష్కదుగ్ధా-
గర్భశ్చ యస్యా న వివర్ధతే చ ॥ 84 ॥

నాప్యాయతే యః స్తనపశ్చ బాలో
జాగర్తి నిత్యం భృశరోదనశ్చ।
చక్షుర్గతిర్యస్య చ తీక్ష్ణనస్త్య-
విశోషణైర్వా ప్రతికర్మణా వా ॥ 85 ॥

పాలు త్రాగుటకు అర్హులు : రోగనివృత్తం అయి అగ్ని ప్రదీప్తం కలుగునపుడు, రోగయుక్తం అయి కృశుడు, దుర్బలుడుగా ఉన్నపుడు, ఇంద్రియములు క్షీణించిన వానికి, వర్ణబలము, అగ్ని, నష్టం కలిగినవాడికి వాతపిత్తపీడితులకు, జ్వరం, అతిసారం, ఉదరరోగములకు, గుదరోగులకు, చింత, ఈర్ష్య, మద్యపానం, శ్రమయుక్తులకు, ధూమ అగ్ని, వాయు, ఆతప, జాగరణ పీడితులకు, చక్షు, గళ, ముఖనాసికలో వాదాహరి కలవారికి విషాదులకు స్మృతి బుద్ధిహీనులకు, ఆనాహం, మలమూత్రములు శుష్కించినవారికి, భగందరము, అర్శసు, గ్రహ, వాతకుండల రోగపీడితులకు, శరీర నిష్లిష్ట (lacirated), చ్యుత, భగ్నము, పీడితులకు, శుద్ధవ్రణం కలవారికి, మాంసరహితులకు, అజీర్ణజ్వరము, అన్యేదుష్కము, తృతీయకము, నిత్యజ్వరము, చాతుర్థకము, రాక్షసపిశాచ, సర్ప,

భూత, యక్ష, క్షుధా వ్రజ, తృష్ణ, అగ్ని హిమములతో పీడితులైన వారికి, స్త్రీ, లేదా బాలుడు అల్ప సంతానం కలవారికి, స్తన్యం లేనివారికి, గర్భవృద్ధి కలుగని వానికి, స్తన్యంతో తృప్తి నొందని బాలునికి, జాగరణము అతిరోదనం తీక్ష్ణ నస్యం, శోషణ కర ద్రవ్యంలతో నేత్ర రోగములు కలిగిన వారికి, విరేచన యోగ్యులకు వీరందరికి శృతం చేసిన పాలను ప్రయోగించవలెను.

**ఏతే శృతం క్షీరమథాభ్యసేయు-**
**రలం శృతం యస్తు విరేచనీయః ।**
**క్షీరం హి సద్యో బలమాదధాతి**
**దృఢీకరోత్యాశు తథేన్ద్రియాణి ॥ 86 ॥**
**మేధాయురారోగ్యసుఖాని ధత్తే**
**రసాయనం చాపి వదన్తి ముఖ్యమ్**
**పుష్టిర్ధృఢత్వం లభతే చ గర్భో**
**బన్ధ్యా చ షణ్ఢాశ్చ జరంశ్చ సూతే ॥ 87 ॥**
**పాయుం పయః శోధయతేఽనులోమం**
**కరోతి వాతం లఘుతాం నరాణామ్ ।**
**తస్మాచ్చ సర్వేషు రసాయనేషు**
**రోగస్య చాన్తే ప్రవదన్తి దుగ్ధమ్ ॥ 88 ॥**

పాలు శీఘ్రముగా బలమును వృద్ధి పొందించును. ఇంద్రియములను దృఢం చేయును, మేధస్సు, అయురారోగ్యములను, సుఖంను కలిగించును. ఇది ప్రధాన రసాయనము, గర్భమును పుష్టిగా, దృఢంగా చేయును. దీనితో వంధ్య, నపుంసకులు వృద్ధస్త్రీలు కూడా సంతానం పొందుదురు. పాలు గుదశోధనం చేయును. వాయువును అనులోమనం చేయును. లఘుత్వం ఉత్పన్నం చేయును. కావున సంపూర్ణ రసాయనములలో రోగాంతములో పాలు శ్రేష్ఠముగా చెప్పబడినవి.

**క్షీరం సాత్మ్యం, క్షీరమాహుః పవిత్రం,**
**క్షీరం మఙ్గల్యం, క్షీరమాయుష్యముక్తమ్ ।**
**క్షీరం వర్ణ్యం, క్షీరమాహుశ్చ కేశ్యం,**
**క్షీరం సన్ధానం క్షీరమాహుర్వయస్యమ్ ॥ 89 ॥**

పాలు శరీరంనకు సాత్మ్యం. పవిత్రం, మంగళకారకం ఆయుష్కరం. వర్ణ్యం, కేశ్యం, సంధానకారకం. వయస్థాపకం.

**క్షీరం సర్వేషాం దేహినాం చానుశేతే,**
**క్షీరం పిబన్తం చ న రోగ ఏతి ।**
**క్షీరాత్ పరం నాన్యదిహాస్తి వృష్యం,**
**క్షీరాత్ పరం నాస్తి చ జీవనీయమ్ ॥ 90 ॥**

పాలు సమస్త ప్రాణులకు అనుకూలము. క్షీరం త్రాగుటచే రోగములు రావు. క్షీరమును మించి వాజీకరణ ద్రవ్యం లేదు. జీవనీయ ద్రవ్యములలో కూడా క్షీరమును మించి మరొకటి లేదు.

**శైత్యాత్ పయో వర్ధయతేఽనిలం ప్రాక్**
**పిత్తాత్మనస్తేన భినత్తి వర్చః ।**
**ఈషచ్చ శూలం కురుతే గురుత్వాత్**
**స్నేహాద్విపాకే శమయత్యుభే ద్వే ॥ 91 ॥**

క్షీరము శీతలము అగుటచే ప్రారంభంలో వాయువును వృద్ధి చేయును. పిత్తప్రకృతి కలవారికి విరేచనం చేయును. గురువు అగుటచే కొంచెం శూలను ఉత్పన్నం చేయును. కాని స్నిగ్ధ విపాకంచే వాతపిత్తములను శాంతింపచేయును.

**మాధుర్యతో వర్ధయతే శరీరం**
**ప్రసాదయత్యాశు తథేన్ద్రియాణి ।**
**స్థైర్యం పయః సాన్ద్రతయా కరోతి**
**పైచ్ఛిల్యతః శోధయతోఽన్తరాణి ॥ 92 ॥**

మధురం కాన క్షీరం శరీర వృద్ధిని చేయును. ఇంద్రియ ప్రసన్నం కలిగించును. సాంద్రమగుటచే స్థిరత్వం ఉత్పన్నం చేయును పిచ్ఛిలం అగుటచే అంతరావయవములను శోధన చేయును.

**విష్టభ్యతే చాపి కషాయభావాద్-**
**వాతాత్మనస్తేన కరోతి శూలమ్ ।**
**స్నేహాచ్చ మాధుర్యగుణాచ్చ శూలం**
**పయో నియచ్ఛత్యనుజీర్యమాణమ్ ॥ 93 ॥**

కషాయం అగుట వలన శరీరం నందు విష్టంభం ను ఉత్పన్నం చేయును. వాత ప్రకృతి కలవారికి శూలను ఉత్పన్నం చేయును. కాని స్నిగ్ధ మధుర గుణముల వలన క్షీరం జీర్ణం అయిన పిదప శూలను శాంతింప చేయును.

స్నేహాద్గురుత్వాత్ సకషాయశైత్యాద్-
విస్రంస్య సద్యో బలమాదధాతి ।
సస్నేహశైత్యాన్మధురాన్వయత్వాత్
కఫాత్మనాం వర్ధయతే కఫం చ ॥ 94 ॥

(ఇతి తాడపత్రపుస్తకే 189 తమం పత్రమ్)

క్షీరము స్నిగ్ధగురు కషాయ శీతలం అగుటచే శీఘ్రముగా బలమును వృద్ధి చేయును. స్నిగ్ధ శీతల మధుర గుణముల వలన కఫ ప్రకృతి కలవారికి కఫంను వృద్ధి చేయును.

ఏతద్ధితం సాత్మ్యకషాయభావాత్
పాకస్య తుష్టిం కురుతే న దోషమ్ ।
గౌరం చ వర్ణం కురుతే సితత్వాత్
స్నేహం చ సస్నేహతయా కరోతి ॥ 95 ॥

సాత్మ్యం, కషాయం అగుటచే శరీరమునకు హితకరము. పాచకాగ్నిని సంతుష్టి చేయును. శరీరంలో దోషములను ఉత్పన్నం చేయదు. క్షీరం శ్వేతం అగుటచే గౌరవర్ణం కలుగచేయును. స్నిగ్ధమగుటచే స్నిగ్ధత్వం ఉత్పన్నం చేయును.

శైత్యాత్ కషాయాద్ఘనసాన్ద్రభావాత్
సంపర్కతశ్చాభిషవాచ్చ భాణ్డే ।
క్రమేణ చోష్మోపచయాన్నిరుద్ధం
పయో దధిత్వాయ శనైరుపైతి ॥ 96 ॥

పయో హి వాతాతపపీడితం ద్రా-
క్ప్రాక్ర్భవత్యేష హి తత్ర హేతుః ।
ఔష్ణ్యాద్ఘనత్వాదథ వర్ధమానః
సంక్లేదనాచ్చాభిషవాచ్చ దధ్నః ॥ 97 ॥

శీతలము, కషాయము, ఘనము, సాంద్ర కారణములచే పాత్ర సంపర్కం మరియు సంధానము ద్వార క్రమముగా ఉష్ణ వృద్ధి వలన నిరుద్ధం అయిన క్షీరము మెల్లమెల్లగా పెరుగుగా మారును. వాయువు మరియు ఎండచే పీడితం అగుట వలన పాలు తక్షణమే పగిలి పోవును. దీనికి కారణము ఉష్ణమున కారణంచే మెల్లమెల్లగా క్లేద సంధానములు కలుగును.

నిర్వర్తయత్యమ్లరసం పయోఽగ్ని-
ర్మస్తుం తథా చాప్యతివర్తమానః ।
ఊర్ధ్వం సరశ్చోత్ప్లవతే స్వభావాత్
కిట్టం తతోఽధశ్చ నిషీదతేఽస్య ॥ 98 ॥

అధిక మాత్రలో వృద్ధి అయిన అగ్ని, పాలలో అమ్లరసంను దధి, మస్తును ఉత్పన్నం చేయును. దీని సర భాగము స్వభావముచే పైన తేలును. కిట్ట భాగము అడుగున చేరును.

దివ్యేన చ జ్ఞానబలేన దృష్ట్వం
ముఖైః(ఖ్యైః) పురా మన్థనమస్య యుక్త్యా ।
తతో ఘృతోదశ్విదుపోపలభ్య
గావః ప్రతిష్ఠాః సచరాచరస్య ॥ 99 ॥

ప్రాచీన కాలంలో పెద్ద పెద్ద ఋషులు దివ్యజ్ఞానం తో యుక్తిపూర్వకంగా పెరుగును మంథనం చేయుట శ్రేష్ఠముగా చెప్పిరి. మంథనం చేయుట చే ఘృతము మరియు ఉదశ్విత్తం లభ్యం అగును. కావున ఆవులు సమస్త చరాచర ప్రపంచం నందు ప్రతిష్టకు కారణం అయినవి.

తస్మాచ్చిరవ్యాధినిపీడితానాం
మూర్ఛాగతానాం పతతాం నరాణామ్ ।
పరాయణం క్షీరముశన్తి వైద్యా
నిద్రాసుఖాయుర్బలకృత్ పయో హి ॥ 100 ॥

కావున దీర్ఘకాల రోగపీడితుడు, మూర్ఛ నొందినవాడు, కింద పడిన వాడు, వీరికి క్షీరం ఉత్కృష్టం అయినదని వైద్యులు చెప్పుదురు. పాలు, నిద్ర, సుఖము, ఆయువు బలమును ఇచ్చును.

**మూఢస్తు యః స్యాన్మదనస్య బీజై-**
**ర్భల్లాతకైః పూగఫలాదిభిశ్చ ।**
**పయో హి తస్యోపదిశేద్విపశ్చిద్-**
**గుడోదకం వా శిశిరం పిబేత్ సః ॥ 101 ॥**

**క్షీరేణ చైనం సగుడేన నిత్యం**
**సంభోజయేత్ సర్పిషి సంస్కృతేన ।**
**ధాన్వీరకార్తేఽపి తథైవ కార్యం**
**క్షీరం హి తస్యౌషధముక్తమగ్ర్యమ్ ॥ 102 ॥**

మదనఫల బీజము, భల్లాతకము, పూగీ ఫలము కారణమున మూఢుడైన వానికి క్షీర ప్రయోగమును చేయవలెను. లేదా చల్లార్చిన గుడోదకం త్రాగించవలెను. (ధనుస్తంభాది వాతరోగములు) లేదా ఘృతముతో సంస్కరించబడిన క్షీరమును సేవించవలెను. ధాన్వీరక రోగపీడితుడికి కూడా పై చెప్పిన ఉపక్రమమునే చేయవలెను. పాలు దీనికి శ్రేష్ఠమైన ఔషధముగా చెప్పబడింది.

**ఆనూపజో జాఙ్గలజో వరిష్ఠః**
**సుభూమిజాతో గురుబద్ధచక్షుః ।**
**సాముద్రషణ్డే(పౌణ్డ్రే) క్షుకవంశకానా-**
**మిక్షుః ప్రశస్తస్తు పరః పరో యః ॥ 103 ॥**

పై చెప్పిన రోగములో అనూప జాంగల దేశమును ఉత్తమభూమిలో ఉత్పన్నం అయినగురు మరియు బంధించబడిన అంకురములు కలిగిన సాముద్ర, పౌండ్ర, ఇక్షుక వంశమునకు చెందిన చెఱకు అత్యంత ప్రశస్తముగా చెప్పబడినది.

**స్వాదుః శీతః పుష్టికృద్దీపనీయః**
**స్నిగ్ధో వృష్యో వర్ణచక్షుః ప్రసాదీ ।**
**శ్లేష్మాణముత్క్లేదయతే చ జగ్ధో**
**రసస్తు పీతః కురుతే విదాహమ్ 104 ॥**

చెఱకు స్వాదు, శీతలం, పుష్టికారకం, దీపనం, వృష్యం, వర్ణమును కలిగించును. చెఱకుగడ రసం శ్లేష్మమును వృద్ధి నొందించును. యంత్రముతో

తీసిన రసం విదాహమును ఉత్పన్నం చేయును. చెఱకు గడను స్వయంగా దంతములతో నమిలి తీసిన రసం శ్రేష్ఠముగా చెప్పబడినది.

భుక్త్వా పిబేదిక్షురసం కఫాత్మా
ప్రాగ్భోజనాత్ పైత్తికవాతికా తు।
సంసృష్టదోషస్య హితోఽన్నమధ్యే
తథా హి సర్వే సుఖమాప్నువన్తి ॥ 105 ॥

కఫ ప్రకృతి వారు భోజనం తర్వాత, వాత పిత్త ప్రకృతి వారు భోజనమునకు ముందు, సంసృష్ట ప్రకృతి వారు భోజన మధ్యలో ఇక్షురసమును సేవించవలెను. ఈ విధంగా దీని ద్వారా అందరూ సుఖ ప్రాప్తి నొందుదురు.

ఇతి ప్రకృత్యేక్షురసప్రకారా
రోగాంస్తు వక్ష్యామి హితార్థమేషామ్।
జ్వరాతిసారామగలామయేషు
విసూచికాకుష్ఠవి(కి)లాసకాసే ॥ 106 ॥

పాణ్డ్వామయే శూలజలోదరేషు
ఛర్ద్యాం కఫోద్రేకవిరిక్తవాన్తే।
నస్తః క్రియావస్తినిరూహితేషు
స్వరోపఘాతక్షయపీనసేషు ॥ 107 ॥

ప్రమేహశోథోరుగదేషు నాద్యాద్-

గ్రహేషు సర్వేషు పయోఽతివృద్ధా
బాలేఽతినిద్రే కఫరోగితే చ ॥ 108 ॥

ఈ విధముగా ప్రకృతి అనుసారము ఇక్షురస భేదములు వర్ణించబడినవి. ఇపుడు నేను వీరి హితము కొరకు రోగ వర్ణన చేయుదును. ఇక్షు సేవన అనర్హులు; జ్వరం, అతీసారం, ఆమదోషము, గళరోగము, విసూచిక, కుష్ఠ, కిలాసము, కాస, పాండు, శూల, జలోదరము, వమనం, విరేచనము, వమనంలో కఫోద్రేకం కలుగుట, నస్యం, వస్తి, నిరూహం తర్వాత స్వరోపఘాతము, క్షయ, పీనసము,

ప్రమేహము, శోథ, ఊరుస్తంభం, అభిష్యందంతో ఉత్పన్నం అయిన రోగములు, గ్రహరోగములు, క్షీరవృద్ధి అతి నిద్రాలుడైన బాలుడు, కఫరోగము కలవారికి ఇక్షురసం ప్రయోగించకూడదు.

**ఇక్షుః ప్రయోగో న హితో, హితస్తు**
**యేషామిమాంస్తానపి మే నిబోధ।**
**జీర్ణజ్వరారోచకరక్తపిత్త-**
**కాసక్షతక్షీణకఫక్షయేషు ॥ 109 ॥**

**తృష్ణాగ్నివైసర్పమదాత్యయేషు**
**మూత్రామయే కర్ణశిరోక్షివాతే।**
**త్వఙ్మాంసవర్ణద్యుతిబుద్ధిరేతో-**
**నిద్రాబలౌజోరుధిరక్షయేషు ॥ 110 ॥**

ఇక్షురసం హితమైన రోగములు కూడా నానుండి వినుము, జీర్ణ జ్వరం, అరోచకం, రక్తపిత్తం, కాస, క్షతక్షీణం, కఫక్షయం, తృష్ణ, అగ్ని విసర్పం, మదాత్యయం, మూత్రరోగం, కర్ణ, శిర, అక్షి, వాతరోగములు, త్వచమాంస, వర్ణ, ద్యుతి, బుద్ధిరేతసు, నిద్ర, బల, ఓజస్సు, రక్తక్షయం, క్షీరం హితకరమైన దానికి, శిశువులకు ఇక్షురసం హితకరం అయినది.

**యేషామథోక్తం చ పయః ప్రశస్తం**
**తేషాం హితశ్చేక్షురసః శిశూనామ్।**
**కఫప్రసేకారుచితృప్తిమోహ-**
**శూలప్రతిశ్యాయగలామయార్తాన్ ॥ 111 ॥**

కఫ ప్రసేకం, అరుచి, తృప్తి, మోహము, శూల, ప్రతిశ్యాయం, గళరోగము, ప్రమేహం, హృల్లాసం, జడత, అగ్నినాశము, వీటిలో అధిక మాత్రలో సేవించిన ఇక్షురసం జ్వరమును ఉత్పన్నం చేయును.

**ప్రమేహహృల్లాసజడాగ్నినాశాన్**
**రసోఽతిపీతః కురుతే జ్వరం చ।**

ఇత్యేష ధన్యః ప్రవరశ్చ కల్పో
భోజ్యం ప్రతి ప్రశ్న ఉదాహృతస్తే ॥ 112 ॥

నృణాం హితార్థం భిషజాం చ వృద్ధ !
సుఖస్య మూలం ప్రవదన్తి ధర్మ్యమ్ ॥ 113 ॥

ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥

(ఇతి కల్పస్థానే) భోజనకల్పః ।

ఓ వృద్ధ జీవకా! ఈ విధముగా మనుష్యుల, వైద్యుల హితము కొరకు భోజనం గురించి ధన్యం, శ్రేష్ఠం అయిన కల్పము నీకు చెప్పినాను. ఇది సుఖ ధర్మమునకు మూలముగా చెప్పబడినది. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

భోజన కల్పాధ్యాయం సమాప్తం.

# విశేషకల్పాధ్యాయః

**అథాతో విశేషకల్పం నామాధ్యాయం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనము విశేషమను కల్పమును వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**హుతాగ్నిహోత్రమాసీనం కశ్యపం లోకపూజితమ్ ।**
**వృద్ధో విశేషమన్విచ్ఛన్ పప్రచ్ఛ వినయే స్థితః ॥ 3 ॥**

అగ్ని హోత్రములో ఆహుతి చేసి ఆసీనుడైన లోకపూజిత మహర్షి కాశ్యపునితో సన్నిపాత విశేషములను తెలుసుకొను ఉత్సుకతతో వినమ్రంగ వృద్ధజీవకుడు ఈ ప్రశ్నను అడిగెను.

**సూత్రస్థానే భగవతా నిర్దిష్టో ద్వివిధో జ్వరః ।**
**హేతులిఙ్గౌషధజ్ఞానైః ప్రతిపన్నోఽస్మి తం తథా ॥ 4 ॥**
**సంశయస్త్వస్తి భగవన్ ! సన్నిపాతజ్వరం ప్రతి ।**
**తత్ర మే సంశయం ఛిన్ధి విశేషజ్ఞ ! విశేషతైః ॥ 5 ॥**

భగవాన్! సూత్రస్థానములో హేతు లింగౌషధ జ్ఞానము రెండు విధములైన జ్వరములను నిర్దేశించిరి. నేను దానిని బాగుగా గ్రహించితిని కాని భగవాన్! సన్నిపాత జ్వరములో కొన్ని సంశయములు ఉన్నవి. సన్నపాత జ్వరములో ఓవిశేషజ్ఞా! ఈ విషయంలో విశేషముల ద్వారా నా సంశయములను దూరం చేయుము.

**కిమేకః సన్నిపాతోఽయం కిం వా కిం బహవో మునే ! ।**
**(ఇతి తాడపత్రపుస్తకే 190 తమం పత్రమ్।)**
**ఏకశ్చేత్ కిం సమైర్దోషైరనేకత్వం కథం పునః ॥ 6 ॥**

ఓ ముని! సన్నిపాతము ఒకటే అగునా? లేదా అనేకములా? దోష సమానత్వ కారణం చే ఒకటే అగును. ఒకటే అయినచో అనేక ప్రకారములెట్లు ఉండును?

**వాతపిత్తకఫానాం తు త్రయాణాం సంప్రకుప్యతామ్ ।**
**క ఏషాం ప్రథమం దోషః ప్రకుప్యతి మహామునే ! ॥ 7 ॥**

**యుగపద్వా ప్రకుప్యన్తి దోషాః కిం వాఽనుపూర్వశః ।**
**ప్రకుప్యతాం వా విషమమేకైకశ్యేన వా పునః ॥ 8 ॥**

**విశేషాః కే మహాభాగ ! దోషవ్యాససమాసతః ।**
**సన్నిపాతాః కియన్తో వా కాని నామాని వా పృథక్ ॥ 9 ॥**

**ఉపద్రవాశ్చ కే తేషాం పరిహారవిధిశ్చ కః ।**
**ఉపక్రమశ్చ కస్తేషాం సాధ్యాసాధ్యవరాశ్చ కే ॥ 10 ॥**

భగవాన్! వాత పిత్తకఫాది ప్రకృతిలున్నప్పటికి త్రిదోషములలో మొదట ఏదోషము ప్రకోపించును. ఈ 3 దోషములు ఒకేసారి ప్రకోపిస్తాయా? లేదా ఒకటి ముందు ఒకటి వెనుక ప్రకోపిస్తాయా? ఓ మహానుభావా? ప్రకోపించిన దోషములలో వేరువేరుగా ఏమి విశేషములు ఉండును? దోషములు వేరువేరుగా సమానముగా సన్నిపాతములు సంఖ్య ఎంత? వాటి ప్రత్యేకమైన పేర్లు ఏమి? వాటి ఉపద్రవములు పరిహారము చికిత్స ఏమి? వాటిలో ఏవి సాధ్యములు? ఏవి అసాధ్యములు?

**ఇతి పృష్టః స శిష్యేణ స్థవిరేణ ప్రజాపతిః ।**
**సన్నిపాతవిశేషార్థమద్భుతం వాక్యమబ్రవీత్ ॥ 11 ॥**

ఈ విధముగా జ్ఞాని అయిన శిష్యుని ద్వారా ప్రశ్నించబడిన ప్రజాపతి కశ్యపుడు సన్నిపాత విశేష జ్ఞానము ఆశ్చర్యజనకముగా ఉపదేశించెను.

శృణు భార్గవ ! తత్త్వార్థం సన్నిపాతవిశేషణమ్ ।
జానతే భిషజో నైనం బహవోఽకృతబుద్ధయః ॥ 12 ॥

ఓ భార్గవా! తత్త్వ జ్ఞానము కలుగు సన్నిపాత విశేషములను నానుండి వినుము. చాలా మంది అజ్ఞాన వంతులకు ఇది తెలియదు.

శీతోపచారాత్ సూతానాం మైథునాద్విషమాశనాత్ ।
ప్రజాగరాద్దివాస్వప్నాచ్చిన్తేర్ష్యాలౌల్యకర్శనాత్ ॥ 13 ॥
తథా దుఃఖప్రజాతానాం వ్యభిచారాత్ పృథగ్విధాత్ ।
శిశోర్దుష్టపయఃపానాత్తథా సంకీర్ణభోజనాత్ ॥ 14 ॥
విరుద్ధకర్మపానాన్నసేవినాం సతతం నృణామ్ ।
అభోజనాదధ్యశనాద్విషమాజీర్ణభోజనాత్ ॥ 15 ॥
సహసా చాన్నపానస్య పరివర్తాదృతోస్తథా ।
విషోపహతవాయ్వమ్బుసేవనాద్గరదూషణాత్ 16 ॥
పర్వతోపత్యకానాం చ ప్రతికూలే విశేషతః ।
అవప్రయోగాత్ స్నేహానాం పఞ్చానాం చైవ కర్మణామ్ ॥ 17 ॥
యథోక్తానాం చ హేతూనాం మిశ్రీభావాద్యథోచ్ఛ్రితాః ।
త్రయో దోషాః ప్రకుప్యన్తి క్షీణో చాయుషి భార్గవ ! ॥ 18 ॥

ఓ భార్గవా! ప్రసూత మరియు దుఃఖప్రజాత స్త్రీకి శీతల ఉపచారము మైథునం, విషమాశనం, రాత్రి జాగరణం, దివాస్వప్నము, చింత, ఈర్ష్య, జిహ్వాలోలత, అపకర్షణంతో నానా విధములైన వ్యభిచారముతో బాలుడు దూషితస్తన్యం సేవించుటచే సంకీర్ణ భోజనంతో మనిషి నిరంతరం విరుద్ధ కర్మ విరుద్ధ భోజనం సేవించుటచే అనశన, అధ్యశన, విషమాశనలచే అజీర్ణ భోజనంలచే అన్న పానవములతో బుతుపరివర్తనవములతో విషముతో దూషిత జల వాయుసేవనతో గర విషముతో దూషితం అగుటచే విశేషించి ప్రతికూలావస్థలలో పర్వతము లోయలలో ఉండుటచే స్నేహనము, పంచకర్మ అసమ్యక్ ప్రయోగముచే పైచెప్పిన కారణములు మిశ్రితము అగుటచే ఆయుక్షీణం అగుటచే త్రిదోషములు ప్రకోపించును.

**తతో జ్వరాదయో రోగాః పీడయన్తి భృశం నరమ్ ।**
**సర్వదోషవిరోధాచ్చ దుశ్చికిత్స్యో మహాగదః ॥ 19 ॥**

అపుడు జ్వరాది రోగములు అమితమైన బాధను కలిగించును. అన్నిదోషములు పరస్పర విరుద్ధములు అగుటచే ఈ మహావ్యాధి అత్యంత దుశ్చికిత్సితము.

**యథాఽగ్నివజ్రపవనైర్న స్యాదభిహతో ద్రుమః ।**
**వాతపిత్తకఫైస్తద్వత్ క్రుద్ధైర్దేహీ న జీవతి ॥ 20 ॥**

ఏ విధముగా అగ్ని, వజ్రము, వాయువు ద్వారా బాధించబడిన వృక్షము జీవించజాలదో అదే విధముగా కూడ పిత్త కఫములను త్రిదోషములు ప్రకుపితమైనపుడు వ్యక్తి జీవించలేడు.

**విషాగ్నిశస్త్రైర్యుగపన్న జీవన్తి యథా హతాః ।**
**సన్నిపాతార్దితాస్తద్వన్న జీవన్త్యతపస్వినః ॥ 21 ॥**

ఏ విధముగా విషము, శస్త్రముల, అగ్నిచే గాయపడిన వ్యక్తి జీవించలేడో అదే విధముగా సన్నిపాత రోగి జీవించలేడు.

**ద్వయం తదుపరిష్టాచ్చ యథా ప్రజ్వలితం గృహాత్ ।**
**న శక్యతే పరిత్రాతుం సన్నిపాతస్తథా నృషు ॥ 22 ॥**

ఏ విధముగా పైనుండి, క్రిందినుండి, మండుచున్న గృహమును రక్షింపలేమో మనిషిలో సన్నిపాతమును రక్షింపలేము.

**దిగ్ధబాణాస్త్రయో వ్యాధాః పరివార్య యథా మృగమ్ ।**
**ఘ్నన్త్యనౌషధయస్తద్వత్త్రయో దోషాః శరీరిణమ్ ॥ 23 ॥**

ఏ విధముగా విషయుక్త బాణములతో వేటగాడు మృగములను నాలుగు వైపుల గాయపరచునో అదే విధంగా ఔషధముల అభావముతో త్రిదోషములు రోగిని చంపును.

**సంగతా నియతం యస్మాత్ పాతయన్తి కలేవరమ్ ।**
**అన్యచ్చాశు సంవిపతత్యతో వా సన్నిపాతతా ॥ 24 ॥**

ఎందుకనగా ఈ త్రిదోషములు కలిసి శరీరమును నిశ్చితముగా నశింపచేయును. కావున ఇది సన్నిపాతము అనబడును. లేదా శీఘ్రముగా నష్టమగుటకు కారణం అగుటచే సన్నిపాతం అనబడును.

**అకస్మాదిన్ద్రియోత్పత్తిరకస్మాన్మూత్రదర్శనమ్ ।**
**అకస్మాచ్ఛీలవికృతిః సన్నిపాతాగ్రలక్షణమ్ ॥ 25 ॥**

సన్నిపాత జ్వర ముఖ్య లక్షణములు అకస్మికముగా ఇంద్రియ విషయముల ఉత్పత్తి జరుగును. మూత్రము చేయును. స్వభావములో పరివర్తనము వచ్చును.

**నిర్దిష్టాస్తస్య భేదాస్తు భిషక్శ్రేష్ఠైస్త్రయోదశ ।**
**హీనమధ్యాధికసమద్వ్యేకోద్బలోద్భవాః ॥ 26 ॥**

శ్రేష్ఠ వైద్యులు ఈ సన్నిపాతమును హీన, మధ్య, అధికము, తరితమాదులచే సమ రెండు దోషముల ప్రాబల్యము, ఏకదోషప్రాబల్యము అనుసారము 13 భేదములు చెప్పబడినవి.

**వాతపిత్తాధికో యస్య సన్నిపాతః ప్రకుప్యతి ।**
**తస్య జ్వరోఽఙ్గమర్దస్తృట్తాలుశోషప్రమమీలికాః ॥ 27 ॥**
**అరుచిస్తన్ద్రివిడ్భేదశ్వాసకాసశ్రమభ్రమాః ।**

ఈ 13 భేదములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

వాతపిత్త ప్రధాన సన్నిపాతముతో జ్వరము అంగమర్దము, తృష్ణ, తాలు శోష, ప్రమీలకము, అరుచి, తంద్ర, అతిసారం, శ్వాస, కాస, శ్రమ, భ్రమరోగములు కలుగును.

**పిత్తశ్లేష్మాధికో యస్య సన్నిపాతః ప్రకుప్యతి ॥ 28 ॥**
**అన్తర్దాహో బహిః శీతం తస్య తృష్ణా చ వర్ధతే ।**
**తుద్యతే దక్షిణం పార్శ్వమురఃశీర్షగలగ్రహః ॥ 29 ॥**
**నిష్ఠీవతి కఫం సాసృక్కృచ్ఛ్రాత్ కణ్ఠశ్చ దూయతే ।**
**విభ్డేదశ్వాసహిక్కాశ్చ బర్ధన్తే సప్రమీలకాః ॥ 30 ॥**

పిత్తశ్లేష్మ సన్నిపాతములో- శరీరంలోపల ఉష్ణం, బాహ్యంలో చల్లగా ఉండును. తృష్ణ, దక్షిణపార్శ్వ వేదన ఉరస్సు, శిరస్సు, గళములో పట్టినట్లుగా ఉండుట ఉమ్మివేయునపుడు అతికష్టముగా రక్తయుక్తశ్లేష్మం బయటికి వచ్చుట కంఠవేదన అతిసారం, శ్వాస, హిక్క, మూఢత ఉండును. వాతపిత్త ప్రధాన సన్నిపాతం విధు, పిత్తశ్లేష్మ ప్రధాన సన్నిపాతము ఫల్గు అందురు.

**విధుఫల్గూ చ తౌ నామ్నా సన్నిపాతావుదాహృతౌ ।**

శ్లేష్మ వాత ప్రధాన సన్నిపాతము. . . . . . . . . . . . . . . . . .

**శ్లేష్మానిలాధికో యస్య సన్నిపాతః ప్రకుప్యతి ॥ 31 ॥**

**( ఇత తాడపత్రపుస్తకే 191 తమం పత్రమ్)**

**. . . . . . . . . . . . . . సన్నిపాతః సుదారుణః ॥**

**హీనాభివృద్ధమధ్యైస్తు సన్నిపాతో యదా భవేత్ ।**

**తస్య రోగాస్త ఏవోక్తా యథాదోషబలాశ్రయాత్ ॥**

**సర్వస్రోతోభవం త్వస్య రక్తపిత్తం ప్రకుప్యతి ।**

**విస్ఫోటైరగ్నిదగ్ధాభైశ్చీయతే చ సమన్తతః ॥**

ఒకటి హీనముగా ఒకటి వృద్ధముగా ఒకటి మధ్యముగా ఉన్న సన్నిపాతములు దోషము మలమును అనుసరించి ఆయారోగములు కలుగును. అన్ని స్రోతస్సులలో ఉండు రక్తపిత్తము ప్రకోపించును. సర్వశరీరములో అగ్నిదగ్ధ సమాన విస్ఫోటములు కలుగును.

**హృదయోదరమన్త్రం చ యకృత్ప్లీహాఽథ పుప్పుసమ్ ।**

**పచ్యతేఽన్తః శరీరస్థమూర్ధ్వాధః పూయమేతి చ ॥ 32 ॥**

**శీర్ణదన్తశ్చ మృత్యుశ్చ తస్యాప్యేతద్విశేషణమ్ ।**

**మధ్యాభివృద్ధహీనైస్తు సన్నిపాతో యదా భవేత్ ॥**

**తస్య రోగాస్త ఏవోక్తా యథాదోషబలాశ్రయాత్ ।**

**స్తబ్ధాఙ్గః స్తబ్ధదృష్టిశ్చ స తు శేతే హతో యథా ॥**

**విరిచ్యతేఽతిమాత్రం చ పురీషం బహ్వనశ్రతః ।**

**సర్వేషాం స్రోతసాం పాక ఏతదత్ర విశేషణమ్ ॥ 33 ॥**

హృదయము, ఉదరము, అంత్రములు, యకృత్, ప్లీహ, పుప్పుసములు, పాకము చెందును. శరీరము లోపల ఊర్ధ్వఅధః భాగములందు వ్రాయమగును. దంతములు ఊడును. చివరికి మృత్యువు కలుగును. ఇవి విశేషలక్షణములు.

ఒకటి మధ్యము, ఒకటి వృద్ధము, ఒకటి హీనము ఉన్న సన్నిపాతములో దోషబలానుసారము ఆయారోగములు కలుగును. అంగములు దృష్టి స్తబ్ధమగును. పడి ఉన్న మృతుడి వలె కనబడును. భోజనం ఎక్కువగా సేవించనప్పటికి మలము అధికమాత్రలో బయల్వెడలును. సమస్తస్రోతస్సులు పాకం చెందును. ఇది దీని విశేష లక్షణములు.

**వృద్ధాభిహీనమధ్యైస్తు సన్నిపాతో యదా భవేత్ ।**
**తస్య రోగాస్త ఏవోక్తా యథాదోషబలాశ్రయాత్ ॥**
**జృమ్భాప్రజాగరాయామవిప్రలాపశిరోరుజః ।**
**మన్యాస్తమ్భేన మృత్యుశ్చ తస్యాప్యేతద్విశేషణమ్ ॥ 34 ॥**
**ఏషాం త్రయాణాం నామాని యామ్యక్రకచపాకలాః ।**

ఒకటి వృద్ధము ఒకటి హీనము, ఒకటి మధ్యముగా ఉన్నపుడు దోషముల బలము అనుసరించి ఆయా లక్షణములు కలుగును. జృంభ, జాగరణము, వ్యాయామము, ప్రలాపము, శిరోరోగము, మన్యాస్తంభం కలిగి మృతి చెందును. ఇది దీని విశేషలక్షణములు. ఈపై చెప్పిన 3 సన్నిపాతములు క్రమముగా యామ్యము, క్రకచము, పాకలము అనబడును.

**సమైర్దోషైః ప్రకుపితం సన్నిపాతం నిబోధ మే ।**
**త్రయాణామత్ర దోషాణాం సర్వరూపాణి లక్షయేత్ ॥ 35 ॥**

త్రిదోషములు సమానరూపముగా ప్రకోపించినపుడు కలుగు సన్నిపాత లక్షణములు నానుండి వినుము. ఇందులో 3 దోషముల అన్ని లక్షణములు కనబడును.

**త్రిదణ్డవత్ సమబలాన్యథో ఆహుస్త్రిపాదవత్ ।**
**యాని జ్వరచికిత్సాయాం రూపాణ్యుక్తాని తాని చ ।**
**కూటపాకల ఇత్యేష సన్నిపాతః సుదారుణః ॥ 36 ॥**

ఇందులో త్రిదండముల వలె 3 దోషలక్షణములు సమానబలముతో ఉండుట వలన త్రిపాదమనబడును. జ్వర చికిత్సలో చెప్పబడిన లక్షణములు అన్ని ఇందులో ఉండును. ఈ సన్నిపాతము పేరు కూట పాకలము. ఇది అతి భయంకరమైనది.

**వ్యాధిభ్యో దారుణోభ్యశ్చ వజ్రశస్త్రాగ్నితో యదా ।**
**సద్యో హన్తా మహావ్యాధిర్జాయతే కూటపాకలః ॥ 37 ॥**

దారుణ వ్యాధులను వజ్ర శస్త్ర అగ్ని ద్వారా శీఘ్ర ప్రాణ ఘాతక కూట పాకలము అను మహావ్యాధి ఉత్పన్నం అగును.

**కూటపాకలవిగ్రస్తో న శృణోతి న పశ్యతి ।**
**న స్పన్దతే న ప్రవీతి నాభిష్టౌతి న నిన్దతి ॥**
**కేవలోచ్ఛ్వాసపరమః స్తబ్ధాఙ్గః స్తబ్ధలోచనః ।**
**త్రిరాత్రం పరమం తస్య జన్తోర్భవతి జీవితమ్ ॥ 38 ॥**

కూటలపాక నామ సన్నిపాత రోగపీడితుడు వినలేడు, చూడలేడు, కదలలేడు, మాట్లాడలేడు, ప్రశంసించలేడు, నిందించలేడు, కేవలము శ్వాసనిశ్వాసలు జరుగుచుండును. అంగములు నేత్రములు స్తబ్ధము చెందును. మూడు దినముల కంటె ఎక్కువగా బ్రతకలేడు.

**తదవస్థం తు తం దృష్ట్వా మూఢో వ్యాభాషతే జనః ।**
**ధర్షితో రక్షసా నూనమవేలాయాం చరన్నిశి ॥**
**అన్వయం బ్రువతే చైకే యక్షిణ్యా బ్రహ్మరాక్షసైః ।**
**పిశాచైర్గుహ్యకైశ్చైవ తథాఽన్యే విషయోజితమ్ ॥**
**ఆకృష్టమభిశప్తం చ తథాఽన్యే మస్తకాహతమ్ ।**
**కులదేవార్చావిహతం ధర్షితం గ్రహదైవతైః ।**
**నక్షత్రపీడామపరే గరకర్మాణి చాపరే ।**
**వదన్తి సన్నిపాతం తు భిషజః కూటపాకలమ్ ॥ 39 ॥**

మూర్ఖవైద్యుడు కూటపాకలము అను ఈ సన్నిపాత వ్యాధి రోగి అవస్థను రాత్రులందు అకాలములో తిరుగుట వలన రాక్షసులచే బాధింపబడినాడని

చెప్పును. కొందరు యక్షులు, బ్రహ్మరాక్షసులు, పిశాచములు గుహ్యాములు ఆవరించినవని చెప్పెదరు. కొందరు విషపీడితుడని చెపుదురు. కొందరు ఆక్రోశము, అభిశాపకారణమని చెప్పుదురు. కొందరు ఈ రోగము తలపైగాయమగుట వలన ఉత్పన్నం అగునని చెప్పెదరు. కొందరు కుల, గృహ దేవతలు వరించెనని చెప్పెదరు. కొందరు నక్షత్రపీడ అని మరికొందరు యోగంచే ఉత్పన్నం అయినదని చెప్పెదరు.

**సద్యః స్వస్థస్య యుగపద్యదా కుప్యన్తి తే త్రయః ।**
**తదా నిర్వర్తతే దేహే పిడకా విషసంజ్ఞితా ॥ 40 ॥**

స్వస్థుడి యందు త్రిదోషములు ఒకే సారి ప్రకోపించిన శరీరములో విష సంజ్ఞత పిడకలు ఉత్పన్నం అగును.

**విరుద్ధభోజనాత్ కాలాత్ పరిణామాచ్చ కర్మణామ్ ।**
**ప్రకుప్యత్యనిలః శీఘ్రం సోఽస్యాగ్నిముపహన్త్యను ॥ 41 ॥**

విరుద్ధ భోజనం సమయాంతర కర్మ పరిణామం వలన ప్రకోపించిన వాయువు శీఘ్రమే అగ్నిని నశింపచేయును.

**తస్యోపహతకాయాగ్నేః పూర్వవత్ పిబతోఽశ్నతః ।**
**కఫీభవతి భూయిష్ఠం యదాదత్తే చతుర్విధమ్ ॥ 42 ॥**

కాయాగ్ని నష్టం అగుటచే ముందు చెప్పిన అన్నపాన సేవనవలన భుజించిన చతుర్విధ అన్నములు కఫ వృద్ధిని చేయును.

**తం కఫం వాయురాదాయ స్రోతాంస్యస్య విధావతి ।**
**తస్య స్రోతాంసి సర్వాణి సూక్ష్మాణి చ మహాన్తి చ ॥**
**పూరయిత్వా పిధాయాస్తే సంరుద్ధః పవనస్తతః ।**
**పిత్తం ప్రకోపయత్యస్య తత్ పిత్తం మారుతేరితమ్ ॥**
**సర్వతః శ్లేష్మణా రుద్ధమన్యోన్యమిథునాశ్రయాత్ ।**
**జ్వరం హృల్లాసమరుచిం పర్వభేదం విసూచికామ్ ॥ 43 ॥**
**రోగాన్ నానావిధాంశ్చాన్యాన్ కుర్వన్నప్యద్రాతి దేహినమ్ ।**

ఈ కఫమును తీసికొని వాయువు తన సమస్త సూక్ష్మ మరియు మహాస్రోతస్సులలో ప్రవేశించి మార్గమును అడ్డగించి నిలిచిపోవును. పిత్తంను ప్రకోపింపచేయును. వాయువు ద్వారా ప్రేరితం అయిన పిత్తం నలుదిశలా శ్లేష్మంచే అడ్డగింపబడినదై పరస్పరము ఆశ్రయించుకొని జ్వరము, హృల్లాసం, అరుచి, పర్వభేదము, విషూచిక, ఇతరములైన రోగములను ఉత్పన్నం చేసి కష్టము కలిగించును.

**ప్రకృతేర్వా విపర్యాసాత్ ప్రకృత్యా వా ప్రకుప్యతి ॥**
**యథా యథోద్బలత్వం వా ప్రాప్నువన్తి గదాధిపాః ।**
**తథైకద్వ్యేలానాహృధ్హీనమధ్యాధికానపి ॥**
**కూటస్థే తు సమైర్దోషైర్జాయతే కూటపాకలః ।**
**ఏవమేతే వినిర్దేశ్యాః సన్నిపాతాస్త్రయోదశ ॥ 44 ॥**

ప్రకృతి విపర్యయము లేదా స్వభావముతో దోషములు ప్రకోపించి, బలానుసారము వేరువేరు రోగములను కలిగించును. తద్వార ఒకటి లేదా రెండు దోషముల ప్రధానత మరియు హీన మధ్య, అధిక బలమైన దోషములు కల రోగములను ఉత్పన్నం చేయును. మూడు దోషములు సమానంగా ఉండుటచే కూట పాకలము అను సన్నిపాతము కలుగును. ఈ విధముగా 13 సన్నిపాతములు చెప్పబడినవి.

**విపన్నస్తు రసో యోఽస్య ధాతన్ యాత్యనిలేరితః ।**
**విషాదం గౌరవం మూర్చాం కుర్యాచ్చారయాఙ్గవేదనామ్ ॥ 45 ॥**

దూషితమైన రోగి రసం వాయుద్వారా ప్రేరితం అయి ధాతువులలో చేరి విషాదము, గౌరవము, మూర్ఛ, అంగవేదము కలిగించును.

**స్వలక్షణేషు దోషాణాం భిషక్ ప్రాజ్ఞో న విభ్రమేత్ ।**
**ఉదీరితా హి సంసృష్టా దుర్బలా ఏకదోషజాః ॥ 46 ॥**

ప్రకోపించిన దోషములు అనేకానేక లక్షణములను చూసి తెలివి కల వైద్యుడు భ్రమనొందకూడదు. ఉద్దీర్ణమైన సంసృష్ట మరియు ఏకదోషజ వికారము దుర్బలమగును.

**సన్నిపాతేషు దాహార్తం యః సిఞ్చేచ్ఛీతవారిణా ।**

**(ఇతి తాడపత్రపుస్తకే 193తమం పత్రమ్)**

**ఆతురః స కథం జీవేద్భిషగ్వా స కథం భవేత్ ॥ 47 ॥**

సన్నిపాత రోగములో దాహపీడితుడైన రోగికి శీతల జల సేచనం చేసిన ఆ రోగి ఎట్లు బ్రతుకును? ఆ వైద్యుడు వైద్యుడెట్లు అగును?

**సన్నిపాతేషు కమ్పన్తం విలపన్తం చ యో ఘృతమ్ ।**

**పాయయేద్భోజయేద్వాఽపి తౌ చ స్యాతాముభౌ కథమ్ ॥ 48 ॥**

సన్నిపాత రోగములు వణుకుతూ విలపించు చున్న రోగికి ఘృతపానం, భోజనం ఇచ్చినచో ఆరోగి ఎట్లు జీవించును? ఇచ్చిన వాడు వైద్యుడెట్లు అనబడును?

**సన్నిపాతేషు తృష్యన్తం పార్శ్వరక్తాలుశోషిణమ్ ।**

**యః పాయయేజ్జలం శీతం స మృత్యుర్నరవిగ్రహః ॥ 49 ॥**

సన్నిపాత రోగములో తృష్ణ, పార్శ్వశూల, తాలుశోష ఉన్నపుడు శీతల జలపానం చేయించిన ఆ రోగి మృత్యువాతబడును.

**సముద్రతరణం హ్యేతద్వదన్తి భిషజోఽశ్మనా ।**

**మృత్యునా సహ యోద్ధవ్యం సన్నిపాతం చికిత్సతా ॥ 50 ॥**

సన్నిపాతం చికిత్స చేయు వైద్యుడు రాయి కట్టుకుని సముద్రం నందు ఈదుట, మృత్యువుతో యుద్ధము చేయుట అని చెప్పుదురు.

**సన్నిపాతార్ణవే మగ్నం యోఽభ్యుద్ధరతి దేహినమ్ ।**

**కస్తేన న కృతో ధర్మః కాం చ పూజాం స నార్హతి ॥ 51 ॥**

సన్నిపాత రూప సముద్రంలో మునిగి పోవు రోగిని ఎవరు కాపాడుదురో వారు ఏ ధర్మమును చేయలేదు ? ఏ పూజకు యోగ్యులు కారు ?

**సన్నిపాతే సముత్పన్నే కిమాదావభ్యుపక్రమేత్ ।**

**ఏతత్ ప్రశ్నమతశ్చోర్ధ్వం చికిత్సోపక్రమం శృణు ॥ 52 ॥**

ఇపుడు సన్నిపాత రోగము ఉత్పన్నం అయినపుడు మొదట ఏ ఉపక్రమము చేయవలెనను ప్రశ్న ఉదయించును. కావున ఇపుడు చికిత్సా ఉపక్రమము వినుడు.

**సంమోహమత్ర భూయిష్ఠం భిషజో యాన్త్యనిశ్చితాః ।**
**అగ్రే మూలే చ భైషజ్యం కుర్వన్తో ఘ్నన్తి మానవాన్ ॥ 53 ॥**

నిశ్చయ అభావకారణమున వైద్యుడు అత్యంత మోహమును పొంది ఒకపుడు ప్రారంభిక చికిత్స ఒకపుడు చివర చికిత్స చేస్తూ ప్రాణులను చంపును.

**యం దోషముద్బలం పశ్యేత్ సన్నిపాతే స్వలక్షణైః ।**
**తస్యాగ్రే నిగ్రహం కుర్యాదిత్యన్యభిషజో విదుః ॥ 54 ॥**

సన్నిపాతములో ఆయాలక్షణముల ద్వారా వృద్ధి చెందిన దోషమును మొదట చికిత్స చేయవలెనని కొందరు వైద్యులు చెప్పుదురు.

**వృద్ధజీవక ! నైవం తు వయం కుర్మశ్చికిత్సితమ్ ।**
**అసమ్యగ్దర్శినస్తే తు య ఏవం భిషజో విదుః ॥ 55 ॥**

ఓ వృద్ధ జీవకా! ఇపుడు మనము ఈ ప్రకారము చికిత్స చేయకూడదు. ఇట్లు చేయు వైద్యుడు అసమ్యక్ దర్శి అగును.

**శ్లేష్మనిగ్రహమేవాదౌ కుర్యాద్వ్యాధౌ త్రిదోషజే ॥**
**నిరస్తే శ్లేష్మణి హ్యస్య స్రోతః సూద్ఘాటితేషు చ ।**
**లాఘవం జాయతే సద్యస్తృష్ణా చైవోపశామ్యతి ॥**
**శిరోహృదయకణ్ఠస్య పార్శ్వరుక్ చోపశామ్యతి ।**
**జిహ్వాగురుజడత్వం చ దృష్టిశ్చైవ ప్రసీదతి ॥ 56 ॥**
**తస్మాత్ పునః పునః కుర్యాచ్ఛ్లేష్మకర్షణమౌషధైః ।**

త్రిదోషజ వ్యాధులు సర్వప్రథమముగా కఫ చికిత్సను చేయవలెను. కఫం శాంతించిన తరువాత స్రోతస్సులు తెరుచుకొనును. శరీరము శీఘ్రముగా లఘుత్వం నొందును. తృష్ణ శీఘ్రంగా శాంతించును. శిరో పార్శ్వ ఉదర రోగములు శాంతించును. జిహ్వ వివృతం చెంది, దృష్టి ప్రసన్నం అగును. కావున ఓషధులతో శ్లేష్మమును పలుమార్లు కర్షణము చేయవలెను.

**ఉదీర్ణదోషం ప్రథమే దివసే వామయేన్నరమ్ ॥ 57 ॥**
**విశోషితం న వమయేదమేధ్యం హి వమేత్తథా ।**

మొదటి రోజు ఉద్దీర్ణం అయినవానికి వమనం చేయించవలెను. శోషించిన

వానిలో వమనం చేయకూడదు. అపవిత్ర వస్తువును మాత్రమే వమనం చేయించవలెను.

**సర్వేషు సన్నిపాతేషు న క్షౌద్రముపచారయేత్ ॥ 58 ॥**
**శీతోపచారి హి క్షౌద్రం శీతం చాత్ర విరుధ్యతే ।**

అన్ని సన్నిపాతములలో మధు ప్రయోగం చేయకూడదు. ఎందుకనగా మధు శీతోపచారి. సన్నిపాతములో శీతోపచారం విరుద్ధం.

**ఉష్ణోపచారీ సతతం సన్నిపాతీ ప్రశస్యతే ॥ 59 ॥**
**వర్జయేచ్చ దివాస్వప్నం ధృతి సత్త్వం చ సంశ్రయేత్ ।**

సన్నిపాత జ్వరములో ఉష్ణోపచారం ఎల్లపుడు ప్రశస్తము. దివాస్వప్నం త్యజించవలెను. ధైర్యమును, సత్త్వమును స్థిరముగా ఉంచవలెను.

**లఙ్ఘనం స్వేదనం నస్యం మర్దనం కవలగ్రహః ॥ 60 ॥**
**ఏతాన్యాదౌ ప్రయుఞ్జీత సన్నిపాతేషు యుక్తివిత్ ।**

యుక్తి గల వైద్యుడు సన్నిపాతములో మొదట లంఘనం, స్వేదనం, నస్యము, మర్ధనం, కవలగ్రహము ప్రయోగించవలెను.

**త్రిరాత్రం పఞ్చరాత్రం వా దశరాత్రమథాపి వా ॥ 61 ॥**
**లఙ్ఘనం సన్నిపాతే తు కుర్యాద్వాఽఽరోగ్యదర్శనాత్ ।**

సన్నిపాతంలో లంఘనం మర్యాద - 3,5,10 దినములు లేదా ఆరోగ్యము పొందువరకు లంఘనం చేయించవలెను.

**ప్రకాఙ్క్షా లాఘవం గ్లానిః స్వచ్ఛతా సంప్రసన్నతా ॥ 62 ॥**
**ఉపద్రవనివృత్తిశ్చ సమ్యగ్లఙ్ఘితలక్షణమ్ ।**

**సమ్యక్ లంఘిత లక్షణములు** - ప్రకాంక్ష లఘుత, గ్లాని, శరీరస్వచ్ఛత, ప్రసన్నత, ఉపద్రవములు శాంతినొందుట ఈ లక్షణములుండును.

**అగ్లానిగౌరవాశ్రద్ధావికృతిశ్చాపిశోషితే ॥ 63 ॥**
**సంమోహక్షామశైథిల్యవాతరుక్ చాతిలఙ్ఘితే ।**

**అతి లంఘిత లక్షణములు** - గ్లాని అభావము, శరీరగురుత్వం, అశ్రద్ధ, వికారము, అధిక శోషణము, సంభోగము, క్షమ, శైథిల్యం, వాతరోగములు కలుగును.

**స్వేదాధ్యాయే యథా ప్రోక్తాః స్వేదాః సర్వాఙ్గికాస్తథా ॥ 64 ॥**
**తచ్చాస్య స్వేదయేత్ ప్రాయో యత్ర యత్రాస్య వేదనా ।**

స్వేదాధ్యయంలో చెప్పబడిన సర్వాంగిక స్వేదములు రోగి శరీరంలో ఎక్కడెక్కడ బాధ ఉండునో అక్కడ వాటి ద్వారా స్వేదనం చేయవలెను.

**కఫో హి వాయునా క్షిప్తో విష్టబ్ధః పార్శ్వయోర్హృది ॥ 65 ॥**
**ఖరీకృతశ్చ పిత్తేన శల్యవద్బాధతే నరమ్ ।**

వాయువుచే దూరం చేయబడిన పార్శ్వము, హృదయ విష్టబ్ధం కఫపిత్తం ద్వారా ఖరమై శల్యం వలె కష్టం కలిగించును.

**తస్యాశుష్కస్య లీనస్య విలగ్నస్య కృశాత్మనః ॥ 66 ॥**
**దుఃఖన్నిర్హరణం కర్తుం తీక్ష్ణాదన్యత్ర భేషజాత్ ।**

అశుష్క లీన విలగ్న, కృశ శరీరం కల రోగిదుఃఖము దూరం చేయుటకు తీక్ష్ణ ఔషధములు తప్ప మరే ఉపాయం లేదు.

**తస్య తీక్ష్ణాని నస్యాని తీక్ష్ణాశ్చ కవలగ్రహాః ॥ 67 ॥**
**స్వేదం దివాజాగరణం విదధ్యాత్ పార్శ్వశూలినః ।**

ఆ వ్యక్తికి పార్శ్వశూల ఉన్నచో తీక్ష్ణ నస్యం, తీక్ష్ణ కవలగ్రహం స్వేదనం, దిన జాగరణం, స్వేదనం మొదలగునవి ప్రయోగించవలెను.

**మాతులుఙ్గార్ద్రకరసం కోష్ణం త్రిలవణాన్వితమ్ ॥ 68 ॥**
**అన్యద్వా సిద్ధివిహితం తీక్ష్ణం నస్యం విధాపయేత్ ।**

ఈషత్ ఉష్ణ మాతులుంగ, ఆర్ద్రక స్వరసంలో సైంధవ, సముద్ర, విడాలవణములు కలిపి లేదా సిద్ధిస్థానంలో చెప్పిన తీక్ష్ణనస్యం ప్రయోగించాలి.

**తేన ప్రభిద్యతే శ్లేష్మా ప్రస్విన్నశ్చ ప్రసిచ్యతే ॥**
**శిరోహృదయమన్యాస్యం దృష్టిశ్చాస్య ప్రసీదతి ।**
**ప్రమీలకస్తాలుశోషః శ్వాసః కాసశ్చ శామ్యతి ॥ 69 ॥**
**పునః పునశ్చ నిద్రాయాం కటు నస్యాఞ్జనం హితమ్ ।**

దీనితో కఫ భేదనం కలుగును. తర్వాత కఫం స్విన్నం అయి శరీరం నుండి

బయటకి వచ్చును. తద్వార శిరస్సు, హృదయం, ముఖ, మన్య, దృష్టి ప్రసన్నం అగును. ప్రమీలకం తాలుశోష శ్వాస, కాస శాంతించును. నిద్రవచ్చునపుడు తిరిగి కటు నస్య, అంజనములు ప్రయోగించవలెను.

**తీక్ష్ణైర్ద్రవ్యైః సలవణైర్మాతులుఙ్గరసద్రవైః ॥ 70 ॥**
**ద్రవామ్లయుక్తైరథవా కోష్ణైః స్యుః కవలగ్రహాః ।**

తీక్ష్ణ ద్రవ్యములతో మాతలుంగ రసంలో లవణం కలిపి లేదా అమ్ల ద్రవ్యములతో ఈషత్ ఉష్ణ కవలగ్రహమును ప్రయోగించవలెను.

**ఆర్ద్రకస్వరసోపేతం సైన్ధవం సకటుత్రికమ్ ॥ 71 ॥**
**ఆకర్షం ధారయేదాస్యే నిష్ఠీవేచ్చ పునః పునః ।**

సైంధవలవణము - త్రికటు కలిపిన ఆర్ద్రక స్వరసమును కఫం బయలు వెడలునంతవరకు ముఖం నందు ధారణం చేయవలెను. దానిని మాటిమాటికి ఉమ్మివేయవలెను.

**తేనాస్య హృదయశ్లేష్మా మన్యాపార్శ్వశిరోగలాత్ ॥**
**లీనో వ్యాకృష్యతే శుష్కే లాఘవం చాస్య జాయతే ।**
**పర్వభేదో జ్వరో నిద్రశ్వాసకాసగలామయాః ॥**
**ముఖాక్షిగౌరవం జాడ్యముత్క్లేశశ్చోపశామ్యతి ।**
**సకృద్ద్విత్రిచతుః కుర్యాద్ దృష్ట్వా దోషబలాబలమ్ ॥ 72 ॥**
**ఏతద్ధి పరమం ప్రాహుర్భేషజం సన్నిపాతినః ।**

దీనితో లీనమయిన హృదయస్థిత శ్లేష్మము మన్య, పార్శ్వము శిరస్సు గలము నుండి కర్షణం అగును. ఈ కఫం శుష్కించుటచే శరీరము లఘుత్వం కలుగను. పర్వభేదము జ్వరము నిద్ర, శ్వాస, కాస, గల రోగము, ముఖము, నేత్రగురుత్వము, జడత, ఉత్క్లేశము శాంతించును. దోషం యొక్క బలాబలము చూసి, ఒకటి, 2,3,4 సార్లు ఆవశ్యకతానుసారముగా ప్రయోగించవలెను. ఇది సన్నిపాత రోగములో శ్రేష్టమైన ఔషధముగా చెప్పబడినది.

**శ్లేష్మణా కృష్యమాణస్య సతతం సన్నిపాతినః ॥ 73 ॥**

**(ఇతి తాడపత్రపుస్తకే 194 తమం పత్రమ్)**

**తృష్ణా భవతి శుష్కాస్యహృత్కణ్ఠగలతాలునః ।**

నిరంతరము శ్లేష్మము ద్వారా, కృశుడైన ముఖం, కంఠ, హృదయం, గళము తాలువులు, శుష్కించిన సన్నిపాత రోగికి తృష్ణ కలుగును.

**తస్య తృష్ణాప్రశమనం పానీయముపదేక్ష్యతే ॥ 74 ॥**
**దీపనం కఫవాతఘ్నం త్రిదోషఘ్నమథాపి వా ।**

ఆ తృష్ణను శాంతింపచేయుటకు, దీపనం, కఫవాత నాశకము త్రిదోష శామక పానీయములను ఉపదేశింపబడినవి.

**తేనాస్య పచ్యతే శ్లేష్మా పక్వః స్థానం విముఞ్చతి ॥ 75 ॥**
**కఫే విముక్తే చ తతో యాతి వాతోఽనులోమతామ్ ।**

దీనివలన రోగి కఫం పక్వం చెందును. తర్వాత తన స్థానమును విడిచిపెట్టును. ఈ విధంగా కఫం తన స్థానం వదలుట వలన వాయుగతి అనులోమనమగును.

**కఫానిలానులోమ్యేన పిత్తమల్పబలీకృతమ్ ॥ 76 ॥**
**సుచికిత్స్యం భవత్యస్య తస్య హ్యనుబలః కఫః ।**

ఈ విధముగా కఫవాత అనులోమనము వలన పిత్తబలము కూడ తగ్గిపోవును. అపుడు సునాయసముగా చికిత్స చేయబడును. ఎందుకనగా ఈ సన్నిపాత జ్వరంలో కఫం అనుబంధముగా ఉండును.

**అథైనం లఙ్ఘితం జ్ఞాత్వా స్వల్పాబాధం ప్రకాంక్షితమ్ ॥**
**దీపనీయోదకే సిద్ధాం పేయామస్యోపహారయేత్ ।**
**శాలీనాం షష్టికానాం వా పురాణానాం తు తణ్డులైః ॥**
**భృష్టైస్త్రిః ప్రస్రుతా రూక్షా సుఖోష్ణా లవణైర్యుతా ।**
**శస్యతే నాతిబహలా నచైనం బహు భోజయేత్ ॥ 77 ॥**
**స చేజ్జీర్యత్యవిఘ్నేన తం విద్యాజ్జీవితం నరమ్ ।**

తదనంతరం సమ్యక్ ప్రకారంగా లంఘనం అయినదని తెలుసుకొని అతని బాధ తగ్గినపుడు, భోజనం నందు రుచి కలిగినపుడు దీపనీయ జలముతో సిద్ధం

చేయబడిన శాలి, షష్టిక, ధాన్యమును వేయించి చేసిన పేయను ప్రయోగించవలెను. ఈ పేయను 3 సార్లు ప్రస్రుతం చేసి రూక్షముగా ఈషత్ ఉష్ణంగా, లవణయుక్తంగా ఉండవలెను. అతి సాంద్రంగా ఉండకూడదు. అధికమాత్రలో సేవించకూడదు. ఈ పేయ ఒకవేళ కష్టం లేకనే జీర్ణం అయినచో రోగి జీవించునని తెలుసు కొనవలెను.

**ముద్గమణ్డస్తు తత్రైవ తోయే శ్లేష్మాధికే హితః ॥ 78 ॥**
**సహార్ద్రకః సమరిచః ససౌవర్చలసైన్ధవః ।**

కఫం అధికంగా ఉన్నచో దీపనీయ జలంలో ముద్గమండం సిద్ధం చేసి, అందులో ఆర్ద్రక, మరిచ, సైంధవ, సౌవర్చ లవణం కలిపి ఇవ్వవలెను.

**మృద్వీకాం భక్షయిత్వాఽగ్రే శర్కరాక్షౌద్రసంయుతామ్ ॥ 79 ॥**
**పిత్తాధికే చ ససితాం పేయామేవావచారయేత్ ।**

పిత్తాధిక్యం ఉన్నచో మొదట శర్కర మధుతో ద్రాక్షను సేవించి చక్కెర కలిపిన పేయను ప్రయోగించవలెను.

**న తు స్నేహాన్నపానం వా గురూణ్యన్యాని వా భిషక్ ॥ 80॥**
**భోజయేత్ సంనిపాతేషు తద్ధ్యస్య విషభోజనమ్ ।**

సన్నిపాత జ్వరంలో వైద్యుడు స్నేహయుక్త అన్నపానంలు, గురుభోజనం ప్రయోగించకూడదు. ఇది విషతుల్యంగా ఉండును.

**పేయామరోచకార్తాయ భిషగ్దద్యాత్ సదాడిమామ్ ॥**
**నాత్యుష్ణాం నాతిలవణాం ఫలామ్లాం యూషమేవ వా ।**
**ప్రదోషే భోజయేచ్చైనం భుక్తమాత్రే యథా స్వపేత్ ॥ 81 ॥**
**గుప్తే నివాతేఽగ్నిమతి సుఖప్రావరణాస్తృతే ।**

రోగికి అరుచి ఉన్నచో దాడిమ యుక్త పేయను ప్రయోగించి అందులో లవణం అధికంగా ఉండకూడదు, లేదా అమ్లద్రవ్య యూషను ఇవ్వాలి. సాయంత్రం దీన్ని భుజింప చేయాలి. తర్వాత రోగి సురక్షిత నివాతస్థానంలో అగ్నియుక్త సుఖకర శయ్యలో శయనించాలి.

**సప్తాహం భోజయేచ్చైనమన్నబుద్ధ్యాఽల్పమల్పశః ॥**

**తతో విరసికాం దద్యాత్తక్రదాడిమసాధితామ్ ।**
**యథాదోషం కషాయాంశ్చ సన్నిపాతజ్వరాపహాన్ ॥ 82 ॥**

మెల్లమెల్లగా వృద్ధి చేసి ఒక వారంలో భోజనం చేయించవలెను. తర్వాత తక్రం, దానిమ్మ గింజలతో చేసిన విరసికను సేవించాలి. దోషానుసారం సన్నిపాతంను నశింపచేయు కషాయములను ప్రయోగించవలెను.

**సమ్యక్పరిణతే చాన్నే విదధ్యాజ్జాఙ్గలం రసమ్**
**రూక్షోష్ణవ్యోషలవణం తేన వా త్ర్యహమాశయేత్ ॥ 83 ॥**
**తతో బదరమాత్రస్తు స రసస్త్ర్యహమిష్యతే ।**

ఇవి అన్నియు సకాలంలో జీర్ణం అయిన పిదప రూక్ష, ఉష్ణ, త్రికటు, లవణయుక్త జాంగల మాంసమును మూడు దినముల వరకు రేగిపండు ప్రమాణములో ప్రయోగించవలెను.

**దశమూలాదినిర్యూహే లావాద్యాదానసంస్కృతః ॥ 84 ॥**
**వ్యక్తామ్లలవణస్నేహో రసః స్యాదనిలోత్తరే ।**

వాతప్రధాన రోగిలో దశమూలక్వాథములో లావాదులను వేసి సిద్ధం చేసి అందులో అమ్లలవణ స్నేహములు తగు మాత్రలో కలిపి మాంసరసంను సేవించాలి.

**సర్పిషా ముద్గనిర్యూహః ప్రత్యాదానేన సంస్కృతః ॥ 85 ॥**
**మృద్వస్నేహోమ్లలవణః కార్యః పిత్తోత్తరే గదే ।**

పిత్తప్రధాన రోగికి ముద్గక్వాథమును నేతితో సంస్కరించి అందులో స్నేహ, అమ్ల, లవణములు కలిపి ప్రయోగించవలెను.

**తథా కులత్థనిర్యూహే శశాద్యాదానసంస్కృతః ॥ 86 ॥**
**సబాలమూలకవ్యోషః కిఞ్చిత్స్నేహః కఫోత్తరే ।**

కఫ ప్రధాన రోగములో కుళుత్థ క్వాథములో కుందేలు మాంస సిద్ధ ముల్లంగి క్వాథములో త్రికటు కొంచెం స్నేహం కలిపి ప్రయోగించవలెను.

**జాతప్రాణం తు దృష్ట్వైనమీషద్రోగావలమ్బితమ్ ॥**

**విస్రంసనేన మృదునాఽఽభోజ్య స్నిగ్ధం విరేచయేత్।**
**దోషశేషం తు తద్ద్రవ్యస్య విరిక్తస్యోపశామ్యతి ॥ 87 ॥**

ఈ ప్రకారంగా రోగి బలం తెలుసుకొని రోగం అల్పమాత్రలో శేషమై ఉన్నపుడు విస్రంసనం మృదుభోజనం ద్వారా స్నిగ్ధవిరేచనం చేయవలెను. విరేచనం తర్వాత శేషదోషం కూడా శాంతించును.

**ఇతి క్రమః సముద్దిష్టః కషాయానపి మే శృణు ॥ 88 ॥**

ఈ విధంగా సన్నిపాత రోగికి భోజనం క్రమం చెప్పబడినది. ఇపుడు నానుండి సన్నిపాత రోగికి కషాయములను వినుము.

**పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరమ్ ॥**
**దీపనీయః స్మృతో వర్గః కఫానిలగదాపహః।**
**రోచనో దీపనో హృద్యో లఘుః సాంగ్రాహికః పరః ॥ 89 ॥**

పిప్పలీ, పిప్పలీమూలం, చవ్యం చిత్రకం శొంఠి ఇవి కఫవాత రోగమును నశింపచేయు దీపనీయవర్గముగా చెప్పబడింది. ఇది రుచికారకము, ఇది దీపనీయం, హృద్యం, అత్యంత సంగ్రాహకం.

**శటీపౌష్కరపిప్పల్యో బృహతీ కణ్టకారికా।**
**శుణ్ఠీ కర్కటకీ భార్గీ దురాలభ్యా యవానికా ॥ 90 ॥**
**శూలానాహవిబన్ధఘ్నం శట్యాద్యం కఫవాతనుత్।**

శటి, పుష్కరమూలం, బృహతి, పిప్పలి, కంటకారి, శుంఠి, కర్కాటక శృంగి, భారంగి, దురాలభ, యవానిక, ఈ శట్యాది వర్గం శూల, ఆనాహ, విబంధ, కఫవాతరోగములను నశింపచేయును.

**ముస్తపర్పటకోశీరదేవదారుమహౌషధమ్ ॥**
**త్రిఫలా సదురాలమ్భా నీలీ కమ్పిల్లకస్త్రివృత్।**
**కిరాతతిక్తకం పాఠా వచా కటుకరోహిణీ ॥**
**మధుకం పిప్పలీమూలం ముస్తాద్యో గణ ఉచ్యతే।**
**సంశోధనః సంశమనస్త్రిదోషఘ్నోఽగ్నిదీపనః ॥**

**అష్టాదశాఙ్గముదకమేతద్వా స్యాత్ సపార్వతమ్ ।**
**పిత్తోత్తరే సన్నిపాతే ప్రశస్తం తీర్థకర్తృభిః ॥ 91 ॥**
**(ఇత తాడపత్రపుస్తకే 195తమం పత్రమ్)**

ముస్త, పర్పాటకము, ఉశీర, దేవదారు, శుంఠి, త్రిఫల, దురాలభ, నీలి, కంపిల్లకము, త్రివృత్, కిరాతతిక్త, పాఠ, వచ, కటుకరోహిణి, యష్టి, పిప్పలీమూలం, ఇది ముస్తాదిగణం అనబడును. శోధకం, సంశమనము, త్రిదోష నాశకం, అగ్నిదీపకం. పిత్తోత్తర సన్నిపాతంలో ఆచార్యులు ఈ 18 ద్రవ్యక్వాథమును లేదా ఇందులో మహానింబను కలిపి ప్రయోగించవలెను అని చెప్పిరి.

**దీపనం పఞ్చమూలం వా శట్యాద్యం వా ప్రకల్పితమ్ ।**
**సపఞ్చదశమూలం వా శృతం పేయం లఘూదకమ్ ॥ 92 ॥**

దీపనం కొరకు పంచమూలం లేదా శట్యాది కషాయం ప్రయోగించవలెను. పంచమూలము లేదా దశమూలములతో సిద్ధం చేయబడిన లఘు జలంను సేవించవలెను.

**సుఖోష్ణం వా భృశోష్ణం వా దృష్ట్వా దోషబలాబలమ్ ।**
**పార్వత్యాః పఞ్చమూల్యా వా శృతం తోయం సదీపనమ్ ॥ 93 ॥**

మహానింబ, లేదా పంచమూల సిద్ధదీపన జలమును దోష బలాను సారము కొంచెం లేదా అధిక ఉష్ణంగా ప్రయోగించవలెను.

**సముస్తకం పర్పటకమథవా సదురాలభమ్ ।**
**పేయం పిత్తోత్తరే వ్యాధౌ కోష్ణం సర్వం చ శస్యతే ॥ 94 ॥**

సంపూర్ణ పిత్త ప్రధానరోగంలో ముస్త, పర్పాటకం, దురాలభ క్వాథంను ఈషదుష్ణంగా సేవించవలెను.

**పిప్పల్యాదిర్వచాదారువయస్థాసర(లా)న్వితః ।**
**పేయః కఫోత్తరే సామే సహిఙ్గుక్షారసైన్ధవః ॥ 95 ॥**
**దోషాస్తేనాశు పచ్యన్తే విబన్ధశ్చోపశామ్యతి ।**

ఆయు యుక్త కఫ ప్రధాన రోగములో పిప్పల్యాది, వచ, దేవదారు

గుడూచి, సరళము వీటి కషాయంలో హింగుక్షారం, సైంధవలవణం కలిపి ఇవ్వవలెను. దీనితో దోషములు శీఘ్రంగా పక్వం చెంది మలబంధం శాంతించును.

**అభయా కట్ఫలం భార్గీ భూతీకం దేవదారు చ ॥**
**వచా పర్పటకం ముస్తం ధాన్యకం విశ్వభేషజమ్ ।**
**సహిఙ్గమాక్షికః పేయో వ్యాధౌ వాతకఫోత్తరే ॥ 96 ॥**

వాత కఫ ప్రధాన రోగములో హరీతకి, కట్ఫల, భారంగి, భూతీక, దేవదారు, వచ, పర్పాటకము, ముస్త, ధాన్యక, శుంఠి కషాయములో హింగు మధు కలిపి సేవించవలెను.

**దురాలభా వచా దారు పిప్పలీ భద్రరోహిణీ ।**
**మహౌషధం కర్కటకీ బృహతీ కణ్టకారికా ॥ 97 ॥**
**క్వాథః సలవణః పేయః సన్నిపాతజ్వరాపహః ।**

సన్నిపాత జ్వరములో దురాలభ, వచ, దేవదారు, పిప్పలీ, భద్రరోహిణి, శుంఠి, కర్కాటక శృంగి, బృహతీ, కంటకారీ క్వాథములో లవణం కలిపి సేవించవలెను.

**త్రిఫలా రోహిణీ నిమ్బం పటోలం కటుకత్రయమ్ ॥**
**పాఠా గుడూచీ వేత్రాగ్రం సప్తపర్ణం సవత్సకమ్ ।**
**కిరాతతిక్తకం ముస్తా వచా చేత్యేకతః శృతమ్ ॥ 98 ॥**
**కఫోత్తరం నిహన్త్యేతత్ పానాదగ్నిం చ దీపయేత్ ।**

త్రిఫల, కటుకరోహిణి, నింబ, పటోల, త్రికటు, పాఠ, గుడూచి, వేతసము, సప్తపర్ణి, కుటజ, కిరాత తిక్త, ముస్త, వచ మొదలగు వాటి ఒక్కొక్క క్వాథం త్రాగుటచే కఫప్రధాన వ్యాధి నశించును. జఠరాగ్ని దీప్తి నొందును.

**ఆరగ్వధవచానిమ్బపటోలోశీరవత్సకమ్ ॥**
**శార్ఙ్గేష్టాఽతివిషా మూర్వా త్రిఫలా సదురాలభా ।**
**భద్రముస్తా బలా పాఠా మధుకం భద్రరోహిణీ ॥**
**కషాయ ఏష శమయేజ్జ్వరమాశు త్రిదోషజమ్ ।**
**జాడ్యం సశోషమాధ్మానం గురుత్వం చాపకర్షతి ॥ 99 ॥**

**మన్యాస్తమ్భమురోఘాతమురఃపార్శ్వశిరోరుజః ।**

ఆరగ్వధ, వచ, నింబ, పటోల, ఉశీర, కుటజ, శారంగేష్ట కాకమాచి అతివిష, మూర్వ, త్రిఫల, దురాలభ, భద్రముస్త, బల, పాఠ, యష్టి మధు, భద్రరోహిణి, వీటి కషాయమును త్రిదోషజ సన్నిపాతమును శీఘ్రముగా శాంతింపచేయును. జడత, శోథ, ఆధ్మానం, గురుత, మన్యాస్తంభం ఉదరశూల, పార్శ్వశూల, శిరశ్శూల నశించును.

**ఉపనాహైః సలవణైరభ్యుష్ణైరుపనాహయేత్ ॥**
**చిరకాలోపవాసస్య నస్యోష్ణకవలగ్రహైః ।**
**హృదయం క్షణ్యతే జన్తోః పార్శ్వకణ్ఠోష్ఠతాలు చ ॥**
**క్షతోరస్కో ఘనం శ్లేష్మ సరక్తం ష్ఠీవతే తతః ।**
**ష్ఠీవ్యతే చాయమ్యతే మూర్ఛంస్తేన జంతుర్విగచ్ఛతి ॥**
**దహ్యతే జఠరం చారయ కిఞ్చిచ్ఛ పరికూజతి ।**
**నిద్రాయతే చ పీత్వాఽఽశు జీర్ణే జాగర్తి చోదకే ॥ 100 ॥**

పై రోగములు చిరకాలము ఉన్నచో లవణ యుక్త ఉష్ణ ఉపనాహ స్వేదము చేయవలెను. దీనికి విరుద్ధముగా నస్యము ఉష్ణ కవలగ్రహము చేసి ప్రయోగించినచో హృదయ, పార్శ్వ, కంఠ, ఓష్ఠ, తాలు క్షతయుక్తమగును. ఉరక్షతం కలిగి, రక్తష్ఠీవనం శ్లేష్మముతో కలిసి వెడలును. రోగిమాటి మాటికి ఉమ్మివేయును. బడలిక మూర్ఛ కలుగును. ఉదరం నందు కూజనం, దాహము, కలుగును. ఈ కషాయం తాగిన పిదప రోగి శీఘ్రుంగా నిద్రించును. కషాయం జీర్ణం అయిన పిదప నిద్రలేచును.

**లఙ్ఘనోష్ణోపచారాద్యా వ్యాధా పిత్తోత్తరే నృణామ్ ।**
**తీక్ష్ణౌషధప్రయోగాచ్ఛ పిత్తమస్య ప్రకుప్యతి ॥ 101 ॥**

పిత్తప్రధాన రోగములలో లంఘనము ఉష్ణోపచారము తీక్ష్ణౌషధ ప్రయోగములతో రోగికి పిత్తం ప్రకోపించును.

**పిత్తోత్తరం సన్నిపాతమేభిర్జ్ఞాత్వా తు కారణైః ।**
**ముస్తాదిక్వథితం తోయం శీతం సమధుశర్కరమ్ ॥**
**పాయయేదాతురం కాలే తేన శర్మ లభేత సః ।**
**విస్రస్యతేఽల్పమపి చేత్తేనైవాశు సుఖీ భవేత్ ॥ 102 ॥**

పై చెప్పిన కారణముల ద్వారా పిత్తప్రధాన సన్నిపాతము తెలిసికొని యథాకాలములో ముస్తాది క్వాథమును చల్లగ చేసి శర్కర మధు కలిపి ఇవ్వవలెను. దీనివలన రోగికి శాంతి కలుగును. రోగికి కొంచెం అయిననూ విరేచనం అయినచో శీఘ్రముగా శాంతి కలుగును.

త్రిఫలా పిప్పలీ శ్యామా కేసరం శర్కరా త్రివృత్।
సక్షౌద్రో మోదకో హ్యేష పిత్తోత్తరమపోహతి ॥ **103** ॥

త్రిఫలా పిప్పలీ త్రివృత్ నాగకేసరములు శర్కర అరుణ త్రివృత్‌ను మధుతో కలిపి మోదకం చేసినచో పిత్తరోగము నశించును.

యవకోలకులత్థానాం పఞ్చమూలద్వయస్య చ।
త్రిఫలాయాశ్చ నిష్క్వాథే సర్పిర్ధీరో విపాచయేత్॥
సంహృత్య కల్కానేతాంశ్చ సుపిష్టాన్ భాగకల్పితాన్।
ముస్తా పాఠా వచా శుణ్ఠీ రోహిణీ చవ్యచిత్రకా ॥
శృఙ్గీ దురాలభా శిగ్రుః కైరాతో రజనీద్వయమ్।
తేజోవతీ సోమవల్కః సప్తపర్ణః సకేవుకః।
వయస్థా పిప్పలీమూలం పిప్పలీ గజపిప్పలీ।
ఛిన్నరుహా చాతివిషా పత్రం నిమ్బపటోలయోః ॥
కణ్డోషపుష్పీ గోజిహ్వా నక్తమాలఫలాని చ।
తుమ్బురుం పౌష్కరం మూలం మూలం చ మదనార్కయోః ॥
క్షారాః సపఞ్చలవణా హిఙ్గుమాత్రాసమన్వితమ్।

(ఇతి తాడపత్రపుస్తకే 196 తమం పత్రమ్)

సిద్ధమేతైర్యథాన్యాయం సర్పిః కటుకసంజ్ఞితమ్ ॥ **104** ॥
పాయయేన్మాత్రయా కాలే సన్నిపాతజ్వరార్దితమ్।

కటు సర్పి యవలు కోల కుళుత్థ, దశమూలములు త్రిఫలాక్వాథములో ఘృత పక్వం చేయవలెను. ఇందులో ముస్త పాఠ, వచ, శుంఠి, రోహిణి చవ్యము చిత్రకము, కర్కాటక శృంగి, దురాలభ, శిగ్రు, కిరాతతిక్త, హరిద్ర, దారుహరిద్ర, తేజోవతి, సోమ వల్కలము, సప్తపర్ణి, కేవుకము, హరీతకి, పిప్పలీమూలము, పిప్పలి, గజపిప్పలి, గుడూచి, అతివిషా, తేజపత్రం, నింబ, పటోల,

కండోపపుష్పి, గోజిహ్వ, ఆరగ్వధ, ధాన్యకము, పుష్కరమూలము, మదనఫలము అర్కము, వీటి కల్కంను తగినమాత్రలో తీసికొని వీటిలో సర్జక్షారము పంచలవణములు, హింగు, తగినంత మాత్రలో వేసి, విధిగా సిద్ధము చేసిన ఘృతమును కటుసర్పి అందురు. సన్నిపాత జ్వరములో మాత్రాకాలంను అనుసరించి ఈ ఘృతం ను ప్రయోగించవలెను.

**లీనదోషావశేషం చ విషమజ్వరపీడితమ్ ॥**
**హృద్రోగం గ్రహణీదోషం వాతగుల్మం ప్లీహోదరమ్ ।**
**శ్వాసం కాసం చ శమయేద్బలమగ్నేశ్చ దీపయేత్ ।**

దీని సేవనచే విషమజ్వర తన అవశిష్ట దోషములు హృద్రోగము గ్రహణి, వాతగుల్మం, ప్లీహోదరం, శ్వాసకాసలు, శమించును. జఠరాగ్ని ప్రదీప్తినొందును.

**సన్నిపాతేషు భూయిష్ఠం నివృత్తోపద్రవేష్వపి ।**
**శ్లేష్మా చ పార్శ్వశూలం చ నివర్తేత సమశ్రతః ॥ 106 ॥**

సన్నిపాతరోగములో ఉపద్రవములు శాంతమైన తర్వాత కూడా దీని సేవనచే శ్లేష్మ, పార్శ్వశూల శాంతించును.

**తస్యాగ్నిం చిరకారిత్వాద్భిషక్ సందీపయేత్ పునః ॥ 107 ॥**

చాలా కాలం అయిన తర్వాత కూడా వైద్యుడు సన్నిపాతరోగికి జఠరాగ్ని దీపనం చేయవలెను.

**న చాతివిశ్వసేద్వైద్యో జితో వ్యాధిర్మయేతి హ ॥**
**కృశే విరుద్ధసేవిత్వాచ్చిరాద్దోషః ప్రకుప్యతి ।**
**వ్యావృత్తశ్చ పునర్హన్తి సన్నిపాతో యథా విషమ్ ॥ 108 ॥**

వైద్యుడు రోగిని జయించినానని పూర్తిగా విశ్వసింపకూడదు. ఎందుకనగా కృశుడైన వ్యక్తికి విరుద్ధాహారం ఇచ్చినచో కొంతకాలమునకే దోషములు తిరిగి ప్రకోపించును. తిరిగి వచ్చిన సన్నిపాతం విషము వలె రోగిని చంపివేయును.

**సన్నిపాతాత్ సముత్తీర్ణో యది జీవతి మానవః ।**
**క్షీణౌజోబలమాంసాత్మా శీర్ణశ్మశ్రుశిరోరుహః ॥**
**స్వరస్మృతిపరిభ్రష్టః క్షీణశుక్రో హతేన్ద్రియః ।**
**అవ్యక్తవాగ్వివర్ణశ్చ మన్దాగ్నిశ్చ భవత్యసౌ ॥ 109 ॥**

సన్నిపాత జ్వరము నుండి కాపాడబడిన రోగి జీవించి ఉన్నచో ఓజస్సు, బలము, ఆత్మ, క్షీణించును. గడ్డము, మీసము, శిరో కేశములు ఊడిపోవును. స్వరము, బలహీనం అగును. బీజ క్షీణము కలుగును ఇంద్రియశక్తి నశించును. వాణి వర్ణము అస్పష్టం అగును. అగ్నిమందగించును.

**సన్నిపాతేన ముక్తస్తు చిరాదాప్యాయతే నరః ।**
**దృష్ట్వా సంభోజనీయశ్చ పునర్జన్మ హి తస్య తత్ ॥ 110 ॥**

సన్నిపాత జ్వరము విడిచిన తర్వాత చాలా కాలము వరకు రోగి పుష్టి చెందడు. దీనిని చూసి భోజనం ఇవ్వవలెను. ఎందకనగా ఇది పునర్జన్మ.

**తదవస్థో వ్యభిచరేద్యది రోగానవాప్నుతే ।**
**జ్వరశోషారుచిప్లీహాయక్ష్మపాణ్డ్వాన్న జీవతి ॥ 111 ॥**

ఈ అవస్థలో రోగికి భోజన క్రమము ఉల్లంఘించినచో జ్వరము శోష అరుచి ప్లీహ వృద్ధి యక్ష్మ, పాండు, ఉత్పన్నం అగును.

**సర్వలక్షణసంపన్నః సర్వోపద్రవసంయుతః ।**
**త్రిరాత్రోపేక్షితశ్చాపి సన్నిపాతో న సిద్ధ్యతి ॥ 112 ॥**

అన్ని లక్షణములు అన్ని ఉపద్రవములతో కూడిన సన్నిపాతరోగి 3 దినముల వరకు ఉపేక్షించిననూ తిరిగి బాగుకాడు.

**సన్నిపాతే నివృత్తే తు యో వ్యాధిరవసృతే ।**
**సోపద్రవాంస్తాంశ్చికిత్సేద్యాథస్వైః స్వైశ్చికిత్సితైః ॥ 113 ॥**

సన్నిపాత రోగము శమించిన తర్వాత వచ్చురోగములు ఉపద్రవములుండును. ఈ ఉపద్రవములను ఆయారోగానుసార చికిత్సను చేయవలెను.

ఏకాహారబ్రహ్మచర్యలఘుపానాన్నసేవనమ్ ।
అకర్మణ్యమనాయాసః సుఖశయ్యాసనస్థితిః ॥
దివాజాగరణం సద్భిః సుహృద్భిశ్చ సహాసనమ్
అభ్యఙ్గాచ్ఛాదనే చిత్రం కదాచితం స్నేహమేవ తు ॥
జాఙ్గలాంశ్చ రసానుష్ణాన్ కులత్థరససాధితాన్ ॥
వాస్తుకం తణ్డులీయం చ సంస్కృతం బాలమూలకమ్ ॥

సేవేత విధివచ్చైవ ద్వౌ మాసౌ జీవితార్థికః ।
త్రీన్మాంసాంశ్చతురో వాఽపి జిహ్మత్వాదస్య యక్ష్మణః ॥ 114 ॥

సన్నిపాత రోగం తర్వాత దినమునకు ఒక్కసారి భోజనమును ఇవ్వవలెను. బ్రహ్మచర్యము, లఘు అన్నపానము పాటించవలెను. ఎపుడూ అధిక కార్యము చేయరాదు. సుఖపూర్వకముగా పడుకొనుట కూర్చొనుట చేయవలెను. పగలు నిద్రించకూడదు. సజ్జనుల మిత్రులతో కూర్చొనవలెను. వివిధములైన అభ్యంగ ఆచ్ఛాదనలు చేయవలెను. అపుడు అపుడు స్నేహపానం చేయించవలెను. కుళుత్థరసంతో చేసిన ఉష్ణజాంగల మాంసరసమును ప్రయోగించవలెను. వాస్తుకం, తండులీయకము సంస్కరించబడిన ముల్లంగిని సేవించవలెను. ఈ విధముగా రోగి అతి కుటిలడు అగుటచే జీవనం కోరురోగి పై చెప్పిన ఆహార విహారములను విధి పూర్వకముగా రెండు మూడు లేదా 4 నెలలవరకు పాటించవలెను.

సుశృతేన సమశ్నీయాత్ పయసాఽఽజ్యేన పైత్తికః ।
శర్కరాక్షౌద్రయుక్తేన గవాం క్షీరేణ వా పునః ॥ 115 ॥

పిత్తాధిక్యం ఉన్నచో సిద్ధం అయిన దుగ్ధం సేవించవలెను. లేదా శుద్ధగోదుగ్ధంలో ఖండ శర్కర మధు కలిపి సేవించవలెను.

కర్పూరచూర్ణం తృష్ణాయాం వదనే ధారయేత్ సదా ।
తైలాని గన్ధపుష్పాణి నిత్యం ముఖ్యాని ధారయేత్ ॥ 116 ॥

రోగికి తృష్ణ ఉన్నచో ఎల్లపుడు ముఖంలో కర్పూర చూర్ణంను ఉంచుకోవలెను. నిత్యము తైలము, గంధయుక్త పుష్పములను ఉంచవలెను.

ఔదకానూపమాంసాని మాషపిష్టతిలోత్కృతమ్ ।
మన్దజాతాని మద్యాని గురూణ్యభినవాని వా ॥
పాయసం కృసరం చుక్రం శష్కుల్యో యావకం దధి ।
వర్జయేత్తాని సర్వాణి శ్రద్ధాభోజనమేవ చ ॥
అశ్వవ్యాయామసంక్లేశం శీతామ్బు మదిరాసవమ్ ।
అవశ్యాయం పురోవాతమభ్యుష్ణం చ వివర్జయేత్ ॥ 117 ॥

సన్నిపాత అపథ్యములు - ఔదకము, అనూప మాంసము, మాష పిష్టి తిల ప్రయోగము మందజాతము, గురు నవీన మద్యము, పాయసం, కృశరము,

చంక్రము, శుష్కలము, యవ పెరుగు, అతి స్వాదు భోజనము, గుర్రము సవారీ వ్యాయామక్లేశము, శీతలజలం, మదిర ఆసవములు, అవశ్యాయము, తూర్పుగాలి, ఉష్ణపదార్థములను త్యజించవలెను.

**యాని తస్య ప్రశాస్యన్తే శ్రద్ధాభోజ్యాని జీవక ! ।**
**పథ్యాని చాన్నపానాని యథాస్వం తాని మే శృణు ॥ 118 ॥**

ఓ జీవకా! దీనికొరకు ఏవైతే శ్రేష్ఠమైన భోజనముగా, పథ్యకారకముగా చెప్పబడినవో వాటిని యథాప్రకారముగా నానుండి వినుము.

**గుడసర్పిషి పిప్పల్యః సంస్కృతా దధిసాధితాః ।**
**తథా ముఖ్యం గుడకృతం భక్ష్యా ముద్రమయాశ్చ యే ॥**
**యవగోధూమసంస్కారా దాధికం శుష్కమూలకమ్ ।**
**ముద్రామలకయూషశ్చ తిక్తసూపశ్చ సర్పిషా ॥**
**ఏవం శ్రద్ధావినయనం భిషక్కుర్యాదరోచకే ।**
**అప్రమాదేన ధర్మార్థీ చికిత్సేన్మతిమాన్ భిషక్ ॥ 119 ॥**

**సన్నిపాత పథ్యములు** - బెల్లం, ఘృతంతో సంస్కరించబడిన పెరుగులు, పిప్పలీ, ముఖ్యమైన గుడ వికారములు ముద్గంతో చేయబడిన భక్ష్య పదార్థములు యవలు గోధుమల సంస్కారముతో చేయబడిన పదార్థములు పెరుగుతో చేయబడిన పదార్థములు ఎండిన ముల్లంగి ముద్గ ఆమలకీ యూషము, ఘృతం కలిసిన తిక్తపదార్థముల యూషను వీటికి పథ్యము ఈ పదార్థములు అరుచిని పోగొట్టి రుచిని ఉత్పన్నం చేయును. ధర్మమును కోరు బుద్ధిమంతుడైన వైద్యుడు రోగికి ప్రమాదరహితంగా చికిత్స చేయవలెను.

**సూతికోపక్రమాధ్యాయే యచ్చ వక్ష్యే ఖిలే మునే ! ।**
**తదిహాపి ప్రయోక్తవ్యం సన్నిపాతచికిత్సితమ్ ॥ 120 ॥**

ఓ మునీ! ఇది కాక ఖిలస్థానములో సూతికా చికిత్సాధ్యాయములో చెప్పబడిన విధానములన్నీ సన్నిపాత చికిత్సలో ప్రయోగించవలెను.

**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ।**

**ఇతి (కల్పస్థానే) విశేషకల్పః ।**

అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

విశేష కల్పాధ్యాయం సమాప్తం.

# సంహితా కల్పాధ్యాయః

**అథాతః సంహితాకల్పం వ్యాఖ్యాస్యామః ॥ 1 ॥**
**ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥ 2 ॥**

ఇపుడు మనం సంహిత కల్పాధ్యాయం వ్యాఖ్యానించెదము అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**సంహితాధ్యయనే యుక్తః శుచిః సాధుర్జితేన్ద్రియః ।**
**వైద్యో వైద్యకులే జాతో గ్రన్థే చార్థే చ నిష్ఠితః ॥ 3 ॥**
**స పృష్టోఽన్యేన వైద్యేన ప్రబ్రూయాత్ సంహితావిధిమ్ ।**

పవిత్ర, సజ్జన జితేంద్రియ వైద్యకులవములో పుట్టిన గ్రంథ విషయములలో నిష్టకలిగినవైద్యుడు సంహితాధ్యయనం నందు నిమగ్నం కావలెను. వేరే వైద్యుడు అడిగినపుడు సంహిత సంపూర్ణ విధిన తెలియపరచవలెను.

**కతి స్థానమిదం తన్త్రం కస్మాత్తన్త్రమితి స్మృతమ్ ॥ 4 ॥**
**స్థానానాం కాని నామాని కర్మాధ్యాయాని యాని చ ।**

**(ఇతి తాడపత్రపుస్తకే 197తమం పత్రమ్)**

**స్థాననామానుపూర్వీం చ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః ॥ 5 ॥**

భగవాన్। నేను ఈ తంత్రంలో ఎన్ని స్థానవములున్నవని సరిగ్గా తెలుసుకొనవలెను. ఈ తంత్రం ఎందుకు చెప్పబడినది స్థానములపేర్లేమి? ఇందులో కర్మ అధ్యాయవములు ఏవి? స్థానవముల పేర్లేమి? మొదలగు విషయములను తత్త్వపూర్వకముగా వినగోరుచున్నాను.

**అష్టౌ స్థానాని వాచ్యాని తతోఽతస్తన్త్రముచ్యతే ।**
**అధ్యాయానాం శతం వింశం యోఽధీతే స తు పారగః ॥ 6 ॥**

ఈ సంహితలో 8 స్థానములు ఉన్నవి. కావున తంత్రం అనబడును. 120 అధ్యాయములు ఉన్నవి. ఈ సంహితను అధ్యయనం చేయువారు భవసాగరమును దాటును.

**సూత్రస్థాన నిదానాని విమానాన్యాత్మనిశ్చయః ।**
**ఇన్ద్రియాణి చికిత్సా చ సిద్ధిః కల్పాశ్చ సంహితా ॥ 7 ॥**

ఈ సంహితలో సూత్ర నిదాన, విమాన, శారీరం, ఇంద్రియ, చికిత్స, సిద్ధి, కల్పములు అను 8 స్థానములు ఉన్నవి.

**సూత్రస్థానం చికిత్సా చ త్రింశదధ్యాయకే ఉభే ।**
**నిదానాని విమానాశ్చ శారీరాణ్యష్టకాని తు ॥ 8 ॥**
**సిద్ధయో ద్వాదశాధ్యాయాః కల్పాశ్చైవేన్ద్రియాణి చ ।**
**ఖిలాన్యశీతిరధ్యాయాస్తన్త్రం సఖిలముచ్యతే ॥ 9 ॥**

సూత్ర, చికిత్స స్థానములలో 30 అధ్యాయములు కలవు. నిదాన, విమాన, శారీర స్థానాలలో ఎనిమిది, ఎనిమిది అధ్యాయాలు కలవు. సిద్ధి, కల్ప, ఇంద్రియ స్థానాలలో 12-12-12 అధ్యాయాలు కలవు. ఖిలస్థానములో 80 అధ్యాయాలు కలవు, ఖిలస్థానంతో కలిపి సంపూర్ణ తంత్రం అనబడును.

**ధారణం హ్యస్య తన్త్రస్య వేదానాం ధారణం యథా ।**
**పుణ్యం మఙ్గల్యమాయుష్యం దుఃఖప్రకలినాశనమ్ ॥ 10 ॥**
**ధర్మార్థకామమోక్షాణాం ధర్మ్యమాయతనం మహత్ ।**
**సుఖప్రదం నృణాం శశ్వద్ధనమానయశస్కరమ్ ॥ 11 ॥**

వేదధారణం వలన ఈ తంత్ర ధారణం పుణ్యం, మంగళ కారకము, ఆయుష్యం, దుస్స్వప్న కలినాశం, ధర్మార్థ కామమోక్షములు ఇచ్చునది. ధర్మమహా ఆయతనము ప్రాణులకు ఎల్లప్పుడు సుఖ, ధన, మాన యశస్సులను ఇచ్చును.

**నాధార్మికో న చాపుత్రో నావిద్వాన్న చ గర్హితః ।**
**నాపూజితో నావిదితో లోకే భవతి పారగః ॥ 12 ॥**

ధార్మికుడు పుత్రవంతుడు పండితుడు, అనిందితుడు, పూజా యుక్తుడు జ్ఞాని కానివాడు ఈ సంసార సాగరంను దాటలేడు.

**సతతం చాప్యధీయానః సమ్యగధ్యాపయన్ భిషక్ ।**
**ఇహ లోకే యశః ప్రాప్య శక్రలోకే మహీయతే ॥ 13 ॥**

నిరంతర శాస్త్రాధ్యయనం అధ్యాపనముచే వైద్యుడు ఈ లోకం నందు యశస్సును పొందును. ఇంద్ర లోకములో ప్రతిష్ఠను పొందును.

**దక్షయజ్ఞే వధత్రామాద్దేవర్షీణాం పలాయతామ్ ।**
**రోగాః సర్వే సముత్పన్నాః సంతాపద్దేహచేతసోః ॥ 14 ॥**

దక్షప్రజాపతి యజ్ఞంలో మృత్యువుకు భయపడి పలాయనం చేసెను. దేవతా ఋషుల దేహం మనఃసంతాపములచే సమస్త రోగములు ఉత్పన్నం అగును.

**జ్వరో గురుత్వాద్ గుల్మస్తు ధావతాం ప్లవనాత్ ప్లీహా ।**
**భ్రమో విషాదద్విడ్భేదో ధావతాం వేగధారణాత్ ॥ 15 ॥**
**తృష్ణా చ రక్తపిత్తం చ శ్రమాదుష్ణో చ ధావతామ్ ।**
**హిక్కా_శ్వాసౌ కఫాధిక్యాద్ధావతాం పిబతాం జలమ్ ॥ 16 ॥**
**ప్రాగుత్పత్తిస్తథాऽన్యేషాం రోగాణాం పరికీర్తితా ।**
**కృతత్రేతాన్తరత్వేన ప్రాదుర్భూతా యథా నృణామ్ ॥ 17 ॥**
**ధర్మార్థకామమోక్షేషు విద్యాబలయశోహరాః ।**

శరీరం గురువగుటచే జ్వరము, పరుగెత్తుటచే గుల్మం, ఈదుటచే ప్లీహం, విషాదంతో భ్రమ, పరుగెత్తుతూ వేగధారణం చేసినచో విట్ భేదనం, పరుగెత్తుతూ ఉష్ణకాలములో శ్రమతో తృష్ణ, రక్తపిత్తం, కఫాధిక్యం పరుగెత్తినపుడు జలపానం హిక్కా_శ్వాస రోగములు ధర్మార్థ కామమోక్షములు విద్యా బలము, యశస్సును నశింపచేయు రోగములు సత్యయుగ త్రేతాయుగ మధ్యములో ఉత్పన్నమైన విధము వాటి పూర్వ ఉత్పత్తి వర్ణనము చేయబడింది.

**తతో హితార్థం లోకానాం కశ్యపేన మహర్షిణా ॥ 18 ॥**
**పితామహనియోగాచ్చ దృష్ట్వా చ జ్ఞానచక్షుషా ।**
**తపసా నిర్మితం తన్త్రమృషయః ప్రతిపేదిరే ॥ 19 ॥**

**జీవకో నిర్గతతమా ఋచీకతనయః శుచిః ।**

**జగ్రుహేఽగ్రే మహాతన్త్రం సంచిక్షేప పునః స తత్ ॥ 20 ॥**

**నాభ్యనన్దన్త తత్ సర్వే మునయో బాలభాషితమ్ ।**

అపుడు లోక కళ్యాణార్థం మహర్షి కశ్యపుడు పితామహ బ్రహ్మచే నియమించబడి తన జ్ఞాన చక్షువులతో చూసి తపస్యప్రభావంతో తంత్రం నిర్మాణం చేసిరి. ఋషులు దానిని ప్రతిపాదించిరి. తర్వాత మొదట తమోశూన్య పవిత్ర ఋచీక పుత్రుడు జీవకుడు గ్రహించి సంక్షిప్తం చేసెను. ఋషులు బాలభాషితం అని ప్రశంసించలేదు.

**తతః సమక్షం సర్వేషామృషీణాం జీవకాః శుచిః ॥ 21 ॥**

**గఙ్గాహ్లదే కనఖలే నిమగ్నః పఞ్చవార్షికః ।**

**వలీపలితవిగ్రస్త ఉన్మమజ్జముహూర్తకాత్ ॥ 22 ॥**

అపుడు 5 సం॥ వయస్సు కలిగిన పవిత్ర జీవకుడు ఋషుల సమక్షమున కనఖలమందుగల గంగా గుండములో మునిగి క్షణంలో వలీపలిత యుక్తుడై బయటకు వచ్చెను.

**తతస్తదద్భుతం దృష్ట్వా మునయో విస్మయం గతాః ।**

**వృద్ధజీవక ఇత్యేవ నామ చక్రుః శిశోరపి ॥ 23 ॥**

**ప్రత్యగృహ్ణన్త తన్త్రం చ భిషక్ శ్రేష్ఠం చ చక్రిరే ।**

అపుడు ఈ అద్భుతం ను చూసి మునులు ఆశ్చర్యపోయి వృద్ధ జీవకుడు అని పేరు పెట్టిరి. అతని తంత్రమును స్వీకరించి శ్రేష్ట వైద్యుడుగా ఒప్పుకొనిరి.

**తతః కలియుగే నష్టం తన్త్రమేతద్యదృచ్ఛయా ॥ 24 ॥**

**అనాయాసేన యక్షేణ ధారితం లోకభూతయే ।**

**వృద్ధజీవకవంశ్యేన తతో వాత్స్యేన ధీమతా ॥**

**అనాయాసం ప్రసాద్యాథ లబ్ధం తన్త్రమిదం మహత్ ।**

తర్వాత ఎపుడూ నష్టం పొందు ఈ తంత్రమును లోక కళ్యాణార్థం కలియుగములో అనాయసుడనే యక్షుడు ధరించెను. వృద్ధజీవకుని వంశంనకు చెందిన వాత్స్యుడను బుద్ధిమంతుడు అనాయసున్ని ప్రసన్నం చేసుకొని ఈ తంత్రమును పొందెను.

**ఋగ్యజుఃసామవేదాంస్త్రీనధీత్యాఙ్గాని సర్వశః ॥ 26 ॥**

**శివకశ్యపయక్షాంశ్చ ప్రసాద్య తపసా ధియా ।**
**సంస్కృతం తత్ పునస్తంత్రం వృద్ధజీవకనిర్మితమ్ ॥ 27 ॥**

**ధర్మకీర్తిసుఖార్థాయ ప్రజానామభివృద్ధయే ।**

ఋక్, యజో, సామాది వేదములు శిక్ష, వ్యాకరణాది ఆరు అంగముల అధ్యయనం చేసి తపస్య బుద్ధితో శివుడు కాశ్యపుడు యక్షులను ప్రసన్నం చేసికొని ధర్మకీర్తిలో సుఖ లోక సమృద్ధి కొరకు వృద్ధ జీవకీయ తంత్రమును సంస్కరించెను.

**స్థానేష్వష్టసు శాఖాయాం యద్యన్నోక్తం ప్రయోజనమ్ ॥ 28 ॥**
**తత్తద్భుయః ప్రవక్ష్యామి ఖిలేషు నిఖిలేన తే ।**

ఈ సంహితలో 8 స్థానములు శాఖలలో చెప్పబడని విషయాలు ఖిలస్థానములో చెప్పెదను. అని భగవాన్ కశ్యపుడు చెప్పెను.

**(ఇతి హ స్మాహ భగవాన్ కశ్యపః ॥)**

**(ఇతి) వృద్ధజీవకీయే తంత్రే కౌమారభృత్యే వాత్స్యప్రతిసంస్కృతే కల్పేషు సంహితాకల్పో నామ ద్వాదశః ॥**

**సమాప్తం చ కల్పస్థానమ్ ॥ సమాప్తా చేయం సహితా ॥**

**అతః పరం ఖిలస్థానం భవతి ॥**

**ఇతి కల్పస్థానం సమాప్తమ్ ।**

కల్పస్థానం సమాప్తం.